4 ఆగస్టు 2013

ఆదివారం ఆంధ్రజ్యోతి

6 జ్ఞాపకాలు
మంజుల

11 గల్పిక
మనకీ
సంబంధం వద్దు



నగరం బతకాలంటే..



క్యా డైలాగ్ హై!



"మీ లాంటి అడ్డమైన కొడుకులను కొట్టడానికి అడ్డా దేనికిరా? కావాలంటే ఏ అడ్డా కైనా వస్తా ... చెప్పు! కడప ఏడు రోడ్ల సెంటర్, అనంత పూర్ సప్తగిరి సర్కిల్, కర్నూల్ కొండారెడ్డి బురుజు, విజయవాడ బెంజ్ సర్కిల్, కరీంనగర్ కశ్మీర్ గడ్డ, నయా పూల్, ధూల్‌పేట, యే మేరా షేర్‌కా అడ్డా ... చెలేగా ... మారేతో దిమాక్ దిల్‌మే ఆజానా .."

– బాలకృష్ణ (శ్రీమన్నారాయణ)

డాక్టర్ సలహాలు!

"నిద్ర లేవగానే కనీసం గంట వరకూ తలంతా భారంగా ఉంటుంది డాక్టర్"

"అయితే గంట లేటుగా నిద్ర లేవండి ... సమస్య ఉండదు"

మరొక్క సీసా పిలిచింది!

(మరో ప్రపంచం! మరో ప్రపంచం!' అనే శ్రీశ్రీ గీతానికి)

మరొక్క సీసా! మరొక్క సీసా! మరొక్కమారు పిలిచింది!
పదండి బారుకు! పదండి బారుగ! పోదాం! పోదాం! లోలోకి!

పేకలు పట్టుకు పీకలదాకా – రేతిరిదాకా తాగండి!
సరిపడలేదా? 'క్యాషే' లేదా? తల తాకట్టుగ పెట్టండి!
సీసా వంచుకు, సీసా పంచుకు తాగండి!

బారు మూసినా, బీరుకోసమై తలుపులు దబదబ బాదండి!
యజమానుల నెదిరించండి! పదండి వెనక్కు! పదండి యిళ్లకు!
తూలుతు, సోలుతు నడవండి!

పేరడీ సెక్షన్

పేటలలోనా, బాటలలోనా బీటలు పడగా నడవండి!
తాగినమైకం దిగేంతవరకూ ఏదో ఒక్కటి కూయండి!

ఎముకలు కుళ్ళిన వయస్సు మళ్ళిన అమ్మానాన్నతో పనేమిటి?
నెత్తురుమండే మందే విందు! భార్యాపిల్లల మరువండి!

పదండి ముందుకు! పదండి తోసుకు! షాపులు మూస్తే కష్టాలే!

ఊగెను రోడ్డు! తూగెను మేడలు! తూగుటయ్యాలల నూగండి!
కారులు బారులు! సైరన్ మోతలు! గుడిగంటల వలె మ్రోగినవి
భక్తులవలె శివశక్తుల వలెనే 'హరోం హరా!' మని నర్తించండి!

శివసముద్రమూ నయాగరావలె ఉరుకులు పరుగులు తీయండి
పదండి ముందుకు! పదండి తోసుకు రహదారుల పడిపోకండి!

దారులకడ్డం! కారులకడ్డం! మనమే మనకిక అడ్డంకి!
ఎవడేమన్నా వినేది లేదు పీకలదాకా తాగండి!
ధూమపానమున తేలండి! గాలిమేడలను కట్టండి!
ఊహలలో విహరించండి!

– గన్ను కృష్ణమూర్తి, 92472 27087

జోక్స్‌లు: ఎన్.ఆర్.జోషి

సామెత పాటించాను

"ఇదేమిటయ్యా ... కాలికి ఒకటో రెండో ముల్లులు గుచ్చుకుంటాయి కానీ, ఏకంగా ఇన్ని ముల్లులా?" ఆశ్చర్యపోయాడు డాక్టర్ భీమారావు.

"మొదట ఒక్కటే గుచ్చుకుందండి. ముల్లుని ముల్లుతో తీయాలనే సామెత గుర్తుకొచ్చి మొదటి దాన్ని తీయబోయి రెండోది, రెండిట్నీ తీయబోయి మూడోది అలా అన్నీ లోపలే ఉండిపోయాయండి" బేరుమన్నాడు బ్రహ్మానందం.

పసిగట్టుద్ది జాగ్రత్త!

"సార్, మీరు ఏమీ అనుకోపోతే ఒకమాట చెప్పనా? నిన్న మీ ఇంట్లో ఉన్న ఆ రెండు గంటల సేపూ మీ అమ్మాయి నావైపు కన్నార్పకుండా చూసింది" మెలికలు తిరిగాడు జోగారావు.

"ఎవడైనా దొంగ వెధవలా కనిపిస్తే వాడిపై ఒక కన్నేసి ఉంచమని మా అమ్మాయితో నేనే చెప్పాలే" తాపీగా చెప్పాడు భజగోవిందం.

కలగంటి .. కలగంటి ..

"నిన్న మా ఆవిడని చితకబాదినట్టు కలొచ్చిందోయ్"

"అవునా ... మరేం చేశావు?"

"అలా కొట్టడం తప్పు కదా ... తెల్లారి నిద్రలేవగానే వెళ్లి క్షమించమని కోరాను. మొగుడూ పెళ్లాలన్న తర్వాత ఆ మాత్రం రాజీ పడాలోయ్"

ఛాయా 'చిత్రం'

'మిస్టర్ వరాహం'

సర్దుబాటు కాపురం

"భార్యా భర్తలన్న తర్వాత గొడవలు రాకుండా ఉంటాయా? ఎవరో ఒకరు 'సర్దుకు' పోవాలని మాటవరసకి అనడం కూడా తప్పయిపోతే ఎలా?" వాపోయింది సుమతి.

"తప్పెలా అవుద్ది ... నిజమే కదా" ఆశ్చర్యపోయింది స్నేహితురాలు సావిత్రి.

"ఆ మాట అన్న వెంటనే బట్టలు సూటకేసులో 'సర్దుకు'ని క్షణంలో మాయమయ్యాడాయన" భోరుమంది సుమతి.

నీ గురించి ఎలా చెప్పిద్ది?

"మా ఆవిడకి నేనంటే లెక్కే లేదు. పెళ్లయి పదేళ్లయినా ఏనాడూ నన్ను మనిషిగా చూడలేదురా ... మరి మీ ఆవిడ సంగతి?" మందు గ్లాసు పక్కన పెట్టి జీరగొంతుతో అన్నాడు సుబ్బారావు.

"ఏమో ... మా ఆవిడ నీ గురించి ఎప్పుడూ కామెంట్ చేయలేదురా" గుటకేసి బదులిచ్చాడు అప్పారావు.

తాతతో ఏం పని?

"గాంధీ తాత గురించి నాలుగు ముక్కలు చెప్పమంటే అలా దేభ్యం మొహం వేసుకు చూస్తావేరా?" గద్దించాడు టీచర్ చిదానందం.

"గాంధీగారి గురించి తెలుసు కానీ, ఆయన తాత గురించి తెలియదు మాస్టారూ" నీళ్లు నమిలాడు ఐదో తరగతి బాబ్జీ.

విదేశాలలో MBBS. ఫిలిప్పీన్స్ ముందంజ

దవావో మెడికల్ స్కూల్

ఏటా లక్ష మందికిపైగా ఇంటర్ విద్యార్థులు మెడిసిన్ (MBBS)లో చేరేందుకు విశ్వప్రయత్నం చేస్తున్నారు. మన రాష్ట్రంలో MBBS సీట్లు పరిమితం. దాంతో పోటీపడేవారిలో ఐదు శాతానికి మించి విద్యార్థుల కు MBBS సీట్లు దక్కడం లేదు. దేశవ్యాప్తంగా కూడా ఇదే పరిస్థితి. మేనేజ్‌మెంట్ కోటా సీట్లు చాలాచుండికి గగన కుసుమాలు.అందుకే విదేశాల్లో MBBS కోర్సుకు విద్యార్థులు సిద్ధపడుతున్నారు. మన దేశం నుండి చైనా, ఉక్రెయిన్, కిరిగిస్తాన్, సెంట్రల్ అమెరికా, ఫిలిప్పీన్స్ మొదలైన విదేశాలకు విద్యార్థులు వైద్యవిద్యకై తరలి వెళ్ళుతున్నారు. ఈ నేపథ్యంలో ఫిలిప్పీన్స్‌లో MBBS కోర్సు చేసినవారి అనుభవాలు, అక్కడి కోర్సు వివరాలు, ఫీజు విధానం, అక్కడి పరిస్థితులు MBBS కోర్సు చేయ బోయే విద్యార్థులకు పరిచయం చేస్తున్నాం.

ఫిలిప్పీన్స్‌లో 90% కుపైగా ప్రజలు ఆంగ్ల బాషలో మాట్లాడుతారు. అందువలన విద్యార్థులకు భాష సమస్య ఉండదు. మిగిలిన దేశాలలోలాగా విద్యార్థులు మరో భాష నేర్చుకోవల్సిన అవసరం ఉండదు ఫలితంగా సమయం వృధాకాదు. విద్యాబోధన ఇంగ్లీషు మాధ్యమంలో ఉంటుంది. భౌగోళికంగా భారతదేశం, ఫిలిప్పీన్స్ దాదాపు ఒకేలా ఉంటాయి. ఫలితంగా వాతావరణ పరిస్థితులు మన విద్యార్థులకు అనుకూలంగా ఉంటాయి.

దవావో మెడికల్ స్కూల్ ద్వారా పొందిన MBBS (అక్కడ సర్టిఫికెట్‌ను MDగా ఇస్తారు) సర్టిఫికెట్‌కు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉంది. అక్కడ చదివిన విద్యార్థుల ద్వారా వారి ప్రాక్టికల్ అనుభవాలను మరియు అక్కడ చదివించిన తల్లిదండ్రుల అభిప్రాయాలను గమనిద్దాం.

మెడిసిన్‌లో చేరాలనుకునేవాలికి ఫిలిప్పీన్స్‌లోని దవావో మెడికల్ స్కూల్ మంచి అవకాశం... ఎందుకంటే...

- ఇంగ్లీషు మీడియంలో బోధన
- భౌగోళిక పరిస్థితి, వాతావరణాల్లో సారూప్యం.
- రెండు దేశాల ఆరోగ్య సమస్యలు, వైద్య విధానం లోనూ సారూప్యం.
- చక్కటి తెలుగు భోజనం.
- విద్యార్థినీ, విద్యార్థులకు విడివిడిగా హాస్టల్ వసతి, రక్షణ ఏర్పాట్లు.
- అతి సాధారణ ఫీజులు– తొమ్మిది దఫాలుగా చెల్లించే సదుపాయం.
- ప్రాంతీయ కార్యాలయం హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, వరంగల్‌తోపాటు కొన్ని పెద్ద నగరాల్లో శాఖలు ఉండటం.
- ఎప్పటికప్పుడు విద్యార్థులను సమన్వయపరిచే ప్రాంతీయ కార్యాలయం.
- ప్రవేశం నుంచి కోర్సు పూర్తయ్యేంతవరకు అందు బాటులో ఉండే నిర్వాహకులు.

అదనపు వివరాలు కావాల్సినవారు సంప్రదించాల్సిన చిరునామా

DAVAO MEDICAL SCHOOL
Admissions Recruitment Office,
South India, 5th floor, beside Prime Hospital.
Ameerpet, **Hyderabad.**
Ph: 040-6666 6669/60.

Branch offices

- **Vijayawada:** 3rd Floor, DRR Complex, Chuttugunta, Eluru Road, Ph: 0866-6666 600. Cell: 8977 200 222.
- **Visakhapatnam:** 403, Vanitha Residency, Srinagar, Dwaraka Nagar, Ph: 0891-6666 660, 8977 300 222
- **Warangal:** 2nd floor, ABK Mall, Near Old Bus Depot, Cell: 8143 100 222, 8143 200 222

❍ డాక్టరు వృత్తిలోఉన్న నేను మా కుమార్తెలను మంచి వైద్య విద్యను అందించుట కొరకై చైనా, ఉక్రెయిన్, కిరిగిస్తాన్, సెంట్రల్ అమెరికా, ఫిలిప్పీన్స్ మరియు కొన్ని ఇతర విదేశాలకు స్వయంగా వెళ్లి సర్వే చేసిన తర్వాత ఫిలిప్పీన్స్ లోని విద్యా విధానం, వసతి సౌకర్యాలు, ఫీస్ చెల్లించే విధానం నాకు నచ్చి నా ఇరువురి కుమార్తెలను అక్కడే మెడిసిన్ చేయించాను. వీరు ఇరువురు ఇప్పుడు మన రాష్ట్రంలోనే డాక్టర్ వృత్తిలో నిపుణులైన వైద్యులుగా గొప్ప స్థితిలో ఉన్నారు వారు ప్రాక్టీస్‌లో ఈ స్థితిలో ఉండటానికి కారణం దవావో మెడికల్ స్కూల్. ఈ అవకాశాన్ని అందించిన ఆ కళాశాలకు వారి ప్రాంతీయ కార్యాలయానికి ధన్యవాదములు.

– డా॥రమేష్ Cancer Analist, హైదరాబాద్

❍ నా పెద్దకుమార్తె క్రితము సంవత్సరం దవావో మెడికల్ స్కూల్, ఫిలిప్పీన్స్‌లో ప్రవేశము పొందింది. అక్కడి విద్యావిధానము విద్యార్థి, పేషంట్ల నిష్పత్తి, క్లినికల్ రొటేషన్స్, వసతి, రక్షణ ఏర్పాట్లు చాలా బాగుంటాయి దవావో మెడికల్ స్కూల్‌తో నాకు ఉన్న ప్రత్యక్ష అనుభవం ద్వారా నా రెండవ కుమార్తెనుకూడా అక్కడే మెడిసిన్ చేయించాలనుకొని ఆ కళాశాల అనుసంధాన సంస్థ ద్వారా అడ్మిషన్ తీసుకున్నాను మధ్యతరగతి తల్లిదండ్రులకు కూడా తమ పిల్లలను వైద్యవిధ్య చందివించుటకు ఈ కళాశాల చాలా అనువైనదని నా అభిప్రాయం.

– ఆచార్య, ఒంగోలు

❍ విదేశాల్లో మెడిసిన్ చేసిన విద్యార్థులకు మెడికల్ కౌన్సెల్ ఆఫ్ ఇండియా (ఎంసిఐ) స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహిస్తుంది. ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన వారే భారతదేశంలో డాక్టర్లుగా ప్రాక్టీసు చేయడానికి అర్హులు. ఎంసిఐ నిర్వహించే స్క్రీనింగ్ టెస్ట్‌లో నేను దేశంలో మొదటి ర్యాంకు సాధించాను. అందుకు కారణం దవావోలో టీచింగ్, ప్రాక్టికల్ ఎక్స్‌పీరియన్స్. ఇది మన దేశ వైద్య విధానానికి చాలా దగ్గరగా ఉంటుంది. అమ్మాయిలను విదేశాలకు పంపించవచ్చా అని మొదట మా ఇంట్లో ఎంతో ఆలోచించారు. దవావో అమ్మాయిలకు ఎంత సేఫ్ ప్లేసో అక్కడ చేరిన తరవాత అర్థం అయింది. అవసరమైన సూచనలు, పర్యవేక్షణ ఏ సమయంలోనైనా మాకు అందుబాటులో ఉండేవి. అందుకే నేను మనస్ఫూర్తిగా కోర్సుపై లగ్నం చేయగలిగాను అందుకు మా కళాశాల నిర్వాహకులకు ధన్యవాదాలు.

డా॥ శృతి, USA
MCI Screening Test All India 1st Rank

❍ నేను ఫిలిప్పీన్స్‌లోని దవావో మెడికల్ స్కూల్‌లో మెడిసిన్ పూర్తిచేశాను. కోర్సులో చేరబోయే ముందు ఎంతో భయపడ్డాను. మా ఇంట్లో కూడా ఎంతో ఆలోచించారు. ఎందుకంటే మా తల్లిదండ్రులు ఇద్దరు డాక్టర్ వృత్తిలో ఉన్నత స్థాయిలో ఉన్నారు. అక్కడ చేరిన తరవాత నేను చాలా హ్యాపీగా ఫీలయ్యాను. ఇరు దేశాల వాతావరణం ఒక్క తీరుగానే ఉంటుంది. దీంతో ఇరు దేశాల జబ్బులు, వాటికి ఇచ్చే మందుల్లో సిమిలారిటీ కనిపిపిస్తుంది. మెడిసిన్ సబ్జెక్టులు, ప్రాక్టికల్స్ మన ఆస్పత్రుల మాదిరే ఉంటాయి. ఫిలిప్పీన్స్‌లో మెడిసిన్ చేయడం వల్ల మన రాష్ట్రంలో చదవలేదనే బాధ లేనేలేదు.

–డా.నిఖిలేష్, హైదరాబాద్, గాంధీ హాస్పిటల్

ఇస్త్రీ గోవిందు!

బెంగళూరు సమీపంలోని మల్లేశ్వరంలో ఇస్త్రీ వాలా గోవిందు అంటే తెలియని వారుండరు. ఎందు కంటే... గత 25 ఏళ్లుగా గోవిందరాజు ఉరఫ్ గోవిందు అక్కడే రోజుకు 8 నుంచి 10 గంటల పాటు నిల్చుని, ఏడు కిలోల బరువుండే ఇస్త్రీపెట్టెతో చుట్టుపక్కల అపార్ట్‌మెంట్ వాసుల బట్టలు ఇస్త్రీ చేస్తూ కనిపిస్తాడు. ఇందులో ఏం విశేషం ఉందనుకోకండి... ఆయన తండ్రి కూడా 50 ఏళ్ల పాటు అక్కడే ఇస్త్రీవాలాగా పనిచేశాడు. కావునే గోవిందు అంత ఫేమస్.

ప్రతీరోజూ ఉదయమే కురుబర హళ్లి నుంచి సైకిల్ మీద ఆరు కిలోమీటర్లు ప్రయాణించి మల్లేశ్వరానికి చేరుకుంటాడు గోవిందు. ఉదయం నుంచి రాత్రి పొద్దుపోయేదాకా ఆయన ఇస్త్రీ చేస్తూనే ఉంటాడు. ఆ ప్రాంతమంతా అపార్ట్‌మెంట్లు ఉండటంతో తన సెల్‌ఫోన్ నెంబర్‌ను అందరికీ ఇచ్చాడు. ఇస్త్రీకి బట్టలుంటే అపార్ట్‌మెంట్ వాసులు గోవిందుకు ఫోన్ చేస్తారు. '' అయితే ఈ మధ్య నాకు పోటీగా చాలామంది వచ్చేశారు. వారిలో చాలామంది నా దగ్గర శిష్యరికం చేసినవారే'' అని గోవిందు అన్నారు. పడవ తరగతి చదువుకుంటున్నప్పుడే గోవిందు తన తండ్రి వద్ద ఈ పనిలో చేరాడు. అప్పటి నుంచి వారానికి ఐదు రోజులు మల్లేశ్వరంలో, మిగతా రెండు రోజులు ఇన్‌ఫాంట్రీ రోడ్‌లో ఉన్న అపార్ట్‌మెంట్లలో ఇస్త్రీ చేస్తుంటాడు.

నిజానికి గోవిందు కుటుంబ చరిత్ర పెద్దదే. బెంగళూరు శివార్లలోని గొల్లహళ్లిలో వీరి కుటుంబానికి అప్పట్లో వ్యవసాయ భూమి ఉండేది. అయితే వ్యవసాయం చేసుకునేంత స్థోమత లేకపోవడంతో సిటీలోకి వచ్చేశారు. '' గతంలో మా పొలాల్లో రాగులు పండించేవాళ్లం. అయితే బోర్‌వెల్ వేయించాలంటే మూడు లక్షలు ఖర్చుపుతాయని తెలిసి వ్యవసాయం మానేశాం. పైగా వ్యవసాయ కూలీలు దొరకడం కూడా కష్టమైంది. మాకున్న మూడు ఆవులు కూడా సరైన పోషణ లేక మరణించాయి. అందుకే తప్పని పరిస్థితుల్లో నాకు చేతనైన పనిలోనే కుదిరాను'' అని గోవిందు తెలిపారు. ఆయనకు ముగ్గురు సోదరులు. వారంతా రోజువారి కూలీ పనులు చేస్తుంటారు.

ఐరన్ బాక్స్‌లో బొగ్గుల కోసం రోజూ వంద రూపాయలు ఖర్చు చేస్తే... పొద్దుపోయేసరికి 400 రూపాయలు సంపాదిస్తాడు గోవిందు. ఈ రోజుల్లో ఎల్క్ట్రిక్ ఐరన్ మెరుగు కానీ కరెంట్ కనెక్షన్ ఇచ్చేందుకు అపార్ట్‌మెంట్లలో ఎవరూ ముందుకురావడం లేదని, అందుకే ఇంకా బొగ్గుల మీదనే బండి నడిపిస్తున్నానని ఆయన వాపోయారు. అయినప్పటికీ తన ముగ్గురు కూతుళ్లను గోవిందు ఇంగ్లీషు మీడియం స్కూలులో చదివిస్తున్నాడు. '' నా కూతుళ్లను బాగా చదివించాలనుకుంటున్నాను'' అంటున్న గోవిందు కళ్లలో ఈ మాట అంటున్నప్పుడు మెరుపు కనిపిస్తుంది. ■

వాల్లుంటేనా...

ఈవారం కవిత

అడవి పచ్చదనం
ఎచ్చదనం
అంతర్ధానం అయినంకనే
తెలుస్తది

ఊరి సుట్టుముట్టున్న
గుట్టలు
నోట్ల కట్టలుగా మార్పిడి
చెందుడు

వాల్లుంటేనా ...!

వాటిని దోసవక్కలోలె
కోస్కుతిందురా
ఆ నల్ల రాళ్లకు రెక్కలు
మొలుచునా

ఇషారా చేస్తే చాలు

రాయీ కదలక పోవు
రాజకీయ నాయకుడూ మెదలక పోవు

★★★

పంపకం చేసిన భూములు జాగలు
ప్లాట్లుగా మారి నోట్లెకు పోవుడు

వాల్లుంటేనా ...!

జెండాలెగిరి నినాదాలు నిలిచిన ఆ జాగలల్ల
కనీలు పాతుదురా, కన్నెత్తి సూస్తురా
భూమి తల్లిని పోగులు పెడుతురా

అలికిడి ఆసరా ఉంటే

ఇరువాలు మూడుసాల్లు దున్నుకొని
పుట్టెడు పుట్టెడు దినుసులు పండిస్తురు

★★★

పట్నం పట్టిన భూస్వాముడు
పల్లెల దిగిండు, జెండా పట్టిండు

వాల్లుంటేనా ..!

భూమి తలకాయకు సుట్టుకొని
ఎట్టి చేయించుకున్న అగ్ర అహంకారులు
మల్లా గడీలకు సున్నాలెట్లా ఎస్తురు

కై నీడ కనపడితే సాలు

పట్నం దాటి కాలు తర్ర బెడుతురా
ఖరీదైన కార్లల్ల ఊల్లెకొస్తురా

★★★

వాల్లు నడిచిన పిల్ల బాటలు
వాల్లు నిలిచిన పరుపు బండలు
దున్నిన సాల్లల్ల నెత్తుటి ఇత్తనాలు
ఆ జ్ఞాపకాలు జమిడిక పలుకులు

వాల్లుంటేనా .. వాల్లుంటేనా ...

– అన్నవరం దేవేందర్,
94407 63479

ఆగస్టు 4 నుండి ఆగస్టు 10 వరకు డా. పి.ఎ. రామన్

మేషం: అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

ఆహ్వానాలు, ముఖ్యమైన పత్రాలు అందుకుంటారు. ఖర్చులు అధికం. అవసరాలకు కావలసిన ధనం సర్దుబాటు చేసుకుంటారు. వ్యవహారాలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలలో ఉత్సాహం నెలకొంటుంది. శనివారం నాడు పనులు హడావుడిగా ముగిస్తారు. సంతానానికి ఉన్నత విద్యావకాశం లభిస్తుంది. ఉద్యోగస్తులు, అధికారులు ధన ప్రలోభాలకు దూరంగా ఉండాలి. ప్రయాణం తలపెడతారు.



తుల: చిత్త 3,4; స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు

కుటుంబ విషయాలపై మరింత శ్రద్ధ వహిస్తారు. రావలసిన ధనం ఆలస్యంగా అందుతుంది. ఆకస్మిక ఖర్చులు ఆందోళన కలిగిస్తాయి. ముఖ్యమైన వ్యక్తులను కలుసుకుంటారు. వ్యవహార ఒప్పందాలు వాయిదాపడతాయి. పెద్దల గురించి ఆందోళన చెందుతారు. ఇతరుల విషయాలకు దూరంగా ఉండాలి. ఉద్యోగ బాధ్యతల్లో మార్పులు, పనిభారం అధికం. అధికారులకు స్థాన చలనం సంభవం.



వృషభం: కృత్తిక 2,3,4; రోహిణి, మృగశిర 1,2 పాదాలు

మీ ఆలోచనలు కార్యరూపం దాల్చుతాయి. ఆదాయ వ్యయాలకు పొంత ఉండదు. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పనుల్లో ప్రతికూలతలుంటాయి. ముఖ్యమైన వ్యవహారాల్లో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. వ్యాపారాల్లో నష్టాలను అధిగమిస్తారు. ఏజెన్సీలు, లీజు, కాంట్రాక్టులకు అనుకూలం. ఉద్యోగ బాధ్యతల్లో ఏకాగ్రత ప్రధానం.

వృశ్చికం: విశాఖ 4వ పాదం; అనూరాధ, జ్యేష్ఠ

మీ ఆధిపత్యం అన్నిచోట్లా పనిచేయదు. లౌక్యంగా పనులు చక్కబెట్టుకోవాలి. బంధువులతో పట్టింపులు తలెత్తుతాయి. మీ తప్పిదాలను సరిదిద్దుకోవడం మంచిది. ఆదాయానికి మించి ఖర్చులుంటాయి. కొన్ని అవసరాలు వాయిదా వేసుకుంటారు. ఆది, సోమవారాల్లో వ్యవహారాలు, పనులు స్వయంగా చూసుకోవాలి. నూతన పెట్టుబడులు, కాంట్రాక్టుల విషయంలో పునరాలోచన మంచిది.

మిథునం: మృగశిర 3,4; ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పాదాలు

ఆదాయానికి తగ్గ ఖర్చులుంటాయి. పన్నులు ఇతర వాయిదాలు సకాలంలో చెల్లిస్తారు. స్త్రీలకు ఆహ్వానాలు అందుతాయి. కుటుంబ విషయాలపై శ్రద్ధ వహిస్తారు. మీ యత్నాలు గుట్టుగా సాగించండి. పనులు సకాలంలో పూర్తికాక విసుగుచెందుతారు. ఆరోగ్యం మందగిస్తుంది. రాజీ మార్గంతో సమస్యలు పరిష్కరించుకోవాలి. వృత్తి, వ్యాపారాల్లో ఆటంకాలను అధిగమిస్తారు.



ధనస్సు: మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. వ్యవహారాల్లో సరైన నిర్ణయాలు తీసుకుంటారు. ఆదాయ వ్యయాలకు పొంతన ఉండదు. మంగళ, బుధవారాల్లో కొన్ని విషయాలు చూసీచూడనట్టు వ్యవహరించాలి. గత అనుభవంతో ఒక సమస్యను అధిగమిస్తారు. పనులు, కార్యక్రమాలు మందకొడిగా సాగుతాయి. వృత్తి, వ్యాపారాల్లో ఒడిదుడుకులను అధిగమిస్తారు.



కర్కాటకం: పునర్వసు 4వ పాదం; పుష్యమి, ఆశ్లేష

శ్రమాధిక్యతతో పనులు పూర్తి చేస్తారు. వ్యవహారాలు స్వయంగా చూసుకోవాలి. ఏ అవకాశం కలిసిరాక నిరుత్సాహం చెందుతారు. ఆది, సోమవారాల్లో ఒప్పందాలు, నగదు చెల్లింపుల్లో ఏకాగ్రత వహించండి. ఉద్యోగ యత్నంలో బిడియం తగదు. వ్యాపారాల్లో ఆటంకాలను అధిగమిస్తారు. నూతన పెట్టుబడులు, వ్యాపార విస్తరణలకు సమయం కాదు. బంధుమిత్రులతో విభేదిస్తారు.

మకరం: ఉత్తరాషాఢ 2,3,4; శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

దీర్ఘకాలిక పెట్టుబడులు, వ్యాపారాలు, కాంట్రాక్టుల విషయంలో ఒక నిర్ణయానికి వస్తారు. అప్రయత్నంగా ఒక అవకాశం కలిసివస్తుంది. ఆతీయులతో ఉల్లాసంగా గడుపుతారు. ఊహించని ఖర్చులు ఆందోళన కలిగిస్తాయి. ఆది, గురువారాల్లో కొన్ని సంఘటనలు మనస్థిమితం లేకుండా చేస్తాయి. ఆరోగ్యం విషయంలో అలక్ష్యం తగదు. వాపారాల్లో నష్టాలను అధిగమిస్తారు.

సింహం: మఘ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

మీ మాటకు సర్వత్రా మంచి స్పందన లభిస్తుంది. వాయిదాపడిన పనులు పూర్తి చేస్తారు. దంపతుల మధ్య అన్యోన్యత నెలకొంటుంది. మంగళ, బుధవారాల్లో వ్యవహారాలు స్వయంగా చూసుకోవాలి. దళారులను విశ్వసించవద్దు. ఖర్చులు పెరిగినా భారమనిపించవు. మీ అంచనాలు, ఊహలు ఫలిస్తాయి. వ్యాపార విస్తరణ, ప్రాజెక్టులు, సంస్థలకు అనుమతులు లభిస్తాయి.



కుంభం: ధనిష్ఠ 3,4; శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

కుటుంబ, ఆర్థిక పరిస్థితులు మెరుగుపడతాయి. మానసికంగా కుదుటపడతారు. ఆదాయ వ్యయాలు సంతృప్తికరం. మంగళ, శనివారాల్లో హామీలు, నగదు స్వీకరణ, చెల్లింపుల్లో జాగ్రత్త. సంతానానికి ఉన్నత విద్యావకాశం లభిస్తుం ది. పెట్టుబడులు, పొదుపు పథకాలు లాభిస్తాయి. ఉద్యోగస్తులకు ఒత్తిడి, పనిభారం అధికం. వృత్తిపరమైన ఆటంకాలు అధిగమిస్తారు.



కన్య: ఉత్తర 2,3,4; హస్త, చిత్త 1, 2 పాదాలు

శుభవార్తా శ్రవణం, కార్యసాధనలో జయం పొందుతారు. కుటుంబ సభ్యులతో వేడుకలు, శుభకార్యాల్లో పాల్గొంటారు. స్త్రీల ప్రతిభకు గుర్తింపు, అవకాశాలు కలిసివస్తాయి. ఆదాయ వ్యయాలు సంతృప్తికరం. విలువైన వస్తువులు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు. గురు, శుక్ర వారాల్లో అవగాహన లేని విషయాలకు దూరంగా ఉండాలి. వ్యాపారాల్లో నష్టాలు, ఆటంకాలు తొలగుతాయి.

మీనం: పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

మీ ఇష్టాయిష్టాలను సున్నితంగా వ్యక్తం చేయండి. తొందరపాటు నిర్ణయాలు తగవు. అనుభవజ్ఞుల సలహా పాటించండి. ఆదాయానికి తగ్గట్టు ఖర్చులుంటాయి. రుణం తీర్చాలన్న మీ ఆలోచన ఫలిస్తుంది. గురు, శుక్ర వారాల్లో మీపై శకునాలు, ఇతరుల వ్యాఖ్యల ప్రభావం అధికం. ఆర్థిక,వ్యాపార లావాదేవీలు గోప్యంగా ఉంచండి. భాగస్వామికులతో జాగ్రత్త. ఉద్యోగ యత్నం ఫలిస్తుంది.

అంకెలతో అదృష్టం

ఐ.బి. సాహు
సెల్ : 95810 94208, 90142 48124

పుట్టిన ప్రతి మనిషికీ పేరుంటుంది. పేరొచ్చిన మహానుభావులూ, తృప్తికరమైన జీవితాన్ని అనుభవించే తెలివైన వారిలో 90 మంది పేరు మార్చుకున్నవారే!

ఇందిరాగాంధీ, శ్రీశ్రీ, రజనీకాంత్, బాపూ, ఇళయరాజా ఇలా ఎందరో... వీరంతా పేరు మార్చుకున్నవారే, పేరు మారినవారే! పేరు మారినంత మాత్రాన, పేరులో అక్షరాలు మారినంత మాత్రాన జీవితం మారిపోవడం... ఇదెలా సాధ్యం?

పేరులో వైబ్రేషన్ ఉంటుంది. అది ఆ పేరులోని అక్షరాల్లో నిక్షిప్తమై ఉంటుంది.

అయితే ఆ వైబ్రేషన్ పాజిటివ్ కావచ్చు, నెగెటివ్ కావచ్చు. తెలియనితనంతో పెట్టుకున్న పేరు నెగెటివ్ అయితే మనిషి ఆ వైబ్రేషన్ సుడిగుండంలో కొట్టుకుపోవాల్సిందే!

అందుకే మనిషికి కానీ, కంపెనీలకు కానీ, నామకరణం చేసేటప్పుడే పాజిటివ్ వైబ్రేషన్ పుష్కలంగా ఉండేలా చూసుకోవాలి.

నామకరణం ఏనాడో జరిగిపోయినా ఫర్వాలేదు, ఇప్పుడు పేరు మార్చి కానీ, అక్షరాలు మార్చి కానీ పాజిటివ్ వైబ్రేషన్‌లోకి తెచ్చుకుంటే జీవితం మరి సెలబ్రేషనే!

పాఠకులు ఈ క్రింది వివరాలను వ్రాసి పంపండి.

1. పేరు.....
2. పుట్టిన తేదీ .....

(తేదీ లేనివారు 1 నుండి 52 వరకూ ఏదో ఒక సంఖ్య వ్రాయండి.)

3. పుట్టిన సమయం .....

(లేకపోయినా ఫర్వాలేదు)

4. పుట్టిన ఊరు .....

(గ్రామమైన పక్షంలో దగ్గరలో ఉన్న పట్టణం)

ఎన్.వి.కె.ఎన్., మధురై

ప్రాచీన గ్రంథాలలో పేరుకు సంబంధించి పైథాగరస్ సిద్ధాంతాన్ని గమనించియున్నాను. నేను పరిశీలించినవి మీకు పంపిస్తున్నాను. మిమ్మల్ని కలిసిన తరువాత నాకు కొన్ని స్థిర అభిప్రాయాలు సంఖ్యాశాస్త్రం పట్ల ఏర్పడ్డాయి. ఒక పేరులో అచ్చులు, హల్లులు విడదీసి ఫలిత సాధన గావించుటలో నా సందేహం తీర్చగలరు.

మీ పరిశీలనలు వాస్తవంగా అద్భుతంగా ఉన్నాయనే చెప్పవచ్చు. ఒక్క అన్వయం విషయంలో తప్ప. మీ పరిశీలనకు ఉపయోగించిన అక్షరాలు 51. ఈ లెక్క ప్రస్తుత కాల మాన పరిస్థితిలో వాడుకలో లేదు. అప్పటి వాడుకలో సాధ్యాంకం, సాధకాంకం విరివిగా వాడేవారు. ఈ గణనలో ఒక వ్యక్తి పేరులో ధన సంఖ్య, ఋణ సంఖ్య, శూన్య సంఖ్యలు గణింపబడేవి. ఈ సంఖ్యలన్నీ ఒక ప్రత్యేక పద్ధతిలో సాధ్యాంక శేషం, సాధక శేషం రెండూ సమానంగా ఉన్న సంఖ్యను ఉత్తమమైన సంఖ్యగా గణించేవారు. ఈ పద్ధతిలో ప్రతి అక్షరమును విశిష్ట పద్ధతిలో లెక్కించవలెను. స్వరములు అనబడే పదహారు అక్షరములు, హల్లులు అనబడే 35 అక్షరములు స్వభావ గుణములు ఆ కాలంలో వివరించబడ్డాయి. స్వరములు (అచ్చులు) స్వప్రకాశములు. హల్లులు ప్రకాశము లేనివి. హల్లు స్వరంతో కలిసినపుడు మాత్రమే అవి అక్షరమై విశేష శక్తిని పొందగలుగుతున్నాయి. ఈ భావననే పైథాగరస్ స్వీకరించడం జరిగింది. నోడ్స్, రీడ్స్ అంటూ పైథాగరస్ ప్రవచించిన సిద్ధాంత మూల భావన భారతీయ మూలాల నుండి ఆవిర్భవించినదే. ప్రాచీన శాస్త్ర ప్రకారం ప్రతి అక్షరం ఏ పద్ధతిలో ఉపయోగించాలి అనే అంశంతో పాటు ఏ లక్షణాలలో ఉంటాయో అనేది విస్తారంగా వివరణ ఇవ్వడం జరిగింది. అటువంటి గ్రంథాలు ఈ రోజున లభించడం అరుదుగా ఉంది. ఉ కారం బలాన్ని పెంచే లక్షణం కలిగి కాలము, కాల చక్ర శుభాశుభములను తెలియజేస్తుంది. ఇదేవిధంగా 51 అక్షరముల భావ రూప విశిష్టతలను ఎంచి నామకరణం చేసేవారు. మాతృక లక్షణములు హల్లులు స్వరముల సంయోగంలో ఏర్పడే పదాలు వెరశి అద్భుతంగా కుదిరే పేరు. ప్రాచీన కాలంలో ఈ రోజులలో ఉన్న మేధాచౌర్యం లేదు. ఈ రోజుల్లో ఉన్న నెగెటివ్ థింకింగ్ లేదు. కారణం సాధ్యాంక సాధకమైన పేరు అమర్చడమే. ముందుగా ప్రాచీన కాల విజ్ఞానం గడించండి. ఆపై ఫలిత సాధన కేవలం సంఖ్యా ప్రధానమే ముఖ్యోద్దేశ్యమైనపుడు ఫలిత సాధనల్లో ఏ పేరులోను తేజస్సు ఉండదు సరికదా శక్తి విహీనమైన పేర్లే అనుసరణలో ఉంటాయి. మీరు ఇంకొంత పరిశీలన చేయగలరని నా భావన.

చిరస్మరణీయురాలు శకుంతలాదేవి వైబ్రేషన్ 13. ఈ పద మూడు శకుంతలాదేవి స్థానాన్ని ఎంత ఎత్తులో తీర్చిదిద్దిందో ప్రపంచానికే తెలుసు. ఆంగ్లభాషలోని ఒక్కో విభాగాన్ని పేరు ప్రక్కన వ్రాసుకుంటూ తిరిగి 18 బ్లాస్ నంబర్ అని అభివర్ణించేవారిని శకుంతలాదేవి చూసి ఉంటే ఎంత బాధపడేవారో. ఆ ఖర్మ ఆమెకు పట్టనందుకు భగవంతునికి వేనవేల నమస్కారాలు అర్పించుకోవడం మినహా మరో దారిలేదు. ప్రపంచంలో ఎక్కడైనా తమ తమ భాషా సంస్కృతులను అత్యున్నత స్థాయిలో అభివర్ణించేవారు గొప్పవారు. తమిళ న్యూమరాలజి, కేరళ న్యూమరాలజి, అస్సాం న్యూమరాలజి, చైనీస్ న్యూమరాలజి, ఈజిప్ట్ న్యూమరాలజి, రోమన్ న్యూమరాలజి అంటూ ఎన్నో ఉన్నాయి. ఎక్కడైనా మీరు మన తెలుగు న్యూమరాలజిని చూశారా కనీసం విన్నారా! మన చరిత్ర పుటల్లో ఉన్న అతి సూక్ష్మ అంశాలు కనుగొని ఓ 'పైథాగరస్' ప్రపంచ వ్యాప్తుడైనాడు ఇవే మూల అంశాలు ఆధారంగా 'కీరో' ప్రపంచ ఖ్యాతి గడించాడు. మనవారు మాత్రం వారు వదిలేసిన భాగాలను మహాగొప్పగా భుజకీర్తులుగా మార్చేసి అసలు సిద్ధాంతాలకు మసిపూయడమే అద్భుత కార్యంగా వర్ణిస్తున్నారు. నిస్సిగ్గుగా కాపీ కొట్టడం తప్ప. ఈ విషయంలో మీ పరిశీలన ఎందరినో వెనక్కి నెట్టేయడమే కాకుండా ఖచ్చితమైన సంఖ్యాశాస్త్రాన్ని మీరు త్వరలోనే ఆకళింపు చేసుకోగలరని ఆశిస్తున్నాను. శుభమ్.

కె.సి.ఎన్., చిత్తూరు

నా పేరును మీరు పరిశీలించి శక్తివంతంగా మార్చగలరు. నా పేరులో పాజిటివ్ వైబ్రేషన్‌ను సూచించి నా సమస్యను పరిష్కరించగలరు.

మీ జన్మ విధాన వైబ్రేషన్లలో 5వ వైబ్రేషన్ ప్రభావం అధికంగా ఉంది. మీ డేటాఫ్ బర్త్ ప్రకారం 1,5,6 వైబ్రేషన్స్ పాజిటివ్ వైబ్రేషన్స్‌గా గణించవలసి ఉన్నప్పటికీ ఈ వైబ్రేషన్స్ మొత్తంలో మీ పేరు ఉండడం వలన టాలీ అయ్యే అంశాలు- 1. విద్య- ఫైనాన్స్‌కు సంబంధించింది అయినప్పటికీ కన్స్ట్రక్షన్ ఫీల్డ్ వైపు వృత్తి స్థిరపడడం. 2. వివాహం 1986లోపు జరిగి ఉండాలి. 3. స్వంత వ్యాపారం అంటూ ధననష్టం జరిగి ఉండాలి. మీరు రాసిన ఉత్తరం ప్రకారం ఇవన్నీ ఇదే తీరుగా జరిగాయి. ఇక వైబ్రేషన్స్ ప్రభావం గణించినపుడు మొదటి వైబ్రేషన్ మీ ప్రొఫెషన్‌ను నిర్ధారించడంలో గణనీయ శక్తిని కలిగి ఉంది. ఈ శక్తి కారణం వల్ల బాంకింగ్ రంగంలో స్థిరపడవలసిన మీరు కన్స్ట్రక్షన్ వైపు మళ్ళించబడ్డారు. ఈ మళ్ళింపు ప్రభావం వెనుక శక్తిని మీరే నేనో మార్చలేం. శక్తి స్థాయిని మార్చడం మనిషి వల్ల కాదు. రెండవ వైబ్రేషన్ ప్రభావం వల్ల సబార్డినేషన్ స్థాయి 54 ఏళ్ళ వరకు కొనసాగుతుంది. మూడవ వైబ్రేషన్ ప్రభావం ధనంపైన, నాలుగవ వైబ్రేషన్ ప్రభావం సంతానం విషయంలోను తమ తమ శక్తి స్థాయిలను ప్రదర్శిస్తూనే ఉంటాయి. ఐదవ వైబ్రేషన్ ప్రభావం వల్ల స్వంత వ్యాపారం, స్పెక్యులేషన్ వైపు పరుగులు తీసినా నష్టం కారణంగా కొనసాగించడం కష్టం. ఆరవ వైబ్రేషన్ ప్రభావం వల్ల ఒడిదుడుకులు లేని వివాహ జీవితం. ఏడవ వైబ్రేషన్ ద్వితీయ స్థాయిలో ధనంపై పనిచేయడం వలన ధన సంబంధమైన చిరాకులు ఉన్నా పేరులో మార్పు ద్వారా స్థిరీకరించవచ్చు. ఎనిమిదవ వైబ్రేషన్, తొమ్మిదవ వైబ్రేషన్ తటస్థ స్థాయిలో ఉండడం వలన భవిష్యత్తులో పాజిటివ్ ఎనర్జీ లెవల్స్ పేరులో మార్పు ద్వారా సాధించగలగడంలో అతిశయోక్తి ఏమీ లేదు.

మీ పేరు స్థిర విలువ 27గా ఉంది. మనీ వైబ్రేషన్ విలువ 30 కావున మీ పేరులో 'సి' అక్షరం చేర్చాలి. పేరులో సకారం వల్ల ధన వైబ్రేషన్ శక్తిని పుంజుకుంటుంది. ప్రతి రోజు 30 సార్లు నియమంగా వ్రాసుకోవాలి. ఉదయం ఈ కోర్స్ వ్రాయాలి. సాయంత్రం మీ ప్రొఫెషన్ నిర్దిష్ట స్థాయిలో పాజిటివ్ శక్తితో ఉండడానికి ఇంటి పేరుతో సహా పూర్తి పేరు (పైన తెలిపిన పేరు) 37 సార్లు వ్రాయండి. ఏ ఇబ్బందీ తలెత్తదు.

భాషలో ప్రతి అక్షరం శక్తివంతమైనదే. అక్షర గుణధర్మం తెలియడం వల్ల పేరులో మార్పును అత్యంత శక్తివంతంగా చేయవచ్చు. పేరులో మార్పు ద్వారా అందరూ అదృష్టవంతులు కాగలరు. శుభమ్.

మీ ప్రశ్నలు పంపవలసిన చిరునామా : అంకెలతో అదృష్టం, ఆంధ్రజ్యోతి దినపత్రిక, ప్లాట్ నెం. 76, అశ్విని లే-అవుట్, జూబ్లీహిల్స్, హైదరాబాద్ - 500 033.

మావయ్య వస్తాడంట...

★ సాయి పద్మ

12-14...

మావయ్య వచ్చాడంట...

నేను పార్వతిని. హ హ..భయపడకండి కైలాసంలో ఉండే పార్వతి కాదు. ఇక్కడే మా ఇంట్లో ఉన్న పార్వతిని. మా మావయ్య పరమశివం పెళ్లాన్ని. ఏంటి? భలే కలిసాయి అని ఆలోచిస్తున్నారా? మా అమ్మ మణెమ్మ కూడా అలాగే అంటుంది... వొసే పార్వతీ..నీదీ మావయ్యదీ జన్మ జన్మల బంధమే అని. బంధం సంగతేమో తెలీదు గాని, ఇప్పుడు బాధగా ఉంది. నాకు చాలా కడుపు నొప్పిగా ఉంది. ఈ కడుపునొప్పి రాత్రయితేనే ఎందుకొస్తుందో..చుక్కలూ చంద్రుడిలా, మావయ్య మా గదిలో కొచ్చి, తీరిగ్గా వేసుకునే చుక్కలా..!

హ్మం.. అబ్బా..కడుపు నొప్పి..పెళ్లయి రెండేళ్ల యింది. నెల క్రితం కాపురానికి పంపింది అమ్మ. శోభనం నిన్న రాత్రే..శోభనాన్ని సెక్స్ అంటారని మావయ్య చెప్పేడు.. కానీ సెక్స్ అంటే నొప్పెడుతూ ఉంటుందని ఎవరూ చెప్పలేదు.. అమ్మ కూడా చెప్పలేదు!

అబ్బా..పేగులు కదిలి, కడుపంతా ఒకటే బాధ. ఎవరో కుమ్మినట్టు ఉంది..ఎవరికీ చెప్పకండి..నిజంగా కుమ్మినట్టే..సాయంకాలం పూట రోడ్డు మీదకి పోకండి, ఎద్దులు కుమ్మేస్తాయి అనేది అమ్మ..నన్నూ, తమ్ముడ్నీ. ఎద్దేమిటి? కుమ్మడమేమిటి అనుకున్నా గానీ..కుమ్ముతుంది నిజంగా..!

హమ్మా..అబ్బ..ఎక్కడినుండో మావయ్య వస్తాడంట..మనసిచ్చి పోతాడంట..!!అనే పాత పాట వినిపిస్తోంది.

నా ఫ్రెండ్ కళ్యాణికి ఈ పాటంటే ఎంత ఇష్టమో.. రెండో చరణం కళ్యాణ వేళా..సన్నాయి మోగా. నేనే పాడతా, పాడతా అని పట్టుపట్టేది. నాక్కూడా ఆ పాట భలే ఇష్టం..రాములోరి గుళ్లో మళ్లీ మళ్లీ తిట్టేదాకా ప్రసాదాలు తెచ్చుకుని తినడం..ఆ బండలెక్కి ఈ పాట పాడటం..భలే ఉండేదిలే!!

''రెండేళ్ల క్రితం భలే గుర్తు . ఈ పాట..పాడుకుంటూ, గెంతుకుంటూ ఇంటికొచ్చానా..అమ్మ వెంటనే నా పరికిణీ చూసి..పెద్దదానివయ్యావే అంది. స్నానం నాడు మావయ్య వచ్చాడు, అమ్మమ్మతో సహా..

రెండు నెలల్లో నా పెళ్లి...పొడుగ్గా వేలాడే ఘాగ్రా డ్రెస్ కొనమంటే చీర కొన్నాది అమ్మ. ఎంత ఏడ్చానో. కానీ నా ఫ్రెండ్ చెప్పింది చీర మళ్లీ లంగా కుట్టించేసుకోవచ్చని..భలే కదూ..అప్పుడు హాయిగా నడవొచ్చు కాళ్లకి అడ్డం పడకుండా!

మళ్లీ మళ్లీ చాలా నొప్పిగా ఉంది.. పుండల్లాగా తిరుగుతోంది కడుపులో..ఇంకా కింద కూడా..వొళ్లంతా పచ్చిగా ఉంది. అమ్మమ్మకి చెప్తే, మొదట్లో అలాగే ఉంటుంది...తర్వాత అలవాటైపోతుంది..అన్నది అలవాటవుతుందా..?

అమ్మమ్మ నాటు మందు తెచ్చింది ఈ నొప్పి గురించి ఎవరికీ చెప్పకూడదటగా..ఎవరన్నా అడిగితే సిగ్గు పడాలంట..కుడుం తెచ్చి పెట్టింది అమ్మమ్మ..బలం వస్తుందటగా..పెడుతూ చెప్పింది త్వరగా నొప్పి అనకుండా మావయ్య చెప్పినట్టు వినాలట..వింటే మావయ్య ఎటూ పోడమ్మా అంది..అంటే? పనికి కూడా వెళ్లడా ఏమో..!

త్వరగా పిల్లల్ని కనాలంట.. బోల్డు పని నాకింకా..

ఏమోలే..కళ్యాణి ఏం చేస్తోందో..హాస్టల్‌లో చక్కగా కలిసి ఉండేవాళ్లం

కళ్యాణికి ఒక విషయం చెప్పాలి..మావయ్య వస్తాడంట అనే పాట నాకిప్పుడు ఇష్టం లేదని. చిరాకేస్తోందని..!!

మావయ్య వచ్చేసాడు గా..హ్మ్మా ..!!

18-ఇక నా ఇల్లు వాడేసంట..

'హమ్మయ్య.. చీర కట్టటం వచ్చేసింది బాబూ..రెండు సార్లు కడుపుపోయిన తర్వాత, కడుపు నొప్పి ఇంకా పేరు తెలీని నెప్పులూ, బాధలూ అలవాటైన తర్వాత. అమ్మమ్మ చెప్పింది నిజమే..అలవాటై పోతుంది. కట్టుకోవటం వచ్చేసిందిగా.. ఇంక చీరలే కట్టుకో అన్నారు..కానీ వినలేదు నేను పక్కింటామెతో వెళ్లి రెండు డ్రెస్సులు కొనుక్కున్నా..భలే ఎదిరించాను కదూ..!! చెప్పినమాట వినటం మానేసావు అన్నాడు మావయ్య. కడుపుతో ఉన్నానని అమ్మమ్మ ఏమీ అనలేదు. ఈ సారి కొడుకు పుట్టేస్తే బాగుణ్ణు..!!

మొత్తానికి పూజని కన్నాను. హమ్మయ్య..నిజంగా ప్రసవం ఇంత కష్టమా..అమ్మ అంటే జాలేసింది. అమ్మమ్మ అన్నా కూడా..కానీ పూజని ఆసుపత్రిలో చూసి, అందరూ ఆడపిల్ల అని మొహం మాడ్చేసారు. మావయ్య అయితే మరీను..!

డాక్టరమ్మ మావయ్యని, నన్ను పిలిచి భలే తిట్టింది లే..ఆ అమ్మాయి వయసేమిటి, మీరు అంటించిన జబ్బులేమిటి? ట్రీట్‌మెంట్ తీసుకోవాలని తెలీదా?? అని భలే భలే తిట్టింది..ఇలా అయితే పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేసేస్తాను..అని బెదిరించింది. నిజం చెప్పనా, మళ్లీ మావయ్యతో అనొద్దు గానీ, నా చెవులకు అమృతం అంటారు చూడు అలా వినిపించింది..నిజంగా చేసేస్తే బాగుణ్ణు..మళ్లీ ఈ కడుపునొప్పులూ..కనే నొప్పులూ ఉండకుండా ఉంటే బాగుణ్ణు..!

కానీ..ఏ దిక్కు చూసినా, ఏ మొక్కు మొక్కినా దేవుడు నా గోల వినలేదు. దేవుడి పాటలు పాడకుండా మావయ్య వస్తాడంట అని పాడేనని కోపం వచ్చేసి ఉంటుంది..హ హ..

మా అమ్మమ్మా, మావయ్య కలిసి డాక్టరమ్మని బాగా దేబిరించేసారు. ఒక పిల్ల పిల్లా కాదు..ఒక కన్ను కన్నూ కాదంటగా..ఏమోలే..అందులో తొలిచూరు ఆడపిల్ల, మగపిల్లాడు లేకపోతే వంశం ఉండద ంటగా..నీ ముత్తాత పేరు నీ కన్నా తెలుసా మావయ్యా? అందామనుకున్నా..తంతాడని అనలేదు...వంశం అంట వంశం...ఈ నొప్పి నా వశం కావట్లేదు ..!

చెప్తే వినేలా లేరని లూప్ వేసింది డాక్టరమ్మ. కొన్నాళ్లు పిల్లలు పుట్టరంట కదా.. ఏమోలే..అదొక నొప్పి, జ్వరం.. పైగా మావయ్య అంటించిన జబ్బులకి బోల్డు మందులు వాడాలి. చాలా టైం పడుతుందట తగ్గడానికి. కష్టంగా నడుస్తుంటే.. ''ఇలా కులికినట్టు నడిస్తే..కుటుంబం గడిచినట్టే'' అంటూ దీర్ఘం తీసింది అమ్మమ్మ. ఈవిడ నడక చూసే తాతయ్య పారిపోయాడేమో అనుకున్నా..హ హ భలే నవ్వొచ్చింది లెండి..!

నవ్వుతుంటే అల్లుడ్ని, అత్తారింటిని గౌరవించటం మీ ఇంటా వంటా లేదన్నాడు మావయ్య.. పాట మళ్లీ గుర్తొచ్చింది ఇంటల్లుడవుతాడంట.. ఇక నా ఇల్లు వాడేనంట...

నిజంగా అర్థం అవుతోంది ఇల్లవడం అంటే ఏంటో.. వొళ్లు గుల్లవడం..ఇంకొంచెం పని నెత్తిన పడటం..పూజ ఏడుస్తోంది. మళ్లీ మాట్లాడతానేం?

ఇంటల్లుడయ్యాడంట..ఇంక నా వొళ్లు గుల్లేనంట..!!

25-వలపల్లె వచ్చి, వరదల్లె ముంచి.. వాటేసుకుంటాడట

నేనే పార్వతినండీ..ప్రేమ బాగుంటుంది కదూ..అదేంటి ప్రేమ గురించి మాట్లాడుతున్నానురా.. నిజమే, ప్రేమ బాగుంటుంది. ప్రేమతో..శృంగారం ఇంకా బాగుంటుంది. శోభనాన్నే శృంగారం అంటారు అని ఒకరు చెప్పారు. ఎవరో అడక్కండి. పెదవి దాటితే పృథివి దాటుతుంది.. నా మాట బయటికి వస్తే మావయ్యకి తెలుస్తుంది..!!

మావయ్యకి నామీద మోజుపోయింది. నాదెప్పుడూ ఏడుపుగొట్టు మొహమేనంట.. నాలాంటి పెళ్లాం ఉంటే ఎంత మందినన్నా మరుగుతారంట.. మగాడికి తప్పు కాదంటగా..?

అయితే నాదసలు తప్పు కాదు..

అతను చాలా మంచివాడు..కానీ మగాడు కదా..' నిన్ను ప్రేమించగలను, నీతో పడుకోగలను' కానీ..తనతో తీసుకెళ్లలేనని ముందే చెప్పాడు. ఎందుకని అడుగుతారేమో నాకు పెళ్లి అయింది కదా..పైగా ఆడపిల్ల కూడానూ..!

కానీ..వలపల్లె వచ్చి, వరదలా ముంచటం అంటే..

కొన్ని రోజులు ..చాలా కొన్ని రోజులు ఆడదాన్ని అవటం అంటే ఏంటో తెలిసింది. నొప్పే లేని

శృంగారం ఉంటుందని, శరీరానికో భాష ఉంటుందని, అందులో బాధల అరుపులే కాదు మైకపు మెరుపులు కూడా ఉన్నాయని..తెలిసింది అతని వల్లేగా..

రోజుకో అమ్మాయితో తిరిగి, తనతో నన్ను పోల్చే మావయ్యకి అన్యాయం చేస్తున్నానని నాకు అనిపించటం లేదు.

కానీ..'అతని' వల్ల ఒక బిడ్డ కావాలన్న నా రహస్యకోరిక..అనుకోకుండా దేవుడికి వినిపించిందేమో, నేను మళ్లీ కడుపుతో ఉన్నాను. కావాలనుకున్నాను..తల్లినీ, సంపూర్ణంగా అతని ప్రేమనీ..!!

కానీ.. దేవుడు కూడా మావయ్య లాంటి వాడే..ఇచ్చినట్టే ఇచ్చి తీసేసుకుంటాడు. మావయ్య ఇచ్చిన కానుకలు జబ్బులుగా ఇంకా ..ఏ మూలో ఉన్నాయని, వాడిన మందుల వల్ల బిడ్డ ఎదుగుదల లేదని తీయించేసుకోమని చెప్పింది డాక్టరమ్మ.

తీయించేసుకున్నాను..నా బిడ్డ కాలేకపోయిన పిండాన్నీ..అతని మీద నా ప్రేమనీ ..మొహం కడుక్కున్నంత తేలికగా కడిగేసాను...బాధ లేకుండా కడిగేసానా ఏమోలే..!

వరద నీరు వస్తూ ఉంటుంది..తీరాన్ని తడిమి, తపించే తన తహతహనీ, తాపాన్నీ తీర్చుకొని..తన దారిన తాను పోతుంది..అని అర్థమైంది తనతో కలిసాకే..మనసుకి కూడా నొప్పి తెలుస్తుందని, శరీరాన్ని దాటి కుదిపేస్తుందని ..తెలిసింది అప్పుడే..

నా ప్రేమ ఒక వరదనీరు. నన్ను పూర్తిగా తడిపేసి, విరహంలో ముంచేసి..మావయ్యకి నన్నొదిలేసి పోయింది..అతనికి వేరే వూరు బదిలీ అయిపోయింది.

వలపల్లె వచ్చి, వరదల్లా ముంచి..వదిలేసి పోతుందట..ఆ ఇది పేరు ప్రేమేనంట..!!

40-కన్నీరు రావాలంటా- అది పన్నీరై పోవాలంట..!

మళ్లీ పార్వతినే..నాకిప్పుడు నలభైఏళ్లు. అబ్బా.. ఇంత నొప్పితో బ్రతికానా అన్నేళ్లు. మావయ్యొక్కడికీ పోవటం లేదిప్పుడు. వోపిక లేదు. తను అంటుకున్న మనుషులూ, అంటించుకున్న జబ్బులూ కలిసి ఒకేసారి దాడి మొదలెట్టేసరికి, తట్టుకోలేక పని మానేసాడు.

మావయ్య బాధ్యత పూర్తిగా నా మీదే ఇప్పుడు. కసితీరా తిడతానా..అయినా ఏమీ అనడు, అనేందుకేమీ లేదు. నాక్కూడా ఇంక ఓపిక లేదు. నీరసంగా ఉంటోంది ఎప్పుడూ..ఎయిడ్స్ ఉందని, వ్యాధి మొదటి దశలో ఉందని పరీక్ష చేసి చెప్పేడు డాక్టర్. నేనేమన్నా మావయ్య కుక్కలా ఎందుకు పడి ఉంటున్నాడో అర్థమైంది..మహా దాత కదా..!!

బాగా మందులు వాడాలి, బలమైన ఆహారం తినాలి లేకపోతే చాలా కష్టం. రోగ నిరోధక శక్తి తగ్గిపోతుంది అని చెప్పేడు డాక్టర్. మావయ్య అనే రోగం అంటించుకున్నప్పుడే ఆ శక్తి పోయింది డాక్టర్ అంటే..పిచ్చిదాన్ని చూసినట్టు చూసేడు..!! అతనికేం తెలుసు పాపం..

ఇందులో ఇంకో పాపం..నా జబ్బు విషయం విని..గబగబా వచ్చేసింది మా అమ్మ. జబ్బు గురించి అందరికీ తెలిసేలోగా పూజకి పెళ్లి చేసేద్దామా??అని అడిగింది..

ఇంకా ఆశ్చర్యపోతుండగానే పెళ్లి కొడుకెవరో చెప్పింది లెండి..మీకూ ఆశ్చర్యంగా ఉందా..?

వినండి వినండి మరి..ఇంకెవరో కాదు..పూజకి మావయ్యే..మా తమ్ముడు..

వారెవా భలే న్యాయం కదూ..ఒక మావయ్య నన్ను ఉద్ధరించాడు..ఇంకో మావయ్య రెడీ నా కూతుర్ని ఉద్ధరించటానికి..!! వాళ్ల చుట్టూ ఈ సమాజం దేవుళ్లాడుతూ..దేబిరిస్తూ..

బావుంది..చాలా బావుంది.. మా అమ్మకి చెప్పానిలా..

''నా జీవితాన్ని, ప్రేమని, శ్రమని మావయ్యకి తాకట్టు పెట్టిన ఓ ఆడదానా..భరించలేని కడుపునొప్పితో నేను లుంగలు చుట్టుకుపోతుంటే..చిన్నవయసులో పెళ్లి చేసానని పదిమందికీ చెప్పుకుని మురిసావు నువ్వు. నీ తమ్ముడితో నాది రుణానుబంధం అన్నావు..వాడు అంటించిన జబ్బులకి, హింసకి, నువ్వు తీర్చలేని రుణాలకి..నా వొళ్లమ్మేసుకున్నాను నేను. ఈ సంసారం కన్నా, వీడు అంటించే వ్యాధుల కన్నా బయట బ్రతుకు హీనంగా ఉండదని తెలిసేటప్పటికి..నాకు బయటికి వచ్చే తెలివి, తెగువ లేకపోయాయి. ఇంకొక ఆడపిల్ల నా కాళ్లకు కూతురి రూపంలో చుట్టుకుపోయింది. నేను తల్లిగా న్యాయం చేసినా చేయకపోయినా..ఒక ఆడదానిగా నా కూతురికి, తనకన్నా ఒక ఇరవయ్యేళ్ల పెద్దవాడికిచ్చి చేసి, మరోసారి మావయ్య వస్తాడంట..మనసిచ్చి పోతాడంట అనే ఆశ కల్పించను. పెళ్లి కాకపోయినా పర్వాలేదు..!!''

బాగా చెప్పాను కదూ.. భలే చెప్పానసలు..శభాష్ పార్వతీ..

ఎక్కడో ''కన్నీరు రావాలంటా..అది పన్నీరై పోవాలంట..'' అంటూ వినిపిస్తోంది..కొన్ని తరాల కన్నీరు పన్నీరైలా అవుతుంది అసలు.. ఈ పాట శుద్ధ అబద్ధం..హ హ..

నాక్కూడా కన్నీరొస్తోంది.. నా పూజ కోసం పన్నీరుగా మార్చుకోవాలి దాన్ని.. మావయ్యల హింసలేని ప్రపంచం కోసం.. ఇంకా చాలామంది చిన్ని చిన్ని పూజలకోసం..

మది ఉన్నవాన్నే మనువాడాలంట..ఈ మనుధర్మాన్ని మార్చాలంట..ఇలా రాయమనండి పాటల్ని..!!

నేనే పార్వతినండీ..ప్రేమ బాగుంటుంది కదూ..అదేంటి ప్రేమ గురించి మాట్లాడుతున్నా ననుకుంటున్నారా.. నిజమే, ప్రేమ బాగుంటుంది. ప్రేమతో..శృంగారం ఇంకా బాగుంటుంది. శోభనాన్నే శృంగారం అంటారు అని ఒకరు చెప్పారు. ఎవరో అడక్కండి. పెదవి దాటితే పృథివి దాటుతుంది.. నా మాట బయటికి వస్తే మావయ్యకి తెలుస్తుంది..!!

రచయిత సెల్ : 90526 27070

నీలాల నింగిలో... మేఘాల తేరులో...

నలభై ఏళ్ల క్రితం – కుర్రకారు కలలరాణి ఆమె. దశాబ్ది కాలం పాటు అందం, అభినయం కలనేతై సమ్మోహన పరచిన స్నిగ్ధ కలువ. తుషార తుంపరలో విలాసంగా ఊగిన మల్లెమొగ్గ. ఆమె ముత్యాల పలువరస నుండి ఒలికిన నవ్వుకు వెన్నెలే సిగ్గుపడేది. తమిళ, తెలుగు ప్రేక్షకుల గుండెల్లో ఈనాటికీ నిలిచిపోయిన అభినేత్రి ఆమె. ఎన్.టి.రామారావుతో 'మనుషులంతా ఒక్కటే', 'నేరం నాది కాదు ఆకలిది', అక్కినేనితో 'బంగారు బొమ్మలు', 'మహాకవి క్షేత్రయ్య', శోభన్‌బాబుతో 'మంచి మనుషులు', 'జేబుదొంగ', కృష్ణతో 'మాయదారి మల్లిగాడు', 'దేవుడులాంటి మనిషి' లాంటివి ఆమె నటించిన వందపై చిలుకు సినిమాల్లో కొన్ని. నటుడు విజయకుమార్ సతీమణి. కుమార్తెలు వనిత, ప్రీతి, శ్రీదేవిలకు కూడా తన సినీ వారసత్వాన్ని పంచిన నటి మంజుల జ్ఞాపకాలివి.

(మంజుల చనిపోవడానికి కొద్ది రోజుల ముందు రికార్డు చేసినవి)

నేను పుట్టింది (04.07.1954) నెల్లూరులో. మా నాన్నగారు సారంగపాణీరావు రైల్వే డిపార్టుమెంటులో సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీసుగా పనిచేసేవారు. మా అమ్మగారు కౌసల్య. ఆ కాలంలోనే వాళ్లిద్దరిదీ మతాంతర ప్రేమ వివాహం. మేము ఇద్దరం అక్కచెల్లెళ్ళం. మా అక్క శ్యామలంటే నాకు పంచప్రాణాలు. మా నాన్న గారి స్వస్థలం విజయవాడ. మా అమ్మది తమిళనాడు. మా తాత సర్.సి. ముత్తుస్వామి అయ్యంగార్ మద్రాసు హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా పనిచేసేవారు. ఇప్పటికీ హైకోర్టు ఆవరణలో మా తాతగారి రాతి విగ్రహం ఉంది. మాది మొదటినుండీ ధనవంతుల కుటుంబమే. దినవెచ్చాలకు దిగుల్లేదు.

సైకిల్ తొక్కుతూ ... సినిమా పోస్టర్లు చూస్తూ ...

మా నాన్నగారి ఉద్యోగరీత్యా ఊరూరా తిరిగి, చివరికి మద్రాసులో స్థిరపడిపోయాం. అయితే ఇలా ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి మారుతూ ఉండడం వలన తెలుగు, కన్నడ, హిందీ, తమిళ భాషలను నేర్చుకోవడానికి వీలైంది నాకు. మద్రాసు 'గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ 'లో మెట్రిక్ దాకానే చదివాను నేను. షావుకారు జానకి గారి అమ్మాయి కృష్ణశ్రీ నా క్లాస్‌మేట్.

చిన్నతనం నుంచి నాకు సినిమాలంటే తెగపిచ్చి. తెలుగు, తమిళం, హిందీ, ఇంగ్లీష్ సినిమాలను వరసపెట్టి చూసేదాన్ని. స్కూలుకు సైకిల్ మీద వెళ్తూ దారిలో గోడలపై అంటించిన ఎం.జి.ఆర్, జెమినీగణేశన్, బి. సరోజాదేవిల వాల్ పోస్టర్లను తదేకంగా చూస్తుండిపోయేదాన్ని. పోస్టర్స్‌లో సరోజాదేవి స్థానంలో నేనున్నట్లు ఊహించుకునేదాన్ని. అలా పగటి కలలు కంటూ రోడ్ల మీద ఊహల్లో తేలిపోతూ సైకిల్ పైనుండి పడిగాయాలు తగిలించుకున్న రోజులెన్నో! ఆ తర్వాత నా పోస్టర్లను అభిమానులు తదేకంగా చూస్తుంటే నాకు ఆ రోజులు గుర్తొచ్చి నాలో నేనే నవ్వుకుంటాను.

జమునగారి ఒళ్లో కూర్చోవాలనిపించింది

ఆ రోజుల్లో సినిమా నటులంటే ఆరాధ్య దేవతలు నా దృష్టిలో. నా సినిమా పిచ్చి ఎంతవరకు వెళ్లిందంటే ... ఏవైనా షూటింగులు జరుగుతున్నాయంటే స్కూలు ఎగ్గొట్టి వెళ్లిపోవడం అలవాట్టైంది. స్టూడియో గేట్ కీపర్స్ మెడబట్టి గెంటేస్తున్నా ఎలాగో వాళ్లను మస్కా కొట్టి లోపలికి జొరపడిపోయేదాన్ని. ఒకసారి ఇలాగే ఎ.వి.యం. స్టూడియోలోకి దూరిపోయా. 'లేతమనసులు' షూటింగ్ జరుగుతోంది. విరామ సమయంలో జమునగారు కుట్టి పద్మినిని తన ఒళ్లో కూర్చోబెట్టుకుని చాక్లెట్లు, బిస్కెట్లు తినిపిస్తుంటే ఆ పాప మీద నాకు విపరీతమైన ఈర్ష్య వచ్చేసింది. పద్మిన్ని లాగిపడేసి జమున గారి ఒళ్లో కూర్చుంటే బాగుండుననే ఆలోచన వచ్చింది. అది గమనించినట్టున్నారు జమునగారు. నన్ను పిలిచి ''ఏమ్మా బేబీ, చాక్లెట్లు కావాలా?'' అని అడిగారు. నేను అప్రయత్నంగా ''వద్దు, నేను కూడా సినిమా స్టార్ కావాలనుకుంటున్నా'' అన్నాను. జమునగారు నవ్వి ''బాగా చదువుకొని వృద్ధిలోకి రావాలమ్మా. ఆ తర్వాతే ఇవన్నీ'' అన్నారు. ''అయితే కుట్టి పద్మిని చదువుకోదా?'' అని తిరిగి ప్రశ్నించాను. ఆ మాటతో బిత్తరపోయిన జమున గారు ''భలేదానివే .. నీ సంకల్పబలం చాలా గొప్పది. తప్పక సినిమా స్టార్‌వి అవుతావు'' అని తలనిమిరి నన్ను ఆశీర్వదించారు. ఆమె ఆశీర్వాదబలమే ఆ తర్వాత ఇలా మీ హృదయాల్లో నటిగా నన్ను నిలబెట్టింది.

'కన్నాడి' (కళ్లజోడు) మంజులని పిలిచేవారు

సినిమాల్లో కథానాయికల డాన్సులు చూసి 'నేను కూడా డాన్స్ నేర్చుకుంటా'నని ఇంట్లో పోరుపెడితే మా అమ్మ దండాయుధపాణి పిళ్లై గారి దగ్గర నృత్య శిక్షణ ఇప్పించారు. అక్కడే ఒకనాటి అందాలతార లత పరిచయం. కమలా కోట్నీస్ గారు ఆమెను కార్లో తీసుకొని వచ్చేవారు. అప్పటినుంచీ ఇప్పటివరకూ మా స్నేహం పరిమళిస్తూనే ఉంది.

భర్త విజయ్‌కుమార్‌తో ...

ఒకసారి ఏమైందంటే ఒక కన్నడ చిత్రంలో నటించడానికి ఇద్దరు ముగ్గురు బాలికలు కావాలని మా కాన్వెంటుకు ఎవరో వచ్చారు. ఆ తర్వాత ఏమైందనేది సరిగ్గా జ్ఞాపకం లేదు కానీ ఒకరోజు మాలో కొందర్ని స్టూడియోకి తీసుకువెళ్లారు. అప్పుడు తెలిసింది. 'నేను సినిమాలో నటించబోతున్నానని'. అక్కడ వాళ్లు ఎలా నటించమంటే అలా నటించేసి ''సినిమాలో నటించాను'' అని గొప్పగా చెప్పుకునేదాన్ని. ఆ చిత్రం పేరు 'మధువై మాడినోడు' (విజయావారి 'పెళ్లి చేసి చూడు'కి రీమేక్. ఆ చిత్రంలో ప్రముఖ నటి కాంచన సోదరి గిరిజ నటించిన పాత్రని కన్నడంలో నేను పోషించాను). అప్పుడు నా వయస్సు పది సంవత్సరాలు ఉంటుందేమో!

అక్కినేనితో ...

ఆ తర్వాత నుండి సినిమాల పట్ల ఆసక్తి నాలో ఇంకా ఎక్కువైంది. ప్రముఖ తమిళ సంగీత దర్శకులైన శంకర్ – గణేశ్ గారు మా కుటుంబానికి ఆప్తులు. జెమినీ వారు 'సౌండ్ ఆఫ్ మ్యూజిక్' అనే ఇంగ్లీషు సినిమా ఆధారంగా 'శాంతినిలయం' అన్న తమిళ చిత్రం నిర్మించడానికి సన్నాహాలు చేస్తున్న రోజుల్లో ... ఆ చిత్రంలో కథానాయకుని (సంతానంలో ఒక చిలిపి) అమ్మాయిగా నటించడానికి 'ఎవరైతే బావుంటారా' అని ఆలోచిస్తుంటే, గణేశ్‌గారు నా గురించి చెప్పారట. ఆ తర్వాత వాళ్లు రావడం, నన్ను చూసి 'సెలక్ట్' చేయడం జరిగింది. అప్పటికీ మా ఇంట్లో వాళ్లు నా సరదాను చూసి ఊరుకున్నారే గానీ నేను సీరియస్‌గా సినిమానటిని అవుతానని ఎంతమాత్రమూ అనుకోలేదు. ఆ మాటకొస్తే అప్పటికి నాకూ ఆ భావం లేదు.

'శాంతినిలయం' చిత్రంలో నేను కళ్లజోడు వేసుకొని తమాషాగా కన్పిస్తాను. అంచేత అంతా నన్ను 'కన్నాడి మంజుల' అని పిలవడం ఆరంభించారు. 'కన్నాడి' అంటే కళ్లజోడని అర్థం.

శృంగార తారగా ముద్రవేశారు

తెలుగులో నా మొదటి చిత్రం రెడ్డి అండ్ కంపెనీ వారి 'ధర్మపత్ని' (09.10.1969). హీరో హరనాథ్‌గారు నన్ను బి.ఏ. సుబ్బారావుగారి వద్దకు తీసుకెళ్లి పరిచయం చేసి ఆ చిత్రంలో నటించే అవకాశం కల్పించారు. జి.ఎన్. భూషణ్‌గారు నాకు మేకప్ స్టిల్స్ తీశారు. ఆయన బి.ఏ. సుబ్బారావుతో 'హరనాథ్ మంచి ఫర్ ఫెక్టు ఫేసును తీసుకు వచ్చాడు. ఈ అమ్మాయి భవిష్యత్తులో చాలా మంది హీరోయిన్లను తోసేస్తుంది' అన్నారు. ఆ మాట ఒకానొక దశలో ఎంత నిజమయ్యిందో నాకంటే మీకే బాగా తెలుసు కదా!

ఆ చిత్రం ఆర్థికంగా విజయం సాధించకపోయినా పరిశ్రమలో నలుగురి కళ్లూ నా మీద పడేలా చేసింది. నా డాన్సులు ఫ్రీ స్టయిల్ రొమాన్సుకు అనువుగా ఉన్నాయని శృంగార తార అని ముద్రవేశారు. పైపెచ్చు 'ఓర చూపులోనే వలపంతా దాచినాను' అని ఓ పాట ఉంటే ఆ పల్లవినే కాప్షన్‌గా నా ఫోటోల కింద వాడారు. రొమాంటిక్‌గా నటించడంలో హరనాథ్ కన్నా ఆరుకులు ఎక్కువే చదివిందని కూడా చెవులు కొరుక్కున్నారు. ఆ మాటలు విని బాధతో పాటు సిగ్గనిపించేది. అప్పుడు (మహాతల్లి! ఏ లోకంలో ఉందో కానీ) దేవిక గారు నాకు చాలా ధైర్యం చెప్పారు. ఇవన్నీ నటీమణులందరూ అనుభవించినవేనని, సినిమా ఫీల్డులో ముఖ్యంగా స్త్రీలకు ఓపిక ప్రధానమని సలహా ఇచ్చారు. ఆమె సలహానే నేను ఈనాటికీ పాటిస్తున్నాను. దేవిక గార్ని ఎప్పుడూ తలచుకుంటుంటాను.

ఎం.జి.ఆర్.గారితో ఐదేళ్ల ఒప్పందం

ఆ తర్వాత సీరియస్ నటిగా పేరు తెచ్చుకోవాలనే తపన నాలో ఎక్కువయ్యింది. నాకంటే సీనియర్ నటీమణుల హావభావాల్ని క్షుణ్ణంగా పరిశీలించేదాన్ని. నటనలో జమున, శరీర సౌందర్యంలో బి. సరోజాదేవి గార్లకు నేను ఏకలవ్య శిష్యురాలిని. నేను నటిగా ప్రమోట్ కావడంలో ఫోటోగ్రాఫర్ కె.వి.ఆర్. భక్త గారిది చాలా కీలక పాత్ర. 'శాంతినిలయం' విడుదలైనపుడు వివిధ పత్రికలు చాలా ఆకర్షణీయమైన రంగుల్లో నా ఫోటోలు ముద్రించాయి. వాటిని తీసింది భక్తగారే. ఇప్పటికీ నాకు ఆయన ఫోటోలంటే చాలా ఇష్టం. ఆయన రకరకాల ఫోజుల్లో నా ఫోటోలు తీసి సర్కులేట్ చేశారు. ఆ ఫోటోలను ఎం.జి.ఆర్.గారు చూశారు. అప్పుడే నా జీవితంలో కొత్తమలుపు ప్రారంభమైంది.

యం.జి.ఆర్.గారు నన్ను పిలిపించి వారి చిత్రాల్లో నటించడానికి ఐదు సంవత్సరాలు ఒప్పందం ఏర్పాటు చేయించారు. ఈ సంఘటన కలా నిజమా అన్నంత నాకే ఆశ్చర్యాన్ని కలిగించింది. కారణం, యం.జి.ఆర్.గారి అసంఖ్యాకమైన అభిమానులలో నేనూ ఒకర్తెను. ఎప్పుడైనా దూరం నుంచి ఆయనను చూసినప్పుడు ఒకసారి కరచాలనం చేసే అవకాశం లభిస్తే ఎంత బావుండును అనుకునేదాన్ని. అలాంటిది ఆయన సరసనే హీరోయిన్‌గా నటించే అవకాశం అనుకోకుండా లభించింది. ఆ చిత్రమే 'రిక్షాకారన్'. ఆ తర్వాత 'ఉంగం సుట్రియ వాలిలున్' చిత్రంతో తొలిసారి విదేశాలలో జరిగిన షూటింగ్‌లో పాల్గొన్నాను. నూతన నటినే అయినా, నాటకానుభవం లేకపోయినా చక్కని ప్రోత్సాహాన్ని, మంచి శిక్షణనూ ఇచ్చి నా నట జీవితానికి ఉజ్జ్వలమైన భవిష్యత్తును ఏర్పరచారు ఎం.జి.ఆర్.గారు.

ఎ.ఎన్.ఆర్.గారు నా ఇష్టమైన హీరో

శివాజీగణేశన్ గారి సరసన నాయికగా నటించే అవకాశం 'ఎంగళ్ తంగరాజా' చిత్రంలో లభింపజేశారు 'జగపతి' అధినేత వి.బి. రాజేంద్రప్రసాద్‌గారు. ఆయన నాకు గురుతుల్యులు. నిజం చెప్పాలంటే ఈ రోజున నేను నటిగా ఇంత పేరు తెచ్చుకోవడానికి రాజేంద్రప్రసాద్‌గారు ముఖ్యకారకులని చెప్పాలి. నేను ఎప్పటికీ వారికి ఋణగ్రస్తురాలిని. 'జగపతి' నా మాతృ సంస్థ.

తెలుగులో నా జ్ఞాపకాలన్నీ మహానటులతో ముడిపడ్డవే. అక్కినేని నాగేశ్వరరావుగారితో మొట్టమొదట డి.యోగానంద్ దర్శకత్వంలో 'జైజవాన్' (1970) చిత్రంలో నటించాను. పెద్ద సక్సెస్ కాలేదు. అయితే ఆ తర్వాత ఆయనతో కలిసి నటించిన 'మరపురాని మనిషి' (1973), 'దొరబాబు' (1974), 'మహాకవి క్షేత్రయ్య' (1976), 'బంగారుబొమ్మలు' (1977) చిత్రాలు మంచి పేరు తెచ్చాయి నాకు. అక్కినేనిగారితో నటించడం ఒక విశ్వవిద్యాలయంలో చదువుకోవడం లాంటిది. ముఖ్యంగా అండర్ యాక్టింగ్ అనేది ఆయనలోనే చూసి నేర్చుకోవాలి. సెట్లో ఎంతో సరదాగా ఉంటూ మమ్మల్ని చిన్నపిల్లల్లా ట్రీట్ చేస్తూ నటనలో కొన్ని బిట్స్ చెప్పేవారాయన. ఇప్పటికీ తెలుగులో మీకు ఇష్టమైన హీరో ఎవరంటే ఎ.ఎన్.ఆర్. గారి పేరే చెబుతాను.

(మిగతా వచ్చేవారం)

– కంపల్లె రవిచంద్రన్, 98487 20478

గుర్తు పట్టండి

ఇక్కడున్న వారంతా క్రీడారంగానికి సంబంధించి ఇటీవల వార్తలలో ఉన్న వ్యక్తులు. వీరిని గుర్తు పట్టగలరా?

3

1



4

2

5

'తాజా' బ్యాగు

ఆహారాన్ని చాలాకాలం తాజాగా ఉంచేందుకు అవకాశం ఉందా? 'అదేమిటి ఫ్రిజ్‌లు ఉన్నాయి కదా! అవి చేస్తున్నది అదే పనే కదా!' అని ఈ ప్రశ్నకు తక్కున బదులు చెపుతారు కొందరు. కానీ అది సరైన బదులు కాదు అంటోంది పదిహేనేళ్ల కెరోలిన్ జోన్స్. 'ఫ్రిజ్ కొంత కాలమే ఆహారపదార్థాలను తాజాగా నిల్వవుంచుతుంది. ఆ తరువాత అందులోని పదార్థాలు రుచి తగ్గుతూ వస్తాయి. ఆ విధంగా అవి తాజాదనం కోల్పోయినట్లే ' అనే అవగాహనకు వచ్చిన ఆ అమ్మాయి ఒక పరిష్కారం కనిపెట్టింది. ఒక కొత్త బ్యాగును తయారు చేసింది. మిన్నెసోటాలోని ఈడెన్ ప్యారీ హైస్కూల్‌లో చదువుతున్న ఆ అమ్మాయి తయారు చేసిన బ్యాగు ఎలా పని చేస్తుందంటే ఆ బ్యాగుకు ఒక వైపు పోచ్ ఉంటుంది. పోచ్‌లో 'నానో ఐరన్' అనే రసాయన పదార్థం ఉంటుంది. అది బ్యాగులో ఉన్న ఆహారపదార్థాల్లో సూక్ష్మజీవులు వృద్ధి చెందకుండా అరికడుతుంది. ఎలాగంటే, వాటికి అందాల్సిన ఆక్సిజన్‌ను తానే పీల్చుకుంటుంది. అందువల్ల పదార్థాలు తాజాగా ఉంటాయి. స్త్రీ బె ర్రీ, జున్నుల మీద ఈ 'బ్యాగు ప్రయోగాన్ని' చేసి పరిశీలించింది ఆమె. అవి మామూలు బ్యాగుల్లో కన్నా ఎక్కువ రోజులు తాజాగా ఉన్నట్లు తెలుసుకుంది. అలాంటి బ్యాగులకోసం మనమూ ఎదురుచూద్దాం.

పద విన్యాసం

ఈ క్రింది ఆధారాలతో 'రువు'తో ముగిసే పదాలను రాయండి.

1. క్షామం ☐ రువు
2. చెట్టు ☐ రువు
3. తటాకం ☐ రువు
4. భారం ☐ రువు
5. దెబ్బ ☐ రువు
6. బోధించేవారు ☐ రువు
7. ఒక పర్వతం ☐ రువు
8. పిరికివాడు ☐ రువు
9. పంటలకు వేసేది ☐ రువు
10. ప్రతిష్ఠ తోటిది ☐ రువు

నిర్వహణ: చేబియ్యం రామారావు

చెప్పండి చూద్దాం

1. ప్రపంచ వికలాంగుల చెస్ విజేత ఎవరు?
2. ఇటీవల మృతి చెందిన అలనాటి నటీమణి ఎవరు?
3. పిల్లల నేస్తంగా పేరొంది, ఈమధ్యే కన్నుమూసిన రచయిత ఎవరు?
4. గత నెలలో మృతి చెందిన మన రాష్ట్ర మాజీ మంత్రి ఎవరు?
5. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎవరు?

రంగులు వేయండి

నా బొమ్మ

ఎన్. పవన్, 5వ తరగతి బి.వి.వి.ఆర్.పి. స్కూల్, పెదతాడేపల్లి గూడెం.

దారి కనుక్కోండి

జవాబులు

చెప్పండి చూద్దాం: 1. జెన్నా బంగే 2. మంజూ 3. గుడిపాటి వెంకటాచలం 4. కోడెల 5. రమాశంకర్

రంగులు వేయండి: 1. బూడిద కోళ్ల (జంబాలకిడిపంబ) 2. మర్రిచెట్టు జాతర (చిరంజీవులు) 3. ఆకు ఊగ (జాతీయగీతం) 4. అబ్బుడు మర్రిపిట్ట (చందమామ) 5. ఉసిరి తోట (100 మి. మీటర్లు)

దారి కనుక్కోండి: 1. ఐదుగు 2. ఆరుగు 3. నాలుగు 4. ఐదుగు 5. మరుగు 6. గడుగు 7. మరుగు 8. ఏడుగు 9. ఎడుగు 10. మరుగు

కాంక్రీట్ 'జూ'



సింగ్రౌలి మధ్యప్రదేశ్‌లోని ఓ పట్టణం. ఒకప్పుడు కారడవులతో నిండి వుండేది. పులులు, ఏనుగులు ఇట్లా రకరకాల క్రూరమృగాలు అక్కడ తిరుగాడేవి. రేవా రాజ్యాధిపతులు ఆ ప్రాంతాన్ని నేరస్తులను బంధించేందుకు బహిరంగ జైలుగా ఉపయోగించేవారు. అలాంటిది... రిహాండ్ నదిమీద పెద్ద డ్యాముని కట్టడంతో ఆ ప్రాంత రూపురేఖలు మారిపోయాయి. అంతేకాదు అక్కడ వందలాది కిలోమీటర్ల బొగ్గు నిల్వలు కూడా వున్నాయని కనుగొన్నారు. ఇంకేముంది? ప్రాజెక్టులమీద ప్రాజెక్టులు కట్టారు. ఇపుడు భారతదేశంలోనే ఇంధన రాజధానిగా అది పేరుతెచ్చుకుంది. వాటికోసం అడవులను బాగా నరికేశారు. క్రూరమృగాలు అంతరించిపోయాయి. దీనితో అక్కడి జంతుప్రదర్శన శాలలు వెలవెలపోయాయి. అయినా మీలాంటి పిల్లలు వాటిని సందర్శించకుండా ఉండలేరు కదా! అందుకే ఆ ప్రదర్శనశాలల్లో రాతి జంతువుల్ని నిలబెట్టారు. అవి ఆ బోనుల్లో కదలక మెదలక అలాగే నిలుచుని ఉంటున్నాయి. ఎటూ పారిపోలేవు కదా. మరయితే, నిజమైన జంతువులను ఎలా చూడడం అనుకుంటే పర్యావరణాన్ని మీ వంతు కాపాడడం మరిచిపోకూడదు.

షార్క్ సూట్స్

ఈ మధ్య షార్క్ చేపలు పశ్చిమ ఆస్ట్రేలియాలోని పెర్త్ తీరప్రాంతంలో బాగా దాడులు చేస్తున్నాయట.యాత్రికులు, ఈతగాళ్లు ఆ దాడులకు భయపడి పరుగులు తీస్తున్నారంటే నమ్మండి. ఎలాగైనా ఈ దాడుల్నుంచి వారిని రక్షించాలని షార్క్ అటాక్ మిటిగేషన్ సిస్టమ్స్(SAMS) అనే సంస్థ పూనుకుంది. పశ్చిమ ఆస్ట్రేలియా యూనివర్సిటీతో కలిసి రెండు రకాల 'షార్క్ సూట్స్' తయారు చేసింది. అవి వేసుకున్న వారిని షార్క్ చేపలు కనిపెట్టలేవు. అందులో ఒక సూట్ పేరు డైవర్టర్. అది నలుపు, తెలుపు రంగుల్లో ఉంటుంది. అది వేసుకున్న వారిని చూస్తూనే అదేదో తనకు అసలు నచ్చని జీవులు ఎదురైనట్లు వెళ్లిపోతాయి షార్క్‌లు. రెండవ సూట్ పేరు ఎల్యూడ్. ఎల్యూడ్ అంటే తప్పించుకోవడం. ఈ సూట్ నీలిరంగులో ఉంటుంది. నీటి రంగుతో కలిసిపోతుంది. ఈ సూట్ వేసుకున్న వారు ఎదురైనా మనుషులని కనిపెట్టలేక కాబోలు చూసీచూడనట్లు వెళ్లిపోతుంది.

నగరం బతకాలంటే...

గజిబిజి రోడ్లు... అడ్డదిడ్డంగా వాహనాలు... రణగొణధ్వనులు...సిగ్నల్స్ దగ్గర ట్రాఫిక్ బారులు... నత్తను తలపించే ప్రయాణం... వాహనాల నుంచి నిరంతరం వెలువడే పొగ... నగరంలో రోడ్డుపైకి వచ్చామంటే చాలు నరకం కనిపిస్తుంది. నిత్యం అదే మార్గంలో ఒకరినొకరు తిట్టుకుంటూ అయినా ప్రయాణించక తప్పదు. మన నగరాల్లో ఇది ప్రతీరోజూ కనిపించే సీన్...

అలా కాకుండా అద్దంలా మెరిసే రోడ్లు... క్రమపద్ధతిలో ముందుకు సాగే వాహనాలు... పాదచారులుకానీ, ఆటోలు కానీ, సైకిళ్లు కానీ వారికి అడ్డంగా వచ్చే ఛాన్సే లేదు. ఎందుకంటే... సైకిళ్ల కోసం, పాదచారుల కోసం ప్రత్యేకంగా దారులుంటాయి. రోడ్డు పక్క పచ్చదనం ప్రయాణీకులకు ఆహ్లాదాన్నిస్తుంది. కాలుష్యం లేని ఎలక్ట్రిక్ కార్లు, కార్బన్ వెదజల్లని మోటారు వాహనాలు... అలాంటి మన నగరాలను ఒకసారి ఊహించుకోండి. అద్భుతంగా ఉంది కదూ. ఈ అద్భుతాన్ని ఆవిష్కరించాలంటే ఏం చేయాలి? భారతీయ నగరాల్లో ఇది సాధ్యమా? ఇదే ఈవారం కవర్ స్టోరీ...

హాంకాంగ్, సింగపూర్, జపాన్ రోడ్లు తళ తళ మెరుస్తాయి. ట్రాఫిక్ వాళ్లకు సమస్య కానే కాదు. ఎందుకంటే... అక్కడ ఇంటెలిజెంట్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ ఉంది. పాదచారులు, సైకిళ్లపై వెళ్లే వాళ్లు, టాక్సీలు, భారీ ట్రాన్స్‌పోర్టు వాహనాలు... ఇలా ఎవరి దారి వారికుంటుంది. ఆయా దేశాల జనాభా తక్కువ కదా అనేవారికి మరో ఉదాహరణ చైనా. మనకన్నా ఎక్కువ జనాభా ఉన్న చైనా సైతం ఇటీవల రవాణా, వాతావరణ కాలుష్యంపై దృష్టి సారించింది. ఫలితంగా అత్యధికంగా ఇంధనాన్ని ఆదాచేస్తూ, వాయు కాలుష్యాన్ని చాలావరకు అరికట్టగలిగింది. కానీ మన దేశం మాత్రం ఏ యేడాదికా ఏడాది ఇంధన దిగుమతుల్ని పెంచుకోవడమే కాకుండా... విపరీతమైన కాలుష్యాన్ని కూడా మూట కట్టుకుంటోంది. పైన చెప్పిన దేశాల్లోలాగా భారతీయ నగర రోడ్లు సైతం 'ప్యాసింజర్ ఫ్రెండ్లీ'గా మారాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? అనే అంశంపై ఇటీవల సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ (సిఎస్ఇ) సంస్థ న్యూఢిల్లీలో 'ట్రాన్స్‌పోర్ట్ అండ్ క్లైమెట్' పేరిట రెండు రోజుల వర్క్‌షాప్ నిర్వహించింది. దేశ, విదేశాలకు చెందిన పర్యావరణ నిపుణులతో పాటు రవాణా, ఇంధన శాఖ అధికారులు, ఆర్కిటెక్ట్‌లు కూడా ఇందులో పాల్గొన్నారు.

'రోడ్‌మ్యాప్' అవసరం

ఇంధన భద్రతపై ఇండియా ఎన్నో కలలు కంటోంది. కానీ నిప్పులాంటి నిజం ఏమిటంటే... దేశంలో ప్రతీరోజూ రోడ్లపై తిరుగుతున్న వాహనాలు ఇంధనాన్ని బకాసురుల్లా తాగుతున్నాయి. మనం దిగుమతి చేసుకుంటున్న ఇంధనంలో 50 శాతానికి పైగా వాహనాల ట్యాంకులు నింపడానికే సరిపోతోంది. దిగుమతి అవుతున్న ఇంధనంలో 14 శాతం పరిశ్రమలకు, 18 శాతం గృహావసరాలకు వాడుతుంటే 51 శాతం ట్రాన్స్‌పోర్టు కోసమే వినియోగిస్తున్నట్లు ఇంధన శాఖ లెక్కలు చెబుతున్నాయి. రవాణా వ్యవస్థకు, ఇంధనం ఆదాకు సంబంధించి మనకు ఇప్పటికీ 'రోడ్‌మ్యాప్' అంటూ ఏదీ లేదు. ట్రాఫిక్ జామ్స్... వాయు కాలుష్యం... ప్రమాదభరిత రోడ్లు... పెరుగుతున్న మోటార్ సైకిళ్లు, కార్ల వినియోగం... పాదచారులు నడవడానికి... కనుమరుగవుతున్న పార్కులు... ఇవన్నీ మనకే కాదు అభివృద్ధి చెందుతున్న అన్ని దేశాలకూ సవాళ్లుగా మారుతున్నాయి. ప్రయాణ రవాణా అవసరాల కోసమే లెక్కకుమించి ఇంధనం ఖర్చుచేయాల్సి వస్తోంది. దీంతో వాతావరణ కాలుష్యం అనూహ్యంగా పెరిగి ప్రజారోగ్యం దెబ్బతింటోంది.

ఇంధన పాలసీ ఏం చెబుతోంది?

ఇంధన వినియోగం గురించి భారత ప్రభుత్వం 2006లో ఓ పాలసీని ఏర్పరచింది. దాని ప్రకారం పెట్రోలియం శాఖ కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవాలి. అవి ఏమిటంటే... 2020 నాటికి క్రూడాయిల్ దిగుమతి 50 శాతం తగ్గించాలి. 2025 నాటికి 75 శాతం తగ్గించి... 2030 నాటికి ఇంధన స్వాతంత్ర్యాన్ని సాధించాలి. ఇది అనుకున్నది అనుకున్నట్లుగా జరగాలంటే... మనకున్న ఇంధన వనరుల్ని కనుక్కుని వెలికి తీయాలి. అదే సమయంలో దిగుమతి అవుతున్న ఇంధనాన్ని జాగ్రత్తగా వినియోగించుకోవాలి. అయితే ఇవి రెండూ కనుచూపు మేర కష్టసాధ్యంగానే కనిపిస్తున్నాయంటున్నారు పర్యావరణ, సామాజిక వేత్తలు. మన జీడీపీ (గ్రాస్ డొమెస్టిక్ ప్రొడక్ట్)లో రవాణా కోసం వినియోగిస్తున్న ఇంధనం డిమాండ్ అత్యధికంగా (1.2 రెట్లు) ఉంటోంది. 2005తో పోల్చితే 2035లో వాహనాలు తాగే ఇంధనం ఆరింతలు ఎక్కువగా ఉంటుందని వారు లెక్కలు కడుతున్నారు. అదేవిధంగా రానురాను సముద్ర రవాణా (1 శాతం కూడా ఉండటం లేదు), రైల్వే రవాణా (30 శాతం కన్నా తక్కువ) తగ్గుముఖం పట్టడం... రోడ్డు రవాణా పెరుగుతుండటం కూడా ఆందోళన కలిగించే విషయం. '' ఎనర్జీ పాలసీ మాట దేవుడెరుగు... రోడ్లపై వాహనాలు ఇదే విధంగా పెరుగుతూ పోతే 2030 నాటికి మన అవసరాలలో 94 శాతం క్రూడాయిల్‌ను దిగుమతి చేసుకోక తప్పని పరిస్థితి ఏర్పడుతుంది. ఆయిల్ దిగుమతి చేసుకోవడం తప్ప మనకు వేరే గత్యంతరం లేదు. మరోవైపు... దేశంలో పర్యావరణ కాలుష్యానికి కారణమవుతున్న వాటిలో రవాణా వ్యవస్థ నాలుగవ స్థానాన్ని ఆక్రమించిందని, వాహనాలు విడుదల చేస్తున్న కార్బన్ డై ఆక్సైడ్, బ్లాక్ కార్బన్ వల్లే నగరాలు విపరీతమైన వాయు కాలుష్యంతో సతమతమవుతున్నాయని పర్యావరణ శాఖ హెచ్చరిస్తోంది'' అని సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ డైరెక్టర్ జనరల్ సునీతా నారాయణ్ అన్నారు.

నగరాలపై పెరుగుతున్న భారం

దేశంలోని పలు నగరాల్లో ప్రతీ యేడాది వాహనాల సంఖ్య విపరీతంగా పెరుగుతోంది. మోటార్ సైకిళ్లు, కార్లు ఇబ్బడి ముబ్బడిగా రోడ్లపై దూసుకు వస్తున్నాయి. తక్కువ మందితో ప్రయాణిస్తున్న వాహనాలే రోడ్లలో ఎక్కువ భాగాన్ని ఆక్రమిస్తున్నాయి. 1971లో భారతీయ రోడ్లు 10 లక్షల వాహనాల (వ్యక్తిగతమైనవి) బెంచ్ మార్కును దాటితే ... ఆ తర్వాత ఇరవై ఏళ్ల కాలంలోనే (1981-91) ఈ సంఖ్య కోటీ 40 లక్షలకు చేరింది. మరో పదేళ్లకు (1991-2001) ఈ వ్యక్తిగత వాహనాలు రెట్టింపయ్యాయి. అంటే 2.80 లక్షలయ్యాయి. నాలుగేళ్లకే (2001-2004) మరో కోటీ 60 లక్షల వాహనాలు ఈ సంఖ్యకు ప్లస్ అయ్యాయి. అలా అలా పెరుగుతూ 2010 నాటికి 46 కోట్ల వాహనాలు రయ్‌మని రోడ్లపై దూసుకుపోతున్నాయని ట్రాన్స్‌పోర్ట్ అధికారులు తేల్చారు. ప్రతీ యేడాది వాహనాల పెరుగుదల 9.9 శాతంగా ఉంటోందని, అయితే గత యేడాది అత్యధికంగా 12 కోట్ల 53 లక్షల వాహనాలు కొత్తగా రిజిస్టర్ అయినట్లుగా రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సంజయ్ బందోపాధ్యాయ తెలిపారు. '' పెరుగుతున్న వాహనాలకు అనుగుణంగా రోడ్లు లేకపోవడం, పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ సరిగా పని చేయకపోవడం వల్ల నగరాల్లో వాయు కాలుష్యం విపరీతంగా పెరుగుతోంది. 70 శాతం వాయు కాలుష్యానికి కేవలం రోడ్డు మీద తిరుగుతున్న వాహనాలే కారణం. నగరాల్లో సరైన ట్రాఫిక్ ఫ్లో ఉండటం లేదు. దీనివల్ల కూడా కాలుష్యం పెరుగుతుంది. ఉదాహరణకు ఢిల్లీలో యావరేజ్ స్పీడ్ ఒక గంటకు 16 కిలోమీటర్లుగా ఉంటే, ముంబయిలో 16, కోల్‌కతాలో 18, బెంగళూరులో 18, చెన్నైలో 19, హైదరాబాద్‌లో 19గా ఉంటోంది. అదే ఆగ్రా, మధురై, సిమ్లా, పనాజీలలో గంటకు 25 కిలోమీటర్ల వేగం రికార్డు అవుతోంది. చండీగఢ్‌లో వాహనాలు అత్యధికంగా గంటకు 30 కిలోమీటర్ల వరకు వెళ్తాయి. వాహనాలు ఎక్కువ సేపు ట్రాఫిక్‌లో ఉండటం వల్ల సహజంగానే ఎక్కువ ఇంధనం ఖర్చవుతుంది. ఫలితంగా కార్బన్‌డయాక్సైడ్ అత్యధికంగా విడుదలవుతుంది'' అని ఆటోమోటివ్ రీసెర్చ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎఆర్ఎఐ) డైరెక్టర్ శ్రీకాంత్ మరాఠే అన్నారు. ప్రపంచవ్యాప్తంగా రవాణా కదలిక (ట్రాన్స్‌పోర్ట్ మొబిలిటీ) అంశంపై ఆయన చాలా ఏళ్లుగా పరిశోధన చేస్తున్నారు. ఇంటలిజెంట్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ (ఐటిఎస్) ఏర్పాటు చేసుకోవడం ద్వారా ప్రతీ యేడాది భారతదేశం కోటీ 36 లక్షల లీటర్ల ఇంధనాన్ని ఆదా చేసుకోవచ్చనేది శ్రీకాంత్ పరిశీలన. కేవలం ట్రాఫిక్ ఫ్లో పెంచుకుని, మెరుగైన డ్రైవింగ్ పద్ధతులను ఆచరించడం ద్వారా జపాన్ 70శాతం కార్బన్‌డయాక్సైడ్ విడుదలను అరికట్టగలుగుతోందని ఆయన తెలిపారు.

ప్రమాణాలేవీ?

వాహనాల తయారీలో ఐదో స్థానంలో ఉన్న మన దేశం ఇంధన ఆదా ప్రమాణాల (ఫ్యూయల్ సేవింగ్ స్టాండర్డ్స్)లో మాత్రం మిగతా దేశాలకన్నా బాగా వెనకబడి ఉంది. అందుకే మనం ఇంధనాన్ని అత్యధికంగా దిగుమతి చేసుకుంటున్నాం. ఇంటర్నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ (ఐఇఎ) అంచనాల ప్రకారం భవిష్యత్తులో భారీ వాహనాల తర్వాత ఇండియన్ కార్లే అత్యధికంగా ఇంధనాన్ని తాగుతాయి. 2030 నాటికి కార్లకు కావాల్సిన ఇంధనాన్ని కొనుగోలు చేయడం భారత ప్రభుత్వానికి చాలా కష్టమైపోతుంది. '' తక్కువ ఖర్చుకు ఎక్కువ కిలోమీటర్లు ప్రయాణించాలని భారతీయులకు ఉంటుంది. అందుకే పెట్రోల్ కార్ల కన్నా డీజిల్ కార్లకు గిరాకీ రోజురోజుకు పెరిగిపోతోంది. నిజానికి డీజిల్ వల్లే పర్యావరణ కాలుష్యం ఎక్కువవుతోంది. గ్లోబల్ వార్మింగ్‌కు 40 శాతం కారణం డీజిల్‌లోని బ్లాక్ కార్బనే. పైగా ఇండియాలో క్లీన్ ఫ్యూయల్ దొరకడం లేదు. డీజిల్ వాహనాల నుంచి వచ్చే బ్లాక్ కార్బన్‌ను తగ్గించడం వల్ల అటు వాతావరణాన్ని, ఇటు ప్రజల ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చు. భారతీయులు సీరియస్‌గా ఆలోచించాల్సిన విషయం ఏమిటంటే మిగతా దేశాలు యూరో 5,6 వాహనాలు వినియోగిస్తుంటే, ఇండియా ఇంకా యూరో 3 దగ్గరే కొట్టుమిట్టాడుతోంది. చైనా ఇప్పటికే స్వచ్ఛమైన ఇంధనాన్ని అందిస్తానని ప్రకటించింది. ఆ దిశగా భారత ప్రభుత్వం కూడా కార్యక్రమాలను తొందరగా రూపొందించుకుని, పాలసీలను వేగవంతం చేయాలి. లేదంటే కష్టకాలంతో పాటు భారీ నష్టం తప్పదు'' అని ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆన్ క్లీన్ ట్రాన్స్‌పోర్టేషన్ ఫౌండర్ ఛైర్మెన్, ఇంటర్నేషనల్ కన్సల్టెంట్ మైఖేల్ పి వాల్ష్ ఆందోళన వ్యక్తం చేశారు.

గ్రీన్ సిటీ ... గాంధీనగర్

వాహనాల ఇంజన్ ప్రమాణాలు, ఇంధన ప్రమాణాలు బాగుంటే... వాటినుంచి కార్బన్‌డయాక్సైడ్ తక్కువగా విడుదలవుతుంది. దీనిని దృష్టిలో పెట్టుకునే యూరో స్టాండర్డ్స్ అనే మాట వాహన రంగంలోకి వచ్చింది. యూరో స్టాండర్డ్స్ ప్రకారం 2012లో ఒక కిలోమీటర్‌కు 140 గ్రాముల సివో2 విడుదల కావాలి. ఆ తర్వాత యూరప్ దేశాలు తమ వాహన ప్రమాణాలను మరింత పెంచుకుంటూ 2020 నాటికి ఒక కిలోమీటర్‌కి 95గ్రాములు మాత్రమే విడుదలయ్యేలా మార్పులు చేసుకుంటున్నాయి. 2025కు ఒక కిలోమీటర్‌కు 68-78గ్రాములుగా రూపొందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. అంటే... అది ప్రస్తుతం మన ద్విచక్రవాహనాలు విడుదల చేస్తున్న కార్బన్‌డయాక్సైడ్‌తో సమానమన్నమాట. 2010లో ఒకే స్టాండర్డ్ నుంచి ఇండియా, యూరప్ దేశాలు ప్రయాణం మొదలెట్టినప్పటికీ కార్బన్‌డయాక్సైడ్ విషయంలో 2025నాటికి మన దేశం 25 శాతం మాత్రమే తగ్గించుకోనుండటం విచారకరం. మరోవైపు మన దేశంలో డీజిల్ వాహనాలే అత్యధికంగా (2009-10 కార్ల అమ్మకాల్లో 36 శాతం వాటా డీజిల్ వాహనాలదే. ఇది 2013 ముగిసేలోగా 50 శాతానికి చేరుకుంటుందని అంచనా) అమ్ముడవుతున్నాయి. ఎంత ఎక్కువ డీజిల్ కాలితే అంత ఎక్కువ సివో2 విడుదలవుతుంది కదా. అందుకే అర్జెంట్‌గా వాహనాల నాణ్యత పెంచుకోవడంతోపాటు, క్లీన్ డీజిల్ తయారీకి కావాల్సిన టెక్నాలజీని పెంచుకునేందుకు రోడ్‌మ్యాప్ రూపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నారు పర్యాటక వేత్తలు. పర్యావరణాన్ని కాపాడేందుకు న్యూఢిల్లీలో కంప్రెస్డ్ నాచురల్ గ్యాస్ (సిఎన్‌జి) వాహనాలను ప్రవేశపెట్టారు. కాలుష్యం విషయంలో ఈ చర్య సత్ఫలితాలను ఇచ్చినప్పటికీ ప్రస్తుతం డీజిల్ ధర కూడా పెట్రోల్ ధరకు దగ్గరగా ఉండడంతో చాలామంది సిఎన్‌జి వైపు దృష్టి సారిస్తున్నారు. అంత డిమాండ్‌ను తట్టుకునే స్థాయి మన దేశానికి లేదు. ఫలితంగా దేశం మాట దేవుడెరుగు... దేశ రాజధాని ఢిల్లీలో సైతం సిఎన్‌జి కొరత స్పష్టంగా కనిపిస్తోంది. దాని కోసం వాహనాల క్యూ రోజురోజుకు భారీగా పెరుగుతోంది.

అస్తవ్యస్త నగరాలు... తప్పని రవాణా కష్టాలు

మన దేశంలో వాతావరణ కాలుష్యం కారణంగా యేటా 6 లక్షల 20 వేల మంది శిశువులు తల్లి గర్భంలోనే కన్నుమూస్తున్నారు. వాయు కాలుష్యం వల్ల కోటీ 80 లక్షల మంది వివిధ జబ్బులతో చనిపోతున్నారు. ప్రజల ప్రాణాలు హరిస్తున్న మహమ్మారుల్లో వాయు కాలుష్యం 5వ స్థానంలో ఉంది. నగరాల్లో వాతావరణం కాలుష్యం కావడానికి ట్రాన్స్‌పోర్టు ఎంత కారణమో, వాటికి తగ్గట్టుగా రహదారులు లేకపోవడం కూడా అంతే కారణం. కాలుష్యం తగ్గాలంటే ఇంధన వాడకం తగ్గాలి. ఇంధన వాడకం తగ్గాలంటే రహదారుల ప్రణాళిక సరిగా ఉండాలి. '' దేశంలోని ఆయా నగరాల్లో జనాభా విపరీతంగా పెరుగుతోంది. రోడ్ల నిండా వాహనాలే. ఇంటి నుంచి ఆఫీసుకు వెళ్లాలంటే నరకం కనిపిస్తోంది ఎవరికైనా. పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు సరిపోవట్లేదు. అందుకే టూవీలర్లు, ఫోర్ వీలర్లు పెరుగుతున్నాయి. కోటికి పైగా జనాభా ఉన్న ఢిల్లీ, ముంబయి వంటి మెగా నగరాల్లో నగరజీవి మోటార్ ప్రయాణం సగటున 9 నుంచి 12 కిలోమీటర్లుగా ఉంది. 50 నుంచి 90 లక్షల జనాభా ఉన్న బెంగళూరు, హైదరాబాద్ వంటి నగరాల్లో సగటున 7 నుంచి 10 కిలోమీటర్లుగా ఉంది. అయితే భారతీయ నగరాల్లో సైకిల్‌పై వెళ్లేవాళ్లు, నడుచుకుంటూ వెళ్లే బడుగులు కూడా చాలామందే ఉన్నారు. వారికి ఈ రోడ్లపై చోటు దక్కడం లేదు. సిటీ బస్సులు, మెట్రోరైళ్ల దగ్గరకు చేరుకోవాలన్నా... ఈ రోడ్లను దాటుకుని వెళ్లడం అసంభవం. అందుకే నగరాలను రీ డిజైన్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తక్కువ ఇంధనం, తక్కువ వాహనాలను ఉపయోగించి ఎక్కువ మందిని ఎలా ట్రాన్స్‌పోర్టు చేయాలనేది ఆలోచించాలి. అత్యధిక సిసి మోటార్ సైకిళ్ల (ప్రస్తుతం 125 సిసి అమ్మకాలు 60 శాతం ఉన్నాయి) వల్ల పెట్రోల్ ఎక్కువ ఖర్చవుతోంది. ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ సబ్సిడీ భరించాల్సింది పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు విషయంలోకాని, దురదృష్టవశాత్తు మన దేశంలో దాని ఫలితాలను బాగా డబ్బున్నవాళ్లే అనుభవిస్తున్నారు'' అని సిఎస్ఈ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనుమిత చౌదరి ఆవేదన వ్యక్తం చేశారు. నగరాల్లో ట్రాన్స్‌పోర్టు కష్టాలు, వాతావరణ కాలుష్యం తగ్గాలంటే...

క్లీన్ రోడ్లకు కేరాఫ్ ... చండీగఢ్

★ ప్రజలు వ్యక్తిగత వాహనాల జోలికి వెళ్లకుండా పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు సిస్టమ్ మెరుగుపర్చాలి. ప్రయాణ దూరాన్ని, భారాన్ని తగ్గించేలా నగరాలను డిజైన్ చేయాలి. ఉద్యోగాలు చేసే చోటుకు దగ్గరగా పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు సిస్టమ్ ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి.

★ కేవలం కార్లు వెళ్లడానికి అనుగుణంగా రోడ్లను తయారుచేయడం (ఫ్లై ఓవర్, సిగ్నల్ ఫ్రీ రోడ్స్, ఫుట్ ఓవర్ బ్రిడ్జీలు) మంచిది కాదు. దానివల్ల దగ్గరి దారులు మూసుకుపోవడమే కాకుండా, పాదచారులకు దూరానికి సంబంధించిన ఇబ్బందులు కలుగుతాయి. నడక, సైక్లింగ్, పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు వినియోగాన్ని ప్రోత్సహించాలి. అందుకు తగ్గ రోడ్లను ఖర్చుతో కూడుకున్నప్పటికీ ఏర్పాటు చేయాలి. దీని వల్ల దీర్ఘకాలిక ప్రయోజనాలుంటాయి. ఉదాహరణకు గాంధీనగర్, చండీగఢ్, భువనేశ్వర్, నయా రాయ్‌పూర్‌లు గ్రీన్ సిటీస్‌గా రూపొందుతున్నాయి.

★ వెహికిల్ టాక్సేషన్ పాలసీని సవరించడం ద్వారా (డీజిల్ కార్ల తయారీ తగ్గించడం, కార్లకు టాక్స్, పార్కింగ్ ఫీజులు విపరీతంగా పెంచడం, ఐదేళ్లు దాటిన పాత వాహనాలను రోడ్డుపైకి రాకుండా చూడటం మొదలైనవి) ఇతర ప్రత్యామ్నాయాల వైపు ప్రజలను మళ్లించే అవకాశం ఉంటుంది.

★ డ్రైవర్లకు సరైన శిక్షణ ఇచ్చి, అవగాహన పెంచడం ద్వారా కూడా ఇంధనాన్ని చాలావరకు ఆదా చేయొచ్చు.

వీటితో పాటు సరకు రవాణా విషయంలో నీటి మార్గాలను ఉపయోగించుకోవడం వల్ల జాతీయ రహదారులపై, నగర రహదారులపై భారం తగ్గుతుంది. ఉదాహరణకు 15 రైల్వే వాగన్లలో, 60 ట్రక్కులలో వచ్చే సరకును ఒక కార్గో షిప్ రవాణా చేయగలుగుతుంది. ఒక టన్ను సరకును కిలోమీటర్ దూరం రవాణా చేయాలంటే రైలు మార్గంలోనైతే రూపాయిన్నర, రోడ్డు మార్గంలో అయితే 2 రూపాయల 75 పైసలు ఖర్చవుతుంది. అదే నీటి మార్గంలో అయితే 50 పైసలు మాత్రమే అవుతుంది. అంతేగాక ఒక లీటర్ డీజిల్ తో సముద్రమార్గంలో 105 టన్నులను ఒక కిలోమీటర్ దూరం తీసుకెళ్తే, రైలు మార్గంలో 85 టన్నులు, రోడ్డు మార్గంలో 24 టన్నులు మాత్రమే తరలించే అవకాశముంది.

ఏది ఏమైనా రానున్న ఐదారేళ్లలో ఇంధన దిగుమతి, వాతావరణ కాలుష్యం మన దేశానికి శాపాలుగా మారే అవకాశం ఉందని వర్క్‌షాపులో పాల్గొన్న అమెరికా, చైనా, జపాన్, హాంకాంగ్ పర్యావరణ వేత్తలు, ట్రాన్స్‌పోర్టు నిపుణులు ఆందోళన వ్యక్తం చేశారు. ఓ వైపు భారతీయ రోడ్లపై వాహనాలు టాప్‌స్పీడ్‌తో దూసుకువస్తుంటే... మరోవైపు డాలర్ రేటు పెరిగిపోతుండటం, ఇంధన వనరులు తగ్గిపోతుండటం వల్ల ఇప్పటికే ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. ప్రభుత్వాలు ట్రాన్స్‌పోర్టు పాలసీల రూపకల్పనలో మీనమేషాలు లెక్కిస్తుండటం వల్ల నష్టం మరింత పెరుగుతోంది. అందుకే ఆటో ఇండస్ట్రీ, పాలసీ మేకర్స్, ఆయిల్ ఇండస్ట్రీ, వెహికిల్ ఓనర్స్... అంతా కలిసి ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైంది. ఎందుకంటే... ఏ దేశానికైనా చలనశక్తి ఇం'ధనమే'. అదే కొరవడితే ఏం జరుగుతుందో ఎవరికీ చెప్పనక్కరలేదు. మీరు ఊహించగలరు.

● చల్లా శ్రీనివాస్

బిట్ బ్యాంక్

వింబుల్డన్ పోటీలు జరిగేటప్పుడు యేటా 24 టన్నుల కెంట్ స్ట్రాబెరీలను తెప్పిస్తారు.

★ ప్రముఖ రచయిత చార్లెస్ డికెన్స్ ఏదైనా రాసేటప్పుడు ఉత్తర దిశగా కూర్చునేవాడట. ఒక్క పదమైనా సరే అటు కూర్చుని తప్ప రాయలేకపోయేవాడట.

సాధారణంగా మనిషి నిమిషానికి ఇరవై సార్లు కనురెప్పలను ఆడిస్తాడు. కాని కంప్యూటర్ వాడే వ్యక్తి అందులో మూడో వంతు అంటే ఏడుసార్లు మాత్రమే ఆడిస్తాడు.

★ జనంలో చొచ్చుకుపోవడంలో 'వరల్డ్ వైడ్ వెబ్'దే రికార్డు. 50 మిలియన్ల మందిని చేరడానికి రేడియోకి 38 సంవత్సరాలు, టెలివిజన్‌కి 13 సంవత్సరాలు పడితే 'వరల్డ్ వైడ్ వెబ్'కి కేవలం నాలుగు సంవత్సరాలే పట్టింది!!

మనుషులకు మాదిరే కోతులు కూడా అరటి పండ్లను ఒలిచి మరీ తింటాయి. ఒలిచిన తోలును పారేస్తాయే తప్ప తినవు.

★ 'మాండ్రిల్' జాతికి చెందిన మగ కోతి కోతుల్లోకెల్లా అతి పెద్దది. ఇది మూడడుగుల మూడంగుళాల పొడవుతో 35 కిలోల బరువు వరకు ఉంటుంది.

ప్రపంచమంతటా న్యూస్‌పేపర్ల, పుస్తకాల బార్‌కోడ్ '977' అనే అంకెలతోనే మొదలవుతుంది.

సందర్భోచిత కథ

'వార్తాహరులు' కథ కాదు. ఒక చారిత్రక సత్యం. దానిని సందర్భోచితంగా అందించారు. బ్రిటిషు పాలనను సుస్థిరం చేయటానికి టెలిగ్రాం ఎంతగానో ఉపయోగపడేనా, అది ప్రజలకు అందించిన సేవ కూడా అనిర్వచనీయం. అటు పిల్లలు పుట్టిన సంతోషాన్ని, ఇటు దగ్గరివారు చనిపోయిన దుఃఖాన్ని కూడా మోసుకొచ్చేది టెలిగ్రాం. ఇవన్నీ కాక, అప్పట్లో టెలిగ్రాఫ్ మాస్టరుకు ఉన్న ప్రాముఖ్యతను కూడా కథలో బాగా చిత్రించారు. కథ చదవడం పూర్తిచేసాక, అనేకసార్లు టెలిగ్రాం పంపిన నా చేతుల్ని చూసుకున్నాను. బాధ అనిపించింది. చిన్నపుడు తిరుగాడి, నివసించిన ఇల్లు కళ్ల ముందు కోల్పోయిన భావన కలిగింది. కాలమహిమ కాబోలు. సమీపగతంలో పోస్టుకార్డుకు పట్టిన గతే, ఇప్పుడు 162 సంవత్సరాల టెలిగ్రాంకూ పట్టింది. ఇలాంటి ఎన్నో అనుభూతులకు లోను చేసిన కథను అందించినందుకు ధన్యవాదాలు.

– పి.ఎం. ఇంద్ర, ఎల్కతుర్తి (కరీంనగర్)

వెల్లివిరిసిన చైతన్యం

'డ్రై ఫ్రూట్స్ తెగ తింటున్నారు' కథనం ద్వారా ముచ్చటించిన విషయాలు చాలా ఆసక్తికరంగా ఉన్నాయి. అవును నిజం. ఈ కాలంలో ఆరోగ్యంపట్ల శ్రద్ధ పెరిగింది. వీరూ వారూ అని ఏమిటి, చిన్నా చితకా, పిల్లా పీచూ అందరి నోళ్లలోనూ ఏదో ఒక సందర్భంలో ఈ డ్రైఫ్రూట్స్ నానుతూనే ఉన్నాయి. ఇది ఎంతో ఆహ్వానించదగ్గ పరిణామం. చదువుకున్న వారు, తెలివిగల వారి సంఖ్య పెరుగుతోంది. దానివల్ల మంచి చెడులను విశ్లేషించుకోగలుగుతున్నారు. డ్రైఫ్రూట్స్ వ్యవహారం ఖర్చుతో కూడుకున్నదే అయినా, వాటికి ప్రాధాన్యత హెచ్చుతోంది. ప్యాకింగ్‌పై వివరాలు చూసి ఆయా పదార్థాల్లో కేలరీలు ఎన్ని వున్నాయి, ఫ్యాట్ శాతం ఎంత ఉంది తెలుసుకుని మరీ కొనుగోలు చేస్తున్నారు. డ్రై ఫ్రూట్స్ అప్పుడు గ్రాముల్లో కొంటే ఇపుడు కిలోల్లో కొంటున్నారన్నది కూడా కాదనలేని నిజం.

– కొంగర ఉమామహేశ్వరరావు, తెనాలి

ఆకట్టుకుంది

'స్టార్ సీక్రెట్స్ ' బాగా చదివించింది. తెరపై మనం చూసే ఈ నటులు వ్యక్తిగత జీవితం పట్ల అంతటి శ్రద్ధ, ఆరోగ్యం పట్ల అంత నిబద్ధ వైఖరి కలిగివున్నారా అని ఆశ్చర్యం గొలిపింది. వారి సినిమాలు చూసి వినోదించడమే కాక, వారి నుంచి నేర్చుకోవాల్సినవి చాలా ఉన్నాయనిపించింది.

– డి.రాజారాం, తిరుపతి

సంస్కారి

అటు క్రైస్తవ మతాధికారుల నుండి, ఇటు హిందూ దేవాలయ మతాధికారుల నుండి ఏసుదాసుగారు పడ్డ అవమానాలు ఒకటా రెండా?.. అలాగే ఆయన పొందిన పురస్కారాలు కూడా. జయదేవుని అష్టపదులు, దేవులపల్లి కృష్ణశాస్త్రి భావగీతాలు గానం చేసిన ఆయన, ఏవీయం స్టుడియోలో ఒకే రోజు నాలుగు దక్షిణాది భాషల్లో 16 పాటలు పాడి అరుదైన రికార్డును సాధించారు. ఇంతటి ఘనత సాధించినా, 'అపశ్రుతులతో సరస్వతీదేవిని అవమానించడం కన్నా స్వరం బాగున్నపుడే పాడ్డం ఆపేయాలనుకోవడం' ఆయన సంస్కారానికి నిదర్శనం.

– ఎస్. ప్రభావతి, శ్రీకాకుళం

భావోద్వేగ రచన

గంగ, యమున, భగీరథీ, అలకనందా నదులు భీకర రూపం దాల్చి జల విలయం సృష్టించిన రెండు రోజుల ముందే యాత్ర ముగించుకు వచ్చిన ప్రసన్న కుమారి గారు చాలా భావోద్వేగంతో తమ చార్‌ధామ్ యాత్రా విశేషాలు పంచుకున్నారు. ఆ విధంగా ఆమె, ఆమె రాసిన సంగతులు చదువుకున్న మేమూ అదృష్టవంతులమే అనుకుంటున్నాము.

– సురేఖ, సంతోష్ కుమార్, కర్నూలు

విషాదాంతం

'వెండితెర బంగారం-13' లో పసుపులేటి కన్నాంబ పరిచయం బాగుంది. 'ఆమెకేమండీ సంచులతో బంగారు కాసులు సంపాదించి పెట్టుకుంది' అని ప్రచారం పొందిన ఆమె, ఆఖర్లో నిరుపేదగా మరణించడం బాధాకరం. ఆమె శవయాత్రకు తరలివెళ్లినంత జనం మరెవరి యాత్రకూ వెళ్లలేదంటే ఆమెకున్న ప్రేక్షకాదరణ ఏపాటిదో సులువుగా ఊహించుకోవచ్చు.

– రామారావు, రాజమండ్రి

'ఆదివారం అనుబంధం'పై మీ అభిప్రాయాలను శుక్రవారంలోగా అందేలా పంపగలరు. ఆలస్యంగా అందిన ఉత్తరాలు ప్రచురించడం సాధ్యపడదని మనవి. sunday.aj@gmail.comకి మీ ఉత్తరాల్ని మెయిల్ చేయవచ్చు.

వంటసాల

వన్నె, చిన్నెల వంకాయ

వాంగీ బాత్

కావలసిన పదార్థాలు: బియ్యం – ఒకటిన్నర కప్పు, వంకాయలు – 2, నూనె – 3 టేబుల్ స్పూన్లు, జీలకర్ర – 1 టీ స్పూను, శనగపప్పు – 2 టేబుల్ స్పూన్లు, పచ్చిమిర్చి – 1, ఉల్లిపాయ – 1, కరివేపాకు – 4 రెబ్బలు, పసుపు – పావు టీ స్పూను, *వాంగీబాత్ మసాల పొడి – రెండున్నర టేబుల్ స్పూన్లు, కారం – 1 టేబుల్ స్పూను, ఉప్పు – తగినంత, పచ్చిబఠాణి – అర కప్పు, చింతపండు గుజ్జు – అర టీ స్పూను, నెయ్యి – 1 టేబుల్ స్పూను, పచ్చి పల్లీలు – అరకప్పు.

* **వాంగీబాత్ పొడి తయారీ:** లవంగాలు, యాలకులు – 2 చొప్పున, షాజీరా, మెంతులు, జాజికాయ పొడి – అర టీ స్పూను చొప్పున, ఎండుమిర్చి – 6, దాల్చినచెక్క – అంగుళం ముక్క, ఇంగువ – చిటికెడు, దనియాలు, మినప్పప్పు, శనగపప్పు – రెండు టీ స్పూన్ల చొప్పున, నువ్వులు – 1 టేబుల్ స్పూను, జీలకర్ర – 1 టీ స్పూను, కొబ్బరిపొడి – 3 టేబుల్ స్పూన్లు. (ఇవన్నీ చిన్న మంటపై వేగించి, చల్లారిన తర్వాత పొడి చేయాలి)

తయారుచేసే విధానం: బియ్యంలో రెండున్నర కప్పుల నీరు పోసి (పొడి పొడిగా) అన్నం వండి చల్లార్చాలి. నూనెలో జీలకర్ర, శనగపప్పు, కరివేపాకు, పచ్చిమిర్చి, పల్లీలు, ఉల్లిపాయ తరుగు దోరగా వేగించి పసుపు, వంకాయ ముక్కలు వేయాలి. రెండు నిమిషాల తర్వాత పచ్చిబఠాణి, కారం, వాంగీబాత్ మసాల పొడి, ఉప్పు, చింతపండు గుజ్జు కలపాలి. మూత పెట్టి 10 నిమిషాలు మగ్గనివ్వాలి (మూడు నిమిషాలకు ఒకసారి అడుగంటకుండా ముక్కల్ని ఎగరేయాలి). ఇప్పుడు అన్నం, నెయ్యి కలిపి మూత పెట్టి మంట తీసేసి 10 నిమిషాలు ఉంచాలి.

మంచూరియా

కావలసిన పదార్థాలు: వంకాయలు – 4, వెల్లుల్లి తరుగు – 4 టేబుల్ స్పూన్లు, అల్లం తరుగు – 2 టేబుల్ స్పూన్లు, పచ్చిమిర్చి – 1, కొత్తిమీర తరుగు – 4 టేబుల్ స్పూన్లు, ఉల్లికాడల తరుగు – 1 కప్పు, సోయా సాస్ – 2 టేబుల్ స్పూన్లు, టమోటా సాస్ – 3 టేబుల్ స్పూన్లు, పంచదార – 1 టీ స్పూను, ఉప్పు – రుచికి తగినంత, నూనె – ఒకటిన్నర టేబుల్ స్పూను, **జారు కోసం:** కార్న్‌ఫ్లోర్, మైదా –8 టేబుల్ స్పూన్ల చొప్పున, ఉప్పు – చిటికెడు.

తయారుచేసే విధానం: మైదా, కార్న్‌ఫ్లోర్, ఉప్పుని కొద్ది నీటితో జారుగా కలుపుకోవాలి. వంకాయలను పొడుగ్గా 'ఫింగర్స్' లా కట్ చేసుకుని జారులో ముంచి నూనెలో దోరగా వేగించాలి. ఇప్పుడు నూనెలో అల్లం, వెల్లుల్లి, పచ్చిమిర్చి, కొత్తిమీర తరుగు వేగించాలి. మంట తగ్గించి సోయా, టమోటా సాస్‌లు, పంచదార, ఉప్పు వేసి 2 నిమిషాల తర్వాత అరకప్పు నీరు పోసి ఉడికించాలి. గ్రేవీ చిక్కబడ్డాక వంకాయ ముక్కలు వేసి ఒకసారి కలిపి 5 నిమిషాల తర్వాత దించేసి, ఉల్లికాడలతో అలంకరించాలి.

పప్పు

కావలసిన పదార్థాలు: వంకాయలు – 2, చిన్న మామిడికాయ – 1, కంది పప్పు – అరకప్పు, ఉల్లిపాయ – 1, పచ్చిమిర్చి – 5, వెల్లుల్లి రేకలు – 5, పసుపు – పావు టీ స్పూను, నూనె – 2 టీ స్పూన్లు, ఉప్పు – రుచికి తగినంత, **తాలింపు కోసం** – నెయ్యి, ఆవాలు, జీలకర్ర, కరివేపాకు, ఇంగువ తగిన మోతాదులో.

తయారుచేసే విధానం: వంకాయల్ని, మామిడికాయను నాలుగేసి ముక్కలుగా కట్ చేసుకోవాలి. నూనెలో పచ్చిమిర్చి, వెల్లుల్లి, ఉల్లి, తరిగిన వంకాయ, మామిడి ముక్కలు ఒకటి తర్వాత ఒకటి వేసి వేగించి, ముక్కలు మగ్గిన తర్వాత మంట తీసేయాలి. పప్పులో పసుపు వేసి వేరుగా ఉడికించి, ఉప్పు, వంకాయ మిశ్రమంలో కలిపి నెయ్యితో తాలింపు పెట్టుకోవాలి. వేడి వేడి అన్నంతో కలిపి తింటే కమ్మగా ఉంటుంది.

మనకీ సంబంధం వద్దు

★ గోపరాజు సుధ

వసుంధర అంత గట్టిపట్టు పట్టగ లదని సూర్యం ఎప్పుడూ వూహించ లేదు.

పెద్దకూతురు ఆమనికి పెద్దగా ప్రయత్నించకుండానే మంచి సంబంధం వచ్చింది. చదువుకునే కాలమంతా ఆడపిల్లల స్నేహంతో గడిపేసి, వుద్యోగం వచ్చాక 'మీ ఇష్టం మీరు ఎవరిని చేసుకోమంటే వాళ్ళని చేసుకుంటా' అని చేతులు ఎత్తేసింది. మంచి చెడు ఎట్లా నిర్ణ యించాలో సంబంధాలు ఎక్కడ వెత కాలో అని ఆలోచిస్తుండగానే ఒక మంచి సంబంధం వెతుక్కుంటూ వచ్చింది.

అయితే వివరాలు తెలియగానే ''ఈ సంబంధం వద్దే ఆమనీ'' కచ్చితంగా చెప్పింది వసుంధర. ''రేపు నీకు పుట్టే పిల్లలకి ఆ అబ్బాయి పోలిక వస్తే నువ్వు పడే కష్టాలు వూహించుకుంటుంటేనే నా గుండె పిండేసినట్టు అవుతోంది'' అంది.

తమకు సంబంధించిన ఏ విషయంలోను చర్చించ డమే తప్ప నిర్ణయాలు తీసుకోని అమ్మ మొదటిసారిగా తన విషయంలో అంత పెద్ద నిర్ణయం అంత కచ్చితంగా తీసుకునేసరికి ఆమనికి ఏం చెప్పాలో తెలియలేదు. నిన్ననే సురేష్‌ని డిన్నర్‌లో కలిసింది. ప్లేట్లో వడ్డించుకున్నవన్నీ రుచి చూసి వదిలేసాడనే తప్ప తనకు వేరే ఏ అభ్యంతరం అనిపించ లేదు.

కూతురికి మంచి సంబంధం రావడం సూర్యానికి చాలా సంతోషంగా వుంది. అందు లోను తెలిసిన సంబంధం. పిల్లలు చిన్నవా ళ్లుగా వున్నప్పుడు రెండు కుటుంబాల వాళ్లు పక్కపక్క ఇళ్ళలోనే ఉన్నారు. ఆమని కంటే వాళ్ల అబ్బాయి సురేష్– అంటే ఇప్పటి పెళ్లికొడుకు – మూడేళ్లు పెద్ద వాడు. చిన్నప్పటి నుంచి బుద్ధిమంతుడు. బాగా చదువు కునేవాడు.

''ఈ సంబంధం నీకు నచ్చకపోతే వదిలేయడానికి నాకేమీ అభ్యంతరం లేదు. అదేమీ ప్రేమించి పెళ్లి చేసు కుంటాను అనడం లేదు కాబట్టి ఆమనికీ అభ్యంతరం ఉండకపోవచ్చు. కానీ చదువు,ఉద్యోగం, కుటుంబం, అందం, మంచితనం ఇలా చెక్‌లిస్ట్‌లోని అన్నిటికీ టిక్కులు కొట్టాల్సిన సంబంధాన్ని ఎందుకు వద్దంటు న్నావు? సంబంధం వెతికేటప్పుడు మనకి తెలిసిన కుటుంబం అయితే బాగుంటుందని అనుకున్నాము కదా! ఈ మధ్యలో కొంత గ్యాప్ వచ్చినా సురేష్ చిన్న ప్పటినుంచి మనకు తెలిసినవాడు. ఎంత బుద్ధిగా ఉంటాడు?'' సూర్యం భార్య వంక చూస్తూ కించిత్ కోపంగా అన్నాడు.

''బుద్ధిగా వుండటం అంటే ఏమిటి సూర్యం? ఆడు కునేటప్పుడు ఆడుకోవడం, చదువుకునేటప్పుడు చదువు కోవడం తప్ప పిల్లలకు మంచితనం వేరే ఏముం టుంది?'' వసుంధర నిలదీసింది. బుద్ధిగా వుండట మంటే ఇంకేమిటో సూర్యానికి కూడా తట్టలేదు. పిల్లలు ఆ పనులు చేస్తే తన ప్రాణం సుఖంగా వుండేది కాబట్టి అదే బుద్ధిగా వుండటం, మంచిగా వుండటం అని నిర్ప చించుకున్నాడు. అయినా ఇదివరకెప్పుడూ పిల్లల్ని జడ్జి చేయాల్సిన అవసరం రాలేదు అతనికి. ఆలోచించి ఆలో చించి చివరికి ''వాళ్లు మనకి బాగా తెలిసిన వాళ్ళు కదా! చిన్నప్పటి నుంచీ చూస్తున్నాం కదా!'' అన్నాడు.

అప్పటికి వసుంధర బుర్రలో వాళ్లకి చెప్పాల్సిన విష యాలు ఒక ఆర్డర్లో పెట్టటం అయిపోయింది. ''చిన్నప్ప టినుంచి సురేష్ నాకు తెలియడమే ఈ సంబంధం వద్ద నడానికి కారణం. ఈ సంబంధం రాకపోతే మంచి చెడ్డలు విచారింపులో ఈ ప్రశ్న అడగాలని నాకు తట్టేదే కాదు.''

''ఓఎమ్‌జీ! విషయమేమిటో చెప్పమ్మా! అక్కపెళ్లి ఎట్లా చేస్తామో ఆలోచించుకోవాలి కదా!'' చిన్నకూతురు ప్రసన్నకి ఓపిక తక్కువ. డిటెక్టివ్ నవలలు చదవడు. అందుకే అమ్మమాటల్ని మధ్యలోనే ఆపి అసహనంగా అడిగింది.

''సూర్యం, నేను పెళ్లి చేసుకుని కాపురం పెట్టేనా టికి...''

''అమ్మా, మీ ప్రేమ కథ వద్దు, అక్కయ్య పెళ్లికథే ముద్దు. ముందు అది చెప్పు.''

''ఛత్, పూరుకోండి. ఇన్ని ప్రేమకథలు వినీ, చూసీ కూడా ఇప్పుడు ఇది నా పెళ్లి మీ ఇష్టం అంటుందా? నా పెళ్లి నా ఇష్టం అంటే మాకు వీల్లేదు పొమ్మనే అవకాశం వచ్చేది. ఇప్పుడేమో ''అమ్మా, ఇంక కథ చెప్పెయ్యక పోతే వినేవాళ్లకి విసుగు వచ్చేస్తుంది. చెప్పమ్మా''

''ఎవ్వరికీ సీరియస్‌గా ఉండటం, మాట్లాడటం రాదు. వసుంధరా నువ్వు మొదలుపెట్టు. ఆమనీ, ప్రసన్నా మాట్లాడకుండా వినండి'' సూర్యం కాస్త గట్టిగా అన్నాడు.

''మధ్యలో ప్రశ్నలు అడగవచ్చా?''

''కేవలం క్లారిఫికేషన్ ప్రశ్నలు మాత్రమే.''

''నేనీ సంబంధం కాదన్నానంటే సరస్వతి ఎంత బాధపడుతుందో! కానీ అర్థం చేసుకునేది కూడా తనొ క్కటే'' వసుంధర నిట్టూరుస్తూ అంది.

''అమ్మా..కథ''

''వాళ్లు, మేమూ పక్కపక్కనే వుండేవాళ్లమనీ, ఆ తరు వాత ఇల్లు మారినా, సరస్వతీ నేనూ టచ్‌లోనే వుండేవా ళ్లమనీ, సురేష్‌కి ఐఐటిలో సీటు వచ్చాక, వాళ్లు ధైర్యం చేసి, ప్రమోషన్ తీసుకుని బెంగళూరు వెళ్లిపోయారు అనీ తెలుసు కదా!''

''ఆ, అయితే కథెక్కడ మొదలైంది?''

''మీరింకా పుట్టకముందు...సురేష్ అన్నం తినే వయ సులో–అప్పటిదాకా పిల్లలు వాళ్లంతంట వాళ్లే పెద్దవు తారు అనుకునేదాన్ని. సురేష్ పెంపకం చూసాకే పిల్లల గురించి నాకు మొదటిసారి భయమేసింది. వాడికి అన్నం పెట్టాలంటే వాళ్లింట్లో అయితే సరిగ్గా తినడని మా యింటికి తీసుకువచ్చేది సరస్వతి.''

''మనింటికా?''

''కాదు. అప్పటికి మీరింకా పుట్టలేదు కాబట్టి అది మా యిల్లే.''

''ఒకే ఓకే!'' సూర్యం కుతూహలం ఆగడం లేదు.

''వాడి నోట్లో ముద్దపెడితే అది కరగడానికి రాయికి పట్టినంత టైము పట్టేది. వాడికి పొద్దున పాలు, టిఫిను, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం టిఫిను, రాత్రి మళ్లీ భోజనం పెట్టాలి కదా. అందుకే సరస్వతి చేతిలో గిన్నె, పిల్లాడి బుగ్గలో ముద్ద ఎప్పుడూ వుండేవి. ఒక్కటే అదృష్టం. పుమ్మేయడం, విసిరేయడం లేవు. సరస్వతి ఎన్ని వంటలు చేసేదో , అవి పిల్లవాడికి తినిపించడానికి ఎన్ని పాట్లు పడేదో భగవంతుడి తరువాత నాకే తెలుసు.''

''భగవంతుడికి తెలుసా?''

''వినే వాడయితే తెలుసు. సరస్వతి రోజూ దేవుడ్ని అదొక్కటే కోరేది కాబట్టి.''

'' ప్లీజ్, కంటిన్యూ.''



''ఆ పిల్లాడికి తినిపించ డానికి ఎన్ని తిప్పలు పడేదో పాపం! మాటలు రాన ప్పుడు, పది రకాలు వండేది, ఒకటి కాకపోతే ఒకటైనా తిన కపోతాడా అని. ఒక్కొక్క గిన్నెలో ఒక్కొక్కటి కలిపి ఏది కావాలంటే అది తినిపిం చాలని చూసేది. అన్ని రకాలు గిన్నెలో సగానికి కలి పేది. ఇంకా తగ్గించి కలపా చ్చుగా అంటే, నాలుగు మెతుకులే కలిపితే పిల్లలు అంతే తింటారు. కొంచెం పారేసేటట్టుగా కలపాలని అత్తగారు చెప్పేందట. అప్ ట్నుంచీ అంతే. రోజూ కిలో బియ్యం అన్నం వండేది, ఎం త పారేసినా సరిపోవడానికి.

ఆ భర్త ఒక్క పూటన్నా పిల్లాడికి అన్నంపెట్టిన పాపాన పోయేవాడు కాదు. వాళ్ల అత్తగారు వస్తే మాత్రం మనవడికి తండ్రి పోలికే వచ్చిందని తన కష్టాలు గుర్తు తెచ్చుకుని ఎప్పుడన్నా ఒక సారి వాడికి తిండి తినిపించేది. సరస్వతి చేతులు ఎప్పుడూ గిన్నె పట్టుకుని, ముద్దపెడుతున్న ముద్రతోనే కనిపించేవి నాకు. బహుశా నిద్రలో కూడా నోరు తెరమ్మా, నోరు తెరు అని కలవరించేదేమో!''

''అమ్మా, మంచినీళ్లు తాగు'' అమ్మ గొంతు జీరబో కుండా ఉండాలని చిన్నకూతురు అంది.

''థ్యాంక్స్ అక్కడ్దే. నన్ను పూర్తి చేయనీయండి చాలు. ఆమని పుట్టాక దానికి అన్నం తినిపించే రోజులు వచ్చినప్పుడు వాడ్ని చూసి ఇదీ గంటల తరబడి అలాగే తింటుందేమోనని భయం వేసేది. అయితే అదృష్టవ శాత్తూ ఆ లోపలే మేము ఇల్లు మారాల్సివచ్చింది. ఒకే కాలనీలో అయినా చెరొక చివర అయిపోయాము.''

మళ్లీ మొదలు పెట్టేటప్పటికి వసుంధర మొహంలో బాధ స్పష్టంగా కనిపించింది.

''పిల్లాడికి అయిదేళ్లు వచ్చాక సరస్వతికి మళ్లీ కడుపు వచ్చింది. పిల్లవాడు స్కూలుకి వెళ్లడం మొదలుపెట్టాకే ఇది సాధ్యమైంది అని నాకు అనిపించింది.''

పెదాల మీదకి నవ్వొచ్చినా ముగ్గురూ స్ట్రెయిట్ ఫేసెస్ పెట్టి కూర్చున్నారు.

''అయితే సరస్వతి రెండో బిడ్డని కనడానికి ససే మిరా వొప్పుకోలేదు. ఆమె పుట్టింటి వాళ్లు, అత్తింటి వాళ్లు, స్నేహితులు ఎంతో చెప్పిచూసారు. కడుపులో ఉన్న బిడ్డ కావాలో, నేను కావాలో తేల్చుకోమంది. అబార్షన్ చేయించుకోడానికి ముందురోజు కలిసినప్పుడు పదే పదే పొట్టమీద చేయి వేసుకుని కళ్లు తుడుచుకుంటున్న సరస్వతిని చూస్తే నాకు కళ్లంబడి నీళ్లు వచ్చాయి.

ఎందుకు సరస్వతీ, నిన్ను నువ్వు ఎందు కింత కష్టపెట్టుకోవడం? కనొచ్చు కదా! అన్నా.'నీకు తెలియదు వసుంధరా, నేను వీళ్లకు అన్నాలు పెట్టలేను. వీడికి అన్నం తిని పించలేక నేను ఎంత ఏడిచానో, ఎన్నిసార్లు తల గోడకేసి కొట్టుకున్నానో , ఎన్ని అవమా నాలనీ, అవహేళనలనీ భరించానో నాకే తెలుసు. వొక్క పూట వాడు కడుపునిండా అన్నం తింటే నాకు ఎంత ఆనందంగా ఉంటుందో, ఆ ఆనందం నేను ఇప్పటిదాకా అనుభవించలేదు. పిల్లవాడ్ని సరిగా పెంచ లేదనీ, అన్నం కూడా తినిపించలేననీ, ఎప్పుడూ పని తెముల్చుకోననీ ఆయన నన్ను ఎన్ని మాటలంటాడో నీకు తెలియదు. అన్నం సరిగ్గా తినక బలహీనంగా వుండే వాడికి చీటికి మాటికి జబ్బులు వస్తే పిల్లవాడి బలహీనత గురించి వాళ్లు నన్ను అనే సూటిపోటీ మాటలు ...ఇవన్నీ నా వల్ల కావు' అంది. వాడి దెబ్బకే అబార్షన్ చేయించుకుంది.

తిండి సరిగ్గా తినకపోయినా సురే షకి చదువు పిచ్చి ఉండేది. బుద్ధిమం తుడు కదా! ఎనిమిదో తరగతి నుంచే ఐఐటి కోచింగ్‌కి వెళ్లేవాడు. ఒకసారి ఎయిత్‌లోనే అనుకుంటా. డ్రిల్లు పిరియ డ్‌లో కళ్లు తిరిగి పడిపోయాడు. మీకోసం స్కూలుకి వచ్చి అప్పుడు నేనూ అక్కడే ఉన్నాను. హాస్పిటల్‌కి తీసుకువెళ్ళాల్సివచ్చింది. బలహీ నంగా వున్నాడని, సరిగ్గా తిండిపెట్టాలని, బలానికి టానిక్ ఇవ్వాలని, ఈ కాలం తల్లిదండ్రులకి పిల్లల చదువు మీద వున్న శ్రద్ధ వాళ్ల ఆరోగ్యంమీద లేదని, పిల్లా డికేమయినా అయితే మార్కులు, సర్టిఫికేట్లు రక్షిస్తాయా అని డాక్టరు వసుంధరను ఛడామడా తిట్టాడు. సరస్వ తికి నోటిమెంట మాట రాలేదు. నాకు మాత్రం ఆవిడని అన్నిమాటలు అనడం అన్యాయం అనిపించింది. నేను కల్పించుకుని పిల్లవాడు సరిగ్గా తినడండి అని డాక్టరుతో చెప్పాను. నా వాక్యం పూర్తికాకముందే ఆయన మెత్త గానే గట్టిగా అయినా అన్నాడు. పిల్లలు సక్రమంగా తినే టట్టు చేయడం తల్లి బాధ్యత. ఏ విధంగా వండితే తింటాడో కనుక్కుని వండి తినిపించాలి అన్నాడు. ఆ తీర్పు సరస్వతికి ఉరిశిక్ష విధించడమేనని వింటున్న నాకు అనిపించింది. కాకపోతే అది ఉరిశిక్ష కాక జీవిత కాలం శిక్షగా మారింది.

సరస్వతి పాత్రలో ఆమనిని నేను వూహించుకోలేను. ఆమని పోలికే రావచ్చు కదా పిల్లలకి అని సరస్వతి ఆశ పడవచ్చు. కానీ నేనా రిస్కు తీసుకోదల్చుకోలేదు. ఈ సారి చెక్‌లిస్టులో 'చిన్నప్పటి ఆహారపు అలవాట్లు' అని ఒక పాయింట్ చేర్చు. అందుకే నాకు ఈ సంబంధం ఇష్టంలేదు'' చివరిసారి కచ్చితంగా చెప్పేసింది వసుం ధర.

''అక్కయ్యకి ఎంత గండం తప్పింది!'' నిట్టూరుస్తూ అంది ప్రసన్న.

''మరే నీకు కూడాను. పిల్లల్ని పెంచడమంటే గొన్లు కొనడం అనుకున్నావేంటి! అన్నం కూడా పెట్టాలి'' లేచి వెళ్లిపోతూ అంది వసుంధర.

'ఎవరైనా వింటే ఇంత చిన్నవిషయానికి సంబంధం వదులుకుంటారా అని అనుకోవచ్చు. కానీ సరస్వతి మాత్రం అర్థం చేసుకుంటుందన్న నమ్మకం నాకు ఉంది' అనుకుంది తనకు తాను నచ్చ చెప్పుకుంటున్నట్టుగా వసుంధర.



బొమ్మలు : అక్బర్

రచయిత సెల్ : 99899 33542

రోజుకో కొత్త 'పేరు' పుట్టుకొస్తున్న హైటెక్ యుగమిది. కాలంతో పాటు మనుషులు మారుతున్నారో లేదో కానీ, మనుషులకు పెట్టే పేర్లలో మాత్రం విపరీతమైన మార్పొచ్చింది. నక్షత్రాన్ని బట్టి నామకరణం చేయాలనుకునే రోజులు కూడా తగ్గుముఖం పట్టాయి. పెట్టే పేరుకు అర్థం ఉండాల్సిన పని లేదు, వినడానికి సాంపక్కర్లేదు, భిన్నంగా ఉంటే చాలంటున్నారు. ఆ క్రమంలోనే ఎప్పుడూ వినని కొత్త కొత్త పేర్లు వినిపిస్తున్నాయి. కొందరు పురాణ పాత్రల పేర్లని కొంత మోడ్రనైజ్ చేసి పెడుతుంటే, మరికొందరు తాము నమ్మిన భావజాలానికి, సిద్ధాంతానికి అనుగుణంగా ఉండే పదాలని ఏరి పేరులో ప్రతిఫలించేలా పెడుతున్నారు. ఎవరు ఏ ఉద్దేశ్యంతో పెట్టినా ఈ వెరైటీ పేర్లు పిల్లల భావి జీవితంపై ఎలాంటి ప్రభావం చూపుతున్నాయో చెప్పే సరదా శీర్షిక ఇది.

ఆంగ్‌సాన్ సూకి

(Aung san suu kyi)

అమ్మానాన్నలతో ఆంగ్‌సాన్ సూకి

పశ్చిమ గోదావరి జిల్లా, దేవరపల్లి మండల సమీపంలోని ఎర్నగూడెం మా ఊరు. మా అమ్మాయి పేరు 'ఆంగ్‌సాన్ సూకి'. వినగానే, 'ఇదేంటి? గోదావరి జిల్లా వోడివై ఉండి చిత్రమైన బర్మా పేరు పెట్టుకున్నావం'టూ మీరు ముక్కున వేలేసుకుని బోల్లంత ఆశ్చర్యపోతారని తెలుసు. అంతెందుకు? ఆ పేరు పెట్టినప్పుడు మా ఆవిడ మంగతాయారు 'ఇదేం పేరండి బాబూ? పిలవడానికైనా నోరు తిరగాలా వద్దా?'' అని పేచీ పెట్టింది. అయినా నేను ఎంతో ఇష్టంగా ఆ పేరుని పెట్టుకున్నాను. మా ఆవిడ గర్భవతిగా ఉండగానే అమ్మాయి పుడితే ఆంగ్‌సాన్ సూకి, అబ్బాయైతే జయప్రకాశ్ నారాయణ అని పేర్లు పెడదామని గట్టిగా నిర్ణయం చేసుకున్నాను కూడా.

మొదట్నించి స్వాతంత్ర సమరయోధుల కుటుంబం మాది. నేను చదివింది ఇంటర్మీడియట్ వరకే. అయినా చిన్నతనం నుండే పుస్తకాలు చదవడం బాగా అలవాటు. మీరు చెబితే నమ్మరు – మా ఇంట్లో ఐదు కాసుల బంగారం లేదు కానీ, అంతకు వందరెట్లు విలువ చేసే పుస్తక భాండాగారం ఉంది. మొదట్లో గిజుభాయ్ పిల్లల గురించి రాసిన పుస్తకాలు, బెంగాలీ సాహిత్యం ... రవీంద్రనాథ్ ఠాగూర్ 'పడవ మునక' లాంటివి ఎక్కువగా ఉండేవి. ఆ తర్వాత దేశం కోసం పోరాడిన ప్రముఖుల ఆత్మకథలు పెరిగాయి. ఏ పుస్తకమైనా చాలా ఇష్టంగా చదివేవాణ్ణి. ఆ క్రమంలో మయన్మార్‌లో 'ఆంగ్‌సాన్ సూకి' గృహ నిర్బంధంలో (ఒకరకంగా జైలు జీవితం) ఉండి కూడా ప్రజాస్వామ్యం కోసం పోరాడుతోందని చదివాను. దాంతో ఆమె పుట్టుపూర్వోత్తరాలు, రాజకీయ నేపథ్యం గురించి తెలుసుకోవాలనే ఆసక్తి కలిగింది. న్యూస్ పేపర్లలో, నెట్‌లో, ఆమె గురించి ప్రత్యేకంగా వచ్చిన పుస్తకాల్లో చదివి ఎంతో ఉత్తేజం పొందాను. నాటి నుండి ఆమె పట్ల విపరీతమైన అభిమానం ఏర్పడింది. మయన్మార్ ప్రభుత్వం గత 21 సంవత్సరాల్లో పలుమార్లు గృహనిర్బంధంలో ఉంచినా, చెక్కుచెదరని ఆత్మవిశ్వాసంతో ఆంగ్‌సాన్ కొనసాగించిన పోరాటం నన్ను విపరీతంగా ఆకర్షించింది. ఆమెలో ఒక ఝాన్సీలక్ష్మీ బాయి కనిపించింది. కేన్సర్ బారిన పడిన భర్త వేరే దేశంలో ఉండి, తన చివరి చూపు కోసం విలవిల్లాడుతున్నాడని తెలిసినా .. దేశం దాటితే మళ్లీ తనని దేశంలోకి రానిచ్చే అవకాశం లేదని గ్రహించి జాతి ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఆమె మయన్మార్‌లోనే ఉండిపోవడం అబ్బురమనిపించింది. ఆ యోధురాలికి మన సులో అంజలి ఘటించాను. ఒక దేశంలోని ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటే సరైన వ్యక్తి నాయకత్వం వహించాలి. లేదంటే, ప్రజాస్వామ్యం పేరుతో దేశాన్ని దోచుకు తినే దుర్మార్గపు రాజకీయ నాయకులకు పట్టపగ్గాలుండవు. ఇలాంటి వారి వల్లనే నిజాయితీకి కట్టుబడి ఉన్న మంచి నాయకులకు సరైన గుర్తింపు రాదు.

మా అమ్మాయి అక్టోబర్ 9, 2007న పుట్టింది. ఇప్పుడు తనకి ఏడో సంవత్సరం. తర్వాత పుట్టిన అబ్బాయికి ముందు అనుకున్నట్టుగానే 'జయప్రకాష్ నారాయణ' పేరు పెట్టుకున్నాను. లోక్‌సత్తా నాయకుడు నాకు స్ఫూర్తి ప్రదాత కావడం వలన వారి చేతే మా అబ్బాయికి నామకరణం, అక్షరాభ్యాసం కూడా చేయించాను.

నిజాయితీగా బతకడానికి ఏ పని చేసినా సిగ్గుపడాల్సిన పనిలేదు కాబట్టి కాఫీ హోటల్ పెట్టుకున్నాను. వీలు దొరికినప్పుడల్లా మా అమ్మాయికి గొప్పవాళ్ల ఆత్మకథలతో పాటు, ఆంగ్‌సాన్ సూకి గురించి బోధిస్తుంటాను. 'ఆమె అంత గొప్ప యోధురాలు కాబట్టే ప్రపంచం ఆమె వెనక ఉందని, ఒకానొక సమయంలో ఇండియాతో పాటు అమెరికా, ఆస్ట్రేలియా వంటి పెద్ద దేశాలు సైతం ఆమెకు అండగా నిలిచాయని, సూకికి 'నోబెల్ శాంతి బహుమతి ', 'జవహర్ లాల్ నెహ్రూ ఇంటర్నేషనల్ అవార్డు' లాంటి పురస్కారాలు ఎన్నో లభించాయని, గాంధీజీ జీవితం, బౌద్ధ సూత్రాలు ఆమెను ఓర్పుకి, నిబద్ధతకి కట్టుబడి ఉండేలా తీర్చి దిద్దాయ'ని చెబుతుంటాను. మా అమ్మాయి ఆంగ్‌సాన్ సూకి అంత గొప్ప నాయకురాలు కాకపోయినా భవిష్యత్తులో మంచి మార్గం వైపు అడుగులు వేయడానికైనా ఇలాంటి వాళ్ల చరిత్రలు ఉపయోగపడతాయని నమ్ముతాను.

మా అమ్మాయిని స్కూల్లో 'ఆంగ్‌సాన్' అని పిలుస్తారు. ఇంటిదగ్గర కొందరు 'సూకి' అని పిలుస్తారు. నేను మాత్రం 'ఆంగ్‌సాన్ సూకి' అని పూర్తి పేరుతో పిలుస్తాను.

– ధూళిపూడి రవీంద్ర, 94933 05314

ఫోటో: యు.వి.వి. సత్యనారాయణ

సేకరణ: తహిరో – 99854 06253

గమనిక: మీ ఎరుకలో కొత్తగా, భిన్నంగా, ఎప్పుడూ వినని పేర్లుంటే మాకు తెలియచేయండి.

మా చిరునామా: పేరులో ఏముంది?, ఆదివారం ఆంధ్రజ్యోతి, అశ్విని లే అవుట్, హుడా హైట్స్, ఫ్లాట్ నెం: 76, రోడ్ నెం: 70, జూబ్లీహిల్స్, హైద్రాబాద్ – 500 033.

పిడుక్కీ పిండానికీ ఒకే మంత్రం

ఓ చిన్న టౌన్‌లో ఓ గవర్నమెంటాఫీస్ అది. హెడ్డాఫీస్‌కి అక్కణ్ణించి సరుకులు కొని పంపిస్తూంటుంది. పర్చేస్ డిపార్ట్‌మెంటూ, ఓ చిన్న అకౌంట్స్ డిపార్ట్‌మెంటూ మాత్రమే ఇందులో ఉన్నాయి.

ఓ రోజున అకౌంట్స్ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించిన ఒక క్లర్క్ రెండేళ్ల లీవ్ మీద వెళ్లిపోయాడు. పని ఆగకుండా ఉండాలంటే, ఒక కాండిడేట్‌ని వెంటనే పంపమని హెడ్డాఫీస్‌కి రాశారు.



''ఇక్కడెవ్వరూ లేరు... మన రూల్స్‌ని అతిక్రమించకుండా మీరే టెంపరరీ బేసిస్‌లో ఒక కాండిడేట్‌ని తీసుకోండి ...'' అన్న సూచనలతో హెడ్డాఫీస్‌నించి ఆర్డర్స్ వచ్చాయి.

ఆ మేరకి ... స్థానిక పేపర్లో ప్రకటనలు ఇవ్వడం జరిగింది.

ఓ ఇరవైమంది అప్లయ్ చేశారు.

రూల్స్ ప్రకారం ఓ టెస్ట్ కండక్ట్ చేయడమూ, ఎన్నికైన అభ్యర్థికి అపాయింట్‌మెంట్ ఆర్డర్స్ ఇవ్వడమూ జరిగింది.

ఒక వారానికల్లా అకౌంట్స్ మేనేజర్ .. పర్చేస్ మేనేజర్ రూంలోకొచ్చి ''ఎంత తీసుకున్నావేమిటి వాడి దగ్గర? వాడికి ఐదో తరగతిలో చెప్పే కూడికలు కూడా రావు'' అని విరుచుకుపడ్డాడు.

సిన్సియర్‌గా రూల్స్ ప్రకారం పని చేసి కూడా లంచం తీసుకున్నానన్న అభాండం పడేసరికి ...

''చూడండి! నేను రూల్స్ ప్రకారమే చేశాను. మీరే దైనా చెప్పుకోవాలంటే .. హెడ్డాఫీస్‌కి రాసుకోండి'' అని చెప్పి మొహం తిప్పేసుకున్నాడు.

హెడ్డాఫీస్‌కి కంప్లయింట్ వెళ్లింది. వివరించమని ఓ మెమో వచ్చింది. దానికి వివరణ ఇవ్వడమూ జరిగింది.

ఇదీ ఆ వివరణ ...

''ఈ విషయంగా నేను రూల్స్‌ని అతిక్రమించి ఏ పనీ చేయలేదు. అకౌంట్స్ డిపార్ట్‌మెంట్‌లో ఓ అభ్యర్థి కావాలి కాబట్టి ప్రాథమిక గణితంలో ప్రావీణ్యత ఉంటే చాలనిపించి ... ఓ కాలేజీ లెక్చరర్ చేత ఒక ప్రశ్నాపత్రం తయారు చేయించాను. అందులో పదవ తరగతి సిలబస్‌కి మించి ఏమీ లేదు. ఆన్సర్ పేపర్‌ను ఇంకో కాలేజీ లెక్చరర్ చేత వాల్యూయేషన్ చేయించాను. ఆ కాలేజీ లెక్చరర్లకు ఇచ్చిన రెమ్యూనరేషన్ కూడా మన నార్మ్స్ ప్రకారమే పే చేశాను. సరైన సమాధానాలకి అతి దగ్గరి సమాధానం రాసిన అభ్యర్థినే ఎన్నుకోవడం జరిగింది.

ఉదాహరణకు ఐదో ప్రశ్న ...

ఏడు మూళ్లు ఎంత అన్న ప్రశ్నకి నేను ఎంపిక చేసిన అభ్యర్థి ఇరవై రెండు అని సమాధానం రాశాడు. అది తప్పే. కానీ మిగిలిన అభ్యర్థులందరూ ఇరవైయారూ, ఇరవై తొమ్మిదీ ... లాటి సమాధానాలు రాశారు.

ఈ సందర్భంలో మన మాన్యువల్ ఆఫ్ నార్మ్స్‌లో ఉన్న రూల్స్‌ని ఒక మారు గుర్తు చేసుకున్నాను. ఆ ప్రకారం ... మన డిపార్ట్‌మెంట్ ఏదైనా వస్తువుని అమ్ముతున్నప్పుడు ... మనం డిసైడ్ చేసిన అప్‌సెట్ ధరకి అతి సమీపంలో ఉన్న ధర కోట్ చేసిన కంపెనీకే మనం అమ్ముతాం. కొనుగోలు చేస్తున్నప్పుడు కూడా ఇలాగే చేస్తాం.

ఆ పద్ధతి ప్రకారమే అన్ని ప్రశ్నలకీ ... రాసిన సమాధానాలకీ, సరైన సమాధానాలకీ ఉన్న వేరియేషన్ వాల్యూ లెక్కకి తీసుకుని, ఈ వేరియేషన్స్ అన్నిటినీ. సరైన సమాధానాలకి వచ్చిన ఆవరేజ్ వాల్యూతో పోల్చి, అతి దగ్గరగా ఉన్న సమాధానం రాసిన అభ్యర్థిని ఎంపిక చేసుకోవడమైనది.

ఇంకొక అతి ముఖ్యమైన అంశం.

(లాస్ట్ బట్ నాట్ ది లీస్ట్ అన్నమాట) ... నేను ఎంపిక చేసిన అభ్యర్థి ... ఏ ప్రశ్నకీ సరైన సమాధానం రాయకపోయినా ... ప్రతి ఒక్క సమాధానమూ, మిగిలిన అభ్యర్థుల సమాధానాలతో పోలిస్తే .. సరైన సమాధానానికి అతి దగ్గరగా ఉన్న అంశం గమనార్హం.

కావున ... నా చర్యలు ఏ విధంగానూ రూల్స్‌ని అతిక్రమించినవి కావు.

ఈ వివరణని పరిగణలోకి తీసుకుని ... నా మీద అమలుపరచనున్న క్రమశిక్షణా చర్యలను ఉపసంహరించగోరుతున్నాను.''

– శీనా, 097890 58199

❖ సినిమా పజిల్

నిర్వహణ : యజ్ఞమూర్తి



అడ్డం

1. సీతారామశాస్త్రి రాసిన 'కళ్ళల్లోకి కళ్ళుపెట్టి చూడవెందుకు' పాట ఉన్న చిత్రం (5)
4. 'దిల్'లో నితిన్ జోడీ (2)
5. 'అల్లరి వయసు'లో మురళీమోహన్ సరసన నాయిక (4)
7. శ్రీహరి, రాశి జంటగా రవిరాజా పినిశెట్టి చిత్రం (3)
8. 'సుగుణ సుందరి కథ'లో కాంతారావు జోడీ (3)
12. అప్పట్లో సావిత్రి, ఈమధ్య భూమిక టైటిల్ రోల్ చేసిన చిత్రం (3)

నిలువు

1. ఉదయ్‌కిరణ్, అనిత జంటగా తేజ రూపొందించిన చిత్రం (4)
2. 'శంకరాభరణం'లో జాతీయ ఉత్తమ గాయనిగా అవార్డు పొందిన గాయని (5)
3. 'గీతాంజలి'లో నాగార్జున తల్లి (3)
6. హిందీ సినిమా 'జల్సా' తెలుగు రీమేక్ 'త్రినేత్రుడు'లో హీరో (4)
8. చదలవాడ నారాయణరావు, సి. కృష్ణవేణి జంటగా త్రిపురనేని గోపీచంద్ రూపొందించిన చిత్రం (3)
9. కొరటాల శివ డైరెక్టర్‌గా పరిచయమైన సినిమా తారుమారుగా (2)
10. చిరంజీవి 'మాస్టర్' సంగీత దర్శకుడు (2)
11. శోభన్‌బాబు, శ్రీదేవి, జయచిత్ర కాంబినేషన్ ఫిల్మ్ (2)

గత వారం జవాబులు

1 దే	వీ	2 పు	త్రు	డు	●	3 నే
వి	●	న్న	●	●	4 శీ	ను
శ్రీ	●	మి	●	5 ఈ	●	మా
6 ప్ర	వ	రా	ఖ్యు	డు	●	ఆ
సా	●	త్రి	●	జో	●	వి
ద్	●	●	7 తో	డు	8 నీ	డ
●	9 సై	ఆ	ట	●	తి	●



అడ్డం

1. అవమానానికి మరో పేరు (4)
4. Multiplication (4)
7. మండే దెయ్యానికి తల తెగింది (2)
8. అష్టదిక్కుల్లో ఒకటి (3)
10. ఆద్యంతాలా 'శివమోగ' (2)
11. కోళ్లను దీనికింద మూస్తుంటారు (2)
13. ఎల్లోరా చూసిన వాళ్లు దీన్ని చూడకుండా ఉంటారా (3)
15. వంటింటి నాలుగు కాళ్ళ దొంగ (2)
16. చుబుకం కింద భాగం (3)
17. ఇంటికి వచ్చిన అతిథికి చేసేది (3)
18. గుడ్డు (2)
19. కల కనాలంటే ఇది పోవాలి (3)
21. సారం – పనసలో వెతకండి (2)
23. మాగాణి – అట్టుంచి (2)
25. జనకుడి పుత్రిక (3)
27. నిలువు 18లోని కేంద్రం – అమెరికాలో ఇలా ప్రసిద్ధి (2)
28. తప్పు చేసినప్పుడు దీన్ని కోరడంలో తప్పులేదు (4)
29. కోర్టు ఇచ్చే ఆకులు (4)

నిలువు

1. కౌగిలి (4)
2. ఈ చెట్టు వేపకు జంట (2)
3. దండ కాదు, పది పదులు (2)
4. ధనం కంటే ఇది ప్రధానం అంటారు (2)
5. విశ్వనాథుడిని దర్శించాలంటే ఇక్కడికి వెళ్లాల్సిందే (2)
6. తెలుగింటి వాకిట అలంకరణ (4)
9. భూమి, ఆకాశం కలిసే చోటు (3)
12. పగతో మొదలైన విలువైన రాయి (3)
13. భూమి (3)
14. యంత్రంతో అంతమైన కమలం (3)
15. 'తర్వాత' అనే అర్థం వచ్చినా, ఈ బుద్ధులు అంత మంచివి కావు (3)
18. క్షిపణిని పంపే ---- పరిశోధన కేంద్రం (4)
20. చింపిరి వెంట్రుకల్ని సరిచేసే సాధనం (3)
22. ''---- చాలు శ్రీవారూ వేళకాదు'' (4)
24. దేవత లాంటి అమ్మ – కిందనుండి (2)
25. లౌక్యంతో మెలిగే స్త్రీ (2)
26. ఒక విదేశీ పండు (2)
27. నీకు కాదు (2)

గత వారం జవాబులు

1 సా	హ	2 సం	●	3 సా	●	4 బో	ధ	5 న
రా	●	6 య	7 ద్ధ	న	8 పూ	డి	●	గ
9 యి	10 శా	●	ము	●	చీ	●	11 గౌ	ర
●	12 త	ప్పు	●	13 ఆ	●	14 దూ	త	●
15 గో	వా	●	16 పా	షా	ణం	●	17 మీ	నం
●	18 హ	ల్లు	●	ధం	●	19 రే	పు	●
20 బా	న	●	21 జ్వ	●	22 జి	●	23 త్ర	24 యా
ని	●	25 బె	రం	26 గ	జే	27 బు	●	వ
28 స	హ	రా	●	బ్బు	●	29 తా	య	త్తు

నిర్వహణ : గొరుసు

గత వారం జవాబులు

9	8	1	6	2	3	4	5	7
2	5	3	4	8	7	1	9	6
6	4	7	5	1	9	3	2	8
1	6	2	3	4	5	7	8	9
3	9	5	7	6	8	2	4	1
4	7	8	1	9	2	6	3	5
5	1	4	9	3	6	8	7	2
7	2	6	8	5	4	9	1	3
8	3	9	2	7	1	5	6	4

అంకెళి

నిర్వహణ : పి. రాఘవరెడ్డి

6	5				1			3
	2	1		5			6	4
		3	2			1	7	
9						3	5	
	6			4			8	
	3	5						2
		8			4	5	3	
	7	4		2			9	1
5	1		7					8

అడ్డం, నిలువులోనే కాకుండా బాక్సులో, క్రాస్‌లో కూడా 1 నుండి 9 అంకెలు ఒకసారే వచ్చేలా నింపాలి. దాదాపు సుడోకు లాంటిదే. కాని రెండు క్రాస్‌లలో కూడా రావడం ఇందులో అదనం.

రమేశ్చంద్ర మహర్షి

సెల్: 92465 82255
ఫోన్: 040-6522 5554

భూమి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశం అనే పంచభూతాలూ, అహంకారం, బుద్ధి, ప్రకృతి, పంచ జ్ఞానేంద్రియాలూ, పంచ కర్మేంద్రియాలూ, మనసూ అనే పదకొండు ఇంద్రియాలూ, శబ్ద, రూప, స్పర్శ, రస గంధాలనే ఇంద్రియ విషయాలూ కోరిక, ద్వేషం, తెలివి, సుఖం, దుఃఖం, ధైర్యం ... వీటి వికారాలూ కలిసి ఏర్పడే క్షేత్రం ... మనిషి! ఆ మనిషికి భవిష్యత్తునే దారిచూపే నేత్రం, జ్యోతిశ్శాస్త్రం!!

★★★

కృతే కార్యే కిం ముహూర్త ప్రశ్నేన?

పని ముగిసిన పిదప ముహూర్త మడగడం, జరగకూడనిది జరిగిపోయాక పరిహారాలు పాటించడం వలన ఏంటి ప్రయోజనం?

భవిష్యత్ ముందే తెలిస్తే ముప్పు నుండి తప్పించుకోవడం లేదా తగ్గించుకోవడం సాధ్యమే!

కాలః క్రీడతి గచ్ఛత్యాయుః

కాలం ఆడుకుంటూ ఉంటుంది. ఆయువు గతించిపోతూ ఉంటుంది. రాబోయే మంచి చెడ్డలు తెలిస్తే ఉన్నతలోనే ఉన్నతంగా జీవించగలుగుతాం!

వయం భగవంతః స్యామ

మనమందరమూ భాగ్యశాలుర మవుదుముగాక!

★★★

పాఠకులు తమ భవిష్యత్తుకు సంబంధించి ఏమైనా సందేహాలుంటే ఈ క్రింది వివరాలు రాసి పంపండి.

పేరు .....

పుట్టిన తేదీ .....

పుట్టిన సమయం .....

పుట్టిన ఊరు (మండలం).....

ప్రశ్న .....

మీ ప్రశ్నలు పంపవలసిన చిరునామా

అదృష్ట రత్నజ్యోతి,

ఆంధ్రజ్యోతి దినపత్రిక
ప్లాట్ నెం.76, అశ్విని లే-అవుట్,
జూబ్లీహిల్స్, హైదరాబాద్-500 033.

అదృష్ట రత్నజ్యోతి

ఆర్.ఆర్., హైద్రాబాద్

మా అబ్బాయి జన్మకుండలి సంపూర్ణంగా, నిర్మొహమాటంగా వివరించగలరు.

మీ అబ్బాయి జన్మకుండలి ప్రకారం– నక్షత్రం స్వాతి. తులా రాశి.

2021 జులై వరకూ గురు దశ.

2021 జులై నుండి 2040 ఏప్రిల్ వరకూ శని దశ. 2040 ఏప్రిల్ నుండి 2057 జనవరి వరకూ బుధ దశ. పిదప కేతు, శుక్ర దశలు.

యోగాలు : 1. రాజయోగం. ఇదే ఇక్కడ లక్ష్మీ యోగంలా కూడా పని చేస్తుంది. ఐశ్వర్యం పడుతుంది. దాని పూర్తి స్వరూపం తన 43వ ఏట నుండి బహిర్గతమవుతుంది. 2. పరివర్తన యోగం పనిచేయదు. పని చేసినా ప్రయోజనం కనబడదు.

3. నీచభంగ రాజయోగం.

దశా నిర్దేశం : 23 నుండి 42 ఏళ్ళ వరకూ నడిచే శని దశలో– ప్రారంభంలో... అంటే శనిలో శనిలో ఉద్యోగ ప్రవేశం. చివరలో అంటే శనిలో గురువులో ఉద్యోగం నుండి తప్పుకోవడం, వ్యాపారం ప్రారంభించడం.

42 నుండి 59 ఏళ్ళ మధ్య నడిచే బుధ దశ మొత్తం ధన వర్షం, ఐశ్వర్యం.

66 నుండి నడిచే శుక్ర దశ బుధ దశను పోలి ఉంటుంది. బుధ దశ, శుక్ర దశ విపరీతంగా యోగించే పరిస్థితిలో ఉంటే కేతువు ఎక్కడున్నా ఎలా ఉన్నా ఆయన దశ యోగిస్తుందన్నది ఒక వాదన! అది నిజమయితే ఇక్కడ కేతు దశ కూడా యోగిస్తుందనే చెప్పుకోవాలి!

విద్య ఇంజినీరింగ్.

అంతా బాగానే ఉంటుంది కానీ, అసలు సాధించాల్సిన విషయం ఇక్కడ ఆత్మవిశ్వాసం! రాహువు కారణంగా ఈ జన్మకుండలిలో ఒక అవలక్షణం పిరికితనం.

''అబ్బాయి సైకిల్ నేర్చుకుంటే కిందపడి దెబ్బలు తగులుతాయి'' లాంటి పిరికితనం నేర్పించకుండా, ''ధైర్యం సర్వత్ర సాధకం!'' అని నూరిపోయడం ఇక్కడ అవసరం!

గురువులో కుజుడు వచ్చే వరకూ... అంటే 2018 ఏప్రిల్ వరకూ పిరికితనం ఉంటుంది. అయితే అది మరీ ఆవహించకుండా చంద్ర కుజ రాహువులకు గట్టి రెమిడీస్ పాటించాలి.

2019 మార్చ్ నుండి 2021 జులై మధ్య గురువులో రాహువు. ఇది కొంచెం జాగ్రత్తగా ఉండాల్సిన కాలం. అయినా కూడా రవి కారణంగా ఎలాంటి చెడూ జరగకుండానే గట్టెక్కడం జరుగుతుంది. అలాగే ఈ పీరియడ్‌లో చేసే ఒక తీర్థ ప్రయాతతో ఈ జాతకుని జీవితం కొత్త పుంతలు తొక్కుతుంది. అంటే– పిరికితనం పూర్తిగా రూపుమాసిపోయి కొత్త విశ్వాసం, కొత్త నైజం, కొత్త తేజస్సు ప్రారంభమవుతాయి.

2024 జులై నుండి 2027 మార్చ్ మధ్య శనిలో బుధుడు. ఇక్కడి నుండి ధన యోగం పడుతుంది. అదృష్టం వెంటబడుతుంది!

శనిలో శుక్రునితో... అంటే 2028 ఏప్రిల్ నుండి... అంటే తన 31వ సంవత్సరం నుండి మంచి ఫోర్ వీలర్ యోగం. అలాగే 2028 ఏప్రిల్ నుండి 31 మే మధ్య వృత్తిలో అంతా వద్దంటే ప్రమోషన్ అన్నట్టుగా ఉంటుంది.

2031 మే నుండి 2032 ఏప్రిల్ మధ్య వృత్తి రీత్యా ఒక విదేశయానం. తిరిగి వచ్చేసరికి బాస్ ర్యాంక్ ఎదురుచూస్తూ ఉంటుంది.

ఇక్కడ ఈ బుధ, శుక్ర, రవి భుక్తులు ఇచ్చే ఆత్మవిశ్వాసమే భవిష్యత్తులో చేయబోయే బిజినెస్‌కి ఆలంబన!

శనిలో చంద్రునిలో ఒక విదేశ యానం. స్వతంత్రంగా వృత్తి చేపట్టాలనే ప్రయత్నం జరుగుతుంది కానీ అనుభవంలో నిలబడదు. నిగ్రహం తక్కువయ్యే మైండ్ సెట్‌కి కొత్త పునాది పడేది ఇక్కడే!

శనిలో కుజునిలో... అంటే 2033 నవంబర్ నుండి 2034 డిసెంబర్ మధ్య మళ్లీ ఒక విదేశ యానం. ఈసారి భార్య కూడా తోడు రావడం విశేషం.

శనిలో రాహువు... అంటే 2034 డిసెంబర్ నుండి 2037 అక్టోబర్ మధ్య ఈ మొత్తం పీరియడ్ విదేశాల్లో ఉండవలసి వస్తుంది. నిజానికి ఇలా ఉండడం ఒక రెమిడీ. లేకపోతే ఇదే రాహుభుక్తి ధనం, మానం పోయే చెడు కాలంగా నిరూపించుకుంటుంది.

శనిలో గురువులో కుజునితో... అంటే 2039 అక్టోబర్, నవంబర్‌లలో ఉద్యోగం మానేయాలన్న ఒక పట్టుదల. నౌ ఆర్ నెవర్... డూ ఆర్ డై... సింక్ ఆర్ స్విమ్... అలాంటి పరిస్థితి ఉద్యోగ రీత్యా వస్తే కంగారు పడాల్సిన అవసరం లేదు. అది మంచికే. లేకపోతే ఉద్యోగం వదిలి వ్యాపారం చేయాలన్న సెగ పుట్టదు. పట్టుదల పెరగదు. తర్వాత పైన చెప్పుకున్నట్టు బుధ దశ నుండి మిగిలిన జీవితం అంతా వ్యాపారం, దానిలో విజయం... తథ్యం! పచ్చ+వజ్రం ధరిస్తే రాజయోగం సుదీర్ఘమవుతుంది!

పంచమ భాగ్యాధిపతులు పరస్పరం కోణంలో పడితే గత జన్మల పాపాలు ఈ జన్మతో పటాపంచలైపోతాయి. కానీ, కొత్తవి చేయకూడదు కదా... జపతో నాస్తి పాతకమ్! అయితే మానసిక స్థిరత్వం లేకపోవడమే మహాలోపం ఈ చార్ట్‌లో!

నిన్నకీ రేపుకీ మధ్య తెగి వేలాడే మనిషి జీవితం న్యూనతలోకి ''దిగిన జాతకమా'', ఔన్నత్యంలోకి ''ఎదిగిన జాతకమా'' అన్నదే ప్రధానం! ఎదగడానికి కావలసింది మానసిక దారుఢ్యం. అది స్థిత ప్రజ్ఞతలో పరిఫలించే నిర్లిప్తత లోంచి పుడుతుంది.

ఇంపాసివ్... స్టోయికల్లీ ఇంపాసివ్ అనిపించుకోగలగడం, అది సాధించడం అందరికీ సాధ్యమా?

Advt

పపువా న్యూగినీ పేరు విన్నారా...

అక్కడ పుట్టింది మన అరటి

★ ముత్తేవి రవీంద్రనాథ్

'ఆదివారము నాడు అరటి మొలి చింది; సోమవారము నాడు సుడి వేసి పెరిగింది; మంగళవారము నాడు మారాకు తొడిగింది' అంటూ సాగే ఓ గేయం మనందరం చిన్నప్పటి పాఠాల్లో చదువుకున్నదే. అరటి మొక్క రోజుకో తీరుగా అత్యంత వేగంగా పెరుగుతుంది. అందుకే పిల్లలకు వారంలోని ఏడు రోజులనూ వరుస క్రమంలో గుర్తుండేటట్లుగా బోధించడానికి ఆ గేయ రచయిత అరటి మొక్కనే ఉదాహరణగా ఎంచుకోవడం జరిగింది.

అరటి మొక్కను సంస్కృతంలో 'కదళీ' అంటారు. గాలి దెబ్బకు అతి తేలికగా దాని దళాలు (ఆకులు) చీలిపోతాయి కనుక దానికా పేరట. దీనికి 'మోచా' (ఎప్పటికప్పుడు పై పట్టలను విడిచేది) అని మరో పేరు కూడా ఉంది. దీన్ని 'వారణబుసా' (వారణము అంటే ఏనుగు చేత తేలిగ్గా పెకలించబడేది) అనీ, 'అంశుమత్ఫలా (కాంతిగల పళ్ళు కలది) అనీ కూడా అంటారు. ఇంకా దీనికి సంస్కృతంలో 'రంభా', 'కాష్ఠీలా' వంటి పేర్లున్నాయి.

ఆర్యులకు నిషిద్ధమా?

'కదళీ', 'మోచా' అనే రెండు పేర్లూ 'ముండా' భాషా శబ్దాల నుంచి ఏర్పడ్డాయని భాషా శాస్త్రవేత్తలు నిర్ధారించారు. తూర్పు, ఈశాన్య భారతదేశంలో నివసించే ప్రజలు మాట్లాడే ముండారీ, సంతాలీ, సవర, గదబ, బోడో, కోయ, కొర్కు (కొడగు) భాషలన్నీ ముండా భాషా కుటుంబం లోనివే. అనాదిగా భారతదేశంలో నివసిస్తున్న ఆర్యేతర జాతులైన ఈ భాషలు మాట్లాడే వారందరూ ఎంతగానో ఇష్టపడే అరటిని జాతి విద్వేషం కారణంగా ఆర్యులు మాత్రం కొన్ని శతాబ్దాల పాటు నిషిద్ధ వస్తువుగా భావించి దూరం పెట్టారు. ఈ శ్లోకం చూడండి.

అభుక్త్వా మలకమ్ పథ్యమ్ / భుక్త్వాత్ బదరీ ఫలమ్
కపిత్థమ్ సర్వదా పథ్యమ్ / న పథ్యమ్ కదళీ ఫలమ్

దీని భావం – ఆమలకం– అంటే ఉసిరి పండు ఆహారం తీసుకోక ముందు అంటే పరగడుపున తినదగినది. బదరీ ఫలం– అంటే రేగుపండు భోజనం చేసిన తర్వాత తినదగినది. కపిత్థం – అంటే వెలగపండు ఎల్లవేళలా తినదగినదే. అరటి పండు (మాత్రం) తినదగినది కాదు.

'అరటికాయ ఆరునెలల రోగం' అనే తెలుగు సామెత కూడా అనార్యులకెంతో ప్రియమైనదైన అరటి కాయ పట్ల ఒకప్పటి ఆర్యుల చిన్నచూపు కారణంగానే ఏర్పడి ఉండొచ్చు. దానికున్న విలువలు తెలియక మొదట అరటిని ఆర్యావర్తంలో నిషేధించినా, దానిలో రోగకారకాలేమీ లేవనీ, పైపెచ్చు దానిలో పోషక విలువలు పుష్కలంగా ఉన్నాయనీ గుర్తించిన సమాజం క్రమంగా దాన్ని ఆదరించి, అక్కున చేర్చుకుంది. పచ్చి అరటికాయలు, అరటి పూలు, అరటి ఊచ(దూట)ను కూరగాయలుగా వాడుకొనడమే కాదు; అరటి పండుకు భారతీయులు పూజాద్రవ్యాల్లో అగ్రస్థానమిచ్చారు. శుచి, శుభ్రత కోసం భోజన ప్రసాదాలను లేత అరటి ఆకుల్లోనే వడ్డిస్తారు. అలా పడి లేచిన కెరటం లాంటి ఈ అరటి గాథేమిటో మనం ఇప్పుడు వివరంగా చూద్దాం.

కూర, పండు వేర్వేరు కాదు

అరటిని తెలుగులో 'అనటి', 'అనంటి' అని కూడా అంటారు. సంస్కృతంలోని 'కదళీ' శబ్దం నుంచే దీని హిందీ పేరు 'కేలా' ఏర్పడింది. కన్నడంలో దీన్ని 'బాళే హణ్ణు' అంటారు. మలయాళంలో అరటిని 'కదళి వాళ' అనీ, 'క్షేత్ర కదళీ' అనీ అంటారు. తమిళంలో దీన్ని 'వాళయ్' (వాషయ్) అంటారు. ఇంగ్లీష్‌లో కూరగా వండుకునే అరటిని ప్లాంటెన్ అనీ, పండుగా తినేదీ, ఫ్రూట్ సలాడ్ మొదలైన వాటిలో ఉపయోగించేదీ అయిన అరటి పండును బనానా అనీ అనడం వాడుకైంది. అయితే ఈ వర్గీకరణ సరైంది కాదు. ఎందుకంటే మనం కూర అరటినీ పండితే తింటాం. అలాగే అరటి పండును కేరళ, బెంగాల్ వంటి రాష్ట్రాల్లో కూరగాయగానూ వాడుకుంటారు. మునక్కాయలు, చిక్కుడు గింజలు, పచ్చ అరటిపళ్ళు, కొబ్బరి తురుం మొదలైనవి కలిపి చేసే 'అవియల్' అనే కేరళ వంటకం సుప్రసిద్ధమే కదా! కాబట్టి మనం ఇది పండుకు, ఇది కూరకు మాత్రమే వినియోగించేది అంటూ అరటి రకాల మధ్య విభజన రేఖ ఏదీ గీయలేం.

మ్యూసేసీ (Musaceae) కుటుంబానికి చెందిన అరటి మొక్క శాస్త్రీయ నామం మ్యూసా పారడైసియాకా (Musa paradisiaca). మొదటి రోమన్ చక్రవర్తి ఆక్టేవియస్ ఆగస్టస్ వైద్యుడు యాంటోనియస్ మ్యూసా (క్రీ.పూ. 63–14) పేరు దీనికి పెట్టబడింది. కొందరు 'మోచా' అనే సంస్కృత పేరే లాటిన్‌లోని మ్యూసా శబ్దానికి మూలమని భావిస్తారు. కానీ అది సరి కాదు. స్వర్గంలోని నందనవనంలో ఉండదగిన మొక్కగా భావించి దీన్ని పారడైసియాకా అన్నారు. దీన్నే మ్యూసా శాపియెంటం (Musa sapientum) అని కూడా అంటారు. 'శాపియెంటం' అంటే 'విజ్ఞులు తినే పండు' అని అర్థం.

ఎక్కడిదిది?

ఇటాలియన్ యాత్రికుడు లుడోవికో డి వర్థేమా (క్రీ.శ. 1470–1517) విజయనగర సామ్రాజ్యంలోని తుంగభద్రానదీ తీర ప్రాంతంలో విస్తృతంగా పర్యటించి క్రీ.శ. 1505 ప్రాంతంలో హంపి విజయనగరంలో మూడు రకాల అరటిపళ్ళు– పొడవుగా ఉండేవీ, పొట్టిగా తియ్యగా ఉండేవీ, చేదురకంవీ లభించేవని తన యాత్రానుభవాల్లో పేర్కొన్నాడు. తెనాలి రామకవి తన 'ఉద్భటారాధ్య చరిత్రము' కావ్యంలో నైమిశారణ్యం లోని అనంట్ల ప్రోవులు (అరటిపళ్ళ సమూహాలు) నోరూరుతున్న పంచజనుల (మనుష్యుల) వాంఛలు తీరుస్తాయనీ, అలాగే 'పాండురంగ మహాత్మ్యము'లో చిక్కోడ దంష్ట్రలు (ఉడుతలు) తమ కోరపళ్ళతో కొరుకుతుంటే సుగంధ అనంటి (కర్పూర అరటి) పళ్ళ నుంచి నవ్య సుధ (తాజా అమృతం) స్రవిస్తుందనీ రాశాడు. ఇలా మన ప్రాచీన కావ్యాలన్నిటా అరటి ప్రస్తావనలున్నాయి. భారతదేశంలోని ఆర్యేతర జాతులవారు అరటి కొన్ని వేల ఏళ్ళ నుంచి ఉపయోగిస్తున్నా, అరటి జన్మస్థానం మన దేశం మాత్రం కాదు. 'బనానా' అనేది వోలఫ్ అనే పశ్చిమ ఆఫ్రికన్ భాషా శబ్దం కనుక దాని తొట్టతొలి జన్మస్థానం పశ్చిమ ఆఫ్రికా అయి ఉంటుందని కొందరు అమెరికన్ శాస్త్రజ్ఞులు ఊహించారు. క్రీ.శ. 16వ శతాబ్దిలో పోర్చుగీసు నావికులు అమెరికాకి మొదటిసారి పశ్చిమాఫ్రికా నుంచి అరటిని తీసుకెళ్ళి పరిచయం చేశారు కనుక కూడా వారలా ఊహించి ఉంటారు. అయితే అరటి జాతులన్నిటికీ మూలమైన అటవీ జాతి అరటి మ్యూసా ఎక్యూమినేటా (Musa acuminata) పై విశేష పరిశోధనలు చేసిన శాస్త్రజ్ఞులు చివరికి ఆగ్నేయాసియానే అరటి తొట్టతొలి జన్మస్థలమని తేల్చారు. ఆగ్నేయాసియా దేశాల్లో ఒకట్లైన పపువా న్యూగినీలోని కుక్ చిత్తడి భూమిలో అరటి మొదటిసారిగా ప్రాచీన మానవులచే క్రీ.పూ. 8000 ప్రాంతాల్లోనే పెంచబడిందని బుజువైంది. తరువాత అరటి క్రమంగా ఆగ్నేయాసియా దేశాలన్నిటికీ వ్యాపించి ఆర్యుల రాక (క్రీ.పూ. 1500)కు పూర్వం ఎప్పుడో భారతదేశంలోకి ప్రవేశించి ఉంటుందని అంచనా.

నాలుగు రాష్ట్రాలలోనే అధిక సాగు

మన దేశంలో సహజంగా పెరిగే పద్నాలుగు అరటి జాతులు కాక ఎన్నో ఇతర సంకర రకాలను అభివృద్ధి చేసి సాగు చేస్తున్నారు. ప్రపంచం మొత్తం మీద మన దేశంలో సాగవుతున్నన్ని అరటి రకాలు మరే దేశంలోనూ సాగు కావడం లేదు. కేరళలో పండించే 'నెంద్రన్', తమిళనాడులో సాగయ్యే 'విరూపాక్షి', పశ్చిమ బెంగాల్, బీహార్‌లలో సాగుచేసే 'చంపా', మహారాష్ట్ర, గుజరాత్‌లలో సాగయ్యే 'బ్రస్రాయ్' రకాలు వాణిజ్యపరంగా ప్రసిద్ధమైనవి. మన దేశంలో అరటి సాగుకు కేరళ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర పేరొందాయి. దేశంలో పండే మొత్తం అరటి పండ్లలో డెబ్బై శాతం ఈ నాలుగు రాష్ట్రాల్లోనే పండుతూ ఉండడం విశేషం. తమిళనాడులో పండించే 'పూవన్' అరటి గెలకు 180 పళ్ళు వరకు కాయడం విశేషం. అరటికాయల్ని గెలలో పండనివ్వరు. బాగా ముదిరిన గెలల్ని నరికి, మూడు నాలుగు రోజులపాటు 'కావు' వేస్తే అవి బంగారు పసుపు రంగు పళ్ళుగా మారతాయి. కాయలు, పళ్ళ కోసం కాక కొందరు అరటిని ఆకుల కోసమే సాగు చేస్తారు. 'నల్లబొంత', 'పూవన్' రకాలు ఆకు సాగుకు శ్రేష్ఠం.

ఆహారంగాను.. ప్రసాదంగాను..

అరటికాయతో చేసుకునే కూరలు, పులుసు వగైరా అందరికీ తెలిసినవే. కొందరు అరటిపళ్ళ గుజ్జును ఎండబెట్టి పిండిగా తయారుచేసి తరువాత వాడుకునేందుకు నిల్వ చేసుకుంటారు. ఆలయాల్లో పూజా ప్రసాదంగా వాడే 'రసాయనం', 'పంచామృతం' మొదలగు వాటి తయారీలో అరటిపళ్ళ గుజ్జు వాడకం తప్పనిసరి (సాధారణంగా పాలు, చక్కెర, నెయ్యి, పెరుగు, తేనె... ఈ ఐదింటినీ 'పంచామృతాలు' అంటారు. అయితే ప్రస్తుతం అరటి పండు గుజ్జు వాడకుండా ఎవరూ పంచామృతం చేయడం లేదు. అరటి పళ్ళను ముక్కలుగా కోసి, వాటిపై పంచదార, నెయ్యి వేస్తే దాన్ని 'రసాయనం' అంటారు.) కేరళలోని గణేశుడి దేవస్థానాలలో ఇచ్చే 'ఉన్ని అప్పం' అనే ప్రసాదాన్ని బియ్యపు పిండి, అరటిపళ్ళ గుజ్జు, పనస తొనలు, బెల్లం కలిపిన పిండితో తయారుచేస్తారు. ఇవి ఇంచుమించు మన అప్పాలు, అరిసెల వంటివే. అరటిపళ్ళతో తీపి చిప్స్ కూడా తయారు చేస్తారు. కేరళలో దోర అరటిపళ్ళను పల్చటి, గుండ్రటి ముక్కలుగా కోసి వాటిని తురిమిన అల్లం చేర్చిన చిక్కటి బెల్లపు పేస్టులో ముంచి కొబ్బరి నూనెలో బజ్జీలలాగా వేయిస్తారు.

ఇతర ప్రయోజనాలు

అరటిపండు మీది తొక్కలోనూ ఎన్నో పోషక విలువలున్నాయి. వీటిలో పెక్టిన్, మాంసకృత్తులు, విటమిన్లు, పీచు పదార్థం పుష్కలంగా ఉన్న కారణంగా చాలాచోట్ల పళ్ళ తొక్కల్ని వృథా చేయకుండా పశువులకు మేతగా వేస్తారు. వీటిలో రోగకారక ఫంగస్, బాక్టీరియాలను నశింపజేసే సుగుణాలున్నాయి. అందుకే కొందరు పూర్తి ప్రయోజనం పొందడానికి అరటిపళ్ళను కడుక్కుని తొక్కతో సహా తింటారు.

రామాయణంలో వనవాసకాలంలో సీతారామలక్ష్మణులు ధరించినవి అరటి నారతో నేసిన వస్త్రాలేనని ప్రతీతి. అరటినార గోగు, జనపనారల కంటే దృఢమైనది, మన్నికైనది. అరటి జాతికే చెందిన మ్యూసా టెక్స్టిలిస్ అనే ఫిలిప్పీన్స్ దీవుల్లో జన్మించిన మొక్క మరింత శ్రేష్ఠమైన నారనిస్తుంది. ఈ నారను 'మనిలా హెంప్' అనీ 'అబాకా' అనీ అంటారు. భారతదేశంతో సహా కొన్ని ఇతర దేశాల్లోనూ ఈ నార ఉత్పత్తి చేస్తున్నా అబాకా ఉత్పత్తిలో నేటికీ ఫిలిప్పీన్స్ దీవులదే అగ్రస్థానం.

ఏటా మన దేశంలో పండించే సుమారు ముప్పై లక్షల టన్నుల అరటి పళ్ళలో దాదాపు మొత్తం మన స్థానిక అవసరాలకే సరిపోతున్నాయి. మనం పండించే పళ్ళలో కొద్దిశాతం పిండి, పొడి తయారీకి, డబ్బాల్లో నిల్వ చేయడానికీ వినియోగిస్తుండగా, అతి కొద్ది శాతం మాత్రం పర్షియన్ గల్ఫ్ తీర ప్రాంత దేశాలకు పళ్ళుగానే ఎగుమతి అవుతున్నాయి. దోర అరటి పళ్ళను ముక్కలుగా కోసి, వాటికి పంచదార, కాస్త నిమ్మ ఉప్పు చేర్చి, సీలు చేసిన డబ్బాలలో నిల్వ చేస్తారు. అరటిపళ్ళ గుజ్జును పులియబెట్టి దాన్నుంచి బీరు తయారు చేస్తారు. అరటిపళ్ళ గుజ్జు, తొక్కల గుజ్జును వేడి నీళ్ళలో పులియబెట్టి వెనిగర్ తయారుచేస్తారు. అంజీర పళ్ళ (fig s)లా అరటి పళ్ళను కూడా కోసి, ఎండబెట్టి నిల్వ చేస్తారు. వీటిని 'బనానా ఫిగ్స్' అంటారు. ఇవి మూడు, నాలుగు నెలలు నిల్వ ఉంటాయి. వీటిని పాయసాలు వగైరా తీపి వంటకాలలో వేసుకుంటారు. అంజీర పళ్ళలా ఒట్టివే తింటారు కూడా. పచ్చి అరటికాయల నుంచి పిండి తయారు చేస్తారు. పళ్ళ నుంచి కూడా పొడి తయారు చేస్తారు. కేరళలో అరటి పిండితో కాచిన గంజిని పసిపిల్లల చేత ద్రవాహారంగా తాగిస్తారు. ఈ పిండితో కేకులు, సేమియా కూడా తయారు చేస్తారు. పలు రకాల స్వీట్లే కాక కారపు సరుకు కూడా ఈ పిండితో చేస్తారు. రొట్టెలు, బిస్కట్ల తయారీలో గోధుమ పిండితో పాటు అరటి పిండినీ కలుపుతారు.

కాగితంగా, ఇంకుగా...

అరటి సొన... ముఖ్యంగా ఊచలో ఉండే సొన బట్టలకు అయితే పడే మరకలు ఎంత ఉతికినా పోవు. అందుకే ఎన్నికలలో వాడే ఇండెలిబుల్ ఇంకు, ఇస్త్రీ చాకలి బట్టలపై గుర్తులు పెట్టడానికి వాడే ఇంకుల (ఈ రెండూ జీడి గింజలతో తయారుచేస్తారు)కు బదులుగా అరటి సొన వాడుకుంటారు కొందరు. అరటినారను పేపర్ మిల్లులో కాగితం గుజ్జు తయారు చెయ్యడానికి కూడా ఉపయోగిస్తారు. ఇదండీ అరటి సుదీర్ఘ గాథ.



రచయిత సెల్ : 98491 31029

మారిన అస్తిత్వ సందర్భానికి 'ప్రాతినిధ్యం'!

నాలుగు రచనలను ఒకపోట సంకలనం చేసినపుడు, వాటిలో ఒకటో రెండో బాగుండడం ఒకరకమైన ప్రాతినిధ్యం. సంకలనం లక్ష్య ప్రకటనను అవి ప్రతిఫలిస్తాయి. ఈ అర్థంలోనే అవి 'బాగుంటాయి'. అయితే, మరోరకం ప్రాతినిధ్యాన్ని కూడా మనం చూస్తాం. రాజకీయ, సామాజిక పొరల్లోంచి బలంగాను, అంతే విలక్షణతోను వినిపించే గొంతుకలకూ ప్రాతినిధ్య స్వభావం ఉంటుంది. అటువంటి ప్రాతినిధ్యం... అస్తిత్వవరణానికి కొత్త కోణాలను, వర్ణాలను అందిస్తుంది. ప్రముఖ రచయితులు డా. సామాన్య, కుప్పిలి పద్మ సంకలనం చేసిన 'ప్రాతినిధ్య' కథల్లో సరిగ్గా అటువంటి ప్రయత్నమే జరిగింది. శివసాగర్ ముఖచిత్రంతో వచ్చిన ఈ సంకలనంలో 2012లో వివిధ పత్రికల్లో అచ్చయిన కథల్లోంచి 13 ఎంపిక చేసి ప్రచురించారు. సంపాదకుల మాటల్లో చెప్పాలంటే... ఇది తొలి అడుగు. అంటే, ఏటా ఒక సిరీస్ లా 'ప్రాతినిధ్య' కథలను అందిస్తారన్నమాట.



పనిగంటలు-రాజ్యాధికారం-శరీర అంగాలపై స్వీయ అధికారం దిశగా స్త్రీవాద రాజకీయాలు ఎదిగిన క్రమం మనకు తెలుసు. అలాగే, భూమి-ఆత్మగౌరవం-రాజ్యాంగంలో భాగమైన అధికారం వైపుగా దళిత ఉద్యమం రూపొందుతున్న తీరూ అనుభవమే. సొంత అనుభవానికి, సామాజిక వాస్తవికతకు మధ్య గల గతితర్కాన్ని అర్థం చేసుకునేందుకు ఈ రెండు అస్తిత్వ ఉద్యమాలూ చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నాయి. ఈ క్రమం మరింత విస్తరించి... వలస పాలన-జాతీయోద్యమం-మార్కెట్‌తో అనుసంధానం దిశగా అస్తిత్వవాద చర్చ పదునెక్కింది. 1990ల్లో సరళీకృత ఆర్థిక విధానాలు, 2000 సంవత్సరం నుంచి ఎన్జీవోలు, పర్యావరణ రాజకీయాలు ఈ చర్చను కొత్త మలుపు తిప్పాయి. ఒకరకంగా చెప్పాలంటే... 1990ల నాటి అస్తిత్వ ప్రశ్నలను రద్దు చేస్తూనో, దిద్దుబాటు చేస్తూనో... 2000 తరువాత మారిన ప్రాధాన్యాలను నమోదు చేస్తూనో... 'ప్రాతినిధ్య' కథలు సాగాయి. అమెరికన్-ఆఫ్రికన్ సాహిత్యంలో 'నలుపు' ఆత్మగౌరవ చిహ్నంగా నిగనిగలాడగా, దళిత ఉద్యమం దాన్ని ఉన్నతీకరించింది. దళిత విద్యావంతురాలి కోణంలోంచి... 'నలుపు'కు ఉండే నిరాకరణ, గుర్తింపు కోణాలు... రెండింటినీ వినోదిని సవాల్ చేస్తుంది (ప్రియుడు కావాలి). విధ్వంసం-అభివృద్ధికి మధ్య గల గతితర్కంలో మనిషికి లేశమాత్ర పాత్ర కూడా లేదన్న దిగ్భ్రాంతికరమైన సమాజ పరిణామ వాస్తవాన్ని సామాన్య పట్టుకున్నారు (జర్నీ), నిర్వాసితత్వంతో ముడిపడిన పర్యావరణ అస్తిత్వ ఉద్యమాలకు ఇది ఒకరకమైన సవాలే. ఇక అద్దె గర్భాల సమస్యను పేదరికం వైపు నుంచి కాక, స్త్రీలలో పెరిగిన ఆర్థిక చైతన్యం వైపు నుంచి కుప్పిలి పద్మ చర్చించారు (మదర్ హుడ్-రియాల్టీ చెక్).

శిల్పం-శైలీల కోసం రాస్తున్న కాలం కాదని సంపాదకులు ఎలాగూ అన్నారు కాబట్టి... ఆ వైపునకు మనమూ వెళ్ళాల్సిన పని లేదు. కాకపోతే, సైంటిస్టుగా పనిచేస్తున్న ఆవిడకు గత రెండు, మూడు దశాబ్దాలుగా గ్రామీణ జీవనంలో వస్తున్న మార్పులేవీ తెలియవని అనుకోవాలా? (జర్నీ) కులం పట్టు పట్టణాల్లోనూ సడలలేదని తెలిసీ... మరోసారి దాన్ని నిరూపించే ప్రయత్నం ఎందుకో? (అవుటాఫ్ కవరేజ్ ఏరియా-పసునూరి రవీందర్).

– వి. అరవింద్

ప్రాతినిధ్య కథలు (2012)
సంపాదకులు : డా. సామాన్య, కుప్పిలి పద్మ
పేజీలు : 166, వెల : రూ. 60
ప్రతులకు : అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాలు.

జీవిత ఉత్సవం

'మా ఊళ్లో...' అని మొదలయ్యే ఈ కథల్లో ఒక శిఖండి కనిపిస్తాడు, ఒక జలగల డాక్టరు కనిపిస్తాడు, ఒక పాలమ్మ కనిపిస్తుంది, ఒక వరాలత్త కనిపిస్తుంది.

ఎవరు వీళ్లు? మామూలు మనుషులే. కానీ కొంచెం ఎక్కువ మామూలువాళ్లు.
ఎక్కడుంటారు? మీ ఊళ్లో, మా ఊళ్లో ఎక్కడైనా ఉంటారు.
మరి మాకు కనపడలేదేం?

అదీ ప్రశ్న. అంత మామూలు మనుషుల్లో కొంత గొప్పదనాన్ని చూసే కన్నుండాలి. అందుకే వాళ్లు చింతకింది శ్రీనివాసరావుకు కనిపించేరు. 'చూపుంటే చూసి, వాక్కుంటే వ్రాసి' అన్నాడు కదా శ్రీశ్రీ. సరిగ్గా అలాగ చూసీసి రాసీసేడు ఈ రచయిత. విశాఖ జిల్లా చుట్టుపక్కల పల్లెటూళ్లలో కథలుకతలుగా చెప్పుకుంటున్న కబుర్లే 'దాలప్ప తీర్థం'లోని 14 కథలూను. ప్రతి కథా మానవతా విలువల్ని గుర్తు చేస్తుంది. పిండిమిల్లు హుసేను చేతి మీద జరిగిన దసరాలు, చోదారం బస్సుల్లో సీటు సంపాదించే సిలపరశెట్టి తాతయ్యలు, వాడకట్టుదరికీ విముక్తి కలిగించిన దాలప్ప, సాక్షాత్తూ పరమశివుడి వంటి పిడపర్తి విశ్వేశ్వర సోమయాజులు, పులిని చంపిన నారిగాడు, నదుల్లో ఈదినా బతుకులో ఈదలేకపోయిన గజేతగాడు రాపర్తి భూషణం... ఇలా ఒక్కో కథలోనూ ఒక్కో తరహా బతుకు కనిపిస్తుంది. మానవ జీవితంలోని ఉత్సవ సంరంభాన్నీ, విశాఖ మాండలికంలోని సొగసునూ తమలో నింపుకున్నాయీ కథలు.

దాలప్ప తీర్థం, చింతకింది శ్రీనివాసరావు
పేజీలు : 106 ధర : 110రూ.,
ప్రతులకు : విశాలాంధ్ర , www.kinige.com

స్త్రీత్వం అంటే...

'ఆడవాళ్లంటే ఇలా ఉండాలి, తల్లి బాధ్యతలివీ, ఇల్లాలి తీరు ఇలా ఉండాలి, అక్కచెల్లెళ్లంటే ఇలా మసలుకోవాలి, కూతురయితే ఇలా పెరగాలి...' అన్న ఆలోచనలు ప్రతి ఒక్కరికీ ఉంటాయి. కాకపోతే ఎక్కువసార్లు అవి ఒక మూసలో పోసినట్టు ఉంటాయి. తరాలు మారినా ఆ ఆలోచనలు మారకపోబట్టే ఇవాళ అమ్మాయిలపై ఆంక్షలు పెరుగుతున్నాయి. సమాజం చేస్తున్న మోరల్ పోలీసింగ్ మూలాలు ఎక్కడున్నాయో తెలియజెబుతుందీ పుస్తకం. ఇందులో ఉన్న విషయాలన్నీ ఇంతకు ముందు చర్చకు వచ్చినవే, పుంఖానుపుంఖాల విశ్లేషణలకు లోనయినవే. ఫెమినిస్టులు ఎంతో కాలం తెలియజెప్పినవే. అయినా వాటి ప్రభావమేమీ సోకకుండా, ఇప్పటికీ పాత మూసల్లోనే ఆలోచిస్తున్న వాళ్లంతా తప్పక చదవాల్సిన పుస్తకమిది. యువతరం చదివి అర్థం చేసుకుంటే మరీ మంచిది.

స్త్రీత్వం ఓ పూహ , తమిళ సెల్వన్
పేజీలు : 69, ధర : 30 రూ.,
ప్రతులకు : ప్రజాశక్తి అన్ని శాఖలు

మనుషుల గురించిన అడవి కథలు

జంతువులు అడవిలో ఉంటాయి. మనుషులు ఊర్లో ఉంటారు. ఇది ఒకప్పుడు నిజం, ఇప్పుడు కొంతవరకు అబద్ధం. ఊర్లో ఉండే మనుషులు జంతువుల్లా ప్రవర్తిస్తుంటే, అడవిలో ఉండే జంతువులు మనుషుల కంటే ఉన్నతంగా ప్రవర్తించడం ఈ జంగిల్ బుక్ కథల్లో మనకు కనిపిస్తుంది. దాదాపు ఏడెనిమిది దశాబ్దాల క్రితం రుడ్యార్డ్ క్లిపింగ్ రాసిన ఈ కథలు ఇప్పటికీ ఆదరణకు నోచుకుంటున్నాయంటే మనుషులకు జంతువులు మానవత్వంతో మెలగాలనే కోరిక ఇప్పటికీ అంతే బలంగా ఉన్నట్టుంది. ఎంత బలమైన జంతువైనా అడవిలోని పరాయి ప్రదేశాల్లో వేటాడాలనుకుంటే, ముందుగా ఆ ప్రాంతంలోని జంతువుల అనుమతి తీసుకోవాలట. లేదంటే, ఆ జంతువులన్నీ ఐకమత్యంగా కొత్త జంతువుపై దాడి చేసి చంపేస్తాయి. అంతేకాదు, ఆ కొత్త జంతువు కేవలం ఆకలి తీర్చుకోవడం కోసమే వేటాడాలి. వినోదం కోసమో, విలాసం కోసమో, పగతోనే వేటాడాలనుకుంటే అడవి జంతువులు ఏమాత్రం కనికరించవు. ఇలాంటి కొన్ని నియమాలు మానవ సమాజంలోనూ ఉంటే ఎంతో బావుండునినిపిస్తుంది. చాలా తెలుగు కథల్లోలా చివర్లో నీతి సూత్రం చెప్పడం కోసం కథ నడిపినట్టుగా కాకుండా నీతిని కథలోనే ఇమిడ్చి ఆసక్తికరంగా కథను మలచడం ఈ 'మ్యోగ్లీ' కథల్లో కనిపిస్తుంది. కార్టూన్స్ ద్వారా బాగా పరిచయం ఉన్నందువల్లే కాకుండా, ప్రభాకర్ అనువాద ప్రతిభ కూడా తోడవ్వడంతో ఇవి అనువాద కథల్లాగాక అలవోకగా, హాయిగా సాగిపోతాయి.

– దేరా

మ్యోగ్లీ జంగిల్ బుక్ కథలు, పేజీలు : 166, వెల : రూ.100,
ప్రతులకు : హైదరాబాద్ బుక్ ట్రస్ట్

అరుణ పప్పు

చిందు బాగోతం

ఇందిరాగాంధీ ముందైనా, వీధి రచ్చబండ దగ్గరైనా ఒకే రకంగా తన కళను ప్రదర్శిస్తుంది కనుకే 'చిందు ఎల్లమ్మ' అంటే దేశమంతా పెద్ద పేరు. అటువంటి గొప్ప కళాకారిణి గురించిన వివరాలన్నిటినీ ఒకపోట గుదిగుచ్చి తెలియజేస్తుందీ పుస్తకం. మాదిగ పురాణంగా కేవలం ఆ వాడలలే పరిమితమైపోకుండా, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా చేయూతనిచ్చిన నటరాజ రామకృష్ణ సాయాన్నీ తెలియజేస్తుంది. చిందు చరిత్రను వివరిస్తూ, మరో కళాకారుడు గడ్డం సమ్మయ్యను పరిచయం చేసే పుస్తకం 'చిందుల హంస'. ఈ రెండు పుస్తకాల్లోనూ కళాకారుల వ్యక్తిగత వివరాలే కాకుండా, చిందు గురించిన చారిత్రక, సాహిత్య ఆధారాలనూ పాఠకులకు అందించడానికి ప్రయత్నం చేశారు రచయిత గడ్డం మోహన్‌రావు. 'సింహాలు తమ చరిత్రను తాము చెప్పుకోనంత కాలం వేటగాళ్లు రాసిందే చరిత్ర' అన్న ఆఫ్రికన్ కవి మాటలతో ప్రేరణ పొంది ఈ పుస్తకాలను రాశానంటున్నాయన తాను నమ్మిన దానికి పూర్తిగా న్యాయం చేశారని వీటిని చదివితే అర్థమవుతుంది. ఒక కళారూపమే కులంగా కొనసాగడం ఎంత అద్భుతమైన విషయమో, దాన్ని ఆ స్థాయికి తీసుకురావడానికి ఆ కళాకారులు పడిన కష్టం ఎలాంటిదో కూడా అర్థమవుతుంది. మన జానపద విజ్ఞానం పట్ల, కళల పట్ల ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ వీటిని చదవాలి.



చిందుల హంస, పేజీలు : 100, ధర : 120 రూ.
చిందుల ఎల్లమ్మ, పేజీలు : 120, ధర : 120 రూ.
ప్రతులకు : 90001 37657

'దృక్పథ' వికాసం

సానుకూల దృక్పథమో లేదా ప్రతికూల దృక్పథమో లేదా ఈ రెండింటికి మధ్య ఊగిసలాడుతున్న మరో మనోవైఖరో-ఇందులో ఏది మీలో ఉన్నా సరే, మీలోని ప్రతిభను వెలికితీయడంలో మార్గదర్శి ఈ పుస్తకం. మీ జీవితంమీద మీకు నియంత్రణ కలిగేందుకు తోడ్పాటు ఇస్తుంది ఈ పుస్తకం. ఇందులోని 12 వ్యక్తిత్వవికాస పాఠ్యాంశాలను సరళంగా అనువదించారు రచయిత్రి పసుపులేటి గీత.

దృక్పథమే సర్వస్వం, జెఫ్ కెల్లర్
వెల : రూ. 150, పేజీలు : 168
ప్రతులకు : sales@manjulindia.com

స్వీకారం

ఆచార్య వాసిరెడ్డి భాస్కరరావు
జీవితం-రచనలు-సమాలోచన
సంపాదకులు : వి.వీరాచారి
పేజీలు : 162, వెల: రూ.90

నేలతీపి, అజ్ఞాతం (కథా రూపకాలు), డా. వి.ఆర్. రాసాని
పేజీలు : 106, వెల: రూ.60
ప్రతులకు : విశాలాంధ్ర

★★★

నా పడగలు (బుల్లి కవితా బువ్వలు)
రచన : శ్రీనాగాస్త్ర, పేజీలు : 136
ప్రతులకు : 96403 17108

★★★

వెన్నెల మలుపులు చీకటి వెలుగులు (కథల సంపుటి)
రచన : మాల్యశ్రీ
పేజీలు : 160, వెల: రూ.100
ప్రతులకు : ప్రముఖ పుస్తక కేంద్రాలు

★★★

ప్రత్యక్ష ప్రజాస్వామ్యము
పేజీలు : 160, వెల: రూ. 45

న్యాయాధికార ప్రభుత్వము
పేజీలు : 96, వెల: రూ. 30

ఎన్నికలు వద్దు
పేజీలు : 68, వెల: రూ.18
రచన : వి.టి. చంద్రశేఖర్
ప్రతులకు : మా దేశం పబ్లికేషన్స్, డో.నెం. 29-25-27, వేమూరి వారి వీధి, సూర్యారావుపేట, విజయవాడ-2

★★★

థ్రిల్లర్స్ (కథలు)
రచన : రేణిగుంట ఉత్తమ్
పేజీలు : 43, వెల: రూ.50
ప్రతులకు : 99663 70592

'వేమన పద్య' చిత్రాలు



బాబుగా ప్రసిద్ధులైన కె.వి. దుర్గాప్రసాద్ ఎంపిక చేసుకున్న వేమన పద్యాలపై వేసిన వ్యంగ్య చిత్రాలు (కార్టూన్లు) ఇవి. ఇందులోని చాలా పద్యాలకు 'విషయం' స్ఫూర్తిగా తీసుకుని చిత్రాలు వేసారు. ప్రతి పేజీలో ఒక పద్యం, దానికి నలుపు తెలుపు రంగుల దృశ్యరూపం ఉంటాయి. ఆ దృశ్య రూపానికి తగినట్టు చిన్న చిన్న సంభాషణలు.. ఇలా సాగింది పుస్తక రచన. అవి పైకి హాస్యం వొలికించినా, లోన చురక లంటించక మానవు.

ఇ'వేమన' పద్యాలు, బాబు కార్టూన్లు
వెల : రూ 180, పేజీలు : 240
ప్రతులకు : 98485 66515

వెండితెర బంగారం - 15

సూపర్‌స్టార్ కృష్ణ నటించిన మొట్టమొదటి చిత్రం (జాగృతీ చిత్ర వారి) 'పదండి ముందుకు' (18.05.1962) లోని స్టిల్ ఇది. తుమ్మల కృష్ణమూర్తి భాగస్వామ్యంతో కళావాచస్పతి కొంగర జగ్గయ్య దీన్ని నిర్మించారు. 'తేనెమనసులు' చిత్రంలో కథానాయకుడిగా నటించడానికి ముందే కృష్ణ నాలుగు సినిమాల్లో నటించారనే విషయం చాలామంది మరిచిపోతుంటారు. నిజానికి కృష్ణకంటే ముందు అతని తమ్ముడు జి.హనుమంతరావు ఒకటి, రెండు సినిమాల్లో నటించినా, అవకాశాలు రాకపోవడంతో సొంత ఊరు వెళ్లిపోయాడు.

జగ్గయ్య 'పదండి ముందుకు' చిత్రాన్ని కొంతభాగం తెనాలిలో షూటింగ్ చేశాడు. అక్కడ ఒక సన్నివేశంలో వాలంటీర్లు అవసరమయ్యారు. ఎవరైనా యువకులు కావాలని విచారిస్తుంటే అక్కడివాళ్లు బుర్రిపాలెం నుండి కృష్ణను రప్పించారు. అలా ఆ ఊరేగింపు చిత్రీకరణలో పాల్గొన్నాడు. డైలాగులుండవు. ఇదే సినిమాలో జగ్గయ్య తమ్ముడు కొంగర కృష్ణారావు కూడా మొదటిసారి నటించాడు. జగ్గయ్యకు న్యూమరాలజీలో బాగా ప్రవేశం ఉండేది. ఈ సినిమాలో నటించిన వాళ్లలో ' కె ' అక్షరంతో ప్రారంభమయ్యే వాళ్లలో ఒకరు పెద్ద హీరో అవుతాడని అనుకున్నారట. అయితే తన తమ్ముడు కృష్ణారావు పెద్ద స్టార్ కాలేకపోయాడు కానీ ఊహించని రీతిలో 'కృష్ణ' క్లిక్ అయ్యాడు. అదీ విశేషం. కృష్ణారావు 'భాగ్యదేవత, కులదైవం, పెళ్లికాని పిల్లలు' చిత్రాల్లో నటించి ఆ తర్వాత ఫీల్డు నుండి తప్పుకున్నాడు. 'పదండి ముందుకు' తర్వాత 'కులగోత్రాలు' (1962), 'మురళీకృష్ణ' (1964) లాంటి చిత్రాల్లో నటించి 'తేనెమనసులు'తో హీరోగా పరిచయమైన కృష్ణ తెలుగు ప్రేక్షకుల్లో సుస్థిర స్థానం సంపాదించుకుని పద్మభూషణ్ స్థాయికి ఎదిగాడు.

'పదండి ముందుకు' ఎన్నో విశిష్టతలున్న చిత్రం. తొలిసారి ప్రభుత్వం చలనచిత్రాలకు సహాయం చేయడం, సబ్సిడీ రూపంలో మినహాయింపులు ఇవ్వడం ఈ చిత్రంతోనే ప్రారంభమైంది. గాంధీజీ ఉప్పు సత్యాగ్రహాన్ని ప్రేరణగా తీసుకుని నిర్మించబడ్డ మొదటి చిత్రమిది. స్వాతంత్ర్య సమరాన్ని నేరుగా తెలుగులో చూపించిన మొదటి చిత్రం కూడా ఇదే. జగ్గయ్య ఈ చిత్రానికి సంభాషణలు రాయడమే కాకుండా, 'మంచికి కాలం తీరిందా..' అని ఒక పాట కూడా రాయడం విశేషం. ప్రఖ్యాత హిందీ గాయకుడు మహమ్మద్ రఫీ తెలుగులో మొదటిసారి పాటలు పాడింది ఈ చిత్రంలోనే.

ఈ చిత్రం సోవియట్ రష్యాలో, తాష్కెంట్ ఫిలిం ఫెస్టివల్‌లో ప్రదర్శితమైంది. 'పిల్‌గ్రిమ్స్ ఆన్ ది మార్చ్' అనే పేరుతో దీన్ని తాష్కెంట్ ఫిలిం ఫెస్టివల్‌కు పంపారు. రాజ్ కపూర్ చిత్రాల తర్వాత సోవియట్ రష్యాలో ప్రదర్శించబడిన భారతీయ చిత్రం ఇదే. తన తొలిచిత్రమే స్వాతంత్రోద్యమ చిత్రం కావడం వల్లనేమో కృష్ణ దేశభక్తి ప్రపూరితమైన 'అల్లూరి సీతారామరాజు' చిత్రాన్ని అంత గొప్పగా నిర్మించగలిగాడు.

నిర్వహణ : డా. కంపల్లె రవిచంద్రన్ , 98487 20478

నయా మామ్స్ & ఆంటీస్!

'గ్లామర్ ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలి'... హీరోయిన్స్ విషయంలో ఈ సామెత అతికినట్టుగా సరిపోతుంది. 'స్టార్' కలిసొచ్చినంత కాలం ఎడాపెడా నటించే అందాలభామలు ఆ తర్వాత ఏ బిజినెస్‌మ్యాన్‌నో పెళ్లి చేసుకుని హ్యాపీగా సెటిలవుతారు. పిల్లలు పెరిగేంత వరకు స్క్రీన్‌వైపు కన్నెత్తి కూడా చూడని ఈ బ్యూటిఫుల్ మామ్స్ ఆ తర్వాత రానురానంటూనే తిరిగి నటించేందుకు సిద్ధమవుతున్నారు. రంగులలోకానికి అంత ఆకర్షణ శక్తి ఉంటుంది మరి. అయితే సెకండ్ ఇన్నింగ్స్‌లో వీరు తల్లిగానో, అత్తగానో, వదినగానో మాత్రమే కనిపిస్తారు. ఇది అనాదిగా చిత్రసీమలో వస్తున్న ఆచారమే. లేటెస్ట్‌గా ఈ లిస్టులోకి నదియా, నగ్మా, మధుబాల, మనీషా కొయిరాల చేరడం విశేషం.

సుమారు 25 ఏళ్ల క్రితం 'బజారు రౌడీ' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన నదియా తాజాగా పవన్ కళ్యాణ్ 'అత్తారింటికి దారేది'లో అత్తగా కనిపించనుందనే వార్త హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల జరిగిన ఈ చిత్ర ఆడియో ఫంక్షన్‌లో సైతం నదియా సందడి చేసింది. ఇంతకుముందే 'మిర్చి'లో ప్రభాస్‌కు తల్లిగా కనిపించిన నదియా 'అత్తారింటికి దారేది' సినిమాతో బిజీ అత్తగా మారే అవకాశాలున్నాయంటున్నాయి సినీవర్గాలు. 'రోజా' మధుబాల సైతం చాలా ఏళ్ల గ్యాప్ తర్వాత మరోసారి అభిమానులను అలరించేందుకు తెరపైకి వస్తోంది. అజయ్‌దేవగన్ 'ఫూల్ ఔర్ కాంటే'తో వెలుగులోకి వచ్చిన మధుబాలకు 'రోజా', 'జంటిల్మన్' చిత్రాలు స్టార్‌డమ్‌ను తీసుకొచ్చాయి. 1998లో వచ్చిన 'గణేష్' తర్వాత తెలుగులో కనిపించకుండాపోయిన మధుబాల 1999లో పెళ్లి చేసుకుని సెటిలయ్యింది. ఇద్దరు పిల్లలకు తల్లి అయిన తర్వాత తిరిగి ఈ యేడాది 'అంతకు ముందు ఆ తర్వాత' సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులను పలకరించనుంది.

ఒకప్పుడు అగ్రహీరోలందరి సరసన నటించి టాప్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకున్న నగ్మా ఆ తర్వాత భోజ్‌పురి సినీరంగం వైపు అడుగులు వేసింది. కొన్నాళ్లు రాజకీయాలవైపు ఆకర్షితురాలైన నగ్మా తిరిగి తెలుగుతెరపై కనిపించనుందని టాలీవుడ్ టాక్. తేజ దర్శకత్వంలో రూపొందే కొత్త చిత్రం కోసం ఇప్పటికే ఆమెతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిసింది. పదకొండేళ్ల క్రితమే 'అల్లరి రాముడు'లో ఎన్టీఆర్‌కి అత్త పాత్రలో నటించిన నగ్మా ఈసారి నిలదొక్కుకుంటుందో లేదో చూడాలి. ఇక కెరీర్ తారస్థాయిలో ఉండగానే బోనీకపూర్‌ను పెళ్లి చేసుకుని సెటిల్ అయిన అతిలోక సుందరి శ్రీదేవి సైతం 13 ఏళ్ల విరామం అనంతరం 2011లో 'ఇంగ్లీష్ వింగ్లీష్'తో ప్రేక్షకులను పలకరించింది. శ్రీదేవిలాగే మాధురీ దీక్షిత్ కూడా బాలీవుడ్‌లో అగ్ర కథానాయికగా వెలుగొందుతున్న తరుణంలోనే డాక్టర్ శ్రీరామ్ నెనేను పెళ్లాడి నటనకు గుడ్‌బై చెప్పింది. ఆ తర్వాత 8 ఏళ్లకు 'ఆజా నాచ్‌లే'తో రీ ఎంట్రీ ఇచ్చింది. ఇప్పుడు 'గులాబ్ గ్యాంగ్', 'దేడ్ ఇష్కియా' షూటింగ్‌లతో బిజీగా ఉంది. ఇటీవల కేన్సర్ బారిన పడిన మనీషాకొయిరాలా సైతం చాలా కాలం గ్యాప్ తర్వాత రామ్‌గోపాల్ వర్మ 'భూత్' సినిమాలో నటించింది. హీరోయిన్ రాశి కూడా బరువు తగ్గించుకుని ఇదే దారిలో ప్రయాణించేందుకు సిద్ధమైంది. సో... ఒకప్పుడు ఓ వెలుగు వెలిగిన హీరోయిన్లంతా మరోసారి మేకప్ వేసుకోవడం చిత్రసీమలో మామూలైపోయింది. సేమ్ సీన్... జస్ట్ క్యారెక్టర్స్ ఛేంజ్...!

నదియా

శ్రీదేవి

మధుబాల

రాశి

మాధురీ దీక్షిత్

మనీషా కోయిరాల

నగ్మా

ఈ వారం కథ

సొత్తుడు

11 ఆగస్టు 2013

ఆదివారం

ఆంధ్రజ్యోతి

'ప్యాలెస్' పెళ్లిళ్లు

POWER (FULL)

10kVA to 2000 kVA

DIESEL GENERATORS

Powered By ASHOK LEYLAND

Largest OEM in the Country

RAPOWER GENERATORS

RA POWERGEN ENGINEERS PRIVATE LIMITED, Head Office & Regd. Office: BANGALORE.

HYDERABAD: Durga Prasad, AGM, Marketing–98486 15020, M.Ramesh Babu, Manager, Marketing-98486 15026, KARIMNAGAR: Mr.Dharasingh–98486 26400, NIZAMABAD: Mr. Sangramsingh –99486 13700, KHAMMAM: Mr.Ajay Kumar-87908 87652, Mr.Lal Bahadur–87908 87650, WARANGAL & NALGONDA: Mr.Durga Prasad–98486 15020, MAHABOOBNAGAR: Mr.Ramesh Babu – 98486 15026, VIJAYAWADA: Mr.Ravi Chandran, AGM–84980 96734, Mr.Srinivas, Branch Manager–99486 13800, Mr.Avinash–95538 33444, WEST GODAVARI: Mr.Chandra Shekar–98486 18433, GUNTUR: Mr.Karunakar–99487 00197, NELLORE: Mr.Vivek-99487 88817, ONGOLE: Mr.Hussainaiah - 99124 16111, VIZAG: Mr.K.Ravichandran, AGM-84980 96734, Mr.U.M.Rao, Br.Mgr-98487 88814, KAKINADA: Mr.P.Sudeer Kumar-96424 17787, Mr.Shravan Kumar-98487 88815, SRIKAKULAM: Mr.Mallikarjun-99486 71400, KURNOOL: Mr.K.Ravichandran, AGM-84980 96734, M.V.Suresh, Br.Mgr-99487 88815, KADAPA: Mr.Kiran Kumar-99124 19111, TIRUPATHI: Mr.Nageshwar-99124 18111, ANANTHAPUR: Mr.Prabhakar–98486 02300, RAJAMUNDRY: Mr.Rajeev-9951169333.



పొగలే ఎక్కువా, రుచులే తక్కువా ..

(పగలే వెన్నెలా .. జగమే ఊయలా పాటకి)

పొగలే ఎక్కువా, రుచులే తక్కువా
ఆవిడె పూనుకొని వంట వార్చితే ... //పొగలే//

గిన్నెలోని ముక్కలన్ని మాడిపోయే
అట్లకాడ రూపు మారి ఊడిపోయే
అన్నము చిమడగా, ఇదేమని అడుగగా
గదిలో దూరి తలుపు మూసుకోదా .... //పొగలే//

వడలు చేయ షేపులన్ని మారిపోయే
మినప సున్ని తిన్న నాకు జొరము వచ్చె
రోజూ విందులే .. అరగక మందులే
ఇకపై భోజనాలు నిలిచిపోవా ... //పొగలే//

పేర్వడీ సెక్షన్

తోటకూర కాడ వేగ, తొలుత మాడె
చామ పులుసు పోసుకోగ తీగసాగె ...
పెసలే నోటిలో కరకర లాడగా
పండ్లే సన్నవిగా విరిగిపోవా ... //పొగలే//

(కొద్ది సవరణలతో)

- krishnaprema.co.in

ఇంప్రూవ్‌మెంట్

''మాట పడిపోయిన నాలుగో నెంబరు బెడ్ పేషెంటులో ఇంప్రూవ్‌మెంట్ ఏదైనా కనిపిస్తోందా సిస్టర్?'' అడిగాడు డాక్టర్ దైవాధీనం.

''ఈ రోజు ఉదయం నుండి ఒకే మాటని అతి కష్టం మీద పదే పదే గొణుగుతున్నాడు డాక్టర్'' చెప్పింది సిస్టర్ సుజాత.

''వెరీగుడ్ .. ఏంటా మాట?'' ఆసక్తిగా అడిగాడు డాక్టర్.

''ఇంత .. దిక్కుమాలిన .. ఆస్పత్రి .. మరెక్కడా .. లేదు ...'' చెప్పింది సిస్టర్.

ఎస్.ఎం.ఎస్. చేయండి

పెళ్లిచూపుల కార్యక్రమం ముగిసిన వెంటనే ''మీకు నేను నచ్చినట్టయితే 'నచ్చింది' అని టైప్ చేసి స్పేస్ ఇచ్చి 9999999999కి ఎస్.ఎం.ఎస్ చేయండి'' సిగ్గుపడుతూ చెప్పింది సువర్ణ.

ఆ మాటకు ఖంగుతిన్న అబ్బాయి తండ్రి చెవిలో ''అమ్మాయి కొంతకాలం టీవీలో యాంకరుగా పనిచేసింది లెండి'' చెప్పాడు మధ్యవర్తి మధుసూదనం.

మాటే మంత్రం



''ఏదో కోపంతో 'చిన్న మాట' అన్నానని అలిగి నాతో చెప్పాపెట్టకుండా పుట్టింటికి వెళ్లిపోయిందిరా మా ఆవిడ'' కుమిలిపోయాడు శోభనాద్రి.

''బాబ్బాబు .. సచ్చి నీ కడుపున పుడతాను. ఆ చిన్నమాట ఏంటో నా చెవిలో వెయ్యి. రోజూ మా ఆవిడ పోరు పడలేకపోతున్నా'' బతిమాలాడు మిత్రుడు వెంకటాద్రి.

బొమ్మలు: ఎస్.రాజశేఖర్ గౌడ్

అదీ సంగతి!

''నిన్న జరిగిన కవి సమ్మేళనానికి స్త్రీ ప్రేక్షకులు ఒక్కరు కూడా హాజరు కాకపోవడం శోచనీయం'' వాపోయాడు రాజు.

''ఎలా వస్తారు? దిగంబర కవులు పాల్గొంటారని ఇన్విటేషన్‌లో ఉందట మరి'' చెప్పాడు గోపి.

వెయిటింగ్ ఫర్ సెకండ్ వన్

''అదేంటండి ... ఒకే చెప్పుతో తిరుగుతున్నారు? రెండో చెప్పు పోయిందా?''

''కాదు, ఒకటే దొరికింది''

దూరాలోచన

''లావణ్యా .. మన పెళ్లికి గుళ్లోని సీతారాములు, పచ్చని చెట్లూ, ఎగిరే పక్షులూ, భూమీ, ఆకాశం ... అష్ట దిక్కులూ సాక్షులు ...'' చెప్పాడు రాంబాబు.

''వీటితో పాటు ఇద్దరు మనుషులుంటే నాకు సేఫ్టీ రాంబాబూ'' ముందుచూపుతో చెప్పింది లావణ్య.

శనొదిలిపోయింది!

''యోగా, డైటింగులు చేసి ఒక్క నెలలో 7 కేజీలు తగ్గాను తెలుసా?''

''నేను ఏమీ చెయ్యకుండానే 70 కేజీలు తగ్గాను''

''అదెలా?''

''మా ఆయనకి విడాకులిచ్చేచ్చాను. 70 కేజీల బరువు ఒకేసారి తగ్గిపోయింది.''

వారు వీరయ్యారు

''మీటింగు నాలుగింటికి జరగాల్సింది. కానీ ఎనిమిదింటికి మొదలైంది'' చెప్పాడు పార్టీ కార్యకర్త బ్రహ్మానందం.

''మామూలు విషయమే ... మీ నాయకుడు లేటుగా వచ్చి ఉంటాడు'' బదులిచ్చాడు సదానందం.

''నాయకుడు టైముకే వచ్చాడు. జనమే 8 గంటలకు వచ్చారు'' వాపోయాడు బ్రహ్మానందం.

క్యా డైలాగ్ హై

''పాలం పుట్రలో పొలం నాకిచ్చి పుట్ర బామ్మకిచ్చేయ్ ... గొడ్డు గోదాలో గొడ్డు నాకిచ్చి గోదా బామ్మకిచ్చేయ్ ... కొంప గోడులో కొంప నాకిచ్చి గోడు మా బామ్మకిచ్చేయ్''

– మోహన్‌బాబు (దేవత)



కామెంట్

ఒక అత్యాశ

ఓక మైక్ కోసం వెతుకుతోంది ఆమె.

చాలా షాపులు తిరిగింది. అన్ని రకాల మైకులూ దొరికే అతి పెద్ద షాప్ ఒకటి ఫలానా చోట ఉందని ఎవరో చెపితే చివరికి అక్కడికి వెళ్ళింది.

సేల్స్‌మాన్ చూపెట్టినవన్నీ చూసి పక్కన పెట్టేస్తోంది. అవేవీ ఆమెకు కావాల్సిన మైకులు కావని ఆమె మొహం చూస్తేనే తెలుస్తోంది.

అయినా తన వృత్తిధర్మం ప్రకారం అతను ఎలాగైనా ఆమెను మెప్పించాలని పది రకాల మైకులను ఆమె ముందు కుప్పబోసి ఒక్కొక్క దాని ప్రయోజనాలూ అనర్గళంగా చెప్పుకుపోతున్నాడు.

'ఇది క్రిస్టల్ మైక్రోఫోను. లేటెస్ట్. ఇది కార్డియో మైకు. చుట్టుపక్కల రణగొణ ధ్వనులేవీ ఇందులో వినబడవు. ఇది కండెన్సర్ సెట్. చిన్న బ్యాటరీ చాలు. ఇది లేజర్ మైక్. క్లారిటీ ఎక్కువ. ఇది రిబ్బన్ మైక్. రెండు వైపుల శబ్దాలనూ గ్రహిస్తుంది. ఇది ఎల్లక్రెట్. అన్నిట్లోకీ చవక. ఇది డైనమిక్. బయట ఎక్కువగా మనం చూసేవి ఇవే. ఇది ఫైబర్. మెటల్ బదులు గ్లాస్ వాడతారు. ఇది కార్బన్. టెలిఫోన్లలో ఎక్కువ వాడతారు.'

అంతా శ్రద్ధగా వింది కాని తల మాత్రం అడ్డంగా ఊపింది.

'ఇంకేం కావాలమ్మా? అలెగ్జాండర్ గ్రహం బెల్ కనిపెట్టిన లిక్విడ్ మోడల్ తప్ప మిగతావన్నీ చూపించాను' కాస్త కోపం, కాస్త వెటకారం కలగలిపిన గొంతుతో అన్నాడతను.

'చూడండి. మిమ్మల్ని విసిగించడం నా ఉద్దేశ్యం కాదు. కాని నేను వెతుకుతున్న మైక్‌లు వేరు. చాలా మీటింగుల్లో, చర్చల్లో సభాధ్యక్షుడో, యాంకరో ఒక మనిషిని పిలిచి ఐదు నిమిషాల్లో మీ అభిప్రాయం చెప్పండి, రెండు నిమిషాల్లో ముగించండి అంటుంటారు. కాని ఒక్కరంటే ఒక్కరు కూడా దాన్ని పాటించడం నేను చూడలేదు. శ్రోతలు ఎలాగూ నిస్సహాయులే. కాని యాంకర్లు, సభాధ్యక్షులు కూడా నిస్సహాయంగా చూడాల్సి వస్తోంది. మైక్‌లోనే టైం ఫిక్స్ చేసి పెట్టే టెక్నాలజీ ఏదీ లేదా?' అతని వంక చాలా ఆశగా చూస్తూ అడిగిందామె.

సేల్స్‌మాన్‌కు అర్థమైంది ఆమె బాధేమిటో. అలాంటివి ఉంటే బాగుండన్న కోరిక అతనికీ ఉంది కాని ఎవరూ ఇప్పటిదాకా వాటిని కని పెట్టినట్టు వినలేదతను. ఈసారి తల అడ్డంగా ఊపడం అతని వంతయింది.

ఆమె ధైర్యం చేసి అతన్ని ఇంకోటి కూడా అడిగింది. 'రాజకీయ భేదాభిప్రాయాలు వచ్చినప్పుడు ఎక్కువ మంది తమ ప్రత్యర్థుల 'టోన్' బాగా లేదని అంటుంటారు. అందరూ మైకుల్లోంచే తమ అభిప్రాయాలు చెపుతుంటారు కాబట్టి ఎవరి 'టోనూ' నెగటివ్‌గా వినబడకుండా మైకుల్లోనే ఏమైనా మార్పులు చేయగలరా? అంటే నా ఉద్దేశ్యం వాళ్ళ మాటల్ని మార్చమని కాదు వాళ్ళ గొంతులోని తీవ్రతను తగ్గిస్తే బాగుంటుందని...'

సేల్స్‌మాన్ దణ్ణం పెట్టేశాడు. 'అలాంటిది ఎవరైనా కనుక్కుని ఉంటే ఈపాటికి నోబెల్ వచ్చి ఉండేది కదమ్మా' అంటూ ఇక దయచేయండన్నట్టు చూశాడు. ■

విశేషం

వెయ్యి చెట్లకు తల్లి

బెంగళూరుకు 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న కుడూర్ నుంచి హుళికల్ వైపు వెళ్తుంటే... మూడు కిలోమీటర్ల మేర... రోడ్డుకు ఇరువైపుల ఉన్న మర్రిచెట్లు పచ్చని పందిరిని తలపిస్తాయి. ఆ రోడ్డు మార్గం ప్రయాణీకులకు ఆహ్లాదాన్ని కలిగిస్తుంది. సుందరమైన ఆ రోడ్డుపై ప్రయాణిస్తున్న ప్రతీ ఒక్కరు కృతజ్ఞత చెప్పుకోవాల్సిన వ్యక్తి ఒకరున్నారు. ఆమే... వందేళ్ల పైబడిన సాలుమరద తిమ్మక్క. 'సాలుమరద' అంటే ఆమె ఇంటి పేరు కాదు... కన్నడంలో గౌరవప్రదమైన పదం. సాలుమరద అంటే... వరసక్రమంలో చెట్లు నాటిన వ్యక్తి అని అర్థం.

కుడూర్ రోడ్డు చివరన... ఆకుపచ్చ రంగులో కనిపించే ఇంట్లో సాదాసీదాగా నివసించే తిమ్మక్కకు ఈ రోడ్డు మార్గానికి సంబంధం ఏమిటో తెలుసుకోవాలంటే 50-70 ఏళ్ల వెనక్కి వెళ్లాల్సిందే. వివాహమై 25 ఏళ్లయినా పిల్లలు కలగలేదు తిమ్మక్క దంపతులకు. బిడ్డలు లేరనే బాధను కడుపులోనే దాచుకుని... తన భర్త బిక్కులు చిక్కయ్య (కొన్నేళ్ల క్రితం మరణించారు)తో కలిసి మర్రి మొక్కలను అభివృద్ధి చేసి, వాటిని అప్పట్లో రోడ్డుకిరువైపుల నాటింది తిమ్మక్క. '' నేను స్వయంగా వెయ్యి మొక్కలు నాటాను. అయితే అన్నింటిని రక్షించలేకపోయాను. మాకు పిల్లలు లేకపోవడంతో మొక్కలనే బిడ్డలుగా భావించి పెంచాను. అవి ఇప్పుడు వృక్షాలుగా ఎదిగాయి'' అని తిమ్మక్క గర్వంగా చెబుతారు. అప్పట్లో అమె మొక్కలను మట్టిరోడ్డుకు కాస్త ఎడంగానే నాటడం వల్ల కాలక్రమంలో రోడ్డు విస్తరణ జరిగినప్పటికీ వృక్షాలకు ఎలాంటి ముప్పు వాటిల్లలేదు.

పర్యావరణవేత్తగా ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో తెలిసిన తిమ్మక్క సేవ క్రమక్రమంగా పాఠ్యపుస్తకాల్లో చోటు చేసుకుంది. ఆరవ తరగతి పాఠ్యపుస్తకంలో తిమ్మక్క గురించి ఓ పాఠాన్ని కూడా పెట్టారు. అంతే కాదు... తిమ్మక్క గురించి తెలుసుకున్న అంతర్జాతీయ మీడియా పుంఖానుపుంఖాలుగా వ్యాసాలు రాసింది. అమెరికాకు చెందిన ఒక పర్యావరణ సంస్థ విద్యార్థుల పరిశోధనలో తిమ్మక్కను ఏకంగా రిసోర్స్ పర్సన్‌గా పెట్టుకుని గౌరవించింది. ఇక పర్యావరణవేత్తగా తిమ్మక్కకు వచ్చిన అవార్డులు, రివార్డులకు లెక్కే లేదు. ఆ రోడ్డు చివర ఉన్న ఆమె ఇల్లు ప్రశంసాపత్రాలు, అవార్డులు, ట్రోఫీలతో నిండిపోయింది. ''అప్పట్లో నేను, నా భర్త రోజు కూలీ చేసుకుని బతికేవాళ్లం. పిల్లలు లేరనే బాధ మమ్మల్ని కలవరపెట్టేది. ఈ భూమ్మీద పుట్టినందుకు మనల్ని తలుచుకునే వాళ్లు ఉండాలంటే ఏం చేయాలి? అనే ఆలోచనకు ప్రతిరూపమే ఈ వృక్షాలు. చెట్లు మనిషికి, పక్షులకు, జంతువులకు నీడనిస్తాయి. అందుకే వీటికన్నా గొప్పవి ఇంకేముంటాయి?'' అని కడూర్ రోడ్డుపై సగర్వంగా నిల్చొని అంటున్నప్పుడు తిమ్మక్క వెయ్యి పిల్లలకు తల్లిలా కనిపిస్తుంది. ■

ఈవారం కవిత

టీ చుక్కల ఉదయాలు



బొమ్మలు: ఆర్చర్

ఆ చివరి టీ చుక్కా ఆరిపోయాక
తల బాదుకోడానికి మిగిలిన
ఆ ఆఖరి గులకరాయీ
హుస్సేన్‌సాగర్‌లోకి దూకేశాక
ఇక నాకూ ఈ ప్రపంచానికీ
ఏం మిగిలిందని?
మధుశాలలో జీరాడే గొంతుకలు
మృత్యువులో తారాడే పాడు పుటకలు తప్ప

శభాష్ వీరుడా!
నిషిద్ధ తోటలో సంచరించావు
కానాలపై రాత్రంతా ఒంటరిగా
నీళ్లలో పడే దయ్యపు నీడల
జాడ పట్టుకున్నావు
శ్మశాన జాగారంలో
నీ కళ్లు పీకి నా చేతుల్లో పెట్టావు
తీరా చూస్తే ఏముందని?
కరెంటు తీగలపై వేలాడదీసిన ప్రియ హృదయం
నాపైకి వొలికించిన పిట్టంత జ్ఞాపకం తప్ప

కలలున్నాయి ... కోసుకొనే చేతులేవీ?
యవ్వనముంది .. ఆవాహనమొందే క్షణమేదీ?
దిక్కుంది .. నడిచే మనుషులేరీ?
మనమంతా సుద్దముక్కల్లా ..
మనమంతా ప్రశ్నలు ప్రశ్నలుగా ..
రాలి పడుతుండగానే
పరిచిత గుమ్మాలనూ దాటిపోతుండగానే
ఆ రాలుగాయి పిల్లాడు కన్నుగీటి
ఆదివాసీ పిల్లదాని వెంట పడిపోయాడు
షష్టిపూర్తులు, సప్తాధికాలు
వెయ్యి చంద్రోదయాలను లెక్కేసుకోలేదు గానీ
తెల్లారి చూస్తే పక్కబట్టల నిండా టీ చుక్కల మరకలే!

– రివేరా, 81422 00711

చినుకు రేకులపై...

ఓ సాయంత్రం
ఒంటరిగా ఆడుకుంటూ పాప
నేనూ రానా అంది వాన
కనురెప్పలు వాల్చి రమ్మని సైగ చేసింది పాప
పాప ముంగిట్లో వాన
వాన ఒడిలో పాప
పలుచని జల్లుతో
పాప జామపూల బుగ్గలను ముద్దాడింది వాన
ఇంత మట్టి పరిమళాన్ని మోసుకొచ్చి
పాప ఒళ్లంతా పులిమింది వాన
పాప ఇప్పుడు సంపంగి పరిమళం
చెంగల్వ సుగంధం
చినుకుల పూలను తల్లో తురుముకున్న పాప
కాగితపు పడవై గంతులేస్తోంది
పాప అడుగుల్లో ఏడు రంగులై మెరుస్తూ
చినుకుల ముత్యాలు
పాప చేతుల్లో చిట్టిన చినుకులు
గువ్వలై ఎగిసే
నీటి మువ్వలై రాల్తున్నాయి
పాప నవ్వుల్లో తడిసిన వాన
ఇంద్ర ధనుస్సై విరిసింది
పాప చిందుల్లో ఒదిగిన చినుకు
పట్టు పరికిణీపై మట్టిపూవై పూసింది
పాప ప్రాయాన్ని అత్తరై అలుముకున్న చినుకు
పూల ఋతువై మురిసింది

– టి. వెంకటేష్, 9985325362

ఆగస్టు 11 నుండి 17 వరకు డా. పి.ఎ. రామన్

మేషం: అశ్వని, భరణి, కృత్తిక 1వ పాదం

ఆత్మీయులు, కుటుంబీకులతో ఉత్సాహంగా గడుపుతారు. ఆర్థిక పరిస్థితులు మెరుగుపడతాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. చెల్లింపులు, నగదు స్వీకరణలో మెలకువ వహించండి. ఆది, గురువారాల్లో అందిన సమాచారం తీవ్రంగా ఆలోచింపచేస్తుంది. భాగస్వామిక ఒప్పందాల్లో కచ్చితంగా ఉండాలి. ఈ రాశి వారు ఎర్ర మందారంతో అమ్మవారిని పూజించిన శుభం.

వృషభం: కృత్తిక 2,3,4; రోహిణి, మృగశిర 1,2 పాదాలు

ఎటువంటి సమస్యనైనా నిబ్బరంగా ఎదుర్కొంటారు. మీ కృషికి సన్నిహితుల ప్రోత్సాహం ఉంటుంది. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటారు. మంగళ, శనివారాల్లో వ్యవహార, ఒప్పందాల్లో మెలకువ వహించండి. వృత్తి, ఉద్యోగ బాధ్యతల్లో మీ ప్రమేయం లేకుండానే కొన్ని తప్పిదాలు జరిగే ఆస్కారం ఉంది. సంకల్పసిద్ధికి వరలక్ష్మీదేవిని చామంతులతో పూజించాలి.

మిథునం: మృగశిర 3,4; ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పాదాలు

నూతన పెట్టుబడులు, పొదుపు పథకాలకు అనుకూలం. ఆర్థిక స్థితి సంతృప్తికరం. ముఖ్యమైన వ్యవహారాల్లో ఏకాగ్రత వహించండి. గురు, శుక్ర వారాల్లో మీపై శకునాల ప్రభావం అధికం. వృత్తి, వ్యాపారాల్లో స్వల్ప ఆటుపోట్లు, చికాకులు తప్పవు. ఉమ్మడి వెంచర్లు, ఏజెన్సీలు, కాంట్రాక్టులు అనుకూలిస్తాయి. ఎర్ర గులాబీలతో అమ్మవారి అర్చన స్త్రీలకు శుభదాయకం.

ధనస్సు: మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

అప్రయత్నంగా ఒక అవకాశం కలిసి వస్తుంది. రుణ యత్నాలు ఫలిస్తాయి. కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా గడుపుతారు. స్త్రీల అవసరాలు, కోరికలు నెరవేరుతాయి. తలపెట్టిన పనుల్లో చికాకులు అధికం. వ్యవహార ఒప్పందాల్లో ఒత్తిడి, మొహమాటాలకు తావివ్వకండి. గురు, శుక్ర వారాల్లో మీ సాయం పొందినవారే వేలెత్తి చూపుతారు. పసుపు పచ్చ పూలతో అమ్మవారిని అర్చించండి.



కర్కాటకం: పునర్వసు 4వ పాదం; పుష్యమి, ఆశ్లేష

పరిస్థితులను అనుకూలంగా మలచుకుంటారు. కుటుంబ, ఆర్థిక సమస్యలు కొలిక్కి వస్తాయి. వ్యవహారాల్లో సరైన నిర్ణయాలు తీసుకుంటారు. బంధువులతో అభిప్రాయభేదాలు తలెత్తుతాయి. దైవ పుణ్యకార్యాల్లో పాల్గొంటారు. వ్యాపారాల అభివృద్ధికి చేపట్టిన పథకాలు ఫలితాలిస్తాయి. ఉద్యోగస్తులు ప్రలోభాలకు దూరంగా ఉండాలి. తెల్ల చామంతులతో అమ్మవారిని అర్చిస్తే జయం.



మకరం: ఉత్తరాషాఢ 2,3,4; శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

వృత్తి, ఉద్యోగాల్లో ఆశించిన మార్పులుంటాయి. మీ సమర్థతకు తగిన గుర్తింపు లభిస్తుంది. చెల్లింపులు, నగదు స్వీకరణలో జాగ్రత్త. శనివారం నాడు పనులు హడావుడిగా ముగిస్తారు. సంతానానికి ఉన్నత విద్యావకాశం లభిస్తుంది. ఏజెన్సీలు, కాంట్రాక్టులు అనుకూలిస్తాయి. మధ్యవర్తిత్వాలు తగవు. తెల్ల చామంతులు, గరుడవర్ధన పూలతో అమ్మవారి అర్చన శుభదాయకం.

సింహం: మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

ఈ వారం వ్యవహారాల్లో ప్రతికూలతలు, పనుల్లో చికాకులు ఎదుర్కొంటారు. రాజీమార్గంతో సమస్యలు పరిష్కరించుకోవాలి. పెద్ద ఖర్చు తగిలే ఆస్కారం ఉంది. సంతానానికి ఉన్నత విద్యావకాశం లభిస్తుంది. పెట్టుబడులు, పొదుపు పథకాలు లాభిస్తాయి. ఉద్యోగ యత్నం ఫలిస్తుంది. వ్యాపారాల్లో ఒడిదుడుకులు తప్పవు. దేవగన్నేరు, ఎర్ర మందారాలతో అమ్మవారి అర్చన స్త్రీలకు శుభదాయకం.

కుంభం: ధనిష్ఠ 3,4; శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

పనులు అనుకున్న విధంగా పూర్తి చేస్తారు. పరిచయాలు విస్తరిస్తాయి. ఆది, సోమవారాల్లో వ్యవహారాలు, చెల్లింపుల్లో జాగ్రత్త. ఉద్యోగులకు పనిభారం, అదనపు బాధ్యతలు. లీజు, ఏజెన్సీలు, కాంట్రాక్టులకు అనుకూలం. విద్యార్థులకు అత్యుత్సాహం తగదు. నిరుద్యోగులకు అనుకూలం. కార్యసాధనకు చామంతులు, పసుపుపచ్చ పూలతో అమ్మవారిని పూజించండి.



కన్య: ఉత్తర 2,3,4; హస్త, చిత్త 1, 2 పాదాలు

సన్నిహితుల ద్వారా ఆసక్తికరమైన విషయాలు గ్రహిస్తారు. ఒక సంఘటన మనస్థిమితం లేకుండా చేస్తుంది. రావలసిన ఆదాయాన్ని లొక్యంగా వసూలు చేసుకోవాలి. పుణ్యక్షేత్ర సందర్శనకు యత్నాలు సాగిస్తారు. నిరుద్యోగుల ఉపాధి పథకాలకు మంచి స్పందన లభిస్తుంది. స్పెక్యులేషన్ లాభసాటిగా సాగుతుంది. సంకల్పసిద్ధికి స్త్రీలు అమ్మవారిని చామంతులు, మల్లెలతో అర్చించాలి.



తుల: చిత్త 3,4; స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు

ఆర్థిక స్థితి అంతంత మాత్రమే. తెలియకుండానే దుబారా ఖర్చులు చేస్తారు. ఇతరుల విషయంలో జోక్యం తగదు. ఆది, సోమవారాల్లో పనులు, వ్యవహారాలు స్వయంగా చూసుకోవాలి. సంప్రదింపులు, ఒప్పందాలు వాయిదాపడతాయి. ఆరోగ్యం క్రమంగా కుదుటపడుతుంది. ఆహ్వానాలు, నోటీసులు అందుకుంటారు. తెల్లని పూలు, చామంతులతో అమ్మవారికి అర్చన స్త్రీలకు శుభదాయకం.



వృశ్చికం: విశాఖ 4వ పాదం; అనూరాధ, జ్యేష్ఠ

మీ కృషికి గుర్తింపు, సత్ఫలితాలుంటాయి. కలవరపరచిన సంఘటన తేలికగా సమసిపోతుంది. వస్త్రాలు, విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఖర్చులు అధికం. మంగళ, బుధ వారాల్లో నగదు, ముఖ్యమైన పత్రాలు జాగ్రత్త. అవగాహన లేని విషయాలకు దూరంగా ఉండాలి. పెద్దల ఆశీస్సులు, ప్రశంసలు పొందుతారు. దేవగన్నేరు, నీలి శంకుపూలతో అమ్మవారి అర్చన శుభం, జయం.

మీనం: పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

వ్యవహార, ఒప్పందాల్లో సముచిత నిర్ణయం తీసుకుంటారు. ఆదాయ వ్యయాలు సంతృప్తికరం. మీ అవసరాలకు ధనం సర్దుబాటవుతుంది. మంగళ, బుధవారాల్లో కొన్ని సంఘటనలు మతిస్థిమితం లేకుండా చేస్తాయి. వ్యాపార వర్గాల వారికి ఆశాజనకం. ఉద్యోగస్తులు ధనప్రలోభాలకు దూరంగా ఉండాలి. ఎర్ర మందారం, గులాబీలతో అమ్మవారి అర్చన స్త్రీలకు కలిసి వస్తుంది.

అంకెలతో అదృష్టం

ఐ.బి. సాహు
సెల్ : 95810 94208, 90142 48124

4 పుట్టిన ప్రతి మనిషికీ పేరుంటుంది. పేరొచ్చిన మహానుభావులూ, తృప్తికరమైన జీవితాన్ని అనుభవించే తెలివైన వారిలో 90 మంది పేరు మార్చుకున్నవారే!

ఇందిరాగాంధీ, శ్రీశ్రీ, రజనీకాంత్, బాపూ, ఇళయరాజా ఇలా ఎందరో... వీరంతా పేరు మార్చుకున్నవారే, పేరు మారినవారే! పేరు మారినంత మాత్రాన, పేరులో అక్షరాలు మారినంత మాత్రాన జీవితం మారిపోవడం... ఇదెలా సాధ్యం?

పేరులో వైబ్రేషన్ ఉంటుంది. అది ఆ పేరులోని అక్షరాల్లో నిక్షిప్తమై ఉంటుంది.

అయితే ఆ వైబ్రేషన్ పాజిటివ్ కావచ్చు, నెగెటివ్ కావచ్చు. తెలియనితనంతో పెట్టుకున్న పేరు నెగెటివ్ అయితే మనిషి ఆ వైబ్రేషన్ సుడిగుండంలో కొట్టుకుపోవాల్సిందే!

అందుకే మనిషికి కానీ, కంపెనీలకు కానీ, నామకరణం చేసేటప్పుడే పాజిటివ్ వైబ్రేషన్ పుష్కలంగా ఉండేలా చూసుకోవాలి.

నామకరణం ఏనాడో జరిగిపోయినా ఫర్వాలేదు, ఇప్పుడు పేరు మార్చి కానీ, అక్షరాలు మార్చి కానీ పాజిటివ్ వైబ్రేషన్‌లోకి తెచ్చుకుంటే జీవితం మరి సెలబ్రేషనే!

పాఠకులు ఈ క్రింది వివరాలను వ్రాసి పంపండి.

1. పేరు.....
2. పుట్టిన తేదీ .....

(తేదీ లేనివారు 1 నుండి 52 వరకూ ఏదో ఒక సంఖ్య వ్రాయండి.)

3. పుట్టిన సమయం .....
(లేకపోయినా ఫర్వాలేదు)
4. పుట్టిన ఊరు .....
(గ్రామమైన పక్షంలో దగ్గరలో ఉన్న పట్టణం)

ఓ.ఆర్., మెదక్

పుట్టిన తేదీ, పేరును బట్టి నా వైబ్రేషన్స్ వివరించగలరు. పేరులో మార్పు ఒకసారి సరిపోతుందా. అన్నీ లెవల్స్ ఆ మార్పుతో సాధించుకోవచ్చా తెలియచేయగలరు.

ఒక వ్యక్తి జన్మ తేదీలో తొమ్మిది లెవల్స్ ఉంటాయి. ఆ లెవల్స్ ఏ పద్ధతిలో ఏ విధానంలో నిర్మించుకోవాలో తెలిపేవే వైబ్రేషన్స్. మూల స్థాయి, క్షేత్ర స్థాయి, ఆర్.వి. ఎనర్జీ ఇవి ప్రధానంగా గణించబడతాయి. ఈ గణన తరువాయి పేరు, అక్షరపు స్థాయి గణించబడతాయి. ఆపై ఈ స్థాయిలోని సంఖ్యలను సూచికలుగా గణించి ఆ వ్యక్తికి ఏ పాజిటివ్ వైబ్రేషన్స్, నెగెటివ్ వైబ్రేషన్స్, న్యూట్రల్ వైబ్రేషన్స్ ఉన్నాయో గణించడం జరుగుతుంది. పేరులో అక్షరం ద్వారా ఉద్దీప్తత పొందే శక్తి చైతన్యమే. ప్రపంచంలో రకరకాల భాషలలో వాడబడే ఈ చైతన్యం ఏ ఒక్కరికీ ఒకేలా ఉండదు.

మీ జన్మ వైబ్రేషన్ 7. జన్మ సంఖ్య 25. ఇక్కడ సంఖ్యా శాస్త్ర ప్రకారం లెక్కించే క్వాలిటీ అద్భుతంగా ఉంటుంది. మూల స్థాయిలో స్వభావరీత్యా మనుష్యాణాం సహస్రేషు కశ్చిద్యతతి సిద్ధయే అని వివరింపబడే ఏడవ వైబ్రేషన్ అంతఃస్నాత్రం అర్థం అపర ప్రకృతి అనే. సమస్యలు ఎదురవ్వడం, వాటిని తీర్చుకోవడం ఈ వైబ్రేషన్‌లో క్షేత్ర స్థాయిలో కనబడే మరో అంతఃభావం!!! 25వ సంఖ్యగా సూచింపబడుతున్న మీ జన్మ సంఖ్యలో మూల స్థాయిలో విభేదం ఆపై వివేకం, వివేచన. ఇక్కడ మీ జీవితంపై అధికారం మీది కాదనే భావ నిరూపణ మూల స్థాయిలోను అజ్ఞానాన్ని ఏ స్థాయిలోనూ దరికి చేరనివ్వరాదనే మరో అంతఃస్నాత్రం క్షేత్రస్థాయిలోను బలం పుంజుకున్న ఛార్ట్ మీది. అన్ని వైబ్రేషన్స్‌లోను 7వ వైబ్రేషన్ స్వరూపం అంతు చిక్కదు. మహాత్ముడిగా మారే శక్తి అన్ని క్షేత్ర స్థాయిలో కన్పించినా ఎక్కడో ఒక్కరు మాత్రమే ఈ వైబ్రేషన్ స్థాయిని పూర్తిగా స్వంతం చేసుకోగలరు. మీ జన్మ సంఖ్య గణన ద్వారా మీరు అందుకునే స్థాయి శాతం 40 శాతం మాత్రమే. ఇక్కడి వరకూ పూర్తి అయిన గణన ద్వారా మనం సాధించింది ప్రథమ లెవల్ మాత్రమే. ఈ లెవల్ ద్వారా పేరును మార్చడం సాహసం మాత్రమే కాదు ప్రమాదం కూడాను.

రెండవ లెవల్‌లో ఏర్పడే సంఖ్యా రూపంలో మిమ్ములను హెచ్చరించే అంశం ఒకటే. వ్యాపారం చేసినా, ఉద్యోగం చేసినా తటస్థ రీతిలోనే చేయాలి. ఏ మాత్రం ఆర్భాటం ఎక్కువైనా భంగపాటు తప్పదు. ఉన్నత స్థాయి అధికారులతో అంటీముట్టనట్టుగా ప్రవర్తించకపోతే ప్రతి సందర్భమూ మీకు కంటకమే. మరో జాగ్రత్త ఇల్లరికం వెళ్ళరాదు. ఈ లెవల్ ద్వారా మీ వివాహ వైబ్రేషన్ గణన సాధ్యపడుతుంది. మూడవ లెవల్‌లో అంతర్గతంగా ఉన్న సంఖ్య 31. ఈ సంఖ్యలో మీ ఛార్ట్‌లో ఉన్న విశిష్ట సూచిక నీపై అధికారం స్త్రీకి ఇవ్వకూడదు. ఒక రకంగా చూస్తే రెండవ లెవల్‌లో ఉన్న ఇల్లరికం పదం అర్థం విస్తృత స్థాయిలో ఇక్కడ పరిశీలించడానికి అవకాశం నూరు శాతం. మరొక అంశం డ్రగ్ అడిక్షన్. తప్పించుకో వీలులేని బలహీనత. ఈ రెండు అంశాలు జీవితాన్ని అల్లకల్లోలం చేయకుండా జాగ్రత్తపడాలి. ఒక సంఖ్యా శాస్త్రవేత్తకు ఇది కత్తిమీద సామే. మీ పేరు 4వ సంఖ్య మొత్తంలో ఉండకూడదు. మీ షార్ట్ ఫార్మ్ నాలుగు సంఖ్య మొత్తంలో ఉండడం నా వరకూ ఆశ్చర్యంగా లేదు. వైబ్రేషన్ శక్తికి తలవంచడం తప్ప.

నాలుగవ లెవల్‌లో అంతర్గత సంఖ్యా రూపం 18. అద్భుతమైన సంఖ్యా స్వరూప స్థాయిని పొందిన ఈ సంఖ్య మీ వరకు ప్రభుత్వోద్యోగమే కాదు జ్ఞాన మీమాంసలను అనుక్షణం మీ ఆలోచనా పరిధిలోకి చొప్పించే స్థాయి కలిగి ఉండడం మీ అదృష్టమే. సోక్రటీస్ గుర్తు రాక మానదు మీ జీవిత స్థాయి పరిశీలించే వేళలో. అచ్చంగా రెండు మూడు లెవల్స్ ధర్మాలు ఏవిధంగా పరిపరివిధాలుగా భ్రమణ సారూప్యాన్ని కొనసాగిస్తున్నారయో చూడండి. ఇదే సంఖ్యా శాస్త్ర విశిష్టత. మీ పేరు తొమ్మిది సంఖ్య మొత్తంలో ఉండడం వల్ల పాజిటివ్ స్థాయి పెరుగుతుంది. మీ పూర్తిపేరు ఖచ్చితంగా తొమ్మిది సంఖ్య మొత్తంలోనే ఉండాలన్న నిర్ణయం జరిగేది నాలుగవ లెవల్‌లోనే.

అయిదవ లెవల్. ఈ స్థాయి మీ మనీ వైబ్రేషన్‌ను నిర్ధారిస్తుంది. స్ట్రక్చరల్ ఇంజనీరింగ్ ఈ స్థాయి మహిమే. మీ జన్మ తేదీ సంఖ్యలలోని కెపాసిటీ ఆధారంగా నిర్ధారించబడిన ఈ అంశంలో బలం ఒక్కటే. ఆకాశానికి భూమికి నిచ్చెనను నిర్మించే స్థాయిలో ఆలోచనలు వెరసి ఇండివిడ్యువల్‌గా కన్స్ట్రక్షన్స్‌ని స్థాపించడం నుండి అవసరానికి మించిన ధన సంపాదన వరకు అద్భుత స్థాయిలో సాగుతున్న మనీ వైబ్రేషన్ సంఖ్యా రూపం 59. ఈ సంఖ్యను ఎంతగా వాడుకుంటే అంత సంపాదన. ఇది మీ ఛార్ట్‌లో ఉన్నందున సూచించడం జరిగిందే తప్ప ప్రతి వ్యక్తికి 59వ సంఖ్య కుప్పలు తెప్పలుగా ధనాన్నివ్వదు అనే సునిశిత అంశం మర్చిపోరాదని మనవి.

ఆరవ లెవల్ స్థాయి మీ విధాన వైబ్రేషన్‌ను, విధాన సంఖ్యను, స్థాయి భేదాలను, స్థూల సూక్ష్మ పరిశీలనలో గణించవలసినదే. విధాన వైబ్రేషన్, విధాన సంఖ్యలను గణించేటపుడు ఏమాత్రమూ అంటే లేశమాత్రంగానైనా ఇల్యూజనిక్ భావాలకు లోనవ్వరాదు. 4 మొత్తంలో విధాన సంఖ్య ఉన్నా 8 మొత్తంలో ఉన్నా అంతగా భయపడే సందర్భం ఒక్కసారే ఉంటుంది. భ్రాంతిని కలిగించే సూత్ర నియమావళిని మన స్సులో మదింపు చేయడం వల్లనే. ఎప్పటికప్పుడు మన ప్రశ్నలకు సమాధానం సాధించనపుడు ఇప్పటివరకు పుస్తక రూపంలోని విషయ భాషణ కంటే అనుభవంలో భిన్న విషయ భాషణలు ఎదురైనపుడు ఖంగు తినడం తప్ప మరో దారి లేదు. మీ విధాన సంఖ్యలోను వైబ్రేషన్‌లోను ఉన్న వైరుధ్యం మామూలుగా లెక్కిస్తే అందేది కాదు. 8వ వైబ్రేషన్‌లోను 8 సంఖ్య మొత్తంలోను ఉండడం వల్ల మీకు ఏ సంఖ్య మొత్తంలో పేరు అమర్చాలి అనేది విరుద్ధ భావనలో వైవిధ్యంగానే ఉంటుంది. ఏ స్థితిలోను స్థాయిలోను ఈ వైబ్రేషన్ వల్ల కష్టనష్టాలు లేని భ్రమణంలో '8' ఉండడం ఖచ్చితంగా కేవలం అదృష్టం ఉన్నవారికే సాధ్యం!!! సమన్వయం, అన్వయం కలిగిన సంఖ్యా రూపం 6. మీ అభివృద్ధి ఏ ప్రతిబంధకం లేకుండా సాగే శక్తిని ఇవ్వగలిగిన సంఖ్యా రూపం 6. ఏడు, ఎనిమిది తొమ్మిది లెవల్స్ సంఖ్యా శాస్త్ర పరంగా వివరించడం అనేది సాస్త్ర పరిభాషలో కాంబినేషన్స్ నుండి ఆర్.వి. ఎనర్జీ లెక్కింపు వరకు విస్తారంగా ఉంటుంది. స్థలాభావం వల్ల వివరణ కష్టం. మీ పాజిటివ్ వైబ్రేషన్స్: 9,5,6,3,8,1; మీ నెగెటివ్ వైబ్రేషన్స్: 2,4; మీ న్యూట్రల్ వైబ్రేషన్ : 7.

ఈ వైబ్రేషన్స్ స్థాయి అనుగుణంగానే మీ జీవిత విధాన నిర్మాణాలు ఉన్నాయి, అదే పద్ధతిలో జరుగుతాయి. జరిగాయి. ఈ నిర్మాణ క్రమానికి అనుగుణంగానే పేరును స్థిరీకరించడం జరుగుతుంది. మీ పేరులో 'హెచ్' అక్షరం చేరిక ద్వారా మీరు పాజిటివ్ శక్తిని అందుకునే దిశలో మార్పబడుతారు. ప్రతినిత్యం 90 సార్లు పేరు క్రమబద్ధంగా, నియమంగా వ్రాసుకోవాలి. ప్రకృతి నిర్ణయించి అమలు జరిపే ఆదేశాలకనుగుణంగా సమతూకంలో మీ జీవన విధానం నడుపబడగలదు.

మీ పేరు మార్పు గూర్చి ఆలోచించిన సమయంలో మీరు ఈ విషయ జ్ఞానాన్ని కచ్చితంగా వివరంగా విశ్లేషించి ఇమ్మని అడగడం మీ హక్కు. ఎవరికి పడితే వారికి ఈ నిర్ణయాధికారం ఇస్తే ఫలిత అనుభవకర్త మీరే. జాగ్రత్తగా వ్యవహరించి సంఖ్యాశాస్త్ర జ్ఞాన ఫలితాలు సరిగ్గా అందుకోమని ఆశిస్తూ... శుభమ్.

Adv.

మీ ప్రశ్నలు పంపవలసిన చిరునామా : అంకెలతో అదృష్టం, ఆంధ్రజ్యోతి దినపత్రిక, ప్లాట్ నెం. 76, అశ్విని లే-అవుట్, జూబ్లీహిల్స్, హైదరాబాద్ - 500 033.

సొత్తుడు

★ ఎ. రవీంద్రబాబు

ఎనికలపాడు గోళీ లాటకు పెట్టింది పేరు. గోళీలాట పుట్టిం తర్వాత ఎనికలపాడు పుట్టిందో ఎనికలపాడు పుట్టిం తర్వాత గోళీలాట పుట్టిందో ఎవరికీ తెలీదు. కానీ ఎనికలపాడంటే గోళీలాటే.. గోళీలాటంటే ఎనికలపాడే..!

ఎనికలపాడులో గోళీలాట పోటీలంటే ''తస్సాదియ్యా..!! అవిరా పోటీలు!!'' అంటారు చుట్టుపక్కల దేశాలోళ్లు కూడా. పోటీలు చాలా పసందుగా, కసందుగా, రసందుగా జరుగుతాయ్. పోటీలకు చాలా ముందునుంచే ప్రాక్టీసు పరమ రంజుగా సాగుతుంది. ఎవడైనా పోటీ చేయొచ్చు. అక్కడ తాగొచ్చు, వాగొచ్చు, కొట్టొచ్చు, కొమ్ములు కాయొచ్చు, అవసరమైతే ఎగిరి అవతలకు దూకొచ్చు. దూకి గల్లంతైనా అవ్వొచ్చు. చిన్నా చితకా..రూల్సున్నా జానేదేవ్..

ఆ పోటీలకు జనం గుంపులు గుంపులుగా కాదు తండోప తండాలుగా తరలివస్తారు. పోటీలను విరగబడి, పగలబడి, తగలబడి, తన్నుకొని, తలకలు పోసుకొని, ఊగుతూ, తూలుతూ చూస్తారు. ఆ ఆట మజానే అంత..! చూడాల్సిందే..! చెప్పనలవి కాదు..!!

అలాంటి పోటీలు..ఐదేళ్ల తర్వాత ఎప్పట్లాగే మొదలయ్యాయి. అసలు ఐదేళ్లకే జరగాలని రూలేం లేదు. వాళ్లల్లో వాళ్లకి గిట్టకపోయినా, లోతులు, గోతులు బయటపడినా, లాంగ్ జంపులు, హైజంపులు చేసేవాళ్లు ఎక్కువైనా మధ్యలో కూడా పోటీలు జరుగుతాయ్. కానీ ఈసారి పెద్దోళ్ల మధ్య రాజీ అలా కుదిరింది అంతే..!! మందు, విందు, డబ్బు లాంటి వాటితో ప్రాక్టీసు మీద ప్రాక్టీసు, కసరత్తుమీద కసరత్తు చేసినోళ్లందరూ పోటీకి సై అంటే సై అన్నారు.

జనాలు బస్సులమీద, కార్లమీద, రైళ్ల మీద, అవసరమైతే విమానాల మీద..ఏదీ లేని బక్క ప్రాణులు నడిచి.. అలా ఏది దొరికితే అది ఎక్కి... తొక్కోని, తోసుకోని, నెట్టుకోని.. పడుతూ లేస్తూ, లేస్తూ పడుతూ.. ఎలాగైతేనేం నానా తంటాలు పడి వచ్చేశారు. రావటానికి వీల్లేనోళ్లు టీవీ డబ్బాలకు కళ్లప్పగించారు కనుగుడ్లు పొడుచుకొచ్చేలా..!! సెల్‌ఫోన్లని చెవులకు, నోళ్లకు అంటించుకున్నారు. మీడియావాళ్లకు మేతంటే ఈ ఆటే..! ఎందుకంటే.. వాళ్లల్లో కూడా కొందరు ఒక పక్షం, మరికొందరు వేరొక పక్షం. అవసరమైతే మాటలే కాదు..వార్తలను మార్చేస్తారు అనుకోండి. కాలాన్ని బట్టి పోవాలి కదా.. బతకడంలో, అదో మార్గం ..!! అసలు..ఆటంటే అంతే మరి..! పోటీ అంటే అంతే ..! ఎనికలపాడంటేనే అంత..!

సరిహద్దు గోడకు రెండు వైపులా లైన్లు గీసి, దాన్ని కలుపుతూ అడ్డంగా మూడో లైను గీశారు జాతీయజెండాలా. దాన్లోపలే రెండు చిన్న బిద్దెలు(గుంతలు) తీసారు. దానికి రెండు బార్ల దూరంగా గుర్తుపెట్టి 'ఎల' (హద్దు) అన్నారు.

''అంతా బాగానే వుంది. ఎవరోయ్ పోటీలో నిలబడే గోళీలు?'' అన్నారు నిర్వాహకులు.

''మేం..మేం..మేం..''అంటూ వాళ్ల వాళ్ల గుర్తులున్న గోళీలు అందించారు పోటీలో నిలబడ్డోళ్లు...

నిర్వాహకులు వాటిని తీసుకొని సత్తుయ్యో, పగిలున్నయ్యోనని నొక్కి నొక్కి చూస్తున్నారు.

''గెట్టిగా నొక్కకండి వోడు బోసిన సోట మాటే యించి తీసుకొచ్చారు'' వెనక నుంచి ఎవరో పెద్దగానే అరిచారు– చిదంబర రహస్యం ఎప్పుడూ బహిరంగమే అన్నట్టు.

''సరే..సరే..అందరికీ తెలుసులే ఆ విషయం. నిజం ఎప్పుడూ నిష్ఠూరంగానే ఉంటుంది. ఉన్న వాటిల్లోనే గెలిపించాలి'' అన్నారు మరొకరు.

''రూల్స్ తెలుసు కదా వొట్టోడు ఏ గోళీని కొడితే..ఆ గోళీ వాళ్లు గెలిచినట్టన్న మాట.. పోటీ మొదలయ్యాక పూర్తి నిర్ణయం వొట్టోడిదే..''అని ఆశువుగా, సత్యం చెప్పినట్టే ఓ అప్రజాస్వామిక అబద్ధాన్ని నిర్వాహకులు చెప్పారు.

''అవన్నీ మాకు తెలుసుగానీ ముందు వొట్టోడ్ని పిలవండ్రా'' జనంలోంచి ఎవరిదో అరుపు.

కర్రబోటేసుకుంటూ నడవలేక నడుస్తూ, కాళ్లకు అడ్డంపడే ముతక పంచెను ఎగదోసుకుంటూ వచ్చాడు జనం మధ్యకు వొట్టోడు.

''వీడేంట్రా ఇంకా గాంధీ తాతలా ఉన్నాడు'' జనంలోంచి చరిత్ర తెలిసినోడెవడో అరిచాడు. యువత, పిల్లలు జోక్‌లా నవ్వుకున్నారు.

''నోర్ముయ్.. పోటీలో నిలబడ్డోళ్లకు తెలిసిందంటే చంపేస్తారు'' ప్రాణంలేని ఓ సామాజిక కార్యకర్త మెల్లగా చెప్పాడు వాడితో.

నిర్వాహకులు వొట్టోడికి గోళీలిచ్చారు.

వాడు వాట్ని పరీక్షగా చూస్తూ ''నా చిన్నప్పుడు ఒక్కటుండేది. దాన్నే గురిచూసి కొట్టీ కొట్టీ గెలిపించేటోడ్ని.. అది నాకేం చేసిందో... నాకైతే తెలవదు. తర్వాత రెండొచ్చాయి. రెండోదాన్ని గెలిపించినా.. వాళ్లు కూడా అదోరా ఇదోరా అన్నారే తప్ప.. చేసిందేమీ లేదు.. అదిగో నా కుండా సట్టి అక్కడే.. ఆ సిటికేసర సెట్టుకిందే పడున్నాయ్. ఇప్పుడేమో ఇన్ని గోళీలు అయినియ్... అయినా నేను మాత్రం ఇదిగో ఇట్టానే వున్నా..!'' అన్నాడు ఎండిన ఎముకల్ని తడుముకుంటూ..

''ఒరే వొట్టోడా.. అన్నీ అంతేరా అంతే.. గెలిపించడం మాత్రమే నీ వంతు'' వొట్టోడి వయసున్న ముసలోడొకడు అనుభవాన్ని వాస్తవంలో రంగరించి చెవిలో చెప్పాడు.

''తప్పుడు దేన్నో ఒకదాన్ని నువ్వు కొట్టాల్సిందే..! గెలిపించాల్సిందే..'' నిర్వాహకులు నిజాయితీగా రూల్స్ మరోసారి గుర్తు చేసారు.

వొట్టోడు ఎలలో కాలు పెట్టి గుర్తులున్న గోళీల్ని విసిరాడు. అవెళ్లి సరీగ్గా లైన్ లోపలే పడ్డాయి. కాని బిద్దెలో పడనందుకు గుర్తుల గోళీల వాళ్లు ముఖం చిట్లించారు. మరికొందరు మాద్చుకున్నారు. ఇంకొందరు ఏడ్చినంత పని చేసారు. ఎందుకంటే వొట్టోడు కొట్టకపోయినా గోళీ బిద్దెలో పడితే గెలిచినట్టే లెక్క.. అదీ వాళ్ల ఆకారాల వికారాలకు కారణం.

''ఊ..ఊ..కొట్టాలి.. కొట్టాలి'' జనం గోల పెడుతున్నారు. చప్పట్లు కొడుతున్నారు. అరుస్తున్నారు. కేకలు పెడ్తున్నారు. కొందరైతే వీరంగం తొక్కుతున్నారు. టీవీల ముందు కూర్చొన్నాళ్లు ఈలవేసి ఎంకరేజ్ చేస్తున్నారు. వాళ్లల్లో వాళ్లే లెక్కలేసుకుని, గంతులేసుకుని విజయం మనదే అంటూ పండుగ చేసుకుంటున్నారు. వాళ్లందరూ ఏదో ఒక విధంగా ఆయా గోళీల గిరికి గుమాస్తాలే..!!

వొట్టోడు బొడ్లోంచి పంచె ముడి విప్పి సొత్తుడు (కొట్టుడు గోళీని) తీసాడు. ఎప్పుడో ఒకసారి వాడే వాడి గోళి మెరుస్తోంది..నిగ నిగలాడుతోంది..ధగధగలాడుతోంది. దేశానికి జీవగర్రలా కనపడుతోంది. ఎగిరే జండాకు నిట్టాడిలా నిలుస్తోంది. దాన్ని చూసి పిచ్చిగా, వెర్రిగా, బోసిగా, విరక్తిగా, ఆశగా నవ్వుకున్నాడు వొట్టోడు. గోచీ విప్పి మళ్లీ గట్టిగా ఎగగట్టాడు. ఆపై నెరిసిన మీసాన్ని చేత్తో మెలేసి దువ్వాడు. ఎలలో ఒక్కాలు పెట్టి, ఎనక్కు ఇంకో కాలు పెట్టి సొత్తుడు గోళీతో సిద్ధమయ్యాడు.

ఇక ఆలోచించేది లేదు కొట్టుడే.. గెలిపించుడే.. పోటీలో ఉన్నోళ్లకు ఇక చావోరేవో.. గొంతుకు ఉరి బిగుసుకున్నట్లు ఉన్నారు అందరు. గాలి కూడా స్తంభించిన ఉక్కపోత. సంద్రంలో కెరటాలు కూడా పైకి నిగిడ్సి చూస్తున్నాయి. తమ కళ్లను దేవతలకు అరువిచ్చి ఆ కొద్ది సేపు వారి కళ్లను తెచ్చుకున్నాయి.

జనం కూడా ఉత్కంఠగా.. పళ్లు.. కళ్లు.. ఒళ్లు.. ఒకటేంటి అన్నీ బిగబట్టి చూస్తున్నారు వొట్టోడు దేన్ని గెలిపిస్తాడా అని.!!?

ఇంతలో దూరం నుంచి వొట్టోడి మనవడు. కళ్లలో పుసి, చీమిడి ముక్కు, ఒంటిమీద ఏమీ లేకుండా దిశమొలతో వచ్చాడు.

''తాతా..ఆకలే.. తాత..ఆకలే'' అంటూ ఎండిన డొక్కల్తో దీనంగా ఓపిక లేకపోయినా అరిచాడు.

వొట్టోడి చూపు అట్లైంది. ''మమ్మల్ని గెలిపించు.. మమ్మల్ని గెలిపించు.. ఆకలి తర్వాత.. తర్వాత..తర్వాత..''అని పోటీలో పాల్గొన్నోళ్లందరూ అరుస్తున్నారు.

ఇంతలో వొట్టోడు ఆటలో గోళీల్ని గబగబా ఏరుకుని గోసిపాతలో ఏసుకుని, గెట్టిగా బిగించి కట్టి ''ఆకలి తీర్చండి.. ముందు నాది, నా మనవడిది ఆకలి తీర్చండి..'' అన్నాడు.

''ముందు గెలిపించు తర్వాత తీరుస్తాం'' అన్నారు వాళ్లు

''నే..నమ్మా..నేను నమ్మా...నేను నమ్మనంటే నమ్మా'' అన్నాడు వొట్టోడు.

''అవేం మాటలు? రూల్సు ఒప్పుకోవు'' అన్నారు నిర్వాహకులు.

''నాకూ నిజం తెలిసిపోయింది. మాది ఎనికలపాడు కాదు ఎన్నికలపాడు. నేను వొట్టోడ్ని కాదు ఓటర్ని'' అంటూనే కర్ర ఎత్తి భుజాన పెట్టుకున్నాడు.

మరో గాంధీలా మనవడ్ని సంకలోకి ఎత్తుకున్నాడు. వాడు తాత చేసిన పనికి బోసినవ్వులు చిందిస్తున్నాడు.

చూస్తున్న జనాలందరూ విస్తుపోయారు. బెదిరిపోయారు. బిత్తరపోయారు. నివ్వెరపోయారు. కళ్లు బైర్లు చూస్తుండిపోయారు. ఏంటి ఈ యిచిత్రం అని ముక్కున వేలేసుకున్నారు. నోళ్లు ఎల్లబెట్టారు. పల్లు ఇకిలించారు. తలలు బద్దలయ్యేలా ఆలోచించడం మొదలు పెట్టారు. టీవీ డబ్బాల ముందున్నోళ్లు ఆ డబ్బాల్ని పగలగొడ్డామా అన్న కసితో రగిలిపోతున్నారు. యాపారాలతో వొట్టోడ్ని మోసం చేసి బతికేటోళ్లు తమ బతుకు బండలయ్యిందని వాపోతున్నారు. కొంతమంది ఈర్ష్య పడుతున్నారు. ''మన పరిస్థితి ఏంటి, ఇక ఎలా బతకాలి..! సామాన్యుడికి తెలివొస్తే ఎలా..? మభ్యపెట్టి మున్ముందు వాడ్ని, ఈ దేశాన్ని ముంచడం ఎలా..? మన సరుకుల్తో వాడ్ని దోచుకోలేకపోతే ఎలా??'' అని కొందరు వాపోయారు.

పోటీలో నిలబడ్డ గోళీలోళ్లు తర్జన భర్జనలు పడుతున్నారు. ''ఏం చేద్దాం? ఏం చేద్దాం..?'' అనుకుంటూ వాళ్లలో వాళ్లు గొడవ పడుతున్నారు. ఆవేదన పడుతున్నారు.

చివరకు అందరూ కలిసి ఓ నిర్ణయానికి వచ్చి వొట్లోడితో ఇలా చెప్పారు.

''మాకు తెలుసు కూడు, గుడ్డ, నీడ నీకు అవసరమని.. అయితే అవి తీర్చితే నువ్వు మా మాట వినవని. అందుకే ఇన్నాళ్లు ఒకరు మీద ఒకరం చెప్పుకుంటూ, మేం గెలుస్తూ.. నిన్ను మోసగించాం. వాస్తవాలు దాచిపెట్టి పథకాలతో పందేరం చేసుకున్నాం. నీ అవసరాలు తీరుస్తున్నట్లు నటించి నీకు సరికొత్త కోర్కెలు కలిగించాం. ఇప్పుడు నీకు నిజం తెలిసిపోయింది. కాబట్టి నీ కనీస అవసరాలు తీరుస్తాం.. తప్పక తీరుస్తాం. అయితే మాలో ఎవర్నో ఒకర్ని ముందు గెలిపించు''.

''ముందు నేను అడిగినవి ఇవ్వండి. తర్వాతే ఎనికలపాడు బరిలో కాలుపెట్టండి'' అంటూ వెనక్కి కూడా తిరిగి చూడకుండా వొట్టోడు మనవడితో, కర్ర బోటేసుకుంటూ.. అస్తమయంలో ఉదయిస్తున్న సూర్యుడిలా నడిచి వెళ్లిపోతూనే ఉన్నాడు.

దేశం నడిబొడ్డులో జాతీయజెండా రెపరెపలాడుతూ ముసిముసిగా నవ్వుకుంటోంది.

.....

రచయిత సెల్ : 98484 25039

వొట్టోడు బొడ్లోంచి పంచె ముడి విప్పి సొత్తుడు (కొట్టుడు గోళీని) తీసాడు. ఎప్పుడో ఒకసారి వాడే వాడి గోళి మెరుస్తోంది..నిగ నిగలాడుతోంది..ధగధగలాడుతోంది. దేశానికి జీవగర్రలా కనపడుతోంది. ఎగిరే జండాకు నిట్టాడిలా నిలుస్తోంది. దాన్ని చూసి పిచ్చిగా, వెర్రిగా, బోసిగా, విరక్తిగా, ఆశగా నవ్వుకున్నాడు వొట్టోడు. గోచీ విప్పి మళ్లీ గట్టిగా ఎగగట్టాడు. ఆపై నెరిసిన మీసాన్ని చేత్తో మెలేసి దువ్వాడు. ఎలలో ఒక్కాలు పెట్టి, ఎనక్కు ఇంకో కాలు పెట్టి సొత్తుడు గోళీతో సిద్ధమయ్యాడు.

''నా చిన్నప్పుడు ఒక్కటుండేది. దాన్నే గురిచూసి కొట్టీ కొట్టీ గెలిపించేటోడ్ని.. అది నాకేం చేసిందో... నాకైతే తెలవదు. తర్వాత రెండొచ్చాయి. రెండోదాన్ని గెలిపించినా.. వాళ్లు కూడా అదోరా ఇదోరా అన్నారే తప్ప.. చేసిందేమీ లేదు.. అదిగో నా కుండా సట్టి అక్కడే.. ఆ సిటికేసర సెట్టుకిందే పడున్నాయ్. ఇప్పుడేమో ఇన్ని గోళీలు అయినియ్... అయినా నేను మాత్రం ఇదిగో ఇట్టానే వున్నా..!'' అన్నాడు ఎండిన ఎముకల్ని తడుముకుంటూ..

''ఒరే వొట్టోడా.. అన్నీ అంతేరా అంతే.. గెలిపించడం మాత్రమే నీ వంతు'' వొట్టోడి వయసున్న ముసలోడొకడు అనుభవాన్ని వాస్తవంలో రంగరించి చెవిలో చెప్పాడు.

పరశురాముని ఏకైక ఆలయం!

యాత్రానివాస్

ఆలయంలో అన్నప్రాశన వేడుకలో డోలక్ వాయిస్తున్న మహిళలు

దశావతారాలలో ఒకడైన పరశురామునికి దేశంలో ఎక్కడా దేవాలయాలు లేవు కాని ఉత్తరప్రదేశ్‌లోని జలాలాబాద్ పట్టణానికి సమీపంలోని పరశురామపురంలో మాత్రం ఉంది. పరశురాముని జన్మస్థలం జలాలాబాద్ అని, అందుకే ప్రపంచంలో ఎక్కడా లేకపోయినా తమ గ్రామంలో భగవాన్ పరశురామునికి దేవాలయం ఉందని గ్రామస్థులు గర్వంగా చెబుతారు.

ఈ ఆలయంలో పరశురాముని విగ్రహంతో పాటు ఆయన తండ్రి జమదగ్ని మహర్షి, తల్లి రేణుకాదేవి విగ్రహాలు కూడా ఉన్నాయి. ఆలయానికి ముందు భాగంలో పరశురాముని గండ్రగొడ్డలి నిలిపి ఉంటుంది. ఈ విగ్రహం స్వయంభువని స్థానికుల నమ్మకం. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని షాజన్‌పూర్ నుంచి 40 కిలోమీటర్లు బస్సులో ప్రయాణించి జలాలాబాద్ చేరుకోవచ్చు.

మొక్కులు...మహిళల పాత్ర

అత్యంత పురాతన ఆలయంగా భావించే ఈ ఆలయానికి కాలాలతో నిమిత్తం లేకుండా నిరంతరం భక్తులు వస్తూనే ఉంటారు. మహిళలు, పిల్లలు ఇష్టంగా పరశురాముడిని కొలుస్తారు. పిల్లలు కలగని దంపతులు పిల్లల కోసం ముడుపులు కడతారు. కొత్తగా పెళ్ళయిన దంపతులు తమకు సంతానం కలిగితే పుట్టిన పిల్లలకు అన్నప్రాశన, పుట్టువెంట్రుకలు, అక్షరాభ్యాసం వంటి వేడుకలను ఆలయంలో నిర్వహిస్తామని మొక్కుకుంటారు. అన్నప్రాశన, పుట్టువెంట్రుకలు వంటి మొక్కులు తీర్చడానికి వచ్చే మహిళలు స్వయంగా డోలక్ వాయిస్తూ నాట్యం చేయడం ఈ ఆలయం ప్రత్యేకత. ఆలయానికి వచ్చిన మహిళల్లో ఒకరు డోలక్ వాయిస్తే మరొకరు పాటలు పాడతారు. టీనేజీ అమ్మాయిలు నాట్యం చేస్తారు. కుటుంబపరమైన ఇటువంటి మొక్కులు తీర్చుకోవడానికి పురుషుల కంటే స్త్రీలు సమూహంగా వస్తారు. మొక్కుబడులు తీరిన తర్వాత తాము ఇంటి వద్ద నుంచి తెచ్చుకున్న ఆహార పదార్థాలను చెట్టుకింద కూర్చొని తిని ఆనందంగా గడుపుతారు.

షాజన్‌పూర్ బాగా వెనుకబడిన ప్రాంతం, అందువల్ల అక్కడ పేదరికం ఎక్కువగా కనిపించింది. హిందూ మతానికి చెందిన అన్ని కులాల వారు ఆలయాన్ని సందర్శిస్తారు. అయితే పరశురామునికి క్షత్రియులతో ఉన్న వైరం కారణంగా క్షత్రియులు మాత్రం రారని ఆలయ ప్రధాన అర్చకులు తెలిపారు. పరశురాముని పరాక్రమం పురాణంగా కాకుండా చారిత్రక వాస్తవమని స్థానికులు విశ్వసిస్తారు. ఆలయం ముందు భాగంలో ఉన్న గండ్ర గొడ్డలిని నాడు పరశురాముడు వినియోగించిందేనని నమ్ముతారు. ఆలయంలో పంచదారతో చేసిన మురుకులను, చిలకలను ప్రసాదంగా ఇస్తారు.

జమదగ్ని ఆశ్రమం

జలాలాబాద్ పట్టణానికి 10 కిలోమీటర్ల దూరంలో జమదగ్ని మహర్షి ఆశ్రమం ఉంది. ఆశ్రమానికి 10 కిలోమీటర్ల దూరంలో గంగానది ప్రవహిస్తోంది. జమదగ్ని ప్రతిరోజు సంధ్యావందనం కోసం గంగానదీ తీరానికి వెళ్ళేవారని స్థానికుల నమ్మిక. అప్పుడు బహుశా గంగ ఆశ్రమానికి దగ్గరగా ప్రవహించేదేమో! ప్రస్తుతం ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలో ఉన్న పరశురాముని ఆలయానికి నూతన శోభ కలిగించడం కోసం కోటి రూపాయల వ్యయంతో ధర్మకర్తలు ఆలయ పునరుద్ధరణ పనులు చేపట్టారు. పరశురాముని దేవాలయం నుంచి జమదగ్ని ఆశ్రమం వరకు ప్రత్యేకంగా బస్సు సదుపాయం కల్పించే ప్రయత్నం చేస్తున్నట్టు ఆలయ పాలకవర్గ కమిటీ అధ్యక్షులు రామ్‌దేవ్ మిశ్రా తెలిపారు.

జాతీయోద్యమానికి అంకురార్పణ ఇక్కడే

కొత్త ఢిల్లీకి 350 కిలోమీటర్ల దూరంలో, ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోకు 150 కిలోమీటర్ల దూరంలో ఉన్న షాజన్‌పూర్ చారిత్రక నగరం. దేశభక్తిని మనసు నిండా నింపుకుని జాతీయోద్యమానికి అంకురార్పణ చేసిన గడ్డ. ఇటీవల ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ జాతీయ కౌన్సిల్ సమావేశాలు షాజన్‌పూర్‌లో జరిగాయి. ఈ సమావేశాలకు హాజరైన నేను మూడు రోజుల పాటు యాత్రి నివాస్‌లో బస చేశాను. షాజన్‌పూర్ సైనిక (కంటోన్మెంట్) కేంద్రం. భారత స్వాతంత్ర్యానికి ప్రారంభంగా భావించే 1857 సైనిక తిరుగుబాటు షాజన్‌పూర్ సైనిక కేంద్రంలోనే జరిగిందని స్థానికులు చెబుతున్నారు. ఆ పోరాటంలో షాజన్‌పూర్‌కు చెందిన ఇరువురు యువకులు పాల్గొని వీరమరణం పొందారు. అదేవిధంగా స్వాతంత్రోద్యమ సమయంలో కూడా షాజన్‌పూర్‌కు చెందిన యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో అసువులు బాసిన ఎనిమిది మంది దేశభక్తుల విగ్రహాలను స్థానిక మున్సిపల్ పార్కులో ఏర్పాటు చేశారు. వారి జ్ఞాపకార్థం ఒక స్థూపం కూడా నిర్మించారు.

షాజన్‌పూర్ అని పిలిచే ఈ పట్టణం అసలు పేరు షాజహాన్‌పూర్. జహాంగీర్ చక్రవర్తి సైన్యంలో పనిచేసిన దరియాఖాన్ కుమారులు దిలేర్ ఖాన్, బహదూర్ ఖాన్‌లు ఈ పట్టణ వ్యవస్థాపకులు. వీరిద్దరూ షాజహాన్ చక్రవర్తి దగ్గర ఉన్నత హోదాలో పనిచేశారు. వారి సేవలకు మెచ్చి షాజహాన్ వారికి 14 గ్రామాలు ఇనాంగా ఇచ్చాడట. అందుకే ఆయన పేరునే పెట్టుకున్నారు.

మరో విశేషమేమిటంటే రడ్యార్డ్‌బాండ్ 'ఎ ఫ్లయిట్ ఆఫ్ పిజియన్స్' నవలలో చూపించిన కథా వాతావరణమంతా ఈ పట్టణానికి సంబంధించినదే.

వెనుకబడ్డ ప్రాంతం

జిల్లా కేంద్రమైనప్పటికీ షాజన్‌పూర్‌లో గ్రామీణ వాతావరణమే కనిపించింది. పాత భవనాలు, పెంకుటిల్లు మినహా భారీ భవనాలు కనిపించలేదు. అపార్టుమెంటు సంస్కృతి ప్రారంభం కాలేదు. స్థానికులు ఎక్కువ మంది సంప్రదాయ వస్త్రాలలోనే కనిపించారు. కాలేజీ విద్యార్థులలో చెడ్డి, మిడ్డి సంస్కృతి కనిపించలేదు. హిందీ ప్రధాన భాషగా ఉంది. అయితే కొత్త ఢిల్లీ ప్రాంతంలో ప్రజలు మాట్లాడే హిందీ భాషకు, షాజన్‌పూర్‌లో ప్రజలు మాట్లాడే హిందీకి కొంత తేడా ఉంది. ఇదే విషయాన్ని స్థానిక పాత్రికేయ మిత్రుడిని అడిగినప్పుడు 'యాస'లో తేడా ఉంటుందని చెప్పాడు. పట్టణంలో వైన్ షాపులు, మాంసం దుకాణాలు చాలా తక్కువగా కనిపించాయి. రోడ్ల మీద నడిచేవారిలో మహిళలు చాలా తక్కువ మంది కనిపించారు. వాళ్ళు కూడా మేలి ముసుగు ధరించి ఉన్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఆంధ్రప్రదేశ్‌లో ఏదైనా ఒక పట్టణాన్ని 20 సంవత్సరాలు వెనక్కి పంపిస్తే ఏవిధంగా ఉంటుందో ఆ విధంగా ఉంది షాజన్‌పూర్. ఇక్కడి ప్రజల ప్రధాన ఆహారం రోటీ, దాల్, ఆలు. బంగాళ దుంపలతో కనీసం 10 రకాల వంటకాలు చేశారు. వివాహం వంటి వేడుకల సమయంలో కూడా బంగాళ దుంపతో చేసిన వంటకాలదే పైచేయిగా ఉంటుంది.

రవాణా సదుపాయాల విషయంలో కూడా చాలా వెనుకబాటు కనిపించింది. ఉత్తరప్రదేశ్ స్టేట్ ట్రాన్స్‌పోర్టు బస్సులు చాలా పాతగా ఉన్నాయి. షాజన్‌పూర్ నుంచి ఢిల్లీ వెళ్ళడానికి పాత్రికేయ బృందం బస్‌స్టేషన్‌కు వెళ్ళినప్పుడు అక్కడ కాలం చెల్లిన బస్సులే కనిపించాయి. ఈ బస్సులలో 350 కి.మీ ప్రయాణించి ఢిల్లీ చేరలేమని నిర్ణయించుకుని రైలులో వెళ్ళాం. ఆ ప్రయాణమూ దుర్భరమే. ముందుగా రిజర్వ్ చేయించుకున్నప్పటికీ ప్రయోజనం ఉండదు. ఇక్కడి ప్రజలు రైలు ఎక్కాక ఎక్కడ ఖాళీ ఉంటే అక్కడ కూర్చుంటారు. రద్దీ ఎక్కువగా ఉండడం వల్ల ఒక్కో బెర్త్‌పై నలుగురేసి కూర్చుంటారు. వారిని ఖాళీ చేయించడం కష్టం. మాకు ఆ అనుభవం ఎదురయింది. టిక్కెట్ కలెక్టర్‌ను ఇదేం పద్ధతి అని అడిగితే ఇక్కడ పద్ధతి ఇంతేనని చెప్పాడు.

ఆలయం ముందు పరశురాముని గొడ్డలి, ఆలయ అర్చకుడు

తుపాకులు ఎక్కువే

పట్టణ జనాభాలో దాదాపు 25 శాతం మంది ముస్లింలు ఉన్నారు. మత ఘర్షణలు జరగడం, కర్ఫ్యూ విధించడం సర్వసాధారణమని స్థానికులు తెలిపారు. స్వాతంత్ర్యం పూర్వం ముస్లింలు, హిందువులు కలసి మెలసి ఉన్నప్పటికీ స్వాతంత్ర్యం అనంతరం ఇరువురి మధ్య క్రమంగా విభేదాలు పెరుగుతూ వచ్చాయి. అయితే చూడడానికి చాలా సౌమ్యంగా ఉన్నారు. దీని గురించి షాజన్‌పూర్‌లో స్థిరపడిన మన అనంతపురం జిల్లాకు చెందిన సూర్యనారాయణ అనే ఆడిటర్ వద్ద ప్రస్తావించినపుడు ''అవును ఇక్కడ ప్రజలు చూడడానికి చాలా ప్రశాంతంగా ఉన్నట్టు కనిపిస్తారు.. కాని జాగ్రత్తగా గమనిస్తే ఇంచుమించు ప్రతి వ్యక్తి బొడ్డులో తుపాకీ ఉంటుంది'' అని చెప్పారు. ఆ మాట తెలిసిన తర్వాత స్థానికులను జాగ్రత్తగా గమనిస్తే నిజంగానే చాలామంది తుపాకీ ధరించి ఉండడం కనిపించింది. ఇక్కడ నాటు తుపాకులు, బుల్లెట్లు చాలా చౌకగా లభిస్తాయి. స్థానికుల మధ్య అభిప్రాయభేదాలు వచ్చి ఘర్షణకు దిగితే ''ఏంటీ ఎక్కువగా మాట్లాడుతున్నావ్... బుల్లెట్ ఖరీదు ఏడు రూపాయలు తెలుసా?'' అని సింపుల్‌గా వ్యాఖ్యానిస్తారట. దీనినిబట్టి స్థానికంగా వారికి తుపాకులు, బుల్లెట్లు ఎంత సులభంగా లభిస్తాయో అర్థం చేసుకోవచ్చు.

గంజాయి వినియోగం ఎక్కువే!

మరో ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే షాజన్‌పూర్ పట్టణంలో ఎక్కడ చూసినా గంజాయి మొక్కలే కనిపిస్తాయి. మన ప్రాంతంలో రెండిళ్ళ మధ్య ఖాళీస్థలంలో పిచ్చి మొక్కలు ఎలా పెరుగుతాయో అక్కడ గంజాయి మొక్కలు అలా కనిపిస్తాయి. అయినా వాటిని పట్టించుకోరు. ఇక్కడ గంజాయి తాగేవారు కూడా ఎక్కువగానే ఉన్నారు. ఇక్కడ తయారయ్యే గంజాయి ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తారు.

చిన్మయానంద మిషన్ కేంద్ర కార్యాలయం షాజన్‌పూర్‌లో చూడదగిన ప్రదేశాలలో ఒకటి. ఇక్కడ చిన్న చిన్న ఆలయాలు ఎక్కువగా ఉంటాయి. ప్రజలలో కూడా ఆధ్యాత్మిక భావన ఎక్కువే. యాత్రానివాస్ పేరుతో సత్రాలు ఉన్నాయి. షాజన్‌పూర్ నుంచి 120 కి.మీ దూరంలో నేపాల్ సరిహద్దు పట్టణం ధన్‌గడి ఉంది. ఆ పట్టణాన్ని కూడా సందర్శించవచ్చు.

షాజన్‌పూర్ నుంచి జలాలాబాద్‌కు వెళ్ళే దారిలో పచ్చని పంట పొలాలు కనిపించాయి. గోధుమ, చెరకు ప్రధాన పంటలని స్థానికులు చెప్పారు. ఈ ప్రాంతంలో ఆధునిక పోకడలు తక్కువగా కనిపించినప్పటికీ, వ్యవసాయపరంగా మాత్రం ఆధునిక యంత్రాల వినియోగం ఎక్కువగా కనిపించింది. నాట్లకి, కోతలకి, నూర్పిడికి కూడా యంత్రాలు ఎక్కువగా వాడుతున్నారు.

చారిత్రక ప్రాధాన్యత కలిగిన షాజన్‌పూర్ పట్టణానికి ఢిల్లీ నుంచి లేదా లక్నో నుంచి రైలు, బస్సు మార్గంలో వెళ్ళవచ్చు.

– అన్నపరపు బ్రహ్మయ్య
94403 20886

స్వాతంత్ర్య సమరయోధుల స్మారక చిహ్నం, గోధుమ పొలంలో వ్యాస రచయిత (ఎడమ నుంచి మూడో వ్యక్తి)

గుర్తు పట్టండి

ఇక్కడున్నవన్నీ మన జాతీయ చిహ్నాలే. అవేమిటో గుర్తు పట్టగలరా?

3

1

4

2

5

రకరకాల బెలూన్లు

బెలూన్లు ఎగరేయడం ఎంతో ఆనందాన్నిస్తుంది కదా! అయితే వాటిని ఎవరు కనిపెట్టారు, ఎన్ని రకాల బెలూన్లున్నాయో తెలుసా మీకు? ప్రసిద్ధ శాస్త్రవేత్త మైకేల్ ఫేరడే వివిధ వాయువులపై ప్రయోగం చేసేవారు. ఎలాస్టిక్ బ్యాగులను వాయువులతో నింపి ఏం జరుగుతుందో పరిశీలించేవారు. అవి ఎగురుతూపోయేవి. అట్లా మొదలైంది బెలూన్ల కథ. ఆ తరువాత బొమ్మ బెలూన్లు వచ్చాయి. వాటిని గాలిలోకి ఎగరేసిన వెంటనే వెనక్కివచ్చేవి. వాటి తరువాత జెయింట్ బెలూన్లు తయారు చేసారు. 1783 అక్టోబరు 15 వ తేదీ ఎటియన్ మౌంట్ గోల్ఫియర్ అనే అతను ఆ బెలూన్లో మొట్టమొదటిసారిగా ప్రయాణించాడు. అది అంత పెద్ద బెలూన్ అన్నమాట. ఆ తరహా బెలూన్లలో వేడి గాలి నింపి పంపేవారు. ఆ వేడి తగ్గేంతవరకు అవి గాలిలో ఎగురుతూ ఉండేవి. ఆ తర్వాత వచ్చిన పార్టీ బెలూన్ల గురించి మీకు తెలిసిందే. వాటిని గాలితోను, హీలియంతోను నింపుతున్నారు. గాలికన్నా హీలియం తేలికైనది గనుక చాలా సేపు అవి అలా గాలిలో ఎగురుతూనే ఉంటాయి. బెలూన్ల మీద బొమ్మలు వేస్తే అవి ఆర్ట్‌బెలూన్లు అవుతాయి. చాలా మంది ప్రకట నకర్తలు ఇప్పుడు తమ ఉత్పత్తుల ప్రచారం కోసం బెలూన్లనే ఉపయోగించుకుంటున్నారు. వారు ఒకేసారి చాలా బెలూన్లను ఎగరేస్తారు. వైద్యరంగంలో శస్త్రచికిత్సలకోసం కూడా ప్రత్యేకమైన బెలూన్లను వాడుతున్నారు.

పద విన్యాసం

ఈ క్రింది ఆధారాలతో 'రు'తో ముగిసే పదాలను రాయండి.

1. నఖం ☐ రు
2. యుద్ధం ☐ రు
3. వంద ☐ రు
4. గ్రామం ☐ రు
5. నది ☐ రు
6. నామము ☐ రు
7. రసం ☐ రు
8. మూలము ☐ రు
9. పద్ధతి ☐ రు
10. గాలి చేసే ధ్వని ☐ రు

నిర్వహణ : చేబియ్యం రామారావు

చెప్పండి చూద్దాం

1. 'భారత మాతకు జేజేలు...' పాట రచయిత ఎవరు?
2. 'వందేమాతరం...' గేయాన్ని రాసిందెవరు?
3. 'దేశమును ప్రేమించుమన్న...' కవి ఎవరు?
4. 'సారె జహాఁసె అచ్ఛా...' గీతాన్ని రాసిందెవరు?
5. మన జాతీయ జెండాలో రంగులు ఎన్ని?

రంగులు వేయండి

నా బొమ్మ

3. శృతి హంసిక, 6వ తరగతి
కేంద్రీయ విద్యాలయ, నల్గొండ

దారి కనుక్కోండి



జవాబులు

చెప్పండి చూద్దాం
1. సరోజినీ నాయుడు 2. బంకించంద్ర ఛటర్జీ 3. రవీంద్రనాథ్ ఠాగూర్ 4. మహమ్మద్ ఇక్బాల్ 5. మూడు–కాషాయం, తెలుపు, ఆకుపచ్చ రంగుల మధ్య చక్రం ఉండే త్రివర్ణ జాతీయపతాకం ఉంటుంది.

రంగులు వేయండి
1. బుగ్గెర – ఇంకుడు ఇంకుడు 2. నీలి – ఇంకుడు – ఇంకుడు 3. ఎర్రటి–ఇంకుడు పసుపు 4. ఆకుపచ్చ – ఇంకుడు పసుపు 5. నల్ల – ఇంకుడు బూడిద

దారి కనుక్కోండి
1. గుడి 2. చెట్టు 3. పూలు 4. ఇంటి 5. పడి 6. నీడ 7. బాడు 8. పడి 9. పడి 10. చెట్టు

సిడ్నీ ఒపేరా

ఆస్ట్రేలియాలోని సిడ్నీలో 'సిడ్నీ ఒపేరా హౌస్' ఉంది. సముద్రతీరంలో నిర్మించిన ఒక వినూత్నమైన కట్టడం అది. ప్రపంచంలోనే కళల ప్రదర్శనకు పేరెన్నిక గన్న వేదిక అది. సముద్రంలో పలికి చొచ్చుకుపోతున్నట్టుండే బెన్నెలాంగ్ పాయింట్ మీద ఉంటుందీ కట్టడం. అది ఒకప్పుడు పెద్ద కోట కూడా. ప్రపంచ ప్రసిద్ధ సంగీతకారుడు యుజిన్ గూసెన్స్ ఇచ్చిన సలహా వల్లనే దీన్ని నిర్మించారు. నృత్యరూపకాలకు పెద్దవేదిక అవసరం అని, ఆ వేదిక సంగీత కచేరీలకు, సమావేశాలకు, ఉపన్యాసాలకు, ఇతర సాంస్కృతిక సమ్మేళనాలకు కూడా కూడలిగా ఉండాలని ఆయన సూచించడంతో దానిని అలా నిర్మించారు. ఆ ప్రత్యేకమైన నిర్మాణాన్ని డిజైన్ చేయడం కోసం 1955లో ప్రపంచస్థాయి పోటీలు జరిగాయి. అందుకోసం దేశదేశాలనుంచి ఆర్కిటెక్కులు ఎంట్రీలు పంపారు. ఆ ఎంట్రీలను రెండేళ్లు పరిశీలించిన మీదట డెన్మార్క్‌కు చెందిన జార్న్ ఉట్జన్ డిజైన్‌ను ఎంపిక చేసారు. 20 వ శతాబ్దం మొత్తం లోనే అది ప్రసిద్ధమైన నిర్మాణంగా నిలిచింది. దానిని యునెస్కో ప్రపంచవారసత్వ సంపద జాబితాలో చేర్చింది.

బుల్లి మేయర్

అమెరికాలోని మిన్నెసోటాలో డోర్సెట్ అతి చిన్న పట్టణం. అది విహార కేంద్రం. రెస్టారెంట్ల రాజధానిగా పేరుపొందింది. దాని జనాభా కేవలం 22 నుంచి 28 మంది అంతే. వింతల్లో వింత ఏమిటంటే, ఐస్‌క్రీం అంటే ఎగిరిగంతేసే నాలుగేళ్ల బుల్లోడు ఆ చిన్ని పట్టణానికి మేయర్‌గా ఎన్నికయ్యాడు. స్కూలులో కూడా ఇంకా చేరని అతడి పేరు రాబర్ట్ బాబీ. ప్రతి సంవత్సరం అక్కడ ఒక ఉత్సవం జరుగుతుంది. ఆ సందర్భంగా మేయర్‌ను ఎన్నుకుంటారు. అతను పట్టుకు తిరిగిన 'క్యాంపెయిన్ కార్డు'కు ఒకవైపు అందమైన బట్టల్లో అతగాడి ఫోటో ఉంది. మరోవైపు గర్ల్‌ఫ్రెండ్ సోఫీతో ఉన్న ఫోటో ఉంటుంది. అతడి విధులు ఏమిటంటే–ఆ ప్రాంతానికి వెళ్లిన సందర్శకులను మర్యాదగా పలకరించడం, రకరకాల ఫ్లేవర్లలో దొరికే ఐస్‌క్రీంలకు మరింత ప్రచారం కల్పించడం.

రెండోసారి కూడా ఆ బుల్లోడే మేయర్‌గా గెలుపొందాడంటే అందరికీ అతను ఎంత నచ్చాడో అర్థం చేసుకోండి.

పెళ్లిళ్ల సీజన్ మొదలయ్యింది...
ఫంక్షన్ హాల్స్‌లో వెడ్డింగ్ రొటీన్... ఫైవ్‌స్టార్ వెడ్డింగ్ కామన్...
లక్షలు వెదజల్లితే...
ఔట్‌డోర్ వెడ్డింగ్స్, థీమాటిక్ వెడ్డింగ్స్, బీచ్ వెడ్డింగ్స్... ఆకాశమంత పందిరి, భూలోకమంత పీట వేసి గ్రాండ్‌గా పెళ్లి చేయొచ్చు.
మరి కోట్లు కుమ్మరిస్తే...
ఓ 'ప్యాలెస్'కు మీరే రాజు... ఏక్‌దిన్ కా సుల్తాన్.
ఏనుగులు, ఒంటెలు, గుర్రాలు, సేవకులు, రాజప్రాసాదాలు...
పెళ్లికుమార్తె రాకుమారిలా స్వర్ణ కాంతులీనే డోలీలో ఊరేగింపుగా వస్తుంది.
పెళ్లికొడుకు ఏనుగు అంబారీపై ఠీవిగా ప్యాలెస్‌లోకి ప్రవేశిస్తాడు.
ఇరువైపుల పరివారానికి, అతిథులకు విశాలమైన విశ్రాంతి మందిరాలు...
కళ్లు చెదిరే ఆతిథ్యాలు...
జైపూర్ రాజమందిరం, ఫలక్‌నుమా ప్యాలెస్, ఉదయ్‌పూర్ మహారాణా ప్యాలెస్, జోధ్‌పూర్ ప్యాలెస్.... ఇప్పుడు కావేవీ పెళ్లివేదికలకనర్హం.
రాచరికం, ఆధునికం కలగలిసిన రిచ్చెస్ట్ 'ప్యాలెస్ వెడ్డింగ్స్' ట్రెండ్‌పై ఈ వారం కవర్ స్టోరీ...

'ప్యాలెస్' పెళ్లిళ్లు

'మ్యారేజెస్ ఆర్ మేడిన్ హెవెన్' అంటారు. నిజంగా స్వర్గలోకంలో నిశ్చయమవుతాయో లేదో కానీ... కోట్లు ఖర్చుచేస్తే మాత్రం ఇంద్రభవనాల్లాంటి రాజమందిరాల్లో పెళ్లిళ్లు జరిపించి... జీవితాంతం మీకు గుర్తుండిపోయే జ్ఞాపకాలను కానుకగా అందిస్తామంటున్నారు 'ప్యాలెస్'ల నిర్వాహకులు. రాజమందిరాలు క్రమంగా పెళ్లి వేదికలుగా మారుతున్నాయి. 'కోట్లుంటే గొప్పేంటట... కోటలో పెళ్లి జరిపిస్తేనే వెరైటీ' అంటూ పలువురు డబ్బున్న మారాజులు తమ పిల్లల్నీ 'ఏక్ దిన్ కా సుల్తాన్'లుగా చూసేందుకు ఇష్టపడుతున్నారు. ప్రతీ యేడాది లక్షల సంఖ్యలో పెళ్లిళ్లు జరగవచ్చుగాక, కానీ రాజుగారి భవనంలో, రాజవైభోగంతో పెళ్లి చేసుకునే జంటలు ఎన్ని ఉంటాయి? పెళ్లివేదికలుగా మారిన ఆ రాజభవనాల స్పెషాలిటీ ఏంటి?

చలో ఫలక్‌నుమా...

చార్మినార్‌కు కూతవేటు దూరంలో ఎత్తయిన కొండపై నిజాం నవాబుల దర్పణానికి ప్రతీకగా మెరిసిపోతుంది ఫలక్‌నుమా ప్యాలెస్. ఒకప్పుడు అది ఆరవ నిజాం నివాసం. 32 ఎకరాల విస్తీర్ణంలో... అద్భుతసౌధాలతో... పచ్చికబయళ్లతో... కళ్లు మిరమిట్లుగొలిపే కళాఖండాలతో ఆద్యంతం ఆకట్టుకుంటుంది. 2000లో నిజాం వారసుడు ప్రిన్స్ ముకరంజా బహదూర్ నుంచి తాజ్‌హోటల్స్ ఈ ప్యాలెస్‌ను 30 ఏళ్లపాటు లీజుకు తీసుకుంది. ప్యాలెస్‌కు ఆధునిక హంగులను చేర్చి 2010 నుంచి పెళ్లి వేడుకలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. అప్పటి నుంచి ఈ మూడేళ్లలో సుమారు 15 పెళ్లిళ్లు ఫలక్‌నుమా ప్యాలెస్‌లో జరిగాయి.

ఈ ప్యాలెస్‌లో పెళ్లి అంటే అది తప్పకుండా మధురానుభూతినే మిగులుస్తుందని ఒప్పుకుంటారెవరైనా. ఎందుకంటే... దక్షిణ భారతదేశంలోనే ఇలాంటి ప్యాలెస్ మరొకటి లేదు.

ఒక రోజుకు కోటి...

ఫలక్‌నుమా అంటే... ఆకాశానికి అద్దం అని అర్థం. ఈ ప్యాలెస్‌లోకి వెళ్తే నిజంగానే ఆకాశంలో విహరిస్తున్న ఫీలింగ్ కలుగుతుంది. ప్రధాన ద్వారం నుంచి ప్యాలెస్‌కు చేరుకోవాలంటే గుర్రపు బగ్గీలో ప్రయాణించాలి. ప్యాకేజీలను బట్టి ప్యాలెస్‌లో ఉన్న వివిధ లాన్‌లలో పెళ్లి ఏర్పాట్లు చేస్తారు. ఇందులో మెయిన్ లాన్ ఒకెత్తయితే... విడిది కేంద్రాలు మరో ఎత్తు. నవాబులు బస చేసిన గదులకే కొద్దిగా మెరుగులు దిద్దారు. ఇవన్నీ లగ్జరీ రూమ్స్, ప్యాలెస్ రూమ్స్, హిస్టారికల్ సూట్స్, రాయల్ సూట్స్, గ్రాండ్ రాయల్ సూట్స్, గ్రాండ్ ప్రెసిడెన్షియల్ సూట్స్ పేరిట ఉన్నాయి. వీటిలో లగ్జరీ రూమ్ 35 వేల రూపాయలుంటే... ప్రెసిడెన్షియల్ సూట్ కావాలంటే ఒకరోజుకు 5 లక్షల రూపాయలు చెల్లించాల్సిందే. ''లగ్జరీ పెళ్లి అనే దానికి అర్థం మారింది. గతంలోకి వెళ్లడం ఎవరికైనా ఓ వింత అనుభూతినే ఇస్తుంది. అలనాటి నవాబులు, రాజులు జరిపినట్టుగానే వైభవంగా పెళ్లి చేసుకోవాలనుకుంటున్న వాళ్లకి ఇలాంటి ప్యాలెస్‌లు లైఫ్‌టైమ్ మెమొరీస్‌ను అందిస్తున్నాయి. ఈ ప్యాలెస్‌లో ఉన్న కాఫీ కప్పుల నుంచి, కుర్చీలదాకా... స్నానాల గది నుంచి డైనింగ్ హాల్ దాకా... ప్రతీదీ విశిష్టతతో కూడుకున్నదే. అలనాటి రాజసాన్ని ఆస్వాదించాలంటే ఆమాత్రం ఖర్చు చేయక తప్పదు'' అన్నారు తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్ సేల్స్ మేనేజర్ అన్మోల్ పంచోళీ. ఆప్షన్స్ ఎంచుకునేవాటిని బట్టి ప్యాకేజీలు ఉంటాయని, అది రెండు రోజులకు కోటి రూపాయలు కావొచ్చు... లేదా ఒకరోజుకు రెండు మూడు కోట్లు కూడా కావొచ్చని ఆయన తెలిపారు.

ఇక ఈ ప్యాలెస్‌లో ఒకేసారి 2 వేల మంది డిన్నర్ చేయొచ్చు. ఇందుకోసం ఒక్కొక్కరికి 7 వేల నుంచి 12 వేల రూపాయలదాకా చెల్లించాల్సి ఉంటుంది. పెళ్లికి సంబంధించిన ఏర్పాట్లన్నీ ఈవెంట్ మేనేజర్స్ చేస్తారు. మాస్క్, బాలీవుడ్, ట్రెడిషనల్, హైదరాబాదీ చౌకీ సెటప్.. ఇలా ఏ థీమ్‌తో ఉండాలనుకుంటే, అలాంటి థీమ్‌తోనే పెళ్లి జరిపిస్తారు. ఉదాహరణకు హైదరాబాదీ చౌకీ అంటే... మంటపం నుంచి డిన్నర్ దాకా ప్రతీది హైదరాబాద్‌ను తలపించేలా ఉంటుంది. సిబ్బంది కూడా అవే గెటప్‌లు వేసుకుంటారు. చివరికి సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా థీమ్ మిస్ కాకుండా జాగ్రత్తలు తీసుకుంటారు.

అదే విధంగా పెళ్లికి ముందు జరిగే మెహందీ, సంగీత్ కార్యక్రమాలకు కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తారు. ప్యాలెస్‌లోని ముఖ్యమైన ప్రదేశాల్లో వధూవరులకు, వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేకంగా ఫోటోసెషన్ నిర్వహిస్తారు. దీంతో అవి శాశ్వత జ్ఞాపకాలుగా మిగిలిపోతాయి.

ఇప్పటిదాకా ఈ ప్యాలెస్‌లో కొద్దిమంది వ్యాపారవేత్తలు, రాజకీయనాయకులు (వీళ్ల పేర్లు చెప్పేందుకు ప్యాలెస్ సిబ్బంది ఇష్టపడలేదు) తమ పిల్లల పెళ్లిళ్లు చేశారు. మనవాళ్లు ఒకరిద్దరు ఉన్నప్పటికీ ఎక్కువ శాతం ఉత్తర భారతదేశానికి చెందినవారే ఫలక్‌నుమా ప్యాలెస్‌ను పెళ్లివేదికగా మార్చుకుంటున్నారు. వీరిలో కొందరు ఎన్నారైలు. కొందరు తమ పెళ్లిరోజును, మరి కొందరు శోభనాన్ని జరుపుకునేందుకు కూడా ఇక్కడికి వస్తారని సిబ్బంది తెలిపారు.



101 డైనింగ్ టేబుల్

హైదరాబాద్‌లోని ఫలక్‌నుమా ప్యాలెస్‌లో పెళ్లి విందు చేయడం ఓ మరుపురాని అనుభూతి. ఎందుకంటే ప్రపంచంలో మరెక్కడా ఇలాంటి డైనింగ్ కనిపించదు. ఇక్కడి 108 అంగుళాల పొడవున్న నిజాం డైనింగ్ టేబుల్‌పై 101 మంది ఒకేసారి భోజనం చేయొచ్చు. దీని మీద పెట్టే పాత్రలన్నీ బంగారం పోతతో, క్రిస్టల్, పింగాణీ మేళవింపుతో ధగధగా మెరుస్తుంటాయి. రోజ్‌వుడ్‌తో తయారైన ఇక్కడి కుర్చీలు రాజదర్పాన్ని ప్రదర్శిస్తాయి. నిజాం కూర్చున్న కుర్చీ స్పెషల్ అట్రాక్షన్. ఖరీదైన షాండ్లియర్స్‌తో, కొవ్వొత్తులతో ఈ ప్రాంతమంతా దేదీప్యమానంగా వెలిగిపోతుంటుంది. ఈ డైనింగ్ టేబుల్ దగ్గర కూర్చొని షడ్రసోపేతమైన రుచులు ఆస్వాదించాలంటే ఒక్కొక్కరికి 12 వేల రూపాయలు చెల్లించాలి. వంద మంది లేకపోతే కనీసం 45 మంది ఉండాలంటున్నారు దీని నిర్వాహకులు. అంటే... తక్కువలో తక్కువగా 5 లక్షల 40 వేల రూపాయలు చెల్లిస్తేగానీ ఈ టేబుల్‌పై విందు చేసేందుకు వీలు కాదన్నమాట.

ఉత్తరాదిలో అధికం

హైదరాబాద్‌లో చౌమహల్లా ప్యాలెస్ ఉన్నప్పటికీ అది కేవలం పెళ్లి అనంతరం జరిగే విందులు వినోదాలకు మాత్రమే పరిమితం. సికింద్రాబాద్‌లోని లీ ప్యాలెస్ కాలక్రమంలో సాదాసీదా ఫంక్షన్‌హాల్‌గా మారింది. ప్రస్తుతం అక్కడ సినిమా షూటింగ్‌లే ఎక్కువగా జరుగుతున్నాయి. అలాగే బెంగళూరు ప్యాలెస్‌లో గతంలో కొన్ని పెళ్లివేడుకలు జరిగినప్పటికీ ప్రస్తుతం ఆధునీకరణ పనులు జరుగుతుండటంతో ఈ ప్యాలెస్ అందుబాటులో లేదు. నిజానికి 'ప్యాలెస్' పెళ్లిళ్లకు ఉత్తరాదిన ఉన్న రాజస్తాన్‌ను కేరాఫ్‌గా చెప్పుకోవచ్చు. జైపూర్, ఉదయ్‌పూర్, జోధ్‌పూర్, జై సల్మేర్, బికనెర్, దేవిఘర్, మాండ్వా, గజ్నేర్, సమోడే, నీమ్రానా వంటి ప్రాంతాల్లో ఉన్న డజనుదాకా రాజప్రాసాదాలన్నీ ప్రస్తుతం పెళ్లిమంటపాలుగా కళకళలాడుతున్నాయి. మహారాజా ఆళ్వార్‌కు సంబంధించిన సరిస్క ప్యాలెస్ (జైపూర్), రాజ్‌పుట్‌లకు చెందిన రాజ్ ప్యాలెస్ (జైపూర్), ఉదయ్‌పూర్‌లోని జగ్ మందిర్, 260 ఏళ్ల క్రితం కట్టిన జై మహల్ ప్యాలెస్ (జైపూర్), ఒకప్పుడు మహారాణా నివాసంగా వెలుగొందిన శివ్‌నివాస్ ప్యాలెస్ (ఉదయ్‌పూర్), జోధ్‌పూర్‌లోని ఉమ్మీద్ భవన్ ప్యాలెస్... ఇవన్నీ సంపన్నుల పెళ్లిళ్లకు వేదికలవుతున్నాయి. ముఖ్యంగా జైపూర్ అనగానే మహారాజుల నిలయంగా చెప్పుకుంటారు. ఎంతోమంది రాజులు అద్భుతమైన రాజప్రాసాదాలను ఈ చుట్టుపక్కల కట్టుకున్నారు. వీటిలో గుజరాతీ, బెంగాలీ, పంజాబీ పెళ్లిళ్లు జరుగుతాయి.

గ్రాండ్ వెల్‌కమ్...

కోట్ల రూపాయలతో జరిగే ఈ ప్యాలెస్ వెడ్డింగ్స్ చూడాలంటే రెండు కళ్లు చాలవు. ప్యాలెస్ ప్రధాన ద్వారం నుంచే గ్రాండ్ వెల్‌కమ్ చెబుతారు. ప్రధాన కోటకు రెండు వందల అడుగుల దూరంలో ఏనుగులు, ఒంటెలు, గుర్రాలతో సైనికులు ఆ రాజవంశానికి సంబంధించిన పతాకాలను చేతబూని కవాతు చేస్తూ అతిథులకు సాదర స్వాగతం పలుకుతారు. కోట దగ్గరికి చేరగానే పైనుంచి పూల వర్షం కురిపిస్తారు. దారంతా అందమైన రంగవల్లికలతో అలంకరిస్తారు.

ఓ వైపు మేళతాళాలు మరోవైపు నగారాలతో రాజుల కాలాన్ని గుర్తు చేస్తారు. అతిథులకు నుదుట బొట్టు పెట్టి, తాజా సువాసనలు వెదజల్లే పూలదండలు వేస్తారు. కోటలోకి ఒక్కో అతిథి ప్రవేశిస్తుంటే వారి ఊరూ పేరూ... వధూవరులతో వారి సంబంధాన్ని అనౌన్స్ చేస్తుంటారు. ఆ తర్వాత సాంప్రదాయ జానపద నృత్యాలతో (గుజరాతీ, బెంగాలీ, పంజాబీ... ఇలా వారి వారి సంప్రదాయాలకు తగ్గట్టుగా) పెళ్లివారిని వేదిక వద్దకు తీసుకెళ్తారు. వధూవరులకు రాజవంశానికి వినియోగించే పెద్ద గొడుగును పడతారు. అనంతరం అందరికీ వెల్‌కమ్ డ్రింక్స్ ఇస్తారు. ఇదంతా... అచ్చంగా రాజకుమారి పెళ్లి జరుగుతున్నట్లుగానే ఉంటుంది. దారి పొడవునా పాములోళ్లు, తోలుబొమ్మలు ఆడించేవాళ్లు, ఇంద్రజాలికులు చేసే విన్యాసాలు అతిథులను మెస్మరైజ్ చేస్తాయి.

వెడ్డింగ్ ప్లానర్లదే హవా

పెళ్లిని జీవితాంతం గుర్తుండిపోయేలా చేయడంలో వెడ్డింగ్ ప్లానర్లే కీలకంగా మారుతున్నారు. ప్యాలెస్‌ను బుక్ చేసినప్పటి నుంచే వీరి హడావిడి మొదలవుతుంది. వధూవరులతో, వారి తల్లిదండ్రులు, బంధు మిత్రులను పలు మార్లు సంప్రదించి వివరాలు, వారి అభిరుచులు సేకరిస్తారు. వెడ్డింగ్ కార్డ్సు నుంచి... దుస్తులు, అలంకరణ, పెళ్లి మండపం డిజైన్, పెళ్లి ఏర్పాట్లు (బ్రాహ్మణులను కూడా ఆయా ప్రాంతాల నుంచి తీసుకొస్తారు) అతిథుల ప్రయాణాలు (విమాన టికెట్లు బుక్ చేయడం, విమానాశ్రయం నుంచి ఖరీదైన కార్లలో వారిని ప్యాలెస్‌కు తీసుకురావడం.. మొదలైనవి) సంగీత్, మెహందీ వంటి పలు కార్యక్రమాలు చేస్తారు. ప్యాకేజీలో భాగంగా దుస్తులను దేశంలోని ప్రముఖ డిజైనర్లయిన మనీష్ మల్హోత్రా, నీతాలుల్లా, రోహిత్‌బల్‌లతో డిజైన్ చేయిస్తారు. ''ప్యాలెస్ వెడ్డింగ్స్ ఫోటోలు, వీడియోలకే 25 నుంచి 50 లక్షల దాకా ఖర్చు అవుతుంది'' అని ప్రముఖ బాలీవుడ్, ఫ్యాషన్ ఫోటోగ్రాఫర్ డబూ రత్నానీ అంటున్నారు. ఈ పెళ్లిళ్ల కోసం వీరిని ప్రత్యేకంగా ఢిల్లీ, ముంబయిల నుంచి విమానాల్లో రప్పిస్తారు. వీరితో పాటు పెళ్లిలో స్పెషల్ అట్రాక్షన్‌గా బాలీవుడ్ నటీనటులు, సెలబ్రిటీలు పాల్గొనేలా చూస్తారు. బడ్జెట్‌ను బట్టి వీలైతే వీరితోనే ఎంటర్‌టైన్‌మెంట్ కార్యక్రమాలు కూడా ఏర్పాటుచేస్తారు. ప్యాకేజీలో అతిథులకు సైట్ సీయింగ్, బహుమతుల వంటి ఆసక్తికర అంశాలు చాలానే ఉంటాయి.

తక్కువమంది అతిథుల సమక్షంలో గ్రాండ్‌గా పెళ్లి వేడుకలు జరుపుకునే వారి కోసం కూడా ఆయా ప్యాలెస్‌లలో ప్రత్యేకంగా ప్యాకేజీలున్నాయి. ఉదాహరణకు ఉదయ్‌పూర్ జగ్‌మందిర్ ప్యాలెస్‌లో వధూవరులతో పాటు 10 మంది అతిథులు మాత్రమే పాల్గొనాలనుకుంటే రెండు రోజులకు 5 లక్షల 50 వేలు చెల్లించాలి. వధూవరులతో 50 మంది అతిథులు పాల్గొంటే 9 లక్షల 25 వేల రూపాయలు చార్జ్ చేస్తారు. భోజనం, ఇతర ఖర్చులు అదనం. అయితే ఇలాంటి ప్యాకేజీలు కొన్ని చిన్న చిన్న ప్యాలెస్‌లలో మాత్రమే లభ్యమవుతాయి. ప్యాలెస్‌లను ఆన్‌లైన్‌లో వెబ్‌సైట్‌ల ద్వారా కూడా బుక్ చేసుకునే వీలుంది.

ఎన్నారైల మోజు...

ప్యాలెస్ వెడ్డింగ్స్ పట్ల మోజు ఎన్నారైలకు, విదేశీయులకే ఉంటోంది. ఒకప్పుడు ఓ వెలుగు వెలిగిన రాజుల గురించి తెలుసుకుని, వారి ప్యాలెస్‌లో తాము కూడా దర్జా ఒలకబోయాలనే కోరిక చాలామందిలో కలుగుతోంది. కృత్రిమంగా వేసిన సెట్టింగ్స్‌లో పెళ్లి చేసుకోవడం రొటీన్‌గా భావిస్తున్నారు. తమ హోదా ప్రదర్శించాలంటే ప్యాలెస్ వెడ్డింగ్సే సరైనవని వారంటున్నారు. ''నేను ఇటీవల నా కూతురు పెళ్లి రాజస్థాన్‌లో 260 ఏళ్ల క్రితం కట్టిన జైమహల్ ప్యాలెస్‌లో అంగరంగ వైభవంగా చేశాను. ఆ జ్ఞాపకాలను ఫోటోల్లో, వీడియోల్లో చూస్తుంటే నాకు నేనే ఒక మహారాజులా ఫీలవుతుంటాను. నా కూతురిని రాకుమారిని చేసి ఆమెకు జీవితాంతం గుర్తుండిపోయే బహుమతి ఇచ్చాననిపిస్తుంది. అప్పటినుంచి మా బంధువులు నన్ను మహారాజ్ అని సరదాగా సంబోధిస్తుంటారు'' అని ఢిల్లీకి చెందిన ఎన్నారై మనీష్ అగర్వాల్ తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. వెడ్డింగ్ ప్లానర్స్, ప్యాలెస్ నిర్వాహకులు కూడా ఇలాంటివారినే టార్గెట్‌గా చేసుకుని, తమ ప్యాలెస్ గొప్పతనాన్ని, ప్రత్యేకతలను ఫోటోలు, షోరీల్స్ రూపంలో రూపొందించి ప్రచారం చేస్తున్నారు.

పెళ్లిళ్ల కోసం భారీగా ఖర్చుచేయడం ఈ రోజుల్లో సాధారణ విషయంగా మారింది. సంపన్నవర్గాలైతే వెరైటీ కోసం ప్రయత్నిస్తున్నాయి. స్టార్ హోటల్ వెడ్డింగ్స్, థీమ్ వెడ్డింగ్స్, బీచ్ వెడ్డింగ్స్ వారికి రాను రాను బోర్ కొడుతున్నాయి. అందుకే సాధారణ సంపన్న వర్గం కంటే ఇంకో మెట్టుపైన ఉండడానికి కొందరు 'ప్యాలెస్ వెడ్డింగ్స్' వైపు మొగ్గుచూపుతున్నారు. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులతో కలిసి ఒక్క రోజైనా సరే రాజకుటుంబీకుల్లా కనిపించి తమ చిరకాల స్వప్నాన్ని మనసారా అనుభవించాలని కోరుకుంటున్నారు. తమ దర్పాన్ని ప్రదర్శించేందుకు చక్కని వేదికలుగా వీటిని ఎంచుకుంటున్నారు. పుస్తకాల్లో చదువుకున్న రాజమందిరాల్లోకి స్వయంగా వెళ్లి... అక్కడే పెళ్లి కూడా చేసుకుంటే... ఆ మహాద్భాగ్యం ముందు ఎన్ని కోట్లయినా దిగదుడుపే అంటున్నారు సంపన్నులు. వారి కోరికలే పురాతన ప్యాలెస్‌లను కళకళలాడిస్తున్నాయి.

● చల్లా శ్రీనివాస్

ఫలక్‌నుమా లాన్‌లో పెళ్లి ఏర్పాట్లు

మెహిందీ వేడుకకు సిద్ధం..

రాచమర్యాదలతో ఆహ్వానం...

జైపూర్ సిటీ ప్యాలెస్‌లో ఓ పెళ్లి వేడుక

కొన్ని ప్యాలెస్‌లు.. వాటి ప్రత్యేకతలు...

జగ్ మందిర్ ప్యాలెస్ (ఉదయ్‌పూర్): పిచోలా సరస్సు మధ్య ఉన్న ద్వీపంలో 17వ శతాబ్దంలో నిర్మించిన సుందర కట్టడం ఇది. ఈ ప్యాలెస్‌కు పడవల్లో వెళ్లాల్సిందే. ఇక్కడ పాలరాతితో చెక్కిన ఎనిమిది నిలువెత్తు ఏనుగు విగ్రహాలను చూడటం గొప్ప అనుభూతి.

సరిస్కా ప్యాలెస్ (రాజస్తాన్): 19వ శతాబ్దంలో మహారాజా సవాయ్ జై సింగ్ క్రూరమృగాలను వేటాడేటప్పుడు విడిది కోసం ఈ ప్యాలెస్‌ను కట్టించారు. అప్పట్లో ఈ ప్రాంతంలో పులులు, చిరుత పులులు ఎక్కువగా సంచరించేవట. మహారాజు, ఆయన అతిథులు ఈ ప్యాలెస్‌లోని బాల్కనీలో కూర్చుని వాటిని తుపాకీతో గురిచూసి కాల్చేవారట. జైపూర్‌కు 107 కిలోమీటర్ల దూరంలో ఉంది ఇది.

రాజ్ ప్యాలెస్ (జైపూర్): జైపూర్‌లోని అతి పురాతనమైన ప్యాలెస్. 1995లో రాజకుటుంబానికి చెందిన జయేంద్ర కుమారి జీ ఈ ప్యాలెస్‌ను హోటల్‌గా మార్చే ఆలోచన చేశారు. 40 లగ్జరీ రూములున్న ఈ ప్యాలెస్‌లోని కళ్లు మిరమిట్లు గొలిపే కళాఖండాలు ఇప్పటికీ అతిథులను విశేషంగా ఆకర్షిస్తాయి. అందుకే వరల్డ్ హెరిటేజ్ అవార్డును సొంతం చేసుకుంది.

శివ్ నివాస్ ప్యాలెస్ (ఉదయ్‌పూర్): ఒకప్పుడు మహారాణా ఫతే సింగ్ నివాసమిది. కాలక్రమంలో దీని నిర్వహణ ఖర్చును భరించలేని మహారాణా వంశీయులు 1982లో హోటల్‌గా మార్చారు. క్వీన్ ఎలిజబెత్ 2, నేపాల్ రాజు వంటి ఎంతోమంది ప్రముఖులు ఈ ప్యాలెస్‌లో బసచేశారు.

ఉమ్మీద్ భవన్ ప్యాలెస్ (జోధ్‌పూర్): మహారాజా ఉమ్మీద్ సింగ్ 1928లో నిర్మించిన ఈ ప్యాలెస్ ప్రస్తుతం తాజ్‌హోటల్స్ ఆధ్వర్యంలో నడుస్తోంది. శాండ్‌స్టోన్‌తో కట్టిన ఈ కోట 26 ఎకరాల్లో విస్తరించి ఉంది.

ఫలక్‌నుమా ప్యాలెస్ (హైదరాబాద్): 1884లో సర్ వికార్ ఉల్ ఉమ్రా బహదూర్ దీని నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. పూర్తి కావడానికి 9 ఏళ్లు పట్టింది. ఈ ప్యాలెస్‌ను 93,971 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఇటాలియన్ మార్బుల్‌తో తీర్చిదిద్దారు. 2010 నుంచి పెళ్లిళ్లకు అందుబాటులోకి వచ్చింది.

బిట్ బ్యాంక్

పక్షులు విశ్రాంతి తీసుకునేటప్పుడు గుండె నాలుగొందలసార్లు మాత్రమే కొట్టుకుంటుందట. అదే ఎగిరేటప్పుడయితే వాటి గుండె నిమిషానికి వెయ్యిసార్లు కొట్టుకుంటుందట!

★ ప్రపంచంలో అత్యంత పెద్ద పుస్తకం ఏమిటో తెలుసా! 'ది క్లెంకె (Klencke) అట్లాస్'. ఇది 1.75 మీటర్ల పొడవుతో, 1.9 మీటర్ల వెడల్పుతో ఉంటుంది.

ఉల్లిపాయలు తరిగేటప్పుడు చూయింగ్ గమ్ నమిలితే కంటి వెంట నీరు రాదు.

★ మీ కుడివైపు ఊపిరితిత్తికంటే ఎడమవైపు ఊపిరితిత్తి చిన్నదిగా ఉంటుంది. ఎందుకంటే అక్కడ గుండెకు కూడా చోటుండాలిగా అందుకోసమన్నమాట!

నవ్వు ఒత్తిడి హార్మోన్ల మోతాదును తగ్గించి, వ్యాధినిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తుంది. ఆరేళ్ళ పిల్లలు రోజుకు 300 సార్లు నవ్విస్తే, పెద్ద వాళ్ళు రోజుకి 15 నుంచి 100 సార్లు మాత్రమే నవ్వుతారట. ఎంత ఎక్కువ నవ్విస్తే అంత ఆరోగ్యం.

★ మనిషి ఎన్నో రకాలుగా ఆత్మహత్య చేసుకోగలడు కాని తన చేతులతో పీక పిసుక్కుని మాత్రం చనిపోలేడట.

ఫుట్‌బాల్ ఆటగాళ్ళలో ఎక్కువ మంది ఒక గేమ్‌లో ఏడు మైళ్ళ దూరం పరిగెడతారు.

నో కాంప్రమైజ్!

'వెండితెర బంగారం-14'లో షావుకారు జానకి పాత ఫోటో చూడగానే 'భలే..భలే' అనిపించింది. రేర్ స్టిల్ అది. మనకున్న నటీమణులలో జానకి వ్యక్తిత్వం అరుదైనది. ఆమెలో ఆత్మవిశ్వాసం తొణికిసలాడుతుంటుంది. 'నేను ఈ రంగాన్ని నమ్ముకుని వచ్చాను. నన్ను ఇది మోసం చేయలేదు. ఆదుకుంది, ఆశ్రయం ఇచ్చింది, అనునయించింది. బయటివాళ్లు అనుకునేటంత అశ్లీలం గాని, అవినీతి గాని, అగౌరవం కాని నాకు ఈ రంగంలో కనిపించలేదు. ఇది ఒక పవిత్రమైన కళాక్షేత్రంగానే సాక్షాత్కరించింది' అని చెబుతారు జానకి. సినిమాల్లో పాత్రల ఎంపికలో ఎలా కాంప్రమైజ్ కాలేదో, అలాగే ఫ్యామిలీ లైఫ్‌లో కూడా ఆమె కాంప్రమైజ్ కాలేదు. శంకరమంచి శ్రీనివాసరావు గారు ఆ కాలంలో రేడియో ఇంజనీరుగా పనిచేసారు, రెవె న్యూశాఖలో కాదు.

– సి.హెచ్.ఏ.ఆర్.కృష్ణ, తిరుపతి

★★★

షావుకారు జానకి గారి అరుదైన ఫోటో మమ్మల్నెంతగానో ఆకట్టుకుంది. ఆమె నిజజీవితానికి సంబంధించిన విషయాలు చక్కగా తెలియపరిచారు. అయితే జానకి సినిమాల ప్రస్తావన చాలా తక్కువగా ఉంది. నటి కృష్ణకుమారి స్వయానా జానకి గారికి చెల్లెలు అన్న మాట తెలుపక పోవటం కొంత నిరాశను కలిగించింది.

– బొమ్మ కళాపతి, వరంగల్

గుండె దడ

ఈ వారం కవర్‌స్టోరీ 'కంప్యూటర్ క్రైమ్స్ క్లిక్ చేస్తే కల్లాస్' చాలా బాగుంది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం మనకెన్నో సౌకర్యాలు తీసుకొచ్చింది. అదే పరిజ్ఞానం మనకు చేటు కూడా కలిగిస్తోంది. ముఖ్యంగా ఆన్‌లైన్ షాపింగ్, క్రెడిట్ కార్డుల విషయంలో ఏమరుపాటుతో ఉన్నామంటే జేబులు, పర్సులు గుల్లే. సైబర్ నేరాలు ఎన్ని రకాలుగా ఉంటాయో, ఇంటర్నెట్ ఉపయోగించేటప్పుడు ఎలాంటి మెలకువలు పాటించాలో తెలియజేసినందుకు వ్యాసకర్తకు ధన్యవాదాలు.

– ఎస్.ఎస్.యడ్ల, తిరుపతి

★★★

కత్తులు కటార్లు లేకుండానే, ఒక మౌస్ క్లిక్‌తో సర్వం దోచేసే సైబర్ క్రైం గురించి ఎంత చెప్పుకున్నా గుండె దడే. అలాంటి నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలనే చైతన్యం ఈ వ్యాసం ద్వారా మాకు కలిగింది.

– ఎం. హరికృష్ణ, ఇ మెయిల్ జయరాజ్, ఒంగోలు

శీర్షికలు బాగున్నాయి

'వెండితెర బంగారం-14' ద్వారా షావుకారు జానకి గురించిన ఆసక్తికరమైన విషయాలు తెలుసుకున్నాము. 'వారఫలం' బ్లాగోతం బాగుంది. కామెడి కథలను ప్రచురించగలరని మనవి.

– నిమ్మగడ్డ కృష్ణ, బెంగళూరు

★★★

ప్రతివారం 'కొత్త పుస్తకాలు' శీర్షికన అందిస్తున్న సమీక్షలు బాగుంటున్నాయి. 'కేరింత' పిల్లలకెంతో విజ్ఞానదాయకంగా ఉంది. దొండకు ఉన్న వైద్యపరమైన ప్రాముఖ్యత ఎంతటిదో తెలుసుకున్నాము.

– ఎస్ సురేందర్ రావు, కరీంనగర్

ఏమి బ్లాగండీ!

'వార ఫలం' బ్లాగోతంలో ఎన్నో సన్నివేశాలు చదివి నవ్వాగలేదు. తెలిసిన వారందరికీ చెప్పాను. మీకు కూడా ఒక సన్నివేశమైనా అలాగే అందివ్వకపోతే నాకు నిద్రపట్టేటట్టు లేదు.

–కోపంగా పరుగు పరుగున వచ్చాడు పోలీసు. ''ఏంటి బాబు..ఏంటి కంగారేంటి? ఆగాలి. ఇక్కడ మేం ఏమన్నా ఖాళీగా ఉన్నామా ..హీరో వెంకటేష్‌లా పళ్లు కొరుకుతూ చేయి ఊపుతున్నావేంటి..?'' అన్నాడు.

వెంకటేష్‌తో పోల్చినందుకు ఒక్కసారిగా క్రేన్ పైన కూర్చుని చెట్టు ఎక్కినట్టు చూపించే షాట్ ఒకటి ఊహించుకుని..మళ్లీ సడన్‌గా క్రేన్ కిందకు దిగగా మామూలు మనిషయ్యి...

– కృష్ణబాబు, మచిలీపట్నం

కొత్త నిర్వచనం

'ఆ కనులతో కనులు కలిపాను.. ' కథ ద్వారా సామాన్య మంచి సందేశం ఇచ్చారు. నిజమే. 'ప్రేమ దాడి చేయదు. హత్య చేయదు. తనను తాను చంపుకోదు.' 'ఒక మనిషిని తెచ్చి మన ఇంట్లో మన పడకగదిలో పెట్టుకుని సంభోగించి పిల్లల్ని కనడాన్ని మీరు ప్రేమ అంటున్నారు. అది ప్రేమ కాదు. వట్టి కామప్ర కోపం' అని రాయడం ద్వారా ప్రేమకు కొత్త నిర్వచనం ఇచ్చారు. అది ఆలోచింపజేసింది.

– సౌమ్య, నల్లగొండ

'ఆదివారం అనుబంధం'పై మీ అభిప్రాయాలను శుక్రవారంలోగా అందేలా పంపగలరు. ఆలస్యంగా అందిన ఉత్తరాలు ప్రచురించడం సాధ్యపడదని మనవి. sunday.aj@gmail.comకి మీ ఉత్తరాల్ని మెయిల్ చేయవచ్చు.

వంటసాల

మొక్కజొన్న కూనల రుచి

చిల్లీ బేబీకార్న్

కావలసిన పదార్థాలు: బేబీ కార్న్ – పావు కేజీ, (చిన్న) ఉల్లిపాయలు – 2, ఉల్లికాడ తరుగు (తెల్లవి) – 6 టేబుల్ స్పూన్లు, (పచ్చవి) – 4 టేబుల్ స్పూన్లు, అల్లం, వెల్లుల్లి తరుగు – 1 టేబుల్ స్పూను చొప్పున, సోయా సాస్, వెనిగర్ – 2 టీ స్పూన్ల చొప్పున, కార్న్ ఫ్లోర్ – 2 టేబుల్ స్పూన్లు, బ్రౌన్ షుగర్ – అర టేబుల్ స్పూను, క్యాప్సికం – 1, టమోటా సాస్ – ఒకటిన్నర టేబుల్ స్పూను, పచ్చిమిర్చి పేస్టు – 1 టీ స్పూను, ఉప్పు – రుచికి తగినంత, నూనె –2 టేబుల్ స్పూన్లు, మిరియాలపొడి – చిటికెడు, అల్లం వెల్లుల్లి పేస్టు – పావు టీ స్పూను.

తయారుచేసే విధానం: బేబీకార్న్‌ను అంగుళం ముక్కలుగా కట్ చేసుకోవాలి. చిటికెడు ఉప్పు, మిరియాలపొడి, అల్లం వెల్లుల్లి పేస్టు, కరిగించిన 1 టేబుల్ స్పూను కార్న్‌ఫ్లోర్‌లను బేబీ కార్న్‌కు పట్టించి పది నిమిషాలు పక్కనుంచాలి. తర్వాత పాన్‌లో 2 టేబుల్ స్పూన్ల నూనె వేసి అందులో వీటిని వేసి అన్నివైపులా వేగించి, తీసి పక్కనుంచాలి. అదే పాన్‌లో అల్లం, వెల్లుల్లి తరుగు పెద్ద మంట మీద అర నిమిషం వేగించాలి. తర్వాత ఉల్లి కాడల తరుగు, క్యాప్సికం ముక్కలు వేగించాలి. అవి వేగాక పచ్చిమిర్చి పేస్టు, టమోటా, సోయా సాస్‌లు, వెనిగర్, పంచదారలతో పాటు వేగించిన బేబీకార్న్ కలిపి పెద్దమంటపై ఒక నిమిషం వేగించి, పావుకప్పు నీరు పోయాలి. నిమిషం తర్వాత మిగతా కార్న్‌ఫ్లోర్ వేసి చిక్కబడ్డాక ఉల్లికాడలు (పచ్చవి) చల్లి దించేయాలి. స్నాక్స్‌గా గాని, వెజ్‌బిర్యానిలో సైడ్ డిష్‌గా గాని బాగుంటాయి.

మసాలా గ్రేవీ

కావలసిన పదార్థాలు: బేబీ కార్న్ ముక్కలు – 1 కప్పు, ఉల్లి తరుగు – అరకప్పు, క్యారెట్, పచ్చిబఠాణి, క్యారెట్ తరుగు – పావు కప్పు చొప్పున, పచ్చిమిర్చి – 1, నూనె – 2 టేబుల్ స్పూన్లు, అల్లం వెల్లుల్లి పేస్టు – 1 టీ స్పూను, టమోటా తరుగు – ముప్పావు కప్పు, ఉప్పు, కారం – రుచికి తగినంత, గరం మసాల పొడి – ఒకటిన్నర టీ స్పూను, పసుపు – చిటికెడు, కొబ్బరి పాలు – పావు కప్పు, బిర్యాని ఆకు – 1, లవంగాలు – 6, దాల్చిన చెక్క – అంగుళం ముక్క, షాజీరా – పావు టీ స్పూను, మిరియాలు – 5.

తయారుచేసే విధానం: నూనెలో బేబీ కార్న్ ముక్కల్ని పెద్దమంటపై మాడకుండా వేగించి పక్కనుంచాలి. అదే పాన్‌లో కూరగాయల తరుగు వేగించి తీసేయాలి. మరి కొద్ది నూనె వేసి మసాల దినుసులు, అల్లం వెల్లుల్లి పేస్టు, టమోటా తరుగు, ఉప్పు, కారం, గరం మసాల పొడి ఒకటి తర్వాత ఒకటి వేగించి, నిమిషం తర్వాత కొబ్బరి పాలతో పాటు మరికొద్ది నీరు పోసి మరిగించాలి. ఇప్పుడు వేగించిన బేబీకార్న్ కలిపి మూతపెట్టి 3 నిమిషాల తర్వాత దించేయాలి. పరాటాలతో చాలా రుచిగా ఉండే మసాల కూర ఇది.

బేబీకార్న్ సూప్

కావలసిన పదార్థాలు: బేబీకార్న్ – 6, బీన్స్, క్యారెట్, పచ్చిబఠాణి, క్యాబేజీ, క్యాలీఫ్లవర్, ఉల్లి తరుగు – పావు కప్పు చొప్పున, చీజ్ క్యూబ్స్ – 2, వెల్లుల్లి, కొత్తిమీర తరుగు, నూనె – 1 టేబుల్ స్పూను చొప్పున, పంచదార – 1 టీ స్పూను, మిరియాలపొడి, ఉప్పు – రుచికి తగినంత, నీరు – 100 మి.లీ.

తయారుచేసే విధానం: బేబీకార్న్ తో పాటు ఉల్లి, వెల్లుల్లిని కుక్కర్లో, పచ్చిబఠాణిని విడిగాను ఉడికించాలి. నూనెలో కూరగాయల తరుగు వేగించి, ఉడికించిన బఠాణి, బేబీ కార్న్ ముక్కలు (ఉడికించిన నీళ్లతో పాటు) వేసి, మరిగించాలి. ఉప్పు, మిరియాలపొడి, పంచదార కలపాలి. నిమిషం తర్వాత చీజ్ క్యూబ్స్ కలిపి మంట తీసేయాలి. కొత్తిమీరతో అలంకరించి తాగాలి.

మన్నించుమా ప్రియా... మన్నించుమా...

మంజుల కేవలం అందానికి ప్రతి రూపం మాత్రమే కాదు. ఆ అందం మాటున బొమ్మ వెనక బొరుసులా మంచి నటి కూడా ఉంది. అందం, అభినయం మిళితమయ్యాయిగనకే ఆమె దశాబ్ది కాలం చిత్రసీమను ఏలగలిగింది. 'మాయదారి మల్లిగాడు'లో అల్లరి పిల్లగా, 'అల్లూరి సీతారామరాజు'లో 'అమాయక కోయపిల్ల'గా, 'మంచి మనుషులు'లో ప్రియురాలిగా, 'మగాడు', 'దొరబాబు'ల్లో మోడ్రన్ లేడీగా, 'చంటి'లో అమ్మతనం చూపిన వదినగా ... భిన్న భూమికల్లో తన నటనా కౌశలం చూపించిన నటి మంజుల.

గతవారం అందించిన ఆమె జ్ఞాపకాలకు కొనసాగింపుగా ఎన్.టి.ఆర్, కృష్ణ, శోభన్‌బాబు వంటి అగ్రహీరోలతో ఆమెకు గల అనుబంధాన్ని, విజయకుమార్‌తో ఆమె పెళ్లి సంగతులను ఈ వారం అందిస్తున్నాం. చదవండి.

ఎన్.టి.ఆర్.గారితో కలిసి నటించడం ఓ దివ్యానుభవం. ఆయనతో నేను మొట్టమొదట 'వాడే వీడు' (1973) చిత్రంలో నటించాను. ఈ చిత్ర దర్శకుడు యోగానంద్. ఏ.ఎన్.ఆర్, ఎన్.టి.ఆర్. ఇద్దరు మహానటులతో నా మొదటి సినిమాలకు యోగానంద్‌గారే దర్శకులు కావడం యాదృచ్ఛికం. ఆ తర్వాత ఎన్.టి.ఆర్.గారితో పల్లెటూరి చిన్నోడు (1974), మనుషులంతా ఒక్కటే (1976), మగాడు, మా ఇద్దరి కథ (1977) చిత్రాల్లో కథానాయికగా నటించాను.

'మనుషులంతా ఒక్కటే' చిత్రంలో జమునగారికి కోడలిగా నటించడం ఎంతో సంతృప్తినిచ్చింది. అదే సినిమా కోసం ''నిన్నే పెళ్లాడుతా'' అనే పల్లవితో ఎన్.టి.ఆర్.గారి సినిమా పేర్లన్నీ కలిసి వచ్చేటట్లు రాశారు దాసరిగారు. ఆయన రాసిన మొదటి పాట అది. నా డాన్సులంటే ఆయనకు ఎంతో ఇష్టం. నా డాన్స్ కోసమని అప్పటికప్పుడు సృష్టించిన పాట అది. ఇప్పటికీ ఆ పాట గురించి ప్రత్యేకంగా చెప్పుకుంటారు.

మర్యాద ఇచ్చిపుచ్చుకోవడంలో రామారావుగారి తర్వాతే ఎవరైనా. సెట్లో నేను సరదాగా అల్లరి చేస్తుంటే ''ఏం గురువుగారూ, మా ఏకాగ్రతకు భంగం కలుగుతోంది'' అని గంభీరంగా మందలించేవారు. నన్ను హీరోయిన్‌లా గాక, మగరాయుడిలా ట్రీట్ చేసేవారు. హిందీ 'దీవార్' ఆధారంగా నిర్మించిన 'మగాడు' షూటింగ్ సందర్భంగా ఒక సన్నివేశంలో నేను సిగరెట్ కాల్చాల్సి వచ్చింది. రిహార్సల్స్‌లో రామారావుగారు సిగరెట్ ముట్టించి పొగ వదులుతుంటే నేను వట్టి పొగ వదలడం ప్రారంభించాను. అది చూసి 'ఏమిటి మంజుల గారూ ! రిహార్సల్స్‌లోనే మీరు పొగ పట్టి పట్టి వదులుతున్నారు?'' అన్నారాయన. ''అందరూ సిగరెట్లు కాలుస్తున్నారు కదా. అందులో ఉన్న 'థ్రిల్ ఏమిటో తెలుసుకోవాలని' అన్నాను. ఆయన నవ్వేశారు.

ఆమె కోసమే 'కోయపిల్ల' వేషం

ఎం.జి.ఆర్. గారితో పదేళ్ల సినిమా కంట్రాక్ట్ అయిపోయాక నేను నటించిన మొదటి చిత్రం 'మాయదారి మల్లిగాడు' (1973). హీరోయిన్‌గా నటించిన నా మొదటిచిత్రం కూడా అదే. ఆదుర్తి సుబ్బారావు గారి వంటి క్లాస్ దర్శకుడి చేతిలో నా కెరీర్ ప్రారంభం కావడం నా అదృష్టం. ఈ సినిమా పెద్ద మ్యూజికల్ హిట్టు. ఈ సినిమా విజయంతో పదేళ్లపాటు తృప్తిగా భోజనం చేయడానికి కూడా టైం లేనంత బిజీ అయిపోయాను. కృష్ణగారితో ఆ తర్వాత రక్తసంబంధం, దేవుడులాంటి మనిషి (1975), భలే దొంగలు (1976), మనుషులు చేసిన దొంగలు (1977) చిత్రాలు చేశాను.

విజయనిర్మలగారికి నేనంటే చాలా ఇష్టం. ఆమెతో స్నేహం నిన్న, మొన్నటిది కాదు. పుష్పాంజలి డాన్సు ట్రూపులో రాజసులోచన గోపికగా వేస్తే, నేనూ, విజయనిర్మల, విజయలలిత, కుట్టి పద్మిని, కాంచన కృష్ణుడి వేషం వేసేవాళ్లం. ఆ గొల్లకలాపం నృత్యనాటిక మాకు ఎంతో పేరు తెచ్చిపెట్టింది. ముఖ్యంగా 'అల్లూరి సీతారామరాజు' (1974) చిత్రంలో కోయపిల్ల పాత్రని ఆమె కోసమే చేశాను. మొదట్లో ఆ క్యారెక్టరు చేయాలని లేక పోయినా, ఆ భారీ చిత్రంలో ఇండస్ట్రీలో ఉన్న తారలందరూ ఏదో ఒక పాత్రకు బుక్ అయిపోయారు. అసలు ఆ సంవత్సరం ఏ తారా ఇతర సినిమాకు కాల్షీట్లు ఇవ్వలేని పరిస్థితి. అప్పుడు రత్తి పాత్ర నువ్వే చెయ్యాలని విజయనిర్మల గట్టిగా పట్టుబట్టడంతో చేశాను. హైద్రాబాద్ వెళ్లే కృష్ణ దంపతులను, మా శ్రేయోభిలాషి నాటి హీరో మురళీమోహన్‌నూ పలుకరించకుండా రాను. ఎప్పుడు హైదరాబాద్ వెళ్లినా మురళీమోహన్‌గారి స్వగృహమే మా విడిది.

డబ్బింగ్ చెప్పించేవారు

అన్నట్టు రాజసులోచన సిఫారసుతోనే 'మహాకవి క్షేత్రయ'లో మంచి పాత్ర లభించింది. ఆదినారాయణరావు, ఆరుద్రగార్లు ఆ పాత్రకు సంబంధించి చక్కటి తర్ఫీదు ఇచ్చారు నాకు. భావప్రకటన అనేది నటీనటులకు ఎంత ముఖ్యమో ఆరుద్రగారు ఒక పాఠంలా చెప్పేవారు.

ఏ.ఎన్.ఆర్, కృష్ణ వీళ్లిద్దరూ నాకు చాలా కంఫర్టబుల్ హీరోస్. ఎందుకంటే కొంత మంది నటులు సరసన ఎంత గొప్పగా నటించినా నటిగా పేరు వచ్చేది కాదు. కేవలం గ్లామర్‌కే పరిమితమైపోయేవాళ్లం. రచయితలు కూడా హీరోలను దృష్టిలో పెట్టుకునే సంభాషణలు రాసేవారు. నిర్మాతలూ దాన్నే ప్రోత్సహించేవారు. సరే, అది వర్తక లక్షణం. కానీ ఈ ఇద్దరు కథానాయకులు అలా కాదు, కథాప్రాధాన్యతను గుర్తించేవారు.

నాకు మొదట్లో డబ్బింగ్ వాయిసే పెట్టారు. రమోలా, 'భీష్మ' సుజాతగార్లు నాకు రెగ్యులర్‌గా డబ్బింగ్ చెప్పేవారు (సుజాతగారూ, నేనూ 'నా పేరే భగవాన్' (1976)లో అత్తా కోడళ్లుగా నటించాం). ఎస్.పి. వెంకన్నబాబు నిర్మించిన ఓ చిత్రంలో ఆమె వాయిస్ నాకు పెద్ద ఎసెట్ అని సెట్లో చెప్పుకునేవారు. కొన్నేళ్ల తర్వాత నేనే డబ్బింగ్ చెప్పుకోవడం మొదలు పెట్టాను.

స్కేటింగ్ అంటే భయపడేవారు

ఇక శోభన్‌బాబుగారితో నాకు ఎన్నో జ్ఞాపకాలున్నాయి. వారితో మొదటిసారి జగపతి పిక్చర్స్ 'మంచిమనుషులు' (1974)లో హీరోయిన్‌గా నటించాను. 'మంచిమనుషులు' చిత్రం నిర్మాణ దశలో 'స్కేటింగ్' ప్రాక్టీసు కోసం నాలుగు వీధుల ఆవలనున్న పెద్ద నాటక వేదికకి రోజూ వెళ్లేవాళ్లం. ఆ సందర్భంలోనే 'జగపతి' రాజేంద్రప్రసాద్‌గారు శోభన్‌బాబుగారిని తొలిసారి నాకు పరిచయం చేశారు. స్కేటింగ్ ఆయనకి కొత్త. ఆయన చాలా ఇబ్బంది పడటం నేను గమనించేదాన్ని. ఒక్కోసారి ఆయన పడబోతుంటే చొరవ తీసుకుని చేయి అందించేదాన్ని. నాతో పాటు ఒక చేత్తో ఆయన్ని పట్టుకుని పరుగెత్తేదాన్ని. మెల్లగా ఆయనకు చక్రాల భయం పోయింది.

ఆ తర్వాత 'అందరూ మంచివారే' (1975), 'జేబు దొంగ', 'గుణవంతుడు' (1975), 'ఇద్దరూ ఇద్దరే', 'మొనగాడు', 'పిచ్చిమారాజు' (1976), 'గడుసు పిల్లోడు' (1977) చిత్రాలు చేశాను. ఆ సినిమాలన్నీ మ్యూజికల్ హిట్స్. ఆ పాటల పల్లవులు నేటికీ హమ్ చేసుకునే ప్రేక్షకులు ఎందరో. శోభన్‌గారితో నేను సెట్టు మీద చాలా స్నేహంగా ఉండేదాన్ని. విరామ సమయంలో ఒకరి కష్టసుఖాలు ఒకరం మాట్లాడుకునే వాళ్లం. 'అందరూ మంచివారే' తెలుగు, తమిళ, హిందీ భాషల్లో నిర్మించారు. తమిళంలో ముత్తురామన్, హిందీలో రాకేశ్ పాండే కథానాయకులు. ముగ్గురికీ నేనే కథానాయకిని. షూటింగ్ అయ్యాక ఎవరికి వారు ఏ పేకాటో ఆడుకుంటుంటే, నేను, శోభన్‌గారు భోజనం కూడా మరిచిపోయి ఎంతసేపైనా కబుర్లు చెప్పుకునేవాళ్లం. ఒకసారి వాసన్‌గారి అబ్బాయి బాలు మా దగ్గరకి వచ్చి ''మీ ఇద్దరూ ప్రేమించుకుంటున్నారా? మీ గురించి అంతా ఏవేవో అనుకుంటున్నారు'' అన్నాడు. శోభన్‌బాబుగారు నవ్వేసి ''మేం మంచి స్నేహితులం. కలుసుకున్నప్పుడు రకరకాల అంశాల గురించి చర్చించుకుంటాం'' అని బదులిచ్చారు. బయట గాసిప్స్ ఎన్ని వచ్చినా దేవికగారు చెప్పిన 'ఓర్పు' నా ఆయుధంగా పనిచేసేది.

'మరపురాని మనిషి'లో...

నేను విజయకుమార్‌ను వివాహం చేసుకోబోతున్న విషయాన్ని మొట్టమొదట చెప్పింది శోభన్‌బాబుగారికే. నాకు చాక్లెట్లు, ఐస్‌క్రీమ్‌లు అంటే చాలా ఇష్టమని తెలుసు కనక తన మిత్రుడు ఏచూరి చలపతిరావును పురమాయించి బాక్సులు బాక్సులు తెప్పించేవారు. అదంతా ఒక స్వర్ణయుగం.

ఎం.జి.ఆర్.గారు మా పెళ్లి పెద్ద

నా జీవిత కథానాయకుడు విజయకుమార్‌తో 'ఉన్నదమ్ మయంగిక్కిరేన్' అనే తమిళ చిత్రంలో తొలిసారి నటించాను. అప్పటికే ఆయన వివాహితుడు. పిల్లలు కూడా ఉన్నారు. కానీ ఏదో బంధం .. పెళ్లిళ్లు మన చేతిలో ఉండవు కదా. ప్రేమించుకున్నాం. పెద్దల అంగీకారంతో 1977లో వివాహం చేసుకున్నాం. ఎం.జి.ఆర్.గారు పెళ్లి పెద్ద. నా జీవితంలో వివాహం ఒక పెద్ద మలుపు. పెళ్లయ్యాక చాలా ఏళ్లు సాధారణ గృహ జీవితానికే పరిమితమయ్యాను. మాకు ముగ్గురమ్మాయిలు. వాళ్ల గురించి మీకందరికీ తెలుసు. విజయకుమార్ కొడుకు కూడా తమిళ చిత్రరంగంలో కథానాయకుడిగా ఇప్పుడిప్పుడే పేరు తెచ్చుకుంటున్నాడు.

తెలుగులో 'చిక్కడు దొరకడు', 'జీవనగంగ' (1988) చిత్రాలతో కారెక్టర్ ఆర్టిస్టుగా సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించాను. పెద్ద సక్సెస్ సాధించలేకపోయాను. ఆ పరంపరలోనే 'ప్రేమ' (1989), 'చంటి' (1992), 'సరదా బుల్లోడు' (1996), 'వాసు' (2002) చిత్రాలు చేశాను. ఆ తర్వాత కొన్ని టీవీ సీరియల్స్ చేశాను.

అభిమానులకే అభిమానిని నేను

ఒకరోజు శోభన్‌బాబుగారు ఫోన్ చేసి ''ఏంటి మంజులా! ఫీల్డులో మనకున్న క్రేజ్ అలాగే నిలబడిపోవాలి. ఈ వయసులో ఆ వేషాలేంటి?'' అని మందలించారు. నిజమేననిపించింది. మానేశాను. అయితే సినీ పరిశ్రమతో సంబంధాలు మానుకోలేదు. డా.డి. రామానాయుడు, అక్కినేని గార్లవంటి మా తరం వారు ఎవరు చెన్నై వచ్చినా మా ఇంటికి ఆహ్వానిస్తాను. నాకు ఆత్మీయతలు, బంధాలు అంటే చాలా ఇష్టం.

ఆ మధ్య చాలా కృంగిపోయాను. నా ప్రాణమిత్రురాలు నటి చంద్రకళ మరణం నన్ను విపరీతంగా ఈ నాటికీ కలచివేస్తూనే ఉంది. అలాగే శోభన్‌బాబుగారి హఠాన్మరణం కూడా నన్ను ఎంతో విషాదానికి గురిచేసింది. ఈ దుఃఖాలనుండి తేరుకోకముందే మా అక్క శ్యామల ఈ సంవత్సరం మార్చి 8న మరణించింది. దీంతో ఒక రకమైన నిర్వేదంలో ఉన్నాను.

నా ముగ్గురు కూతుళ్లకి పెళ్లిళ్లు చేసేశాను. ప్రస్తుతం మనవలు, మనవర్లాళ్లతోనే నా కాలక్షేపం. నాకు వంట చేయడమన్నా, వడ్డించడమన్నా చాలా ఇష్టం. 'అతిథి దేవోభవ' అనుకుంటాను. దానివల్ల వచ్చిపోయే అతిథులతో కాలం గడిచి పోతోంది. ఆంధ్రప్రదేశ్ నుండి వచ్చే అభిమానులతో ముచ్చటిస్తుంటాను. అభిమానులకు అభిమానిని నేను. ముఖ్యంగా అనపర్తి నుండి ప్రతి సంవత్సరం వచ్చి ఎంతో ఆప్యాయంగా పలుకరించే రామకృష్ణ ప్రింటింగ్ ప్రెస్ రెడ్డి గారి లాంటి అభిమానుల్ని నేనెలా మరవగలను?

– కంపల్లి రవిచంద్రన్, 98487 20478

దేవర్షి (నారదుడు)

"ఇదేంటి మీ అబ్బాయికి కలహ భోజనుడైన 'నారదుడి' పేరు పెట్టారు?'' అని నన్ను ఇప్పటికే చాలా మంది అడిగారు. అయితే నారదుడిపై అప్పటికప్పుడు ఇష్టం ఏర్పడి పెట్టిన పేరు కాదది. దానికి ఒక సుదీర్ఘ నేపథ్యం ఉంది.

చిన్నతనం నుండి పౌరాణిక నాటకాలు, చలన చిత్రాలు బాగా చూసేవాడిని. రామాయణం, మహాభారతం ... ఏదైనా కానీ ప్రతి పురాణ గాథలోనూ నారదుడు విధిగా ఉండాల్సిందే కదా! మిగతా పాత్రలు ఎంత గొప్పవిగా ఉండుగాక, నా కళ్లు మాత్రం నారదుడి పైనే ఉండేవి. ఏ చీకూ చింతా లేనట్టు నిరంతరం చిద్విలాసంగా నవ్వుకుంటూ, మెడలో వేలాడే మహతి మీటుకుంటూ, భజనలు పాడుకుంటూ, మేఘాల్లో తేలుకుంటూ ముల్లోకాలన్నీ తనవే అన్నంత ధీమాగా తిరుగుతుంటాడు. అది బాగా నచ్చేది నాకు. చూసి చూసి నా దృష్టిలో హీరోకి సింబల్‌గా మారిపోయాడు. ముఖ్యంగా దేవతలు సైతం వెళ్లడానికి భయపడే రాక్షసుల వద్దకు దర్జాగా వెళ్లి, వాళ్ల ప్రాబ్లమ్స్ అడిగి తెలుసుకోవడం, రాక్షసులకు మేలు చేస్తున్నట్టు నటిస్తూ దేవ దానవులకి తంపులు పెట్టి తమాషా చూసే ఆ దేవర్షి నన్ను బాగా ఆకర్షించాడు.

ముఖ్యంగా 'భూకైలాస్' సినిమాలో రావణ పాత్రధారి ఎన్.టి.రామారావుగారిని నారద పాత్రధారి అక్కినేని నాగేశ్వరరావుగారు ''మనవడా, మనవడా'' అంటూ బోల్తా కొట్టించే సన్నివేశాలు నాపై బలమైన ముద్ర వేశాయి. పెద్దయ్యాక పురాణాలకు సంబంధించిన కొన్ని పుస్తకాలు చదివిన అనంతరం నారదుడిపై నా అభిమానం రెట్టింపయ్యింది. అందరూ ఆ ఋషి పుంగవుడ్ని కలహభోజనుడని, తంపులమారని నిందిస్తారు కానీ ఆయన ఏ మాత్రం ప్రతిఫలాపేక్ష లేకుండా లోకకల్యాణం కోసం పాటుపడేవాడనేది నాకు స్పష్టంగా బోధపడింది. సినిమాల్లో ఆ పాత్ర వేయడానికి నటులు భయపడేవారట. అంతెందుకూ, 'భక్తప్రహ్లాద' చిత్రంలో ఎంతో హుందాగా నారద పాత్ర పోషించిన మంగళంపల్లి బాలమురళీకృష్ణగారు కూడా తదుపరి కొన్ని సినిమాల్లో నారదపాత్రను పోషించమంటే తిరస్కరించారట.

నాకు కొడుకు పుడితే నారదుని పేరు పెట్టడం ద్వారా నా అభిమానాన్ని బహిరంగంగా చాటుకోవాలని మనసులో ఉండేది. నా కోరిక గ్రహించి నారద మహర్షి వరమిచ్చినట్టుగా మా దంపతులకు జూలై 17, 2006 న కొడుకు పుట్టాడు. ఐతే నారద మహర్షి పేరు నేరుగా పెడితే జనంలో నారదుడిపై ఉన్న అపోహను బట్టి మా అబ్బాయిని అపహాస్యం చేస్తారని భావించి ఆయన పేర్లలో ఒకటైన 'దేవర్షి'ని ఎంచుకున్నాను. పేరు పెట్టినప్పుడు మా కుటుంబ సభ్యులంతా వ్యతిరేకించినా నా శ్రీమతి ఇందిర (ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని) మాత్రం నాకు సపోర్ట్ చేసింది. అయితే తర్వాత తర్వాత వ్యతిరేకించిన వాళ్లే ఇదేదో కొత్తపేరులా ఉందని సంతోషించారనుకోండి!

గుంతకల్లు 'చైతన్య టెక్నో' స్కూల్లో చదువుతున్న మా అబ్బాయి స్నేహితులు, ఉపాధ్యాయులు 'దేవర్షి' పేరును సరిగ్గా అర్థం చేసుకోక మా వాడ్ని దేవ, దేవా, రిషి, దేవరుషి అని రకరకాలుగా పిలుస్తుంటారు. మా అబ్బాయి మాత్రం పెద్దయ్యాక వాడి పేరు వెనక కథ అర్థం చేసుకొని ఆనందిస్తాడని భావిస్తున్నాను.

– శెట్లెం చంద్రమోహన్, 96661 88195

'బీరు' బాబు

ఖమ్మం టౌనుకు 75 కి.మీ. దూరాన చంద్రుగొండ మండల పరిధిలోని రాజాపురం అనే చిన్న ఊరు మాది. మా అబ్బాయికి 'బీరు బాబు' పేరు పెట్టినప్పుడు జనం ఇంత హంగామా చేస్తారని అస్సలు ఆలోచించలేదు. ఎందుకంటే మేం కొలిచే దేవుడి పేరు బీరయ్య. స్కూల్లో చేర్పించినప్పుడు 'బీరయ్య' అని పెడితే మరీ మోటుగా ఉంటుందని 'బీరు బాబు' అని రాయించాను. కానీ వాడిని స్కూల్లో అంతా ''బీరు .. బీరు'' అని పిలవడం మొదలుపెట్టారు. మా వాడు ఒకటి, రెండు తరగతుల్లో ఉండగా తోటి పిల్లలంతా 'బీరు బీరు' అని పిలిచి నవ్వుతుంటే వాడికి అర్థమయ్యేది కాదు. పిల్లలతో పాటు, టీచర్లు కూడా ''బీరు .. బీరు ... బీరు తాగుతావా? పెద్దయ్యాక బీరు కొడతావా?'' అని ఏడిపిస్తున్నారని ఇంటికొచ్చి చెప్పి ఏడ్చేవాడు. ''నువ్వేం సీరియస్‌గా తీసుకోవద్దు. బీరయ్య మన కుల దైవం. వాళ్లు ఏ ఉద్దేశ్యంతో పిలిచినా నువ్వు మాత్రం దేవుడి పేరుగానే భావించాలి'' అని మా అబ్బాయికి నచ్చచెప్పేవాడిని.

మాది చాలా బీద కుటుంబం. మేం చేసుకునేది కూలిపనే. మా ఇంట్లో చదువుకున్న వాళ్లు ఎవరూ లేరు కాబట్టే మా 'బీరు బాబు'ని ప్రభుత్వం పాఠశాలలో చేర్పించాను. వాడిప్పుడు ఏడవ తరగతి చదువుతున్నాడు. తాగే 'బీరం'టే ఏంటో వాడికి ఇప్పుడిప్పుడే అర్థమవుతోంది. 'బీరు బీరు' అని పిలుస్తుంటే ఫీలవటం మానేసి, సరదాగా తీసుకుని హాయిగా నవ్వేస్తున్నాడు.

– పిచ్చియ్య, రాజాపురం, 96184 10389

ఫోటో : ఎస్. సుధాకర్

సేకరణ: తహిరో – 99854 06253

గమనిక: మీ ఎరుకలో కొత్తగా, భిన్నంగా, ఎప్పుడూ వినని పేర్లుంటే మాకు తెలియచేయండి.
మా చిరునామా: **పేరులో ఏముంది?**, ఆదివారం ఆంధ్రజ్యోతి, అశ్విని లే అవుట్, హుడా షాట్స్, ప్లాట్ నెం: 76, రోడ్ నెం: 70, జూబ్లీహిల్స్, హైద్రాబాద్ – 500 033. sunday.aj@gmail.com

❖ బ్లాగోతం

తిట్ల దండకం

కోపం అనేది అరిషడ్వర్గములలో ఒకటే అయినా, అది మన నీడలా ఎప్పుడూ మన చెంత ఉంటుంది.

సాధువులకు ఇది వర్తించదు అని ఎవరికైనా అనుమానం వస్తే గనక మన దుర్వాసుణ్ణి గుర్తు తెచ్చుకోవలసిందిగా మనవి.

ఒకప్పుడు అంటే సత్తెకాలంలో అప్రాచ్యపు వెధవా ... అని మాత్రమే తిట్టేవారు. కానీ కాలం మారింది. సామెతలు కూడా రీమిక్స్ అయ్యే జెనరేషన్‌లో ఉన్నాము. కాబట్టి తిట్లు పాత చింతకాయ పచ్చడిలానే ఉంటే అవదు కదా??

సందర్భానుసారం నేను ఉపయోగిస్తున్న తిట్లు ఈ విధంగా ఉన్నాయి.

★ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకి వచ్చి షేరింగ్ ఆటో కోసం ఎదురుచూసే మొహమూ, నువ్వూనూ

★ పాన్‌పరాగ్ వేసుకుని గ్రూప్ డిస్కషన్‌కి వెళ్లే అతి తెలివి సన్నాసి!

★ తేనె ఆనుకుని ఆముదాన్ని నాకే మొహం రా వీడిది !

★ ట్రైంపాస్ కోసం శ్మశానంలో స్నాక్స్ షాప్ పెట్టే తెలివి రా నీది!

★ ఎంత కాఫీ అలవాటుంటే మాత్రం పెళ్లిచూపుల్లో పెళ్లివారిచ్చిన మజ్జిగను కూడా ఊదుకుని తాగాలా? అప్పుడు నీకు కాఫీ అలవాటు ఉందని అనుకోర్రా.. సిగరెట్ అలవాటు ఉందని అనుకుంటారు...!! ఛీ దిక్కుమాలిన వెధవా..

★ సంతకెళ్లి మామిడి పళ్లు తేరా అంటే..అబ్బా.. అంత బరువు ఎవడు మోస్తాడులే అని కిస్మిస్ పళ్లు మోసుకొచ్చే బద్ధకిష్టు వీడు!

★ పుస్తకం హస్తభూషణం అన్నారని..డేటింగ్‌కు కూడా పుస్తకాలు మోసుకెళితే ఎలారా?

★ బెంగాలీ వాడు మలయాళం మాట్లాడినట్టు ఆ భాషేంటి బాబాయ్?

★ సాఫ్ట్ కాఫీ అంటే పేపర్‌లా సాఫ్ట్‌గా ఉంటుందని, హార్డ్ కాఫీ అంటే గట్టిగా సిడి లాగా, ఫ్లాపీలాగా ఉంటుందని ఆలోచిస్తే ఎలా తమ్ముడూ?

★ వర్షాకాలంలో వరదలొస్తాయని పాంట్లు వేసుకుంటే తడిసిపోతాయని, నిక్కర్లు కుట్టించుకునే అతి తెలివి వెధవ.

★ సినిమా హాల్ ఎంట్రెన్స్ తెలుపుమీద pull అని రాసి వుంటే, ముందు వెళ్లే ఆవిడ జడని లాగే ప్రబుద్ధుడు వీడు !

★ నికృష్టపు పీనుగా అంటే నిత్యం కష్టపడేవాడు అని కాంప్లిమెంట్ ఇచ్చారనుకునే అజ్ఞాని..! నిన్ను ఎలా తిట్టాలో కూడా తెలియట్లేదురా బాబూ..!!

★ ఎంత రిసెషన్ ఐతే మాత్రం ఫస్ట్ డేట్‌కి అమ్మాయిని షేరింగ్ ఆటోలో తీసుకెళతావా.. ఇంక నీకు పెళ్లయినట్టే

★ అడిడాస్ షోరూంకి వెళ్లి అన్ని షూలూ ట్రై చేసి ఒక జత మేజోళ్లు(సాక్స్)అడిగి, డిస్కౌంట్ ఇవ్వలేదని కొనకుండా వెళ్లిపోయే కక్కుర్తి వెధవా..

★ మణిరత్నం సినిమాలో సౌండ్ మిక్సింగ్ చేసేవాడిలా నీలో నువ్వే గొణుక్కుంటావేంట్రా? పేరే కదా అడిగింది..కాస్త గట్టిగా చెప్పి తగలడొచ్చు కదా..!!

★ బీచ్‌లో కాంటాక్ట్ లెన్స్ పారేసుకుని డ్రైనేజ్‌లో వెతికే తిక్క సచ్చినోడివి.

★ ఆటోగ్రాఫ్ పుస్తకంలో సంతకం పక్కన 'Date' చూసి..''సారీ, నాకు పెళ్లయిపోయింది'' అని రాస్తావా ...!! అసలు నీ సిన్సియారిటీని ఎలా మెచ్చుకోవాలిరా..??

ఇలా ఈ విధముగా మనసారా 'అన్‌పార్లమెంటరీ' దిగులు లేకుండా ఎన్నయినా తిట్టేసుకోవచ్చు...

మీరు నన్ను తిట్టాలనుకుంటే కింది కామెంట్ల సెక్షన్ని వాడుకోండి..!

– మీ శిరీష..!!

golisoda.in నుంచి

❖ సినిమా పజిల్

నిర్వహణ : యజ్ఞమూర్తి

1		2			●	3
	●		●	●	4	
5			6		●	
	●	●		●	7	
8		9	●	10	●	
●	●		●	11		
12					●	

అడ్డం

1. మోహన్‌బాబు, రజనీకాంత్ కలిసి నటించిన చిత్రం (5)
4. 'అర్జున్'లో మహేశ్ జోడీ (2)
5. శోభన్‌బాబు, శ్రీదేవి, శారద కాంబినేషన్ సినిమా (5)
7. సూర్య 'సింగం' దర్శకుడు (2)
8. 'సాహసం సేయరా డింభకా'లో రాజేంద్రప్రసాద్ జోడీ (3)
11. సింగీతం శ్రీనివాసరావు సినిమా 'జేగంటలు' నిర్మాతల్లో ఒకరు (3)
12. 'మన్మథుడు'లోని 'అందమైన భామలు లేత మెరుపు తీగలు' గేయ రచయిత (5)

నిలువు

1. ఆరుద్ర రాసిన 'కన్నులతో పలకరించు వలపులు' పాట ఉన్న చిత్రం (5)
2. 'రాముడు కాదు కృష్ణుడు'లో అక్కినేని సరసన ఓ నాయిక (3)
3. సుమన్ అలాంటిలాంటి మరిది కాదు (7)
6. కె.ఎస్. ప్రకాశరావు సినిమా 'కొత్తనీరు'లో చంద్రమోహన్ జోడీ (2)
9. అక్కినేని, సావిత్రి జంటగా వచ్చిన చిత్రం '...బంటు' (3)
10. మంచు విష్ణు చిత్రం 'సూర్యం' దర్శకుడు (3)

గత వారం జవాబులు

1 ను	వ్వే	కా	2 వా	లి	●	3 సు
వ్వు	●	●	ణీ	●	●	మి
4 నే	హ	●	5 జ	య	6 చి	త్ర
ను	●	●	య	●	రం	●
●	7 బ	8 ల	రాం	●	జీ	●
9 ల్పి	●	క్ష	●	10 దే	వి	11 క
12 మి	స్స	మ్మ	●	వా	●	క్ష



అడ్డం

1. చెరుకుగడ కాదు, దిండు (4)
4. 16వ శతాబ్దపు హిందుస్తానీ సంగీత విద్వాంసుడు (4)
7. గతంలో ఎక్కువగా ఊపిరితిత్తులకు సోకిన వ్యాధి (2)
8. కొందరికి ఇది మోకాల్లో ఉంటుందట! (3)
10. సగం విరిసిన దరహాసం (2)
11. తిరగబడ్డ స్వప్నం (2)
13. కోకిలమ్మకి పేరు మారింది (3)
15. వెనకనుండి వచ్చిన అనుమానం (2)
16. చెదిరిన 'సలాడ' (3)
17. వరంగల్లు జిల్లాలోని దేవాలయం (3)
18. పాపాత్ముడు (2)
19. అధికారికంగా ఉరి తీసేవాడు (3)
21. ఆల్చిప్పల్లో దొరికే విలువైనది – నవరత్నాల్లో ఒకటి (2)
23. ఇది పోసినట్టు అంటే ఒకేరకంగా ఉన్నవని (2)
25. దుశ్శాసనుడికి భానుమతి వరస (3)
27. పెళ్లికి ముందు రాసుకునే పత్రిక (2)
28. పాత్రం తిరగేది ఇందులోనే (4)
29. అట్నుంచి రాలిపడ్డ తారలు (4)

నిలువు

1. అలగ్జాండర్ కాలంనాటి రాయిలాంటి నగరం (4)
2. సంగీతంలో శృతితో పాటు ముఖ్యమైనది (2)
3. మన తలకాయని మోసేది పట్టీ కొట్టింది (2)
4. కాలం కలిసి రాకపోతే ఇది పామై కరుస్తుంది (2)
5. ఇది తీరడమంటే విశ్రాంతి పొందడం (2)
6. పేదల 'సంక్షేమం' కోరిన ఐ.ఏ.ఎస్. ఆఫీసర్ (ఆ మధ్య కన్నుమూశారు) – కిందనుండి (4)
9. దుప్పిలా వినిపించే దాహం (3)
12. ఆద్యంతాలతో కోల్తైన నెమలి (3)
13. దీని కింద పప్పు యమ రుచి (3)
14. నారీ నారీ నడుమ --- (3)
15. ఒక ఉభయచరంతో ఆరంభమైన శిస్తు (3)
18. మహబూబ్‌నగర్ అసలు పేరు (4)
20. తడబడ్డ ఒక సినీ కవి (3)
22. దిగంభరమైన నిజం – తలకిందులైంది (4)
24. ఒంటి గబ్బుని శుభ్రం చేసేది (2)
25. చివరలేని వలువ (2)
26. తల తెగిన తొనలు (2)
27. వంద వేలు (2)

గత వారం జవాబులు

1 ప	2 రా	■	3 వం	■	4 గు	■	5 కా	6 రం
7 రి	■	8 ద	9 క్షి	ణం	■	10 శి	■	గ
ష్టం	■	■	■	తి	■	■	■	వ
11 గం	12 వ	■	13 ఉ	జం	14 తా	■	15 పి	■
■	16 గ	ద	వ	■	17 మ	ర్యా	ద	■
18 అం	డం	■	19 ని	20 దు	ర	■	21 వ	22 స
త	■	■	■	వ్వె	■	■	■	ర
23 రి	24 త	■	25 జా	న	26 కి	■	27 నా	సా
28 క్ష	మా	ర్థ	ణం	■	29 వి	డా	కు	లు

నిర్వహణ : గొరుసు

గణితం సుడోకు

6	5	9	4	7	1	8	2	3
7	2	1	8	5	3	9	6	4
4	8	3	2	9	6	1	7	5
9	4	7	1	8	2	3	5	6
1	6	2	3	4	5	7	8	9
8	3	5	9	6	7	4	1	2
2	9	8	6	1	4	5	3	7
3	7	4	5	2	8	6	9	1
5	1	6	7	3	9	2	4	8

అడ్డం, నిలువులోనే కాకుండా బాక్సులో, క్రాస్‌లో కూడా 1 నుండి 9 అంకెలు ఒకసారే వచ్చేలా నింపాలి. దాదాపు సుడోకు లాంటిదే. కాని రెండు క్రాస్‌లలో కూడా రావడం ఇందులో అదనం.

అంకెళి

నిర్వహణ : పి. రాఘవరెడ్డి

				5	8			
	9		1		6		4	
		6	9	3	4			2
3	7	5				6	2	
8		9				5		3
	6	2				7	8	9
9			4	8	7	2		
	5		2		1		3	
			5	6				

పరాశర యాస్ట్రో రీసెర్చ్ సెంటర్

సెల్: 92465 82255
ఫోన్: 040-6522 5554

భూమి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశం అనే పంచభూతాలూ, అహంకారం, బుద్ధి, ప్రకృతి, పంచ జ్ఞానేంద్రియాలూ, పంచ కర్మేంద్రియాలూ, మనసూ అనే పదకొండు ఇంద్రియాలూ, శబ్ద, రూప, స్పర్శ, రస గంధాలనే ఇంద్రియ విషయాలూ కోరిక, ద్వేషం, తెలివి, సుఖం, దుఃఖం, ధైర్యం ... వీటి వికారాలూ కలిసి ఏర్పడే క్షేత్రం ... మనిషి! ఆ మనిషికి భవిష్యత్తునే దారిచూపే నేత్రం, జ్యోతిశ్శాస్త్రం!!

★★★

కృతే కార్యే కిం ముహూర్త ప్రశ్నేన?

పని ముగిసిన పిదప ముహూర్త మడగడం, జరగకూడనిది జరిగిపోయాక పరిహారాలు పాటించడం వలన ఏంటి ప్రయోజనం?

భవిష్యత్ ముందే తెలిస్తే ముప్పు నుండి తప్పించుకోవడం లేదా తగ్గించుకోవడం సాధ్యమే!

కాలః క్రీడతి గచ్ఛత్యాయుః
కాలం ఆడుకుంటూ ఉంటుంది. ఆయువు గతించిపోతూ ఉంటుంది. రాబోయే మంచి చెడ్డలు తెలిస్తే ఉన్నంతలోనే ఉన్నతంగా జీవించగలుగుతాం!

వయం భగవంతః స్యామ
మనమందరమూ భాగ్యశాలుర మవుదుముగాక!

★★★

పాఠకులు తమ భవిష్యత్తుకు సంబంధించి ఏమైనా సందేహాలుంటే ఈ క్రింది వివరాలు రాసి పంపండి.

పేరు .....
పుట్టిన తేదీ .....
పుట్టిన సమయం .....
పుట్టిన ఊరు (మండలం).....
ప్రశ్న .....

మీ ప్రశ్నలు పంపవలసిన చిరునామా
అదృష్ట రత్నజ్యోతి,
ఆంధ్రజ్యోతి దినపత్రిక
ప్లాట్ నెం.76, అశ్విని లే-అవుట్,
జూబ్లీహిల్స్, హైదరాబాద్ - 500 033.

అదృష్ట రత్నజ్యోతి

కె.ఆర్.సి.సి.జి., విజయవాడ

నా జన్మకుండలి, నిర్మొహమాటంగా వివరించగలరు.

మీ జన్మకుండలి ప్రకారం–
1986 ఆగస్ట్ నుండి 2004 మే మధ్య రాహు దశ.
2004 మే నుండి 2020 మార్చ్ వరకూ గురు దశ.
2020 మార్చ్ నుండి 2038 నవంబర్ వరకూ శని దశ.
2038 నవంబర్ నుండి 2055 ఆగస్ట్ వరకూ బుధ దశ.

కంట్రోలింగ్ ఫేక్టర్స్: రాహువుకు కుజశుక్రులు. గురువుకు రవిచంద్ర కుజ బుధ శుక్రులు. శనికి బుధ రవి శుక్రులు. బుధునికి శుక్ర, గురువులు.

పితృ కారకుడు బలంగా ఉన్నప్పటికీ భావంలో అతి పాపి చోటు చేసుకోవడం, కారకునికి పాప వీక్షణ వంటి కొన్ని కారణాల వలన తండ్రి మీతో సహజీవనం చేయకపోవడం, ఎక్కడో ఉండడం లాంటివి జరుగుతాయి. కనుక పితృ సౌఖ్యం లేదని చెప్పుకోవాలి. మాతృకారకుడూ, అధిపతీ ద్వితీయంలో స్థితి పొందడం, లగ్నాధిపతి చతుర్థాన్ని వీక్షించడం వంటి కొన్ని కారణాల వలన మీ జీవితం తల్లిమీద ఆధారపడి ఉండడం, తల్లితోనే అనుబంధం అంతా అన్నట్టుగా ఉంటుంది. అన్ని విషయాల్లోనూ తల్లి సపోర్ట్ అంతలా ఉంటుంది.

లగ్నాధిపతికి దశమ స్థితి, దశమాధిపతికి చతుర్థ స్థితి, చతుర్థాపతికి ధనస్థితీ వీటితోపాటు రవి స్థానం వెరసి మీకు ప్రభుత్వంతో సంబంధం ఉంటుంది. అది 'స్వతంత్రమై' ఉంటుంది. ఎల్ ఐసి లాంటిది. అలాగే స్థిరచరాస్తులకు సంబంధించిన కెరీర్ ఉంటుంది. రియల్ ఎస్టేట్ లాంటిది.

అదృష్ట రత్నం: కెంపు

గురు దశ– అంటే 2004 నుండి 2020 మధ్య అంతా ఎక్కువ ఆధ్యాత్మిక భావ చాలనంతో నడుస్తుంది. భక్తి మరీ ఎక్కువ కాకుండా చూసుకుంటే మంచిది. సర్వమతి మాత్రం దోషాయ. అతి సర్వత్ర వర్జయేత్. ఈ దశలో మెటీరియల్ సక్సెస్ అంతంత మాత్రమే.

శని దశ అసాధారణంగా యోగిస్తుంది.

అంటే 2020 నుండి 2038 మధ్య. ఈ దశా ప్రారంభంతోనే ప్రభుత్వంతో సంబంధం తెగిపోతుంది. పూర్తిస్థాయి రియల్ ఎస్టేట్ బిజినెస్‌లోకి వెళ్ళిపోతారు. దీనిలో మీకు కొత్తగా వచ్చి చేరేది విదేశీ సంబంధం. అంటే ఎన్ఆర్ఐస్‌కి రియల్ ఎస్టేట్ చేయడం లాంటిది. అయితే మీరు శని దశలో మరింత సక్సెస్ అయ్యే రంగం వైద్యం. మెడికల్ షాప్స్, సర్జికల్స్ విపరీతంగా కలిసొస్తాయి.

బుధ దశ అంటే 2038 నుండి 2055 మధ్య మీ జీవితమంతా విదేశాల్లో గడుస్తుంది.

1. 1998 జనవరి నుండి 2000 డిసెంబర్ మధ్య రాహువులో శుక్ర భుక్తి. ఇది మీకు ఒక స్త్రీతో ఎఫైర్ ఏర్పడే పీరియడ్. అయితే ఇదే పీరియడ్ మీకు వివాహాన్నిచ్చేదీ అయి ఉంటుంది. అలా చేస్తే ఆ స్త్రీ మీ భార్యయిపోతుంది. కనుక ఈ పీరియడ్‌లో ఆమెతో మీ వివాహం!

2. 2001 నవంబర్ నుండి 2003 మే మధ్య ధనాదాయం ప్రారంభమవుతుంది.

3. 2003 మే నుండి 2004 మే మధ్య సబ్‌స్టేన్షియల్ జాబ్. ఇది దశమంలో స్థితి పొందిన లగ్నాధిపతి అంతర్దశ. ఆయన కంట్రోలింగ్ ఫేక్టర్స్‌కీ దశమ స్థితే! కనుక సోషల్ స్టేటస్ పెరగడం, ఆత్మవిశ్వాసం వృద్ధి కావడం జరుగుతాయి.

4. 2004 మే నుండి 2006 జులై మధ్య భక్తి. మైండ్ సెట్ మారిపోతుంది. యోగా అనీ, ధ్యానం అనీ, ఆధ్యాత్మికంగా ఏదో శక్తి ఆవహించినట్టుగా ఊగిపోతారు.

5. 2006 జులై నుండి 2008 డిసెంబర్ మధ్య గురువులో శని భక్తి. రియల్ ఎస్టేట్ రంగంలోకి చిన్నగానో పెద్దగానో ప్రవేశం. ఈ శనిభుక్తిలో పడిన విత్తనమే, శని దశలో మహావృక్షమవుతుంది.

6. 2008 డిసెంబర్ నుండి 2011 మార్చ్ మధ్య సోదరులతో జాగ్రత్తగా ఉండాలి. ధననష్టం కాకుండా జాగ్రత్తపడాలి. అదృష్టం వదిలేసినట్టుగా అయి విరక్తి కలుగుతుంటుంది. దీనికి రెమిడీస్ పాటించాల్సింది బుధశుక్రులకు. అలాగే మరో రెమిడీ ఈ పీరియడ్‌లో పరాయి స్త్రీల జోలికి పోకపోవడం. ఇక్కడ చిన్న తప్పుకూడా పెద్ద నష్టాన్ని కలిగించేదై ఉంటుంది. అదృష్టాన్ని 'తినేస్తుంది'!

7. 2011 మార్చ్ నుండి 2012 ఫిబ్రవరి మధ్య గొప్ప తీర్థయాత్ర. మనసంతా ఆధ్యాత్మికతతో పరివ్యాప్తమైపోతుంది. మంత్రోపదేశం. ఉపాసన. పూజ, ఉపాసన, తపస్సు. మొత్తానికి రెండో స్థితికి వస్తారు.

8. 2012 ఫిబ్రవరి నుండి 2014 అక్టోబర్ మధ్య గురువులో శుక్రుడు. రియల్ ఎస్టేట్ రంగంలో నిలదొక్కుకోవడం. సుఖపడడం. కంఫర్ట్స్. అయితే ఎవరికైనా ధనం రుణంగా ఇచ్చినా, ష్యూరిటీలు ఇచ్చినా మీ పని అయిపోయినట్టే!

9. 2014 అక్టోబర్ నుండి 2015 జులై మధ్య షేర్స్ చేయడంతో లాభాలు. తీర్థయాత్ర. సోషల్ స్టేటస్ ఒక్కసారిగా పెరగడం. సంతానం వలన సంతోషం. ఏదయినా గుడి కట్టించడంలో మీ వంతు పాత్ర పోషించడం.

10. 2015 జులై నుండి 2016 నవంబర్ మధ్య సంతోషం, కుటుంబంలో శుభకార్యం, ఒక స్థిరాస్తిని ధనరూపంలోకి మార్చుకోవడం, తల్లి వైపు నుండి ధనం రావడం జరుగుతాయి. అయితే ఈ పీరియడ్‌లో మీరు తీసుకోవలసిన అత్యంత జాగ్రత్త... దృష్టి (దిష్టి) తగలకుండా రెమిడీస్ పాటించాలి. ఎంత దృష్టి తగులుతుందంటే మీ భార్యకు గండం వరకూ వెళ్తుంది. చంద్రునికి గట్టి రెమిడీస్ పాటించి తప్పించుకోవాలి.

11. 2016 నవంబర్ నుండి 2020 మార్చ్ మధ్య జీవితంలో అన్నివిధాలా ఒక స్థాయికి చేరుకోవడం. గృహయోగం.

కొసమెరుపు: 2020 మార్చ్ 2023 ఫిబ్రవరి మధ్య రెమిడీస్ పాటించి ఎంత జాగ్రత్తగా ఉన్నప్పటికీ ఏదీ కలిసి రాక, కలిగే కష్టనష్టాల నేపథ్యంలో ఆస్తికత్వం ఎగిరిపోతుంది! దేవుడి మీద ఒక్కసారిగా నమ్మకం పోతుంది!!

ఏది ఏమయినా... ''గుణాః సర్వత్ర పూజ్యంతే. పితృ వంశో నిరర్థకః'' ప్రతిభ వల్లనే గౌరవం కలుగుతుంది. పితృ వంశం వల్ల కాదని నిరూపించే ఒక ప్రతిభావంతుని జన్మకుండలి ఇది!!!

Advt

వాక్కాయ పేరుతో ఎన్ని ఊళ్లో!

★ ముత్తేవి రవీంద్రనాథ్

వాక్కాయలు పప్పులో వేసుకుంటాం. పచ్చి కొబ్బరి ముక్కలతో కలిపి నేతిలో వేయించి పచ్చడి చేసుకుంటాం. ఈ పప్పు, పచ్చడి బాగా పుల్లగా ఉండి, నోటికి రుచి పుట్టిస్తాయి. వాక పళ్ళను 'కలివి పళ్ళు' లేక 'కలే పళ్ళు' అని కూడా అంటారు. ఇవి తియ్యగా ఉంటాయి. 'శ్రీ కాళహస్తి మహాత్మ్యము' కావ్యంలోని (3-69) పద్యంలో ధూర్జటి మహాకవి వర్ణించిన 24 రకాల మధుర ఫలాలలో కలివి పళ్ళు కూడా ఉన్నాయి. ఆ కావ్యంలోని కథలో అడవిలో ఒంటరిగా ఉన్న శివలింగాన్ని చూసి తిన్నడు 'చెంచెతలు తీసుకొచ్చే మధురమైన ఈ అటవీ ఫలాలన్నీ చక్కగా తినొచ్చు; ఒంటరిగా ఇక్కడెందుకు? మా ఉడుమూరికి వచ్చెయ్యి' అంటూ లింగాన్ని బతిమిలాడతాడు. అటువంటి వాక్కాయ గురించి కొంచెం వివరంగా తెలుసుకుందాం.

కొందరు వాక చెట్టును ఓక చెట్టు అని కూడా అంటున్నారు. వాక ఎప్పుడూ ఆకుపచ్చగా ఉండే ఒక పొద మొక్క. ప్రతి కొమ్మ రెండు పంగలుగా చీలుతూ, అలా చీలిన ప్రతి పంగ వద్ద రెండు పదునైన, గట్టి ముళ్ళు ఎదురెదురుగా వస్తాయి. ఈ ముళ్ళు రెండు నుంచి నాలుగు సెంటీమీటర్ల పొడవుంటాయి. కాండం పైని బెరడు లేత బూడిద రంగులో ఉంటుంది. ఒక్కోసారి పసుపు గోధుమ వన్నెల మిశ్రమంగానూ ఉంటుంది. అండాకారంలో ఉండే దీని ఆకులు కూడా జతలు జతలుగా, ఒకదానికొకటి ఎదురెదురుగా ఉంటాయి. ఆకులు మొనదేలి ఆకుపచ్చగా, నున్నగా మెరుస్తూ ఉంటాయి. పట్టుకుంటే తోలును ముట్టుకున్నట్టు ఉంటుంది. వీటి పూలు తెల్లగా, సన్నజాజి పూలలా ఉంటాయి. కొంచెం సువాసన కూడా కలిగి ఉంటాయి. గుండ్రంగా, రెండు చివరల్లో కొంచెం కోలగా ఉండే వాక్కాయలు పచ్చిగా ఉన్నప్పుడు ఆకుపచ్చగా, తొడిమ దగ్గర మాత్రం ఎర్ర దాళ్ళు (blush)తో ఉంటాయి. పండితే నల్లగా అవుతాయి. పూలు, పళ్ళు ఎరుపు, నీలం కలగలిసిన ముదురు వన్నెలో ఉండే మరో రకం కూడా ఉంది. సాధారణంగా ఈ పళ్ళలో రెండు నుంచి ఎనిమిది గింజల వరకు ఉంటాయి. ఇవి చేదుగా ఉంటాయి. వాక చెట్టు కేవలం పొద మొక్కలాగే కాక అరుదుగా మూడు నాలుగు మీటర్ల ఎత్తు వరకు వృక్షంలా కూడా పెరుగుతుంది. దృఢమైన కాండంతో దాదాపు పది అడుగుల ఎత్తులో అన్ని పక్కలకూ విస్తరించి, విరగబూసి ఉన్న అరుదైన ఓ పెద్ద వాక చెట్టును నేను పశ్చిమగోదావరి జిల్లా అటవీ ప్రాంతంలో చూశాను.

వాక్కాయను తెలుగులో కలివె కాయ అని కూడా అంటారు. దీన్ని సంస్కృతంలో 'కృష్ణపాక ఫలమ్' అంటారు. పండితే కృష్ణవర్ణం (నల్లని రంగు)లోకి మారేదని దీని అర్థం. దీన్ని సంస్కృతంలో 'సుషేణః', 'కరమర్దకః', 'అవిగ్నః' (అవిఘ్న కాదు), 'కరందకః' అనే పేర్లతోనూ పిలుస్తారు. హిందీలో దీన్ని 'కరొంటా' అనీ, 'కరోందా' అనీ 'కంటక్ రేగి' (ముళ్ళ రేగు) అనీ, మరాఠీలో 'కరవంద' అనీ అంటారు. కన్నడలో 'కరికాయ' అనీ, మలయాళంలో 'కాృవు' అనీ, తమిళంలో 'కళాక్కాయ్' అనీ అంటారు. ఇంగ్లీష్‌లో వాక్కాయను 'కరొండా' అనీ, జాస్మిన్-ప్లవర్డ్ కారిస్సా అనీ అంటారు. ఎపోసైనేసీ (Apocynaceae) కుటుంబానికి చెందిన వాకచెట్టు శాస్త్రీయ నామం 'కారిస్సా కారండాస్' (Carissa carandas). మన దేశంలో వాక పొదలు పశ్చిమ బెంగాల్లో విస్తారంగా కనిపిస్తాయి. బెంగాలీలు 'కరంచా' అంటారు. దాని నుంచే 'కారిస్సా' అనే పదం ఏర్పడింది. 'కరందకః' అనే సంస్కృత పేరు నుంచి 'కరందాస్' అనే పేరు ఏర్పడింది.

ఇక్కడిదే...

వాక చెట్టుకు దగ్గరి పోలికలున్న కారిస్సా జాతికి చెందిన పలు ఉపజాతుల మొక్కలపై విశేష పరిశోధనలు చేసిన శాస్త్రజ్ఞులు వాక భారతదేశపు చెట్టేనని నిర్ధారించారు. ఇదే జాతికి చెందిన 'కారిస్సా బైస్పైనోజా' (హెడ్జ్‌థార్న్), 'కారిస్సా గ్రాండి ఫ్లోరా' (నటాల్ ప్లం) అనే చెట్లు మాత్రం విదేశీ మూలాలు కలిగినవని తేల్చారు.

మన దేశంలో ప్రస్తుతం దక్కను పీఠభూమి, మహారాష్ట్ర, కాంగ్రా, కచ్ అడవుల్లోను, పశ్చిమ బెంగాల్ ప్రాంతాల్లోను విస్తారంగా కనిపించే వాక వాస్తవానికి ఎప్పుడు, ఎక్కడ ఆవిర్భవించి ఉంటుందోననే విషయం కూడా కొంచెం ఆలోచిద్దాం. వాక్కాయల్ని బెంగాల్ కరంట్స్ అనే పేరుతో వ్యవహరిస్తున్న కారణంగా వీటి తొట్టతొలి జన్మస్థలం బెంగాల్ అయి ఉంటుందని కొందరి భావన. మనం ఈ విషయాన్ని మరింత లోతుగా పరిశీలిద్దాం. 'రామాయణమ్'లో వర్ణించిన దాని ప్రకారం మతంగ మహర్షి శిష్యురాలైన శబరి అనే ఆటవిక స్త్రీ కిష్కింధలోని పంపా సరోవరం సమీపంలోని తన ఆశ్రమంలో పది వేల సంవత్సరాల పాటు 'రాముడు ఎప్పుడొస్తాడా' అని ఎదురుతెన్నులు చూసిందట! వాలి సుగ్రీవులు పరిపాలించిన నాటి వానర రాజ్యం కిష్కింధే నేటి కర్ణాటక రాష్ట్రంలోని బళ్ళారి జిల్లా హంపి విజయనగరంలోని తుంగభద్రానది ఉత్తర తీరంలో ఉన్న ఆనెగొంది (కిష్కింధ) అని విజ్ఞుల అభిప్రాయం. సీతాన్వేషణలో మార్గాయాసంతో అలసిన రామలక్ష్మణులకు ఆ వృద్ధురాలు కొంతసేపు తన ఆశ్రమంలో ఆశ్రయమిచ్చి, అక్కడ లభించే అటవీ ఫలాలతో వారిని సేద తీర్చింది. 'దొరవేవో... కాయలేవో... ఆరముగ్గినవేవోగానీ... ముందుగా రవ్వంత చూసి, విందుగా అందీయనా...' అంటూ పుల్లటి పళ్ళు తింటే రాముడికి ఎక్కడ పళ్ళు పులుస్తాయోనని, తాను ముందుగా కొరికి చూసిన ఎంగిలి పళ్ళతో ఆమె రాముడికి విందు చేసింది. ఆమె నాడు వారికిచ్చిన పళ్ళలో 'కృష్ణ పాక ఫలాలు' (కలే పళ్ళు) కూడా ఉన్నాయట. నేటికీ కిష్కింధలో వాక పొదలు విస్తారంగా కనిపిస్తాయి. రాముడి కోసం శబరి పదివేల ఏళ్ళు ఎదురు చూసిందనేది అభూత కల్పనే అయినా ఈ ఉదంతాన్ని బట్టి కనీసం రామాయణ రచనా కాలానికే ఆ ప్రాంతంలో కలే పళ్ళు లభిస్తున్నాయనీ, అప్పటికే అవి భారతీయులకు సుపరిచితాలేననీ మాత్రం గ్రహించవచ్చు.

భాషా శాస్త్ర నియమాల ప్రకారం 'ర' 'ల' శబ్దాలకు భేదం (రలయోరభేదః) లేదు. కనుక కన్నడ పేరు 'కరికాయ' నుంచే తెలుగు 'కలికాయ' ఏర్పడి, అదే వాడుకలో 'కలేకాయ' అయి ఉంటుందని నా భావన. అలా దాదాపు మిగిలిన అన్ని భాషల్లోని పేర్లకూ ఈ చెట్టు యొక్క కన్నడ పేరే మూలమై ఉంటుందనిపిస్తున్నది. అందుకే ప్రాచీన కాలంలో కుంతల దేశంగా పేరొందిన ఈశాన్య కర్ణాటక ప్రాంతం వాక చెట్టుకు మూల జన్మస్థానమై ఉంటుందని నేను గట్టిగా నమ్ముతున్నాను. అయితే అతి ప్రాచీన కాలం నుంచీ ఆంధ్రదేశంలో కూడా వాకచెట్టు సుపరిచితమైనదే. వాకపల్లి, వాక లపూడి, వాకల తిప్ప, వాకాడు, కలేకూరు (కలేకుర్రు) మొదలైన గ్రామనామాలు, వాకాటి, కలేకూరి మొదలైన ఇళ్ళ పేర్లు వాక చెట్టుతో తెలుగువారికున్న అనుబంధం యొక్క ప్రాచీనతను సూచిస్తున్నాయి.

ఎలా పెరుగుతుందంటే...

వాక పొదలు ఎక్కువగా బీడు భూములలో పెరుగుతాయి. కొన్ని ప్రాంతాల్లో వాక చెట్లను ప్రత్యేకంగా పెంచడం కూడా ఉంది. పళ్ళ తోటలకు రక్షణగా కంచె మొక్కలుగా కూడా పెంచుతారు. ఇది అత్యుష్ణ ప్రాంతాల్లో పెరిగే మొక్క. భారతదేశంలో కారిస్సా జాతిలోని పన్నెండు ఉపజాతులు మాత్రం కనిపిస్తున్నాయి. వీటి లక్షణాలు దాదాపు ఒకేవిధంగా ఉంటాయి. వీటన్నిటి పళ్ళూ తినదగినవే. పునరుత్పత్తి ప్రధానంగా గింజల ద్వారానే జరుగుతుంది. గింజలు మొలకెత్తిన తరువాత ఆ మొక్కలకు రెండేళ్ళ వయస్సు వచ్చిన పిదపనే వాటిని అవసరమున్నప్పుడు నాటుకోవాలి. సాధారణంగా రెండు రకాల వాకచెట్లను పెంచుతారు. ఒకటి నల్లని పళ్ళు కలది; మరొకటి ఆకర్షణీయమైన లేత ఎరుపు, తెలుపు రంగు పళ్ళు కలిగినది. వాక చెట్లు ఏమాత్రం నీటి తడి లేకపోయినా వర్షాధారంగానైనా బతుకుతాయి. అయితే తగినంత కంపోస్టు ఎరువు వాడుకోవడం మాత్రం అవసరం.

ఉపయోగాలివీ...

పచ్చి వాక్కాయలతో ఊరగాయ పచ్చడి కూడా పెడతారు. వాక (కలే) పళ్ళను సలాడ్‌లు, పుడ్డింగులు, జెల్లీ (తాండ్ర)లు వగైరా తయారీలో వాడతారు. పుల్లపుల్లగా, తియ్యతియ్యగా ఉండే ఈ పళ్ళతో అమెరికన్లు క్రాన్‌బెర్రీలతో చేసుకున్నట్లే వరుగులు మొదలైన నిల్వ ఉండే పదార్థాలు చేసుకుంటారు. ఈ పళ్ళలో విటమిన్ సి ఎక్కువగా ఉన్నందవల్ల ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. పశ్చిమ బెంగాల్‌లోని 24 పరగణాల జిల్లాలో కామార్ పుకూర్, పద్మా పుకూర్ (పుకూర్ అంటే బెంగాలీ భాషలో చెరువు అని అర్థం) మొదలైన గ్రామాల్లో ముదిరిన వాక్కాయల్ని లోపలి చేదు పప్పు తీసేసి, ఎర్రని రంగు కలిపిన పంచదార పాకంలో నాన బెట్టి 'రెడ్ కరోండా' పేరుతో ఎగుమతి చేసే కుటీర పరిశ్రమలు ఉన్నాయి. మన రాష్ట్రంలోని కొన్ని వ్యాపార సంస్థలు పెద్ద రేకు డబ్బాలలో రెడ్ కరోండా పళ్ళను బెంగాల్ నుంచి తెప్పించుకుని వాటిని రీ ప్యాక్ చేసి రిటైల్‌గా అమ్ముతారు. ఐస్ క్రీములలోనూ, పుడ్డింగులు, ఫ్రూట్ సలాడ్‌లలోనూ వీటిని టాపింగ్స్‌గా వాడుకుంటారు. వీటి ఎర్రటి రంగు కారణంగా ఆ ఆహారాలు ఆకర్షణీయంగా తయారౌతాయి. ఇటీవల విందు భోజనాలలో కిళ్ళీలతో ఇచ్చే 'టూత్ పిక్'కి రెడ్ కరోండా పండు నొకదాన్ని గుచ్చి మరీ ఇస్తున్నారు. కొందరు తెలియక వీటిని చెర్రీలు అంటున్నారు కాని చెర్రీలు, ఇవి పూర్తిగా వేర్వేరు పళ్ళు. చెర్రీలు గుండ్రని పళ్ళు. వాటిలో రేగు గింజ వంటి కఠినమైన గింజ ఉంటుంది. చెర్రీ పళ్ళు రోజేసీ కుటుంబానికి చెందిన ప్రూనస్ ఎవియం అనే చెట్టు పళ్ళు.

దీని వేళ్ళు, ఆకులు, కాండం పైని బెరడు, పచ్చికాయలు, పళ్ళు అన్నిటికీ వైద్యపరమైన ప్రయోజనాలున్నాయి. పచ్చి వాక్కాయలు తింటే దప్పిక తగ్గుతుంది. పళ్ళు నోటి అరుచిని పోగొట్టి ఆకలి పుట్టిస్తాయి. దీని పళ్ళు ఆహారం జీర్ణం కావడానికి తోడ్పడి, పొట్టకు బలమిస్తాయి. వీటిలో విటమిన్ సి ఎక్కువగా ఉన్న కారణంగా ఇవి స్కర్వీ వ్యాధి (శరీరంలో యాస్కార్బిక్ యాసిడ్ లోపం కారణంగా వచ్చే వ్యాధి. బలహీనత, రక్తలేమి, స్పాంజి వలె సాగే పళ్ళ చిగుళ్ళు దీని లక్షణాలు)ని పోగొడతాయి. కాకను తగ్గించి శరీరాన్ని చల్లబరుస్తాయి. ఈ పళ్ళు స్కేబీస్, ప్రూరిటస్ మొదలైన చర్మవ్యాధులకు దివ్యౌషధాలు. దీని వేరును నిమ్మరసంతో అరగదీసి చర్మవ్యాధులను తగ్గిస్తారు. దీని వేరు అరగదీసి తీసిన గంధంలో హరతి కర్పూరం, కొబ్బరినూనె కలిపి రాస్తే మొండి చర్మవ్యాధులు సైతం తగ్గుతాయి. పచ్చి వాక్కాయలు శరీరంలో స్రావాల్ని అరికడతాయి. కాలేయంలోని లోపాల వల్ల పసరు తిత్తి నుంచి పైత్య రసం సజావుగా స్రవించక కుంటుబడినప్పుడు కలేపళ్ళ గుజ్జులో పంచదార, యాలకుల పొడి కలిపి తయారు చేసే పానీయం తాగిస్తే జీర్ణక్రియ తిరిగి గాడిలో పడుతుంది. ఆకుల కషాయం తాగిస్తే రోగికి జ్వరం తగ్గి, శరీరం చల్లబడుతుంది. ఈ చెట్టు వేళ్ళు నూరి తీసే రసం కడుపులోని క్రిములను వెడలిస్తుంది.

వాక్కాయలు ఎప్పుడు పడితే అప్పుడు మార్కెట్లలో దొరకవు. దొరికినప్పుడే కొనుక్కోవాల్సిన కూరగాయల్లో వీటిది ప్రథమస్థానం. సాధారణంగా వేసవిలో అప్పుడప్పుడు లభిస్తాయి.

ఇదండీ వాక్కాయల గాథ. ఇన్ని సుగుణాలున్న వాక్కాయల్నీ, కలేపళ్ళని ఎవరమైనా ఎలా విస్మరించగలం?

రచయిత సెల్ : 98491 31029

వాక్కాయ పూలు

వాక పళ్ళు

నేత్రాలకు నజరానా!

కన్నులను జీవితాంతం భద్రంగా కాపాడుకోవాల్సిన బాధ్యత వాటి సొంతదారులదే! ఇందులో రెండో మాట లేదు! బాల్యంలో అయితే ఈ బాధ్యత తల్లిదండ్రులదే! ఇందులోనూ తిరకాసు లేదు! అలాగే... గత నాలుగు దశాబ్దాల కాలంలో అటవీ ప్రాంతాలలో తిరిగి నేను గిరిజనుల నుండి సేకరించిన నేత్రారోగ్య చికిత్సా విధానాలను ఈవిధంగా మీముందుంచడంలో నా పాత్ర కేవలం వనమూలికా పరిశోధకుడిగా మాత్రమే! జబ్బులు నయం చేసే వైద్యుడిగా కాదు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా పరిశోధనలు చేసి గిరిజన వైద్యంలోని సత్తాను బహిరంగపరచవలసిన బాధ్యత మాత్రం ప్రభుత్వ ఆరోగ్య శాఖదే!

అందుకే గిరిజన వైద్యం మీద నాకు ఎంత నమ్మక మున్నా, కళ్ళ రోగాలకు సంబంధించిన చికిత్సలు గిరిజనులు ఎన్ని చెప్పినా, వాటి గురించి సామాన్య ప్రజలకు తెలియజేసే సాహసం చెయ్యలేదు. అలా అని కష్టపడి సేకరించిన పరిశోధనా విషయాలను బహిర్గతం చెయ్యకపోవడమూ న్యాయం కాదు. అందుకే ఇప్పుడీ కళ్ళను కాపాడుకునే చికిత్సల 'నజరానా' (నజర్+ఆనా)ను మీ ముందుంచుతున్నాను. ఈ వైద్యంలో నిష్ణాతులైనవారు మాత్రమే ఇందులోని బాగోగులను నిర్ణయించాలి. మిగిలిన పాఠకులు చదివేసి వదిలెయ్యాలి.

అది వేసవి కాలం. మే నెల. నేను కోరాపుట్ జిల్లా కలిమెల ప్రాంతంలో తిరుగుతూ శబరి నది ఒడ్డుకు చేరుకున్నాను. అక్కడ ఊడుగ (ఎలాంజియం సాల్విఫోలియం) చెట్లు ఎక్కువ. వాటి కొమ్మల నిండా ఎర్రగా పండబోతున్న కాయలూ, నల్లగా మిగలముగ్గిన పండ్లూ గుత్తులకొద్దీ ఉన్నాయి. తినవచ్చో లేదో? నా కూడా ఉన్న కోయ వెజ్జు నన్ను అర్థం చేసుకున్న వాడిలా ''దొరా! ఊడుగుపళ్ళు తినవచ్చు. గుజ్జు తెల్లగా, తియ్యగా ఉంటుంది. తింటే కళ్ళకలక తగ్గిపోతుంది. ఇప్పుడు లేకపోతే ఇకపై రాదు'' అని భరోసా ఇచ్చి, గుప్పెడు పండ్లు కోసి, ''తినండి దొరా! ఒక పండు తింటే ఒక సంవత్సరం కళ్ళ కలక రాదు. రెండు తింటే రెండు సంవత్సరాలూ, మూడు తింటే మూడు సంవత్సరాలూ... ఎన్ని తింటే అన్ని సంవత్సరాలు'' అని అతడు పూర్తి చేసేలోగానే నాకిచ్చిన పళ్ళన్నీ చప్పరించేసి, మరో రెండు గుప్పిళ్ళు కొయ్యమన్నాను నూరేళ్ళకు సరిపడా!

నేను 1984లో చిత్తూరు జిల్లాలోని బాక్రాపేట, తలకోన, కైలాసకోన అడవుల్లో తిరిగాను. ఈ ప్రాంతాలలో యేనాదుల జనాభా ఎక్కువే. వనమూలికా విజ్ఞానం కూడా వారి నాలుక చివర తిష్టవేసి ఉంటుందనుకుంటాను, అడిగినదే తడవుగా చకచకా తెలిసిందంతా చెప్పేస్తారు. నేను ఓ యేనాదుల గూడేనికి పోయాను. వాళ్ళను కళ్ళ రోగాలు తగ్గించే మూలికలేమైనా ఉన్నాయా? అని అడిగాను. ఓ పెద్దాయన– ఎందుకు లేవు సామీ? రేచీకటి ఉన్నోళ్ళకి 'ఓ గుప్పెడు ఎల్తురాకు (వెల్తురు చెట్టు : డైక్రోస్టాఖిస్ సైనెరా) అరిచేతిలో బాగా నలిపి దానితో పాటు మేకపోతు గుండెకాయ, చేదు కట్టూ, మిరియాలపొడి, తెల్లగడ్డా (వెల్లుల్లి) తీసుకుని మంచి నూనెలో వేపి, తెల్లరగట్లే వరుసగా నాలుగు రోజులు తినిపిస్తే రేచీకటి తగ్గుతుంది అన్నాడు. 'కంటిలో పువ్వు' ఏర్పడితే ''కొద్దిగా పిచ్చిబీర (బాపన బూరి మొక్క : కార్మొనా రిటయ్యాజా) ఆకూ, ఒక మిరియమూ కలిపి నమిలి, దాన్ని పలచని గుడ్డలో వేసి కంటిలో పిండితే 'పువ్వు' కరిగిపోతుంది'' అని మరో 'బోనస్ పాయింట్' చెప్పాడు.

ఐతే బాక్రాపేట– తలకోన అడవుల్లో నివసించే యేనాదుల 'రేచీకటి చికిత్స' వేరేగా ఉంది. వారు తంగేడి (తంగేడు : కేసియా ఆరిక్యులేటా) కొనలు కోడి/మేక/పొట్టేలు– వీటిలో ఏదో ఒక దాని చేదుకట్టు కలిపి వేపుడు కూర చేసుకుని తింటారట! అలాగే, అక్కడ చెట్ల నీడలో పెరిగే కూండ్ల గడ్డ (నేలతాడి: కుర్యుబిలిగో ఆర్ఖియాయిడిస్)ని తవ్వి శుభ్రం చేసి మెత్తగా దంచి రసం తీసి కంటి చుక్కలుగా కొన్నాళ్ళు వాడి 'కంటిలో పొర' కరిగించుకుంటారు.

చిత్తూరు జిల్లా పలమనేరు దగ్గరలో ఉన్న లోతువంక–గంగన్న శిరస్సు ప్రాంతం వారు ఒక రూపాయెత్తు (10 గ్రాముల) బిళ్లి (బిల్లుడు : క్లోరోజైలన్ స్వీటీనియా) చెట్టు బెరడును ఉగ్గు గిన్నెడు (15 మిల్లీలీటర్ల) నీళ్ళలో నానబెట్టి, ఆ ఊటను చనుబాలలో కలిపి కంటి చుక్కలుగా మూడు రోజులు వాడించి 'కంటిలో పువ్వు'ను కరగబెట్టేస్తారట!

పుత్తూరు ప్రాంతంలో– కంట్లో శుక్లాలు వస్తే నేల ఉసిరి, ఎల్లిపాయ (వెల్లుల్లి) కలిపి దంచి రసం తీసి కంటి చుక్కలుగా వాడతారని చెప్పారు. దెబ్బ తగిలి కంట్లో రక్తం గడ్డకడితే నేల ఉసిరి (ఫిల్లాంథస్ అమరస్) ఆకు రసంలో నలుసంత ఉప్పు కలిపి, రాత్రి పడుకునే ముందు కంటి చుక్కలుగా వాడి కరిగించుకుంటారట. కాపోతే, వరంగల్ జిల్లాలోని పాకాల చెరువు సమీపంలో నివసించే గిరిజనులు పశువుల కండ్లనుండి నీరు కారితే నాలుగైదు చెక్కల నేల ఉసిరి ఆకు రసం కళ్ళల్లో పిండుతారని చెప్పారు.

కండ్లకలకను, కండ్ల గరగరను, కంటిలోంచి నీరు కారడాన్ని తగ్గించుకునే విజ్జెలు గిరిజన వెజ్జుల దగ్గర చాలానే ఉన్నాయి.

బ్లో పైప్ వైద్యం!

వరంగల్ నుండి ఏటూరు నాగారం వెళ్ళే దారిలో తాడ్‌వాయ్ ఉంది. అక్కడ కోయలు ఎక్కువ. కోయ వెజ్జు బంగారి నరసయ్యకు మొక్కల పేర్లూ, వాటి ఉపయోగాలూ పెదవులపై ఆడుతూ ఉంటాయి. నన్ను డొంకదారిలో తనతో పాటు నడిపిస్తూ అక్కడ పెరుగుతున్న ఉత్తరేణి (అఖిరాంథస్ ఆస్పరా) మొక్కను చూపించి ''దీని ఆకులు నలిపి, మరో ఆకులో పెట్టి కంటిలో 'ఉఫ్'మని ఊదితే కంటి ఎరుపు, నీరు కారడమూ తగ్గుతాయి'' అన్నాడు. ఏకమూలికా యుక్తమైన ఈ 'బ్లోపైప్' చికిత్స చాలా తమాషాగా ఉంది కదూ? అలాగే, ఖమ్మం జిల్లా బయ్యారం దగ్గర ఉన్న మోట్ల తిమ్మాపురం అనే కోయపల్లెలో బిజ్జ రామయ్య అనే కోయవెజ్జు కూడా బ్లో పైప్ వైద్యం చెప్పాడు... ''రేగు చెట్టు ఆకుల్ని బాగా నలిపి, ఏడైనా మరో పెద్ద ఆకులో చుట్టలా చుట్టి, ఒక కొన నోటిలో పెట్టుకుని, దానితో అయిరపొక్కులు వచ్చిన కంటిలో నెమ్మదిగా గాలి ఊదితే మానిపోతాయి'' అని. మొత్తానికి 'బ్లోపైప్ వైద్యం' చాలా గిరిజన ప్రాంతాలలో ఉన్నట్టు నాకనిపించింది.

కళ్ళకలక

ఉత్తరేణి ఆకు, బిల్లుడు ఆకు, బుడ్డధర్మచెట్టు (కుంభి చెట్టు : కేరియా ఆర్బొరియా) బెరడు, చిల్లచెట్టు (ఇండుపకాయ చెట్టు : స్ట్రిక్నాస్ పొటటోరం) వేరు– వీటిలో ఏ ఒక్కదాని రసమైనా తీసి, రెండు మూడు చక్కలు ఆరారా (ఒకటి రెండు గంటలకొకసారి) కంట్లో వేసుకుని కళ్ళకలక తగ్గించుకుంటారు కడప జిల్లాలోని సానిపాయి అడవిబిడ్డలు. అలాగే సన బాల (చనుబాల : కేసియా ఆబ్సస్) గింజల గంధాన్ని కంటి రెప్పల లోపలి భాగంలో రాసి కళ్ళకలకను తగ్గించుకుంటారు.

గుప్పెడు (20 గ్రాములు) చొప్పున తొలియెలం (తొర్రి యెలగ : హెస్పెర్‌థుజా క్రెన్యులేటా) చెక్కా, మారడు (బిల్వం: ఈగిల్ మార్మిలాస్) చెక్కా తీసుకుని ఒక లీటర్ నీళ్ళలో కాచి ఆ కషాయంతో కళ్ళూ ముఖమూ కడుక్కుంటే కళ్ళకలక తగ్గుతుందని శ్రీకాకుళం జిల్లాలో కురుపాం, గుమ్మలక్ష్మీపురం అడవుల్లో తిరిగే కొండదొర ట్రర శీతయ్య చెప్పాడు.

చింతపల్లి– గూడెం కొత్తవీధి అడవుల్లో కొండరెడ్లు (కోదులు) కళ్ళు బాగా ఎర్రబడిపోతే (రెడ్ ఐ) కోడి పొట్టు తీగ/కోతి మొలతాడు తీగ (నూగు ఆకుల తిప్పతీగ : టినొస్పొరా సైనెన్సిస్) ఆకు రసం కంటి చుక్కలుగా ఉపయోగిస్తారు.

పాపిడి మొక్క (పావెట్టా ఇండికా) కాయ గానీ, కొమ్ము పాపిడిమొక్క (టరెన్నా ఏసియాటికా) కాయ గానీ ఒక్కటంటే ఒక్కటి గుటుక్కున మింగేస్తే ఒక సంవత్సరం వరకు కళ్ళకలక రాదని ఢంకా బజాయించాడు పాయం బుల్లెయ్య అనే కోయవెజ్జు ఫ్రం గుర్రాయి గూడెం ఆఫ్ పాల్వంచ! అలాగే గొలుగు (గ్లైకాస్మిస్ పెంటాసిల్లా) పండ్లు తిన్నా కళ్ళకలక రాదన్నారు.

కూనమొక్క (పాలిగోనం గ్లాబ్రం) కణుపులతో చేసిన దండను మెడలో వేసి రెండు రోజులు ఉంచితే చిన్న పిల్లలకు వచ్చే కళ్ళకలక తగ్గుతుందని కరీంనగర్ జిల్లాలోని మంథని అడవుల్లో తిరుగాడే ముత్తరాసి వెజ్జు రాలు చెప్పింది.

సానిపాయి అడవిబిడ్డలు కంటి పొరల వలన కళ్ళు మసగ్గా ఉంటే కుక్క తులసి (ఆసిమం కానం) గింజల్ని నూరి రసం తీసి కంటి చుక్కలుగా వాడతారు.

కనురెప్పల సందుల్లో అయిర పొక్కులు వస్తే తగరిస మొక్క (కేసియా టోరా) ఆకు రసాన్ని కంటి చుక్కలుగా వాడి తగ్గించుకుంటారు.

ఊడుగ పళ్ళు

కళ్ళు దురదపెడితే సన్నాసి మొక్క (పిచ్చి కుసుమ : అర్జిమోన్ మెక్సికానా) పాలు రెప్పలకు రాస్తారు.

శ్రీకాకుళం జిల్లాలోని మిలియాపుట్, జాదుపల్లి అడవిబిడ్డలు కళ్ళు మంటతో గరగరలాడుతూ నీళ్ళు కారితే, పులిచేరు మొక్క (ఫిల్లాంథస్ రిటిక్యులేటస్) లేత రెమ్మను తెంపితే వచ్చే సొనను (ద్రవాన్ని) కంటి చుక్కలుగా ఉపయోగించి గరగరలూ, మంటా తగ్గించుకుంటారు.

కండ్లు బాగా కనబడడానికి పచ్చి కొండతామర తివ్వ (స్పైలాక్స్ జెలానికా) వేళ్ళు తింటారు. విజయనగరం జిల్లాలోని సీలకంతాపురం యెగువ కొండల్లో ఉన్న టొంపలపాడు సవరబిడ్డలు.

రేచీకటి తగ్గడానికి నల్లగాచి మొక్క (కామంచి) ఆకులను మెత్తగా నూరి కనురెప్పలకు రాసుకుంటారు.

వనమూలికలతో ఓషధీయుక్తమైన కాటుక తయారు చేసుకోవడంలో అడవిబిడ్డలు వారికి వారే సాటి!

యాంటి వైరల్ కాటుక!

1983లో కరీంనగర్ జిల్లా మహదేవపూర్‌కి దగ్గరలో ఉన్న చింతకాని గ్రామం నుండి అడవులకు అడ్డుపడిపోయి కనకనూరు అనే గిరిజన పల్లె చేరుకున్నాను. అక్కడ పులిసె సాయిత్రి మాయా మర్మం లేకుండా తనకు తెలిసిన మూలికా వైద్యాన్ని వివరించింది. అందులో నాకు బాగా నచ్చినది 'ములుపుచ్చ' గింజల కాటుక. ములుపుచ్చ అనగానే అందరి దృష్టి అప్పుడప్పుడూ పొలాల పక్కా, రోడ్ల పక్కా కనబడే చిన్న చిన్న ముళ్ళతోనో, బొడిపెలతోనో పెరిగే చేదుగా ఉండే బుడమకాయల మీద పడడం సహజం! కాని సాయిత్రి చెప్పిన ములుపుచ్చను కొన్ని ప్రాంతాలలో 'పిచ్చి కుసుమ' అనీ, మరికొన్ని ప్రాంతాలలో 'సన్నాసి మొక్క' 'పీల ధత్తూర', 'ముండ్ల సొన' అనీ పిలుస్తారు.

''పిచ్చి కుసుమ గింజల్ని సన్నని మంటలో మాడేలా వేపి, పలుచని గుడ్డలో మూటగట్టి, కొద్దిగా నీళ్ళు పోసిన పళ్ళెంలో పెట్టాలి. అలా కొంతసేపు నానిన తరువాత ఆ మూటను పళ్ళెంలో నొక్కిపట్టి రుద్దితే నల్లని సారం దిగుతుంది. అలా దిగిన సారాన్ని నీడలో ఆరబెట్టగా తయారైన కాటుకను ఓ చిప్పలో భద్రపరుచుకుని, రోజూ కంటి రెప్పలకు రాసుకోవాలి. ఆవిధంగా కళ్ళను గాలి పీడల (వైరల్ ఇన్‌ఫెక్షన్స్) నుండి కాపాడుకోవచ్చు.''

ములుపుచ్చ గింజలతో కాటుక చేసే మరో పద్ధతిని కూడా పులిసె సాయిత్రి చెప్పకుండా ఆపుకోలేకపోయింది! ''మాడ్చిన గింజల్ని మెత్తగా చూర్ణించి, నువ్వుల నూనెలో కలిపి, ప్రమిదలో వేసి వత్తిని వెలిగిస్తే వచ్చే మసిని కాటుకలాగా వాడుకోవచ్చు.'' పులిసె సాయిత్రికి జేజేలు! ఈ కాటుక తయారీకి 'ఇంటలెక్యువల్ ప్రాపర్టీ రైట్స్' సాయిత్రికే చెందాలి.

మరికొన్ని కాటుక చికిత్సలు

గుంటగలగరాకు (ఎక్లిప్టా ఆల్బా)ను బాగా కమ్మి, రసం తీసి దాన్ని సన్నని నూలుగుడ్డకు పట్టించి ఆరబెట్టాలి. ఆరిన గుడ్డను కాల్చగా వచ్చిన బూడిదను చిన్న కర్ర పిడతలో వేసి, తగినంత (నాలుగైదు చుక్కలు) ఆముదం కలిపి కాటుక చేసుకుని కనురెప్పలకు రాసుకుని కళ్ళు విప్పారి కాంతులు వెదజల్లేలా చేసుకుంటారు.

ఓ కత్తిని ఎర్రగా కాల్చి కలబంద (అలో బర్బడెన్సిస్) మట్ట (ఆకు)ను పొడిస్తే వచ్చే నల్లని సారాన్ని మూడు నెలల వయసు వరకు ఉన్న బిడ్డల కళ్ళకు కాటుకలా వాడి, గాలి పీడల నుంచి కాపాడి కళ్ళు విప్పారేలా చేస్తారు కడప జిల్లాలోని యెంటికుంట యేనాది బిడ్డలు.

కంచుపళ్ళెం అడుగు భాగానికి పొడపత్రి (జిమ్నిమా సిల్వెస్టర్) ఆకు రసం రాసి, దానికి ఆముదం దీపం వెలిగించగా వచ్చే మసి అంటుకునేలా పట్టుకోవడం వల్ల, రసంలో కలిసి దట్టంగా పేరుకున్న మసిని ఈతాకుతో గీకి, ఒకటి రెండు చుక్కలు ఆముదం కలిపి, కాటుక భరిణలోకి మార్చుకోవాలి. అలా తయారైన కాటుకను రోజూ పెట్టుకుంటే కండ్లకు గాలిపీడలు సోకవు. అలాగే పొడపత్రి ఆకుల రసంలో దూది వత్తులు వేసి, ఎండబెట్టి ఆ వత్తులను ఆముదం ప్రమిదలో వేసి వెలిగిస్తే వచ్చే పొగ మసిని కూడా కాటుకలా ఉపయోగించుకోవచ్చు.

పాపికొండల్లో కోయలు కాటుక కాడ (దూసరి తీగ : కాక్యులస్ హిర్స్యూటస్) ఆకు రసంలో తెల్లని గుడ్డను వేసి దానిని ఎండబెట్టి, కాల్చి, ఆ బూడిదలో తగినంత ఆముదం వేసి, కాటుకలా వాడుకుని కండ్ల కలకను తగ్గించుకుంటారు.

– కొప్పుల హేమాద్రి, 98482 96865

వెండితెర బంగారం - 16

దక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమలో 'డ్రీమ్‌గర్ల్' అని పిలిపించుకున్న మొదటి తార టి.ఆర్. రాజకుమారి. ఈమె నటించిన 'మనోహర' (1954) చిత్రంలోని స్టిల్ ఇది. ఎల్.వి. ప్రసాద్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రంలో ఆమె వసంతసేనగా 'జీవించింది'. ఈ చిత్రాన్ని ఆంధ్రదేశంలో నాటకంగా ప్రదర్శించినప్పుడల్లా ఆ పాత్రని జి.వరలక్ష్మి వేసేది.

1922లో జన్మించిన ఈమె పూర్తి పేరు తంజావూరు రంగనాయకీ రాజకుమారి. తన పిన్ని ఎస్.పి.ఎల్. ధనలక్ష్మి (తమిళనటి) వల్ల సినిమారంగానికి పరిచయమైంది. రాజకుమారి మొదటి సినిమా 'కుమార కుళోత్తుంగన్' (1941). 'కచదేవయాని' చిత్రంతో తారాపథానికి వెళ్లింది. 'మంత్రావతి', 'సూర్యపుత్రి', 'మనోన్మణి', 'హరిదాస్', 'కృష్ణభక్తి' చిత్రాలు రాజకుమారిని ఆనాటి కుర్రకారుకు కలలరాణిని చేశాయి. 1948 లో విడుదలై సంచలనాత్మక విజయం సాధించిన జెమినీ వారి 'చంద్రలేఖ'లో ఈమే కథానాయిక. ఈ చిత్రం అటు తమిళనాడులోనే కాక, ఆంధ్రదేశంలోనూ రజతోత్సవం జరుపుకుంది. దాంతో రెండు భాషల్లోనూ రాజకుమారి పేరు మారుమ్రోగింది.

ఈమె కుటుంబమంతా సినిమా కుటుంబమే. అక్క ఒక తమిళనటి. అక్క కూతురు కుచలకుమారి ప్రసిద్ధ సినీ నర్తకి. సోదరుడు రామన్నతో పాటు మరో సోదరుడు టి.ఆర్.చక్రపాణి కూడా నిర్మాతే. రామన్న భార్యలు బి.ఎస్. సరోజ, ఇ.వి. సరోజ ఇద్దరూ నటీమణులే. రాజకుమారి చెల్లెలి కూతుళ్లే మొన్నటి తరం శృంగార తారలు జ్యోతిలక్ష్మి, జయమాలిని. రాజకుమారి వైభవంగా బతికిన రోజుల్లో మద్రాసు టి.నగర్ పాండీబజార్‌లో తన పేరిట 'రాజకుమారి టాకీసు' అని ఒక సినిమాహాలు కట్టించింది. ఇప్పుడు ఆ థియేటర్ స్థానంలో పెద్ద పెద్ద వాణిజ్య సముదాయాలు వెలిసినా, ఇప్పటికీ 'రాజకుమారి థియేటర్ దగ్గర' అని చెప్పుకుంటారు.

శిల్పసుందరిలా తీర్చినట్టుండే రాజకుమారిని విధి చిన్నచూపు చూసింది. చివరి రోజుల్లో కుష్ఠు వ్యాధి వచ్చింది. దీంతో ఎవరినీ కలిసేది కాదామె. మరీ ఆత్మీయులెవరైనా వస్తే తెర చాటు నుంచి మాట్లాడేది. రాజసం, దర్పం, హొయలు, కవ్వించే కళ్లు, పదే పదే చూడాలనిపించే స్ఫురద్రూపం ఇవన్నీ కలబోసినట్లుండే రాజకుమారి 20.9.1999న మరణించింది. నటించింది తక్కువ చిత్రాలే అయినా కొన్ని దశాబ్దాలకు తరగని కీర్తిని ఆర్జించుకున్న నటి ఆమె.

నిర్వహణ : డా. కంపల్లె రవిచంద్రన్ , 98487 20478

RA POWERGEN ENGINEERS PRIVATE LIMITED, Head Office & Regd. Office: BANGALORE. Mfg. Units: Channapatna (KA), Tiruchirapalli (TN)

FACTORY: R.A. POWERGEN ENGINEERS PVT. LTD, Survey No. 689, Sai Geetha Ashram Road, Devaryamjal Village, Shameerpet Mandal, Ranga Reddy District - 500 014.

Corp.Office: # 5-2-220m, 2nd Floor, Sri Padmavathi Towers, Distillery Road, Hyderbasthi, Ranigunz, Secunderabad - 500 003. Ph: 040 - 27542274 /1239.

HYDERABAD: Durga Prasad, AGM, Marketing-98486 15020, M.Ramesh Babu, Manager, Marketing - 98486 15026, KARIMNAGAR: Mr.Dharasingh - 98486 26400, NIZAMABAD: Mr. Sangramsingh -99486 13700, KHAMMAM: Mr.Ajay Kumar - 87908 87652, Mr.Lal Bahadur - 87908 87650, WARANGAL & NALGONDA: Mr.Durga Prasad - 98486 15020, MAHABOOBNAGAR: Mr.Ramesh Babu - 98486 15026, VIJAYAWADA: Mr.Ravi Chandran, AGM - 84980 96734, Mr.Srinivas, Branch Manager - 99486 13800, Mr.Avinash - 95538 33444, WEST GODAVARI: Mr.Chandra Shekar - 98486 18433, GUNTUR: Mr.Karunakar - 99487 00197, NELLORE: Mr.Vivek - 99487 88817, ONGOLE: Mr.Hussainalah - 99124 16111, VIZAG: Mr.K.Ravichandran, AGM - 84980 96734, Mr.U.M.Rao, Br.Mgr - 98487 88814, KAKINADA: Mr.P.Sudeer Kumar - 96424 17787, Mr.Shravan Kumar - 98487 88815, SRIKAKULAM: Mr.Mallikarjun - 99486 71400, KURNOOL: Mr.K.Ravichandran, AGM - 84980 96734, M.V.Suresh, Br.Mgr - 99487 88815, KADAPA: Mr.Kiran Kumar - 99124 19111, TIRUPATHI: Mr.Nageshwar - 99124 18111, ANANTHAPUR: Mr.Prabhakar - 98486 02300, RAJAMUNDRY: Mr.Rajeev-9951169333. *Other State Branches: Hubli | M'lore | Pune | Kochi. Tamil Nadu: Chennai | Madurai | Coimbatore | Tirunelveli.*

18 ఆగస్టు 2013

ఆదివారం ఆంధ్రజ్యోతి

ఔటాఫ్ 'బాక్స్'... ఆలోచించండి!

5 ఈ వారం కథ
యాళ్‌పాణం గోస

11 పేరులో ఏముంది?
సంపద

16 వెండితెర బంగారం
నిర్మలమ్మ



'చిన్ని చిన్ని ఆశ ... చిన్నదాని ఆశ' పాటకు పేరడి

చిన్ని చిన్ని దోశ
పలచగా పోశా
ఉల్లిపాయ కోశా
దానిపై వేశా
పైన వెన్న రాశా
తినమని కూశా
రావేల ఈశా .. ఓ తిరుమలేశా ... //చిన్ని//

కూరతో బాటు
చెట్నీ ఉండాలి
సాంబారుతోటి కలిపి కొట్టాలి
తినడానికంతా క్యూలు కట్టాలి
తిన్నవారంతా జేలు కొట్టాలి
నలభీమపాక బిరుదు ఇవ్వాలి //చిన్ని చిన్ని//

ఛాయా 'చిత్రం'

'బ్రెడ్' డాగ్



క్యా డైలాగ్ హై

"చూడమ్మా .. సింగిల్ కొట్టాలి అనుకున్నవాడు ఫీల్డర్‌ని చూసి ఆడతాడు. నాలాగ సిక్స్ కొట్టాలి అని ఫిక్స్ అయినవాడికి ఫీల్డర్ ఎక్కడున్నా పెద్దగా ఏ ఫీలింగ్ ఉండదు"

– అత్తారింటికి దారేది (నెట్ నుంచి)

పొట్టగడిచేదెట్టా?!

"పది మంది గుమిగూడిన గుంపులోకి వెళ్తున్నప్పుడు చేతులు వణుకుతున్నాయి డాక్టరుగారూ" చెప్పాడు గంగారాం.

"దీనికి మందులెందుకయ్యా .. గుంపులోకి వెళ్లడం మానేస్తే సరి" చెప్పాడు డాక్టర్ నిత్యానందం.

"అదెలా కుదురుతుంది? నేను చేసేది జేబుదొంగ వృత్తి కదా" నిజాయితీగా బదులిచ్చాడు గంగారాం.

ఉపాయం ఉంది నాయనా ..

"ఇదేం దిక్కుమాలిన థియేటరండి బాబూ ... ఒకటే ఎలుకలు ... కాళ్ల మీద పారాడుతున్నాయి తెలుసా" సినిమా చూస్తున్నవాడు మధ్యలో వెళ్లి థియేటర్ మేనేజర్‌ని నిలదీశాడు వీర బాబు.

"అందుకే గదండీ .. ఆట మొదలవగానే ఎలుకల్ని తింటాయని రెండు పాముల్ని హాల్లో వదిలాము" గొప్పగా చెప్పాడు మేనేజర్.

చిట్కా

"మా ఆవిడ నెల రోజులుగా నాతో అస్సలు పోట్లాడ్డం లేదు తెలుసా ..."

"అరె .. అదెలా?"

"కోపంలో ఉన్నప్పుడు నీ ముఖం నిండా ముడతలు కనిపిస్తున్నాయి తాయారూ ... " అని చెప్పా.

బొమ్మలు: సన్.రాజశేఖర్

మూకాభినయమేల?

"డాడీ .. మా స్కూల్లో వేయబోయే డ్రామాలో నాక్కూడా ఒక పాత్ర ఇచ్చారు?" ఉత్సాహంగా చెప్పాడు చింటూ.

"ఏ పాత్ర?"

"తండ్రి పాత్ర"

"బొత్తిగా మాటల్లేనిది ఎందుకు తీసుకున్నావురా?" సాలోచనగా అన్నాడు కూర్మారావు.

విలువైన మాట

"మన మాటకు విలువ ఎప్పుడు వస్తుందో ఏమిటో " వాపోయింది ప్రేమలత.

"సెల్ బిల్ కట్టినప్పుడల్లా వస్తుంది కదే" తపేమని చెప్పింది సక్కుబాయి.

బాజా మోగే యోగం లేదా?

"నీ జాతకం అద్భుతంగా ఉందయ్యా ... భవిష్యత్తులో వాజ్‌పాయి, అబ్దుల్‌కలాం అంతటి గొప్పవాడివి అవుతావు" చెప్పాడు జ్యోతిష్యుడు.

"అంటే ఈ జన్మకి నాకు పెళ్లియోగం లేదా?" నీరుగారి పోయాడు బ్రహ్మానందం.

రాలగొట్టారు

"ఆశ్చర్యంగా ఉందే ... కోడిని కోసుకుతింటే పన్ను ఊడిందా? ఇలాంటి కేసు చూడ్డం ఇదే మొదటిసారి" అన్నాడు డెంటిస్టు.

"నేను కోసుకుతింది నా కోడి కాదండి. పక్కింటాళ్లది" సిగ్గుపడుతూ చెప్పాడు ఆంజనేయులు.

లోగుట్టు నాకే ఎరుక

"చివరికి ఒక అనాథని పెళ్లాడావన్నమాట. నీలో ఇంత గొప్ప సంస్కర్త దాగి ఉన్నాడని ఇన్నాళ్లూ కనుక్కోలేకపోయాను" అభినందించాడు రామనాథం.

"అబ్బే ... అనాథ అయితే చీటికీ మాటికీ పుట్టింటికి వెళ్లదని" అసలు విషయం చెప్పాడు సోమనాథం.

రోగం కుదిరించు

"మొన్న నా పక్కసీటు భజగోవిందం లవ్ లెటర్ రాశాడని బాస్‌తో చెబితే వాడిని డిస్మిస్ చేశాడా ... మరిప్పుడు మా బాసే లవ్ లెటర్ రాశాడు .. ఎవరికి చెప్పుకోనే" బావురుమంది భారతి.

"వాళ్లావిడకి ..." సలహా ఇచ్చింది హారతి.

కామెంట్

టీమిక టీమిక టీమిక

'గింపుఊరే గింపుఊరే గింపుఊరే' అని అరుచుకుంటూ ఇంట్లోకి వచ్చాడు ఒక పిల్లాడు.

వాడి వెనక ఓ పదిమంది ఉన్నారు.

'ఏం భాషరా అది?' తిట్టింది వాడి అమ్మమ్మ.

'అవునమ్మమ్మా. ఇంకా రోకోరాస్తా, వార్పువంట, హారంమానవ కూడా జరుగుతున్నాయి' చెప్పారు ఆ పిల్లలు.

'అరె... ఏమిటా మాటలు! వెళ్ళండి స్కూలుకు' తల్లి కలగజేసుకుంటూ అంది.

'కాట్‌బాయ్ కాట్‌బాయ్ కాట్‌బాయ్ జరుగుతోందని మర్చిపోయారా ఆంటీ' పిల్లలు ఒక్కుమ్మడిగా అరిచారు.

'కాస్త అర్థమయ్యేట్టు చెప్పండ్రా' బతిమాలాడు తాతయ్య.

'దోళనఆం దోళనఆం దోళనఆం... జడిఅల జడిఅల జడిఅల' అని అరుచుకుంటూ వెళ్ళిపోయారు వాళ్ళు.

'ఏం చెపుతున్నారూ...' పెద్దాయన కూతుర్ని అడిగాడు.

'వాళ్ళకు అర్థమైతే కదా మీకు అర్థమయ్యేలా చెప్పడానికి' విసుక్కుంది ఆమె.

★★★

'టీవీలో ఏం చెపుతున్నారు?' ఇంటికి రాగానే భార్యనడిగాడు ఆ ఇంటాయన.

'కమిటీఆంటోని కమిటీఆంటోని కమిటీఆంటోని'

'నాయకులేం చేస్తున్నారట?'

'పోస్తున్నారుతల పోస్తున్నారుతల పోస్తున్నారుతల'

'ఏమిటా తిరకాసు మాటలు?'

'ఎవరివి కాసుతిర కాసుతిర కాసుతిర మాటలు? వాళ్ళవా నావా' గుడ్లురిమింది ఆమె.

'సరే...సరే. అంత కోపమెందుకు? వాళ్ళలా తిరగేసి చెప్పావు సరే ఒక్కోటి మూడేసి సార్లెందుకు?'

'ఏమో నాకేం తెలుసు! పిల్లలందరూ ఈ మధ్య అలాగే మాట్లాడుతున్నారు. రాష్ట్రంలోని మూడు ప్రాంతాల వాళ్ళకూ అర్థం కావాలనేమో'. ■

విశేషం

కళ్లు పెట్టి జంతువును చేస్తాడు

ఎండిన మోడు, చెట్టు వేర్లు, కొమ్మలు... రామస్వామి కంట్లో పడ్డాయంటే అవి కచ్చితంగా కళాఖండాలుగా మారిపోతాయి. ఈ సరదా ఆయనను 2 వేల కళాకృతులకు యజమానిని చేసింది. చెట్టు కొమ్మనిగానీ, మోడునుగానీ చూడగానే రామస్వామి బుర్రలో ఏదో ఒక జంతువు ఆకారం తళుక్కున మెరుస్తుంది. అంతే... దానికి కొన్ని నగిషీలు చెక్కి అద్భుతమైన కళాఖండంగా మారుస్తాడు.

మధురై (తమిళనాడు) సమీపంలో ఉన్న టి.కల్లుపట్టిలో చిన్న స్వీట్‌హౌస్‌ను నడిపే రామస్వామి (70)కి ఈ కళ పట్ల 30 ఏళ్ల క్రితం మక్కువ ఏర్పడింది. చిన్నతనంలోనే వినాయక చతుర్థి సమయంలో మట్టితో చిట్టి చిట్టి బొమ్మలు తయారు చేసి తన స్నేహితులకు బహుమతిగా అందించేవాడు రామస్వామి. వాటిని చూసి అంతా మెచ్చుకున్నారు. అయితే పెద్దయ్యాక వ్యాపారంలో మునిగిపోవడంతో తనలో దాగివున్న కళను వెలికితీసే అవకాశం ఆయనకు ఎప్పుడూ కలగలేదు. ఒకరోజు కలప అవసరం ఉండి ఆయన కట్టెకోత మిషన్ (సా మిల్)కు వెళ్లాడు. అక్కడ దుంగలన్నీ చిందరవందరగా పడేసి ఉన్నాయి. వాటిలో 40 కిలోల బరువున్న ఓ దుంగ రామస్వామిని విపరీతంగా ఆకట్టుకుంది. అది అచ్చంగా ఏనుగు షేపులో కనిపించిందాయనకు. దానికి రెండు గోళీ కళ్లను అమర్చితే... జీవం ఉట్టిపడే ఏనుగులా మారింది. వెంటనే దానిని తన ఇంటికి తెచ్చుకున్నాడు. ఆ కళాకృతిని చూసి అందరూ మెచ్చుకోవడంతో రామస్వామికి ఈ కళ పట్ల ఆసక్తి పెరిగింది. చెట్టు కొమ్మల సహజత్వం చెడకుండానే దానిని జంతువు ఆకారంలోకి తీసుకురావడానికి ఆయన ప్రయత్నిస్తాడు. దానికి అవసరమైతేనే మెరుగులు పెడతాడు. ఈ 30 ఏళ్లలో రామస్వామి 2 వేలకు పైగా కళాకృతులను తయారుచేశాడు. వాటిలో ఏనుగులు, ఒంటెలు, బాతులు, జింకలు, డైనోసర్లు, డాల్ఫిన్ల వంటి ఎన్నో

జంతువులున్నాయి. ఇవే కాకుండా బౌలర్, బాట్స్‌మన్, అంపైర్‌లతో కూడిన క్రికెట్ టీమ్ కూడా ఈ గుంపులో దర్శనమిస్తుంది. మొత్తానికి ఆయన ఇల్లు చిన్నపాటి మ్యూజియాన్ని తలపిస్తుంది. వీటన్నింటిలోకి ఆయనకు ఏనుగంటే ప్రత్యేకాభిమానం. అందుకే వివిధ సైజుల్లో సుమారు 20 దాకా ఏనుగులు రామస్వామి ఉడెన్ మ్యూజియంలో ఉన్నాయి. ''చెట్టు కొమ్మలు కానీ యండి, ఎండిన మాను కానివ్వండి... కళాదృష్టితో చూస్తే వాటిలో ఏదో ఒక జంతువు షేప్ కనిపిస్తుంది. దానికి సరైన ప్లేసులో రెండు కళ్లు పెడితే చాలు... అది జంతువులాగో, పక్షిలాగో మారుతుంది'' అంటాడు రామస్వామి. వివిధ జంతువులు, పక్షుల ఆకారాలను స్టడీ చేసేందుకు ఆయన తరచూ అనిమిల్ ప్లానెట్, డిస్కవరీ చానళ్లను చూస్తుంటాడు. ఈ కళతో రామస్వామి సంఘసేవ కూడా చేస్తున్నాడు. తను రూపొందించిన కళాఖండాలతో ఎగ్జిబిషన్లు ఏర్పాటుచేసి, తద్వారా వసూలైన మొత్తాన్ని కార్గిల్, గుజరాత్ భూకంప బాధితులకు విరాళంగా ఇచ్చాడు. ప్రస్తుతం రామస్వామి కొడుకు అయ్యన్ పెరుమాళ్ తండ్రి వారసత్వాన్ని కొనసాగించడం మరో విశేషం. ■

ఈవారం కవిత

ఆమె లేదు

అంతే కదా!
మృత్యువుతో యుద్ధం చేసి
ఎవరు మాత్రం గెలవగలరు

ఒక దశాబ్దకాలపు
సుదీర్ఘ యుద్ధం
ఈ రోజే ముగిసింది
పోరాడి పోరాడి అలసిపోయిన చిన్నమ్మ
ఇప్పుడు ప్రశాంత వదనంతో నిద్రపోతోంది
ఆ నిద్ర వెనుక
ఎన్ని ఆరాటాలో ఎన్ని పోరాటాలో
ఎన్ని సంతోషాలో ఎన్ని దుఃఖాలో
ఎన్ని వేదనలో ఎన్ని శోధనలో
ఇప్పుడన్నింటికి శాశ్వత విరామం

ఆమె జీవితంతో చేసిన సమరం కంటే
దేహంతో చేసిన సమరమే ఎక్కువ

మరణం – ఓడిన ప్రతిసారీ
అంతిమ విజయం తనదేనన్న పట్టుదలతో



బొమ్మ: ఆర్టిస్ట్

తిరిగి తిరిగి దాడి చేసేది
ఆమె ఇప్పుడు శాశ్వతనిద్రలోకి వెళ్లింది
ఆమెను వేధించిన, శాసించిన రాచపుండు
ఆమెతోబాటే నిద్రపోతోంది

ఓ అరవై యేళ్ల జీవన ప్రయాణంలో
ఆమెకెదురైన పూలూ ముళ్లూ
రాళ్లూ రప్పలూ చెట్లూ చేమలూ
ఇంటిముందు పరుచుకొన్న నిద్రగన్నేరు
మొదలు నిమ్మ చెట్టువరకూ
ఆమె వెళుతున్న చివరి మజిలీ
దారిపొడుగునా నిలిచి
ఆమెకు వీడ్కోలు పలుకుతున్నాయి

అందర్నీ ఒకే విధంగా ప్రేమించిన
ఆమె చేతి స్పర్శలోని
ఆమె పెట్టిన గోరుముద్దల్లోని
ఆమె చెప్పిన మాటల్లోని ఆనవాళ్లు
నా చుట్టూ తిరుగుతూనే ఉన్నాయి

ఆమె వెళ్లిపోయిన తరువాత
ఇన్నాళ్లూ తనతో నడిచిన కాళ్లూ
తనకు చేయూతనిచ్చిన చేతులూ
నిర్జీవాలైపోయాక
ఆయన అలా శూన్యంలోకి చూస్తూ
ఉండిపోయాడు

ఆమె ఉన్నప్పుడు అన్నింటికి ఆమెపై
ఆధారపడ్డ ఆయనకు
మాటల భరోసా తప్ప ఆమెను ఇవ్వలేం కదా

ఆమె జ్ఞాపకాల్లోని కొన్ని స్పర్శల్ని
మా చేతుల్లోకి తీసుకొని ఆయనకు అద్దాలి
ఎప్పటికీ ఆయనకు వెలుగునివ్వకపోయినా
ఎన్నో కొన్ని పగటి ముక్కల్ని ఆయనకు
అంటించాలి
ఆమె జ్ఞాపకాలతో పాటు ఆయననూ
పొదివి పట్టుకోవాలి

– బండ్ల మాధవరావు,
88976 23332

ఆగస్టు 18 నుండి 24 వరకు డా. పి.ఎ. రామన్

మేషం: అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

వేడుకలు, శుభకార్యాల్లో ప్రముఖంగా పాల్గొంటారు. మీ రాక బంధుమిత్రులకు సంతోషం కలిగిస్తుంది. అయినవారికి విలువైన కానుకలు చదివించుకుంటారు. పనులు, కార్యక్రమాలు మందకొడిగా సాగుతాయి. ఆదాయ వ్యయాలు సంతృప్తికరం. శనివారం నాడు ఇతరుల విషయాల్లో జోక్యం తగదు. వ్యాపారాల్లో స్వల్ప ఆటంకాలుంటాయి. వృత్తి, ఉద్యోగ బాధ్యతల్లో మార్పులుంటాయి.



వృషభం: కృత్తిక 2,3,4; రోహిణి, మృగశిర 1,2 పాదాలు

ఆర్థిక స్థితి ఫర్వాలేదనిపిస్తుంది. కుటుంబ, ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. మీ అవసరాలకు కావలసిన ధనం సర్దుబాటు చేసుకుంటారు. ఆది, సోమవారాల్లో పనులు అనుకున్న విధంగా సాగవు. ఆహార, ఆరోగ్య విషయంలో జాగ్రత్త. నూతన పెట్టుబడులు, వ్యాపారాల విస్తరణలు, కాంట్రాక్టులు అనుకూలిస్తాయి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణం క్షేమం కాదు.

మిథునం: మృగశిర 3,4; ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పాదాలు

పట్టుదలతో శ్రమించి అనుకున్నది సాధిస్తారు. గృహంలో సందడి నెలకొంటుంది. ఒక శుభకార్యాన్ని దిగ్విజయంగా పూర్తి చేస్తారు. మానసికాందోళన తొలగి ప్రశాంతత నెలకొంటుంది. మంగళ, బుధవారాల్లో నగదు చెల్లింపులు, స్వీకరణలో మెలకువ వహించండి. ఒప్పందాలు, సంప్రదింపులు ఫలిస్తాయి. పెద్దల గురించి ఆందోళన చెందుతారు. లీజు, ఏజెన్సీలకు అనుకూలం.

కర్కాటకం: పునర్వసు 4వ పాదం; పుష్యమి, ఆశ్లేష

వృత్తి, ఉపాధి పథకాల్లో నిలదొక్కుకుంటారు. యత్నాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. ప్రముఖుల ఇంటర్వ్యూ అనుకూలిస్తుంది. అవగాహన లేని విషయాలకు దూరంగా ఉండాలి. ఆది, గురువారాల్లో చేపట్టిన పనులు మొండిగా పూర్తి చేస్తారు. వ్యాపారాల్లో నష్టాలు తొలగి లాభాలు గడిస్తారు. భాగస్వామిక ఒప్పందాల్లో ఏకాగ్రత వహించండి. తొందరపాటు తగదు.

సింహం: మఘ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

వ్యవహారాలు, ఆర్థిక లావాదేవీలు సమర్థంగా నిర్వహిస్తారు. మీ నిజాయితీపై అందరికీ నమ్మకం కలుగుతుంది. సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. మంగళ, శనివారాల్లో విలువైన వస్తువులు, పత్రాలు చేజారిపోయే ఆస్కారం ఉంది. ఆదాయ వ్యయాలు ఫర్వాలేదనిపిస్తాయి. కుటుంబ సమేతంగా వేడుకలు, శుభకార్యాల్లో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాల్లో ఆటంకాలు అధిగమిస్తారు.



కన్య: ఉత్తర 2,3,4; హస్త, చిత్త 1, 2 పాదాలు

అప్రయత్నంగా ఒక అవకాశం కలిసివస్తుంది. బంధువులతో సత్సంబంధాలు నెలకొంటాయి. ఖర్చులు పెరిగినా తట్టుకుంటారు. వ్యవహార ఒప్పందాల్లో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. అనుభవజ్ఞులతో సంప్రదింపులు జరుపుతారు. గురు, శుక్రవారాల్లో మీపై శకునాల ప్రభావం అధికం. సొంత వ్యాపారాలే అనుకూలం. మీ గౌరవానికి భంగం కలగకుండా జాగ్రత్త వహించండి.

తుల: చిత్త 3,4; స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు

మీ పథకాలు, ప్రణాళికలు సామాన్య ఫలితాలిస్తాయి. శుభకార్యాల్లో బంధువుల వైఖరి నిరుత్సాహం కలిగిస్తుంది. శనివారం నాడు వ్యవహారాలు, సంప్రదింపులు అనుకున్న విధంగా సాగవు. పనుల సానుకూలతకు బాగా శ్రమించాలి. ఖర్చులు అధికం. వృత్తి, ఉద్యోగ బాధ్యతల్లో తప్పిదాలు దొర్లే ఆస్కారం ఉంది. కలిసి వచ్చిన అవకాశాన్ని తక్షణం ఉపయోగించుకోండి.



వృశ్చికం: విశాఖ 4వ పాదం; అనూరాధ, జ్యేష్ఠ

ఆత్మీయులు, అయినవారితో ఉల్లాసంగా గడుపుతారు. సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. పోగొట్టుకున్న పత్రాలు, వస్తువులు తిరిగి పొందుతారు. శ్రమకు తగిన గుర్తింపు, ప్రతిఫలం లభిస్తాయి. పనులు, కార్యక్రమాలు వాయిదా వేసుకుంటారు. వ్యాపారాల్లో పురోభివృద్ధి గడిస్తారు. అవసరాలకు కావలసిన ధనం సమకూరుతుంది. ఉద్యోగస్తులకు పనిభారం.

ధనస్సు: మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

ఈ వారం మీ ఓర్పు నేర్పులకు పరీక్షా సమయం. లౌక్యంగా వ్యవహారాలు చక్కబెట్టుకోవాలి. కుటుంబీకులు, బంధువులతో చికాకులు తలెత్తుతాయి. ఆదాయ వ్యయాలకు పొంతన ఉండదు. ఆత్మీయుల సలహా పాటించండి. సంతానానికి ఉన్నత విద్యావకాశం లభిస్తుంది. వ్యాపారాల్లో ఒక నష్టాన్ని మరో విధంగా పూడ్చుకుంటారు. భాగస్వామిక ఒప్పందాల్లో కచ్చితంగా ఉండాలి.



మకరం: ఉత్తరాషాఢ 2,3,4; శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

కీలక వ్యవహారాల్లో సముచిత నిర్ణయాలు తీసుకుంటారు. ఆర్థిక విషయాల్లో మీ ఊహలు, అంచనాలు ఫలిస్తాయి. హామీలు, మధ్యవర్తిత్వాల వల్ల చిక్కుల్లో పడే ఆస్కారం ఉంది. వ్యాపారాల్లో ఆటుపోట్లు, పోటీని దీటుగా ఎదుర్కుంటారు. ఆది, సోమవారాల్లో పనులు సాగక నిరుత్సాహం చెందుతారు. విద్యార్థులు అల్లర్లు, ఆందోళనలకు దూరంగా ఉండడం శ్రేయస్కరం.

కుంభం: ధనిష్ఠ 3,4; శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

అప్రమత్తంగా ఉండాల్సిన సమయం. ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యం తగదు. అయినవారు, ఆత్మీయులను కలుసుకుంటారు. ఆదాయ వ్యయాలకు పొంతన ఉండదు. రుణాలు, చేబదుళ్ళు స్వీకరిస్తారు. మంగళ, బుధవారాల్లో మీపై శకునాలు, పట్టింపుల ప్రభావం అధికం. ఒక సమాచారం ఆందోళన కలిగిస్తుంది. పనుల్లో ఒత్తిడి, స్వల్ప ఆటంకాలు.



మీనం: పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

పరిస్థితులు ప్రోత్సాహకరంగా ఉంటాయి. కార్యసాధనలో జయం, శుభవార్తలు వింటారు. మీ అభిప్రాయాలకు ఆశించిన స్పందన లభిస్తుంది. ధన వ్యయంతో సమస్యలు పరిష్కరించుకుంటారు. గురు, శుక్ర వారాల్లో పనులు అర్ధంతరంగా ముగిస్తారు. చెల్లింపులు, నగదు స్వీకరణలో జాగ్రత్త. వృత్తి, వ్యాపారాల్లో నిలదొక్కుకుంటారు. ఇతరుల విషయంలో జోక్యం తగదు.

అంకెలతో అదృష్టం

ఐ.బి. సాహు
సెల్ : 95810 94208, 90142 48124

పుట్టిన ప్రతి మనిషికీ పేరుంటుంది. పేరొచ్చిన మహానుభావులూ, తృప్తికరమైన జీవితాన్ని అనుభవించే తెలివైన వారిలో 90 మంది పేరు మార్చుకున్నవారే!

ఇందిరాగాంధీ, శ్రీశ్రీ, రజనీకాంత్, బాపూ, ఇళయరాజా ఇలా ఎందరో... వీరంతా పేరు మార్చుకున్నవారే, పేరు మారినవారే! పేరు మారినంత మాత్రాన, పేరులో అక్షరాలు మారినంత మాత్రాన జీవితం మారిపోవడం... ఇదెలా సాధ్యం?

పేరులో వైబ్రేషన్ ఉంటుంది. అది ఆ పేరులోని అక్షరాల్లో నిక్షిప్తమై ఉంటుంది.

అయితే ఆ వైబ్రేషన్ పాజిటివ్ కావచ్చు, నెగెటివ్ కావచ్చు. తెలియనితనంతో పెట్టుకున్న పేరు నెగెటివ్ అయితే మనిషి ఆ వైబ్రేషన్ సుడిగుండంలో కొట్టుకుపోవాల్సిందే!

అందుకే మనిషికి కానీ, కంపెనీలకు కానీ, నామకరణం చేసేటప్పుడే పాజిటివ్ వైబ్రేషన్ పుష్కలంగా ఉండేలా చూసుకోవాలి.

నామకరణం ఏనాడో జరిగిపోయినా ఫర్వాలేదు, ఇప్పుడు పేరు మార్చి కానీ, అక్షరాలు మార్చి కానీ పాజిటివ్ వైబ్రేషన్‌లోకి తెచ్చుకుంటే జీవితం మరి సెలబ్రేషనే!

పాఠకులు ఈ క్రింది వివరాలను వ్రాసి పంపండి.

1. పేరు.....
2. పుట్టిన తేదీ .....

(తేదీ లేనివారు 1 నుండి 52 వరకూ ఏదో ఒక సంఖ్య వ్రాయండి.)

3. పుట్టిన సమయం .....

(లేకపోయినా ఫర్వాలేదు)

4. పుట్టిన ఊరు .....

(గ్రామమైన పక్షంలో దగ్గరలో ఉన్న పట్టణం)

ఎల్.ఆర్.కె., గుంటూరు

పేరులో మార్పు వివరించగలరు.

పేరులో కాంబినేషన్స్ తద్వారా ప్రస్ఫుటితం అయ్యే శక్తి స్థాయి, జన్మ విధాన వైబ్రేషన్స్‌లో గల కాంబినేషన్స్‌తో సింక్రనైజ్ కాబడే స్థాయి 40 శాతం కంటే తక్కువగా ఉంది. ఈ అసమానత జీవితంలో అన్ని అంశాలపై ప్రభావం 60-40గా గణించవచ్చు. ముందుగా మీ పేరులోని హెచ్ అక్షరం తీసివేయండి. ఉచ్చారణ పరంగాను, స్పెల్లింగ్ పరంగాను న్యూట్రల్ స్థాయిలో ఉన్న 'హెచ్' వల్ల పేరుకు ఎటువంటి శక్తి సమకూరదు. పూర్తి పేరులో మార్పు ఈవిధంగా ఉన్నది కాబట్టి మీ పేరు పూర్తిగా కోర్స్ రూపంలో వ్రాసినపుడు మాత్రమే మీ పేరును సింక్రనైజ్ చేయగలరు. మూడు సంవత్సరముల పాటు పేరును పూర్తిగా వ్రాయడం వలన పాజిటివ్ స్థాయిని సాధించవచ్చు.

గుర్తుంచుకోవలసిన విషయం ఏమనగా పది రోజులు వ్రాసి నాకు అద్భుతం జరగలేదనుకోవడం వెనుక శక్తి నెగెటివ్ శక్తే. మిమ్ములను వ్రాయనివ్వని శక్తి కూడా మీ ఛార్ట్‌లోని సింక్రనైజేషన్‌కు సరిపడని శక్తే. కోర్స్ నిర్ధారణ తరువాయి పూర్తి స్థాయిలో వ్రాయబడాలి. సంఖ్యా శాస్త్రంలో శక్తివంతమైన రెమిడీ పేరు వ్రాసుకోవడం. వ్రాసే ప్రయత్నం ద్వారా బ్రహ్మాంశాన్ని సాధించడం సంఖ్యాశాస్త్రంలో అంతర్గత భావన. జల సూర్య ఘటాకాశములకు ప్రత్యామ్నాయం, ప్రత్యాగ మనము ఉండవు. అదేవిధంగా పుట్టిన తేదీ, సమయాలకు ప్రత్యామ్నాయం లేదు. ఈ ప్రత్యామ్నాయం లేని అంశాలలో పేరులోని శక్తి మాత్రమే అంశ శబ్ద శక్తి ద్వారా మార్పును సాధిస్తుంది. అర్థమైన వారు పేరులో సూచింపబడే సాధనాంతరాలని సాధించి పొందుతారు. అర్థం కాని వారు సాధకాంశమా ఘటాకాశమా అంటూ కాలహరణం చేస్తుంటారు. ఇదే తేడా ఇంతే అంతరం!!!

నా పేరు నేనే ఎందుకు వ్రాయాలి అనే సందేహానికి సమాధానం ఒక్కటే. అక్షర శబ్దాన్ని బ్రహ్మ వాచకం అని అంటారు. అక్షర స్వభావాన్ని శబ్ద శక్తి ద్వారా ఉద్దీప్త మొనరించడం అనే ప్రక్రియ మీరు వ్రాయడం వల్ల సాధ్యం అవుతుంది.

జి.డి.ఆర్., తిరుపతి

నా పేరును బట్టి అదృష్ట సంఖ్య, అదృష్ట తేదీలు, అదృష్ట వారము, అదృష్ట దిక్కు సూచించగలరు. అదేవిధంగా నా పేరు పుట్టిన తేదీని అనుసరించి అదృష్ట నామాన్ని తెలుపగలరు.

మీ పేరు మూడు విధములుగా ఉంది. పూర్తి స్థాయిలో 88వ సంఖ్య మధ్య స్థాయిలో 62వ సంఖ్య అంత్య స్థాయిలో 38వ సంఖ్యగాను ఉంది. మీ పేరును బట్టి 7,8,2 అదృష్ట సంఖ్యలుగాను 7,25,8,17,26, 2,11,20,29 అదృష్ట తేదీలుగాను సోమ, శనివారములు అదృష్ట వారములుగాను, నార్త్, సౌత్ వెస్ట్ అదృష్ట దిక్కులుగాను నేను మీకు సలహా ఇవ్వాలి. ఈ విషయం అంతా మీరు ఏ పుస్తకంలో నుండైనా సంగ్రహించవచ్చు. మీరు ఉత్తరంలో వ్రాసిన విధంగా మీ పుట్టిన తేదీలో అన్ని సంఖ్యలు కలిపితే విధాన సంఖ్య 38గా వచ్చింది కాబట్టి 38 అదృష్ట సంఖ్య అని మీరు భావించడంలో తప్పే లేదు.

పుట్టిన తేదీ సంఖ్య 8 మొత్తంలో ఉంది కాబట్టి 8వ సంఖ్యకు సంబంధించిన ఏ సంఖ్యైనా మీకు అదృష్టాన్ని కలిగించవలసినదే అనడంలోను సందేహం లేదు. మరి మీ సందేహం వల్ల నాకు కలిగిన అభిప్రాయం 8,2 సంఖ్యల గురించి మీకు ఏర్పడిన అభిప్రాయ భావంలో అన్నీ అనర్థాలే అనే అంశం. మీ అదృష్ట సంఖ్యలు పైవేవి కావు. మీ పుట్టిన తేదీలో ఉన్న '8' గురించి ఆందోళన అవసరమే లేదు. ఐశ్వర్యం, శక్తి కారకం మీ వరకూ ఈ సంఖ్య. 8,2 సంఖ్యల కాంబినేషన్ మీ ఛార్ట్‌లో వివాహాన్ని ఇచ్చింది. ఈవిధంగా వివాహం ఈ కాంబినేషన్‌లోనే జరగడం అదృష్టం అనే చెప్పాలి. 8,3 కాంబినేషన్ మీ ఛార్ట్‌లో ప్రైవేటు సంస్థలో ఉద్యోగాన్ని స్థిరపరిచింది. ఇక్కడ మీకు 8 కాని 2 కాని, 3 కాని ఏరకమైన నష్టాన్ని ఆలస్యాన్ని కలుగనివ్వలేదు. అదేవిధంగా రిపీటెడ్‌గా 5,6,8,9,3,2 సంఖ్యలు ఆర్థికంగా మీకు అభివృద్ధిని ఇస్తూనే ఉంటాయి. ఇక్కడ కూడా 8 మీకు ఎక్కడా ఆటంకాన్నివ్వలేదు.

మీ ఛార్ట్‌లో వైబ్రేషన్ అనలైజేషన్ ప్రకారం 2,5,9 వైబ్రేషన్స్ మీకు ధనాభివృద్ధిని ఇవ్వడంలో అద్భుతంగా పనిచేస్తాయి. ఇక మీ పేరులో ఉన్న సంఖ్యలలో ఏ సంఖ్యా మీకు నెగెటివ్ భ్రమణాలను ఇవ్వట్లేదు కాబట్టి 8, 38, 62 సంఖ్యలు మీకు ఇబ్బంది కలిగించవు. ఉన్నతి అనే పదానికి అర్థం 6వ సంఖ్య ఇవ్వగలదు. సిగ్నేచర్‌గా వాడే పేరులో 24వ సంఖ్య ఎక్స్‌ప్లోర్ అయ్యే విధంగా వాడుకోవాలి. పూర్తి పేరులో ఎటువంటి మార్పు లేదు. 62వ సంఖ్య మీకు ఏ నష్టాన్ని ఇవ్వదు. 2,5,9 సంఖ్యల ప్రభావం మీ ధనాన్ని నిర్దేశించిన కాలం అంతటిలోను 62 మీకు ఏ సమస్య ఇవ్వలేదు. పూర్తి పేరు మార్చరాదు. మీరు మార్చుకోవలసిన పేరు మిమ్ములను పిలిచే పేరు.

ఇండివిడ్యువల్‌గా 38వ సంఖ్య పూర్తి స్థాయిలో మీకు పాజిటివ్ శక్తిని ఇవ్వలేదు కావున పేరు మొదటి పదంలో 'ఎం' అక్షరం చేర్చినట్లయితే 38వ సంఖ్య స్వతస్సిద్ధంగా ఇవ్వలేని శక్తిని 'ఎం' అక్షరం ఉద్దీప్తం చేస్తుంది. ప్రతిరోజు 42 సార్లు వ్రాయండి. మీ అదృష్ట సంఖ్య 96. అదృష్ట తేదీ 6-8-2017. మరొక అదృష్ట తేదీ 6-12-2013. ఈ తేదీలలో మీరు స్పష్టమైన మార్పును గమనించవచ్చు.

అదృష్టవారం- శుక్రవారం. అదృష్ట దిక్కు- సౌత్ వెస్ట్. అదృష్ట నామం- పైన వివరించినదే. 'ఎం' అక్షర సహితంగా మార్చబడిన పేరు, సిగ్నేచర్‌గా వాడే పేరు రెండూ అదృష్ట నామాలే. సిగ్నేచర్‌లో వాడవలసిన అక్షరములు 'డి', 'ఎ', 'ఎం', 'ఎం', 'హెచ్', 'యు'. అద్భుత శక్తినిచ్చే ఈ సిగ్నేచర్‌ను ప్రతిచోటా వాడుకోండి.

శుభమ్.

Advt

మీ ప్రశ్నలు పంపవలసిన చిరునామా : అంకెలతో అదృష్టం, ఆంధ్రజ్యోతి దినపత్రిక, ప్లాట్ నెం. 76, అశ్విని లే-అవుట్, జూబ్లీహిల్స్, హైదరాబాద్ - 500 033.

యాళ్ళపాణం గోస

అది జాఫ్నా ప్రాంతం

మూడో తరగతి రైలు పెట్టెల్లా గజిబిజిగా ఉండయ్యి ఇళ్లు. మనుషుల ఒళ్లు కాకి రంగుకి కవిలి చెమటలు కారతా సూర్యుడి ఎలుగు పడ్డప్పుడు బొచ్చచేప పాలు సులా ఉప్పిరిసి మెరుత్తున్నయి. అందరూ పిల్లలూ, ముసలాళ్లే..ఎక్కువగా ఆడాళ్లే. మగాళ్లు లేని జానపద కథలోని రాజ్యంలా ఉంది ఆ ఊరు. నడుం దగ్గర లోపల నించి లాగి ఎన్నుకు ఆనుకుంటున్న కుచ్చిళ్లతో ఎడపైటలు ఎగ్గట్టిన ముతకనూలు చీరలతో ఉన్నారందరూ. తోళ్లు కప్పుకున్న కట్టెల్లా మెల్లిగా కదులుతున్నారు ఆ ఇళ్ల మధ్యలో వాళ్లు. చెవుల్ని ఆకాశం వంకా, చూపుల్ని గుంటలు పడ్డ రోడ్ల దిక్కూ ఎక్కుపెట్టి, కళ్లు ఇప్పారిసిన రాత్తిరి గూబల్లాగా గుస గుస లాడుకుంటున్నారు.

ఉడుకుతున్న అన్నం, చేపల కూర చూత్తా 'పొట్టలో కెలతయ్యో, సట్టి పగులుద్దో ఎవురికి తెలుసుద్ది' అని గొణుక్కుంటోంది పొయ్యి ముందు కూసున్న ఆడది. కూడొండుతున్నామె దగ్గరకి పరుగున వచ్చి, గసపోసుకుంటా అంది అరవైఏళ్ల ముసల్ది, '' నా కూతురు కన్నది. పుట్టిన గుడ్డు సచ్చింది. పొద్దున్నించీ మాయ పడక కడుపులో పోటుతో ఏడుత్తోంది. ఆస్పత్రికి తీసుకెలదాం అంటే రోడ్డంతా మడిసిలోతు గుంటలు. మంత్రసానమ్మ కోసం ఎలితే, దాని ఇంటి దగ్గర దిక్కుమాలిన, గబ్బు పట్టిన సైనికులు. ఏం జెయ్యను' అని నీరెండిపోయిన కళ్లని ముడతలు పడి ఒంటికి చుట్టుకున్న నూలుగుడ్డతో అలవాటుగా తుడుసుకుంది.

పొయ్యి ముందు కూచున్నామె 'మనుసులం బతకటానికి, తింటానికే లేదు. ఇక మన సెరకి కడుపులో బిడ్డలు కూడా..వత్తన్నా పా' అని ఇంటిసూరులో దోపిన ఎంటికల సవరలాంటిది బయటికి లాగి, దాన్ని రెండు రొమ్ముల మీదగా కప్పుకున్న పైట గుడ్డలో దాపెట్టుకుని, కాళ్లు ఒరుసుకుంటూ నడిసి బయలుదేరింది.

కారిన ఉమ్మనీళ్లు, పేణం లేకుండా బయటపడ్డ పిండం, నెత్తురు..అదో లాటి నీసుగబ్బు కొడతంది ఆ ఇల్లు. పట్టికెల్లిన ఎంటికెల దండ పురుడయిన ఆడదాని నోట్లో కుక్కింది. అంతే 'వ్యాక్'మని కక్కింది. బళుక్కున నోట్లో నించి ఎంటికల దండా, రెండు కాళ్ల మధ్యలో నించి మాయా ఒకేసారి బయటపడ్డాయి.

ప్రసవమయ్యి, మాయ పడి, నెప్పి తగ్గిన ఆ చల్లని చూపుని కూడా పట్టిచ్చుకోకుండా పరుగున బయటికి నడిసింది ఆమె.

ఇంటికి జేరుకునేప్పటికే ఒక పిల్లాడు జారిపోతన్నలాగుని పైకి లాక్కుంటూ ఎదురొచ్చాడు. మెడలో తాయెత్తు అది చూడ్డానికి మామూలుగానే కనిపిచ్చుద్ది. జాగ్రత్తగా చూసే వాళ్లకి మాత్రం అర్థమవ్వుద్ది అదేంటో.

'తంబికి అన్నం డబ్బా' అన్నాడు.

ఆదరా బాదరా ఉడుకుతున్న ముతక ఉప్పుడు బియ్యాన్ని అన్నండబ్బాలో కుక్కి, ఒక గిన్నెలో కూర ఏసి డబ్బీ కదలకుండా మూడునాలుగు సార్లు నొక్కి గట్టిగా మూతపెట్టి ఇచ్చింది. కళ్లతోటే జాగ్రత్త చెప్పి, ఆ పిల్లాడిని దగ్గరికి లాక్కుని 'బాటమీదకి ఎల్లొద్దు. డొంక దారుల్లోనే ఎల్లి..తొందరగా తిరిగి రా. అన్నం తినాల. రాత్తిరయితే సవురు బుడ్డులు కూడా ఉంచటల్లేదు' అంది. చొక్కాలేని బక్క మెడలో మురికి తాయెత్తు ఊగుతుంటే పరిగెత్తినట్టు నడుత్తున్నాడు వాడు. ఊరుదాటకముందే టప్‌మని చప్పుడైంది. గుండు వాడికి తగిలిందా అన్నం డబ్బాకి తగిలిందా అనుకునే లోపల క్షణాల్లో నేల కూలిపోయాడు వాడు. టక టక బూట్ల చప్పుడు ఊరు దాటాక, చిన్నాచితకా, ముసలీ ముతకా మూగారు. రెండునిమిషాల్లో అక్కడ పగిలిన అన్నం డబ్బా కానీ, చిందిన లేత కూటి నెత్తురు జాడ కానీ లేదు. రాతి మండ్రగబ్బల గుంపు నడకలా సైన్యం కదిలిపోయింది ముందుకి.

కారిన ఉమ్మనీళ్లు, పేణం లేకుండా బయటపడ్డ పిండం, నెత్తురు..అదో లాటి నీసుగబ్బు కొడతంది ఆ ఇల్లు. పట్టికెల్లిన ఎంటికెల దండ పురుడయిన ఆడదాని నోట్లో కుక్కింది. అంతే 'వ్యాక్'మని కక్కింది. బళుక్కున నోట్లో నించి ఎంటికల దండా, రెండు కాళ్ల మధ్యలో నించి మాయా ఒకేసారి బయటపడ్డాయి.

ప్రసవమయ్యి, మాయ పడి, నెప్పి తగ్గిన ఆ చల్లని చూపుని కూడా పట్టిచ్చుకోకుండా పరుగున బయటికి నడిసింది ఆమె.

★★★

విజయేంద్ర ఆఫీసుకి తయారవుతున్నాడు. చాలా ఉత్సాహంగా ఉన్నాడు. ఆ రోజు కేథరీన్‌ని కలుసుకోబోతున్నాడు. ఆఫీసు నుంచి అటే ఆమె ఇంటికి చేరుకుంటాడు. మరుసటి రోజు సెలవు. సెలవు రోజంతా కేథరీన్‌తోనే. ఉల్లాసంగా రెడీ అవుతున్నాడతను.

'అన్నా'

'ఏం మ్మా'

'ఈ రోజన్నా రైలుస్టేషనుకి తీసుకెళ్లు. మీ బావగారొస్తారేమో. ఎందుకో ఈ రోజు తప్పకుండా వస్తారని అనిపిస్తోంది'.

'అట్టాగే. సాయంత్రం ఐదున్నరకి నువ్వూ పాపా తయారుగా ఉండండి. తీసుకెలతాను' అతని కంటి నీటి పొర జిగురుగా గొంతులో అడ్డం పడ్డట్టయ్యింది.

ఆ సాయంత్రం, వాకిట్లో కారుపార్క్ చేసి, 'కేథీ..' అంటూ ఇంట్లోకి అడుగుపెట్టాడు విజయేంద్ర. ప్రేమ తొణికిసలాడే కళ్ళతో ఆమె అతన్ని ఆహ్వానించింది.

'డిన్నర్‌కి బయటకు వద్దు. ఇంట్లోనే చేసుకుందాం' సోఫాలో వాలుతూ అన్నాడతను.

'ఏం వండను?'

'మేక మాంసం. మొరాకో పద్ధతిలో'.

'సరే' అని, టమాటా, అల్లం, ఉల్లిపాయలు, వెల్లుల్లి పాయల్ని అతని ముందు పెట్టింది, కొయ్యమని. మేక మాంసాన్ని ఫ్రిజ్‌లో నించి బయటకి తీసింది. మసాలా నూరి, ఆలివ్ ఆయిల్‌తో కలిపి మాంసంలో నానబెట్టింది. మేక కాలి ముక్కలు పళ్లెంలో పెట్టి, నూరిన మసాల ముద్ద దాని మీద వేసింది. మొరాకో క్లే వెసల్ (గరాటులాగా రెండు భాగాలుగా ఉండే మట్టి వంట పాత్ర) ను ముక్కలమీద బోర్లించింది. పళ్లాన్ని బొగ్గుల కుంపటి మీద ఉంచి గరాటు మూతి బెజ్జంలో నించి ఉప్పుపోసి, బొగ్గులని కమ్చీతో కదిల్చి వచ్చింది విజయేంద్ర దగ్గరికి. అతడి కళ్ళలో అలసట. చూపులు ఎక్కడో ఉన్నాయి. పక్కన కూర్చోబోతూ, లేచి గాజుగ్లాసుల అర దగ్గరకెళ్లింది. గ్లాసులో విస్కీ పోసి విజయ్ చేతికి అందిచ్చి ఎదురుగా వచ్చి కూర్చుంది.

'ఇప్పుడు చెప్పు. ఆఫీసులో ఏమైనా గొడవలా.'

'ఊహూ. ఇంట్లో చెల్లెల్ని చూస్తూంటే, కడుపు రగిలిపోతా ఉంది. ఆమెనీ, ఆమె బిడ్డనీ, అలా చూడ్డం కష్టంగా ఉంది. ఆమెలోపల గడ్డకట్టిన బాధని ఎట్లా కరిగించాలో తెలీటం లేదు. వట్టిబొమ్మల్లా తిరుగుతున్నారు. నా ఇద్దరు బిడ్డల బాధ ఇది' విజయేంద్ర గొంతులో వినీ వినపడని వైరాగ్యపు నవ్వు.

'ఎప్పుడడిగినా ఏమిటో చెప్పనే చెప్పవు. ఎంత కాలం దాచుకుంటావ్ కడుపులో..ఈ రోజన్నా నాతో పంచుకో'

'సరే..కేథీ, ఈ రోజు నా గుండె విప్పి నీ ముందు పరవాలనుంది.' అంటూ బాత్ రూమ్‌కేసి కదిలాడు ఖాళీ అయిన విస్కీ గ్లాసు టీపాయ్ మీద పెట్టి.

★★★

మొండి గోడకింద నిలబడ్డారు నలుగురు ఆడాళ్లు. చుట్టూ ఎటు చూసినా కూలిన కొంపలే. పచ్చని అడవుల్లో కళకళలాడిన ఇండ్లే ఒకప్పుడు అవన్నీ. రంగు రంగుల లంగాల మీద పూల పూల చొక్కాలు వేసుకుని సీతాకోక చిలుకల్లా అటూ ఇటూ తిరిగే అమ్మాయిలతో, జీరంగుల్లా ఎగురుతూ ఆటలాడే మగపిల్లలతో, వంట పనుల్లో మునిగితేలే ఆడాళ్లతో, పనుల్లేనపుడు చెట్లకింద గుంపుగట్టి కబుర్లు చెప్పుకునే మగాళ్ళతో..ఆ ఊరు ఎంతో సందడిగా ఉండేది ఒకప్పుడు. ఆ ఊరే కాదు, ఆ ప్రాంతంలో అన్ని ఊళ్లూ ఇప్పుడు, బతికిన శవాలుండే స్మశానాలను తలపిస్తాయి. పండిన పొలంమీద దాడి చేసే మిడతల దండులా హఠాత్తుగా వచ్చి వాలుతారు సైనికులు ఆ ఊళ్లమీద, 'తంబి ఎంగే' అంటూ. ఇళ్లలో మిగిలిన ముసలాళ్లను బూతు మాటలతో పలకరిస్తూ ఆడాళ్ల రొమ్ముల మీద చేతులేసి నొక్కి చవకజోకులతో పగలబడి నవ్వుతూ, కాళ్లతో పిల్లల్ని అదిలిస్తూ కుండా సట్టిని పగలగొట్టుకుంటూ, ఊరంతా అల్లకల్లోలం చేసి ఎల్లిపోతారు ఆళ్లు. అట్లాంటి వాటికి ఆ ఊళ్లు ఎంతగా అలవాటుపడిపోయాయంటే, సైనికులు ఊరుదాటి వెళ్లిపోయిన తర్వాత కూడా ఎవరూ జరిగిన దాని గురించి ఒక్క మాటా మాట్లాడుకోరు. మాటలు రాని మరబొమ్మల్లా పనులు చేసుకుంటూ ఉంటారు. అట్లాంటి చోట ఆ నలుగురు ఆడాళ్లకే బతికే చావొచ్చి పడింది. చావు వాసన కమ్మిన ఆ ఊళ్లోనూ ఒక అమ్మాయీ ఒక అబ్బాయీ ప్రేమించుకున్నారు. అంతవరకే అయితే సరే, పెళ్లి చేసుకోవాలనుకోవడమే విడ్డూరం. అందులోనూ పెళ్లి చేసే పెద్దరికాన్ని ఈ నలుగురు ఆడవాళ్ల మీదా పెట్టారు. ఈ దిక్కు తొయ్యని దినాలలో పెళ్లెట్లా సెయ్యటం? ఒక పూట తినీ, ఒక పూట తినకా బతుకుతున్న జనం. అయినా, నోరు తెరిచి అడిగారని. పెళ్లి చెయ్యాలనే అనుకున్నారు ఆ నలుగురు ఆడవాళ్లు. కష్టం మీద రెండు జతల కొత్త గుడ్డలు కూడేశారు. నలుగురు ముసలమ్మల నడిగి ఎట్టాగో పిసరంత బంగారం సంపాదిచ్చారు. దాంతో యాళ్ పాణంకొడి(ఆకు ఆకారంలో ఉండే తాళి) చేయించారు. ఆ నలుగురి పేర్లు అంబిక, రత్న, పరమేశ్వరి, సుందరి. ఆ రాత్రికే ముహూర్తం.

★★★

సైనికుల కాల్పులలో సచ్చిపోయిన చొక్కాలేని పిల్లాడిని కూలిపోయిన బడి ఎనక బాంబులకి పడ్డగొయ్యి దగ్గరికి మోసుకెళ్లారు గబగబా. వాడిని పూడిసే ముందు యూనిఫారంలో ఉండే ఒక తంబీ వచ్చి జాగ్రత్తగా మెడలోని తాయెత్తు ఇప్పి తీసుకున్నాడు. వాడి తల్లికి భోరున గుండెనిండా యాడవాలని ఉంది. ఏడుపును కూడా అది మేశారు. శోకం బయటకి పొంగక నీరుడుగా మారి కూచ్చున్న దగ్గిరే సీరలోనించి మట్టిలోకి ఇంకినయ్యి. 'ఏడిత్తే అందర్నీ తంబిలనుకుంటారు. ఇంటికి జత లెక్కన సచ్చారు ఇప్పుటికే. సంఘమిత్ర బుద్ధ జపం ఇనిపించే దేశంలో ఏ కొంపలోనూ ఆవాలు లేవు నీకు పెట్టటానికి..ఎవ్వరి బిడ్డలు బతికిరారు' అంటా బరబరా లాక్కుపోయింది ఒక ముసల్ది ఆ తల్లిని.

ఎండిపోయిన గుండె మీద శబ్దం రాకుండా కొట్టుకుంటూ, 'మగాళ్లు లేని ఊళ్లు వల్లకాడులు, రండిరా ముసలాళ్లం ముట్లెండిపొయ్యి ఉడాం, మేం కూడా పనికొత్తామా మీ ఆకలికి, కోరికకి, పూడ్చండి మమ్ముల్ని కూడా, నేలలోకి కుక్కండి. మీరు పాతేసిన ఎముకలన్నీ పెరియక్కై(పెద్ద చేతులై) తిరిగొచ్చి మీ గొంతులు పిసుకుతయ్యి. ఏం మిగిలి ఉండయ్యి... కూలిన కొంపలు, నాలుగు సత్తు సట్టిలు, గుడ్డలు పాతలు, ఈటినే రా మీరు పట్టుకునేది' అని మెత్తుకుంటంది మరో ముసల్ది. ఇయ్యన్నీ మామూలే. పాణం ఉండేంత వరకూ ఇంకేదో చెయ్యాల్సిందే. తెల్లారేదాకా సైనికులకి దొరక్కుండా నిదరపోయే చోటుకోసం ఎతుకులాడుకుంటూ ఒక్కొక్కళ్లూ అక్కడి నుంచి (మిగతా 12వ పేజీలో)

చొక్కాలేని బక్క మెడలో మురికి తాయెత్తు ఊగుతుంటే పరిగెత్తినట్టు నడుత్తున్నాడు వాడు. ఊరుదాటకముందే టప్ మని చప్పుడైంది. గుండు వాడికి తగిలిందా అన్నం డబ్బాకి తగిలిందా అనుకునే లోపల క్షణాల్లో నేల కూలిపోయాడు వాడు. టక టక బూట్ల చప్పుడు ఊరు దాటాక, చిన్నాచితకా, ముసలీ ముతకా మూగారు. రెండునిమిషాల్లో అక్కడ పగిలిన అన్నం డబ్బా కానీ, చిందిన లేత కూటి నెత్తురు జాడ కానీ లేదు. రాతి మండ్రగబ్బల గుంపు నడకలా సైన్యం కదిలిపోయింది ముందుకి.

★ మన్నం సింధుమాధురి



బొమ్మలు : అక్బర్

వాల్‌మార్ట్‌లో షాపింగూ... తప్పిపోయిన భార్యా...

ఆనందరావూ, శైలజా షాపింగ్ కోసం వాల్‌మార్ట్‌కి వెళ్ళారు.

ఇద్దరూ కలిసే ఐటమ్స్ చూస్తూ ఉండగా... కాస్సేపటికి ఆనందరావుకి శైలజ కనిపించ లేదు.

పక్కనే ఉన్న రెండు మూడు వరసల్లోకి వెళ్ళి చూసినా శైలజ కనిపించలేదు.

కార్ పార్క్ చేస్తున్నప్పుడు తన మొబైల్ శైలజకి ఇచ్చిన విషయం గుర్తుకొచ్చింది.

ఏం చేయాలో తెలియని పరిస్థితుల్లో ఓ ఐడియా తట్టింది.

అక్కడ షాపింగ్ చేస్తున్న ఓ అందమైన యువతి దగ్గరికి వెళ్ళి ఆవిడతో ''మీరేమీ అనుకోక పోతే మీతో ఓ ఐదు నిమిషాలు మాట్లాడొచ్చా...'' అని అడిగాడు.

''మీరెవరు? మిమ్మల్ని ఇంతకు ముందెక్కడా చూసినట్టు గుర్తుకు రావడం లేదే... నాతో మీకేం పని?'' ఆశ్చర్యంగా అడిగిందామె.

''నిజమే. నన్ను ఇంతకుముందు మీరెప్పుడూ చూడలేదు. నేనూ మా ఆవిడా ఓ గంట క్రితం ఇక్కడికి షాపింగ్‌కి వచ్చాం. ఇప్పుడు ఆవిడ ఎక్కడుందోనని వెతుకుతున్నాను. నేను ఎవరైనా ఓ అందమైన స్త్రీతో మాట్లాడుతూ ఉంటే మా ఆవిడ ఎక్కడున్నా... వచ్చి ఇక్కడకు వాలిపోతుంది. అంతకుమించి మరేం లేదు...'' చెప్పాడు ఆనందరావు.

ఇంతలో ''అక్కడ ఏం చేస్తున్నారు...?'' వెనకనుంచి శైలజ గొంతు వినిపించింది.

''నే చెప్పానుగా... మా ఆవిడే! థాంక్సండీ!...'' అని చెప్పి వెనక్కి తిరిగి శైలజ వైపు నడక సాగించాడు.

నేపథ్యం: (అమెరికాలో వాల్‌మార్ట్ సూపర్ మార్కెట్లు చాలా చాలా పెద్దవి. ఒక్కో దాంట్లో రెండు మూడు సినిమా థియేటర్లు నడపగలిగినంత పెద్దవిగా ఉంటాయి. ఒక్కో విభాగానికి రెండో మూడో ఎయిల్స్ (పాసేజ్‌లు) ఉంటాయి. ఇద్దరు ముగ్గురు కలిసి వెళ్ళి... ఒక్కోళ్ళు వాళ్ళ ఆసక్తి మేరకు చూసుకుంటూపోతూ ఉంటే... తప్పిపోవడం చాలా తరచుగా జరిగే సంఘటన.

ఒక చేతిలో మొబైల్ పట్టుకుని ''నేను క్యాష్ కౌంటర్‌కి పోతున్నాను. నువ్వూ అక్కడికి వచ్చేయ్!'' లాంటి సూచనలు ఇస్తూ ఇంకో చేత్తో ట్రాలీ నెట్టుకుంటూ పోయే దృశ్యాలు ఇక్కడ మామూలే.)

– శీనా, 097890 58199

నీటిలో జిమ్

'అధిక బరువు, కీళ్ల నొప్పులతో దీర్ఘకాలంగా బాధపడుతున్నారా? అయితే ఒక్కసారి వాటర్ ఎక్సర్‌సైజ్ చేయండి... బాధలన్నీ మటుమాయం' అంటున్నారు ఫిట్‌నెస్ ట్రైనర్స్. స్విమ్మింగ్ పూల్‌లో... జిమ్ వాతావరణాన్ని తలపిస్తూ సాగే ఈ సరికొత్త ఎక్సర్‌సైజులు ప్రస్తుతం ముంబయిలో జోరుగా సాగుతున్నాయి. సాధారణ జిమ్‌లో ఎక్సర్‌సైజులు చేస్తే వయసు పైబడిన వారికి బాడీపెయిన్స్ తప్పవు. అదే నీటిలో తేలుతూ వ్యాయామం చేస్తే ఆ మజాయే వేరంటూ వాటర్ ఎక్సర్‌సైజ్ పూల్స్ ముందు జనం క్యూలు కడుతున్నారు. '' రెగ్యులర్ జిమ్‌లో కన్నా నీళ్లలో అలసట లేకుండా ఎక్కువ సేపు వ్యాయామం చేయొచ్చు. పైగా ఎక్కువ ప్రభావం చూపుతుంది '' అని అక్వా స్పెషలిస్ట్ దీపాలీ జైన్ అంటున్నారు.

నీళ్లలోకి దిగడం వల్ల సాధారణంగానే శరీరం బరువు కోల్పోతుంది. అలాంటి స్థితిలో ఎముకలపై ఒత్తిడి తగ్గుతుంది కాబట్టి కీళ్ల నొప్పులతో బాధపడే వారు కూడా ఎక్కువ సేపు నీటిలో నిలబడగలుగుతారు. ఇక వాటర్ జిమ్‌లలో కూడా డంబల్స్, నూడుల్స్ వంటి 20 రకాల పరికరాలుంటాయి. వీటిని ప్రత్యేకంగా తయారుచేస్తారు. నిపుణుల పర్యవేక్షణలో స్విమ్మింగ్‌పూల్ నీటిలో తేలియాడుతూ వీటితో ఎక్సర్‌సైజులు చేయాల్సి వుంటుంది. నీటిలోనే వాకింగ్, జాగింగ్ లాంటివి చేయిస్తారు. ఇలా చేయడం వల్ల కీళ్ల నొప్పులు, వెన్నునొప్పితో బాధపడుతున్నవారికి ఉపశమనం లభిస్తుంది. మామూలు జిమ్‌కు, దీనికి తేడా ఏమిటంటే నీళ్లలో తేలియాడటం వల్ల శరీరంలోని అన్ని భాగాలు వ్యాయామంతో ఉత్తేజం పొందుతాయి. గంట పాటు నీటిలో వ్యాయామం చేయడం వల్ల 700 నుంచి 800 క్యాలరీలు బర్న్ అవుతాయంటున్నారు ఫిట్‌నెస్ ట్రైనర్లు. '' అధిక బరువుతో బాధపడుతున్న మహిళలకు వాటర్ ఎక్సర్‌సైజులు బాగా ఉపయోగపడతాయి. నీళ్లనేవి మైండ్‌ను, బాడీని రిఫ్రెష్ చేస్తాయి. శరీరంలో రక్త ప్రసరణ కూడా సాఫీగా ఉంటుంది. దీంతో ఒత్తిడి తగ్గి, నిద్ర బాగా పడుతుంది'' అని జైన్ తెలిపారు. వాటర్ ఎక్సర్‌సైజులు మన దేశంలో ఇప్పుడిప్పుడే పాపులర్ అవుతున్నాయి. అయితే విదేశాల్లో ఈ తరహా వ్యాయామాలు ఇంకా అడ్వాన్స్‌డ్‌గా ఉన్నాయి. అక్కడ నీటిలో బాక్సింగ్, మెయిట్ లిఫ్టింగ్, ట్రెడ్‌మిల్ రన్నింగ్ వంటివి కూడా చేయిస్తారు.

కొన్ని జాగ్రత్తలు...

★ ఎవరైనా సరే వాటర్ ఎక్సర్‌సైజులు గంట కన్నా ఎక్కువ చేయరాదు. నీటిలో ఉన్నప్పుడు శరీరం తేలిగ్గా ఉంటుంది కానీ నీటి నుంచి బయటికి రాగానే శరీరం బరువుగా తయారవుతుంది. దీంతో ఒక్కసారిగా అలసట ఆవరిస్తుంది.

★ నీటిలో ఉంటే డీ హైడ్రేషన్ రాదనే అభిప్రాయం తప్పు. స్విమ్మింగ్‌పూల్‌లో కలిపే కొన్ని రసాయనాల వల్ల కొందరికి డీ హైడ్రేషన్ రావొచ్చు. తల నొప్పి రావొచ్చు. ఏమాత్రం అసౌకర్యంగా అనిపించినా వెంటనే అక్వా స్పెషలిస్టుకు చెప్పాలి.

★ చర్మ సంబంధ, మూత్ర సంబంధ వ్యాధులున్నవారు నీటిలో దిగకపోవడం మంచిది. డాక్టర్ల సలహా తీసుకున్న తర్వాతే ఈ ఎక్సర్‌సైజులకు వెళ్లాలి.

ఆల్ ఇన్ వన్ ఆటో

ఫ్రెండ్‌షిప్ డే (ఆగస్టు 4) నాడు అన్నాదురై ఫోన్ విరామం లేకుండా మోగుతూనే ఉంది. ఆ రోజు ఆయన 35కు పైగా దేశాల నుంచి వచ్చిన 100కు మించి ఫోన్ కాల్స్ అటెండ్ చేశాడు. అతను పెద్ద సెలబ్రిటీనో, బిజినెస్‌మ్యానో అనుకుంటే మీరు రోడ్డు మీద గుంతలో కాలేసినట్లే. అన్నాదురై... చెన్నైలో ఓ సాదాసీదా ఆటో డ్రైవర్.

అందరు ఆటోడ్రైవర్లలాగే ప్రతీరోజూ ఆటో వేసుకుని తిరువాన్మియూర్– షోలింగనల్లూర్ రూటు రోడ్డెక్కుతాడు అన్నాదురై. ఎన్ని ఆటోలున్నా ఆయన షేర్ ఆటో ఎక్కేందుకే కస్టమర్లు పోటీపడతారు. కారణం... ఆయన ఆటోలో అనేక ప్రత్యేకతలున్నాయి. ఉచిత వైఫై, మొబైల్ చార్జింగ్ పాయింట్... ఔటులుక్, ది వీక్, ఫెమినా, ఇండియాటుడే, పీపుల్, ఫిల్మ్‌ఫేర్, బాలభారతం, టింకిల్, చందమామ వంటి 35 మాగజైన్లు, 10 దినపత్రికలు... టీవీ, ఇంటర్నెట్ కలిగివున్న సామ్‌సంగ్ గెలాక్సీ టాబ్లెట్... ఇవన్నీ ఉంటాయి. అంటే సమాచార వ్యవస్థ అంతా ఆయన ఆటోలో ఉంటుందన్నమాట.

ఈ రూట్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు ఎక్కువగా ప్రయాణిస్తారు కాబట్టి... వారంతా అన్నాదురై ఆటో కోసమే నిరీక్షిస్తుంటారు. ఇటీవల ఈ సాఫ్ట్‌వేర్ కుర్రాళ్లు 'ఆటో అన్న' అన్నాదురై ప్రత్యేకతలను 'ఫేస్‌బుక్'లో పెడితే సుమారు 10 వేల షేర్స్, 20 వేల లైక్‌లు నమోదయ్యాయి. అప్పటి నుంచి ఆయన అంతర్జాతీయంగా ప్రాచుర్యం పొందాడు. దుబాయి, కొరియా, పాకిస్తాన్ వంటి అనేక దేశాల నుంచి ఆయనకు ఫోన్‌కాల్స్ వస్తున్నాయిప్పుడు. '' వాళ్లు నాకు ఫోన్ చేసి అన్నాదురై.. ఆటో డ్రైవర్... అంటారు. నాకు తమిళం తప్ప వేరే భాష రాదు. అందుకే నేను 'ఎస్' అని క్లుప్తంగా అంటాను. ఆ తర్వాత వాళ్లు మాట్లాడే మాటలను బట్టి వారంతా నన్ను అభినందిస్తున్నారని అర్థం అవుతుంది. అందుకే 'థాంక్యూ సర్... సమ్ టైమ్ యూ కమ్ టు చెన్నై, యూ కాల్ అండ్ ఐ మీట్ యూ' (మీరెప్పుడైనా చెన్నైకి వస్తే... నాకు ఫోన్ చేస్తే మిమ్మల్ని కలుస్తా) అని నాకు వచ్చీరాని ఇంగ్లీషులో సమాధానం చెబుతా'' అని చెప్పాడు అన్నాదురై. ఇప్పటిదాకా ఆయన ఇలాంటి ఫోన్‌కాల్స్ 2 వేల దాకా అటెండ్ చేశాడు.

తమిళనాడులోని పెరవురణి (తంజావూరు జిల్లా)కి చెందిన అన్నాదురై నాలుగేళ్ల వయసులోనే చెన్నైకి వచ్చాడు. ఇంజంబాక్కంలో పెరిగిన ఆయన నాలుగేళ్ల క్రితం షేర్ ఆటో కొనుక్కున్నాడు. అయితే ఆటోను ఆ విధంగా తీర్చిదిద్దాలనే ఆలోచన ఆయనకు రెండేళ్ల క్రితమే వచ్చిందట. '' మిగతా వాటికన్న నా ఆటో భిన్నంగా ఉండాలనే ఆలోచనతో కస్టమర్ల కోసం దినపత్రికలు, మాగజైన్లు అందుబాటులో ఉంచాను. ఆటో ఎక్కిన ప్రతీ ఒక్కరు నన్ను అభినందించడంతో మరిన్ని సదుపాయాలు వారి కోసం చేయాలనుకున్నాను. యేడాది క్రితం వైఫై ఇన్‌స్టాల్ చేయించాను. నా ఆటోలో ఎక్కువగా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లే ఎక్కుతారు కాబట్టి వారి కోసం ఖరీదైన టాబ్లెట్ కూడా కొన్నాను'' అని అన్నాదురై చెప్పారు.

అన్నాదురై సేవల లిస్టు ఇక్కడితోనే ఆగిపోలేదు. హెచ్‌ఐవి రోగుల కోసం పనిచేసే టీచర్లు, నర్సులను తన ఆటోలో ఉచితంగా వారి గమ్యస్థానాలకు చేర్చుతాడు. యేడాదిలో ఎనిమిది రోజులు (మదర్స్ డే, ఫాదర్స్ డే లాంటివి) కస్టమర్లకు స్పెషల్ డిస్కౌంట్లు, ఫ్రీ సర్వీస్ కూడా అందిస్తాడు. మదర్స్ డే నాడు పిల్లలతో వెళ్తున్న తల్లులను ఉచితంగా ఆటోలో ఎక్కించుకుంటాడు. అలాగే విమెన్స్ డే నాడు 50 ఏళ్లు దాటిన మహిళలకు... చిల్డ్రన్స్ డే నాడు పిల్లలకు... ఫాదర్స్ డే నాడు 45 ఏళ్లు దాటిన వారికి ప్రయాణం ఉచితం... అబ్దుల్ కలామ్ పుట్టిన రోజునాడు కస్టమర్లందరికీ 50 శాతం డిస్కౌంట్... స్వాతంత్ర్యదినోత్సవం నాడు 1947 కన్నా ముందు పుట్టిన వారికి ఉచితం... వాలంటైన్స్ డే నాడు కపుల్స్‌కు ఉచితం... ఇలాంటి సేవలతో ఆ ప్రాంత ప్రజల ఆదరణ చూరగొన్నాడు అన్నాదురై. అందరూ 'ఆటో అన్న'గా పిలిచే అన్నాదురై (29) ఇంకా పెళ్లి చేసుకోలేదు. ప్రస్తుతం తన సంపాదనతో ఓ అనాథను చదివించడమే గాక... తన కస్టమర్లయిన ముగ్గురికి స్కూల్రిని చ్చి, వారు కూడా ముగ్గురు పిల్లలను దత్తత తీసుకునేలా చేశాడు. '' ఇదంతా నా తృప్తి కోసమే. డబ్బు వస్తుంది పోతుంది.. కానీ రెగ్యులర్‌గా నా ఆటో ఎక్కేందుకు వేచి ఉండే కస్టమర్లున్నారంటే ఆ తృప్తిని ఎన్ని లక్షలతో వెల కట్టగలం. ఈ సమాజంలో గొప్ప నాయకులను, మేధావులను తయారుచేసే శక్తి కేవలం ఉపాధ్యాయులకు మాత్రమే ఉంది. అందుకే వారికి నా ఆటోలో ఎప్పుడూ ఉచిత సేవలు లభిస్తాయి'' అంటున్న ఈ ఆటో అన్న భవిష్యత్తులో వృద్ధాశ్రమం ప్రారంభించాలని కలలు కంటున్నాడు. '' అది కష్టసాధ్యమైన పని అని నాకు తెలుసు. అయితే నేనెప్పుడూ పాజిటివ్‌గానే ఆలోచిస్తాను. నా లక్ష్యసాధనకు అలుపెరగకుండా కృషి చేస్తూనే ఉంటాను. ఇప్పటికే దీనికి సంబంధించిన పని కూడా మొదలెట్టాను'' అని చెబుతున్నప్పుడు అన్నాదురై కళ్లలో ఆత్మవిశ్వాసం కనిపిస్తుంది.

ఆటోలో నోటీస్ బోర్డు

వినోదానికి టీవీ, రేడియో

గుర్తు పట్టండి

1

ప్రత్యేక రాష్ట్రాలుగా చేయాలని ఉద్యమాలు సాగుతున్న ప్రాంతాలివి. అవేమిటో గుర్తుపట్టగలరా?

2

3

4

జెండా కవిత

అది 1812నాటి అమెరికా–బ్రిటన్ యుద్ధసందర్భం. ఆ యుద్ధాన్ని అమెరికా రెండో స్వాతంత్ర్య సంగ్రామంగా చరిత్రకారులు చెబుతారు. అప్పుడు బ్రిటిష్ సేనలు అమెరికా మీద విరుచుకుపడుతున్నాయి. ఆ దాడుల్లో పట్టణాలకు పట్టణాలు ధ్వంసమైపోతున్నాయి. బాల్టిమోర్ తీరంలోని మెక్‌హెన్రీ కోటను రక్షించుకునేందుకు అమెరికా సైనికులు శక్తులు కూడగట్టుకుంటున్నారు. ముందుగా ఒక పెద్ద జెండాను అక్కడ పాతాలనుకున్నారు. దాని తయారీకోసం మేజర్ జార్జి ఆర్మిస్టీడ్ ఆదేశించాడు. సమీపంలో ఉన్న మేరీ పికర్స్‌గిల్ అనే అమెను కలిసారు. 30x40 చదరపు అడుగుల పరిమాణంలో ఒక జెండా చేసి ఇవ్వమన్నారు. అప్పటికి కుట్టుమిషన్‌ను ఇంకా కనుగొనకపోవడం వల్ల, అంతా చేతిపనిమీదే నడిచింది. ఆ జెండాకు పదిలక్షల చేతి కుట్లు వేసారని చెబుతారు నిపుణులు. ఈ పనిలో పికర్స్‌గిల్ పద మూడేళ్ల కూతురు కరోలిన్ ఎక్కువగా శ్రమించింది. (అప్పటి రాష్ట్రాల సంఖ్యను సూచిస్తూ 15 నక్షత్రాలే కుట్టారు దానిమీద) పగలూరాత్రీ ఆరువారాలు పనిచేయగా జెండా తయారయింది. సంవత్సరం పాటు అది మెక్‌హెన్రీ కోట బయట రెపరెపలాడింది. ఆ జెండాను ప్రేరణగా తీసుకుని 'ది డిఫెన్స్ ఆఫ్ ఫోర్ట్ మెక్ హెన్రీ' అని ఒక కవితను రాసాడు కోట సమీపంలో నివసించే లాయర్ ఫ్రాన్సిస్ స్కాట్. ఆపై దానికి సంగీతం జోడించారు. అలా తయారైన గేయానికి 'ది స్టార్–స్పాంగుల్డ్ బ్యానర్' అని పేరుపెట్టారు.

పద విన్యాసం

ఈ క్రింది ఆధారాలతో 'వ'తో ముగిసే పదాలను రాయండి.

1. తాకట్టు □□ వ
2. వస్త్రము □□ వ
3. ధర □□ వ
4. ఇష్టము □□ వ
5. పర్యాయము □□ వ
6. అధికము □□ వ
7. నావ □□ వ
8. ప్రవాహం □□ వ
9. పనికిరానివాడు □□ వ
10. తగవు □□ వ

నిర్వహణ : చేబియ్యం రామారావు

చెప్పండి చూద్దాం

1. రిజర్వ్ బ్యాంక్ కొత్త గవర్నర్‌గా ఖరారైనదెవరు?
2. వ్యాస మహర్షికి మరో పేరేమిటి?
3. హాకీ జూనియర్ ప్రపంచ కప్‌లో మన దేశ అమ్మాయిలు గెలిచింది ఏ పతకం?
4. ప్రపంచ బ్యాడ్మింటన్‌లో కాంస్య పతకం సాధించిన తొలి తెలుగమ్మాయి ఎవరు?
5. ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ 100 మీటర్ల రేసులో ఇటీవల స్వర్ణం సాధించినదెవరు?

రంగులు వేయండి



నా బొమ్మ

ఎ.వి.ఎస్. దీక్షిత, 9వ తరగతి
ఎస్.వి.ఆర్. డ్రాయింగ్ స్కూల్
అమలాపురం

దారి కనుక్కోండి

జవాబులు

తప్పుగా ఉన్నవి
1. ఐఫోన్ రష్యాదా? 2. క్రిస్టియానోరొనాల్డో 3. ఇంగ్లాండ్ 4. బి.బి. స్పూన్ 5. జపాన్ జట్టు

గుర్తుపట్టండి
1. మహారాష్ట్రకు విదర్భ 2. ఉత్తరప్రదేశ్‌కు హరిత్‌ప్రదేశ్ 3. రాష్ట్రమంతటికీ రాష్ట్రమంతటా 4. ఉత్తరాంధ్రకు రాయలసీమ

చెప్పండి చూద్దాం
1. ఉర్జిత్ పటేల్ 2. కృష్ణద్వైపాయనుడు 3. ఇంగ్లాండ్ 4. పి.వి. సింధు 5. జమైకా జట్టు

భలే దోమల మందు!

దోమలకు మనం కనిపించకుండా వుంటే ఎలా ఉంటుంది? భలేగా ఉంటుంది. అప్పుడవి మన రక్తం పీల్చే అవకాశం వుండదు. చురుక్కు చురుక్కుమని కాటువేసే అవకాశం ఉండదు. అవి కరిచినచోటల్లా ఎర్రెర్రటి దద్దురు ఏర్పడే అవకాశం ఉండదు. ప్రశాంతంగా నిద్రపోగలుగుతాం. మలేరియా, డెంగ్యూ లాంటి విషజ్వరాల బారిన పడకుండా ఉంటాం. అలాంటి కొత్తరకం దోమనివారిణి మందును తయారుచేసిన ప్రాజెక్టు ఒకటి ఉంది. దాని పేరు 'ది కైట్ ప్యాచ్'. శరీరంమీద కైట్(గాలిపటం) ఆకారంలో ప్యాచ్‌లాగా పెట్టుకునే ఆ మందువల్ల దోమలకంటికి 48 గంటల పాటు కనిపించకుండా ఉంటాము. మామూలుగా మనుషులు వదిలే కార్బన్ డై ఆక్సైడ్‌ను సెన్సార్ల సాయంతో పసిగట్టి వెంటనే అవి శరీరాలమీద వాలి కుడుతుంటాయి. కాని కైట్ ప్యాచ్‌వల్ల అవి కార్బన్ డై ఆక్సైడ్‌ను పసిగట్టలేవు. ఈ ప్యాచ్‌మందు వల్ల మరొక లాభం ఏమంటే, మిగతా స్ప్రేల మాదిరి, లోషన్లమాదిరి అవి మనకు హాని చేయవు. అయితే ఇది మార్కెట్‌లోకి రావడానికి ఇంకా సమయం తీసుకుంటుందని ఆ ప్రాజెక్టు నిర్వాహకులు అంటున్నారు.

తీసుకు తెలుసా?

పక్షులవలె రోబోలు

స్టాన్‌ఫోర్డుకు చెందిన మెకానికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ డేబిడ్ లెంటింక్, ఆయన శిష్యులు కలిసి ఒక కొత్త రోబోను కనుగొనేయత్నంలో ఉన్నారు. దానికి ప్రేరణ ఆకాశంలో ఎగిరే పక్షులు. ఎంత పెద్ద గాలులు వీస్తున్నా తట్టుకుని ప్రయాణించే వాటి సామర్థ్యం, దేనిమీదయినా వాలేముందు వాటి శరీర కదలికల్లో వేగం, దిశ వెంట వెంటనే మారిపోతుండడం వీటన్నిట్నీ పరిశీలించిన మీదట ఆ ప్రొఫెసర్ బృందం ఒక గూఢచారి రోబోను తయారు చేయాలనుకుంది. అందుకుగాను వారు మనిషి కన్నా వందరెట్లు వేగంగా దృశ్యాలను పట్టుకోగలిగే ఫాంటం కెమెరాల సాయంతో వివిధ రకాల పక్షుల వివిధ రకల విన్యాసాలను ఫోటోల్లో బంధించారు. వీటిని అధ్యయనం చేయడం ద్వారా తాము కోరుకున్న రోబోలను తయారుచేయగలమనే ధీమాతో ఉన్నారు.

సరదాగా...

ఔటాఫ్ 'బాక్స్'... ఆలోచించండి!

**ఇంట్లో రెగ్యులర్‌గా వాడే సోప్ కానీ, టూత్‌పేస్ట్ కానీ...
సౌందర్య సాధనాలైన ఫెయిర్‌నెస్ క్రీమ్ కానీ,సెంట్ కానీ...
చేతికి పెట్టుకునే వాచ్ కానీ, మెడలో వేసుకునే పెండెంట్ కానీ...
చిన్నపిల్లల కోసం కొనే చాకోస్ గానీ, ఎనర్జీ డ్రింకులు గానీ...
చివరికి మందుబాటిల్ అయినా సరే...
అవసరమున్నా లేకున్నా మార్కెట్లో ఆకర్షణీయమైన ప్యాక్ లేదా బాక్సుల్లోనే దొరుకుతున్నాయి.
ఇంటికి తీసుకొచ్చాక ఈ అట్టపెట్టెలను కనీసం చూడకుండా డస్ట్‌బిన్‌లో విసిరేస్తుంటాం అందరమూ. అలాంటప్పుడు 'ఎక్స్‌ట్రా బాక్స్'ల ఖర్చును వినియోగదారుడు ఎందుకు భరించాలి? పర్యావరణ కాలుష్యానికి కారణమవుతున్న ఈ అనవసరపు ఇంటిచెత్తకు బాధ్యులెవరు?**

మాధవి సూపర్‌మార్కెట్‌కు వెళ్లి తనకు నచ్చిన టూత్‌పేస్ట్ తీసుకుంది. ఇంటికి వచ్చిన తర్వాత ట్యూబ్‌ను బయటకు తీసి పై బాక్స్‌ను డస్ట్‌బిన్‌లోకి విసిరేసింది. కనీసం ఆ బాక్స్‌పైన ఉన్న సమాచారాన్ని కూడా ఆమె చూడలేదు. మాధవి ఒక్కర్తే కాదు... యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు చెందిన ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఫర్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ అనే స్వచ్ఛంద సంస్థ పరిశోధన ప్రకారం... భారత దేశంలో 68 కోట్ల 20 లక్షల మంది (జనాభాలో 55 శాతం) టూత్‌పేస్ట్ వినియోగదారులున్నారు. మాధవి ప్రతీ యేడాది తన కుటుంబం కోసం 80 గ్రాముల టూత్‌పేస్ట్‌లు 10 వాడుతుంది. ఆమె డస్ట్‌బిన్‌లోకి విసిరేస్తున్న బాక్స్ బరువు ఒక్కొక్కటి 3 గ్రాములనుకున్నా... దేశంలో 20,460 టన్నుల పేపర్‌తో పాటు దాని కోసం వినియోగిస్తున్న సెల్లోఫిన్ వృథా అవుతోందన్నమాట. మాధవి లాగే మిగతా వారు కూడా ఆ బాక్స్‌పై ముద్రించిన సమాచారాన్ని ఏనాడూ చదవరు. వస్తువుకు సంబంధించిన వివరాలు వినియోగదారుడికి అవసరమైనా సరే... వాటిపై ఒకరో ఇద్దరో దృష్టిపెడతారంతే. అంటే... టూత్‌పేస్ట్‌పై ఉన్న బాక్స్ ఎందుకూ పనికిరాకుండా పోతోందన్నమాట. రీసైక్లింగ్‌కు మన దగ్గర కఠినమైన మార్గదర్శకాలు లేకపోవడంతో ఈ చెత్తంతా మన చుట్టూ చేరి, పర్యావరణానికి ప్రమాదకరంగా మారుతోంది.

టూత్‌పేస్ట్ చెత్త 20 టన్నులు...

పరిశ్రమలు, ఎలక్ట్రానిక్ వస్తువుల వల్లే కాదు గృహ సంబంధమైన చెత్త వల్ల కూడా కాలుష్య భూతం కోరలు చాస్తోందని వారు లెక్కలు తేల్చారు. భువనేశ్వర్‌కు చెందిన సెంటర్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ అండ్ డెవలప్‌మెంట్ సంస్థ అంచనా ప్రకారం ఇళ్ల నుంచి చెత్తకుప్పలోకి చేరుతున్న కార్డ్‌బోర్డ్, పేపర్ మొత్తం చెత్తలో 13 శాతం ఉంటోంది. ఇలాంటప్పుడు పర్సనల్ కేర్ ఉత్పత్తుల పైన ఖరీదైన ప్యాకేజింగ్ అవసరమా? అనేది ఆలోచించాల్సిన అంశమే కదా. ఒక్క టూత్‌పేస్ట్ చెత్తే 20,460 టన్నులు ఉంటోందంటే... సోప్స్, కోల్డ్ క్రీములు, హెయిరాయిల్, షాంపూలు, పెయిన్ బామ్స్ వంటి లెక్కకుమించి ఉత్పత్తులకు అదనపు అట్టపెట్టెల వల్ల కాలుష్యం ఎంత పెరుగుతోంది? ఎంత డబ్బు వృథా అవుతోంది?

రోజువారీ వాడే వస్తువులకు అంత ప్యాకేజింగ్ అవసరమా అని అడిగితే ఆకర్షణీయమైన ప్యాకేజింగ్ వల్లే తమ ప్రొడక్ట్ ప్రచారం పొందుతుందని వాటి ఉత్పత్తిదారులు అంటున్నారు. డబుల్ ప్యాకేజింగ్ ఉండడం వల్ల రవాణాలో అవి పాడవకుండా ఉంటాయంటున్నారు. ఉదాహరణకు ఒక కిరాణాషాపువాడు అన్ని టూత్‌పేస్టులను ఒక చోట పెడతాడు. వాటిల్లో తమ బ్రాండ్ బాగా కనిపించాలంటే ఆకర్షించే ప్యాకేజింగ్ ఉండాల్సిందేననేది వారి అభిప్రాయం. ఈ పోటీతత్వం వల్లే ఖరీదైన అట్టపెట్టెల్లో, కవర్లలో తమ ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నారు. అయితే వినియోగదారులకు ఏ మాత్రం ఉపయోగపడని ఈ 'బాక్స్'ల ఖర్చును చివరికి వినియోగదారులే భరించాల్సి వస్తోంది. '' ఉత్పత్తిదారులు ఎన్ని మాటలు చెబుతున్నా మార్కెట్లో పోటీతత్వాన్ని తట్టుకునేందుకే అవసరం లేకున్నా ఆకర్షణీయమైన అట్టపెట్టెల్లో వాటిని పెడుతున్నారు. ఈ అదనపు ప్యాకేజింగ్ తమకు అవసరం లేదని వినియోగదారులు వాటిని తిరస్కరించినప్పుడే ...ఆయా కంపెనీలు కూడా పునరాలోచిస్తాయి'' అని వరల్డ్ ప్యాకేజింగ్ ఆర్గనైజేషన్ సభ్యుడు, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్యాకేజింగ్ డైరెక్టర్ ఎస్.సి.షా అన్నారు. అటువంటి శక్తి వినియోగదారుడికి ఎలా వస్తుందో మాత్రం చెప్పలేదు ఆయన. అదనపు ప్యాకేజింగ్ ఉన్న వస్తువును కొనను అని వినియోగదారుడు ఎవరికి చెప్పాలి? ఎలా చెప్పాలి?

అన్నింటికీ బాక్సులే...

ఇప్పుడు మార్కెట్లో ఏ వస్తువైనా సరే ఖరీదైన బాక్సుల్లోనే లభిస్తోంది. చాకోస్, ఫ్లేక్స్, ఎనర్జీ డ్రింక్స్, వాచీలు, ఆభరణాలు... ఇవన్నీ అవసరమున్నా లేకున్నా పెద్ద పెద్ద బాక్సుల్లోనే కనిపిస్తాయి. చివరికి విస్కీ, వైన్ వంటి వాటిని కూడా ఆయా బ్రాండ్లు ఆకర్షణీయమైన అట్టపెట్టెల్లో అందిస్తున్నాయి. ఈ పెట్టెల ముద్రణ ఖర్చు మద్యం బాటిళ్ల ధరలో 10 నుంచి 15 శాతం దాకా ఉంటోంది. ఈ భారం కూడా వినియోగదారుడి నెత్తినే రుద్దుతున్నారు. ఇక స్వీటు షాపులు ప్రీమియం బాక్సులంటూ చేస్తున్న హడావిడి తెలిసిందే. చివరికి పెళ్లి పత్రికలు కూడా పుస్తకాల సైజులో లావుగా ఆర్భాటంగా వస్తున్నాయి. వీటన్నిట్నీ అనివార్యంగా ప్రతీ ఒక్కరూ ఇళ్లకు మోసుకొస్తున్నారు. షరామామూలుగా డస్ట్‌బిన్‌లో విసిరేస్తున్నారు.

స్వీడన్ ఆదర్శం...

'అసలు కన్నా బాక్సు మిన్న' అన్నట్లుగా ఉంటోంది మార్కెట్లో ఏ వస్తువు చూసినా. అయితే తనకు ఏ మాత్రం ఉపయోగపడని దానికోసం కస్టమర్ ఎందుకు తన జేబులోంచి చెల్లించాలి? ఈ ఆలోచనే స్వీడన్‌లోని కల్మార్‌వాసులకు వచ్చింది. ఈ నగరంలో ఉన్న 35 వేల మంది వినియోగదారులు వృథా ప్యాకేజీ ఉత్పత్తులకు దూరంగా ఉండాలని తీర్మానించుకున్నారు. అందుకోసం దాదాపుగా ఓ ఉద్యమాన్నే నడిపించారు. అందరూ సమష్టిగా నగర మున్సిపాలిటీ సాయంతో ఆయా వస్తువుల ఉత్పత్తిదారులను కలిసి 'ఎక్స్‌ట్రా బాక్స్'లు తమకు వద్దని గట్టిగా కోరారు. దీంతో వారంతా తమ ఉత్పత్తుల ప్యాకేజింగ్‌లను మార్చుకోవాల్సి వచ్చింది.

దీనికి భిన్నమైన అనుభవం మన దేశంలో ఒకటుంది. '' గతంలో లోరియల్, మెబిలైన్ వంటి బ్రాండ్స్ తమ ఉత్పత్తులను సాదా సీదా ప్యాక్‌లలోనే (వీటిని ష్రింక్ ప్యాక్స్ అంటారు) అందించాయి. కానీ వినియోగదారులు వాటి వైపు అనుమానంగా చూశారు. వాటి సీల్‌కు సంబంధించి పలు సందేహాలను వ్యక్తం చేసి చివరికి కొనకుండా పోయారు. పైన బాక్స్ ఉంటేనే వారికి భరోసా ఉంటోంది'' అని ఓ వ్యాపారి అన్నారు. అయితే విదేశాల్లో బాక్స్ ప్యాకేజింగ్ సిస్టమ్ విషయంలో ఇప్పటికే చాలా మార్పులు చోటుచేసుకున్నాయి. కస్టమర్లలో అవగాహన పెంచడం ద్వారా వృథా ఖర్చును తగ్గించుకునే ప్రయత్నాలు అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా వంటి దేశాలు చేస్తున్నాయి. ఇంటి చెత్తను (డొమెస్టిక్ సాలిడ్ వేస్టేజ్) సాధ్యమైనంతగా తగ్గించేందుకు ఆయా వస్తువుల ఉత్పత్తిదారులు కొత్త డిజైన్లను రూపొందిస్తున్నారు. కేవలం ప్యాకేజింగ్ డిజైన్‌ను మార్చుకోవడం ద్వారా పేపర్, గ్లూతో పాటు ప్రింటింగ్, సరకు రవాణా ఖర్చులు తగ్గించి ఆ మేరకు భారాన్ని వినియోగదారుడిపై పడకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇలాంటి ప్రయత్నాలు ఇటీవలి కాలంలో మన దేశంలో కూడా జరుగుతున్నాయని అసోచామ్ (అసోసియేటెడ్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా) 2011 నివేదిక తెలిపింది. చాలా కంపెనీలు ఇప్పటికే ఎకో ఫ్రెండ్లీ ప్యాకేజింగ్‌ల్లో తమ ఉత్పత్తులను అందిస్తున్నాయి. ఇండియాలో ప్యాకేజింగ్ పరిశ్రమ వృద్ధి యేడాదికి 20 శాతం ఉంటే... ఎకో ఫ్రెండ్లీ ప్యాకేజింగ్ సెక్టార్ వృద్ధి 25 శాతంగా ఉంటోంది. బ్లూ డార్ట్, డెల్, గుస్సీ వంటి కొరియర్ సర్వీస్‌లు కూడా సరకు రవాణాకు రీ సైక్లింగ్ ప్యాకేజింగ్ వాడాల్సిందిగా ఆయా ఉత్పత్తి కంపెనీలను డిమాండ్ చేస్తున్నాయి. మన దేశంలో అత్యధికంగా పర్సనల్ కేర్ ఉత్పత్తులను తయారుచేసే హిందుస్తాన్ యునీలీవర్, కోల్గేట్ పామోలివ్ తమ ఉత్పత్తులను రీ డిజైన్ చేసే పనిలో గత కొంతకాలంగా బిజీగా ఉన్నాయి. 2020 నాటికి వృథా ప్యాకేజింగ్‌ను అరికట్టాలని టార్గెట్ పెట్టుకున్నాయి. అదేవిధంగా మన దేశంలో ప్లాస్టిక్, పేపర్ బోర్డ్ వినియోగాన్ని తగ్గించేందుకు తమవంతు కృషి చేస్తామని ప్రకటించాయి.

ఎక్స్‌ట్రా బాక్స్... నో థాంక్స్...

మార్కెట్లో ప్రస్తుతం లభిస్తున్న కాస్మొటిక్స్, ఇతర డైలీ ప్రొడక్ట్స్ ప్యాకేజింగ్ డిజైన్ మార్పు చేయడం ద్వారా పర్యావరణంపై ఇంటి చెత్త భారం పడకుండా కాపాడవచ్చని పర్యావరణ వేత్తలు సూచిస్తున్నారు. వ్యాపార లాభాల కోసం అనవసరపు అట్టపెట్టెలను ఆకర్షణీయంగా తయారుచేసి... అటు వినియోగదారులపై భారం మోపి, ఇటు పర్యావరణానికి హాని కలిగించడం ఉత్పత్తిదారులకు మంచిది కాదంటున్నారు. '' నిజానికి వృథా ఖర్చును తగ్గించే ప్యాకేజింగ్ విషయంలో అందరూ పునరాలోచించాలి. కానీ ఇందుకు ఉత్పత్తిదారులు చొరవ తీసుకోవడం లేదు. పాత ప్యాకేజింగ్‌ను మారిస్తే తమ బ్రాండ్ ఇమేజ్ పడిపోతుందేమోనని భయపడుతున్నారు. అప్పట్లో పాన్‌మసాలాలను ప్లాస్టిక్ కవర్లలో అమ్మరాదని కోర్టు ఆజ్ఞలు జారీచేయడంతో వాటి ఉత్పత్తిదారులు వెంటనే పేపర్ ప్యాకెట్లలోకి మార్చారు. కానీ ఇప్పటికీ సబ్బులు, కండోమ్స్, షాంపూలు సెల్లోఫిన్ కవర్లలోనే లభ్యం అవుతున్నాయి. బాత్రూమ్ డ్రైనేజీల నుంచి బయటకు వస్తున్న వీటివల్ల సీవరేజీ సిస్టమ్ దెబ్బతింటోంది'' అని గతంలో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డిజైనింగ్‌లో పనిచేసిన ఎ బాలసుబ్రహ్మణ్యం అన్నారు.

మారుతున్న కాలానికి అనుగుణంగా, కాలుష్యరహితంగా ఉండే ఉత్పత్తులవైపు దృష్టి సారించాల్సిన సమయం ఆసన్నమైంది. ధరలు విపరీతంగా పెరిగిపోతున్న ఈ రోజుల్లో వినియోగదారుడికి ఊరట కలిగించాలంటే తప్పకుండా వృథా ప్యాకేజింగ్‌ను అరికట్టాల్సి ఉంది. ఈ దిశగా ఇప్పటికే కొందరు అడుగులు వేస్తున్నారు. యు.కె.కు చెందిన సెంట్రల్ సెయింట్ మార్టిన్స్ కాలేజ్ ఆఫ్ ఆర్ట్ అండ్ డిజైన్‌లో చదువుతున్న సాంగ్ మిన్ యూ, వాంగ్ సాంగ్ లీ ద్వయం సరికొత్త టూత్‌పేస్ట్ ప్యాకేజింగ్‌ను ఆవిష్కరించారు. ఈ డిజైన్‌లో టూత్‌పేస్ట్‌పై బాక్స్ ఉండదు. టెట్రా పేపర్‌తో త్రిభుజాకారంలో ట్యూబ్‌ను రూపొందించి దానికి ప్లాస్టిక్ క్యాప్ ఉంచారు. దీనివల్ల సరకు రవాణా ఖర్చు మూడింతలు తగ్గడమేగాక, టూత్‌పేస్ట్ ఏ మాత్రం వృథా కాదు. వాడకానికి అనువుగా ఉండే ఇలాంటి యూజర్ ఫ్రెండ్లీ డిజైన్ల ద్వారా వృథాను తగ్గించడమేగాక, ఉత్పత్తి ఖర్చు కూడా తగ్గి వినియోగదారుడికి లాభం చేకూరుతుంది. అందుకే సూపర్ మార్కెట్లోగానీ, కిరాణాషాపులోగానీ ఏదైనా వస్తువు ఎక్స్‌ట్రా బాక్స్‌తో వస్తుంటే దాన్ని నిరాకరిస్తే.... పర్యావరణానికి మనం కూడా మన వంతు తోడ్పాటు అందించిన వారమవుతాం. వినడానికి చాలా చిన్న విషయమే అయినప్పటికీ ఒక్కసారి ఆలోచించండి.

ఇంటా బయట 'డస్ట్‌బిన్'

మన దేశంలో ప్రతీరోజూ ఒక్కొక్కరు సగటున 200 గ్రాముల నుంచి 600 గ్రాముల దాకా చెత్త బయట పడేస్తున్నారు. అంటే యేడాదికి 42 మిలియన్ టన్నుల చెత్త ఇంట్లో నుంచి బయటపడుతోందన్నమాట. ఏ రోజుకా రోజు ఆయా మున్సిపాలిటీలకు చెందిన చెత్త రిక్షా ఇంటి ముందుకొచ్చి చెత్తను తీసుకెళ్లడం వరకే చాలామందికి తెలుసు. ఇంట్లో డస్ట్‌బిన్ ఖాళీ అవుతోంది కానీ ఆ తర్వాత దేశంలోని 4378 పెద్ద, చిన్న నగరాల చెత్త ఎక్కడికి చేరుతోంది, ఏమవుతుందనే విషయం ఎవరూ ఆలోచించరు. రానురాను ఈ చెత్త సమస్య తలకు మించిన భారంగా మారుతోందని, దానివల్ల వాతావరణంలో వస్తున్న మార్పులు కూడా ప్రమాదభరితంగా ఉంటున్నాయని పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

సాధారణంగా చెత్తను సేకరించే వాళ్లు ఒకరోజు రాకపోతే ఇంట్లోని డస్ట్‌బిన్‌లో చెత్త వేయడానికి చోటే ఉండదు. డస్ట్‌బిన్‌ను పనిమనిషి చేతికిచ్చి పారేసి రమ్మంటారు. ఆ పనిమనిషి వీధి చివరిదాకా వెళ్లి ఎక్కడ ఖాళీ స్థలం కనిపిస్తే అక్కడ చెత్త పారేస్తారు. అలాంటి అవకాశం కోసమే ఎదురుచూస్తున్న మిగతావారు కూడా అక్కడే చెత్త పడేయడం మొదలెడతారు. దాంతో ఆ ప్రాంతం చెత్తకుప్పలా తయారవుతుంది. కొన్నాళ్లకు అదొక మురికికూపంగా మారుతుంది. దాన్నుంచి వెలువడే దుర్గంధం భరించలేక కాలనీవాసులు మున్సిపాలిటీకి ఫిర్యాదు చేస్తారు. చెత్తను అక్కడి నుంచి తొలగించి కాలనీకి మరికొంత దూరంలో దానిని డంప్ చేస్తారు. రోజురోజుకు నగర జనాభా పెరుగుతుండంతో చెత్త కూడా అదేస్థాయిలో పెరుగుతోంది. దీంతో నగర శివార్లలో చెత్తకు స్థలాల కరువు విపరీతంగా ఉంటోంది. నగర మున్సిపాలిటీలకు చెందిన చెత్త ఇదేవిధంగా పేరుకుపోతే 2047 వరకు 1400 కిలోమీటర్ల భూమి అవసరమవుతుందని ఎనర్జీ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఆందోళన వ్యక్తం చేసింది.

ఇప్పటికే నదుల సమీపంలో ఉన్న నగరాలు వాటిని కూడా చెత్తకుండీల్లా మార్చేశాయి. ఇందుకు ఢిల్లీని ఆనుకుని ప్రవహించే యమునా నది ఉదాహరణ. యమునలో నీటి ప్రవాహం ఎప్పుడో నిలిచిపోయింది. వివిధ కాలుష్యాలతో కూడిన తెల్లటి రసాయనాలు నదీ ప్రవాహానికి అడ్డుకట్టగా మారాయి. ఈ రసాయనాల వల్ల ఆ నదిలో నీరు విషతుల్యంగా మారింది. ప్రస్తుతం యమునలో ఒక్క ప్రాణి కూడా బతికి ఉండదనేది వాస్తవం. నగరాల్లో పెరుగుతున్న చెత్త వల్ల జల, వాయు కాలుష్యాలే కాదు... భూ కాలుష్యం కూడా పెరుగుతోంది. నగర మున్సిపాలిటీలు సేకరిస్తున్న చెత్త ప్రధానంగా నాలుగురకాలుగా ఉంటోంది. ఆర్గానిక్ వేస్ట్ (వంటింటి వృథా, కూరగాయలు, పువ్వులు, ఆకులు, పళ్ల మొదలైనవి), టాక్సిక్ వేస్ట్ (పాత మందులు, పెయింట్లు, బల్బులు, స్ప్రేలు, బాటరీలు, షూ పాలిష్ మొదలైనవి), రీసైక్లబుల్ (పేపర్, గ్లాస్, మెటల్, ప్లాస్టిక్స్), సాయిల్డ్ (హాస్పిటల్ వేస్ట్ అంటే రక్తం, ఇతరత్రా...). వీటిలో ఆర్గానిక్ వేస్ట్ మట్టిలో కలిసిపోవాలంటే ఒక వారం లేదా రెండు వారాల సమయం పడుతుంది. పేపర్ కు 10 నుంచి 30 రోజులు, కాటన్ వస్త్రాలకు 2 నుంచి 5 నెలలు, ఉలెన్‌కు యేడాది, కర్రకు 10 నుంచి 15 సంవత్సరాలు, మెటల్‌కు (టిన్, క్యాన్స్ వంటివి) 100 నుంచి 500 ఏళ్ల పడుతుంది. ప్లాస్టిక్ బాగ్స్ విషయం చెప్పాల్సిన పనిలేదు. అవి మట్టిలో కలిసే ఛాన్సే లేదు. అందుకే ఆయా ప్రభుత్వాలు ప్లాస్టిక్ క్యారీబాగ్స్ విషయంలో కఠినంగా వ్యవహరిస్తున్నాయి. చెత్త మీద అవగాహన లేకపోతే మనకు తెలియకుండానే చెత్తను ఇంటికి మోసుకువస్తామని, పర్యావరణానికి తీవ్ర నష్టాన్ని కలిగిస్తామని పర్యావరణవేత్తలు అంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే 'రీసైక్లింగ్'పై విస్తృత చర్చలు జరుగుతున్నాయి. ఓవైపు నవతరం ఈ సమస్యను అర్థం చేసుకుంటున్నప్పటికీ మరోవైపు కన్స్యూమర్ మార్కెట్‌లో నానాటికీ పెరుగుతున్న పేపర్ బాక్సులు, క్యాన్స్, అల్యూమినియం ఫాయిల్స్, ప్లాస్టిక్‌తో కూడిన వస్తువులు ఇంటికి చేరుతున్నాయి. ముందు తరాలకు భవిష్యత్ లేకుండా చేస్తున్నాయి. అందుకే యావత్ ప్రపంచం ఇప్పుడు వీలైనంతగా 'చెత్తను తగ్గించాలి' అని నినదిస్తోంది.

మనదేశంలోని ఆయా ప్రధాన నగరాల్లో ప్రతీరోజూ ఇళ్ల నుంచి బయటకు వస్తున్న చెత్త...



ఢిల్లీ....	6,000 టన్నులు
ముంబయి....	8,000 టన్నులు
కోల్‌కతా.....	6,500 టన్నులు
బెంగళూరు....	3,000 టన్నులు
చెన్నై.....	4,500 టన్నులు
హైదరాబాద్....	2,600 టన్నులు

అనవసర వృథా ప్యాకేజింగ్ ధోరణికి వ్యతిరేకంగా అక్కడక్కడా కొన్ని ఉద్యమాలు నడుస్తున్నాయి. దాంట్లో bare message ఉద్యమం ఒకటి. 2008 లో ప్రారంభమైన ఈ ఉద్యమం రెండేళ్లపాటు 24 చోట్ల ప్యాకేజింగ్‌ను తగ్గించమని కోరుతూ నగ్న ప్రచారం చేపట్టింది. బ్రిటన్‌లో స్వయంగా పర్యావరణ మంత్రే ఒక కొత్త నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చాడు. అదేమిటంటే కొన్న వస్తువు చుట్టూ ఉన్న అనవసర ప్యాకేజింగ్ అంతటినీ అక్కడే వదిలేసి వెళ్లమని. పాశ్చాత్య దేశాల్లో ఈ స్పృహ పెరిగే కొద్దీ కంపెనీలకు ఇ-మెయిల్ చేసి తమ అభిప్రాయాలను తెలియజేయడం ఎక్కువైంది.

చిన్న ఐ-పాడ్‌కు ఎంత పెద్ద ప్యాకింగో!

చెవి బుట్టలు, మద్యం సీసా, టైమ్ పీస్, పెన్ను, చేతి గడియారం .... వస్తువేదైనా ప్యాకింగ్ అ'ధనం'

ఇంత పెద్ద పెట్టెలో ఉన్నది ఈ రెండు బ్లూ టూత్ హుక్సే

బిట్ బ్యాంక్

గ్రేహౌండ్ జాతి కుక్కలు 27 అడుగుల దూరం వరకూ దూకుతాయి.

★ ఇంటర్నెట్‌ను అత్యధికంగా వాడుకునే దేశం ఏదో తెలుసా! స్వీడన్. ఈ దేశంలో నూటికి 75 మంది ఇంటర్నెట్‌ను వాడతారు.

అమెరికాలో ఉండే తెల్లతోక కలిగిన సముద్రపు డేగలు ఏళ్ళ తరబడి ఒకే గూటిని వాడతాయట. ఆ గూటికే ఏటా కొమ్మల్ని, పుల్లల్ని పేరుస్తుంటాయి. సముద్రపు డేగ 34 ఏళ్ళ నుంచి వాడుతున్న ఒక గూడును ఇటీవల కనుగొన్నారు. అది సుమారు రెండు టన్నుల బరువుంది!

★ ఒక పొట్టను నింపుకోవడానికే మనం ఇంత కష్టపడుతుంటే గొర్రెలకు పాపం నాలుగు పొట్టలుంటాయట.

కోలా (Koala) ఎలుగుబంట్లు యూకలిప్టస్ ఆకులను మాత్రమే తింటాయి.

★ నత్తలకు నాలుగు ముక్కులుంటాయి.

తెల్ల సొరచేపలు తిండి తినకున్నా మూడు నెలల పాటు ఈదుకుంటూ పోగలవు.

★ జడలబర్రె పాలు గులాబీ రంగులో ఉంటాయి.

యువ కృష్ణ

'పెండితెర బంగారం-15' లో నూనూగు మీసాల హీరో కృష్ణను చూసి ఆశ్చర్యపోయాను. ఆయన నటించిన మొదటి చిత్రం 'పదండి ముందుకు'లోని స్టిల్ అందించి మంచి పనిచేసారు. తొలిసారి ప్రభుత్వ సబ్సిడీ పొందిన చిత్రం, గాంధీజీ ఉప్పుసత్యాగ్రహాన్ని ప్రేరణగా తీసుకుని నిర్మించిన మొదటి చిత్రం , స్వాతంత్ర్య సమరాన్ని నేరుగా తెలుగులో చూపించిన మొదటిచిత్రం కూడా ఇదే కావడం..చాలా గొప్పగా అనిపించింది.

– కాళిదాసు, తిరుపతి

కూర, పండు

'అక్కడ పుట్టింది మన అరటి' ద్వారా 'అరటి' సంగతులు బోలెడు తెలుసుకున్నాము. టమోటా ప్రూటా, కూరగాయా? అనేది చాలా మందికి సందేహమే. మరి అరటి సంగతో? అలాంటి సందేహమేమీ లేదు గాక లేదని తేటతెల్లం చేసారు. ప్రూటుగాను, కూరగాయగాను దాని పాత్ర అద్వితీయమని మరోసారి రుజువయింది.

– లీలాధర్, శరవణన్, పుత్తూరు

నేతలు మారాలి

'సగరం బతకాలంటే...' గజబిజి రోడ్లు..అడ్డదిడ్డంగా వాహనాలు..ర ణగొణధ్వనులు..ట్రాఫిక్ బారులు..నత్తను తలపించే ప్రయాణం..నరకానికి నకలుగా ఉన్న మన రవాణాలాంటిది కాదు కావాల్సింది. అద్దంలా మెరిసే రోడ్లు ..క్రమపద్ధతిలో ముందుకు సాగే వాహనాలు..పాదచారుల కోసం, సైకిళ్ల కోసం ప్రత్యేకంగా దారులు.. హాంకాంగ్, సింగపూర్, జపాన్‌నగరాలలో విలసిల్లుతున్న రవాణానే మనకూ కావాలి. ఇదంతా జరగాలంటే, ముందు మన నేతల్లో చిత్తశుద్ధి ఉండాలి. దేశపౌరుల దృక్పథంలో మార్పు రావాలి.

– అమీర్ బాషా, కర్నూలు
శ్రవణానంద కుమార్, వరంగల్

★★★

వాతావరణ కాలుష్యసమస్య పరిష్కారమయితే గాని ఆరోగ్యకరమైన భారతదేశం నిర్మాణం కాదు. అందుకోసం 'నగరం బతకాలంటే..' కథనం ద్వారా వ్యాసకర్త అందించిన సూచనలు విలువైనవిగా అనుకుంటున్నాము. ప్రజలు వ్యక్తిగత వాహనాల జోలికి వెళ్లకుండా పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు సిస్టం మెరుగుపరుచుకోవాలి. డ్రైవర్లకు మంచి శిక్షణ ఇచ్చి, వారికి పర్యావరణం పట్ల అవగాహన కలిగించడం కూడా చాలా అవసరం.

– సుజాత, కరీంనగర్

'వినోద' మంత్రం

మీరు ప్రచురిస్తున్న 'శీనా' సెటైరికల్ ఆర్టికల్స్ మాలో నవ్వులు కురిపిస్తున్నాయి. ఆగస్టు 4వ తేదీ సంచికలో ప్రచురించిన 'పిడుక్కీ పిండానికీ ఒకే మంత్రం' కూడా బాగా నవ్వించింది. ప్రభుత్వ ఆఫీసుల్లో రూల్స్ జనాన్ని ఎలా జడిపిస్తాయో తెలిసిందే. ఆ విషయం మీద కూడా సుతిమెత్తని బాణాలు వేసి వినోదం పండించిన రచయితకు సలాములు.

– సుమలత, సురేష్, బెంగళూరు

అదృష్ట జాతకురాలు

'నీలాల నింగిలో...మేఘాల తేరులో...' అన్నట్టుగానే ఉన్నాయి నవ్వుల రాణి మంజుల జ్ఞాపకాలు. ఆమె చిన్నతనంలో ఎం.జి.రామచంద్రన్, జెమినీ గణేశన్, బి.సరోజాదేవి సినిమా పోస్టర్లు తదేకంగా చూస్తూ.. సైకిల్ తొక్కుతూ..పడిపోతుండడం, ఎ.వి.యం స్టుడియోలో షూటింగ్ జరుగుతుండగా దూసుకుపోయి జమున ఒళ్లో కూర్చోవాలనుకోవడం అలాంటివే కదా! ఎం.జి.ఆర్ అసంఖ్యాకమైన అభిమానుల్లో ఒకరైన ఆమె పెద్దయ్యాక ఆయనతో కలిసి నటించేందుకు ఐదేళ్ల ఒప్పందం కూడా చేసుకోవడం ఆమె చేసుకున్న అదృష్టమే.

– కిలారి సుబ్రహ్మణ్యం, కడప

కొత్తగా..మళ్లీ..

శ్రీదేవి, నగ్మా, మనీషా కొయిరాలా, మధుబాల, నదియా...ఇలా ఒకప్పుడు వెండితెరపై ఓ వెలుగు వెలిగిన హీరోయిన్లంతా మరోసారి మేకప్ వేసుకుని భిన్నమైన పాత్రలతో మన ముందుకొస్తున్నారు. అలాంటి తారలపై 'నయా మామ్స్ అండ్ ఆంటీస్!' అని అందించిన చిన్న ఆర్టికల్ చదివింపజేసింది.

– సుపర్ణకుమార్, అనంతపురం

'ఆదివారం అనుబంధం'పై మీ అభిప్రాయాలను శుక్రవారంలోగా అందేలా పంపగలరు. ఆలస్యంగా అందిన ఉత్తరాలు ప్రచురించడం సాధ్యపడదని మనవి.
sunday.aj@gmail.comకి మీ ఉత్తరాల్ని మెయిల్ చేయవచ్చు.

వంటసాల

కాబూలీ శనగలతో కమ్మగా..



పాలక్ చోళే

కావలసిన పదార్థాలు: (ఉడికించిన) కాబూలీ శనగలు – 2 కప్పులు, పాలకూర తరుగు – 2 కప్పులు, బటర్ – 2 టేబుల్ స్పూన్లు, ఉల్లి తరుగు – 1 కప్పు, వెల్లుల్లి – 3 రేకలు, అల్లం తురుము – 1 టేబుల్ స్పూను, చోళే మసాల పొడి (మార్కెట్లో దొరుకుతుంది) – 1 టేబుల్ స్పూను, టమోటా – 1, బిర్యానీ ఆకులు – 2, మిరియాలపొడి – అర టీ స్పూను, ఉప్పు – రుచికి తగినంత, గరం మసాలా – 1 టీ స్పూను, క్రీమ్ – పావు కప్పు.

తయారుచేసే విధానం: అరకప్పు నీటిలో పాలకూర 3 నిమిషాలు ఉడికించి పక్కనుంచాలి. బటర్‌లో ఉల్లి, అల్లం, వెల్లుల్లి తరుగు వేగించి, చోళే మసాల, టమోటాలు, బిర్యాని ఆకులు, మిరియాలపొడి, ఉప్పు కలపాలి. టమోటాలు మెత్తబడ్డాక పాలకూర, శనగలు వేసి అరకప్పు నీరు, గరం మసాల వేసి (మూత పెట్టకుండా) 5 నిమిషాలు చిన్నమంటపై ఉడికించాలి. దించేముందు క్రీమ్ వేయాలి. వేడి వేడి అన్నం, పరాటాలతో తింటే మంచి కాంబినేషన్.

పలావు

కావలసిన పదార్థాలు: బాస్మతి బియ్యం – 1కప్పు, కాబూలీ శనగలు – 100 గ్రా., జీలకర్ర – 1 టీ స్పూను, మిరియాలు – 10, లవంగాలు – 4, దాల్చిన చెక్క – అంగుళం ముక్క, యాలకులు – 3, నెయ్యి – 2 టేబుల్ స్పూన్లు, ఉప్పు – రుచికి తగినంత, అల్లం – అంగుళం ముక్క, పచ్చిమిర్చి – 2, నిమ్మకాయ – 1, కొత్తిమీర తరుగు – అరకప్పు.

తయారుచేసే విధానం: కాబూలీ శనగలను ఒక రాత్రంతా నానబెట్టాలి. మిరియాలు, లవంగాలు, దాల్చిన చెక్క, యాలకులను పొడి చేసుకోవాలి. నెయ్యిలో జీలకర్ర, మసాల పొడి వేగాక, పొడుగ్గా తరిగిన అల్లం, పచ్చిమిర్చి వేసి రెండు నిమిషాల తర్వాత అరగంట నానబెట్టి (నీరు వడకట్టిన) బియ్యం, శనగలు వేసి 3 నిమిషాలు అడుగంటకుండా కలపాలి. తర్వాత 2 కప్పుల నీరు, ఉప్పు, నిమ్మరసం వేసి ఒక విజిల్ రాగానే మంట తీసేయాలి. రైతాతో వేడివేడిగా తింటే చాలా రుచిగా ఉంటుంది.

అరటిపువ్వుతో ...

కావలసిన పదార్థాలు: కాబూలీ శనగలు – గుప్పెడు, (శుభ్రం చేసిన) అరటిపువ్వు – 1 కప్పు, పసుపు – అర టీ స్పూను, పచ్చిమిర్చి – 1, కరివేపాకు – 4 రెబ్బలు, ఉల్లి తరుగు – అర కప్పు, గరం మసాల, దనియాల పొడి, జీలకర్ర – అర టీ స్పూను చొప్పున, కొత్తిమీర – అరకప్పు, పచ్చికొబ్బరి తురుము – గుప్పెడు, ఉప్పు – రుచికి తగినంత.

తయారుచేసే విధానం: అరటిపువ్వు, శనగలు కలిపి ఒక రాత్రంతా నానబెట్టాలి. తర్వాత నీరు వడకట్టి, తాజా నీరు, కొద్ది ఉప్పుతో ఒక విజిల్ వచ్చేవరకు ఉడికించాలి. నూనెలో జీలకర్ర, పచ్చిమిర్చి, ఉల్లి తరుగు, కరివేపాకు వేగించాలి. తర్వాత ఉప్పు, దనియా, గరం మసాల పొళ్లు వేసి, ఉడికించిన శనగలు, అరటి పువ్వు కలపాలి. 5 నిమిషాలు చిన్నమంటపై ఉంచి కొత్తిమీర, కొబ్బరి తురుము కలిపి దించేయాలి. ఈ కూర చపాతీల్లోకి, పాటు అన్నంలోకి కూడా బాగుంటుంది.

సంపద

మా అన్న దామోదర్‌రెడ్డి, వదిన సుధారాణిల గారాల పట్టి మా 'సంపద'. తను జన్మించినపుడు (24.10.2008) నేను కాకతీయ విశ్వవిద్యాలయంలో ఎం.ఏ. రాజనీతి శాస్త్రం ఆఖరి సంవత్సరం చదువుతుండే వాడిని. ఏం పేరు పెట్టాలా అని ఇంట్లో తర్జన భర్జనల అనంతరం చివరికి నన్నే సెలక్ట్ చెయ్యమని చెప్పారు. ఏం పేరు పెట్టినా ప్రత్యేకంగా ఉండాలని నా ఉద్దేశ్యం. మొదట్నించి నా ఆలోచనా ధోరణే భిన్నంగా ఉండేది. తరచూ మా గురువర్యులు బుర్ర రాములుగారితో సమాజంలో పాతుకుపోయిన అసమానతల గురించి చర్చిస్తూ ఉండేవాడిని. 'అన్నింటికీ ముఖ్య కారణం సంపద. అది అందరికీ సమానంగా లేకపోవడం వల్లనే సమాజంలో ఇన్ని వైరుధ్యాల'ని చెప్పేవారు రాములుగారు. ఒకసారి బుర్ర గారి వద్దకు మానవహక్కుల నేత బాలగోపాల్‌గారు వచ్చారు. సరిగ్గా ఆ సమయంలో నేను బుర్ర రాములుగారితో పేరు విషయమై డిస్కుషన్ చేస్తున్నాను. మా సంభాషణలో బాలగోపాల్ సార్ కూడా పాలుపంచుకుని 'ప్రతి మనిషికి సమాన విలువ రావాలంటే జీవించడానికి సరిపడా కనీస సంపద ఉండాలి. అందుకు మానవుడికి విద్య చాలా ముఖ్యం' అని చెప్పారు (అప్పటికే బాలగోపాల్‌గారి భావజాలం, వారి ప్రసంగాల ప్రభావం నాపై ఉంది). చివరికి బాలగోపాల్ గారు, బుర్ర రాములుగారు జమిలిగా 'సంపద' అనే పేరు పెట్టమని సూచించారు. మా సంపద పేరు గురించి ఎవరు ఆరా తీసినా నాకు ముందుగా గుర్తుకొచ్చేది బాలగోపాల్‌గారే. మా ప్రొఫెసర్లు బద్దం సంజీవరెడ్డి, బి.వి.వెంకటేశ్వర్లు, హరిప్రసాద్‌గార్లు మీ అన్న కూతురుకి స్వయంగా బాలగోపాల్‌గారే పేరు పెట్టడం మీ అదృష్టం అన్నారు. ఆశ్చర్యమేమంటే మా సంపద పుట్టిన వెనువెంటనే నాకు గవర్నమెంటు జాబు వచ్చింది. మా నాన్న బాలకృష్ణారెడ్డి (వి.ఆర్.వో) గారికి జీతం పెరిగింది. వ్యవసాయం కూడా ఊపందుకుంది. ఇది కాకతాళీయమే అయినా మా ఇంట్లోకి కొత్తగా వచ్చిన సంపద వస్తూ వస్తూ మాకు 'సంపద' తీసుకొచ్చిందని మురిసిపోయాం.

ఇంకో విషయం – మా వదిన ఎం.ఏ., ఎం.ఇడి. చదివినా అందరూ సమాన విలువలు కలిగి ఉండాలనే ఆశయంతో 'సంపద'ని కాన్వెంట్‌లో వేయకుండా మెదక్ జిల్లాలోని భూంపల్లి ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించారు. మా సంపదని నీ కిష్టమైన వాళ్లెవరు అని అడిగితే తడుముకోకుండా బుద్ధుడు, కబీర్‌దాస్‌లతో పాటు బాలగోపాల్‌గారి పేరు చెప్పడం మాకెంతో సంతోషం కలిగించే విషయం.

– ముత్తన్నగారి రాజేందర్ రెడ్డి,
9603726236

బజార్

ఖమ్మం జిల్లా, పెంట్లం పంచాయతి పరిధిలోని నామవరం మా ఊరు. మేం కోయవాళ్లం. పెద్దగా చదువుకోలేదు నేను. నా పేరు వినగానే కొందరు ముస్లిం అనుకుంటారు, మరికొందరు కోయ భాషకు సంబంధించిన పేరనుకుంటారు. కానీ ఈ రెండూ కావు. నా పేరు వెనకున్న కథ ఏంటంటే ...

నేను పుట్టకముందు మా కోయగూడెం ఒకసారి అగ్నికి ఆహుతై గుడిసెలన్నీ కాలిపోయాయట. దాంతో మా కోయలంతా చంద్రగొండు మండలానికి పది కిలోమీటర్ల దూరంలో ఒక స్థావరం ఏర్పరచుకుని 'నామవరం' అని పేరు పెట్టుకుని గుడిసెలు వేసుకున్నారు. నామవరానికి ఇంకా పూర్తిగా రూపురేఖలు రాకముందు మా ఇల్లు ... ఇల్లంటే ఇల్లు కాదు, గోనె సంచులతో కట్టుకున్న దడి వీధిలో ఉండేదట. నేను ఆ దడిలోనే పుట్టడం వలన మా మేనమామలంతా కలిసి 'వీడు బజారులో పుట్టాడు కాబట్టి 'బజార్' అనే పేరు పెడదాం' అన్నారట. ఆ విధంగా నా పేరు 'బజార్'గా ఫిక్స్ అయిపోయింది.

ఇప్పటికీ ఇంట్లో కోయభాష మాట్లాడతాము. మాలో గోండు కోయలు, రాచ కోయలు అని రెండు తెగలుంటాయి. మేం రాచ కోయలం. మా పెళ్లిళ్లు కూడా చాలా చిత్రంగా జరిగేవి. నచ్చిన అమ్మాయి ఏ గూడెంలో ఉన్నా .. దొంగచాటుగా ఎత్తుకొచ్చి మనువాడేవాళ్లం. అప్పట్లో మా కట్టుకానుకలన్నీ పందులు, కోళ్లే. ఇప్పుడిప్పుడు పీటల పెళ్లిళ్లు చేసుకుంటున్నారు. అయితే మంత్రాలు చదవడానికి బ్రాహ్మణ పురోహితుడు కాకుండా విశ్వబ్రహ్మణుడు వస్తాడు. గవర్నమెంటు ఇచ్చిన నాలుగైదు ఎకరాల్లో అరక దున్ని పత్తి, వరి, వేరుశనగ పండించుకుంటున్నాను. నాకు నలుగురు అమ్మాయిలు, ఇద్దరు అబ్బాయిలు.

నా చిన్నప్పుడు మా కోయగూడెంలో పిల్లలకి చదువు చెప్పడానికి ఒక పంతులు వచ్చి కొన్నాళ్లు ఉన్నాడు. కానీ మేం తినే అడవి తిండి దుంపలు లాంటివి తినలేక బిపాణా ఎత్తేశాడు. దాంతో చదువు ఆగిపోయింది. అప్పటినుండి పశువులు కాయటమే నా దినచర్య. నా పన్నెండో ఏట కాబోలు ... జలగం వెంగళరావుగారు ముఖ్యమంత్రిగా ఉన్న టైంలో మా ఊరికి రోడ్లు ఏర్పడ్డాయి. తారుతో రోడ్లు పోయడమనేది చూడటం ఒక వింతగా ఉండేది.

రోజులు మారాయి కదా ... ఇప్పుడు మేం కూడా మా పిల్లల వివాహం సందర్భంలో శుభలేఖలు ముద్రిస్తున్నాం. శుభలేఖలో కూడా నా 'పేరు 'బజార్' అనే ఉంటుంది.

– బజార్, 96763 72591

సేకరణ: తహిరో – 99854 06253

గమనిక: మీ ఎరుకలో కొత్తగా, భిన్నంగా, ఎప్పుడూ వినని విగా ఉండే పేర్లుంటే మాకు తెలియచేయండి. మా చిరునామా: పేరులో ఏముంది?, ఆదివారం ఆంధ్రజ్యోతి, అశ్విని లే అవుట్, హుడా హైట్స్, ఫ్లాట్ నెం: 76, రోడ్ నెం: 70, జూబ్లీహిల్స్, హైదరాబాద్ – 500 033. sunday.aj@gmail.com

సంకేత పద నిర్మాణ తరుణోపాయ(స)ము

బ్లాగోతం

అనగనగా ఒక రోజు–నాలుగు సార్లు ఫ్రెండ్స్‌తో బాటు కేంటీన్‌కు వెళ్లి కాఫీ తాగి సీటు దగ్గరకు వచ్చి,ఫేసుబుక్కూ, ప్లస్సూ, కూడలి, యూట్యూబూ, మరో నాలుగు కిటికీలు తెరిచి ఆఫీసులో చాలా బిజీగా పనిచేసుకుంటూ ఉన్నాను.

తెరమీదకు ఒక మిస్సైల్లా ఒక డబ్బా వచ్చింది. దాని మీద ఉన్న సారాంశం ఇది.

''మీ యంత్రం తాలూకు సంకేత పదం అరునెలలుగా పాచిపోయి కంపుకొడుతూ ఉంది. దానిని మార్చండి''.

ఓస్ అంతే కదా అనుకుని 'సరే' అన్న పోకముడిని..ఛ ఛ..బొత్తామును నొక్కాను. ఒక భయంకరమైన విష వలయంలో అడుగుపెట్టబోతున్నానని నాకా క్షణం తెలీదు.

అదివరకు ఇలాంటి బెదిరింపులను చూసి ఉన్నాను కాబట్టి భయపడలేదు. ఇలాంటి తాటాకు చప్పుళ్లకు గ్రామసింహం..ఛ ఛ..నీమసింహం బెదరదు అని సంకేతపదం ఇలా టంకించాను.–

''వెధవ 123''.

ఇక్కడో మినీ ఫ్లాష్బాకు. ఇలా సంకేతపదాలు మార్చమని మూడు నెలలకో మారు మాకు విన్నపం వస్తుంది. ''వెధవ123'', ''చవట123''–ఈ రెండు సంకేతపదాలనే మార్చి మార్చి వాడటం నాకు అలవాటు. మా మిత్రులు కూడా ఇలాంటివే ఏవో పద్ధతుల్లో తమ సంకేతపదాలను గుర్తుంచుకోవడానికి వీలుగా తీర్చిదిద్దుకోవడం నాకు తెలుసు.

తెరపైకి మళ్లీ ఒక డబ్బా వచ్చింది. దాంట్లో తిట్టులాంటిది కనిపించింది. ''మూర్ఖుడా! నీ సంకేతపదంలో వరుసగా మూడు నంబర్లను పెట్టావు, మార్చు'' బ్యాగ్రౌండ్‌లో చిన్నపైజు వికటాట్టహాసం కూడా వినిపించింది.

ఈ తతంగాన్ని రేపటికి పోస్ట్‌పోన్ చేయడం తక్షణ కర్తవ్యం అని, కేన్సిల్ నాడా..అదే బొత్తామును నొక్కాను. మరో డబ్బా. ''కేన్సిల్ నొక్కి ఫేస్బుక్‌కు వెళ్లిపోదామనుకుంటున్నావా? కుదరదోయ్. సంకేతపదం మార్చేదాకా వదలను. వదల బొమ్మాళీ వదల. రీస్టార్ట్ చేసినా వదల''అంది.

నా మనసు కాస్త కీడు శంకించింది. ఇలాంటిది ఇదివరకెప్పుడూ రాలేదు.

సరే అని కాస్త ఆలోచించి ఇలా మార్చాను. ''వెధవ321''. దాని ఫలితం ఇది.

''ఒరే కోడిబుర్ర వెధవా! వరుసగా అన్నాను. అది వెనకనుండయినా కావచ్చు''

మార్చి ''వెధవ 007''అని పెట్టాను.

''హమ్మా? ఆశ దోశ అప్పడం వడ! ఒకటే నంబరు రెండుసార్లు రాకూడదోయ్''.

తల వేడెక్కింది. కాస్త ఆలోచించాను. నేను మొట్టమొదటి సారి యాహూ అకవుంటు తెరిచినప్పుడు నా ప్రియతమ నాయిక సోనాలీ బింద్రే స్మృత్యర్థమై.. అదే ఆమె గుర్తుగా సోనాలి1 లాంటిది వాడినట్టు గుర్తు. ఇప్పుడు ఆమె, నా యాహూ ఖాతా రెండూ పదవీవిరమణ చేసాయి. ఇప్పుడు దాన్ని వాడితే ఎలా ఉంటుంది? ఆచరణలో పెట్టాను.

''ఒరే! సంకేతపదంలో ప్రత్యేకచిహ్నాం లేకుంటే ఒప్పుకోను'' సందేశం, బ్యాగ్రౌండ్‌లో తొడకొట్టిన సవుండూ వినిపించాయ్.

అప్పుడు సన్నగా వెన్నెముక కింది భాగాన చల్లటి అనుభూతి. చిన్న చణుకు.

తొడకొట్టిన సౌండు విన్నప్పుడల్లా నా హృదయం బలహీనమవుతుంది. ఎందుకంటే అదేదో సినిమాలో హీరో తొడకొట్టగానే కుర్చీ తనంట తానే జరుక్కుంటూ హీరో దగ్గరకు వెళ్లిపోతుంది.

అలా కుర్చీలు జరగటం గతిశాస్త్రిక భౌతికవాదులు, హేతువాదులూ నమ్మరు. నేను కేవలం అవకాశవాదిని కాబట్టి దేన్నైనా నమ్ముతాను. ఇప్పుడు నా కుర్చీ కూడా జరుగుకుంటూ నాతో సహా ఐటి డిపార్టుమెంటుకు వెళ్లిపోతే...? అలా వెళితే ఆ ''ట్రావెల్''ను ఎంజాయ్ చేయడానికి ఇబ్బందేమీ లేదు. కానీ ఐటి వాళ్లది రెండో అంతస్థు..నేనున్నది ఐదవది. ఐటీ మేనేజర్ మంత్రశక్తిని కుర్చీ అపార్థం చేసుకుంటే మెట్లపై నుండి నేను కిందపడతాను..అంత రిస్కు చేయలేను.

అందుకని మరింత దీక్షగా ఈ సమస్యపై దృష్టిని కేంద్రీకరించి F1 గంటును...సారీ... బొత్తామును నొక్కాను. అక్కడ సంకేతపదం మార్చడానికి నియమాలు వ్రాసి ఉన్నాయి.

1.సంకేతపదంలో కనీసం ఎనిమిది అక్షరాలు ఉండాలి.

2.కనీసం ఒక పెద్ద అక్షరం, ఒక చిన్న అక్షరం, ఒక అంకె, ఒక చిహ్నాం ఉండాలి.

3.వరుసగా అంకెలు రాకూడదు.

4.వరుసగా అక్షరాలు రాకూడదు.

5.ఒకే అక్షరం లేదా అంకె తిరిగి తిరిగి రాకూడదు.

6.మీ సంకేతం మీ జీవితంలో ఎప్పుడూ ఉపయోగించనిదై ఉండాలి. ఒకవేళ పాతది కనుక్కోలేరు అనుకుని మమ్మల్ని తక్కువ అంచనా వేస్తే ఫలితం దారుణంగా ఉంటుంది.

ఇలా అనేక సూచనలు పొందుపర్చబడి ఉన్నాయ్.

ఒక పదిహేను ఇరవై విఫల ప్రయత్నాల తరువాత ఒక భయంకరమైన పాస్‌వర్డ్ నిర్ణయించాను. అది ఎలానూ గుర్తుండిచావదు కాబట్టి దాన్ని మొబైల్‌ఫోన్‌లోనూ, పర్సులో ఉన్న ఒక పుస్తకంలోనూ రాసిపెట్టుకున్నాను.

అయితే అది అంతం కాదు. మరుసటి రోజు మా సంస్థ అంతర్జాలంకోసం సంకేతపదం కూర్చటానికి మరో యజ్ఞం చేయవలసి వచ్చింది. ఆ తర్వాత మరొకదానికి. ఇలా సమస్య తీవ్రతరమయ్యేటప్పటికి ఒక విస్తృత మీటింగ్ పెట్టి సమస్యను చర్చించారు అందరూ. చివరికి కనుక్కున్న పరిష్కారం ఇది.

ప్రతి ఉద్యోగికి రెండు యంత్రాలుంటాయి. మొదటిదానిలో సురక్షితవ్యవస్థ వుంటుంది. మరొకటి సాధారణమైనది. సాదా యంత్రంతో పనిచేసే చివర్లో వ్యవస్థీకృతమైన యంత్రంలోకి డేటాను సరఫరా చేస్తారు. ఇలా కనుక్కున్న పరిష్కారంతో సమస్య కొలిక్కి వచ్చింది.

blaagadistaa.blogspot.in నుంచి

యాళ్‌పాణం గోస

కదిలారు.

★★★

మూడో పెగ్గు తర్వాత విజయేంద్ర మౌనం బద్దలైంది. 'నాకు ఒక్కటే చెల్లెలు. అందంగా, చలాకీగా, సంతోషంగా ఉండేది. మా మేనత్త కొడుక్కి సైన్యంలో మంచి ఉద్యోగం. 'నీ కూతురిని, నా కొడుక్కిచ్చి పెళ్లి చెయ్య' అని అత్త వచ్చి నాన్నని అడిగింది. పన్నెండో తరగతి చదివే నా చెల్లెల్ని అతనికిచ్చి చేసారు. ఎమ్మటే ఒక పాప. అంతా ఆనందపడ్డాం. మాయదారి యుద్ధం దాపరిచ్చింది. అతను యుద్ధభూమికి ఎల్లక తప్పలేదు. అక్కడి పరిస్థితులు వివరించేవి అతను చెల్లికి రాసే ఉత్తరాలు. వారానికి ఒక జాబు వచ్చేది, అతని మమకారాన్ని మోసుకుని. కూతురి ఆటపాటలు చూసుకోలేకపోతున్నానని బాధ పడేవాడు' అంటూ ఖాళీగ్లాసుని ముందుకు జరిపాడు విజయేంద్ర.

'సైనికులంతా ఉల్లాసంగా, కబుర్లాడుకుంటూ, జోకులేసుకుంటూ, నవ్వుకుంటూ ఎల్తున్నారంట. ఒక ఊళ్లో రోడ్డు దిగువన ఆడుకుంటున్న పిల్లలు కనపడితే, సైనికులు పలకరింపుగా వాళ్లకేసి చేతులూపారంట. తిరిగి చేతులూపకపోగా ఒక పిల్ల, పదో పన్నెండో ఏళ్లుండే పిల్ల చొక్కా గుండీలు విప్పి, ఎద చూపిచ్చి 'ఇదే కదరా మీకు కావాల్సింది..రండిరా' అని అరిచిందంట. అంతే భోరున ఏడుపు తన్నుకొచ్చిందంట అతనికి.'

అతని ఉత్తరాలు కొన్ని చదవమని నాకు ఇచ్చేది మా చెల్లెలు. ఒకసారి ఒక ఉత్తరంలో రాసిన వాక్యం నన్ను ఎందుకో బాగా ఆకట్టుకుంది. మందలో నించి తప్పిపోయిన గొఱ్ఱెకి మందంటే చాలా ప్రేమ. కానీ మందకి ఆ గొఱ్ఱె మీద అంత ప్రేమ ఉండదు..ఇదీ ఆ వాక్యం. ఇప్పటికీ నాకు గుర్తుండిపోయింది. ఏంటి దీని అర్థం అని ఆలోచించేవాడిని. ఇంకోసారి ఉత్తరంలో ఒక సంఘటన గురించి రాసాడు అతను. వీళ్ల సైనికబృందం ఒకచోటు నుంచి ఇంకో చోటుకి వెళ్తున్నదంట. అది పెద్దగా ప్రమాదం పొంచి ఉండే చోటు కాదు. సైనికులంతా ఉల్లాసంగా, కబుర్లాడుకుంటూ, జోకులేసుకుంటూ, నవ్వుకుంటూ ఎల్తున్నారంట. ఒక ఊళ్లో రోడ్డు దిగువన ఆడుకుంటున్న పిల్లలు కనపడితే, సైనికులు పలకరింపుగా వాళ్లకేసి చేతులూపారంట. తిరిగి చేతులూపకపోగా ఒక పిల్ల, పదో పన్నెండో ఏళ్లుండే పిల్ల చొక్కా గుండీలు విప్పి, ఎద చూపిచ్చి 'ఇదే కదరా మీకు కావాల్సింది..రండిరా' అని అరిచిందంట. అంతే భోరున ఏడుపు తన్నుకొచ్చిందంట అతనికి. రెండురోజులు ముద్ద దిగలేదంట. 'మన బిడ్డ పదేళ్లు ముందు పుట్టుంటే అంతయ్యి ఉండేది కదా' అని రాసాడు. 'విజయేంద్ర గొంతు రుద్దమైంది. కేథరీన్ అతడి చుట్టూ చేతులువేసి దగ్గరకు లాక్కుంది. వెంటనే పసిపిల్లాడిలా వెక్కి వెక్కి ఏడ్చాడతను కాసేపు.

★★★

బయలూ మరుగూ కానీ ప్రదేశం అది. దట్టమైన చెట్లు. ఉప్పుగాలి. రాత్తిరి ఉక్కపోత. ఒక వ్యక్తికోసం ఎదురు చూస్తున్నారు అంబిక, రత్న, పరమేశ్వరి, సుందరి. తడినేలలో అడుగుల గుర్తుల పడతయ్. అట్టా రావటం ముప్పేనని తెలుసు. కాని తప్పదు. పెళ్లికాడుకు 'తంబి'లకి చెందినవాడు. ఎప్పుడంటే అప్పుడు కలవటానికి లేదు. ఆమె యూనివర్సిటీలో చదువుకుంటంది. యుద్ధం రోజుల్లో పెళ్లేంటి, ఆగొచ్చు కదా అంటే, అప్పటికే ఆమె గర్భవతి. యూనివర్సిటీలో వాళ్లందరూ యాళ్‌పాణం వాళ్లకి ఎతిరేకులేం కాదు. చాలామంది మామూలుగానే ఉంటారు. కొందరు మాత్రం డేగల్లాగా ప్రతి విద్యార్థినీ గమనిస్తా ఉంటారు. రేపు, పొట్ట ముందుకొస్తే రోత చేస్తారు. అసలే ఎంత బాగా చదివినా అరవైశాతం మార్కులు ఎయ్యాలంటే గొప్ప. యాళ్‌పాణం వాళ్లకీ, ప్రొఫెసర్లకీ ఎప్పుడూ గొడవలే . మరి తిరుగుబాటు పుట్టిందే ఇక్కడ కదా. నలుగురు విద్యార్థుల వలన. విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న శాఖలో పనిచేసే అతనితో ఆమెకి ఆ గొడవల్లోనే పరిచయం కలిగింది. ఉద్యోగం అతనికి ఒక ముసుగు మాత్రమే. ఏదో ఒక రోజు అతనూ ఏరివేత జల్లెడలో జారే గింజే. ఇదంతా తెలుసు ఆమెకి. అందుకే ఆమె పెళ్లి అనే కోరిక కోరింది. ఎట్టాగయినా వాళ్ల కోరిక తీర్చి ఈ పెళ్లి చెయ్యాలని ఆ నలుగురి తాపత్రయం. ఆ నలుగురిలో పరమేశ్వరి సొంత కూతురే ఆమె. చీకటిలోంచి చీలి వచ్చిన చీకటిలాగా అతను వచ్చాడు. నిశ్శబ్దంగా చెట్ల మధ్యలోంచి కదిలారు ఆ నలుగురూ, ఆళ్ల వెనకే అతనూ.

గుస గుసగా మొదలైంది పెళ్లితంతు. బలవంతంగా జనాలని ఖాళీ చేయించిన దగ్గర కూలి పాడుబడిన పదిళ్ల మధ్య స్థలమే పెళ్లివేదిక. అమ్మాయికి కొత్త చీర కట్టారు. అడివిపూల దండ మెడలో ఏసి, కాళ్లకి పసుపు రాసారు. అతనిపైన ఓ కండవా ఏసి, ప్యాంటుపైనే పంచెని లుంగీలా కట్టారు. ఒక పూలదండ మెడలో ఏశారు. పసుపు పూసిన నూలు దారానికి గుచ్చిన కొడి(తాళి) సిద్ధంగా ఉంది. ఇంతలో దడదడా మేళం లాంటి మోత. ఓ దృశ్యంపాటు మోహపు ఏమార్పు. లయబద్ధమయిన అశాంతి మోత. రెక్కలు విరిచే కవాతు. నేల అదురు.

అమ్మాయికి కొత్త చీర కట్టారు. అడివి పూల దండ మెడలో ఏసి, కాళ్లకి పసుపు రాసారు. అతనిపైన ఓ కండవా ఏసి, ప్యాంటుపైనే పంచెని లుంగీలా కట్టారు. ఒక పూలదండ మెడలో ఏశారు. పసుపు పూసిన నూలు దారానికి గుచ్చిన కొడి(తాళి) సిద్ధంగా ఉంది. ఇంతలో దడదడా మేళం లాంటి మోత. ఓ దృశ్యంపాటు మోహపు ఏమార్పు. లయబద్ధమయిన అశాంతి మోత. రెక్కలు విరిచే కవాతు. నేల అదురు.

భీతావహమైన స్వరంతో అతను ఇలా అన్నాడు. 'అంటే, అంటే..మనలోనే..ఎవరో..పెళ్లి విషయం..చె..ప్పే..శా..రు..వ..ట్టి..చ్చే..శా..రు.'

★★★

దట్టంగా చెట్టుకొమ్మలు, చిన్నచిన్న రాళ్ల గుట్టలు, ఊరికి దూరంగా పొదల్లోనే కొద్ది మంది ఆడ మగ ఆ రాత్తిరి నిద్దర్లుపోయారు, ఊరిమీద పడ్డ సైనికులకి దొరక్కుండా. పిల్లా పీసూ కూడా లేని ఊరిని చూసి కచ్చపట్టలేక, పోతా పోతా పశువులు తాగే నీళ్లగుంటలో ఏదో మందు కలిపి ఎల్లారు సైనికులు. మరుసటి రోజుకి గొడ్లన్నీ చచ్చి ఊరంతా ఇసిరేసినట్టుగా పడి ఉండయ్యి. ఇక ఊరొదిలి పోకతప్పదు. ఇళ్లలో ఉండయ్యన్నీ మూటలు కట్టి, ముసలీ ముతకనూ, పిల్లా జెల్లల్నీముందుకి నడిపిచ్చారు అడవుల్లోంచి వచ్చిన తంబిలు. నాటిన

వరిపొలాలు, బోదెల్లోంచి పొడుసుకొచ్చిన అరిటిగెలలు, ఎక్కడికెలతన్నారో తెలియక బిక్కుబిక్కుమంటా ఎంట బడి వస్తున్న ఊరకుక్కలు. ఎండిపోబోయే ముందు పారుతున్న నదిలా కదులుతున్నారు వాళ్లు. తుప్పల్లోకి దూరిపోయిన కోడిపుంజు కోసం ఎతుకుతున్న ముసల్దాన్ని అదిలిత్తున్నారెవరో 'పా..పా..మోసు కొత్తన్నయ్యి సాల్లే' అని. నీటి పొరని కంట్లో అదుముకుని నడుస్తోంది ఆ ముసల్ది తుప్పల్లోకి పదే పదే తిరిగి చూస్తా.

★★★

మరికొన్ని సంఘటనలు బావ గురించి ప్రేమగా చెప్పాక, హఠాత్తుగా అన్నాడు విజయేంద్ర. 'అతను చచ్చిపోయాడు'.

తన ఒళ్లో పడుకుని ఉన్న విజయేంద్ర కళ్ళలోకి చూసింది కేథరీన్. అవి నిశ్చలంగా ఉన్నాయి ఏ తడీ లేకుండా. అతను కొనసాగిచాడు.

'ఒకరోజు మా ఇంట్లో ఫోను ఒకటే మోత. చెల్లెలు ఎత్తింది. అటునించి బెటాలియన్ కెప్టెన్. అతని మరణ వార్త చెప్పాడు. ప్రత్యేక శవపేటికలో శవం వచ్చింది. సైనిక లాంఛనాలతో శవసంస్కారం జరిగింది. చెల్లెలి కళ్ల నుంచి ఒక్క కన్నీటిబొట్టు కూడా నేల రాలలేదు. శవపేటిక మీది పూలతో ఆడుకుంటున్న కూతుర్ని వారించను కూడా లేదు. షాక్‌లో ఉంది, కోలుకుంటుందిలే నిదానంగా అనుకున్నాం. కానీ, ఇప్పటికీ అలాగే ఉంది. అతని మరణాన్ని ఆమె అంగీకరించలేదు. భర్తకోసం రైలు స్టేషన్‌కి వెళ్లాం అంటుంది రోజూ. పసిపిల్ల కన్నా పసిపిల్ల ఇప్పుడామె.'

'అతని పేరు సుబ్రమణియం కదా' అంది కేథరీన్. ఆమె గొంతులో ఎటువంటి ఆశ్చర్యమూ లేదు.

'నీకెట్లా తెలుసు?'

అతన్ని ఎక్కువ సేపు ఆశ్చర్యంలో ఉంచలేదామె. 'ఈ విధ్వంసంలో అందరూ పాత్రలే విజయ్. నేనూ నా పాత్ర పోషిస్తున్నా. నీకు ఇప్పటిదాకా తెలిసింది రంగస్థలం మీద కనిపించే నేను మాత్రమే. అసలు నేను వేరే. దుఃఖంతో నువ్వు నా ముందు ఇలా బద్దలయిన ఈ క్షణాన కూడా నా అసలు నేను నీ ముందుకు రాకపోతే, నన్ను నేను మోసం చేసుకున్నట్టే. అసలు మోసమే నా ఉద్యోగం. ఈ మోసాన్ని మా దేశంలో గొప్ప దేశభక్తిగా గౌరవిస్తారు. పెద్దజీతం. విలాసవంతమైన జీవితం. కానీ, ఇక్కడి వాస్తవాలూ, నీ స్వచ్ఛమైన స్నేహం నన్నిలా ఎంతో కాలం ఉండనిచ్చేలా లేవు విజయ్..'

విజయేంద్ర కళ్లలో భయం.. ఆందోళన. ఆమె అతనికి మరింత దగ్గరగా జరిగి, అతని తల వెంట్రుకల్లోకి వేళ్లను జొనిపింది ధైర్యం చెబుతున్నట్టుగా.

'విజయ్..అంత రించిపోతున్న పక్షులుమీద యూనివర్సిటీలో అధ్యయనం చేస్తున్న విదేశీ విద్యార్థిగానే నేను అందరికీ తెలుసు. నీకూ అలాగే కదా నా పరిచయం. నిజానికి, నా అధ్యయనం పక్షులమీద కాదు, ఇక్కడి పరిస్థితుల మీద. ఇక్కడ జరుగుతున్న పోరాటాలు, మరణాలు, ప్రభుత్వ విధానాలు, రాజకీయ పరిస్థితులు, ఇతర దేశాల నుంచి ప్రభుత్వానికీ, పోరాడుతున్న వారికీ అందుతున్న సాయాలు..వీటి మీద ఎప్పటికప్పుడు మా దేశానికి నివేదికలు పంపడం నా అసలు ఉద్యోగం. పక్షుల పరిశోధన పేరుతో ఇక్కడి అడవుల్నీ తిరిగాను. అడవుల్లో రహస్యంగా ఎందరో నాయకులనీ కలుసుకున్నాను. లోతుకెళ్లే కొద్దీ నా మీద నాకే అసహ్యం పెరుగుతోంది విజయ్. నాలోని నన్ను దాచుకోవడం నావల్ల కావడంలేదు. ఈ దేశంలో బయట జరుగుతున్న విధ్వంసం కన్నా మనుషుల్లోపల జరుగుతున్న విధ్వంసమే తీవ్రమైంది విజయ్. బాంబులతో ధ్వంసమవుతున్న దేశాన్ని తిరిగి నిర్మించుకోవచ్చు ఎప్పటికైనా. ధ్వంసమైన మనిషిని ఎట్లా నిర్మించుకుంటాం మళ్లీ. శిథిలమవుతున్న దేశం గురించి నివేదికలు పంపగలనుగానీ, మనుషుల్లోపల కూలుతున్న వాటి గురించి ఏం రాసి పంపగలను విజయ్. ఇటూ అటూ ఎటు చూసినా నాకు కూలుతున్న మనుషులే కనిపిస్తున్నారు విజయ్...' వెక్కి వెక్కి ఏడుస్తూ అతని ఒడిలో ఒదిగిపోయింది కేథరీన్.

ఎవరి దుఃఖాన్ని ఎవరు ఓదార్చాలో తెలియని వింత నిశ్శబ్దం ఆవరించింది అక్కడ. ■

★★★

(యాళ్‌పాణం : శ్రీలంకలో తమిళులు అత్యధికంగా నివసించే జాఫ్నా ప్రాంతం.)

రచయిత సెల్ : 87909 06686

❖ సినిమా పజిల్

నిర్వహణ : యజ్ఞమూర్తి

1		2		3	●	4
	●		●	5		
6					●	
	●		●	●	7	
	●	8	9			●
	●	●		●		●
10			●	11		

అడ్డం

1. శ్రీకృష్ణునిగా శోభన్‌బాబు నటించిన అక్కినేని నాగేశ్వరరావు చిత్రం (5)
5. రచిరాజా పిసిశెట్టి దర్శకత్వం వహించిన 'రుక్మిణి'లో టైటిల్ పాత్రధారి (3)
6. నరసింహరాజు, ముచ్చర్ల అరుణ జంటగా నటించగా 1985లో వచ్చిన జానపద చిత్రం (5)
7. మోహన్‌బాబు, జయసుధ జంటగా నటించిన 'గృహ ప్రవేశం' సంగీత దర్శకుడు (2)
8. 'మా బాలాజీ'లో వడ్డే నవీన్ జోడీ అటు ఇటయ్యింది (4)
10. బాలకృష్ణ, రమ్యకృష్ణ, రుచిత కాంబినేషన్ ఫిల్మ్ తారుమారు (3)
11. శోభన్‌బాబు, మంజుల నటించిన చిత్రం '...పిల్లోడు' (3)

నిలువు

1. 'మాయదారి సచ్చినోళ్ళు మా వెంట పడతారు..' పాట ఈ కృష్ణ సినిమాలోనిదే (7)
2. శారద, మురళీమోహన్ జంటగా 1980లో వచ్చిన చిత్రం (5)
3. 2013 జూన్‌లో విడుదలైన శివాజీ సినిమా తలకిందులైంది (3)
4. కమల్‌హాసన్ 'స్వాతిముత్యం' అయితే రాజేంద్రప్రసాద్ ... (4)
7. రాజా, సంజన జంటగా నటించిన సినిమా (4)
9. 'అతడు'లోని 'తరతరలా నిశీధి దాటే చిరు వేకువ జాడతడే' గేయ రచయిత తిరగబడ్డాడు (2)

గత వారం జవాబులు

1 పె	ద	2 రా	యు	డు	●	3 మా
ల్లి	●	భి	●	●	4 శ్రీ	య
5 కా	ర్తీ	క	6 దీ	పం	●	దా
ను	●	●	ప	●	7 హ	రి
8 క	ల్ప	9 న	●	10 స	●	మ
●	●	మ్మి	●	11 ము	రా	రి
12 భు	వ	న	చం	ద్ర	●	ది



అడ్డం

1. కెన్యా రాజధాని (3)
4. దేవదానవులకు అమృతం పంచడంలో వివక్ష చూపిన వన్నెలాడి (3)
6. కాకతీయ సామాజ్ఞి (5)
9. 'మతి' తప్పింది (2)
11. తోక తెగిన వదంతి (2)
12. ఉత్తరాన మెరిసే నక్షత్రం – 'ర' వత్తు కోల్పోయింది (2)
14. దీన్ని పెంచడంలో గిన్నిస్ బుక్ ఎక్కినవారూ ఉన్నారు (2)
15. ఈ కాంత వెలయాలుకి మారుపేరు (2)
16. స్త్రీని కించపరిచే వారిపై ఈ చట్టం కింద కేసు పెట్టవచ్చు (3)
17. ఇది పోయడమంటే మళూచి సోకిందని (2)
18. కరవాలంలో దాగిన తోక (2)
19. తిరగబడ్డ వ్యవసాయం (2)
20. ఇది చేయడమంటే వర్తకంలో తొలి కొనుగోలు (2)
23. '--సార్వభౌమ' .. అన్నగారి బిరుదు (2)
25. ప్రేక్షకుల్ని నవ్వించడానికి రంగస్థలంపై కనిపించేవాడు (5)
28. దమయంతి భర్త (3)
29. పెళ్లికాని స్త్రీ (3)

నిలువు

1. అష్ట దిక్కుల్లో ఒకటి (3)
2. నిషా కలిగించే ద్రావకం (2)
3. బామ్మలు రాసే కోటి (2)
4. అధరం (2)
5. పిడికిలి బిగించి చేసే --- (3)
7. ఘనం కానిది (2)
8. శరీరం (2)
10. కన్యాశుల్కం కథానాయిక (5)
11. 'మృచ్ఛకటికం' పేరు వినగానే గుర్తొచ్చే స్త్రీమూర్తి (5)
13. తల తెగిన సందర్భము (3)
20. గురువు చేసేది (3)
21. అరటిబోదెలో కూరకు అనువైన (పీచు) పదార్థం ఇది – కిందనుండి (2)
22. '--వీరుడు ... నా రాకుమారుడు'
24. లింగభేదం లేని మోసకారి (3)
25. సగం విడుదల (2)
26. ఇది పూర్తి చేసుకోవడమంటే మళ్లీ పెళ్లి చేసుకోవడం (2)
27. నాయకుడు – పట్టీ కొట్టి సగం మిగిలాడు (2)

గత వారం జవాబులు

1 తా	2 ల	గ	3 డ	●	4 తా	న్	5 సే	6 న్
7 క్ష	య	●	8 మె	9 ద	డు	●	10 ద	ర
శి	●	●	●	ప్పి	●	●	●	క
11 ల	12 క	●	13 పి	క	14 ము	●	15 క	శం
●	16 లా	స	డ	●	17 రా	మ	ప్ప	●
18 పా	పి	●	19 త	20 లా	రి	●	21 ము	22 త్యం
ల	●	●	●	జా	●	●	●	స
23 మూ	24 స	●	25 వ	ది	26 న	●	27 ల	గ్న
28 రు	బ్బు	రో	లు	●	29 లు	త్రా	క్ష	న

నిర్వహణ : గొరుసు

సగం జవాబులు

4	2	3	7	5	8	1	9	6
5	9	8	1	2	6	3	4	7
7	1	6	9	3	4	8	5	2
3	7	5	8	1	9	6	2	4
8	4	9	6	7	2	5	1	3
1	6	2	3	4	5	7	8	9
9	3	1	4	8	7	2	6	5
6	5	7	2	9	1	4	3	8
2	8	4	5	6	3	9	7	1

అడ్డం, నిలువులోనే కాకుండా బాక్సులో, క్రాస్‌లో కూడా 1 నుండి 9 అంకెలు ఒకసారే వచ్చేలా నింపాలి. దాదాపు సుడోకు లాంటిదే. కాని రెండు క్రాస్‌లలో కూడా రావడం ఇందులో అదనం.

అంకెళి

నిర్వహణ : పి. రాఘవరెడ్డి

3	7						1	8
9			2					5
		8	1	6		4		
6				2	1	8	7	
		1	8		7	9		
	8	7	6	3				1
	6	2		4	5	7	8	
		5			2	3		
7								2

పరాశర యాస్ట్రో రీసెర్చ్ సెంటర్
సెల్: 92465 82255
ఫోన్: 040-6522 5554

భూమి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశం అనే పంచభూతాలూ, అహంకారం, బుద్ధి, ప్రకృతి, పంచ జ్ఞానేంద్రియాలూ, పంచ కర్మేంద్రియాలూ, మనసూ అనే పదకొండు ఇంద్రియాలూ, శబ్ద, రూప, స్పర్శ, రస గంధాలనే ఇంద్రియ విషయాలూ కోరిక, ద్వేషం, తెలివి, సుఖం, దుఃఖం, ధైర్యం ... వీటి వికారాలూ కలిసి ఏర్పడే క్షేత్రం ... మనిషి! ఆ మనిషికి భవిష్యత్తునే దారిచూపే నేత్రం, జ్యోతిశ్శాస్త్రం!!

★★★

కృతే కార్యే కిం ముహూర్త ప్రశ్నేన?

పని ముగిసిన పిదప ముహూర్త మడగడం, జరగకూడనిది జరిగిపోయాక పరిహారాలు పాటించడం వలన ఏంటి ప్రయోజనం?

భవిష్యత్ ముందే తెలిస్తే ముప్పు నుండి తప్పించుకోవడం లేదా తగ్గించుకోవడం సాధ్యమే!

కాలః క్రీడతి గచ్ఛత్యాయుః

కాలం ఆడుకుంటూ ఉంటుంది. ఆయువు గతించిపోతూ ఉంటుంది. రాబోయే మంచి చెడ్డలు తెలిస్తే ఉన్నంతలోనే ఉన్నతంగా జీవించగలుగుతాం!

వయం భగవంతః స్యామ

మనమందరమూ భాగ్యశాలుర మవుదుముగాక!

★★★

పాఠకులు తమ భవిష్యత్తుకు సంబంధించి ఏమైనా సందేహాలుంటే ఈ క్రింది వివరాలు రాసి పంపండి.

పేరు .....

పుట్టిన తేదీ .....

పుట్టిన సమయం .....

పుట్టిన ఊరు (మండలం).....

ప్రశ్న .....

మీ ప్రశ్నలు పంపవలసిన చిరునామా
అదృష్ట రత్నజ్యోతి,
ఆంధ్రజ్యోతి దినపత్రిక
ప్లాట్ నెం.76, అశ్విని లే-అవుట్,
జూబ్లీహిల్స్, హైదరాబాద్-500 033.

అదృష్ట రత్నజ్యోతి

ఎ.ఎస్., హైద్రాబాద్

మా మనవడి జన్మకుండలి సంపూర్ణంగా, నిర్మొహమాటంగా వివరించగలరు.

ఈ జన్మకుండలి ప్రకారం–

నక్షత్రం స్వాతి. తులా రాశి.

2014 ఆగస్టు వరకూ రాహు దశా శేషం.

2014 ఆగస్టు నుండి 2030 మే వరకూ గురు దశ.

2030 మే నుండి 2049 ఫిబ్రవరి వరకూ శని దశ.

2049 ఫిబ్రవరి నుండి 2065 నవంబర్ వరకూ బుధ దశ.

పిదప కేతు దశ.

కంట్రోలింగ్ ఫేక్టర్స్ : రాహువుకు శని. బృహస్పతికి చంద్ర శుక్రులు. శనికి కుజ శుక్రులు. బుధునికి చంద్రుడు, రవి. కేతువుకు రవి శనులు.

యోగాలు : 1. శశమహాపురుష యోగం. పనిచేస్తుంది. 2. బుధాదిత్య యోగం. పనిచేయకపోతే మంచిది. 3. సరళ యోగం.

కాలసర్పదోషం ఉండి ఉండకపోతే ఈ జన్మకుండలి శక్తి మరో 30 శాతం పెరిగి ఉండేది. అలాగే షష్ఠమ భాగ్యాధిపతుల మధ్య జరిగిన పరివర్తన కారణంగా తగ్గవలసిన పితృసౌఖ్యం, చంద్ర మంగళ యోగం– శని చంద్ర యోగం కారణంగా సవరించబడింది.

చతుర్థాధిపతవుతూ షష్ఠమంలో పడి అష్టమంలోని గ్రహంతో కంట్రోల్ చేయబడుతున్న శుక్రుడు, అంతకుమించి ఒంటరి వాడయిన కారణంగా స్థిరచరాస్తులు లేకుండా, ఉన్నవి పోయేట్టూ చేయాలి. అయితే సరళ యోగం కారణంగా దానికి భిన్నంగా అవి ఉద్భవమవుతాయి, విపరీతమవుతాయి. అదే ఇక్కడ విపరీత సరళయోగం ఇచ్చే ఫలితం!

ఇక బృహస్పతి, శని, బుధులు– వరుసగా 2014 నుండి నడిచే దశల అధిపతులు ముగ్గురూ భాగ్యంలో ఉన్న చంద్రుని చేతా, కుజుని చేతా కంట్రోల్ చేయబడడం, అలాగే భాగ్యంలో శని కుజ చంద్రుల కలయిక వంటి కొన్ని కారణాల వలన తండ్రి తాతల నుండీ రియల్ ఎస్టేట్, కన్స్ట్రక్షన్ రంగాలు నడవడం, తండ్రి వ్యాపారాలతో ఈ జాతకునికి పూర్తి సంబంధం కలిగి ఉండడం ఒక పారంపర్య ప్రక్రియ! అయితే తండ్రికి ఎప్పటికప్పుడు ఏర్పడే గండాలకు రెమిడీస్ పాటిస్తూ ఉండాలి.

గురు దశ... అంటే 2 నుండి 18 సంవత్సరాల వయసు మధ్య పీరియడ్ బాగుంటుంది. వెళ్తూ వెళ్తూ సివిలింజినీరింగ్‌లో ప్రవేశం ఇవ్వడం జరుగుతుంది. బుధ శుక్రులకు పరిహారాలు పాటిస్తేనే విద్య సవ్యంగా సాగుతుంది.

శని దశ... అంటే 18 నుండి 37 సంవత్సరాల వయసు మధ్య విదేశ యానాలు, విదేశాల్లో విద్య, విజయం, కుటుంబ వ్యాపారాల్ని కుంటుబడకుండా చూడగలగడం జరుగుతాయి.

బుధ దశ... అంటే 37 నుండి 54 వయసు మధ్య బాగుంటుంది కానీ కొంచెం ఆరోగ్య రీత్యా, ధనం విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి.

ధనాధిపతి స్థిరాస్తులు అనే ఇంట్లో ఉన్నా, భాగ్యంలో పడిన షష్ఠమాధిపతితో కంట్రోల్ చేయబడుతున్నాడు. అంటే దీనర్థం... ధనం మైత్రీకరం దానే చాదానే శత్రుకారకమ్! ఈ జాతకుడు ఎవరికీ ధనం ఇవ్వకూడదు. ఇచ్చినా తిరిగి పొందే టప్పుడు వాళ్ళతో శతృత్వం ఏర్పడకుండా జాగ్రత్త పడాలి!

స్థిరచరాస్తులు ఉంటాయి. వ్యాపారం చేయడానికి కొనే భూములు ఈ జాతకుడి పేరు మీద తీసుకోవాలి. స్థిరనివాసం కోసం కొనే భూములూ, ఇళ్ళూ ఈతని పేరు మీద ఉండకూడదు. ఉంటే నిలవవు.

అలాగే 2022 మే నుండి 2024 డిసెంబర్ మధ్య, 2037 జనవరి నుండి 2040 మార్చ్ మధ్య, 2052 జూన్ నుండి 2055 మార్చ్ మధ్య ఈ జాతకుని పేరు మీద తీసుకునే ఎలాంటి ప్రాపర్టీ అయినా లీగల్ ప్రాబ్లమ్స్ సృష్టిస్తుంది!

వివాహం : 28వ ఏట. అంటే శనిలో రవిలో... 2040 మార్చ్ నుండి ఏ క్షణంలోనయినా. అయితే ఇక్కడ మీరు ''అసంభవం...ఎబ్సర్డ్...ఇట్స్ ప్రిపోస్టరస్'' అనుకునే ఒక విషయం చెప్పాలి. అది...

ఈ జాతకుడు వివాహం చేసుకునే అమ్మాయి రెండవ వివాహం స్త్రీని... డివోర్సీని! ఒక విధంగా ఇలా జరగడం ఒక రెమిడీ. ఇలా జరగకపోతే జరిగే విషయం... ఇతడు మామూలుగా వివాహం చేసుకోవడం, విడిపోవడం– ఆ పిదప ఎలాగూ ఒక విడాకులు తీసుకున్న వివాహితను చేసుకోవడం. ఏది ఎలా ఉన్నా ఆమె అసమాన సౌందర్యవతి. ''ఎపిటోమీ ఆఫ్ ఫిమేల్ బ్యూటీ!'' వర్ణనలో తడుస్తున్న అరణ్యం లాంటి సౌందర్యం!!

రూపేణ స్త్రియః కథ్యంతే
పరాక్రమేణ తు పురుషాః

స్త్రీల రూపాన్నీ, పురుషుల ప్రతిభనీ వర్ణించాలంటారు. అమ్మాయికి ఒక్క రెండో వివాహం అన్న అంశం పక్కన పెడితే రూపానికి ఆమెనూ, ప్రతిభకు ఇతడినీ వర్ణించి తీరాల్సిందే! మొత్తానికి అధిపతి అష్టమంలో ద్విస్వభావంలో అష్టమాధిపతితో కలిసి చేయించే పని ఇది. అయితే బృహస్పతి వీక్షణ వలన అమ్మాయి విడో కాకుండా విడాకులు తీసుకున్న స్త్రీ కావడం జరుగుతుంది!

అధిక చిన్తా మాస్తు ... ఈ విషయంలో ఎక్కువ ఆలోచించే పని లేదు.

2024 జూన్ నుండి 2032 మే మధ్య మొత్తం ప్రపంచ వ్యాప్తంగా కుటుంబ వ్యవస్థ కుప్పకూలిపోతుంది!

పతనాంతాః సముచ్ఛ్రయా... పెరుగుట విరుగుట కొరకే. మేధస్సు పెరిగి, పనికిమాలిన టెక్నాలజీ పెరిగి వ్యవస్థకి దాపురించే ఒక అవస్థ అది!

Advt

మొదటి మునగ మలయాలో!

★ ముత్తేవి రవీంద్రనాథ్

మునగ కొమ్మలు చేవ తక్కువగా, అతి పెళుసుగా ఉంటాయి. మునగ చెట్టు ఎక్కితే, ఎంత బరువు తక్కువ చిన్న పిల్లలయినా, కొమ్మ విరిగి కిందపడడం ఖాయం. అందుకేనేమో మనల్ని అతిగా పొగిడేవారిని 'మునగచెట్టు ఎక్కించొద్ద'ని వ్యంగ్యంగా వేడుకుంటాం. మునక్కాయ ముక్కలు వెయ్యని సాంబారు సాంబారు కాదు. పులుసు పులుసూ కాదు. బియ్యపు పిండి, బెల్లం వేసి మునక్కాయతో చేసే గుజ్జు కూరంటే మనలో ఇష్టపడనివారెవరు? జీలకర్ర ఎక్కువగా వేసి, మునక్కాయ ముక్కలతో పట్టే ఊరగాయ పచ్చడి రుచిలో దానికదే సాటి. మునగ తింటే పురుషుల శక్తి సామర్థ్యాలు రెట్టింపవుతాయనే నమ్మకం అనాదిగా ఉంది. కొన్ని ప్రాంతాల్లో మునగ పూలను, ఆకుల్నీ కూడా కందిపప్పుతో పాడికూరగా వండుకుంటారు. కొందరు ఎండిన మునగ గింజల్ని వేరుశనగ పప్పుల్లా వేయించుకుతింటారు. లేత మునక్కాయలతో బెంగాలీలు చేసుకునే 'భాజా', కేరళీయులు చేసుకునే 'అవియల్' ప్రసిద్ధ వంటకాలు.

ఇలా మునగ మనందరికీ ఎంతగా ఇష్టమైన కాయగూర అయినా ఆ కాయలకంటే ముందు మనకి మునగ పేరు చెపితే గొంగళి పురుగులే ఎక్కువ గుర్తుకొస్తాయి. వీటి బెడద ఎంత తీవ్రంగా ఉంటుందంటే, ఒక్కోసారి మునగ కాయలంటే ఎంతో ఇష్టమున్నా, గొంగళి పురుగు బాధ తట్టుకోలేక చెట్టుని నరికి పారేస్తాం కూడా. ఇక మునగ గాథేమిటో తెలుసుకుందాం.

ఎలా ఉంటుందంటే...

మునగ బహువార్షిక వృక్షం. అరుదుగా ముప్పై నలభై అడుగుల ఎత్తువరకూ కూడా పెరుగుతుంది. భారతదేశమంతా మునగచెట్లు అడవుల్లోనూ ఖాళీ స్థలాల్లోనూ కనిపిస్తాయి కాని నదీతీరాల్లోని ఇసుక నేలల్లో ఏపుగా పెరుగుతాయి. నీటి తడి తక్కువగా ఉండే ప్రాంతాల్లో పెరిగే మునగచెట్ల కాయలు పొట్టిగా చేదుగా ఉంటే, నీటి లభ్యత ఉన్న ప్రాంతాల్లో పెరిగే మునక్కాయలు పొడవుగా, రుచిగా ఉంటాయి. కంచె మొక్కగానూ, పెరటి దొడ్లలోనూ పెంచుకోవడమే కాక తోటలు వేసి సాగు చేయడమూ ఉంది. కొమ్మలకు సువాసన గల తెల్లటిపూలు పెద్ద గుత్తులుగా పూస్తాయి. కాయలు 45 సెంటీమీటర్ల వరకూ పొడవుంటాయి. లేతగా ఉన్నప్పుడు తీగల్లా, సన్నగా వేలాడుతూ ఉంటాయి. కాయలపై సన్నటి గాళ్ళు ఉంటాయి. విత్తనాలు మూడు రెక్కలు కలిగి ఉంటాయి. కాయలు ముదిరే కొద్దీ పై పొర దళసరిగా మారి, గింజల చుట్టూ రక్షణగా పెంకు వంటి కొయ్యకండలు ఏర్పడతాయి. అందుకే కూరగాయగా వాడుకోవడానికి పెంకు కట్టని కాయలే శ్రేష్ఠం.

తెలుగులో కొందరు 'ములగ' అని కూడా పిలిచే ఈ కాయను సంస్కృతంలో 'శిగ్రు' అంటారు. శ్లేష్మం మొదలైన వాటిని కొంతమేర తగ్గిస్తుంది కనుక దీనికా పేరు వచ్చింది. 'శోభాంజనః' (కాంతి గంది) అని దీనికి మరో పేరు. పొట్టి, చేదైన కాయల మునగను సంస్కృతంలో 'శిగ్రుకా' అంటారు. వాస్తవానికి ఇది వేరే ఉపజాతి కాదు. ఇదీ మునగే. విత్తనం పడి మొలిచిన చెట్లు, నీటి తడి సరిగా అందని చెట్లు పొట్టి చేదైన కాయలు కాస్తాయి. శరీరంలో మదం పెంచుతుంది కనుక సంస్కృతంలో మునగను 'అక్షీబః' అని కూడా అంటారు. హిందీలో 'సహిజన్', 'మునగనా' అని అంటారు. కొన్ని ప్రాంతాల్లో 'సజునా', 'సవొంజనా' అని అంటారు. తమిళంలో 'మురుంగక్కాయ్', 'మురుంగై' అని, మలయాళంలో 'మురిన్నా' అని, కన్నడలో 'మురుంగ' అనీ అంటారు. మునగ వేళ్ళు 'సిసలైన హార్స్ రాడిష్' వేళ్ళను పోలి ఉండి, వాటిలాగే ఆహారంలో ఉపయోగించుకుంటారు కనుక ఇంగ్లిష్‌లో దీన్ని 'హార్స్ రాడిష్' అంటారు.

వాచీల్లో వాడతారు

బ్రిటిష్ వలస పాలకులు ఇంగ్లండ్‌లో తాము తినే ఘాటైన హార్స్ రాడిష్‌కు బదులు ఇక్కడ దొరికే మునగ వేళ్ళనే వాడుకునేవారట. పాశ్చాత్య దేశాల్లో లభించే ఆ రాడిష్ శాస్త్రీయ నామం 'కోక్లియేరియా ఆర్మొరేషియా'. ఇది ఆవ, కాబేజీ కుటుంబానికి (బ్రస్సికేసీ) చెందిన మొక్క. మునగ కాయలు డోలు వాయించే కర్ర ముక్కల్లా ఉంటాయి కనుక మునగ చెట్టును ఇంగ్లీష్‌లో 'డ్రం స్టిక్ ట్రీ' అని కూడా అంటారు. 'మొరింగేసీ' (Moringaceae) కుటుంబానికి చెందిన మునగచెట్టు శాస్త్రీయ నామం 'మొరింగా ఓలీఫెరా' (Moringa oleifera). మునగను మలయా ద్వీపకల్పంలోని ప్రజలు 'మురింగ' అంటారు. ఈ భాషా శబ్దమే లాటిన్ భాషలో 'మొరింగా'గా రూపాంతరం చెందింది. 'ఓలీఫెరా' అంటే లాటిన్‌లో 'నూనె కలిగి ఉండేది' అని అర్థం (లాటిన్‌లో ఓలియం అంటే నూనె). మునగ విత్తుల్లో ఉండే నూనెను 'బెన్ ఆయిల్' అనే పేరుతో వ్యవహరిస్తారు. ఈ నూనెను వాచీలు మొదలైన సున్నితమైన పరికరాల్లో కందెన (lubricant)గా ఉపయోగిస్తారు. పరిమళ ద్రవ్యాల తయారీలోనూ దీన్ని వాడతారు. మునగ విత్తనాలకుండే రెక్కల్ని బట్టి మునగకు మొరింగా టెరిగో స్పెర్మా అనే మరో శాస్త్రీయ నామం కూడా ఉంది. గ్రీక భాషలో టెరాన్ అంటే రెక్క, స్పెర్మ్ అంటే విత్తనం.

ఎక్కడదిది?

వేదసారాన్ని సామాన్యులకు కూడా అర్థమయ్యే రీతిలో మహర్షులు సూత్ర సాహిత్యాన్ని వెలయించారు. అవి శ్రౌత, గృహ్య, ధర్మ, కల్ప సూత్రాలు. ఆ తరువాత ధర్మశాస్త్రాలు వెలువడ్డాయి. వీటన్నిటినీ కలిపి ఉమ్మడిగా స్మృతులు అంటారు. ఈ స్మృతి సాహిత్యమంతా క్రీ.పూ. 6వ శతాబ్ది నుండి క్రీ.శ. 9వ శతాబ్ది మధ్యలో రచించబడింది. క్రీ.పూ. 6వ శతాబ్దికి చెందినదిగా భావించబడుతున్న సూత్ర సాహిత్యంలో కూడా 'శిగ్రుః', 'శోభాంజనః' ప్రస్తావనలున్నాయి కాబట్టి భారతీయులకు మునగ అతి ప్రాచీన కాలం నుంచే తెలుసని గ్రహించగలం. హిమాలయ పర్వత సానువులలోని అటవీ ప్రాంతాలలో నేటికీ మునగచెట్లు విస్తారంగా కనిపిస్తాయి. పాకిస్తాన్ మునగ పంటకు ప్రసిద్ధిగాంచిన దేశం. భారతదేశపు వాయవ్య ప్రాంతం మునగచెట్టు పుట్టిల్లని హెచ్చుమంది శాస్త్రజ్ఞుల భావన. అయితే పలు భాషలలోని మునగ పేర్లకు మూలం మలయా ద్వీపకల్పంలోని ప్రజలు మాట్లాడే 'మలే' భాషా శబ్దమైన 'మురింగ' అని భాషా శాస్త్రవేత్తలు చేసిన నిర్ధారణ కూడా గమనించదగినదే. దీన్నిబట్టి మునగ చెట్టు తొలి జన్మస్థలం మలయా ద్వీపకల్పం అయినా అయివుండవచ్చనిపిస్తున్నది. ఇది మలయా నుంచి క్రమంగా బెంగాల్‌కు వ్యాపించి, అక్కడి నుంచి హిమాలయ పర్వత సానువుల్లోని అటవీ ప్రాంతం గుండా మెల్లమెల్లగా వాయవ్య భారతదేశం చేరి అక్కడి అనుకూల పరిస్థితుల కారణంగా మరింతగా విస్తరించి ఉంటుందనిపిస్తున్నది. తర్వాత మన దేశం నుంచి అరేబియా, ఆసియా మైనర్, ఆఫ్రికా ప్రాంతాలకు వ్యాపించి ఉండవచ్చు. మునగాల, మునగపాడు, మునగచెర్ల మొదలైన అసంఖ్యాకమైన గ్రామనామాలు తెలుగు నేలకు మునగతో ఉన్న ప్రాచీన బాంధవ్యాన్ని తెలుపుతున్నాయి. శ్రీనాథ మహాకవి 'కాశీ ఖండం' అనే తన కావ్యంలో పేర్కొన్న పలు కూరగాయలలో 'శిగ్రూ' (మునగ) కూడా ఉంది.

సాగు చేస్తారిలా...

మునగను పెరటి దొడ్లలో పెంచుకోవడమే కాక తోటలుగా పెంచి కూడా సాగు చేస్తారు. విత్తుల్ని విత్తుకోవడం ద్వారానే కాక, కొమ్మల్ని పాతిపెట్టడం ద్వారా కూడా మునగ చెట్లను పెంచుకోవచ్చు. పెద్ద కొమ్మల్ని తడి నేలలో పాతిపెడితే అవి త్వరగా వేళ్ళూనుకుని, కొద్ది నెలల్లోనే కాపుకొస్తాయి. ఉత్తర భారతదేశంలో మునగచెట్లు ఫిబ్రవరి–మార్చి నెల్లో చిగురిస్తాయి. వేసవిలో కాయలు కోతకొస్తాయి. దక్షిణ భారతదేశంలో అనుకూల వాతావరణం కారణంగా మునగ ఏటా రెండు కాపులు కాస్తుంది. బలమైన చెట్టు వెయ్యి కాయల వరకూ కాస్తుంది. దక్షిణ భారతదేశంలో సాగు చేసే జాఫ్నా రకం మునగ కాయలు 60 నుంచి 90 సెంటీమీటర్ల పొడవుంటాయి. 'చవకచేరి మురుంగ' అనే మరో జాఫ్నా రకం కాయలు 90 నుంచి 120 సెంటీమీటర్ల బారుంటాయి. 'చెం మురుంగ' అనే మరో రకం మునక్కాయ చివళ్ళు ఎర్రగా ఉంటాయి. 'మునగచెట్టుకు మున్నూరు రోగాలు' అనే తెలుగు సామెత మనం దరం విన్నదే. ముఖ్యంగా రెండు రకాల గొంగళి పురుగులు, ఒక కాండం తొలిచే పురుగు మునగ చెట్టుకు తీవ్ర నష్టం కలిగిస్తాయి.

విరగకాసిన మునగచెట్టు

ప్రయోజనాలివీ...

మునగ చెట్టులోని అన్ని భాగాలు ప్రయోజనకరమైనవే. ఆకులు, పూలు, కాయలు, ఎండు విత్తనాలు, వేళ్ళు ఆహారంగా ఎలా ఉపయోగపడతాయో మనం తెలుసుకున్నాం. వీటన్నిటికీ వైద్యపరంగానూ ప్రయోజనాలున్నాయి. మునగ వేళ్ళలో ఉండే 'టెరిగోస్పెర్మిన్' అనే పదార్థం పళ్ళు, కూరగాయలు నిల్వ ఉంచేందుకు, విత్తనశుద్ధికి ఉపయోగపడుతుంది. మునగచెట్టు కాండం నుంచి స్రవించే తెల్లని జిగురు గాలి సోకితే ఎర్రగా లేక ముదురు గోధుమవన్నెలోకి మారుతుంది. ఈ చిక్కటి జిగురును కాలికో ప్రింటింగ్‌లో ఉపయోగిస్తారు. మునగ విత్తుల నుంచి తీసిన నూనెను వాచీలలో కందెనగానే కాదు, వంటనూనెగాను, దీపారాధనకు, ఇంకా సౌందర్య పోషకాల తయారీలోనూ వాడతారు. నూనె తీసిన మునగ చెక్క చిరుచేదుగా ఉంటుంది. దాన్ని పంటలకు ఎరువుగా ఉపయోగిస్తారు. మునగ చెట్టు తగలబెడితే వచ్చే బూడిదలో పొటాషియం, కాల్షియం పుష్కలంగా ఉంటాయి.

మునగ ఆకుల్లో ఎ, సి విటమిన్లు పుష్కలంగా ఉన్నందువల్ల ఆకుల రసాన్ని గాయాలు, పుళ్ళ మీద రాసి, ఆ పిప్పిని కట్టుగా కడితే అవి త్వరగా మానిపోతాయి. మునగ వేళ్ళపైని బెరడులో 'మొరింగిన్', 'మొరింగినైన్' అనే అల్కలాయిడ్లు ఉన్నాయి. ఈ రెంటికీ వైద్యపరమైన ప్రయోజనాలున్నాయి. మొరింగినైన్‌ను అల్ప రక్తపోటు రోగులకు రక్తపోటును, గుండె వేగాన్ని పెంచేందుకు ఉపయోగిస్తారు. మునగ చెట్టు కాండం నుంచి ఓ రకమైన ముడి నారను కూడా తీస్తారు. ఆకుల్లో పుష్కలంగా ఉన్న యాస్కార్బిక్ యాసిడ్, కారోటీన్, విటమిన్ బి1, నికోటినిక్ యాసిడ్ మొదలైన వాటి కారణంగా అవెంతో ప్రయోజనకరమైనవి. వాటి ప్రయోజనం పూర్తిగా పొందాలంటే పూత పూయకముందే ఆకుల్ని కోయాలి. కోసిన ఆకుల రసం మూడు నాలుగు రోజులు నిల్వ ఉన్నా దాని వైద్యపరమైన విలువలు కోల్పోదు.

ఇదండీ మునగ చెట్టు గాథ.

రచయిత సెల్ : 98491 31029

మునగ విత్తనాలు

సాంబారు

మొరింగా కొంకణెన్సిస్ మునగ చెట్టు గురించి చెప్పుకునేటప్పుడు మొరింగా కొంకణెన్సిస్ అనే మరో మునగను పోలిన చెట్టును గురించి కూడా చెప్పుకోవాలి. కొంకణ తీరం, రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్‌లలోని కొన్ని ప్రాంతాలలో ఇది కనిపిస్తుంది. అచ్చం మునగచెట్టులా ఉండే ఈ చెట్టు మునగ కంటే చిన్నది. ఆకులు మునగ ఆకుల కంటే పొడవుగా ఉన్నా, వాటికి పెద్ద ఈనెలు, చిన్న ఈనెలు మాత్రమే ఉంటాయి. చిట్టి ఈనెలు ఉండవు. దాని పూలు ఎరుపు, పసుపుల మిశ్రమ వర్ణంలో ఉంటాయి. మునగ చెట్టుకున్న వైద్యపరమైన ప్రయోజనాలన్నీ దీనికీ ఉన్నాయి.

జర్నలిస్టు కోణంలో ఆంధ్రోద్యమ చరిత్ర

జర్నలిజాన్ని వృత్తిగా చేసుకున్నవారికి ఆ తరువాత ఉద్యోగ విరమణ చేసినా, ఆ జర్నలిజం ఛాయలు జీవితాంతం అంటిపెట్టుకునే ఉంటాయి. తెలుగు జన జీవనంలో పత్రికలు, పత్రికా రచయితల పాత్రను దృష్టిలో ఉంచుకుని, అందులో అనుభవజ్ఞులైన జర్నలిస్టుల సేవలకు ప్రత్యేకంగా ప్రాధాన్యమిస్తూ ఏడేళ్ల క్రితం 'వయోధిక పాత్రికేయ సంఘం' ఏర్పడింది. స్వాతంత్ర్యానికి ముందు, స్వాతంత్ర్యం తరువాత పత్రికా రంగానికి విశేష సేవలు చేసిన సీనియర్ పాత్రికేయులు సుమారు వెయ్యి మందితో 'మన పాత్రికేయ వెలుగులు' పేరుతో చక్కని పుస్తకాన్ని ప్రచురించిన ఈ వయోధిక పాత్రికేయ సంఘం మదనపల్లికి చెందిన రామినేని భాస్కరేంద్ర రావు సారథ్యంలో ఇటీవల ఆంధ్ర భాషోద్యమం, ప్రసిద్ధ సంపాదకీయాలు, భాషోద్యమాల వార్తలు, వ్యాఖ్యలతో ఓ చిన్న పుస్తకాన్ని ప్రచురించింది.



ఈ నలభై పేజీల పుస్తకంలో 1913 నాటి మొదటి ఆంధ్ర మహాసభ గురించిన వివరాలను అప్పటి పత్రికల నుంచి యథాతథంగా పొందుపరచడం విశేషం. ఆ తరువాత వరుసగా జరిగిన ఆంధ్ర మహాసభలు తెలుగు భాషోద్యమానికి పటిష్ఠమైన పునాదుల్ని వేయడం ఒక ఎత్తు కాగా, భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు నాంది పలికే తీర్మానాలు చేయడం మరో ఎత్తు. గుంటూరు జిల్లా బాపట్లలో 1913లో జరిగిన మొదటి ఆంధ్ర మహాసభలోనే ప్రత్యేక తెలుగు ప్రాంతాన్ని కోరుతూ తీర్మానించారు. పరిపాలన సౌష్ఠవం కోసం, ప్రజా శ్రేయస్సు కోసం ప్రభుత్వం ఇప్పుడు కాకపోయినా, కొంత కాలం తరువాతైనా భాషా పరిమితిని బట్టే రాష్ట్ర విభాగాన్ని చేయాల్సి ఉంటుందని ఆ తీర్మానంలో పేర్కొన్నారు. రాష్ట్ర స్వపరిపాలన సహజంగానూ, దృఢంగానూ పెంపొందడానికి భాషామూలక రాష్ట్ర విభాగం అవసరమని, తెలుగు జిల్లాలతో ఇటువంటి రాష్ట్ర విభాగాన్ని ఏర్పాటు చేయాల్సి ఉందని అందులో స్పష్టం చేశారు.

రంగూన్, ముంబై, పూణే, హైదరాబాద్ తదితర నగరాల్లో జరిగిన ఆంధ్ర మహాసభల విశేషాలను కూడా ఇందులో అందించారు. ఈ ఆంధ్రోద్యమాలతో సంబంధం ఉన్న కాశీనాథుని నాగేశ్వరరావు, వేదం వెంకటరాయశాస్త్రి, న్యాపతి సుబ్బారావు, మోచర్ల రామచంద్రరావు, కొండా వెంకటప్పయ్య పంతులు, బయ్యా నరసింహేశ్వర శర్మ, గాడిచర్ల హరిసర్వోత్తమరావు, కట్టమంచి రామలింగారెడ్డి వంటి ప్రముఖుల విశేషాలు కూడా ఇందులో చోటు చేసుకున్నాయి.

ఇక 1913లో పుట్టి 1997లో కాలధర్మం చెందిన ప్రముఖ భాషాశాస్త్రవేత్త, జర్నలిస్టు అయిన తిరుమల రామచంద్ర జీవిత విశేషాలతో వయోధిక పాత్రికేయ సంఘం అధ్యక్షులు డాక్టర్ జి.ఎస్. వరదాచారి, మద్దాలి సత్యనారాయణ శర్మ, ఏబీకే ప్రసాద్, టి. ఉదయవర్లు, డాక్టర్ అక్కిరాజు రమాపతి రావు, నీలంరాజు మురళీధర్ వంటి సీనియర్ జర్నలిస్టులు రాసిన వ్యాసాలను పొందుపరిచి ఓ చిన్న పుస్తకాన్ని ప్రచురించారు. ఈ రెండు పుస్తకాలూ తెలుగు రాష్ట్ర వికాసానికి అద్దం పట్టే పుస్తకాలే.

– జి. రాజశుక

1. శత వసంతోత్సవం
2. తిరుమల రామచంద్ర
పేజీలు : 38, 48, వెల : ఒక్కొక్కటి రూ. 20/-
ప్రతులకు : వెటరన్ జర్నలిస్ట్స్ అసోసియేషన్, ప్లాట్ నం. 24, జర్నలిస్ట్స్ కాలనీ, రోడ్ నం. 3, బంజారా హిల్స్, హైదరాబాద్ – 500 034

ఆహారంతో ఆరోగ్యం

ఉదయం లేచిన తర్వాత బ్రేక్‌ఫాస్ట్ తినాలా? వద్దా?.. ఉడకపెట్టిన కూరలలో పౌష్టికపదార్థాలు తగ్గిపోతాయి కాబట్టి పచ్చి కూరలను తినటం మంచిదా? ఏ ఆకుకూరలో ఎన్ని లవణాలుంటాయి? – ఇలాంటి అనేక ప్రశ్నలు మనను వేధిస్తూ ఉంటాయి. మనం తినే ఆహారానికి సంబంధించిన విశేషాలను వివరించే పుస్తకాలు ఇంగ్లీషులో అనేకం ఉన్నాయి. కానీ తెలుగులో ఆహారం గురించి సమగ్రంగా వివరించే పుస్తకాలు అతి తక్కువ. ఈ లోటును 'ఆహారంతో ఆరోగ్యం' పూరిస్తుంది. తెలుగు అక్షర మాలలో ఉన్న అక్షరాల క్రమంలో ఆహార పదార్థాలను విభజించి వివరించటం వల్ల పాఠకులకు చదవటం సులభమవుతుంది. తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలనుకొనే వారు తప్పనిసరిగా చదవాల్సిన పుస్తకమిది.



ఆహారంతో ఆరోగ్యం
దేవి ప్రసాద్, సుజాతా ప్రసాద్,
పేజీలు: 349, ధర : 150
ప్రతులకు : ప్రముఖ పుస్తక కేంద్రాలు

అభ్యుదయమే అంతస్సూత్రం

గురజాడ 'దేశమును ప్రేమించుమన్నా...' గేయం అంతర్జాతీయ గీతం కావాలని మానేపల్లి మాస్టారు చెప్పేవారు. సరిగ్గా అదే అర్థం వచ్చేలా ఎస్వీ కూడా ఈ పుస్తకంలో ఒక వ్యాసం రాశారు. ఎవరు ఔనన్నా, కాదన్నా తెలుగు సాహిత్యంపై గురజాడ ప్రభావాన్ని, ఆయనకున్న విశిష్ట స్థానాన్ని అణుమాత్రమైనా తగ్గించలేరని కుండబద్దలు కొట్టారు. పేరొందిన వారికి తోడు అప్పుడప్పుడు గుర్తుకు వచ్చే అభ్యుదయ కవుల మీద రాసిన 22 వ్యాసాలున్నాయి ఇందులో. ప్రతి వ్యాసమూ ఒక కవి లోతుల్ని స్పృశిస్తుంది. వ్యక్తిగత జీవితాన్ని అవసరమైన మేర వివరిస్తుంది. స్త్రీల అంతరంగాన్ని వైవిధ్యంతో చూపిన ముగ్గురు మహా రచయితలు – గురజాడ, శ్రీశ్రీ, శివసాగర్ కవితలను విశ్లేషించిన తీరు చాలా బాగుంది.

కొడవటిగంటి కుటుంబరావు 'పంచ కళ్యాణి' సమీక్ష విభిన్నంగా సాగింది. దీన్ని వ్యాస ధోరణిలో కాకుండా కథలోని వాస్యాలతోనే చాలా బాగా వివరించారు. అది కుటుంబరావు కథా లేక రచయిత వ్యాసమా అన్నట్టుగా ఉంటుంది. పరిస్థితులకు వెరవకుండా తమదైన మార్గాలను అనుసరించిన అయిదుగురు స్త్రీల గురించి చేసిన విశ్లేషణ అది.

జగమెరిగిన జర్నలిస్టుగా రాంభట్ల ఎక్కువ మందికి తెలుసు. ఒక వ్యాసం రాసిన తరవాత దాని కింద 'నీకు నచ్చిన పేరు పెట్టుకో ఫ్రెండూ' అనేవారు రాంభట్ల. ఆ పేర్లన్నిటినీ ఇందులో ఎస్వీ రాశారు. ఆయన కవితలను ప్రధానంగా మనకు పరిచయం చేశారు. చెయ్యెత్తి జైకొట్టు తెలుగోడా... అన్న గేయం గుర్తున్నంతగా అది రాసిన వేములపల్లి శ్రీకృష్ణ జ్ఞప్తికి రారు. పోరాటయోధుడిగా రాజబహద్దూర్ గౌర్ అందరికీ తెలుసు కాని, ఆయన కవితలు గుర్తుండవు. అలాంటి వారిని, వాటిని కూడా ఈ వ్యాసాల్లో పరిచయం చేశారు. ఇందిరాగోస్వామిపై రాసిన వ్యాసం ఒక్కటి చాలు, ఆమె పుస్తకాలన్నీ చదవాలన్న ఆసక్తిని కలుగజేయటానికి. ఇందులో ప్రతి వ్యాసం పాఠకుడికి ఏదో ఒక కొత్త విషయాన్ని తెలియజేస్తుంది. కాత్యాయనీ విద్మహే ముందుమాటలో చెప్పినట్టు వీటన్నింటికీ అభ్యుదయమే అంతస్సూత్రం. అభ్యుదయవాదులందరికీ ఆసక్తి కలిగించే పుస్తకమిది.



– మద్దిపట్ల మణి

సత్యానుశీలన, డాక్టర్ ఎస్వీ సత్యనారాయణ
పేజీలు : 182, ధర : రూ.100
ప్రతులకు : అన్ని పుస్తక విక్రయ కేంద్రాలు

అనాచార ముసుగులో అతివ ఆర్తనాదం

అలనాడు 'చట్టపరమైన' లైంగిక దోపిడికి సమాజం పెట్టిన పేర్లు బసివి, మాతంగి, జోగిని, దేవదాసి, కన్నెరికం. పేరేదైనా దోపిడీలో తేడాలేదు. రాయలసీమ ప్రాంతంలో 'బసివి' పేరుతో నిరంతరం మోసపోతున్న దళిత స్త్రీల హృదయ ఘోషని అక్షర బద్ధం చేసిన నవల ఇది. యుగాలు గడుస్తున్నా, తరాలు మారుతున్నా ఆచార, సంప్రదాయాల క్రీనీడలో జరుగుతున్న ప్రక్రియ మాత్రం ఒక్కటే – స్త్రీని వశపరుచుకోడానికి దేవుడ్ని అడ్డం పెట్టుకుని లైంగిక అకృత్యాలకు పాల్పడటం. ఒక కన్నెపిల్లని 'బసివి'గా తయారుచేయడంలో ఊరి / కుల పెద్దల నిరంకుశత్వాన్ని, ఆ అనాచారంలో సమిధలయ్యే కోటమ్మలాంటి స్త్రీల వేదనని 'ముద్ర'గా రాసి, పాఠకుల మనస్సుపై చెరగని ముద్ర వేశాడు రచయిత రాసాని. గతంలో కూడా కొందరు రచయితలు తమ దృష్టికి వచ్చిన 'జోగిని' జీవితాలని అవలోకించి, కొన్ని రచనలు చేశారు. ఉదాహరణకు నాగప్పగారి సుందరరాజు రాసిన 'నడిమింటి బోడెక్క బసివిరాల యయ్యేదా!'. ఆ కథ కూడా రాయలసీమ ప్రాంతం నుండి వచ్చినదే.

బసివిరాలిగా మారిన కోటమ్మ ఆ ఊరి సర్పంచ్ కబంధ హస్తాలనుండి తప్పించుకున్నా సరే, నిత్యం ఎక్కడో ఒకదగ్గర లైంగిక హింసకు బలవుతూ, ఆ క్రమంలో కన్నమ్మ, హసీనాలుగా పేర్లు మార్చుకుని, ఒకానొక దశలో బొంబాయి వ్యభిచార గృహానికి అమ్మబడి, అక్కడినించి తప్పించుకుని వచ్చి, తోటి బసివిరాళ్లతో కలిసి ఉద్యమం లేవదీసి, తన కన్న కూతురుని బసివి కాకుండా కాపాడి, ఆమె ప్రేమించిన వాడితో పెళ్లిచేయడం .. టూకీగా ఈ నవల ఇతివృత్తమైనా, రెండు తరాల బడుగు జీవితాలని ఎంతో వేదనతో అవలోకించి, నైతికత ముసుగులో స్త్రీల మానప్రాణాలతో చెలగాటమాడుతున్న సమాజాన్ని నిలదీస్తాడు రచయిత. ఎందరు రచయితలు గళమెత్తినా, ఎన్ని స్వచ్ఛంద సంస్థలు పోరాడినా మారుమూల పల్లెల్లో ఇప్పటికీ కొనసాగుతున్న 'జోగిని' దురాచారం అంతరించేదెప్పుడని 'కోటమ్మ' తరపున వకాల్తా పుచ్చుకుని ప్రశ్నిస్తాడు.

– గొరుసు

ముద్ర (నవల), డా.వి.ఆర్. రాసాని,
పేజీలు: 192, వెల: రూ.120/-,
ప్రతులకు: 98484 43610

విస్మయపరిచే కథలు

ఇందులో 14 కథలున్నాయి. మనం చూస్తూ కూడా ఉపేక్షించే విషయాల్ని కథల్లో చదివినప్పుడు విస్తుపోతాం. ఇలాంటి అంశాలే ఈ కథల్లో కనిపిస్తాయి. రచయిత కథాకథనంలో చూపిన నేర్పు, కథలకు పెట్టిన శీర్షికలు కథల్ని చదవాలన్న ఉత్సుకతను కలిగిస్తాయి. 'మనీషి–మాను' కథ చదివితే వృక్షాల పట్ల మనుషులు వ్యవహరిస్తున్న తీరు బోధపడుతుంది. కథలతో పాటు మూడు నాటికలను కూడా ఇందులో చేర్చారు.

ఉషస్సు, కూర చిదంబరం
వెల : రూ 70, పేజీలు : 156
ప్రతులకు : 040–27678430

స్వీకారం



విశ్వమాత
(మానవజాతి చరిత్ర)
మూలం: డా. టివి వెంకటేశ్వరన్
పేజీలు : 46, వెల: రూ.25

రాత్రి పగలైంది
(విద్యుత్ దీపాల చరిత్ర)
మూలం : మిఖైల్ ఎం. ఇలిన్
పేజీలు : 80, వెల: రూ.40

మనము – మన భూగోళం
మూలం : కేథరన్
అనువాదం : ఎజి. యతిరాజులు
పేజీలు : 46, వెల: రూ.25
ప్రతులకు : ప్రజాశక్తి బుక్‌హౌస్

★★★

యువ శతకము
రచన : నాగం గోపాలరెడ్డి
పేజీలు : 62, వెల: రూ. 20
ప్రతులకు : 83744 09667

★★★

బహిష్కారం
(ప్రపంచ తెలుగు మహాసభల నిరసన కవిత్వం)
సంపాదకులు : ఎన్. రాజయ్య, డి. రాజమౌళి
పేజీలు : 102, వెల: రూ.50
ప్రతులకు : 99894 15571

★★★

శ్రియ స్మృతిలో...
సంపాదకుడు : డా. భీంపల్లి శ్రీకాంత్
పేజీలు : 60, వెల: రూ.30

వజ్ర సంకల్పం (తెలంగాణ దీర్ఘ కవిత)
రచన : బీపెల్లి బాబు
పేజీలు : 64, వెల: రూ.50

తప్పటడుగు (నవల)
రచన : గంటి భానుమతి
పేజీలు : 152, వెల: రూ.100
ప్రతులకు : ప్రముఖ పుస్తక కేంద్రాలు

'ప్రతిజ్ఞ' ఓ సత్యం

'భారతదేశము నా మాతృభూమి.....'– ఇది విద్యార్థులు పాఠశాలలో తమ దినచర్య ప్రారంభించేముందు చేసే 'ప్రతిజ్ఞ'. దీనిని రచించింది నల్లగొండ జిల్లాకు చెందిన పైడిమర్రి వెంకటసుబ్బారావు. ఆంధ్రజ్యోతి పత్రిక తప్ప దీనిని ఎవరూ సరిగా వెలుగులోకి తెచ్చే ప్రయత్నం చేయలేదని సంపాదకులు ఆవేదన వెలిబుచ్చారు. 'ప్రతిజ్ఞ'కు సంబంధించిన సత్యాన్ని అధికారికంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని వ్యాసకర్తలు కోరారు.

ప్రతిజ్ఞ, సంపాదకులు : ఎలికట్టె శంకర్‌రావు
వెల : రూ 30, పేజీలు : 68
ప్రతులకు: 93463 59268

వెండితెర బంగారం - 17

అమ్మ, బామ్మ వేషాలకు పెట్టింది పేరైన నిర్మలమ్మ సారథివారి 'అంతా మనవాళ్లే' (1954) చిత్రం కోసం తీయించుకున్న టెస్ట్ స్టిల్ ఇది.

మచిలీపట్నంలో జన్మించిన (1927) నిర్మలమ్మ అసలు పేరు రాజాలు. సినిమాల్లోకి రాకముందు ఈమె ప్రముఖ నటి ఛాయాదేవితో పాటు అనేక నృత్య ప్రదర్శనలిచ్చింది. మహానటి సావిత్రితో కలిసి విజయవాడలో 'ఉదయిని' అనే నాటక సంస్థను స్థాపించింది. (ఈ సంస్థ ప్రదర్శనల్లోనే ఒకసారి పృథ్వీ రాజ్‌కపూర్ అతిథిగా విచ్చేసి సావిత్రి నృత్యాన్ని మెచ్చుకున్నది). ఆ తర్వాత నిర్మలాదేవి అని పేరు మార్చుకుని ఆంధ్రనాటక కళాపరిషత్తులో అనేక నాటకాల్లో పాల్గొంది. 'సారంగధర ', 'కరువురోజులు', 'నాయకురాలు', 'పల్లెపడుచు', 'వేయిపడగలు' ఈమెకు బాగా పేరు తెచ్చిన నాటకాలు.

చలన చిత్రాల విషయానికి వస్తే - చల్లపల్లి జమీందారు సిఫారసుతో మొదటిసారిగా ఘంటసాల బలరామయ్యగారి 'పార్వతీకల్యాణం' (1941)లో మునికన్యగా, ఆ తర్వాత 'గరుడ గర్వభంగం' (1943)లో పి.భానుమతి చెలికత్తెగా, 'మాయాలోకం'లో రంగసానిగా, పల్నాటియుద్ధంలో గ్రూప్ డాన్సర్‌గా నటించింది.

సినిమా ప్రొడక్షన్ మేనేజరుగా పనిచేసే జి.వి.కృష్ణారావును 1946లో వివాహం చేసుకుంది. 'అంతా మనవాళ్లే' చిత్రంలో వల్లం నరసింహారావు

సరసన హీరోయిన్‌గా నటించే అవకాశం వచ్చినప్పుడు నిర్మలాదేవి పేరులో 'దేవి'ని తీసేసి 'నిర్మల'గా మార్చాడు ఆ చిత్ర దర్శకుడు తాపీ చాణక్య. అయితే హీరో హీరోయిన్లు ఇద్దరూ కొత్తవాళ్లయితే సినిమా ఫెయిలవుతుందని భావించి నిర్మల స్థానంలో కృష్ణకుమారిని తీసుకున్నారు. ఆ తర్వాత ఎన్నో ప్రాధాన్యత గల పాత్రలు వేసినా హీరోయిన్ పాత్ర మాత్రం మళ్లీ రాలేదు.

కె.ఎస్. ప్రకాశరావు సిఫారసుతో వి. మధుసూదనరావు 'మనుషులు మారాలి' (1969)లో బామ్మ వేషం ఇచ్చాడు. ఈ చిత్రం నిర్మల నట జీవితానికి గట్టి పునాది వేసింది. ఆ వెంటనే 'బంగారుతల్లి' (1971), 'బలిపీఠం' (1975) చిత్రాల విజయం ఈమెకు మరెన్నో చిత్రాల్లో నటించే అవకాశం కల్పించింది. 1980 తర్వత ఈమె బామ్మ పాత్రలకు ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చింది. పరిశ్రమలో అందరితో ఆత్మీయంగా మెలిగేది. అనేక నిర్మాతల చిత్రాలకు పెట్టుబడులు సమకూర్చేది. క్రమంగా నిర్మల నిర్మలమ్మ అయింది. ఈమె దత్తపుత్రిక కవిత.

నిర్మలమ్మ 2009లో కన్నుమూసారు. ఈమె ఆఖరి చిత్రం 'ప్రేమకు స్వాగతం' (2002). 60 ఏళ్ల సినీ జీవితంలో దాదాపు 800 చిత్రాల్లో నటించింది.

నిర్వహణ : డా. కంపల్లె రవిచంద్రన్ , 98487 20478

RA POWERGEN ENGINEERS PRIVATE LIMITED, Head Office & Regd. Office: BANGALORE. Mfg. Units: Channapatna (KA), Tiruchirapalli (TN)

FACTORY: R.A. POWERGEN ENGINEERS PVT. LTD, Survey No. 689, Sai Geetha Ashram Road, Devaryamjal Village, Shameerpet Mandal, Ranga Reddy District - 500 014. | Corp.Office: # 5-2-220m, 2nd Floor, Sri Padmavathi Towers, Distillery Road, Hyderbasthi, Ranigunz, Secunderabad - 500 003. Ph: 040 - 27542274 /1239.

HYDERABAD: Durga Prasad, AGM, Marketing-98486 15020, M.Ramesh Babu, Manager, Marketing - 98486 15026, KARIMNAGAR: Mr.Dharasingh - 98486 26400, NIZAMABAD: Mr. Sangramsingh -99486 13700, KHAMMAM: Mr.Ajay Kumar - 87908 87652, Mr.Lal Bahadur - 87908 87650, WARANGAL & NALGONDA: Mr.Durga Prasad - 98486 15020, MAHABOOBNAGAR: Mr.Ramesh Babu - 98486 15026, VIJAYAWADA: Mr.Ravi Chandran, AGM - 84980 96734, Mr.Srinivas, Branch Manager - 99486 13800, Mr.Avinash - 95538 33444, WEST GODAVARI: Mr.Chandra Shekar - 98486 18433, GUNTUR: Mr.Karunakar - 99487 00197, NELLORE: Mr.Vivek - 99487 88817, ONGOLE: Mr.Hussainalah - 99124 16111, VIZAG: Mr.K.Ravichandran, AGM - 84980 96734, Mr.U.M.Rao, Br.Mgr - 98487 88814, KAKINADA: Mr.P.Sudeer Kumar - 96424 17787, Mr.Shravan Kumar - 98487 88815, SRIKAKULAM: Mr.Mallikarjun - 99486 71400, KURNOOL: Mr.K.Ravichandran, AGM - 84980 96734, M.V.Suresh, Br.Mgr - 99487 88815, KADAPA: Mr.Kiran Kumar - 99124 19111, TIRUPATHI: Mr.Nageshwar - 99124 18111, ANANTHAPUR: Mr.Prabhakar - 98486 02300, RAJAMUNDRY: Mr.Rajeev-9951169333. *Other State Branches: Hubli | M'lore | Pune | Kochi. Tamil Nadu: Chennai | Madurai | Coimbatore | Tirunelveli.*

25 ఆగస్టు 2013

ఆదివారం

ఆంధ్రజ్యోతి

3

కవిత

తెగని రాత్రి

ఇడియట్ బాక్స్ కాదు... హోమ్ 'థియేటర్'

5

కథ

పిచ్చుకల వాగు సాక్షిగా...



క్యా డైలాగ్ హై

"ఎవర్రా నువ్వు? అత్త కొడుకువా, మామ కొడుకువా? లేకపోతే చిన్నప్పట్నించి కలిసి చదువుకున్నామా? నిన్ను లవ్ చేస్తే పెళ్లి చేసుకోవాలి కదా. పెళ్లి చేసుకుంటే 50 ఏళ్లు కలిసి జీవించాలి కదా .. కలిసి జీవించే వాడి గురించి తెలుసుకోవద్దా ... రోడ్లపై తిరిగేప్పుడు తెలియనట్లుగా ఒకర్నొకరం రాసుకుని పూసుకుని తిరగటం, బస్సులో ఒకళ్లపై ఒకళ్లు వాలిపోయి నిద్రపోతున్నట్టు నటించడం, థియేటర్లో ఒకరి భుజాలపై ఒకరు చేతులేసుకోవడం ... ఇలాంటి కథలన్నీ నా దగ్గర సాగవు. నన్ను లవ్ చేస్తే ఏమేం సమస్యలొస్తాయో నీకు తెలియాలి. నిన్ను లవ్ చేస్తే ఏమేం సమస్యలొస్తాయో నాకూ తెలియాలి".

– అంజలి (జర్నీ)

భద్రం బి కేర్ ఫుల్ సిస్టర్, భార్యగ మారకు ఓ సిస్టర్

భద్రం బీ కేర్ ఫుల్ సిస్టర్ – భార్యగ మారకు ఓ సిస్టర్
షాదీ మాటే ఒద్దు చెల్లీ – సోలో బ్రతుకే సో హ్యాపీ
మెడలో తాడుని కట్టాడు – అని ఆనందించే ఆడోళ్లు
ఆ తాడే తమ ఉరితాడన్నది – ఆలోచించక చెడతారు
భార్యయ్యే ముహూర్తమే – ఆడోళ్ల సుఖాల ముగింపు చాప్టరు

|| భద్రం ||

రక్షణకి భర్తెందుకులే లేడీస్ హాస్టళ్లే చాలు
పిల్లలకై ఒకటా రెండా క్లోనింగ్ సెంటర్లు
కోతికి ఉందా కోడికి ఉందా ఈ పెళ్లాచారం
జంటలు కట్టే జంతువులెరుగవు వెడ్డింగ్ విడ్డూరం
ఎందుకు మనకీ గ్రహచారం

|| భద్రం ||

చచ్చీ చెడి డే అండ్ నైట్ చాకిరి చేస్తావు
చేసినది మావారంటూ నోట్లో ముద్దలు పెడతావు
రూపాయ కోసం పాపాయిలాగా దేహీ అంటావు
అన్నీ తెలిసీ అమాయకంగా బతుకీడుస్తావు
కుక్కిన పేనై ఉంటావు

|| భద్రం ||

ఇల్లు అనీ వాకిలనీ తెగ ఫీలైపోతావు
పండగలొస్తే వంటలు చేసి మూలన పడతావు
మొగుడుకి ఉందా మొగాడి కుందా ఈ ప్రేమావేశం
రోగం వస్తే విరామముందా ఏమీ విడ్డూరం
ఎందుకు నీకీ ఆరాటం

|| భద్రం ||

– పంచామృతం, uvratnam.blogspot.in

మాటతీరంతే

"మూడు రోజులుగా భోజనం చెయ్యలేదు డాక్టర్" నీరసంగా చెప్పాడు వీరభద్రం.

"ఇది క్లినిక్ బాబూ ... అడుక్కోడానికి పక్క వీధిలోకెళ్లు" కయ్యిమన్నాడు డాక్టర్ సత్యానందం.

"అంటే నా ఉద్దేశ్యం మూడు రోజులుగా ఆకలిగా లేదని డాక్టర్" సవరించాడు భద్రం.

మాట తప్పలేదు

"నన్ను పెళ్లి చేసుకోకపోతే చస్తానని చెప్పేవాడివి కదా. మరి ఆ రోజాని ఎలా పెళ్లి చేసుకున్నావు?" రాధ.

"మాట తప్పడం మా వంశంలో లేదు. రోజాని చేసుకున్న తర్వాత రోజూ చస్తున్నా" చెప్పాడు గోపి.

సంగీతమా మజాకా!

"సంగీతానికి రాళ్లు కరుగుతాయంటారా?" అమాయకంగా అడిగింది వెంకుమాంబ.

"సందేహమా?" వీణ తీగలు శృతి చేస్తూ తల పైకెత్తకుండా బదులిచ్చాడు రామశాస్త్రులు.

"అయితే ఈ రాళ్లను కరిగించండి. బియ్యం నిండా దిక్కుమాలిన రాళ్లు ... ఏరలేక చస్తున్నా .." చేటబియ్యం శాస్త్రుల ముందుంచి వంటింట్లోకి వెళ్లింది వెంకుమాంబ.

బొమ్మలు: సి.రాజశేఖర్

మాస్టర్ బకాసుర

"మీ అబ్బాయి ఇంత తిండిపోతని నాతో ముందే ఎందుకు చెప్పలేదు ?" అరిచాడు డాక్టర్ సూరిబాబు.

"ఏం జరిగింది డాక్టర్?" కంగారుగా అడిగాడు వెంకట్రావు.

"థర్మామీటరు గుటుక్కుమని మింగేశాడు. ముందే తెలిస్తే చంకలో పెట్టేవాడిని కదా" కయ్యిమన్నాడు సూరిబాబు.

బొక్కలో తొయ్యండి ప్లీజ్!

"తాగిన మైకంలో నా భార్యపైకి పొత్రం విసిరేశాను .. నన్ను వెంటనే అరెస్టు చేసి సెల్లో తోసేయండి ... ప్లీజ్" పరిగెత్తుకొచ్చి ఎస్.ఐ. కాళ్లు చుట్టేశాడు గంగారాం.

"ఆవేశంలో తప్పు చేసి నీలా స్వయంగా లొంగిపోయిన వాళ్లు అరుదయ్యా ... నిన్ను క్షమించేశాను పో" గంగారాంని లేవదీస్తూ అన్నాడు ఎస్.ఐ.

"అయ్యో ... అంతమాట అనకండి, నేను విసిరిన పొత్రం గురి తప్పింది ...!" వెనక్కి చూస్తూ గాభరాగా అరిచాడు గంగారాం.

సోంబేరి సోమన్న

అనుకోకుండా సోమన్నకి కాలు విరిగి ఆస్పత్రి పాలయ్యాడు. డాక్టరు కట్టుకట్టి "నీవు మళ్లీ మామూలుగా నడవడానికి కనీసం మూడు నెలలు పడుతుంది" అని చెప్పాడు.

"మూడేళ్లయినా పర్వాలేదు డాక్టర్. కాళ్లొచ్చిన దగ్గరనుండి మళ్లీ పనికెళ్లాలి ..." ఆవలిస్తూ అన్నాడు సోమన్న.

కామెంట్



భయపెట్టే భయం..

ప్రపంచంలో ఎన్ని రకాల భయాలు ఉన్నాయో తెలిస్తే ఆ భయానికే చచ్చి ఊరుకుంటామేమో!

ఆ మధ్య ఒక 73 ఏళ్ళ రచయిత తాను చూసిన, తనకు తెలిసిన కొన్ని భయాల గురించి ఒక కవిత రాశాడు.

'ఉద్యోగాలు చేస్తున్న వాళ్ళకు ఉద్యోగాలు పోతాయని భయం. ఉద్యోగాలు దొరకని వాళ్ళకు అవి ఎప్పటికీ దొరకవేమోనని భయం.

ఆకలికి భయపడని వాళ్ళందరూ తినడానికి భయపడుతున్న వాళ్ళే.

కిందికి దిగి నడవడానికి డ్రైవర్లకు భయమైతే, వాళ్ళెక్కడ తమ మీదుగా వాహనాలను పోనిస్తారోనని పాదచారులకు భయం.

చరిత్రను గుర్తు చేసుకోవాలంటే ప్రజాస్వామ్యానికి భయం. మాట్లాడాలంటే భాషకు భయం.

పౌరులు సైన్యానికి భయపడితే సైన్యం ఆయుధాల కొరతకు భయపడుతుంది. ఆయుధాలేమో యుద్ధాల కొరతకు భయపడతాయి.

ఇది భయాల కాలం.

స్త్రీలు మగవాళ్ళ హింసకు భయపడుతుంటే, భయపడని స్త్రీలను చూసి మగవాళ్ళు భయపడుతున్నారు.

దొంగలంటే భయం, పోలీసులన్నా భయం.

తాళాలు వేయని తలుపుల్ని చూసినా, గడియారాలు లేని కాలాన్ని చూసినా, టెలివిజన్‌లు లేని పిల్లల్ని చూసినా భయం.. భయం.

నిద్రమాత్రలు మింగనపుడు రాత్రంటే భయం. శక్తి మాత్రలు మింగనపుడు పగలంటే భయం.

గుంపులంటే భయం, ఒంటరితనమన్నా భయం.

గతమంటే భయం, భవిష్యత్తన్నా భయం.

చావంటే భయం, బతుకన్నా కూడా భయం'

... ఇలా సాగుతుంది. చాలా పెద్ద కవిత. ప్రపంచంలో ఇన్ని భయాలు ఉన్నపుడు పాపం ఆయన మాత్రం దాన్ని ఎలా తగ్గించి రాయగలడు? అసలే గ్లోబలైజేషన్ వ్యతిరేక ఉద్యమానికి 'ఆస్థాన కవి' లాంటి వాడాయన. పేరు ఎడ్వార్డో గాలియానో.

ఇంకొకాయన భయం మీద ఎవరేం రాశారో ఇంగ్లీషులో దొరికిన వాక్యాలు, కవితలన్నిటినీ కలిపి తన వెబ్‌సైట్‌లో సంకలనం చేసి పెట్టుకుంటున్నాడు. 30 వేల పైనే పోగయ్యాయట. వాటి ద్వారా భూత భవిష్యత్ వర్తమాన కాలాల్లో మానవ స్వభావాన్ని అధ్యయనం చేసే పనిలో ఉన్నాడతను.

ఇప్పుడు మన దగ్గర కూడా అలాంటి అధ్యయనం జరగాల్సిన అవసరం ఉంది. ■

విశేషం

వీకెండ్ ఆర్టిస్టులు

ఆకాశం మబ్బులు పట్టి వాతావరణం ఆహ్లాదభరితంగా ఉంది. చెన్నైలోని జెమినీ సర్కిల్ దగ్గరున్న పార్క్‌లోకి కాన్వాసులు, కలర్స్, బ్రష్‌లు పట్టుకొని ఒక్కొక్కరుగా డజనుకుపైగా ఆర్టిస్టులు చేరుకున్నారు. తలో చోట సెటిలై తమ ఎదురుగా కనిపిస్తున్న దృశ్యాలను కాన్వాసుపై చిత్రించడం మొదలెట్టారు. మధ్యాహ్నం అయ్యేసరికి ఒక్కో దృశ్యం ఒక్కో కళాఖండంగా మారింది. వాటిపై కాసేపు చర్చించుకుని ఎవరిదారిన వారు వెళ్లిపోయారు.

ప్రతీ ఆదివారం 'చెన్నై వీకెండ్ ఆర్టిస్టులు'(సిడబ్ల్యుఎ) ఏదో ఒక చోట ఇలాగే కలుసుకుని 'ఆన్ లొకేషన్' స్కెచ్‌లు వేయడం గత కొన్నేళ్లుగా క్రమం తప్పకుండా జరుగుతోంది. అలాగని

వీరంతా పెయింటింగ్‌నే కెరీర్‌గా ఎంచుకున్నవారు కాదు. వారమంతా తమ తమ పనుల్లో బిజీగా ఉండి, వారాంతాల్లో మాత్రమే తమ అభిరుచికి పదునుపెట్టుకునేందుకు ఒక్కచోట చేరుతారు. 'ఆన్ లొకేషన్' పేరిట కనిపించిన దృశ్యాలకు కాన్వాసుపై రంగులద్దుతారు. ఈ క్లబ్‌లో ఇలాంటి ఆర్టిస్టులు వందకు పైగా ఉండటం విశేషం.

''మేము ఎవరం కూడా ప్రొఫెషనల్ ఆర్టిస్టులం కాదు. వారమంతా పనిచేసి విసిగిపోయిన మేము వారాంతాల్లో ఇలా పెయింటింగ్ చేయడం ద్వారానే రిలాక్స్ అవుతాం. ఒకే అభిరుచి కలిగిన ఇంత మంది కళాకారులను ఒకే చోట కలవడం, వారి శైలి నుంచి అనేక కొత్త విషయాలు నేర్చుకోవడం గొప్ప అవకాశంగా భావిస్తాను. జపాన్‌లో ఈ తరహా గ్రూప్ స్కెచ్‌లు చేస్తారని చదివాను. చెన్నైలో మా గ్రూపు చాలాకాలంగా కొన్ని వందల స్కెచ్‌లు వేసింది'' అని సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మురళీధరన్ అన్నారు. ఈ గ్రూపులో 14 ఏళ్ల స్కూలు పిల్లల నుంచి 66 ఏళ్ల రిటైర్డ్ ఆర్కిటెక్ట్ కూడా ఉన్నారు. వీరంతా చెన్నై అందాలకు తమ కుంచెలతో సప్తవర్ణాలద్దుతున్నారు. ■

❖ ఈవారం కవిత

తెగని రాత్రి

ఒక్కోసారి అదీ అనివార్యంగానే
ఒక్కోసారి అదీ అవసరంగానే

వరుస తిరస్కార సమయాలు
వరుస దుఃఖావరణలు
ఎప్పుడో ఒలకబోసుకున్న ఓదార్పును
ఒడిసి పిండుకోవాలనుకుంటూ...

ఒక్కోసారి అదీ వడగాడ్పు వడిశెలగానే
ఒక్కోసారి అది నెలవంకలు కూడా పూయని అడవిగానే

చెలరేగిన సహజాతాలు
ధ్వంసగతుల కాష్టాల్లో దొర్లి దొర్లి
చెరిగిపోసుకున్న మహాబిలాల్లో
గాటు మీద గాటును పదును పెట్టుకుంటూ...

అకారణాలు అనేకం
ఏకానేక కనికట్లు తొడుక్కుంటూ
ఏ ఆనవాళ్లూ మిగల్చని
దిష్టితీతల పొద్దుపొడుపుల్లోకి విసిరేస్తుంటే...

ఒక్కోసారి అన్నీ నలుగుపెట్టుకున్న తిరస్కారాలుగానే
ఒక్కోసారి అన్నీ మొహమాటమెరుగని ఛీత్కారాలుగానే

తీరి కూర్చుని
గుబురులు గుబురులుగా పీటముడుల్ని వేసుకుని
ఆపై ముక్కలు ముక్కలుగా నరుక్కుని
ఒకటో నంబరు ప్రమాదసూచికగా
తీర్చిదిద్దుకున్నాక...

ఒక్కోసారి అన్నీ కొంకర్లు తిరిగిన కాలాలుగానే
ఒక్కోసారి అన్నీ కొలుచుకున్న చివరంచులుగానే

★★★

పొడుచుకున్న చూపు మీద
చీటిపొగనను దాటుకుపోదామంటే
రా రమ్మని పిలిచినవాళ్ళే
తలుపులు టక్కున మూసేస్తుంటే...

ఎంతకీ తీరం దాటని తుఫానులా
ఎందుకిలా కల్లోలపడుతూ
కల్లోలపెడుతూ ఎందుకిలా...
చిరుగాలుల్ని చిలికే చెలక మీద
శీతపొద్దుల్ని నాటుకుంటూ

బొమ్మ: ఆక్బర్

పంటకాలువతోనే పరిగలేర్పించేశాక
విదిల్చీ విదుల్చుకోని క్షణాలకొసన
ఎత్తిపోసుకున్న ఎండుటాకుల జాతరలో
మోతెక్కిపోతున్న దిశమొలల ఊరేగింపులో
గుక్కపెడుతూ ఎందుకిలా...

జీవించడమనే నిరంతర వ్యాపకం నుంచి
ఎప్పుడో దూరం జరిగిపోయి
ఇప్పుడిక చిరిగిపోయిన పాతపుస్తకమైపోయాక –
మనసు చాచుకుని ప్రవహించాల్సింది పోయి
మరణించిన నేలగా మిగిలిపోయాక
నిర్విరామ ముడుల్లో ఇమడలేక
అలాగని విప్పదీసుకోలేక –
ఎందుకిలా... అలజడి అలజడిగా
కవిత్వపు పంక్తి మీద మేటేసిన జడత్వానికి
ఆకారం దిద్దినట్లుగా ఎందుకిలా...

మంచుదారిలో నిశ్చయమైన పయనానికి
అటూ ఇటుగా అంతా సిద్ధమైపోయాక కూడా
గడపకావల పడాల్సిన అడుగు
అక్కడే ఎందుకు పాడిగింపయ్యిందో కానీ –
తనకోసం వంగిన ఆకాశాన్ని
రోజుకో వెయ్యి అమావాసలతో చీరేసి,
ఇప్పుడేమో పలవరింతలతో
హారతులిస్తూ –
ఎందుకిలా... ఆనవాళ్ళన్నిటికీ
చితులు పేర్చేసుకున్నాక
ఆఖరినామా మీద సంతకానికి తడబడుతూ
ఎందుకిలా...

బహుశా లోలోపలి వెతుకులాటలన్నీ
ఆమె లేని నిన్నల వాకిళ్ళలో
ఓదార్పెరుగని వాక్యాలై సొమ్మసిల్లి
సరిహద్దు దాటి వెళ్ళడానికి
మొరాయిస్తున్నాయో ఏమో కానీ –
అప్రయత్నమూ ప్రయాసపూర్వకమైపోయాక
ఆ నడుమ గీత మీద కాలు ఆనీఆనని తోలుబొమ్మలా
చుట్టూ దడి కట్టేసిన ఎదురుచూపుల మధ్య
విస్తరించుకున్న శిశిరయాగంలో...

ఎందుకిలా... లాలించే పిడికెడు మట్టిపాత్రిళ్ళ కోసం
తన కోసం తన మీద నాటుకునే
ఒక్క కంటి వానమల్లి కోసం ఎందుకిలా... ఎందుకిలా...

– యార్లగడ్డ రాఘవేంద్రరావు

ఆగస్టు 25 నుండి 31 వరకు డా. పి.ఎ. రామన్

మేషం: అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

పరిస్థితులు ప్రోత్సాహకరంగా ఉంటాయి. గృహంలో ప్రశాంతత నెలకొంటుంది. స్థిర, చర మూలక ఆదాయం అందుకుంటారు. పెద్ద మొత్తం ధన సహాయం తగదు. ఆదివారం యత్నాలు పనులు మందకొడిగా సాగుతాయి. వ్యాపారాల్లో గణనీయమైన పురోభివృద్ధి సాధిస్తారు. నూతన వెంచర్లు, వ్యాపార విస్తరణలకు వనరులు సర్దుబాటు చేసుకుంటారు. వేడుకలు, దైవకార్యాల్లో పాల్గొంటారు.

వృషభం: కృత్తిక 2,3,4; రోహిణి, మృగశిర 1,2 పాదాలు

మీ సమర్థతకు గుర్తింపు, ప్రతి ఫలం లభిస్తాయి. చిన్న చిన్న సమస్యలు తలెత్తినా ఇబ్బంది ఉండదు. పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలేర్పడతాయి. సోమ, మంగళవారాల్లో నగదు చెల్లింపులు, వ్యవహార ఒప్పందాల్లో జాగ్రత్త. ఇతరుల విషయాలకు దూరంగా ఉండాలి. ఉద్యోగస్తులకు పనిభారం అధికం. అధికారులకు బాధ్యతల మార్పు, ఆకస్మిక స్థానచలనం.

మిథునం: మృగశిర 3,4; ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పాదాలు

ఆర్థికంగా కొంత పురోగతి సాధిస్తారు. రావలసిన ధనం అందుతుంది. బకాయిలు, ఇతర వాయిదాలు సకాలంలో చెల్లిస్తారు. మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. ఆందోళన కలిగించిన సమస్య తేలికగా పరిష్కారమవుతుంది. బుధ, గురువారాల్లో అవగాహన లేని విషయాల్లో జోక్యం తగదు. వాహన సౌఖ్యం, ప్రశాంతత, ఆరోగ్య సంతృప్తి పొందుతారు.

కర్కాటకం: పునర్వసు 4వ పాదం; పుష్యమి, ఆశ్లేష

మీ కృషికి ప్రోత్సాహం లభిస్తుంది. ఏ విషయాన్నీ పెద్దగా పట్టించుకోవద్దు. సమయానికి అనుగుణంగా సరైన నిర్ణయాలు తీసుకుంటారు. ఆది, సోమవారాల్లో పనులు మొక్కుబడిగా పూర్తి చేస్తారు. ఖర్చులు ఆదాయానికి తగ్గట్టుగా ఉంటాయి. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటారు. మీ సిఫార్సుతో ఒకరికి ఉద్యోగావకాశం లభిస్తుంది. వృత్తివ్యాపారాలు ప్రోత్సాహకరం.

సింహం: మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

ఉమ్మడి వ్యవహారాలు, లావాదేవీలు సమర్థంగా నిర్వహిస్తారు. మీ యత్నాలకు పరిస్థితులు అనుకూలం. నూతన వ్యాపారాలు, పెట్టుబడులకు అనుకూలం. వ్యయంలో మితం పాటించండి. మంగళ, బుధ వారాల్లో ప్రత్యర్థుల విషయంలో జాగ్రత్త. వాయిదాపడిన పనులు పూర్తి చేస్తారు. వృత్తి, ఉద్యోగ బాధ్యతల్లో ఏమరుపాటు, నిర్లక్ష్యం ఇబ్బందులకు దారితీస్తాయి. దైవకార్యాల్లో పాల్గొంటారు.

కన్య: ఉత్తర 2,3,4; హస్త, చిత్త 1, 2 పాదాలు

ఉమ్మడి వ్యవహారాల్లో, ఆర్థిక లావాదేవీలు సమర్థంగా నిర్వహిస్తారు. మీ యత్నాలకు పరిస్థితులు అనుకూలిస్తాయి. నూతన పెట్టుబడులకు అనుకూలమైన కాలం. మంగళ, బుధ వారాల్లో ప్రత్యర్థుల విషయంలో జాగ్రత్త. వాయిదాపడిన పనులు పూర్తి చేస్తారు. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ప్రయోజనం ఉంటుంది. ధన వ్యయంలో మితం పాటించండి. వాహనం నిదానంగా నడపాలి.

తుల: చిత్త 3,4; స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు

దీర్ఘకాలిక పెట్టుబడులు, నూతన వ్యాపారాల విషయంలో ఒక నిర్ణయానికి వస్తారు. వాణిజ్య ఒప్పందాలు, సంప్రదింపులకు అనుకూలం. మీ అభిప్రాయాలను సున్నితంగా వ్యక్తం చేయండి. ఆది, గురువారాల్లో పనులు మందకొడిగా సాగుతాయి. వ్యవహారాలు స్వయంగా చూసుకోవాలి. ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం తగదు. కుటుంబ విషయాలపై శ్రద్ధ వహించండి.

వృశ్చికం: విశాఖ 4వ పాదం; అనూరాధ, జ్యేష్ఠ

వ్యవహారానుకూలత, కార్యసాధనలో జయం పొందుతారు. ఆదాయ వ్యయాలు ఫర్వాలేదనిపిస్తాయి. ఖర్చులు సామాన్యం. కావలసిన వ్యక్తులను కలుసుకుంటారు. అసాధ్యమనుకున్న పనులు తేలికగా పూర్తి చేస్తారు. మంగళ, శనివారాల్లో స్త్రీలు, అపరిచితులతో జాగ్రత్తగా ఉండాలి. వృత్తి, ఉద్యోగ బాధ్యతల్లో ఏకాగ్రత అవసరం. ఏజెన్సీలు, లీజు, కాంట్రాక్టులకు అనుకూలం.

ధనస్సు: మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

ఆర్థిక స్థితి నిరుత్సాహపరుస్తుంది. వృత్తి, ఉద్యోగాల్లో పురోగతి లేక విసుగు చెందుతారు. రోజులు భారంగా గడుస్తున్నట్లు అనిపిస్తుంది. ఆత్మీయుల కలయికతో మానసికంగా కుదుటపడతారు. వ్యాపారాల్లో కొద్దిపాటి లాభాలు, అనుభవం గడిస్తారు. మీ యత్నాలు గుట్టుగా సాగించండి. గురు, శుక్ర వారాల్లో ఇతరుల విషయాలకు దూరంగా ఉండాలి. వాహనం నడిపేటప్పుడు జాగ్రత్త.

మకరం: ఉత్తరాషాఢ 2,3,4; శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

పొదుపు పథకాలు, నూతన పెట్టుబడులు లాభిస్తాయి. స్థిరాస్తి విక్రయంలో పునరాలోచన అవసరం. దంపతుల మధ్య కొత్త విషయాలు చర్చకు వస్తాయి. సంతానం కోసం భవిష్యత్ ప్రణాళికలు రూపొందిస్తారు. వాణిజ్య ఒప్పందాలు, నగదు చెల్లింపులు, హామీల విషయంలో మెలకువ వహించండి. పొగిడే వ్యక్తులతో జాగ్రత్త. ఉద్యోగస్తులకు ఒత్తిడి, చికాకులు తప్పవు.

కుంభం: ధనిష్ఠ 3,4; శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

సంప్రదింపులు ఒప్పందాలకు అనుకూలమైన కాలం. లౌక్యంగా పనులు చక్కబెట్టుకోవాలి. ఎవరినీ అతిగా విశ్వసించవద్దు. వృత్తి, ఉద్యోగాల్లో ఆశించిన మార్పులు సంభవం. ఆదాయానికి తగ్గ ఖర్చులుంటాయి. మీ పథకాలు కార్యరూపం దాల్చుతాయి. ఆస్తి పంపకాలు, స్థల వివాదాలు ఒక కొలిక్కి వస్తాయి. ఉమ్మడి, సొంత వ్యాపారాలు సమర్థంగా నిర్వహిస్తారు.

మీనం: పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

అప్రయత్నంగా కలిసివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటారు. మీ మాటకు సర్వత్రా మంచి స్పందన లభిస్తుంది. అసాధ్యమనుకున్న పనులు తేలికగా పూర్తి చేస్తారు. రాజీ మార్గంలో సమస్యలు పరిష్కరించుకుంటారు. వ్యాపారాల్లో నష్టాలను అధిగమిస్తారు. నూతన పెట్టుబడులు, పొదుపు పథకాలు లాభిస్తాయి. ప్రత్యర్థుల విషయంలో అప్రమత్తంగా ఉండాలి.

అంకెలతో అదృష్టం

ఐ.బి. సాహు
సెల్ : 95810 94208, 90142 48124

పుట్టిన ప్రతి మనిషికీ పేరుంటుంది. పేరొచ్చిన మహానుభావులూ, తృప్తికరమైన జీవితాన్ని అనుభవించే తెలివైన వారిలో 90 మంది పేరు మార్చుకున్నవారే!

ఇందిరాగాంధీ, శ్రీశ్రీ, రజనీకాంత్, బాపూ, ఇళయరాజా ఇలా ఎందరో... వీరంతా పేరు మార్చుకున్నవారే, పేరు మారినవారే! పేరు మారినంత మాత్రాన, పేరులో అక్షరాలు మారినంత మాత్రాన జీవితం మారిపోవడం... ఇదెలా సాధ్యం?

పేరులో వైబ్రేషన్ ఉంటుంది. అది ఆ పేరులోని అక్షరాల్లో నిక్షిప్తమై ఉంటుంది.

అయితే ఆ వైబ్రేషన్ పాజిటివ్ కావచ్చు, నెగెటివ్ కావచ్చు. తెలియనితనంతో పెట్టుకున్న పేరు నెగెటివ్ అయితే మనిషి ఆ వైబ్రేషన్ సుడిగుండంలో కొట్టుకుపోవాల్సిందే!

అందుకే మనిషికి కానీ, కంపెనీలకు కానీ, నామకరణం చేసేటప్పుడే పాజిటివ్ వైబ్రేషన్ పుష్కలంగా ఉండేలా చూసుకోవాలి.

నామకరణం ఏనాడో జరిగిపోయినా ఫర్వాలేదు, ఇప్పుడు పేరు మార్చి కానీ, అక్షరాలు మార్చి కానీ పాజిటివ్ వైబ్రేషన్‌లోకి తెచ్చుకుంటే జీవితం మరి సెలబ్రేషనే!

పాఠకులు ఈ క్రింది వివరాలను వ్రాసి పంపండి.

1. పేరు.....
2. పుట్టిన తేదీ .....

(తేదీ లేనివారు 1 నుండి 52 వరకూ ఏదో ఒక సంఖ్య వ్రాయండి.)

3. పుట్టిన సమయం .....
(లేకపోయినా ఫర్వాలేదు)
4. పుట్టిన ఊరు .....
(గ్రామమైన పక్షంలో దగ్గరలో ఉన్న పట్టణం)

సి.వి., చెన్నై

పేరును బట్టి వైబ్రేషన్స్ నిర్ధారిస్తారా, జన్మతేదీని ఆధారంగా నిర్ధారిస్తారా? పుట్టినతేదీలోని వైబ్రేషన్స్ మారవని మీరే అంటుంటారు. పేరు ఏ ప్రాతిపదికపై ఫిక్స్ చేయవచ్చు. నా పేరులో వైబ్రేషన్స్ వివరించండి.

మీ ప్రశ్నలోనే క్లారిటీ లేదు. ఫిక్స్ చేయడం ఏమిటండీ, ఇదేమన్నా గేము, స్పోర్టు అంటూ డివైడ్ చేయడానికి ప్రాణం లేని వస్తువులతో ప్రయోగం కాదే. వైబ్రేషన్స్ ఇవేళ క్రొత్తగా గౌరవం అందుకోవలసిన స్థాయిలో లేవు. వైబ్రేషన్ స్థాయి, శక్తి అర్థం చేసుకొనే న్యూమరాలజిస్టులు కరవైన రోజులివి. విస్తృతార్థంలో జీవితమే వైబ్రేషన్స్‌మయం. వైబ్రేషన్స్ స్థిరీకరణే జీవితం. జన్మ తేదీ ఆధారంగా వైబ్రేషన్స్ నిర్ధారించబడవు. వైబ్రేషన్ నిర్ధారించే అంశమే జన్మతేదీ అవుతుంది. ఈ నిర్ధారణ వ్యక్తి చేతిలో ఉండదు. అత్యధిక స్థాయిలో శక్తి చాలనానికి గురయ్యేది ప్రకృతిలో మనిషి మాత్రమే. ఏ శక్తి చాలనమూ ఫిక్స్ కాబడదు.

జన్మతేదీలో వైబ్రేషన్స్‌లో మార్పు ఉండదు. మీ జన్మ తేదీలోని ప్రధాన వైబ్రేషన్స్ 6,5,7,3,9,1. ఇవి దశలవారీగా శక్తి స్థాయి ప్రభావాన్ని ఎక్స్‌ప్లోర్ చేస్తూనే ఉంటాయి. కేవలం జన్మ తేదీలో అన్ని సంఖ్యలూ కలిపి ఒక సంఖ్యగా మార్చుకోవడం మనిషి చేతిలో పనైనా, సంఖ్యల ప్రభావాన్ని అర్థం చేసుకోకపోవడం వల్ల జీవితంలో ఎన్నో అంశాల పరిశీలన పరిగణనలోకి రావడం లేదు. జన్మ తేదీని బట్టి పేరు నిర్ణయించబడడం అనేది సాధారణ స్థాయి నుండి అత్యుత్తమ స్థాయి వరకు విశ్లేషించబడడం, ఆపై పేరులో వెలువడే శక్తి ప్రకంపన స్థాయిని సింక్రొనైజ్ చేయడం వెనుక ఉన్నది సమర్థవంతంగా, సశాస్త్రీయంగా గణించబడ్డ సంఖ్యా శాస్త్రమే.

ఆరవ వైబ్రేషన్‌లో ఉన్న సాధారణ శక్తిని గణించడం సులభమే. ఈ స్థాయిలో మీరు కామర్స్ అభ్యసిస్తారని ఆపై ఆర్ట్ సంబంధిత విద్యను ఆధారంగా వృత్తి కొనసాగిస్తారని జనరల్‌గా చెప్పేయవచ్చు. వాస్తవంగా ఈ డేటాఫ్ బర్త్‌లో ఇది నిజం కూడా కావాలి. కాని పైన వివరించినట్లుగా వైబ్రేషన్స్ ఎవరి చేతిలోనూ కీలుబొమ్మలు కావు. ఇక్కడ ఆరవ వైబ్రేషన్ నాలుగవ స్థాయిలో విద్య స్థిరీకరణ టెక్నికల్ ఎడ్యుకేషన్ విత్ కంప్యూటర్స్. ఇక్కడ మీ ఎడ్యుకేషన్ సరిపోవడం మీకు ఆశ్చర్యం కావచ్చు కాని వైబ్రేషన్స్ శక్తి నిరంతరం గమనించే నాకు మాత్రం కాదు. ఆరవ వైబ్రేషన్ కన్‌స్ట్రక్టివ్ శక్తి స్థాయికి ఈ అంశం చిన్న తార్కాణం మాత్రమే. ఎక్కడ కన్‌స్ట్రక్టివ్ శక్తి ఉందో అక్కడే డిస్ట్రక్టివ్ శక్తి ఉంటుంది. ఇది వివాహ జీవితంపై ప్రభావం చూపిస్తుంది. జనరల్ అభిప్రాయాలు, సూత్రాలు చెప్పలేని విషయం ఇదే.

కన్‌స్ట్రక్టివ్, డిస్ట్రక్టివ్, నెగెటివ్ అంశాల భావనే వైబ్రేషన్ యొక్క విస్తృతి. తెలిసో తెలియకో చేసే ఏ మార్పయినా డిస్ట్రక్షన్‌ను కలిగించినపుడు జన్మ వైబ్రేషన్ నెగెటివ్ స్థాయిలోకి నెట్టబడుతుంది. తిరిగి పాజిటివ్ స్థాయిని సంధించడం ఒక వ్యక్తికి శక్తికి మించిన పని అవుతుంది. ఒకటి ఎంత శక్తివంతమైనదో నాలుగు అంతే శక్తివంతమైనది. అదేవిధంగా 8 అంతే శక్తివంతమైనది. ఇక మీ పర్సనల్ వైబ్రేషన్‌లో కన్‌స్ట్రక్టివ్ శక్తి ఉన్న అంశం రిలయబిలిటీ. ఇదేవిధంగా డిస్ట్రక్టివ్ శక్తి ఉన్న అంశం ప్రతి దానిలో అవసరం ఉన్నా లేకున్నా తలదూర్చడం. తల బొప్పి కట్టించుకోవడం. విపరీతమైన ఆందోళనకు గురికావడం. త్వరగా ఏదీ నమ్మలేని మనస్తత్వం. నెగెటివ్ స్థాయిలో ఉన్న అంశం ఇదే బలపరుస్తుంది. ఫలితం వివాహ జీవితంలో అనిశ్చితి. ఇది ఎంతవరకు దారితీస్తుందో అనేది గణిస్తే రెండవ వివాహం వరకూ ఖాయం. ఈ సమయంలో డిప్రెషన్ అనే భయం వల్ల వృత్తిపై సరైన పట్టు ఉండక ప్రొఫెషనల్ డల్‌నెస్, న్యూట్రలిటీ అనే రెండు అంశాలు బలం పుంజుకోవడం మీ జన్మ వైబ్రేషన్‌లోనే గమనించవచ్చు.

ఈ అంశాలన్నిటికీ పేరుకు సంబంధం ఏమిటనేది మీ ప్రశ్న. కాబట్టి సమాధానమూ గ్రహించండి. చాలా ఎక్కువ శాతంగా వినబడే ప్రశ్న– పేరులో ఏముంది? ఎంతో నిర్లక్ష్యంగా, మరెంతో భావరహితంగా, ఇంకెంతో అర్థరహితంగా వేయబడే ఈ ప్రశ్న నిజానికి చిక్కు ప్రశ్న. పేరులో ఉన్నది అక్షరముల సమూహం మాత్రమే కాదు. అక్షర శక్తి కూడాను. క్షయం లేని శక్తిని ఒక శక్తివంతమైన పేరు ఇస్తుంది. పేరులో శక్తి గణనను ఎవరికి నచ్చినట్లు వారు మార్చుకోవచ్చు. ఈ మార్పు కన్‌స్ట్రక్టివ్‌గా ఉంటేనే వ్యక్తి శక్తిశాలి. భాగ్యశాలి.

మీ పేరులో ఉన్న స్థాయి 1వ వైబ్రేషన్‌ను బలపరచేదిగాను, 2వ వైబ్రేషన్‌ను తటస్థీకరించేదిగాను, 3వ వైబ్రేషన్‌ను వ్యతిరేకించేదిగాను, 4వ వైబ్రేషన్‌ను ఒకటవ వైబ్రేషన్‌ను అనుసరించేదిగాను, 5వ వైబ్రేషన్‌ను శక్తివంతంగాను, 6వ వైబ్రేషన్‌ను మరింత శక్తివంతంగాను, 7వ వైబ్రేషన్‌ను న్యూట్రల్‌గాను, 8వ వైబ్రేషన్, 9 వైబ్రేషన్లతో డిస్ట్రక్టివ్ స్థాయిలోను భ్రమణ వేగాలను వెలువరించేదిగా ఉంది. పేరు ఏది నిర్ధారిస్తుందో ఈవరకే మీకు అర్థమై ఉంటుంది. ఇంత ముఖ్యమైన పేరును ఇంత ముఖ్యమైన అంశాన్ని భగవంతుడు అనండి లేదా శక్తి అనండి ఈ రెండూ అనైనా భావిస్తే ''ఫిక్సేషన్ ఆఫ్ ఎ చార్ట్ త్రూ బై నేమ్'' ప్రాశస్త్యం మీకు అందుబాటులోకి వచ్చినట్లే.

సి.వి. అని వాడకండి. ప్రతి వైబ్రేషన్ డిస్ట్రక్టివ్ లెవల్‌లో ఉండకుండా కాపాడగలిగేది మీ పూర్తి పేరు. పూర్తి పేరులో మార్పు అవసరం లేదు. షార్ట్ ఫార్మ్ ఎక్కువగా వాడుతున్నారు కాబట్టి సి.వి.బిగా వాడుకోండి. పూర్తి పేరును 51 సార్లు ప్రతిరోజు వ్రాయండి. శుభమ్.

మీ ప్రశ్నలు పంపవలసిన చిరునామా : అంకెలతో అదృష్టం, ఆంధ్రజ్యోతి దినపత్రిక, ప్లాట్ నెం. 76, అశ్విని లే-అవుట్, జూబ్లీహిల్స్, హైదరాబాద్ – 500 033.

పిచ్చుకల వాగు సాక్షిగా...

కన్నడ మూలం : డా. ఎల్.సి.సుమిత్ర
అనువాదం : రంగనాథ రామచంద్రరావు

చలికాలం ఆరంభపు రోజులు. మధ్యాహ్నం నెమ్మదిగా సాయంత్రం వైపుకు మరలుతోంది. బయటి అరుగు మీద నిసర్గ మౌనంగా ఆలోచిస్తూ కూర్చున్నాడు. ఊచలు లేని పెద్ద చదరపు గాజుకిటికీ నుంచి బయటి దృశ్యం గోడమీద వేలాడదీసిన పెద్ద ఫోటోలా కనిపిస్తోంది. దూరంగా పొలాలు, వాటికావల అడవి, కాఫీతోట, నీలాకాశం. ఆకాశంలో గిరికీలు కొడుతున్న ఒంటరి గద్ద. తదేక చిత్తంతో చూస్తున్న అతడికి తన తాత గుర్తుకొచ్చాడు.

తాతయ్య గద్దను చూసిన వెంటనే రెండు చేతులు జోడించి ఆకాశంవైపుగా తలెత్తి కళ్లు మూసుకుని నమస్కరించేవాడు. వరండాలోని పెద్ద గడియారం ఠంగ్ మన్న శబ్దానికి తేరుకుని నిసర్గ భార్య నిధి దగ్గరకు వచ్చి 'కింది గేరి' వరకు వెళ్లి ఆ రోజుటి పేపర్ తెస్తానని, ఇంటికి కూరగాయలు లేదా వేరే ఏదైనా సామాన్లు కావాలా అని అడిగాడు.

''ఫ్రెష్ బ్రెడ్ వచ్చిందేమో తీసుకుని రండి'' అందామె.

అడవి మధ్య గుట్టమీద ఒకే ఒక ఇల్లు ఉన్న పల్లె అది. క్షణక్షణపు వార్తలు వివిధ ఛానెళ్లలో ప్రసారమౌతున్నా, ఆ రోజుటి పేపర్‌ను ఆ రోజు సాయంత్రానికైనా చదవాలని నిసర్గ కోరిక. ఇదివరకు 'కింది గేరి' నుంచి మూడు కిలోమీటర్ల మిట్టదారిలో సైకిల్ తొక్కుకుంటూ వచ్చి న్యూస్‌పేపర్ ఇచ్చి వెళ్లే మంజు ఇప్పుడు ఉజిరెలోని ఫ్రీ హాస్టల్‌లో ఉండి పి.యు.సి.చదువుకుంటున్నాడు. అప్పటినుంచి నిసర్గ వీలైనప్పుడు తానే వెళ్లి తెస్తున్నాడు. ప్రతీరోజు సాయంత్రం 'కింది గేరి' అని పిలువబడుతున్న మెయిన్‌రోడ్డు సమీపప్రాంతానికి వెళ్లి, దినపత్రిక తీసుకుని వచ్చేవాడు. అక్కడ పోస్టాఫీసు, ప్రైమరీ స్కూలు, ఒకటి రెండు అంగళ్లూ ఉండడంతో, ఆ అడవిమధ్యన అదే పేటగా మారింది. నిసర్గ వెళ్లే సమయానికి అంగడికి వచ్చిన వాళ్లంతా చదివి అదప్పటికే పాతబడి వుండేది. పత్రికకు డబ్బులిచ్చేవాడు తనే అయినా దాన్ని అనేకమంది చదవటం వల్ల అతను దాన్ని సమాజసేవ అని సరదాగా అనేవాడు.

అతను చేతిలో పేపర్ పట్టుకుని అంగడి మెట్లు దిగి వస్తుండగా మెయిన్‌రోడ్డు దగ్గర ఎవరో ఒక అపరిచిత స్త్రీ అక్కడ నుంచున్నవారిని ఏదో విషయమై వాకబు చేస్తుండగా కనిపించింది. అక్కడున్న వారెవరో ''పటేల్ గారు వచ్చారు. ఆయన్నే అడగండి'' అన్నారు. ప్యాంట్ వేసుకున్న ఆమె నిసర్గ దగ్గరకొచ్చి తనను తాను పరిచయం చేసుకుంది. ''నా పేరు అవని. బెంగళూరు నుంచి వస్తున్నాను. పశ్చిమ కనుమల ఈ భాగంలో

ప్రతీరోజు సాయంత్రం 'కింది గేరి' అని పిలువబడుతున్న మెయిన్‌రోడ్డు సమీపప్రాంతానికి వెళ్లి, దినపత్రిక తీసుకుని వచ్చేవాడు. అక్కడ పోస్టాఫీసు, ప్రైమరీ స్కూలు, ఒకటి రెండు అంగళ్లూ ఉండడంతో, ఆ అడవి మధ్యన అదే పేటగా మారింది. నిసర్గ వెళ్లే సమయానికి అంగడికి వచ్చిన వాళ్లంతా చదివి అదప్పటికే పాతబడి వుండేది. పత్రికకు డబ్బులిచ్చేవాడు తనే అయినా దాన్ని అనేకమంది చదవటం వల్ల అతను దాన్ని సమాజసేవ అని సరదాగా అనేవాడు.

సహజంగా పెరిగే సుగంధ పుష్పాల గురించి పరిశోధన చేస్తున్నాను''అంటుండగా నిసర్గకు ఆమెను ఎక్కడో చూసినట్లనిపించింది.

''నా పేరు నిసర్గ పటేల్. ఇక్కడికి మూడు కి.మీ. దూరంలో నా తోట ఉంది– పిచ్చుకవాగు ఎస్టేట్ అని. నా వల్ల ఏదైనా సహాయం కావాలా?''

''ఓ నిసర్గ! నేనెవరో గుర్తుకు రాలేదా? గంగోత్రిలో మనం ఒకే బ్యాచ్‌లో ఉండేవాళ్లం. పదిహేను, పదహారేళ్లలో ఎంత మార్పు. నాకు వెంటనే గుర్తుకు రాలేదు''.

''నాకు ఎక్కడో చూసినట్టు అనిపించినా వెంటనే గుర్తుకు రాలేదు. ఇప్పుడు ఎక్కడ బస చేశారు?''

''ప్యాంటర్స్ కోర్ట్‌లో. బెంగళూరు నుంచి బస్సులో వచ్చి ఇక్కడ టాక్సీ అద్దెకు తీసుకున్నాను. ఉదయం నుంచి బాగా తిరిగి వివరాలు సేకరించాను. ఇక్కడ దగ్గర్లో రెండు రోజులు ఉండటానికి వసతి దొరుకుతుందా? మళ్లీ చికమగళూరుకు వెళ్లి రావటం సమయం రీత్యా తెలివైన పని కాదు''.

''ఇక్కడ దగ్గర్లో మంచి హోటళ్లు లేవు. మీకు ఇబ్బంది అనిపించకపోతే మా ఇంట్లోనే దిగవచ్చు. ఇంట్లో నేనూ, నా భార్య ఇద్దరమే ఉంటాం''.

''ఓ.కే''

డ్రైవర్ టాక్సీ నుంచి ఆమె బ్యాగును తీసుకొచ్చి తన కారులో పెట్టాడు. హాటల్‌వారికి రేపొస్తున్నట్టు తెలపమని ఆమె చెప్పింది. దారి కొండ లోయల వాడకపు దారిలో మలుపు తిరిగి పైపైకి సాగింది. పక్క కొండ నుంచి ప్రవహిస్తూ వచ్చిన నీళ్లు ఒక జలపాతాన్ని సృష్టించి లోయలోకి జారి మాయమయ్యాయి. కొంత దూరంలో 'పిచ్చుకల వాగు ఎస్టేట్' అని చెక్కిన రాతిఫలకం వొకటి కనిపించింది.

ఇంటి ముంగిట్లో కారు నిలిపి బ్యాగును పట్టుకుని నిసర్గ 'రండి' అంటూ ముందుకు కదిలాడు. ఆమె తలెత్తి ఇంటిని చూసింది. సాయంత్రపు వెలుతురులో పాత పెంకుల మిద్దె ఇల్లు అడవి నేపథ్యంలో తైలవర్ణ చిత్రంలా కనిపిస్తోంది. ఒక వైపు కొంత భాగం కొత్తగా చేర్చినట్టు కనిపిస్తోంది. ఇంటి గుమ్మంలోనే నిసర్గ భార్య నిధి వీళ్లను ఆహ్వానించటానికన్నట్టు నిలబడి ఉంది. ఆమెను ఉద్దేశించి నిసర్గ ''ఈమె అడవి పువ్వుల గురించి పరిశోధన చేస్తున్నారు. మన ఇంట్లో రెండు రోజులు ఉంటారు'' అన్నాడు. చిరునవ్వుతో 'రండి'అంటూ ఆమె నిసర్గ చేతిలోని బ్యాగు అందుకుని పక్కనున్న గదిలో పెట్టింది. కాఫీ తాగుతూ అవని ఇల్లంతా అవలోకించింది. పుస్తకాలు ఆ ఇంటికి ఒక ఔన్నత్యాన్నిచ్చాయి. సితార్ నాదం మృదువుగా వినిపిస్తోంది.

''ఇంట్లో మీరిద్దరేనా?''

''ఒక్కతే కూతురు. మంగళూరు బోర్డింగ్ స్కూల్లో ఉంది. ఇక్కడ దగ్గర్లో మంచి స్కూలు లేదు. వర్షాకాలంలో ఇంకా కష్టం. ఆమెకు ఎనిమిదేళ్లు వచ్చేవరకు మాతోనే ఉండి స్కూలుకు వెళ్లేది. ఇప్పుడు నాలుగేళ్ల నుండి బోర్డింగ్‌లో ఉంటోంది''.

కాఫీ గ్లాసుకిందపెట్టగానే 'రండి, పిచ్చుకలవాగు వరకు వెళ్లొద్దాం' అని వాళ్లిద్దరూ చెప్పులు తొడుక్కుని అవనిని బయలుదేరదీసారు.

తలుపును ఊరికే ముందుకు లాగి వచ్చిన నిసర్గను అవని ప్రశ్నార్థకంగా చూసింది. ''కొట్టంలో రాము పాలు పితుకుతున్నాడు. ఇక్కడికి ఇంకెవరూ రారు'' అని ఇంటి వెనుకభాగంలో కొంచెం దూరంలో ఉన్న చిన్న ఇంటిని చూపిస్తూ, ''రాము కొట్టం అది. ఇక్కడికి ఇక మైలు పరిధిలో వేరే ఏ ఇల్లు లేదు'' అన్నాడు.

''మీకు భయం లేదా?''

''భయమెందుకు? ఇక్కడే పుట్టి పెరిగిన మాకు ఈ పరిసరాల్లో ఒక్కొక్క అంగుళమూ పరిచయమే. బయటి వారెవరూ ఇక్కడికి రారు. మెయిన్‌రోడ్డు నుంచి మనం వచ్చేటప్పుడు పదిహేను, ఇరవై ఇళ్లు కనిపించాయి కదా! అక్కడి నుంచి తోటపనికి మనుషులు వస్తారు.'' బెంగళూరులో ఈ విధమైన మౌనాన్ని, నిశ్శబ్దాన్ని ఊహించుకోవడం కష్టం'' పక్షుల కలకలారావాలు తప్ప ఎలాంటి సద్దులేని ఆ వాతావరణానికి ముగ్ధురాలవుతూ అంది అవని.

''మాకు ఇలాంటి పరిసరాల్లో ఉండడం అలవాటై బెంగళూరుకు వస్తే మళ్లీ ఇంటికి ఎప్పుడెప్పుడు వచ్చి పడతామా అనిపిస్తుంది''.

పొలంగట్టు మీద ఒకరి వెనుక ఒకరు వరుసగా నడిచి వాగు ఒడ్డుకు వచ్చారు. నిధి రాతిచప్టామీద కూర్చుని నీళ్లలో కాలు దిగవిడిచింది.

''చూడండి మీరు అరోమా పువ్వుల గురించి విచారించారు కదా. ఇక్కడ వాగు ఒడ్డున చూడండి. ఈ చలికాలంలో మొగలి మొక్కకు పువ్వులు పూస్తాయి. అయితే ఇది బయలు ప్రదేశంలో ఉండటంవల్ల పశ్చిమ కనుమల విశేషం కిందికి రాదు. నదికి అవతల పొదలు మొదలయ్యే చోట చెంగలువ మొక్క ఉంది. చలికాలం పోయేటప్పుడు పువ్వులు పూస్తాయి''

''ఆ! అది 'వాడని చెంగలువ' అది తెలుసు'' నీటి పక్కన నేరేడురంగు కాయ, లేత గులాబీ నీలి మిశ్రితపు పువ్వులను చూపించి ''దీన్ని మీరేమంటారు?'' అని అడిగి పుస్తకంలో వివరాలు రాసుకుని, ఫోటో క్లిక్‌మని పించింది. తెల్లటి రంగు పువ్వులున్న ఒక పొడవాటి మొక్కను చూపిస్తూ నిధి అంది, ''ఇది అడవి జీలకర్ర. గొప్ప ఔషధంగా ఉపయోగపడుతుంది. బాలింతరాలికి ఇచ్చే కషాయానికి దీన్ని ఉపయోగిస్తాం''.

అవని తేటగా ప్రవహిస్తున్న నీటి పక్కన నుంచుని '' ఈ వాగుకు పిచ్చుకల వాగు అనే పేరు ఎలా వచ్చింది?'' అని అడిగింది.

''ఈ వాగు ఎప్పుడూ ఎండిపోదు. ఎలాంటి మండు వేసవిలోనూ ఇక్కడ పక్షులు తాగగలిగేటంతటి నీళ్లయినా ఉంటాయని దీనికి 'పిచ్చుకలవాగు' అనే పేరు వచ్చిందని తాతయ్య చెప్పేవారు. పైనున్న అడవి ఈ పదిహేనేళలో మరింత దటంగా మారింది. వాగులో

బొమ్మలు : అక్బర్

''చూడండి మీరు అరోమా పువ్వుల గురించి విచారించారు కదా. ఇక్కడ వాగు ఒడ్డున చూడండి. ఈ చలికాలంలో మొగలి మొక్కకు పువ్వులు పూస్తాయి. అయితే ఇది బయలు ప్రదేశంలో ఉండటంవల్ల పశ్చిమ కనుమల విశేషం కిందికి రాదు. నదికి అవతల పొదలు మొదలయ్యే చోట చెంగలువ మొక్క ఉంది. చలికాలం పోయేటప్పుడు పువ్వులు పూస్తాయి''

నీళ్లు పెరిగాయి. నేను నా చిన్నతనంలో అమ్మతో కలిసి ఇంటికి వెళ్లేటప్పుడు ఈ వాగు మీద వంతెన లేదు. నీళ్లలో దిగి దాటేవాళ్లం. అప్పుడు అమ్మ దిష్టి తీసి ఆకు వక్కలను నీళ్లలో తేలేలా వొదిలేది. మాకందరికీ ఎన్నో జ్ఞాపకాలు దీనితో ముడిపడి ఉన్నాయి. మా ఇంటికి రావటానికి ఇదొక్కటే దారి''.

ఎడమభాగంలో పోకచెట్లు, పొలాలకావల అడవి, కాఫీ తోట.

అవని చుట్టూ చూస్తూ, ''ఈ విధమైన పరిసరాలలో పుట్టి పెరగటం వల్ల మీరు అంతర్ముఖులయ్యారని అనిపిస్తుంది''.

''అవును, మాలో మేము తొంగి చూసుకోవడం ఇక్కడే సాధ్యం''.

''మీరు స్వర్గసీమలో ఉన్నారు. అదృష్టవంతులు'' అని మళ్లీ ''అన్నట్టు మీపేరుకు పటేల్ ఎలా చేరింది?'' అని అడిగింది.

''అదా, మా తాతయ్య ఊరి పటేల్‌గా ఉండేవారట. తమాషాకు నన్ను పిల్ల పటేల్ అనేవారు. నేను బడిలో చేరిన మొదటిరోజున పేరు అడిగినపుడు నిసర్గ పటేల్ అని చెప్పటంతో అదే స్థిరపడింది''

మెల్లగా చీకటి కమ్ముకుంది. చలికాలంలో ఆరు గంటలయేసరికి మన అడుగులు మనకు కనిపించవు అని అంటూ ఇంటికి తిరిగొచ్చారు. వెన్నెల రోజులు కావడం వల్ల తేనెపక్షి ఒకటి దీర్ఘంగా గొంతెత్తి కూస్తోంది. అడవి నుంచి ఏవేవో పురుగులు విచిత్రంగా అరుస్తున్నాయి. దూరంగా ఏదో వాహనపు సద్దు క్షీణంగా వినిపిస్తోంది. వరండాలో అరుగుమీద ఇద్దరు చిన్న పిల్లలు కూర్చుని ఏదో రాసుకుంటున్నారు. నిధి వాళ్లను ఉద్దేశించి ''ఈవాళ పాఠం లేదర్రా. బంధువులు వచ్చారు'' అనగానే వాళ్లు అవని వైపు చూస్తూ వెళ్లిపోయారు.

కాళ్లు చేతులు కడుక్కుని కూర్చున్నాక నిసర్గ, ''రేపు 'కుదురెముఖ'కు వెళ్దాం. అక్కడ దారికిరుపక్కలా అడవి లోపల మీకు కావలసినన్ని అడవి పువ్వులు దొరుకుతాయి'' అన్నాడు.

''మీకు ఈ తోటపనులు చేయించటానికి మనుషులు కావాలి కదా''అవని అడిగింది.

''అవును, అందరికీ అదే పెద్ద సమస్యగా మారింది. తోటపని చేయడానికి మనుషులు ఉన్నారు కాని వాళ్లలో కలిగిన జ్ఞానం వల్ల మునుపటిలా మరొకరితోటలో కష్టపడి పని చేయడానికి వాళ్లు ఇష్టంగా లేరు. ఉదయం ఆలస్యంగా పనికివచ్చి మధ్యాహ్నం తొందరగా వెళ్లిపోతారు. వారంలో మూడురోజులు పనిచేస్తే మూడు రోజులు సెలవు తీసుకుంటారు. వాళ్ల కోరికలు వారికుంటాయి కదా! అది తప్పు అని చెప్పలేం. మనం ముందుకు పోయినట్టే వాళ్ల జీవితాలూ మారాలి కదా! నేను నాకు చేతనయినంతలో సహాయం చేస్తాను''అని మరేదో గుర్తుచేసుకున్నవాడిలా ''అలాగని ఒక ఆక్టివిస్ట్‌గా పనిచేయడం నాకు సాధ్యం కాదు''అని అక్కడితో మాటలు ఆపాడు.

ఎం.ఎస్సీలో వాళ్లతో పాటు చదివిన కొందరి గురించి మాట్లాడినా అవని తన గురించి ఏమీ చెప్పుకోలేదు. నిసర్గ కూడా తనంతట తాను తెలుసుకోవాలనే కుతూహలం చూపలేదు.

నిధి ముగ్గురికీ జింజర్ వైన్ గ్లాసులో పోసి తెచ్చింది. 'కాల్ ఆఫ్ ది వ్యాలి' సంగీతం వింటూ జింజర్ వైన్ తాగుతూ నిసర్గ మాటలు వింటున్నపుడు అవని తాను వచ్చిన పని మరవలేదు కదా అని తనను తాను ప్రశ్నించుకుంది.

(మిగతా 12వ పేజీలో)

6.2 కిలోల బిడ్డ

నలభై ఏళ్ల మాక్సిమ్ మరిన్ పురిటి నొప్పులతో స్పెయిన్‌లోని ఓ ఆసుపత్రిలో చేరింది. ఆమెను పరీక్షించిన డాక్టర్లు బరువైన బిడ్డ పుట్టే అవకాశాలున్నాయని భావించి సిజేరియన్‌కు ఏర్పాట్లు చేసుకున్నారు. అయితే అందర్నీ ఆశ్చర్య పరుస్తూ నార్మల్ డెలివరీలోనే మరిన్ 6.2 కిలోల బరువున్న బిడ్డకు జన్మనిచ్చింది. ''బరువైన బిడ్డ పుడుతుందని అనుకున్నా కానీ మరీ ఇంత బరువుతో పుడుతుందని అస్సలు ఊహించలేదు'' అని ప్రసవానంతరం బిడ్డను ముద్దాడుతూ ఆనందాన్ని వ్యక్తం చేసింది మరిన్. తల్లీబిడ్డలిద్దరూ క్షేమంగా ఉండటంతో డాక్టర్లు ఊపిరి పీల్చుకున్నారు. సాధారణంగా ఇలాంటి కేసుల్లో తల్లికిగానీ, బిడ్డకు గానీ ప్రమాదం ఏర్పడుతుంది. అప్పుడెప్పుడో 1879లో కెనడాకు చెందిన అన్నా అనే ఆమె సిజేరియన్ ద్వారా 10.5 కిలోల బిడ్డను ప్రసవించినట్లుగా గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదయ్యింది. అయితే ఆ బిడ్డ పుట్టిన 11 గంటలకే మరణించింది. 2005లో బ్రెజిల్‌కు చెందిన ఓ మహిళ సిజేరియన్ ద్వారానే 8 కిలోల మగబిడ్డకు జన్మనిచ్చింది. అయితే నార్మల్ డెలివరీ ద్వారా 6.2 కిలోల బరువున్న శిశువును కనడాన్ని తన 40ఏళ్ల కెరీర్‌లో ఇదే ప్రథమమని స్పెయిన్ డాక్టర్ జేవియర్ రియస్ ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. 'గతంలో పుట్టిన ముగ్గురు పిల్లలు కూడా పుట్టినప్పుడు 4.5 కిలోల బరువున్నారు. ఇప్పుడు వారి రికార్డును ఈ బేబీ బ్రేక్ చేసింది' అని చెప్పింది మరిన్.

ఒలింపిక్ 'రిక్షావోడు'

చెన్ గువాన్ మింగ్... చైనాలో సాదాసీదా రిక్షా వోడు. 58 ఏళ్ల ఈ వృద్ధుడికి ఒలింపిక్ గేమ్స్ అంటే ఎనలేని ప్రేమ. 2012 ఒలింపిక్స్ కోసం తన వంతు ప్రచారం చేయాలని తన రిక్షాకు 'ప్రమోట్ ది ఒలింపిక్ స్పిరిట్' అనే బ్యానర్ కట్టుకుని చైనా నుంచి గేమ్స్ జరిగే లండన్ దాకా ప్రయాణించాడు. 2016లో జరగబోయే ఒలింపిక్స్ కోసం ఇప్పుడు రెండోసారి సన్నద్ధమయ్యాడు. ఈసారి ఒలింపిక్స్ రియో డి జనీరోలో జరగనున్నాయి. గత ఒలింపిక్స్ కేంద్రమైన లండన్ నుంచి దక్షిణ అమెరికాలోని ఆ నగరానికి తన రిక్షాయాత్రను ప్రారంభించాలనుకుంటున్నాడు. చైనా నుంచి లండన్‌కు వెళ్లేందుకు చెన్ అభిమానులు ఆయనకు ఫ్లయిట్ టికెట్ ఇచ్చారు. అక్కడి నుంచి ఎలాగైనా రిక్షాలో రియో చేరుకోవాలనేది (రిక్షాలో అక్కడికి వెళ్లొచ్చో లేదో ఆయనకు తెలియదు) చెన్ ఆలోచన. గత ఒలింపిక్స్ కోసం చైనా నుంచి లండన్ వెళ్లినప్పుడు చెన్‌కు కొన్ని అనుభవాలు ఎదురయ్యాయి. కార్లు రయ్‌న దూసుకెళ్లే మార్గంలో చెన్ తాపీగా రిక్షా తొక్కుకుంటూ వెళ్తుంటే లండన్ పోలీసులు ఆయనను అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్నాక అలా వెళ్లడం నేరం అని మందలించి వదిలేశారు. ఈసారి రియోకు చేరుకోవడానికి చెన్‌కు ఇంకా మూడేళ్ల సమయం ఉంది. ఈ మూడేళ్లలో ఆయన కొన్ని వేల మైళ్లు ప్రయాణించాలి! ఎంతయినా ముసలోడు గట్టోడిలాగే కనిపిస్తున్నాడు.

బెలూన్ ఫెస్టివల్

ఆగస్టు నెల వచ్చిందంటే యూరోప్‌లోని ఆస్టన్ కోర్డ్ ప్రాంతం పర్యాటకులతో కళకళలాడుతుంది. గత 35 ఏళ్లుగా ఇక్కడ క్రమం తప్పకుండా బెలూన్ ఫీస్టా జరుగుతోంది. ఈ వేడుకను చూసేందుకు ప్రపంచం నలుమూలల నుంచి పర్యాటకులు ఆస్టన్ కోర్డ్ చేరుకుంటారు. ప్రతీ యేడాది ఆగస్టు 8 నుంచి 11 దాకా నాలుగు రోజుల పాటు సాగే ఈ ఉత్సవంలో సుమారు 150 దాకా బెలూన్ రైడర్లు పాల్గొంటారు. స్థానికులు, పర్యాటకులు ఉదయం 6 గంటలకే వచ్చి, ఎగిరేందుకు సిద్ధమవుతున్న బెలూన్ రైడర్లకు సాయం చేస్తూ బిజీ బిజీగా గడుపుతారు. టిఫిన్, లంచ్, డ్రింక్స్ అన్నీ ఇక్కడే. రంగు రంగుల భారీ బెలూన్లు ఒక్కొక్కటిగా ఆకాశంలోకి ఎగురుతుంటే ఈ ప్రాంతమంతా ఈలలు, చప్పట్లతో దద్దరిల్లుతుంది. మ్యూజికల్ బాండ్స్ కూడా ఆటపాటలతో హోరెత్తిస్తాయి. ఈ ఫెస్టివల్‌లో ప్రతీ యేడాది కొత్త కొత్త ఆకారాల్లో బెలూన్లు దర్శనమిస్తుంటాయి. ఈ యేడాది హృదయం ఆకారంలో వచ్చిన బెలూన్లు అందర్నీ విశేషంగా ఆకట్టుకున్నాయి. సాయం సంధ్య వేళ... మైదానంలో క్యాంప్ ఫైర్ వేసుకుని, కిందికి దిగుతున్న బెలూన్లను చూడటం గొప్ప అనుభవమంటారు ఈ వేడుకకు హాజరయ్యే పర్యాటకులు.

పులి బెంగ... తీరిందిలా!

థాయ్‌లాండ్‌లోని టైగర్ జూలో ఒక పులి మూడు పిల్లలకు జన్మనిచ్చింది. కానీ దురదృష్టవశాత్తు ఆ మూడు పులి పిల్లలు కూడా పుట్టగానే మరణించాయి. కళ్లముందు పిల్లలు కనిపించకపోవడంతో ఆ పులి బెంగ పెట్టుకుంది. ఎప్పుడు చూసినా జూలో దానికి కేటాయించిన గదిలో విచారంగా కనిపించేది. దీంతో జైలు అధికారులకు ఏం చేయాలో తోచలేదు. ఎప్పుడూ చలాకీగా ఉండే ఆ పులి ఒక్కసారిగా డీలా పడిపోవడమేగాక రోజురోజుకు దాని ఆరోగ్యం కూడా క్షీణిస్తోందని గ్రహించారు. ఆ సమయంలో ఓ క్యూరేటర్ ఇచ్చిన సలహా ప్రకారం తెల్లటి పంది పిల్లలను తీసుకొచ్చి, వాటికి పులి చారలు కలిగిన దుస్తులు వేశారు. అవి చూడటానికి అచ్చు పులి పిల్లల్లాగే కనిపించాయి. వాటిని చూసిన పులి ఏమనుకుందోగానీ మొత్తానికి దగ్గరకు తీసుకుంది. పంది పిల్లలు ఎంచక్కా పులి పాలు తాగుతూ ఎంజాయ్ చేశాయి. ఆశ్చర్యంగా రెండు మూడు రోజుల్లోనే పులి కోలుకుంది. దీంతో జూ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ విచిత్ర 'బంధాన్ని' చూసేందుకు సందర్శకులు ఎగబడుతున్నారని వేరే చెప్పాలా!

మయన్మార్ పొడగరికి సర్జరీ

విన్ జా వూ... మన గట్టయ్యలాంటివాడే. మయన్మార్‌వాసులు 'బిగ్ జా' అని ముద్దుగా పిలుచుకునే విన్ దేశంలోనే పొడగరి. ఏడు అడుగుల ఎనిమిది అంగుళాల పొడవుండే విన్ పిట్యుటరీ గ్లాండ్ ట్యూమర్‌తో బాధపడుతున్నాడు. దాని కారణంగానే ఆయన తాటిచెట్టులా పెరుగుతున్నాడు. ఈ పెరుగుదలను ఆపేందుకు ఎట్టకేలకు అక్కడి ప్రైవేట్ సంస్థలు కొన్ని ముందుకొచ్చాయి. విన్ జా వూను మయన్మార్ నుంచి సింగపూర్‌కు తీసుకెళ్లి సర్జరీ చేయించేందుకు ఆయా సంస్థలు ఫ్లయిట్ టికెట్ కూడా బుక్ చేశాయి. '' నేను చిన్నప్పుడు బొమ్మ విమానాన్ని మాత్రమే చూశాను. అలాంటిది ఇప్పుడు విమానంలో వెళ్లడమంటే కాస్త భయంగా ఉంది. కానీ నా ఆరోగ్యానికి సంబంధించినది కాబట్టి వెళ్లక తప్పడం లేదు'' అని విమానం ఎక్కేముందు విన్ అన్నారు. సెంట్రల్ మయన్మార్‌లోని మాగ్‌వే ప్రాంతానికి చెందిన విన్ జా వూ తన పాదాల సైజు చెప్పులు దొరకక ఉత్తి కాళ్లతోనే తిరిగేవాడు. పొడవాటి లుంగీని చుట్టుకుని తమ ముందే రోజూ తిరిగే విన్‌ను తాము ఇన్నాళ్లూ ప్రత్యేకంగా చూడలేదని, అయితే సర్జరీ కోసం విమానంలో స్విట్జర్లాండ్‌కు వెళ్తుండటంతో ఈ ప్రాంత వాసుల్లో అతను ఓవర్‌నైట్ సెలబ్రిటీగా మారాడని స్థానికులు చెప్పారు. 'సర్జరీ తర్వాత పొడవు పెరగడం ఆగిపోతుందేమోగానీ... ప్రస్తుతమున్న ఎత్తునైతే తగ్గించలేరు కదా. మిగతా జీవితాన్ని ఎలాగోలా గడిపేస్తా'' అంటూ సర్జరీకి సిద్ధమయ్యాడు విన్.

పిల్లలూ! కృష్ణాష్టమి పండుగ గురించి మీకు ఎంత తెలుసు? ఇందులోని ఖాళీలన్నిటినీ పూరించగలిగితే మీకు కృష్ణుడి బాల్యం గురించి అంతా తెలిసినట్లే.

నల్లవాడే... అల్లరి పిల్లవాడే!

ప్రత్యేకం

కృష్ణాష్టమి అంటే .... పుట్టిన రోజు. ఇది .... మాసం ... పక్షంలో వస్తుంది. కన్నయ్యను కన్న తల్లిదండ్రులు ..... వసుదేవులు. చిన్నప్పుడు కృష్ణుడు .... వాడే. అయితే అతడు చేసే పనుల్లో తమ వారిని .... నుంచి కాపాడే పనులే అధికంగా ఉండేవి. కృష్ణుడు చిన్నప్పుడు .... దొంగ. తనను చంపడానికి వచ్చిన .... అంతం చేసినవాడు. కృష్ణుడిని .... అందంగా అలంకరించేది. ఒకసారి మన్ను తిన్నాడని అన్న ..... చెబితే, ... తెరవమని యశోద అనగా అందులో ..... కనిపించాయి. కృష్ణుణ్ణి యశోద ..... అని పిలిచేది. .... అవతారమైన కృష్ణుడు తమ ఇంటిలోకి రావాలని ఈ రోజున బయటి నుంచి ఇంట్లోకి వచ్చే విధంగా కృష్ణుడి .... ముగ్గులా వేస్తారు. నైవేద్యంగా ...., ... పెడతారు. ..... కృష్ణుడి వలె అలంకరిస్తారు. సాయంత్రం యువకులు .... కొడతారు.

జాతీయ గీతాలు

విశేష

మన దేశ జాతీయగీతం 'జనగణమన' అయితే బ్రిటన్ జాతీయ గీతం 'గాడ్ సేవ్ ద క్వీన్'. ఇలా దేశదేశానికి ఒక్కొక్క జాతీయగీతం ఉంటుంది. జాతీయగీతం అంటే మరేం లేదు దేశభక్తి గేయమే. అది ప్రజలను, దేశ సంస్కృతీ సంప్రదాయాలను స్తుతిస్తుంది. చాలా దేశాల్లో ఈ గీతాన్ని ఫంక్షన్లలో, పండగలలో పాడుతారు. క్రీడోత్సవాల ఆరంభంలోనూ, ముగింపులోనూ పాడుతారు. ఒలింపిక్స్‌లో అయితే ఎవరు విజేతలైతే ఎవరో వారి దేశానికి చెందిన జాతీయగీతాన్ని పాడుతారు. అలా ఒక దేశ గీతాన్ని మరొక దేశంలో పాడడం అంతర్జాతీయంగా మంచి గుర్తింపునిస్తుంది. కొన్ని దేశాల్లో స్కూలు ప్రారంభంలో రోజూ పాడుతారు– ఉదాహరణకు మన దేశంలో. ఈ గీతం పాడాలంటే కొన్ని నియమాలున్నాయి. లేచి నిటారుగానిలబడి పాడాలి, తలకు టోపీలాంటివేవీ ధరించకూడదు.

దక్షిణ ఆఫ్రికాలో 11 జాతీయ భాషలున్నాయి. ఆ దేశపు జాతీయగీతం ఐదు భాషలతో మిళితమై ఉంటుంది. అలాగ వివిధ భాషలు, సంస్కృతులు కలిగిన ప్రజలు ఉన్న దేశాల్లో జాతీయగీతాలు మిశ్రమ భాషలోనే ఉంటాయి. న్యూజిలాండ్ గీతం మావ్‌రి,ఆంగ్లం భాషల మిశ్రమ గీతం. భారతదేశ జాతీయగీతం సంస్కృతం, బెంగాలీ కలిసిన గీతం. స్పెయిన్ జాతీయగీతం 'లా మర్చా రియల్'. అందులో పదాలుండవు, బాణీ మాత్రమే ఉంటుంది. ప్రపంచ జాతీయగీతాల్లోకెల్లా పురాతనమైనది నెదర్లాండ్స్ గీతం విల్హెల్మస్.

క్లౌన్ ఫిష్

మీకు తెలుసా?

క్లౌన్ ఫిష్ అంటే తెల్లటి గీతలు గల నారింజ రంగు చేప. ఈ చేపల్లో 28 రకాలున్నాయి. డిస్నీ మూవీ 'ఫైండింగ్ నెమో'చూసారా? ఆ పేరులోని నెమో కూడా ఇందులో ఒక రకం చేపే. ఇవి రెడ్‌సీ, పశ్చిమ పసిఫిక్ మహాసముద్రం, హిందూ మహాసముద్రంలలో ఉంటాయి. ఈ చేపను క్లౌన్ ఎనిమోల్ ఫిష్ అని కూడా అంటారు. అలా అనడానికి వెనక ఒక కథ ఉంది. ఎనిమోన్ ఒక భయంకరమైన సముద్ర జంతువు. దాని కొండేలు చేపల్ని కాటేసి తినేస్తుంది. అయితే క్లౌన్ ఫిష్ మాత్రం దానితో స్నేహం చేస్తాయి. దాని కొండేల్లోకి దూరిపోయి అక్కడే నివసిస్తాయి. కానీ మిగతా చేపల్లాగా దాని కొండెం దెబ్బకు చావవు ఇవి. ఎనిమోన్ తినకుండా వదిలేసిన చేపల్ని క్లౌన్‌ఫిష్ తినేస్తుంది. ఎనిమోనేను ఇబ్బంది పెట్టే బ్యాక్టీరియాను కూడా తినేసి దానికి చిరాకు తప్పిస్తుంది. అందువల్ల ఎనిమోన్ కూడా వాటిని స్నేహంగా చూసుకుంటుంది.

కనుబొమలు

మరచిపోకండి...

కనుబొమలు ముఖానికి అందాన్ని ఇస్తాయి. తల నుంచి జారే నీటిబొట్లను, చెమట బిందువులను, దుమ్మూధూళిని కళ్లలో పడకుండా కాపాడతాయి. ఇంత రక్షణ ఇచ్చే వాటిని గురించి ఏనాడైనా ఆలోచించారా? అవి పలుచగానూ, మందంగానూ, పొదలాగానూ, పొడవుగాను, పొట్టిగానూ..ఇలా రకరకాలుగా ఉంటాయి. అవే లేకపోతే మన ముఖం ఎలియన్స్(గ్రహాంతర వాసులు)ముఖంలాగా కనిపిస్తుంది. లక్షలాది సంవత్సరాల పరిణామక్రమంలో కూడా కనుబొమలు అలాగే మనిషి శరీరంలో విడదీయరాని భాగంగా ఇమిడిపోయివున్నాయంటే అవి చేసే విధులే అందుకు కారణం. ముఖ్యంగా శరీరభాషలో మనిషి నుంచి మనిషికి సమాచార వినిమయం చేయడంలో వాటి పాత్ర గొప్పది. ఒకానొక దశలో మనుషులు చెట్లకు దూరంగా నేలమీదే నిద్రపోయేవారు. అలా నిద్రపోతున్నా కనుబొమల కారణంగా కళ్లు తెరుచుకున్నట్లే కనిపించేవట జంతువులకు. దానితో వారు మేల్కొనేవున్నారని అనుకుని జంతువులు దూరం నుంచే చూసి వెళ్లిపోయేవట. ఇదంతా కనుబొమల వల్లే జరిగిందని చరిత్ర పరిశోధకులు చెబుతారు.

పద విన్యాసం

ఈ క్రింది ఆధారాలతో 'ర'తో ముగిసే పదాలను వ్రాయండి.

1. కుబుసం ☐ ర
2. సగం ☐ ర
3. గోడు ☐ ర
4. కోక ☐ ర
5. నక్షత్రం ☐ ర
6. వెల ☐ ర
7. పలుగు తోడిది ☐ ర
8. ఒక కూరగాయ ☐ ర
9. పొగరు ☐ ర
10. గీత ☐ ర

నిర్వహణ : చేబియ్యం రామారావు

చెప్పండి చూద్దాం

1. కృష్ణుడి మేనమామ ఎవరు?
2. తనని విషపు పాలిచ్చి చంపడానికి వచ్చిన రాక్షసిని కృష్ణుడు చంపాడు. ఆమె పేరేమిటి?
3. కృష్ణుణ్ణి పెంచిన తల్లి యశోద. మరి పెంచిన తండ్రి ఎవరు?
4. కృష్ణునికి విద్యాబుద్ధులు నేర్పిన గురువు ఎవరు?
5. కృష్ణుని చిన్ననాటి స్నేహితుడి పేరేమిటి?

రంగులు వేయండి

నా బొమ్మ



ఇ. నవీన్,
9వ తరగతి
జడ్.పి.హెచ్.ఎస్.,
చక్రంపేట,
కడప జిల్లా.

దారి కనుక్కోండి

జవాబులు

కొబ్బరి ఒలుపుట
1. కర్రపుల్ల 2. మోకాలు 3. పంచదార 4. చాంగుపాలు 5. నూతాపుల్లు (కర్రపుల్ల).

ఇవి తెలుసా?
1. కర్రపుల్ల 2. గాంధారి 3. క్రిష్ణ 4. దేవకీ 5. అర్జున 6. అరవింద 7. తాళి 8. హస్తినాపురం 9. పసిత్రం 10. బ్రహ్మపుత్రుడు 11. తీరం 12. తొక్కారుగ్రి 13. కస్తూరియా 14. చిత్రపుష్పా 15. జాజాలు 16. కాస్త, పంపుడాంగ 17. పిల్లారు 18. ఉప్పు

కనుబొమలు
1. మాడ 2. ఉడ 3. మూడ 4. చిడ 5. ఈడ 6. డర 7. మాడ 8. చిడ 9. గిడ 10. మాడ

చాలా విషయాల్లో టెలివిజన్ రంగం ఇప్పుడు సినిమా పరిశ్రమతో 'థీ' కొడుతోంది. ఈ రెండు పరిశ్రమల మధ్య తేడా క్రమంగా చెరిగిపోతోంది. అచ్చంగా సినిమా రంగంలాగే టీవీ పరిశ్రమ కూడా భారీతనాన్ని, కొత్తదనాన్ని సంతరించుకుంటోంది. ప్రేక్షకులకు కావాల్సినంత వినోదాన్ని అందిస్తోంది. అన్నిటికీ మించి 'స్టార్స్'ను తయారుచేస్తోంది. 'సెలబ్రిటీ'లను అందిస్తోంది. సినిమాల్లాగే టీవీ సీరియళ్లు, షోలకు సైతం ఇప్పుడు కళ్లు చెదిరే పోస్టర్లు, పబ్లిసిటీతో పాటు...అర్థశతదినోత్సవాలు, శత దినోత్సవాలు, సక్సెస్‌టూర్‌ల హంగామా 'జబర్‌దస్త్'గా సాగుతోంది. సినిమా వినోదాన్ని మైమరిపిస్తున్న టీవీ పోకడలే ఈ వారం కవర్‌స్టోరీ.

ఇడియట్ బాక్స్ కాదు ...

హోమ్ 'థియేటర్'

తెలుగు టెలివిజన్‌లో ప్రసారమయ్యే ఒక గేమ్ షో ఒక్క ఎపిసోడ్ ఖర్చు 3 నుంచి 5 లక్షల మధ్య ఉంటుంది. 100 ఎపిసోడ్స్ అనుకుంటే దాని బడ్జెట్ 5 కోట్ల వరకు అవుతుంది. ఎపిసోడ్స్ పెరిగితే బడ్జెట్ కూడా పెరుగుతుంది. ఈ ఖర్చు చిన్న సినిమాల బడ్జెట్ కన్నా ఎక్కువే! గ్రాండ్‌గా సెట్స్ వేయడమే కాదు స్టార్ యాంకర్ కోసం సినిమా లెవల్లో 'రెమ్యునరేషన్' ఇచ్చేందుకు సిద్ధపడుతోంది టెలివిజన్ రంగం. 'టీవీయే కదా' అని సింపుల్‌గా తీసిపడేసే పరిస్థితుల్లేవు అని చెప్పడానికి టీవీ షోలు 'బడ్జెట్‌లు,'ప్రమోషన్'లే పెద్ద ఉదాహరణ . ఇటీవలి కాలంలో సినిమా వినోదం కన్నా టీవీ అందిస్తున్న వినోదానికే పెద్దపీట వేస్తున్నారు (ప్రేక్షకులు. అందుకే మూడు భారీ సీరియళ్లు... ఆరు గ్రాండ్ షోలూ వర్ధిల్లుతున్నాయి ఎంటర్‌టైన్‌మెంట్ చానళ్లు.

వినోదమే ప్రధానం

బుల్లితెరను వెండితెరతో పోల్చడమంటే కథాపరంగా కాదు. అవి ఇస్తున్న ఎంటర్‌టైన్‌మెంటును మాత్రమే బేరీజు వేయడం. మొదట్లో టీవీలు 'ఇడియట్ బాక్స్' ఇమేజ్‌ను మూటగట్టుకొని, మరోవైపు సినిమారంగం నిరంతరం కొత్తదనం కోసం ఆరాటపడే తెలుగు ప్రేక్షకులను అలరించడంలో తడబడింది. ఇంటిల్లిపాదినీ కూర్చోబెట్టుగలిగిన ఆట, ఛాలెంజ్, జీన్స్, వావ్, సూపర్‌సింగర్స్, భలే ఛాన్సులే వంటి టీవీ కార్యక్రమాలతో ప్రేక్షకులు బాగా కనెక్ట్ అయ్యారు. ఈ ఆకర్షణ ఎంతవరకు వచ్చిందంటే కొందరు సినిమా దర్శకులు, స్టార్స్ ప్రత్యేక ఇంటర్వ్యూల్లో 'ఈ రోజుల్లో టీవీలను చదివి ఒక ఫ్యామిలీ సినిమాకు రావడమనేది చాలాకష్టమైపోతోంది' అని ఒప్పుకున్నారు. ఎంటర్‌టైన్‌మెంట్ విషయంలో టీవీల ప్రభావం సినిమారంగంపై ఎంత ఉందో మొదట గుర్తించింది సినిమావాళ్లే. గతంలోలాగా సీరియళ్లే కాకుండా, ఏదో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని చూడటం ఇప్పుడు టీవీ క్లకుల దినచర్యలో ఓ భాగమైపోవడం ఎంటర్‌టైన్‌మెంట్ ఛానళ్ల సాధించిన విజయంగా చెప్పవచ్చు. గంట, గంటన్నరసేపు ప్రసారమయ్యే కార్యక్రమాన్ని కూడా ప్రేక్షకులు ఆసక్తిగా చూడగలుగుతున్నారు.

ముడిసరకు 'సినిమా'నే...

ఆయా చానళ్లలో ప్రసారమవుతున్న సీరియళ్లు గానీ, గేమ్‌షోలు, ఇతర కార్యక్రమాలుగానీ సినిమాలనే ఫాలో అవుతున్నాయి. సీరియల్స్‌లో కూడా పాటలు, ఫైట్లు పెట్టడం... సీరియల్ టైటిల్స్‌గా సినిమా పేర్లనే వాడుకోవడం, (గోరంతదీపం, మనసు మమత, మరో చరిత్ర, బృందావనం, పెళ్లినాటి ప్రమాణాలు, భార్యామణి, ముద్దుబిడ్డ, చంద్రముఖి, స్వాతి, మమతల కోవెల, పుట్టింటి పట్టుచీర, అష్టాచెమ్మ, ఖుషీ... వగైరా) నేపథ్య సంగీతం అంతా సినిమాల నుంచే తీసుకోవడం తెలిసిన విషయాలే. పరోక్షంగా సినిమానే వాడుకుంటూ బుల్లితెర విపరీతంగా ప్రమోట్ అయిందని చెప్పాలి. ముఖ్యంగా తెరమరుగైన సీనియర్ సినిమా నటీనటులను చిన్నితెర రెడ్‌కార్పెట్ వేసి ఆహ్వానించింది. చతురులను, మాటకారులను యాంకర్లను చేసింది. న్యాయనిర్ణేతలుగా కూర్చోబెట్టగలిగింది. ఏ కార్యక్రమం చూసినా సినిమా వాళ్లే అతిథులుగానో, వ్యాఖ్యాతలుగానో కనిపిస్తున్నారు. కొత్త అవతారంలో తమ అభిమాన తారలు కనిపించడంతో పైసా ఖర్చు లేకుండా ఇంట్లో కూర్చునే వినోదాన్ని ఆస్వాదిస్తున్నారు ప్రేక్షకులు. వారు నిర్వహిస్తున్న కార్యక్రమాలు చూడటానికి జనాలు టీవీలకు అతుక్కుపోతుంటే ఆశ్చర్యపడడం సినిమారంగం వంతైంది. సినిమాలకు సంబంధించిన ఏ కార్యక్రమానికైనా టీవీలే వేదికలుగా మారడం కూడా ఈ పరిశ్రమకు కలిసొచ్చిన మరో అంశం. మొత్తానికి వెండితెర అయినా బుల్లితెర అయినా వినోదం విషయంలో పెద్దగా తేడా ఉండదనే అభిప్రాయాన్ని కలిగించగలిగాయి ఆయా వినోద చానళ్లు.

తిరుగులేని 'ఇమేజ్'

'స్టార్స్' విషయంలోనూ అది వెండితెరా? చిన్నితెరా? అనే తేడా క్రమక్రమంగా చెరిగిపోతోంది. 'ఈటీవీ'లో ప్రసారమవుతున్న 'జబర్‌దస్త్' కార్యక్రమం జూనియర్ ఆర్టిస్టులను స్టార్లుగా మార్చిన వైనం దీనికొక ఉదాహరణ. సీనియర్లో ఎక్కడో ఓబోట కామెడీ సీన్లలో కాసేపు నవ్వినంత పేళ్లంతా గంటన్నరసేపు స్క్రీన్ మీద కనిపించి వాళ్ల బాలెంటే ఏంటో చూపించారు. దాంతో ఆ కామెడీ షో జబర్‌దస్త్‌గా హిట్టయ్యింది. ఆ విజయం 'స్క్రీన్'లోని కొలతల తేడాను పూర్తిగా మరిపించింది. అంటే వెండితెర, బుల్లితెర అనేది సమన్య కాదనీ, తెర మీద కనిపించడమొక్కటే ప్రధానం అని నటీనటులు గ్రహించేలా చేసింది. జబర్‌దస్త్ యాక్టర్లకు వచ్చిన ఇమేజ్‌ను చూసిన తరువాత వర్ధమాన నటులు కూడా ఫుల్ స్పేస్‌తో టీవీలో ఇమిడిపోవడానికి ఇష్టపడుతున్నారు.

నిజం చెప్పాలంటే ఒకప్పుడు సినిమా యాక్టర్లు టీవీరంగాన్ని చులకనగా చూసిన మాట వందశాతం వాస్తవం. కానీ ఇప్పుడున్న పరిస్థితులే వేరు. సినిమా నటులు ఉత్సాహంగా టీవీరంగం వైపు అడుగులు వేస్తున్నారు. అక్కడ సరికొత్త ఇమేజ్ కోసం తహతహలాడుతున్నారు.

సెకండ్ ఇన్నింగ్స్

సినిమా వాళ్లకు సెకండ్ ఇన్నింగ్స్ ఆఫ్షన్‌ను ఇచ్చింది టెలివిజన్ రంగం. అందుకు ఉదాహరణ 'పోలీ' ఎస్టారే'సినిమాతో హీరోగా మాస్ ఇమేజ్‌ను సంపాదించుకున్న సాయికుమార్ సెకండ్ ఇన్నింగ్స్ మొదలైంది టీవీ రంగంలోనే. 'వావ్' గేమ్‌షోతో ఆయన యాంకర్‌గా కొత్త ఇమేజ్‌ను సంపాదించుకోగలిగాడు. 'ఒకరాజు ఒకరాణి' కార్యక్రమంలో జగపతిబాబు కూడా కొన్నివారాలపాటు టీవీక్లకులను ఎంతగా అలరించాడో తాను కూడా ఆ రంగాన్ని అంతే ఎంజాయ్ చేశాడు. 'అలీ 369'లో రకరకాల వేషాలతో ఇప్పటికీ ఆకట్టుకొంటు ప్రభావం సినిమారంగంపై ఎంత ఉందో మొదట గుర్తించింది సినిమావాళ్లే. గతంలోలాగా సీరియళ్లే కాకుండా, ఏదో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని చూడటం ఇప్పుడు టీవీ క్లకుల దినచర్యలో ఓ భాగమైపోవడం ఎంటర్‌టైన్‌మెంట్ ఛానళ్ల సాధించిన విజయంగా చెప్పవచ్చు. గంట, గంటన్నరసేపు ప్రసారమయ్యే కార్యక్రమాన్ని కూడా ప్రేక్షకులు ఆసక్తిగా చూడగలుగుతున్నారు.

ముడిసరకు 'సినిమా'నే...

ఆయా చానళ్లలో ప్రసారమవుతున్న సీరియళ్లు గానీ, గేమ్‌షోలు, ఇతర కార్యక్రమాలుగానీ సినిమాలనే ఫాలో అవుతున్నాయి. సీరియల్స్‌లో కూడా పాటలు, ఫైట్లు పెట్టడం... సీరియల్ టైటిల్స్‌గా సినిమా పేర్లనే వాడుకోవడం, (గోరంతదీపం, మనసు మమత, మరో చరిత్ర, బృందావనం, పెళ్లినాటి ప్రమాణాలు, భార్యామణి, ముద్దుబిడ్డ, చంద్రముఖి, స్వాతి, మమతల కోవెల, పుట్టింటి పట్టుచీర, అష్టాచెమ్మ, ఖుషీ... వగైరా) నేపథ్య సంగీతం అంతా సినిమాల నుంచే తీసుకోవడం తెలిసిన విషయాలే. పరోక్షంగా సినిమానే వాడుకుంటూ బుల్లితెర విపరీతంగా ప్రమోట్ అయిందని చెప్పాలి. ముఖ్యంగా తెరమరుగైన సీనియర్ సినిమా నటీనటులను చిన్నితెర రెడ్‌కార్పెట్ వేసి ఆహ్వానించింది. చతురులను, మాటకారులను యాంకర్లను చేసింది. న్యాయనిర్ణేతలుగా కూర్చోబెట్టగలిగింది. ఏ కార్యక్రమం చూసినా సినిమా వాళ్లే అతిథులుగానో, వ్యాఖ్యాతలుగానో కనిపిస్తున్నారు. కొత్త అవతారంలో తమ అభిమాన తారలు కనిపించడంతో పైసా ఖర్చు లేకుండా ఇంట్లో కూర్చునే వినోదాన్ని ఆస్వాదిస్తున్నారు ప్రేక్షకులు. వారు నిర్వహిస్తున్న కార్యక్రమాలు చూడటానికి జనాలు టీవీలకు అతుక్కుపోతుంటే ఆశ్చర్యపడడం సినిమారంగం వంతైంది. సినిమాలకు సంబంధించిన ఏ కార్యక్రమానికైనా టీవీలే వేదికలుగా మారడం కూడా ఈ పరిశ్రమకు కలిసొచ్చిన మరో అంశం. మొత్తానికి వెండితెర అయినా బుల్లితెర అయినా వినోదం విషయంలో పెద్దగా తేడా ఉండదనే అభిప్రాయాన్ని కలిగించగలిగాయి ఆయా వినోద చానళ్లు.

తిరుగులేని 'ఇమేజ్'

'స్టార్' విషయంలోనూ అది వెండితెరా? చిన్నితెరా? అనే తేడా క్రమక్రమంగా చెరిగిపోతోంది. 'ఈటీవీ'లో ప్రసారమవుతున్న 'జబర్‌దస్త్' కార్యక్రమం జూనియర్ ఆర్టిస్టులను స్టార్లుగా మార్చిన వైనం దీనికొక ఉదాహరణ. సీనియర్లో ఎక్కడో ఓబోట కామెడీ సీన్లలో కాసేపు నవ్వినంత పేళ్లంతా గంటన్నరసేపు స్క్రీన్ మీద కనిపించి వాళ్ల బాలెంటే ఏంటో చూపించారు. దాంతో ఆ కామెడీ షో జబర్‌దస్త్‌గా హిట్టయ్యింది. ఆ విజయం 'స్క్రీన్'లోని కొలతల తేడాను పూర్తిగా మరిపించింది. అంటే వెండితెర, బుల్లితెర అనేది సమన్య కాదనీ, తెర మీద కనిపించడమొక్కటే ప్రధానం అని నటీనటులు గ్రహించేలా చేసింది. జబర్‌దస్త్ యాక్టర్లకు వచ్చిన ఇమేజ్‌ను చూసిన తరువాత వర్ధమాన నటులు కూడా ఫుల్ స్పేస్‌తో టీవీలో ఇమిడిపోవడానికి ఇష్టపడుతున్నారు.

నిజం చెప్పాలంటే ఒకప్పుడు సినిమా యాక్టర్లు టీవీరంగాన్ని చులకనగా చూసిన మాట వందశాతం వాస్తవం. కానీ ఇప్పుడున్న పరిస్థితులే వేరు. సినిమా నటులు ఉత్సాహంగా టీవీరంగం వైపు అడుగులు వేస్తున్నారు. అక్కడ సరికొత్త ఇమేజ్ కోసం తహతహలాడుతున్నారు.

సెకండ్ ఇన్నింగ్స్

సినిమా వాళ్లకు సెకండ్ ఇన్నింగ్స్ ఆఫ్షన్‌ను ఇచ్చింది టెలివిజన్ రంగం. అందుకు ఉదాహరణ 'పోలీ' ఎస్టారే'సినిమాతో హీరోగా మాస్ ఇమేజ్‌ను సంపాదించుకున్న సాయికుమార్ సెకండ్ ఇన్నింగ్స్ మొదలైంది టీవీ రంగంలోనే. 'వావ్' గేమ్‌షోతో ఆయన యాంకర్‌గా కొత్త ఇమేజ్‌ను సంపాదించుకోగలిగాడు. 'ఒకరాజు ఒకరాణి' కార్యక్రమంలో జగపతిబాబు కూడా కొన్నివారాలపాటు టీవీక్లకులను ఎంతగా అలరించాడో తాను కూడా ఆ రంగాన్ని అంతే ఎంజాయ్ చేశాడు. 'అలీ 369'లో రకరకాల వేషాలతో ఇప్పటికీ ఆకట్టుకొంటు టీవీలో స్టార్లుగా మారిన కమెడియన్లతోనే 'సుడిగాడు', 'కోటా' ఈశ్వర్రావు వంటి కొత్త కార్యక్రమాలకు ఆయా చానళ్లు రూపకల్పన చేయడం మరో విశేషం. '' ప్రస్తుత పరిస్థితుల్లో టీవీకీ, సినిమాకు మధ్య గీత ఏదీ లేదనే చెప్పాలి. ఎందుకంటే ఏ విషయంలోనూ స్క్రాల్‌స్క్రీన్, బిగ్‌స్క్రీన్‌కు తీసిపోవడం లేదు. కంటెంట్ వేరుగా ఉంటుంది తప్ప, ప్రతి విషయంలోనూ భారీతనం చూపిస్తూ సినిమాకు పోటీగానే నిలుస్తోంది. టీవీ రంగం స్టార్స్‌కు 'అదనపు ఆదాయ వనరు' అనే విషయాన్ని గ్రహించారు. కాబట్టే వెండితెరకు బుల్లితెరకు తేడా చెరిగిపోయింది. కమల్ హాసన్ తన విశ్వరూపం సినిమాను డైరక్ట్‌గా టీవీల్లో విడుదల చేయాలనుకున్నారు. ఎందుకంటే ఈ రోజు టీవీలేని ఇల్లు లేదు కాబట్టి. పెట్టిన ఖర్చును రాబట్టుకోవడానికి అది ఒక షూర్ మార్గం కాబట్టి... ఆ ప్రయత్నం తాత్కాలికంగా ఆగిపోయినా రాబోయే కాలంలో సినిమాలు డీటీహెచ్‌లో విడుదలయ్యే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. అందుకే భవిష్యత్‌లో సినిమారంగంపై టీవీ పరిశ్రమే పై చేయి సాధిస్తుందని చెప్పొచ్చు'' అని పలు గేమ్‌షోలకు స్క్రిప్టు రైటర్‌గా పనిచేసిన మామిడి హరికృష్ణ అన్నారు.

టీవీలు సెలబ్రిటీలను తయారుచేస్తున్నాయి. అంతేకాదు ఆ సెలబ్రిటీల ద్వారానే దండిగా ప్రకటనల రూపంలో ఆదాయాన్ని దండుకుంటున్నాయి. ప్రత్యేక కార్యక్రమాల కోసం తెరమీద కనిపించేది తెలిసిన వాళ్లే ఉండాలనే సూత్రం ప్రకారమే టెలివిజన్ రంగం సెలబ్రిటీల వెంటపడుతోంది. సెలబ్రిటీల వల్ల కార్యక్రమాలకు ప్రత్యేక ఆదరణ లభించడంతో యాడ్స్ ప్రచారతంగా సినిమాలకు మించి ఎంటర్‌టైన్ చేస్తున్నాయి టీవీలే ఇప్పుడు ఎక్కువ సమయం కేటాయిస్తున్నారు జనం. అనేక కొత్త తరహా గేమ్‌షోలతో పాటు ప్రత్యేక ప్రసారాలు, రిచ్‌నెస్, క్వాలిటీ వల్లే టీవీకి ఆదరణ పెరుగుతూ వచ్చింది. సెలబ్రిటీస్‌తో ప్రోగ్రామ్స్ చేయడం, సీరియల్స్‌కు, గేమ్‌షోస్‌కు విపరీతమైన పబ్లిసిటీ ఇవ్వడం, అచ్చు సినిమాల మాదిరి పోస్టర్లు, ప్రొమోలు, హోర్డింగ్స్ పెట్టడంతో టీవీ రంగం రేంజ్ పెరుగుతూ వచ్చింది. ఈ హడావిడిని చూసి 'సీరియళ్లకు కూడా సినిమాల్లాగా ప్రచారం చేస్తున్నారేంటి?' అని మొదట్లో నవ్వుకున్నవారు లేకపోలేదు. సినిమా కోసం ఎన్ని రకాల ఫంక్షన్స్ చేస్తారో, ఎన్ని రకాలుగా ప్రమోషన్స్ చేస్తారో అన్ని మార్గాలనూ టీవీలూ అనుసరిస్తున్నాయి. సీరియల్స్‌లోని క్యారెక్టర్ల 'బాలసాల', 'బర్త్‌డే'లు, 'మండగ సంబరాలు' 'ఎపిసోడ్ ఉత్సవాలు' అన్నీ ప్రేక్షకుల మధ్య చేయడం (సీరియల్‌లో భాగంగానే)ఇటీవల కాలంలో బాగా ఎక్కువైంది. ప్రధాన పట్టణాల్లో జరుపుతున్న ఇలాంటి వేడుకలకు టీవీక్లకులు నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది.

కొత్తగా వస్తున్న సీరియల్స్‌కూ సినిమా లెవల్లో ప్రమోషన్ జరుగుతోంది. ఈ మధ్యనే మొదలైన 'బృందావనం' సీరియల్‌ను ఎంతగా ప్రమోట్ చేశారంటే ఆటోలకు, బస్‌లకు పోస్టర్లు అంటించారు. నగరంలోని ప్రధాన కూడళ్ల వద్ద హోర్డింగ్స్ పెట్టారు. అలాగే 'సూపర్‌జోడీ' డాన్స్‌ప్రోగ్రామ్ పోస్టర్లు కూడా ఇప్పుడు నగరంలో అనేక చోట్ల కనిపిస్తున్నాయి. సినిమా పోస్టర్లకు తగ్గని స్థాయిలో టీవీ కార్యక్రమాల ప్రచారం నిర్వహిస్తున్నారు. సీరియల్‌లోని క్యారెక్టర్ల పుట్టినరోజులు లేదా పండగ వేడుకల్ని కూడా ఘనంగా నిర్వహిస్తున్నారు. అందుకు వేదికగా ఆయా పట్టణాలను ఎంచుకుంటున్నారు. గోరంత దీపం' సీరియల్‌లోని ప్రధాన పాత్ర దుర్గమ్మ జన్మదిన వేడుకల్ని వరంగల్‌లో జరిపారు. పెద్ద సెట్‌వేసి, ప్రేక్షకుల మధ్యలో ఆ వేడుక నిర్వహించారు. 'కలవారి కోడళ్లు' సీరియల్‌లోని బారసాల ఎపిసోడ్‌ను ఖమ్మంలో వైభవంగా జరిపారు.

ఇలాంటి ప్రచారాలతో టీవీ తారలకు కూడా 'స్టార్ డమ్' వచ్చేసింది. మొన్నటి వరకు స్టార్స్ అంటే సినిమా వాళ్లే. ఇప్పుడు టీవీస్టార్స్ కూడా పుట్టుకొచ్చారు. వేణు, ధన్‌రాజ్, చంద్ర, వంటి, రఘులాంటివాళ్లు 'టీవీ స్టార్స్' అయిపోయారు. సెలబ్రిటీ హోదాకు చేరుకున్నారు. నుమ, ఉదయభాను, ఝాన్సీలాంటి సీనియర్లను పక్కనపెడితే ఫ్రెండ్ ఫ్రెండ్‌ఫింగ్ ఎక్కువున్న వాళ్లలో 'మొగలిరేకులు' సీరియల్‌లో మున్నాగా నటించిన సాగర్‌కు మంచి క్రేజ్ ఉంది.

ఇక యాంకరింగ్‌తో స్టార్ అయినవాళ్లలో ప్రదీప్‌ను ప్రస్తావించవచ్చు. 'గడుసరి అత్త- సొగసరి కోడలు' కార్యక్రమంలో అతని యాంకరింగ్‌కు ఎంతోమంది ఫ్యాన్స్ అయిపోయారు. అలాగే టీవీరంగంలో కౌశిక్, అభినయకృష్ణ, జయతి, సమీర, అనన్య, వంటివాళ్లంతా స్టార్‌గా వెలుగొందుతున్నారు. 'మీ టాలెంట్‌ను మాతో పంచుకోండి' అంటూ సినిమాల్లో కనిపించే జూనియర్ ఆర్టిస్టులను టీవీ పుడు. సీరియళ్లు, టీవీషోలకు సంబంధించిన పబ్లిసిటీని కూడా భారీ ఎత్తున చేస్తుండటంతో పోస్టర్లు, ప్రొమోలలో నయా స్టార్స్ సినిమా తారలకు ఏమాత్రం తీసిపోకుండా వెలిగిపోతున్నారు. వారికి వస్తున్న క్రేజ్‌ను చూసి సినిమా స్టార్స్ కూడా ముక్కున వేలేసుకుంటున్నారు. వీళ్లతో తాము కూడా ఏదో ఒక గేమ్‌షో ద్వారానో, సీరియల్ ద్వారానో ఇంటిల్లిపాదికి దగ్గరకావాలని కోరుకుంటున్నారు. అందుకే టీవీ ఒకప్పటిలా ఇడియట్ బాక్స్ కాదు.. వీక్షకులకు వినోదాన్ని అందిస్తున్న హోమ్'థియేటర్'!

● మయన్న

ఆయా సీరియళ్లు, కార్యక్రమాల పోస్టర్ డిజైన్స్

టీవీషో ద్వారానే నా పాపులారిటీ పెరిగింది

టీవీలు లేకుండా సినిమాలు లేని పరిస్థితి కనిపిస్తోందిప్పుడు. 'ప్రమోషన్' నుంచి 'పాపులారిటీ' వరకు సినిమాలకు ఎంత క్రేజ్ ఉందో టీవీలకూ అంతే ఉంది. ఫ్యామిలీస్‌ను టీవీల ముందు నుంచి కదిలింపడం సినిమావాళ్లకు ఇప్పుడు చాలా కష్టమైన పనిగా మారింది. అందుకే సినిమాలు థ్రీడీ టెక్నాలజీని తెచ్చుకోవాల్సి వస్తోంది. అయితే థ్రీడీ టెక్నాలజీ ఉన్న టీవీలు కూడా వచ్చాయి. ఇంకెక్కడి తేడా? ఏ పరిశ్రమకైనా ఆరోగ్య కరమైన పోటీ ఉండేటే మంచిది. టీవీలంటే చిన్న చూపు అనే దానికిప్పుడు స్థానం లేదు. ఎందుకంటే వావ్ షో ద్వారా నా పాపులారిటీని మళ్లీ సంపాదించుకోగలిగాను. అప్పట్లో నేను హీరోగా మాస్ ప్రేక్షకులకు దగ్గరయ్యాను కానీ, ఫ్యామిలీస్, లేడీస్‌ను మిస్సయ్యాను. అదే ఇప్పుడైతే వావ్ సాయికుమార్‌గా ఇంటిల్లిపాదినీ ఆకట్టుకుంటున్నాను.

– సాయికుమార్, సినీనటుడు, యాంకర్

స్టార్‌ను చేసింది

మేము అప్పటిదాకా సినిమాల్లో నటించినా రాని పేరు ఒక్క 'జబర్‌దస్త్'తో వచ్చింది. సినిమాల్లో అవకాశాలు పెరిగినయ్. మా టీమ్ అందరమూ బిజీగా ఉంటున్నాం. సినిమా యాక్టర్లు టీవీల్లో నటిస్తే వాళ్ల పని అయిపోయినట్టే అని మమ్మల్ని చాలా మంది హెచ్చరించారు. ఒక టైమ్‌లో టీవీషోలు చేయాలా వద్దా అనే సందేహం కూడా కలిగింది. కానీ చేశాం. సక్సెస్ అయ్యాం. ఒక సినిమా హిట్టయితే ఎలాంటి అవకాశాలుంటాయో, అలాగే జరిగింది. మంచి అవకాశాలు వస్తున్నాయి. సినిమా స్టార్ పొందే పాపులారిటీని మాకు టీవీ అందించింది. టీవీలో నటించడమంటే ఇప్పుడు సినిమా అవకాశం లాంటిదే. మాకిప్పుడు రెండు చోట్లా అవకాశాలున్నాయి. ఆ రెండిటికీ తేడా లేదని నా అభిప్రాయం.

– చంద్ర, కమెడియన్

రెండూ ఒక్కటే...

ఇప్పుడు టీవీ, సినిమా రెండూ ఒక్కటే. ఇంకా చెప్పాలంటే టీవీ ద్వారానే ఎక్కువ మందికి చేరువ కావొచ్చు. సినిమా యాక్టర్లకు ఎంత క్రేజ్ ఉందో టీవీస్టార్లకు కూడా అంతే ఉంది. ఒకప్పుడు బుల్లితెర అంటే చిన్నచూపు ఉండేది చాలా మందిలో. కానీ అది సరైన అభిప్రాయం కాదు. తెర ఏదైనా ప్రజెంటేషన్ ముఖ్యం. విజయం ముఖ్యం! మా విషయంలో అదే జరిగింది కూడా. సినిమాల ద్వారా పొందలేకపోయిన క్రేజ్ టీవీరంగం వల్ల పొందగలిగాను.

– రఘు, నటుడు.

బిట్ బ్యాంక్

ఎలుకలకు చూపు కాస్త తక్కువే. పైగా రంగుల్ని అసలు గుర్తించలేవు.

★ రోమన్లు ఎలుకను అదృష్టానికి చిహ్నంగా భావిస్తారు.

ఒక్క చెస్ ఆటపై రాసిన పుస్తకాలే ఇరవైవేలకు పైగా ఉన్నాయి ప్రపంచంలో.

★ పులులకుండే బొచ్చు మీదే కాదు చర్మంపై కూడా చారలు ఉంటాయి. మరో విశేషమేమిటంటే ఏ రెండు పులులకు ఈ చారలు ఒకేలా ఉండవు.

ఆరు కాళ్ళు కలిగిన కీటకాల్లో అతి వేగంగా వెళ్ళగలిగింది బొద్దింక. ఒక మీటరు దూరాన్ని ఒక సెకనులో వెళ్ళగలదది.

★ ప్రపంచం మొత్తం మీద వేలంలో అత్యంత అధిక ధర పలికిన పుస్తకం లియోనార్డో డావిన్సీ రాసిన కోడెక్స్ లీసెస్టర్. దీన్ని బిల్ గేట్స్ 3.8 కోట్ల రూపాయలకు దక్కించుకున్నాడు.

అంటార్కిటికా, ఆర్కిటికా వంటి ప్రదేశాల్లో పాములు ఉండలేవు. ఎందుకంటే అవి అత్యంత చల్లని ప్రదేశాలు కదా.

★ పాములకు కూడా ఒక ఊపిరితిత్తి, రెండు కిడ్నీలు ఉంటాయి. మనుషుల మాదిరి కాకుండా ఒకటి ముందు భాగంలో ఉంటే రెండోది వెనుక భాగంలో ఉంటుంది.

సౌందర్యరాశి

రంభ, ఊర్వశి, మేనక, తిలోత్తమలు అత్యంత సుందరీమణులని పురాణగాథలు వర్ణిస్తాయి. ఆ నిజానిజాలెలా ఉన్నా, అందరి అందాలను కలబోసి బ్రహ్మ సృష్టించిన స్త్రీ టి .రాజకుమారి అని నేను తలుస్తాను. వెండితెర బంగారం ద్వారా ఆమెను పరిచయం చేయడం ఎంతో ఆనందం కలిగించిన విషయం. ఆమె నటించిన 'చంద్రలేఖ', 'మనోహర' చిత్రాలు చూడాలని ప్రేక్షకులు ఎంతగానో తహతహలాడారు ఆ రోజుల్లో. ఆమె నృత్యాలు కూడా అలా ఉర్రూతలూగించాయి. అయితే ఆమె భర్త గురించి గాని, సంతానం గురించి గాని రాయలేదెందుకో? శృంగార కవులు కూడా వర్ణించలేనంత సౌందర్యరాశి ఐన రాజకుమారి చివరిరోజుల గురించి చదివి, చలించని పాఠకులుండరేమో!

– వై.సత్యనారాయణ, ఇ మెయిల్

మంచి ముగింపు

'సొత్తుడు' కథ ఈ బూటకపు రాజకీయాలపై ఓ వ్యంగ్యాస్త్రం. బాగా రాసారు. కానీ ఇలాంటి ఎన్ని అస్త్రాలు విసిరినా ఈ రాజకీయాలు మారేటట్లు లేవని కూడా అనిపిస్తుంది. కథ ముగింపు ఆశను రేకెత్తించేలా ఉంది. అందుకు రచయిత అభినందనీయులు.

– కాళహస్తి వెంకట శేషగిరిరావు, నెల్లూరు

కన్నులపండుగ

'ప్యాలెస్ పెళ్లిళ్లు' కవర్ స్టోరీ 11వ తేదీ ఆగస్టు సంచికలో ప్రత్యేకంగా ఉంది. చదివినంత సేపూ 'జీవితానా మరువలేనిది ఒకే రోజు, అదే పెళ్లిరోజు' అనే ఓ మధురమైన సినిమా పాట పల్లవిని గుర్తుకుతెచ్చింది. పెళ్లిరోజున జరిపే కార్యక్రమాలు, వైభవోపేతమైన ఆతిథ్యము, కనులపండుగగా జరిగే ఇతరేతర ఏర్పాట్లు అన్నీ ఆహ్లాదకరంగా ఉన్నాయి. హైదరాబాద్‌లో గల 'ఫలక్‌నుమా ప్యాలస్' రాజఠీవిని తలపించే పెళ్లివేదికగా మారడం శుభస్కరం. అందరికీ అందుబాటులో లేకపోయినా, పురాతన ప్యాలెస్‌లను కళకళలాడిస్తున్న 'ప్యాలెస్ వెడ్డింగ్స్' పెళ్లి బృందాలతో చిరకాలం మధురానుభూతులను నింపుతూ ఉండాలని కోరుకుంటున్నాను.

– అక్కల సాయిరంగ రాజారావు, కొండపల్లి

★★★

'ప్యాలెస్ పెళ్లిళ్లు' కవర్‌స్టోరీ ఆసక్తిదాయకంగా ఉంది. నాటి రాచరికాన్ని గుర్తుకు తెచ్చే విధంగా వివాహాలు జరుపుకోవడం గమ్మత్తయిన అనుభూతిని ఇస్తుంది. కానీ శ్రీమంతులకే గాని, అలాంటి పెళ్లిళ్లు మధ్యతరగతి వారు జరుపుకోవడం అసాధ్యం.

– గుగ్గిలం శ్రీహరి, వేటపాలెం

★★★

'ప్యాలెస్ పెళ్లిళ్లు' జరిగే తీరు చదివాక, ఇవి భూమ్మీదే జరుగుతున్నాయా అని ఆశ్చర్యానికి లోనయ్యాను. మన దేశంలో ఉన్న ప్యాలెస్‌ల వివరాలు అందించినందుకు థ్యాంక్స్.

– మురహరి శ్రీధర్, ధూల్‌పేట(హైదరాబాద్)

పరశురాముడికీ గుడి!

అన్నవరపు బ్రహ్మయ్య రాసిన 'ట్రావెలోకం' వ్యాసం ద్వారా అరుదైన పరశురాముడి గుడి గురించి తెలిసింది. దశావతారాల్లో ఒకటైన పరశురామావతారం గురించి ఇంతవరకు సినిమాల ద్వారా, పుస్తకాల ద్వారా తెలుసుకున్నాము. ఆ అవతారానికీ ఒక గుడి ఉందన్న సంగతి ఇప్పుడే తెలిసింది. చారిత్రక ప్రాధాన్యత కలిగిన షాజహాన్‌పూర్‌లో ఎక్కడ చూసినా గంజాయి మొక్కలుండడం, తుపాకుల సంస్కృతి కూడా విలసిల్లుతుండడం అక్కడి సామాజిక స్థితిగతులను చెప్పకనే చెప్పింది.

– ప్రసాద్, మెదక్

మంజులరాణి

ఎన్.టి.ఆర్, ఎ.ఎన్.ఆర్, శోభన్‌బాబులతో అందాల రాణి మంజుల నటనానుభవాలు బాగా చదివించాయి. శోభన్ స్కేటింగ్ నేర్చుకోవడంలో ఆమె సాయపడిన సంగతి, ఎం.జి.ఆర్ తో ఐదేళ్ల సినిమా కాంట్రాక్ట్ అయిపోయాక 'మాయదారి మల్లిగాడు' చిత్రంతో మొదటిసారి కృష్ణ సరసన ఆమె హీరోయిన్‌గా నటించిన సంగతి ఈ వ్యాసం చదవడం వల్లే తెలిసాయి. ఆమె నగుమోము మాకిప్పటికీ గుర్తుకొస్తూనే ఉంది.

– రజని, శ్యామలమ్మ, గుంటూరు

'ఆదివారం అనుబంధం'పై మీ అభిప్రాయాలను శుక్రవారంలోగా అందేలా పంపగలరు. ఆలస్యంగా అందిన ఉత్తరాలు ప్రచురించడం సాధ్యపడదని మనవి. sunday.aj@gmail.comకి మీ ఉత్తరాల్ని మెయిల్ చేయవచ్చు.

వంటసాల

ఇవి కూడా రోటి పచ్చళ్లే

శనగపిండి బొంబాయి చట్నీ, కొబ్బరి, పుట్నాలు, వేరుశనగ పచ్చళ్ళతో మొహం మొత్తినప్పుడల్లా ఇడ్లీ, దోశలు, గుంతపొంగనాల్లోకే సులువైన ఈ పచ్చళ్లు చేసుకుంటే వెరైటీ రుచిని ఆస్వాదించవచ్చు.

దానిమ్మ గింజలతో

కావలసిన పదార్థాలు: (పుల్ల) దానిమ్మ గింజలు – అరకప్పు, (వేగించి పొట్టుతీసిన) పల్లీలు – 1 కప్పు, పచ్చిమిర్చి – 3, వెల్లుల్లి రేకలు – 2, మినప్పప్పు – 1 టీ స్పూను, ఉప్పు – రుచికి తగినంత, నూనె – 1 టీ స్పూను, **తాలింపు కోసం:** ఆవాలు, జీలకర్ర, మినప్పప్పు, కరివేపాకు, ఎండుమిర్చి, నూనె – సరిపడా.

తయారుచేసే విధానం: కొద్ది నూనెలో మినప్పప్పు, పచ్చిమిర్చి రెండు నిమిషాలు వేగించి చల్లారనివ్వాలి. మిక్సీలో మినప్పప్పు, పల్లీలు, వెల్లుల్లి, పచ్చిమిర్చి, దానిమ్మగింజలు, ఉప్పు ఒకటి తర్వాత ఒకటి గ్రైండ్ చేయాలి. తర్వాత విడిగా తాలింపు పెట్టుకుని దానిమ్మ మిశ్రమంలో కలపాలి.

కావలసిన పదార్థాలు: క్యారెట్ (పెద్దది) – 1, టమోటాలు – 2, పచ్చిమిర్చి – 4, వెల్లుల్లి – 4 రేకలు, పంచదార – అర టీ స్పూను, ఉప్పు – రుచికి తగినంత, నూనె – 2 టీ స్పూన్లు, తాలింపు కోసం: ఎండుమిర్చి, కరివేపాకు, మినపప్పు, ఆవాలు, జీలకర్ర, ఇంగువ, నూనె – సరిపడా.

తయారుచేసే విధానం: కొద్ది నూనెలో పెద్ద ముక్కలుగా తరిగిన క్యారెట్, టమోటాలతో పాటు చిదిమిన పచ్చిమిర్చి సన్నటి మంటపై మగ్గించాలి. చల్లారిన తర్వాత వెల్లుల్లి, పంచదార, ఉప్పుతో పాటు గ్రైండ్ చేసుకోవాలి. తర్వాత తాలింపు కలపాలి.

క్యారెట్, టమోటాలతో

బ్రొకోలీతో

కావలసిన పదార్థాలు: బ్రొకోలీ రెబ్బలు – 2 కప్పులు, క్యాప్సికం (చిన్నవి) – 2, క్యారెట్ – 1, టమోటా – 1, వెల్లుల్లి – 4 రేకలు, మినప్పప్పు – 1 టేబుల్ స్పూను, జీలకర్ర – 1 టేబుల్ స్పూను, శనగపప్పు – 1 టేబుల్ స్పూను, పచ్చిమిర్చి – 7, చింతపండు – నిమ్మకాయంత, నూనె – 3 టీ స్పూన్లు, ఉప్పు – రుచికి తగినంత, పోపు కోసం – ఎండుమిర్చి, కరివేపాకు, మినపప్పు, ఆవాలు, జీలకర్ర, ఇంగువ, నూనె – సరిపడా.

తయారుచేసే విధానం: కొద్ది నూనెలో మినప్పప్పు, జీలకర్ర, శనగపప్పు, పచ్చిమిర్చి రెండు నిమిషాలు వేగించి తీసెయ్యాలి. అదే కడాయిలో బ్రొకోలీ, క్యారెట్, క్యాప్సికం ముక్కలు వేసి మూతపెట్టి మగ్గనివ్వాలి. తర్వాత వెల్లుల్లితో పాటు పప్పుదినుసులు, కూరగాయముక్కలు మిక్సీలో వేసి తగినంత ఉప్పు కలిపి గ్రైండ్ చేసి తాలింపు పెట్టుకోవాలి.

సాయుధ

ఆదివాసీ కుటుంబంలో పుట్టిన (25.12.1995) నాకు 'సాయుధ' అని పేరు ఉండటం మీకు ఆశ్చర్యం కలిగించవచ్చు. తాతగారి సంతానంలో నాన్న ఒక్కడే చదువుకుని ఉపాధ్యాయుడిగా ఉద్యోగం చేస్తున్నాడు. స్కూల్లో నా పేరు వినగానే తోటి పిల్లలతో పాటు, టీచర్లు కూడా ఉలిక్కిపడినట్టు 'అలర్ట్' అయ్యేవారు. ఇంటర్మీడియట్‌లో మా లెక్చరర్స్ నన్ను గురించి పక్క స్టూడెంట్స్‌తో ''ఒరేయ్ సాయుధతో పెట్టుకుంటే తుపాకీతో పెట్టుకున్నట్టే'' అని నవ్వుతూ చెప్పేవారు.

నాన్నగారి ఆదర్శమే మా అన్నదమ్ములిద్దరికీ ఒంటబట్టింది. మేం కూడా ఆయన బాటలోనే నడుస్తూ అణచివేతపై గళం విప్పుతున్నాం. సాధ్యమైనంత వరకు సమాజాన్ని మార్చాలనే తపన మా ఇద్దర్లోనూ ఉంది. అయితే మనుషుల మధ్య ఉండే పోరాటం సాగిస్తాను. మా నాన్నగారి ఉద్దేశ్యం కూడా అదే. రేపటినాడు నేను గ్రూప్ వన్ ఆఫీసర్నయినా సరే నా ఉద్యమ పటిమలో మార్పుండదు. చిన్నప్పట్నించి నాన్న గారు నాచేత గొప్ప గొప్ప పుస్తకాలు చదివించారు. ముఖ్యంగా మానవహక్కుల నేత బాలగోపాల్‌గారు నాకు స్ఫూర్తి. ప్రొఫెసర్లు జయశంకర్, బుర్ర రాములు సార్లు కూడా నాకు స్ఫూర్తి దాతలే.

పాటలు పాడటం విమలక్క ద్వారా అలవాటైంది నాకు. ఆమె అన్ని విధాలుగా నాకు చేయూతగా ఉండటం నా అదృష్టం. ఒక పక్క చదువుకుంటూనే ఆదిలాబాద్ జిల్లా అరుణోదయ సంస్థకు అధ్యక్షుడిగా ఉన్నాను. నన్ను ఇప్పటికీ బాధించే మరో సంఘటన వాంకిడి మండలం, తర్కెపల్లి ఏరియాలో జరిగిన ఆజాద్‌గారి ఎన్‌కౌంటర్. 108 అంబులెన్స్ ప్రతిపాదన ఒకప్పటి ఆజాద్‌గారి ఆలోచననే అంటారు. నాకిప్పుడు 18 ఏళ్లు నిండాయి. నాన్న నాకు సాయుధ అని పేరు పెట్టడం నాకు చాలా సంతోషం కలిగించే విషయం. నా పాటతో భావితరంలో చైతన్యం తీసుకురావడమే నా లక్ష్యం.

– సాయుధ, 94927 94997

మా అబ్బాయిలిద్దరికీ సాయుధ, విప్లవ్ పేర్లు పెట్టడం వెనక మా జాతి పరిస్థితులే కారణం. గోండు తెగకి చెందిన ఆదివాసులం మేము. చిన్నప్పటి నుండి గమనించింది ఒక్కటే – ఆదివాసీల్లోనూ, దళితుల్లోనూ పుట్టినప్పటి నుంచి చివరిదాకా ఆర్థిక స్థితిలో ఏ మార్పూ రాకపోవడం. సాయుధ పోరాటాల్లో ఎక్కువగా నష్టపోయేది కూడా ఆదివాసీలే.

మాలో తాత తండ్రుల నుండి మా అన్నతమ్ముళ్ల వరకు అందరూ దొరల దగ్గర పాలేరు పని చేసినవారే. మా ఇంట్లో చదువుకున్నది నేనొక్కడినే. కేవలం చదువుకోవడం మూలంగానే ప్రశ్నించడం అబ్బింది నాకు. అడవి భూములను పట్టాలు చేసి పట్వార్లు, సర్పంచులు, పోలీసు పటేళ్లు పంచుకుంటుంటే ఆవేదన కలిగేది.

82 – 83 ప్రాంతాల్లో కొండపల్లి సీతారామయ్య, చంద్ర పుల్లారెడ్డిగార్ల ప్రభావంతో విద్యార్థి దశలోనే ఉద్యమ స్ఫూర్తి కలిగింది నాలో. నా ఆశయం నెరవేరాలంటే ముందు కుటుంబాన్ని మార్చాలనే ఆలోచన పుట్టింది. నా 32వ ఏట నాకు పిల్లలు పుట్టినప్పుడు ఈ పేర్లు పెట్టడంతో నా భావాలకి శ్రీకారం చుట్టాను. ఉద్యమ స్ఫూర్తిని పేర్లతోనే ప్రారంభించాలనుకున్నాను. ఎందుకంటే ఇప్పుడున్న ఎంతోమంది ఉద్యమకారులు (పేర్లు ఎందుకులెండి) వాళ్ల వరకే పోరాటం చేస్తున్నారు కానీ, వాళ్ల సంతానాన్ని ఉద్యమంలోకి తీసుకు రావటం లేదు. ఇది నాకెంతో బాధ కలిగించే విషయం. అందుకే ముందు పేర్లతో మొదలుపెట్టి, అణచివేతని ప్రశ్నించడం నేర్పించాను నా పిల్లలకు.

ఆ మధ్య రైతు ఆత్మహత్యలు చేసుకున్న ఆదివాసీ రైతులకు కూడా నేపథ్యంలో 421 జి.వో. ప్రకారం ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని అడిగినందుకు నన్ను సస్పెండ్ చేశారు. చివరకి మీడియా చొరవతో కొన్ని బెనిఫిట్స్ కట్ చేసి, మళ్లీ ఉద్యోగంలోకి తీసుకున్నారు. ఒక గోండుగా నా జాతి కోసం ప్రశ్నించడం నేరమా?

నా ఆశయాలు పిల్లలకు వస్తాయా రావా అనేది తర్వాతి విషయం. ఆ దిశలో వాళ్లకు శిక్షణ ఇవ్వడం మేరకే తండ్రిగా నా బాధ్యత. ప్రస్తుతం మా విప్లవ్ రష్యాలో మెడిసిన్ చదవాలనుకుంటున్నాడు. మా సాయుధ ఇంజనీరింగ్‌కి వెళ్లబోతున్నాడు.

– ఆత్రం భుజంగరావు, 94405 85605

సేకరణ: తహిరో – 99854 06253

గమనిక : మీ ఎరుకలో కొత్తగా, భిన్నంగా, ఎప్పుడూ వినని విధంగా ఉండే పేర్లుంటే మాకు తెలియచేయండి.
మా చిరునామా: పేరులో ఏముంది?, ఆదివారం ఆంధ్రజ్యోతి, అశ్విని లే అవుట్, హుడా హైట్స్, ప్లాట్ నెం: 76, రోడ్ నెం: 70, జూబ్లీహిల్స్, హైదరాబాద్ – 500 033. sunday.aj@gmail.com

స్ఫూర్తి

లక్ష కాన్పుల డాక్టరమ్మ

''రేపటి మీద నాకు నమ్మకం లేదు. అందుకే ఏ పనైనా వాయిదా వేయకుండా ఈ రోజే చేయాలనుకుంటాను. నాకు దేవుడంటే భక్తి ఉంది కానీ మనకు మరో జన్మ ఉందని మాత్రం నమ్మను గాక నమ్మను. అందుకే ఈ జన్మలోనే మనం అనుకున్నవి చేయాలన్నది నా సిద్ధాంతం'' ఈ మాటలంటున్నది 85 ఏళ్ల ముదిమి వయసులో కూడా కాన్పులు చేస్తూ, పనికే దైవంగా భావించే డాక్టర్ సీతా భతేజా.

బెంగళూరులో సీతా భతేజా హాస్పిటల్ తెలియని వారుండరు. సెయింట్ మార్తా హాస్పిటల్‌లో చాలాకాలం పనిచేసిన తర్వాత 40 ఏళ్ల క్రితం ఆమె తన పేరిట మహిళా ఆసుపత్రిని ప్రారంభించింది. గైనకాలజిస్టుగా తన కెరీర్‌లో లక్షకు పైగా డెలివరీలు చేసిన రికార్డు సీతా భతేజాకు ఉంది. అయినా ఈ రోజుకీ తన చేతికున్న సర్జికల్ గ్లౌస్‌ను తీసేందుకు ఆమె ఏ మాత్రం ఇష్టపడదు. ''పనికి నా వయసు ఎప్పుడూ ఆటంకం కాలేదు. పని లేకుంటే నేను అనారోగ్యానికి గురైనట్టుగా నెర్వస్‌గా ఫీలవుతాను. అందుకే డాక్టర్‌గా నా కెరీర్ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటిదాకా పనిచేస్తూనే ఉన్నాను. పనిచేయడంలోనే నాకు ఆనందం లభిస్తుంది'' అని అంటుందీ డాక్టర్. సీతా భతేజా ఇప్పటిదాకా కేవలం రెండంటే రెండు సార్లు మాత్రమే సెలవులపై వెళ్లింది. ఈ రెండు సందర్భాలు మినహా మిగతా సమయమంతా పేషంట్స్ సేవకే తన జీవితాన్ని అంకితం చేసింది. ముఖ్యంగా తన ఆసుపత్రిలో 50 శాతం సేవలు పేదలకు ఉచితంగా అందిస్తుంది డాక్టర్ భతేజా. ఆదాయ ధృవీకరణ పత్రం లేదా బిపిఎల్ (బిలో పావర్టీ లైన్) కార్డు తీసుకొచ్చే పేద గర్భిణులకు ఈ ఆసుపత్రిలో పూర్తి ఉచితంగా కాన్పు చేస్తారు. డాక్టర్ భతేజా ప్రతీరోజూ 50 మంది పేషంట్స్‌ను స్వయంగా చూస్తుంది. ఆసుపత్రిలో రౌండ్స్‌కు వెళ్లి అందర్నీ పలకరించి, వారి సాధక బాధకాలు ఓపికగా వింటుంది. '' నాకు ఇంత ఎనర్జీ ఎక్కడిదని చాలామంది అడుగుతుంటారు. నా హెల్త్ సీక్రెట్ ఏమిటంటే... వంటల్లో నూనె పదార్థాలు అస్సలు వాడను. మైదాతో చేసిన పదార్థాలు ఏవీ ముట్టుకోను. సలాడ్స్ ఎక్కువ మోతాదులో తీసుకుంటా. రాత్రిపూట ఒక చపాతీ, చాలా అరుదుగా రైస్ తింటా. జంక్‌ఫుడ్ జోలికి అస్సలు వెళ్లను. తేనె కలిపిన టీ మాత్రమే తాగుతా. ఇక ప్రతీ రోజూ నడకతో పాటు వారానికి నాలుగుసార్లు జిమ్‌లో 45 నిమిషాల పాటు వ్యాయామం చేస్తా'' అని తన ఆరోగ్య రహస్యాలను వివరించారామె.

డాక్టర్‌గా తన వృత్తిలో క్షణం తీరిక లేకుండా గడుపుతున్నా ఈ ఐరన్‌లేడీకి స్టాంపుల సేకరణలో ఆసక్తి ఎక్కువే. అరుదైన స్టాంపులను సేకరించి ప్రపంచస్థాయి ఫిలాటెలీ పోటీల్లో పలు అవార్డులు గెలుచుకుంది. భతేజా స్టాంపుల కలెక్షన్‌లో 1854కి చెందిన క్వీన్ విక్టోరియా బొమ్మతో ఉన్న స్టాంపు కూడా ఉంది. ''ఈ బ్యాచ్‌కి సంబంధించిన మూడు స్టాంపులలో కవర్‌పై ఉపయోగించిన స్టాంపు మాత్రం ప్రపంచంలో నా ఒక్కదాని దగ్గరే ఉంది'' అని గర్వంగా దానిని చూపించే 85 ఏళ్ల డాక్టర్ భతేజాను చూస్తే ఎవరైనా స్ఫూర్తి పొందకుండా ఉండగలరా!

సినిమా పజిల్

నిర్వహణ : యజ్ఞమూర్తి



అడ్డం

1. దాశరథి గీతం 'ఓహో గులాబి బాలా అందాల ప్రేమ మాలా' ఈ చిత్రం లోనిదే (5)
4. దాసరి చిత్రం 'కల్యాణ ప్రాప్తిరస్తు'లో ఓ నాయిక (2)
5. చిరంజీవి, సుహాసిని జంటగా వచ్చిన చిత్రం (5)
8. శ్రీకాంత్, సాక్షి శివానంద్ జంటగా నటించిన అడ్వంచరస్ ఫిల్మ్ (2)
9. కృష్ణ, వాణిశ్రీ జంటగా వి. రామచంద్రరావు దర్శకత్వంలో వచ్చిన సినిమా (6)
12. 'రుక్మిణీ కల్యాణం' (1989) హీరో, డైరెక్టర్ ఒక్కరే (4)
13. ఎన్టీఆర్, చంద్రకళ జంటగా నటించిన చిత్రం '...పెళ్ళామా' (2)

నిలువు

1. 'సింహాసనం'లో కృష్ణ సరసన ఓ నాయిక (4)
2. నిన్నటి తరం హాస్యతార (3)
3. 'చిట్టెమ్మ మొగుడు'లో మోహన్‌బాబు జోడీ (5)
6. 'ఏవండోయ్ శ్రీమతిగారు' చంద్రమోహన్ సరసన నాయిక (3)
7. కృష్ణ త్రిపాత్రాభినయం చేసిన చిత్రం (5)
10. 'పెళ్ళాం ఊరెళితే'లో వేణు జోడీ (3)
11. శోభన్‌బాబు, వాణిశ్రీ జంటగా ఎం.ఎస్. రెడ్డి నిర్మించిన చిత్రం తారుమారు (2)

గత వారం జవాబులు

1 బు	ద్ధి	2 మం	తు	3 డు	●	4 ఆ
ల్రి	●	గ	●	5 రు	క్మి	ణి
6 పా	తా	ళ	నా	గు	●	ము
లెం	●	గౌ	●	●	7 స	త్యం
బు	●	8 రి	9 శ్వ	హే	మ	●
ల్లో	●	●	వి	●	ర్థు	●
10 డు	వు	దే	●	11 గ	డు	సు

పిచ్చుకల వాగు సాక్షిగా...

''చూడండి, అప్పట్లో ఆలిస్ థోరో అనే అమెరికన్ విద్యార్థిని యూనివర్సిటీలో ఉండేది కదా, మేము పరీక్షలు ముగించుకుని మా ఊరికి బయలుదేరటానికి ముందు, 'నీవు పుట్టి పెరిగిన ఊరికి తిరిగి వెళ్లటం మంచిది. నువ్వు చదువుకున్న విద్యను నీ కుగ్రామవు ప్రజలకోసం ఉపయోగించవచ్చు' అని మెచ్చుకున్నప్పుడు నేను చాలా గర్వపడ్డాను. అయితే ఇప్పుడు స్వార్థాన్ని అధిగమించి ఇతరుల మంచికోసం పనిచేయడం ఎంత కష్టమో అర్థమవుతోంది'' అవని నిదానంగా మొదలుపెట్టింది.

''నిధి సాయంత్రం పూట కొంతమంది పిల్లలకు ఆంగ్లం, గణితం నేర్పుతోంది. ఎవరైనా జ్వరం, జలుబు, నొప్పులు అని మందులు ఇస్తాం. అయితే నిన్న మొన్న వచ్చిన నక్సల్స్ నాయకులు తోటలో పనిచేసేవారికి అప్పులైనంతగా మేము కాలేకపోయాం. వాళ్లు తాము పేదవారికి మనస్ఫూర్తిగా సహాయం చేస్తారనే నమ్మకాన్ని కలిగించారు. వారివల్ల పీడితులకు గొంతెత్తగల స్థితి వచ్చినమాట వాస్తవం. మానవ శక్తిపై ఆధారపడ్డ మన వ్యవసాయం రాబోయే రోజుల్లో తన స్వరూపాన్ని అనివార్యంగా మార్చుకోవాల్సి రావచ్చు. వక్కలను వలచటానికి, కాఫీ కోతలకు కావలసినంత మంది పనివాళ్లు ఇప్పుడు దొరకటం లేదు. గత సంవత్సరం మా మేనత్త ఇంట్లో సకాలంలో కోతపనులు చేయలేక కాఫీ పళ్లు రాలిపోయి నష్టమొచ్చింది. కాయలు వలవటానికి జనం దొరకడం లేదని కొందరు ఇంకా పచ్చిగా ఉన్న పోకలనే అమ్మటం ప్రారంభించారు. మరో వైపు వ్యవసాయమూ నెమ్మదిగా వ్యాపార స్వభావం పొందుతూ ఉంది. ఈనాటి జీవన విధానానికి సరిపోవేమో?'' నిసర్గ కాస్త నిర్వేదంగా అన్నాడు.

''మీ వాదాలను ఆపితే భోజనాలు చేయొచ్చు'' అంటూ నిధి వచ్చి పిలిచింది. భోజనానికి లేచినపుడు అవని ఆ ఇంటిని చూడాలనే కుతూహలంతో ఇంటిలో పల, మిద్దె పైకి వెళ్లి అంతా తిరిగి చూసింది. స్తంభాలు, చెక్కదిమ్మెల కంచె అన్నిటినీ ఆసక్తిగా తాకి చూసింది. ఆమె ఆసక్తిని గమనించి చెక్కకప్పు ఉండే ఇండ్లు ఎంత అందంగా ఉన్నా మెయింటెనెన్స్ కష్టమన్నాడు నిసర్గ.

''నిజంగా మీరు అదృష్టవంతులు'' అని మరోసారి అంటున్న అవని మాటలకు ''మీరు అనుకున్నట్టు మాది మాది మరీ అంత నిశ్చింత జీవితం కాదు. అంటే సుఖం లేదని కాదు. అయితే కొన్నిసార్లు అల్ప సంగతులూ చాలా డిస్టర్బ్ చేస్తాయి. మొన్న మేము ఎంతో ఆత్మీయంగా పెంచుకున్న ఆవు...దూడను ఈనే సమయంలో చనిపోయింది. పశువైద్యుడు ఇక్కడికి వచ్చేలోగా ఆ ఘోరం జరిగిపోయింది. వర్షాకాలంలో ఒక విధమైన ఇబ్బంది అయితే వేసవిలో మరొక రకమైన ఇబ్బంది. ఈ మారుమూలగ్రామంలో మంచి విద్యాభ్యాసం దొరకక పిల్లలు దూరంగా ఉండటం తప్పనిసరి అయిపోయింది. మనం మనకు కావలసిన సదుపాయాలతో సృష్టించుకున్న ఏకాంతం నుంచి బయటికి రావటం సాధ్యం కాదు. అలాగని పెద్దనగరాల అనామధేయత కూడా నాకు ఇష్టం కాదు. చిరిగిపోయిన దుస్తులు ధరించిన జనం ముందు కారులో తిరిగేటప్పుడు ఒక అపరాధ భావన పీడిస్తుంది'' నిసర్గ మాటలు ఆపినా అతను చెప్పాలనుకున్నది పూర్తిగా చెప్పలేదని ఆమెకు అనిపించింది.

★★★

ఉదయపు కాఫీ తరువాత కొండలు గుట్టలు తిరగడానికి బయలుదేరినపుడు దారిలో ఎదురుపడ్డ తోట పనివాళ్లను అవని కుతూహలంతో గమనించింది. నిసర్గ

మీరు బయటినుంచి ఎంత ప్రయత్నించినా ఇక్కడి సామాజిక స్వరూపాన్ని అర్థం చేసుకోవటం సాధ్యం కాదు. మీరు కానీ, వేరేవరైనా కాని ఈ సమస్యను అర్థం చేసుకోవాలంటే నాలా ఇక్కడే నివాసం ఉండాలి. ఇక్కడి ప్రజలతో కలిసిపోవాలి. ఒంటికి, కాళ్లు చేతులకు బురద పులుముకుని పనిచేసి తోట నుంచి లాభాలు సంపాదించడానికి పరితపించాలి. కలలు కళ్లముందే కరిగిపోవటాన్ని భరించాలి.

ఆమె దృష్టిని మళ్లించటానికి కాఫీ మొక్కల మధ్య రెండు చిన్న అరటి ఆకులంత ఆకులు పరుచుకుని నడుమ తెలుపు, పసుపు రంగు పువ్వులు పూచిన చెట్టును చూపించి, ''ఇది ఒక నేల ఆర్కిడ్, రావి మాను అని పిలుస్తారు'' అన్నాడు. అవని అతను చెబుతున్న విషయాల పట్ల ఆసక్తి చూపక, అవునా, ఐసీ అంటూ రాలిపడిన పోక విత్తనాలు ఏరుతున్న ముసలి గుమ్మినే గమనిస్తోంది. ఆమె కట్టిన చీర మోకాళ్లను దాచేంత పొడవే ఉంది. గడ్డి మధ్య కాలువ నీటిలో పడిన పోకలను ఆమె ఏరి చిన్న బుట్టలో వేసుకుని అది నిండగానే పెద్ద బుట్టలోకి పోస్తోంది. ఆమె కవల చెల్లెల్లా ఉన్న కుప్పి ఆమెతో పాటే పనిచేస్తోంది.

''కుప్పి కొడుకును కొప్పలో ఓ.బి.సి. హాస్టల్లో చేర్చాను. హైస్కూల్లో చదువుతున్నాడు'' అన్నాడు నిసర్గ. ''ఈ పిచ్చుకల వాగు చూడండి, వర్షాకాలంలో విజృంభించి చలికాలంలో పలుచగా ప్రవహించి వేసవిలో కృశించి మళ్లీ వర్షాకాలం వచ్చినపుడు వాగునిండి ప్రవహిస్తుందనే నమ్మకం ఉంటుంది. అలాగే జీవితమనే నది కూడా అన్ని రుతువులను దాటిపోవాల్సిందే కదా! ఇటు చూడండి, ఈ శ్వేత వర్ణపు వైల్డ్ డైసీ పువ్వులు, ఈ కంచెకు ఉన్నవి గలిజేరు పువ్వులు. ఇది గాఢమైన వాసనను వెదజల్లే పువ్వు. దీని ఆకుల చివుళ్లతో చట్నీ చేస్తే చాలా రుచిగా ఉంటుంది''అని మాట్లాడుతూ ఇంటివైపు మరలారు.

★★★

'కుదురె ముఖ'నికి బయలుదేరేటప్పుడు తోడుగా రామును రమ్మని పిలిచారు. ఏదైనా మొక్కనో, తీగనో దగ్గరగా చూడాలంటే రాము దాన్ని తవ్వితీసి ఇస్తాడని అన్నాడు నిసర్గ. కుదురెముఖ చాలా దగ్గరగా ఉండటం వల్ల తను చాలాసార్లు చూశానని, వారిని వెళ్లమని నిధి ఇంట్లోనే ఉండిపోయింది.



'కుదురెముఖ'దారిలో ఇరుకైన మలుపులో కారు వేగంగా పైకి సాగుతుండగా ''కాస్త నెమ్మదిగా పోనిస్తే ఇక్కడి చుట్టుపక్కల దృశ్యాలను చూడవచ్చు'' అంది అవని. తీర్థగుండి, కెళగూరు కాఫీ తోటల బోర్డ్ అని కనిపిస్తున్న రాతలను ఆమె చదువుతోంది. కళసపేట దాటి మౌనకణివె రిసార్ట్ దాటి, అత్తిగుండి మిట్టమీదికి ఎక్కుతున్నపుడు దారి పక్కనున్న బృహదాకారపు చెట్టుతీగకు తెల్లటి పువ్వు పూసివుండటం చూసి కారాపి వాళ్లు ఫోటోలు తీసుకున్నారు. అవని టిప్పణి పుస్తకంలో వివరాలు రాసుకుంది. కాసేపటికి కుదురెముఖ టౌన్‌షిప్ దగ్గరికి వచ్చారు. గేట్ పక్కనున్న కాపలా షెడ్‌లో ఇనుకమూటలు పేర్చి దాని వెనుక గన్నులు పట్టుకుని నాలుగు దిక్కులకు గురిపెట్టి కాపలా కాస్తున్న పోలీసులను చూసి ''ఇదేమిటి?''అని అడిగింది.

''ఇక్కడ నక్సలైట్ ప్రతిఘటనలు ఉన్నాయి కదా, అందుకోసం ముందు జాగ్రత్త చర్యగా పెట్టారు. స్థానిక వ్యవసాయ కూలీలకు వాళ్ల సంవర్గం వల్ల ఆత్మవిశ్వాసంతో పాటు కొత్తరకపు ప్రతిఘటనాస్త్రం దొరికింది. వారి దృష్టికోణంలో వారి అసంతృప్తి సకారణమైనదే. నా చిన్నతనంలో మా తోట మొదట్లో ఇప్పుడు రాము ఇల్లు ఉన్న చోట ఇంకా నాలుగైదు కుటుంబాలు నివాసం ఉండేవి. వాళ్లంతా ఆ స్థితినే అంగీకరించినట్టుగా ఉండేవారు. సంతరోజు తప్ప మిగిలిన రోజుల్లో తోటపనులు చేసుకుంటూ ఉండేవారు. సంవత్సరంలో ఒక రోజు జాతరకు వెళితే అదే గొప్ప. వారి మనస్సులో అసంతృప్తి ఉన్నా అప్పట్లో నా కళ్లకు అది కనిపించేది కాదు''.

చప్పున కారు బ్రేక్ వేసి ఆపటంతో ఆమె ఏమిటన్నట్టు చూసింది. పొడవైన పాము నెమ్మదిగా రోడ్డు దాటిపోయింది.

రోడ్డును అధిరోహిస్తూ పోయేకొద్దీ, భగవతీ అరణ్యం శోభాయమానంగా కనబడసాగింది.

లాక్యాడ్యామ్ దగ్గర ఆగి కాసేపు కట్టమీద కూర్చున్నారు. ''చూడండి, ఈ కృత్రిమ డ్యామ్ పూర్తయినా పూడిక, బురదతో నిండి ఉంది. ఆధునిక నాగరిక జీవిత సుఖాల కోసం ఈ విరూపాన్ని మనం భరించవలసి రావటం విషాదం. నగరంలోని స్లమ్‌లకూ, ఈ లోతైన బురదగుంటలకూ కారణం ఒకటే మనస్థితి. అది మానవీయతకు పెడముఖమై అంతర్‌దృష్టి కొరవడిన రాజకీయనాయకుడి మనసు. నక్సలిజంకు పరిష్కారం వెదకవచ్చన్న నమ్మకం నాకుంది. కాని ఈ బురద గుంట ఇది రోగగ్రస్త మనస్థితిని గుర్తుచేస్తుంది. నా ఇల్లు , తోట, నిధి మాటలు, వ్యక్తిత్వం అంతా చూసి మీలో కొంచెం అసూయ ఏర్పడి ఉండొచ్చు. అయితే ఇది నేను ఎన్నుకున్న జీవితం కాదు. బోటనీ ఎం.ఎస్సీలో నేను ఉత్తమ ర్యాంకు సాధించినపుడు పై చదువులు చదవాలన్న ఆలోచనతో ఉన్నాను. అయితే నా ఇంటికి తిరిగిరావాల్సిన అనివార్య పరిస్థితులు ఏర్పడ్డాయి. అప్పుడు ఇంటి బాధ్యతలు చూసుకుంటున్న తాతయ్య పోయారు. నా తండ్రి పరిస్థితి ఉండీ లేనట్టు ఉండేది. దానికి ముందే మా అమ్మ పోయింది. ఒకరోజు స్కూలు నుంచి వచ్చేసరికి పెరటల్లోని బావిదగ్గర జనం గుమికూడి ఉన్నారు. అందరూ ఏడుస్తున్నారు. నా తల్లి ఎందుకు చనిపోయిందో ఇప్పటికీ నాకు తెలియదు. తాతయ్య నన్ను వంటింట్లోకి తీసుకెళ్లి ఓదార్చారు. నా ఎం.ఎస్సీ పూర్తయ్యే సమయంలో ఆ తాతయ్యా పోయారు. ఎంత విచిత్రమో చూడు. ఇంత ఎత్తయిన ఈ స్థలంలో మనం కూర్చుని ఉన్నా మనుష్యుల సంకుచితత్వం నుంచి తప్పించుకోవడం సాధ్యం కాదు. ధూళికణాలు లేని స్వచ్ఛమైన గాలిఉన్నా పక్కనే బురదగుంట ఉంది. నా ఇంటిని వొదిలి మరొక చోటికి వెళ్లి ఉండటాన్ని ఇప్పుడు ఊహించలేను. అయితే ఇక్కడ నా మనస్సులోని పాత గాయాల్ని కెలికే అనేక సంగతులు ఉన్నాయి. ఈ పరిసరాలు నేను ఎంతగానో ప్రేమించే, అదే విధంగా ఎంతగానో ద్వేషించే స్థానాలయ్యాయి. మీరు పువ్వుల గురించి అధ్యయనం చేయడానికి ఇక్కడికి రాలేదని నిన్ననే నాకు అర్థమైంది. మీరు ఇంటి ముంగిట్లో తిరుగుతూ మీ రిపోర్టు గురించి మొబైల్లో ఎవరితోనో మాట్లాడుతున్నారు కదా! మీరు బయటినుంచి ఎంత ప్రయత్నించినా ఇక్కడి సామాజిక స్వరూపాన్ని అర్థంచేసుకోవటం సాధ్యం కాదు. మీరు కానీ, వేరేవరైనా కాని ఈ సమస్యను అర్థం చేసుకోవాలంటే నాలా ఇక్కడే నివాసం ఉండాలి. ఇక్కడి ప్రజలతో కలిసిపోవాలి. ఒంటికి, కాళ్లు చేతులకు బురద పులుముకుని పనిచేసి తోట నుంచి లాభాలు సంపాదించడానికి పరితపించాలి. కలలు కళ్ల ముందే కరిగిపోవటాన్ని భరించాలి. ఇలా వచ్చి, అలా వెళితే ఎలాంటి ప్రయోజనం ఉండదు. ఇక్కడే పక్కనున్న పల్లెలోని కుర్రాడొకడు మా తోటలో పోకలు వొలవడానికి వస్తుండేవాడు. నక్సల్స్ ఆలోచనలకు ఆకర్షింపబడి ఇల్లు వొదిలి పోయినవాళ్ళు తిరిగి రాలేదు. అతడి తల్లి కొడుకు ఇంకా తిరిగి వస్తాడని ఎదురుచూస్తూనే ఉంది'' నిసర్గ చెప్పుకుంటూపోయాడు.

''మిమ్మల్ని పలకరించడానికి మునుపే కొందరు పనివాళ్ళతో మాట్లాడాను. ఈ తోటపనులకు బదులుగా చిన్న పట్టణాల్లో రిక్షా డ్రైవర్‌గానో లేదా తాపీ పనో చేసుకుని బతకడం యువకులకు విముక్తి దారిగా అనిపిస్తోంది''.

తన గందరగోళాలు, దుఃఖాలు, ఆదర్శాలు అన్నిటినీ చెప్పుకోవాలనుకున్నాడు. కాని ఆమె తాను ఎక్కడ ఉంటుందనే చిన్న వివరాన్ని కూడా బయటపెట్టలేదు. ఆమె ఓ పొడుపు కథలా అనిపించిందతనికి. ఆమె పువ్వుల అధ్యయనానికే వచ్చిందో, నక్సల్స్ సమస్య అధ్యయనానికే వచ్చిందో లేదా ఆమే నక్సల్స్ గుంపుకు నాయకురాలో, ఏదీ తెలియజేయకుండా ఆమె హఠాత్తుగా వెళ్లిపోవటం అతన్ని అయోమయంలో పడేసింది.

తిరిగి వచ్చేదారిలో ఓ కుగ్రామం దగ్గర నుంచుని తాను ఓ పత్రికా విలేకరి అని చెప్పుకుని అవని వివరాలు సేకరించసాగింది. నిసర్గ తనకు దానితో సంబంధమే లేనట్టు దినపత్రిక చదువుతూ కూర్చున్నాడు. పాలు అమ్మే సీతమ్మను, ''మీరు ఏం పని చేస్తారు'' అని అడిగితే ఆమె తాను కూరగాయలు పండించి అమ్ముతాననీ, రెండు గేదెలను పెట్టుకుని వాటి పాలు అమ్ముతాననీ, కొడుకు గూడు రిక్షాబండిని అద్దెకు తిప్పుతాడని చెప్పింది.

''నక్సలైట్ల వివరాలు నీకేమైనా తెలుసా?''

''లేదమ్మా. అయినా ఆ విషయాలు మాకెందుకమ్మా?''

చుట్టుపక్కల ఉన్న కొన్ని ఇళ్లలోనూ అవనికి ఇలాంటి సమాధానాలే దొరికాయి. ఆమె తిరిగొచ్చి కారులో కూర్చోగానే, ''నీవు ఇక్కడికి వచ్చిన కారణాన్ని తప్పుగా చెప్పావు'' అన్నాడు.

టిప్పణి పుస్తకాన్ని చూస్తూ ఆమె, ''నిజం చెప్పాలంటే నేను ఒకే కారణంకోసం రాలేదు'' అంది.

''చూడూ, ఇక్కడ వందమంది భూమిలేని వారుంటే, పొట్టకు, బట్టకు ఇబ్బంది పడని ఒక సన్నకారు రైతూ ఉన్నాడు. వారసత్వంగా ఆస్తులు పొందిన వారు ఇంకా తక్కువమంది ఉన్నారు''.

''అయినా నాకు ఇక్కడంతా తిరిగి చూసిన తరవాత వర్గతారతమ్యాల గురించి పోరాటం జరపవలసింది పెద్దనగరాల్లో, స్లమ్ ఏరియాలలో అనిపిస్తోంది. అక్కడ బిలంలాంటి ఇళ్లల్లో లక్షలాది మంది నివసిస్తున్నారు. బంగ్లాలలో నివసిస్తున్న ధనవంతుల జీవితశైలిని సినిమాలు, ప్రసార మాధ్యమాలు వైభవీకరిస్తాయి. ఈ అంతరాన్ని మొదట తగ్గించాలి'' అని ఆమె తనలో తాను అనుకుంటున్నపుడు నిసర్గకు ఆమె ఉద్యమ నాయకురాలిగా కనిపించింది.

మంగళూరు, చిక్కమగళూరు బస్ కనిపించగానే ''ఆపండి, నేను వెళ్లిపోతాను'' అంది.

ఆమె తెచ్చిన ఒకే ఒక బ్యాగు ఆమె వీపుకే వేలాడుతోంది. హడావుడిగా ఆమె అతడిచేతిలో ఒక చీటీ కుక్కింది. ''వస్తాను, అన్నిటికీ థ్యాంక్స్'' అంది. అతను కారు నుంచి దిగటానికి మునుపే ఆమె ఎక్కిన బస్సు కదిలింది. ఆమె తన చేతిలో పెట్టిన చీటీ విప్పి చూసాడు 'avani@gmail.com' అని ఉంది.

తన గందరగోళాలు, దుఃఖాలు, ఆదర్శాలు అన్నిటినీ చెప్పుకోవాలనుకున్నాడు. కాని ఆమె తాను ఎక్కడ ఉంటుందనే చిన్న వివరాన్ని కూడా బయటపెట్టలేదు. ఆమె ఓ పొడుపు కథలా అనిపించిందతనికి. ఆమె పువ్వుల అధ్యయనానికే వచ్చిందో, నక్సల్స్ సమస్య అధ్యయనానికే వచ్చిందో లేదా ఆమే నక్సల్స్ గుంపుకు నాయకురాలో, ఏదీ తెలియజేయకుండా ఆమె హఠాత్తుగా వెళ్లిపోవటం అతన్ని అయోమయంలో పడేసింది. ఒక్క క్షణం అతడికి అనుమానం వచ్చింది నిజంగా ఎవరైనా వచ్చారా లేక అదంతా తన కల్పనా అని. అయితే చేతిలోని చీటీ అబద్ధం కాదని చెప్పింది. నెమ్మదిగా డ్రైవ్ చేసుకుంటూ వచ్చి వంతెనమీద ఆపాడు.

పిచ్చుకలవాగు చిన్న వంతెన మీద నుంచుని, నీటినే చూస్తూ ఇక్కడ ఏదీ తార్కికంగా ఉండటానికి సాధ్యం కాదనుకున్నాడు. ఇంటికి వచ్చాక నిధి, ''ఆమె ఎక్కడ? వంట సిద్ధంగా ఉంది'' అని మొహాన్నే ప్రశ్నార్థకంగా పెట్టింది.

.....

అనువాదకుడి సెల్ : 92900 50229



అడ్డం

1. తోక తెగిన హిడింబి పుత్రుడు (4)
4. 'వందేమాతరం' వినగానే గుర్తొచ్చే ఛటోపాధ్యాయ (4)
7. తిరగబడ్డ 'పీట' (2)
8. సామెత లాంటిదే నుడితో అంతమైంది (3)
10. వెనకనుండి వినిపించిన శబ్దం (2)
11. గద్యం కానిది – అట్నుంచి (2)
13. ఇనుమును బంగారంగా మార్చే 'వేది' (3)
15. కసరత్తు (2)
16. ఇంత అందమైన జలపుష్పం ఒక రకం గజ్జిగా ఎందుకు మారిందో? – వెనకనుండి (3)
17. వడ్డిలా వినిపించే ఒక కులం (3)
18. అతి మమూలైన (2)
19. నిఘంటువు పాడె అని చెప్పినా – మనిషికి ఇది కలగడమంటే అసహ్యంతో కూడిన జలదరింపని అర్థం (3)
21. అట్నుంచి వచ్చిన 'అతిథి'కి తల లేదు (2)
23. పాండురాజు ద్వితీయ కళత్రం – కడి నుండి (2)
25. శివుడి వాయిద్యం – మొదలు లేదు (3)
27. ఈ కులపతి విశ్వవిద్యాలయాల్లో కనిపిస్తారు (2)
28. స్త్రీ నాజూకు నడుముని ఈ కీటకంతో పోలుస్తారు (4)
29. అబద్ధాలు చెప్పని రాజుకి ఈమె అర్ధాంగి (4)

నిలువు

1. కుండపై వాయించే సంగీతం (4)
2. 'దీన్ని పెట్టాడా' అంటే మోసపోవడమే (2)
3. నీటిలో పెరిగే పాచి – కిందనుండి (2)
4. శకటం (2)
5. ఉగ్రరూపం ధరించిన పార్వతి (2)
6. అల్లకల్లోలమైన 'సముద్రము' (4)
9. లలాటం (3)
12. హిందీ 'తెర' (3)
13. పతకం కాదు – కపిరాజు కొలువైన చోటు (3)
14. ఈ వరం పొందకుండా పొట్టి జడ పొడుగవదు (3)
15. కురుక్షేత్రంలో కృష్ణుడు ఎంచుకున్న వృత్తి (3)
18. హస్తరేఖలను చూసి చెప్పే శాస్త్రం (4)
20. సువాసన వెదజల్లే నీరు (3)
22. సందట్లో సడేమియా అన్నట్టు ఈ పుణ్యక్షేత్రం తమదంటున్న అరవతంబిలు(4)
24. మీది కానిది (2)
25. మగసిరిలో సంపద పోయింది (2)
26. అన్నం తినే పళ్లెం (2)
27. శివసతుల్లో ఒకరు (2)

గత వారం జవాబులు

1 నై	రో	2 జి	●	3 రా	●	4 మో	హి	5 ని
రు	●	6 రు	7 ద్ర	మ	8 దే	వి	●	నా
9 తి	10 మ	●	వం	●	హం	●	11 వ	దం
●	12 ధు	వ	●	13 గ	●	14 మీ	సం	●
15 జా	ర	●	16 ని	ర్జ	య	●	17 త	ట్టు
●	18 వా	లం	●	ము	●	19 ద్యం	సే	●
20 బో	జి	●	21 ట	●	22 గ్రీ	●	23 న	24 ట
ధ	●	25 వి	దూ	26 ష	కు	27 డు	●	క్క
28 న	లు	డు	●	ఖ్రి	●	29 కు	మా	లి

నిర్వహణ : గొరుసు

గత వారం జవాబులు

3	7	6	5	9	4	2	1	8
9	1	4	2	7	8	6	3	5
5	2	8	1	6	3	4	9	7
6	5	9	4	2	1	8	7	3
4	3	1	8	5	7	9	2	6
2	8	7	6	3	9	5	4	1
1	6	2	3	4	5	7	8	9
8	9	5	7	1	2	3	6	4
7	4	3	9	8	6	1	5	2

అంకెళి

నిర్వహణ : పి. రాఘవరెడ్డి

	3	8				5	4	
				3				
2	5		4	8	7		6	3
	2		9		4	1		
	7	4	1		3	6	5	
	1		8		6	2		
4	8		7	9	2		1	6
				4				
	9	7				4	2	

అడ్డం, నిలువులోనే కాకుండా బాక్సులో, క్రాస్‌లో కూడా 1 నుండి 9 అంకెలు ఒకసారే వచ్చేలా నింపాలి. దాదాపు సుడోకు లాంటిదే. కాని రెండు క్రాస్‌లలో కూడా రావడం ఇందులో అదనం.

పరాశర యాస్ట్రో రీసెర్చ్ సెంటర్

సెల్: 92465 82255
ఫోన్: 040-6522 5554

భూమి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశం అనే పంచభూతాలూ, అహంకారం, బుద్ధి, ప్రకృతి, పంచ జ్ఞానేంద్రియాలూ, పంచ కర్మేంద్రియాలూ, మనసూ అనే పదకొండు ఇంద్రియాలూ, శబ్ద, రూప, స్పర్శ, రస గంధాలనే ఇంద్రియ విషయాలూ కోరిక, ద్వేషం, తెలివి, సుఖం, దుఃఖం, ధైర్యం ... వీటి వికారాలూ కలిసి ఏర్పడే క్షేత్రం ... మనిషి! ఆ మనిషికి భవిష్యత్తునే దారిచూపే నేత్రం, జ్యోతిశ్శాస్త్రం!!

★★★

కృతే కార్యే కిం ముహూర్త ప్రశ్నేన?

పని ముగిసిన పిదప ముహూర్త మడగడం, జరగకూడనిది జరిగిపోయాక పరిహారాలు పాటించడం వలన ఏంటి ప్రయోజనం?

భవిష్యత్ ముందే తెలిస్తే ముప్పు నుండి తప్పించుకోవడం లేదా తగ్గించుకోవడం సాధ్యమే!

కాలః క్రీడతి గచ్ఛత్యాయుః
కాలం ఆడుకుంటూ ఉంటుంది. ఆయువు గతించిపోతూ ఉంటుంది. రాబోయే మంచి చెడ్డలు తెలిస్తే ఉన్నంతలోనే ఉన్నతంగా జీవించగలుగుతాం!

వయం భగవంతః స్యామ
మనమందరమూ భాగ్యశాలుర మవుదుముగాక!

★★★

పాఠకులు తమ భవిష్యత్తుకు సంబంధించి ఏమైనా సందేహాలుంటే ఈ క్రింది వివరాలు రాసి పంపండి.

పేరు .....
పుట్టిన తేదీ .....
పుట్టిన సమయం .....
పుట్టిన ఊరు (మండలం).....
ప్రశ్న .....

మీ ప్రశ్నలు పంపవలసిన చిరునామా
అదృష్ట రత్నజ్యోతి,
ఆంధ్రజ్యోతి దినపత్రిక
ప్లాట్ నెం.76, అశ్విని లే-అవుట్,
జూబ్లీహిల్స్, హైదరాబాద్ - 500 033.

అదృష్ట రత్నజ్యోతి

ఎన్.ఎస్.ఎన్., కాకినాడ

మా అబ్బాయి జన్మకుండలి సంపూర్ణంగా, నిర్మొహమాటంగా వివరించగలరు.

మీ అబ్బాయి జన్మకుండలి ప్రకారం– నక్షత్రం శతభిషం. కుంభరాశి.

2003 ఆగస్ట్ నుండి 2019 మే వరకూ గురు దశ.

2019 మే నుండి 2038 ఫిబ్రవరి వరకూ శని దశ.

2038 ఫిబ్రవరి నుండి 2054 నవంబర్ వరకూ బుధ దశ.

2054 నవంబర్ నుండి 2061 సెప్టెంబర్ వరకూ కేతు దశ. పిదప శుక్ర దశ.

యోగాలు : 1. భద్ర మహాపురుష యోగం. పని చేస్తుంది. ఈ జన్మకుండలి వరకూ రియల్ ఎస్టేట్ వ్యాపారానికి బాగా ఉపయోగపడుతుంది. దీనర్థం అలాంటి వ్యాపారాలూ చేయాలనుకుంటే ఈ జాతకుని పేరు ఉపయోగించుకోవాలి. 2. హంస మహాపురుష యోగం. పనిచేస్తుంది. ప్రేమ వివాహం, అందం, ఆలోచన కలిగిన భార్య రావడానికీ పనిచేయడం జరుగుతుంది. 3. రాజయోగం పనిచేయదు.

వీక్షణ : 1. ఇక్కడ బృహస్పతి లాభాన్నీ, తృతీయాన్నీ, లగ్నాన్నీ వీక్షించాలి. కానీ ఈ జన్మకుండలి వరకూ ఈ మూడు వీక్షణలూ పనిచేయవు.

2. కుజుడు షష్ఠమాన్నీ, భాగ్యాన్నీ, దశమాన్నీ వీక్షించాలి. ఈ జన్మకుండలి వరకూ ఈ మూడు వీక్షణలూ పనిచేయవు.

3. శని వ్యయాన్నీ, చతుర్థాన్నీ, సప్తమాన్నీ వీక్షించాలి. ఈ జన్మకుండలి వరకూ ఆయన వీక్షణ వ్యయం మీద పడదు. చతుర్థం మీద సగం, సప్తమం మీద పూర్తిగానూ ఉంటుంది!

ఇక్కడ శని చంద్రులకూ, బుధ శుక్రులకూ విరోధం అనివార్యం!

దిశా నిర్దేశం : 7 నుండి 23 సంవత్సరాల వరకూ నడిచే గురు దశ కారకత్వానికీ, ఆధిపత్యానికీ తగ్గట్టుగా విద్యనిస్తుంది. ఇంజినీరింగ్‌కీ, కెమిస్ట్రీకీ మధ్య రేస్ నడుస్తుంది. అయితే చివరికి చేసేది ఇంజినీరింగే.

అయితే ఈ గురు దశలో 2017 జనవరి నుండి 2019 మే మధ్య ఒక స్థిరాస్తి ఏర్పడే సమయం. కనుక ఇది తల్లిదండ్రులకు ఉపయోగపడుతుంది. అయితే ఇక్కడ ప్రాపర్టీ అమరితే మాత్రం విద్య కొంచెం కుంటుబడుతుంది. ఏదిఏమైనా ఈ పీరియడ్‌లో రాహువుకు గట్టి రెమిడీస్ పాటించాలి.

ఇక శని దశ... 23 నుండి 32 సంవత్సరాల మధ్య నడిచే దశమ శని యొక్క దశ. ఇలా వయసులో రావడం అదృష్టమే. శనిలో శని మినహాయిస్తే అంతా యోగించేదే. దీనికి సునఫా యోగం, పర్వత యోగం, వేశి యోగం ఇవన్నీ తమ వంతు సహకారాన్ని అందించడం జరుగుతుంది. అయితే శని దశ ఉద్యోగాన్నిస్తుందా, వ్యాపారాన్నిస్తుందా అన్నది ఇక్కడ మిలియన్ పౌండ్ల ప్రశ్న! నిజానికి శని దశ ప్రాపర్టీస్‌కి సంబంధించిన వ్యాపారాన్నివ్వాలి. ప్రాపర్టీస్ తీసుకోవడం, అమ్మి తిరిగి సొమ్ము చేసుకోవడం అనే కాంబినేషన్ ఉండి శనిశుక్రులు సబార్డినేషన్ ఇవ్వడానికి నిరాకరించడం వ్యాపార స్థానాధిపతిని కూడా శుక్రుడు కంట్రోల్ చేయడం స్వతంత్ర వృత్తికి సోపానంగా పనిచేసే అంశం. అయితే ఉద్యోగ స్థానాధిపతీ, ధనాన్ని సృష్టిస్తున్న అధిపతికి ధనస్థానంతో సంబంధం ఏర్పడడం తిరిగి సబార్డినేషన్‌ని సూచిస్తుంది. కనుక ఈ జాతకుడు ఉద్యోగం వ్యాపారం రెంటిలోనూ నెగ్గుకు రావడం ఉంటుంది. ఎప్పుడు కానీ పూర్తి స్థాయి వ్యాపారంలోకి వచ్చినప్పుడు తన వ్యాపారంలో తానే ఒక ఉద్యోగిగా ఉండాలి. అంటే తన పేరు మీద ఉండకూడదు.

ఏదిఏమైనా 2022 మే నుండి యోగాలు కార్యరూపంలోకి వస్తాయి. పర్వత యోగం వల్ల ఉంటే చికాకులే తప్ప కృంగదీసే కష్టాలు ఉండవు. ఎందుకంటే గత జన్మలో పెద్దగా శాపాల్లేని జీవితం. అయితే ఈ జన్మలో కుజుని కారణంగా కోపం ఆవేశం. హి ఈజ్ సో బాసీ సమ్‌టైమ్స్! అందర్నీ శాసించేయాలన్న ఉద్రేకం. అయితే ఈ వైనం అందరితో వైరం తెస్తుందన్నది ఎప్పటికో తెలుస్తుంది. అది ఆరోగ్యం మీద పడుతుంది. నీచ పట్టిన రవి వలన దాని ప్రభావం కొంచెం గట్టిగానే ఉంటుంది. అయితే పరివర్తన యోగం వలన రవి నీచత్వం చాలా వరకూ భంగమయింది. పరివర్తన తృతీయంతో జరిగిందీ అంటే ఈ జాతకునిలో ఒక నాటికి ఎంతో కొంత పరివర్తన వస్తుంది. అది శనిలో శుక్రునిలో... అంటే 2026 జనవరి నుండి 2029 మార్చ్ మధ్య!

ఇక వివాహం. గత జన్మ సంబంధం. ప్రేమ వివాహం. అర్థం చేసుకునే భార్య. ఇద్దరిలోని కిండ్రెడ్ స్పిరిట్‌ని ఇద్దరూ గ్రహించగలగడం. స్త్రియః శ్రియో గృహస్యోక్తాః ఇంటికి లక్ష్మి ఇల్లాలే అని నిరూపించే భార్య!

భవిష్యత్తులో ఈ జాతకుడు చాలా సాధించాక ''టు వాట్ డూ యూ ఓ యూర్ సక్సెస్?'' అని ఎవరైనా అడిగితే ఠక్కున ''నా భార్యకి!'' అని సమాధానం చెప్పేంత గత జన్మ బంధం, గత జన్మ రుణం, గత జన్మ స్నేహం! బట్ అన్ ది ఫ్లిప్‌సైడ్...

కళ్యాణ ఘడియలు 2024 మార్చ్ నుండి ఆగస్ట్ మధ్య. తిరిగి 2035 ఆగస్ట్ నుండి 2038 ఫిబ్రవరి మధ్య మళ్ళీ ఏ స్త్రీతోనూ పరిచయం పెట్టుకోకూడదు. అలాగే దీనికి మరో రెమిడీ బిజినెస్‌లో ఆఫ్ షూట్ ప్రారంభించడం.

ఏదిఏమయినా అతి కోపం, ఎప్పుడూ రెండో వివాహానికి వెళ్ళాలనుకోవడం. అలాంటి భార్య ఉండీ ఇలాంటి ఆలోచన చేయడం... బ్యాలెన్స్ లేక పోవడం.

ఒక చెట్టుకు ఐదారు కొమ్మలుంటే అన్నీ అన్ని వైపులకూ విస్తరించుకుంటాయి... 'బ్యాలెన్స్' కోసం!

బ్యాలెన్స్ మీద చెట్టుకున్న పాటి అవగాహన మనిషికుండదు. అందుకే అన్ని అవస్థలు!

విచక్షణ మీద పట్టు సాధించగలిగితే జీవితం వాల్మీకి కలం నుండి జాలువారిన శ్లోకం! లేక పోతే శోకం!! లకారో లుప్యతే!!!

Advt

పొట్ల అత్తారిల్లు మనదే

★ ముత్తేవి రవీంద్రనాథ్

'పొట్లకాయకు రాయి కడితే చక్కగా అవుతుంది కాని కుక్క తోకకు కడితే ఏం లాభం?' అని సామెత. పెరిగే పొట్లకాయ వంకర లేకుండా సాపుగా పెరగడం కోసం దాని చివర ఒక చిన్న రాయి కడతారు. స్ప్రింగులా చుట్టలు చుట్టుకుని ఉండే పొట్ల పిందె ఆ రాయి బరువుకి నిటారుగా సాగుతుంది. పొట్లలో ప్రధానంగా గుజ్జు పొట్ల (లింగ పొట్ల), చేతి పొట్ల (చేదు పొట్ల) అని రెండు రకాలు. చేదు పొట్లనే అడవి పొట్ల అని కూడా అంటారు. మనం కూరగాయగా వాడుకునే గుజ్జు లేక లింగ పొట్లకాయల్లోనే ఒకటి బారుగా ఉండే రకం. మరొకటి పొట్టిగా, కొంచెం లావుగా ఉండే రకం. ఈ రెండో రకాన్ని 'పిచ్చుక పొట్ల' అంటారు. ఈ పొట్ల గాథేమిటో చూద్దాం.

సంస్కృతంలో గుజ్జు పొట్ల తీగను 'చిచిణ్డా' అంటారు. వెన్నెల రాత్రుల్లో బాగా ప్రకాశిస్తుంది కనుక పొట్ల తీగను 'జ్యోత్స్నీ' అని కూడా అంటారు. తెల్లని దీని పూలు జాలము (వల)లా ఉంటాయి కనుక పొట్ల తీగను 'జాలీ' అనీ అంటారు. సంస్కృతంలో దీనికి 'స్వాదు పటోలః' అనే పేరు కూడా ఉంది. ఇక చేదు పొట్ల యొక్క వేగంగా వ్యాపించే స్వభావాన్ని బట్టి దాన్ని 'పటోలః' అనీ; చేదుగా ఉంటుంది కనుక 'తిక్తకః' అనీ; తింటే దేహ పటుత్వం కలుగుతుంది కనుక 'పటుః' అనీ అంటారు. సంస్కృత శబ్దం 'పటోల' నుంచి 'పొట్ల' శబ్దం ఏర్పడింది. పిచ్చుక పొట్ల తీగను 'పటోలికా' అంటారు.

మనం ముందుగా గుజ్జు పొట్ల గురించి తెలుసుకుందాం. దీనిలోని రెండు రకాల్లో పొడుగు పొట్లను హిందీలో 'చాచ్చిణ్డా' అనీ, పిచ్చుక పొట్లను 'పరవల్' అనీ అంటారు. ఇక ఇంగ్లీష్‌లో పాము వంటి దాని ఆకారాన్ని బట్టి పొడుగు పొట్లను 'స్నేక్ గోర్డ్' (Snake gourd) అంటారు. మొనదేలిన కాయల్ని బట్టి పిచ్చుక పొట్లను 'పాయింటెడ్ గోర్డ్' అంటారు. దోస, సొర, బీర తీగల్లాగే పొట్ల తీగ కూడా కుకుర్బిటేసీ కుటుంబానికి చెందినదే. పొడుగు పొట్ల తీగ శాస్త్రీయ నామం ట్రైకోసాంతెస్ యాంగ్వినా (Trichosanthes anguina). గ్రీకు భాషలో 'త్రిక్స్' అంటే వెంట్రుకలు. 'యాంథోస్' అంటే పువ్వు. తెల్లని పొట్ల జాతి పూల రేకులకు ఉండే వెంట్రుకల వంటి జూకాల కారణంగానే ట్రైకోసాంతెస్ అనే పేరు వచ్చింది. ఈ జూకాల కారణంగానే పొట్ల పూలు చూడడానికి వలల్లా అనిపిస్తాయి. అందుకే పొట్ల తీగకు 'జాలీ' అనే సంస్కృత పేరు కూడా వచ్చింది. యాంగ్వినా అంటే 'పాములా ఉండే' అని అర్థం. ఇక పిచ్చుక పొట్ల శాస్త్రీయ నామం ట్రైకోసాంతెస్ డయోయికా. డయోయికా అంటే 'మగపూలు, ఆడపూలు వేర్వేరు మొక్కలకు పూసే' అని అర్థం. పొడుగు పొట్ల రకంలో ఆడ పూలు, మగపూలూ ఒకే తీగకు ఉంటే పిచ్చుక పొట్ల రకంలో మగ, ఆడ పూలు వేర్వేరు మొక్కలకు ఉంటాయి.

పొట్ల పూచుక్క

పొడుగు పొట్ల స్ప్రింగుల వంటి టెండ్రిల్స్ సాయంతో ఎగబాకే సన్నని ఏకవార్షిక తీగ మొక్క. ఆకులు పల్చగా, హృదయాకారంలో ఉండి, లోతైన నీలి కలు కలిగి ఉంటాయి. తెల్లని దీని పుష్పాలు ఏకలింగ పుష్పాలు. అంటే ఆడ పూలు, మగ పూలు వేర్వేరుగా ఉంటాయి. ఒకే తీగపై మగపూలు గుత్తిగానూ ఆడ పూలు ఒంటరిగానూ ఉంటాయి. పొట్ల పూలు పై నుంచి చూస్తే నక్షత్రం ఆకారంలో ఉంటాయి. వ్యోమంలోని పుష్యమీ నక్షత్ర మండలం పొట్ల పువ్వులా ఉండే కారణంగా దాన్ని 'పొట్ల పూచుక్క' అంటారు. కర్కాటక రాశిలోని మూడు నక్షత్రాల్ని ఉమ్మడిగా పుష్య నక్షత్ర మండలం అంటారు. పుష్య (తిష్య) మాసాన్ని 'పొట్ల పూచుక్క నెల' అని కూడా అంటారండుకే. పొట్లకాయలు పామల్లూ ఉండి, పది పదిహేను అడుగుల పొడవు, మూడు-నాలుగు అంగుళాల వరకు వెడల్పు (మందం) కలిగి మెలితిరిగి ఉంటాయి. లేతగా ఉన్నప్పుడు కాయలు ఆకుపచ్చగానో, తెల్లగానో, ఒక్కోసారి చారలు కలిగో ఉన్నా, పండితే అవి కాంతివంతమైన కాషాయ వర్ణానికి మారతాయి. పండు లోపలి గుజ్జులో చాలా విత్తనాలుంటాయి. అవి గట్టిగా పసుపు, గోధుమ వన్నెల మిశ్రమ వర్ణంలో ఉంటాయి.

పిచ్చుక పొట్ల అడవి మొక్కగా అస్సాం, పంజాబ్, ఉత్తర భారతదేశమంతటా కనిపిస్తుంది. ఉష్ణ ప్రాంతాల న్నిట్లో దీన్ని సాగు చేస్తారు కూడా. ఆడ, మగ మొక్కలు వేర్వేరుగా ఉండడం, కాయల ఆకారం పొడవులో ఉండే తేడా మినహా మిగిలిన అన్ని విషయాల్లో పిచ్చుక పొట్ల దాదాపుగా పొడుగు పొట్ల మొక్కను పోలి ఉంటుంది. అయితే పిచ్చుక పొట్ల బహువార్షిక మొక్క. దొండ లాగే పిచ్చుక పొట్ల కూడా వేరు ద్వారా వ్యాపిస్తుంది.

ఎక్కడినుంచొచ్చింది?

పొట్ల జాతి ఆసియాలోని అత్యుష్ణ ప్రాంతాల్లో విస్తారంగా పెరుగుతుంది. తూర్పు ఆఫ్రికా, ఆస్ట్రేలియా, పాలినేషియా (పసిఫిక్ మహాసముద్రంలోని 180వ మెరిడియన్‌కు తూర్పున ఉన్న హవాయి, సమోవా, టోంగా మొదలైన దీవుల సముదాయం)లలోనూ ఈ జాతి విస్తరించింది. భారతదేశంలో కనిపించే ఇరవైకి పైగా ఉపజాతులలో రెండు మాత్రమే కూరగాయల కోసం పెంచబడుతున్నాయి. మిగిలినవన్నీ అటవీ జాతులు. ప్రాచీన భారతీయ సాహిత్యంలో పిచ్చుక పొట్ల 'పటోలికా' అనీ, పొడుగు పొట్ల 'స్వాదు పటోల' అనీ వ్యవహరించబడ్డాయి. క్రీ.శ. 15వ శతాబ్దానికి చెందిన శ్రీనాథ మహాకవి తన 'కాశీ ఖండం' కావ్యంలో పొట్లకాయల్ని 'పటోలికా' అంటూ ప్రస్తావించాడు.

పొట్లూరు, పొట్లపాడు, పొట్లదుర్తి మొదలైన ఊళ్ళ పేర్లు, పొట్లూరి, పొట్లపాటి మొదలైన ఇళ్ళ పేర్లు తెలుగు ప్రాంతంతో పొట్లకున్న ప్రాచీన అనుబంధాన్ని తెలుపుతున్నాయి. దక్షిణ ఆసియా, ఆగ్నేయాసియాలలోని అత్యుష్ణ ప్రాంతాల్లో ఈ మొక్క జన్మించిందనీ, బహుశా భారతదేశమే దీని జన్మభూమి అయివుంటుందనీ కొందరు శాస్త్రజ్ఞుల భావన. మరికొందరు పొట్ల, పిచ్చుక పొట్ల భారతదేశంలో చాలా ప్రాచీనకాలం నుంచి పెంచుకోబడుతున్న రకాలే అయినా, వీటన్నిటికీ మూలమైన చేదు పొట్ల (ట్రైకోసాంతెస్ క్యుక్యు మెరైనా) జన్మస్థలం మాత్రం మలేషియా అని భావిస్తున్నారు. క్యుక్యుమెరైనా అంటే కుకుంబర్ (దోసకాయ)ను పోలిన అని అర్థం. ఇంగ్లీష్‌లో కుకుంబర్ అనే దాన్నే లాటిన్ భాషలో 'క్యుక్యుమిస్' అంటారు. దోస, పుచ్చ, సొర, బీర మొదలైన మొక్కలు జన్మించిన ఈ జాతి నుంచి పొట్ల జాతి వేరుపడి ప్రత్యేకమైన జాతిగా రూపొందడం చేదు పొట్లతోనే ఆరంభమైన కారణంగా మనం పొట్ల జాతి మూల జన్మస్థానం మలేషియా అనే భావించాల్సి ఉంటుంది. చరిత్ర పూర్వ యుగాల్లోనే పొట్ల భారతదేశంలో కుదురుకున్న కారణంగా మనం భారతదేశమే పొట్ల జాతి జన్మస్థలమని ఇంతకాలంగా భావిస్తూ వచ్చాం.

పెంచడం ఇలా...

కూరగాయగా పొట్లకాయకు దక్షిణ భారతదేశంలో విపరీతమైన ఆదరణ ఉంది. ఉత్తర భారతదేశంలో పొట్లకు ఈ స్థాయిలో ఆదరణ లేదు. అక్కడి ప్రజలు పెరటి దొడ్లలోనే పొట్ల పాదులు పెట్టుకుంటారు. పొలాలల్లో పొట్ల సాగు ఉత్తర భారతదేశంలో చాలా అరుదు. దక్షిణ భారతదేశంలో పొట్లకున్న విపరీతమైన డిమాండ్‌ని బట్టి రైతులు పొట్లను పెద్దయెత్తున పొలాల్లో సాగు చేస్తారు. 'వైట్ లాంగ్', 'గ్రీన్ లాంగ్' రకాల పొట్లకు రైతుల్లో మంచి ఆదరణ ఉంది. తమిళనాడు రైతులు 'పన్నీ పుదలే' 'ఆడుతురై' రకాల సాగుకు ఎక్కువగా ఇష్టపడతారు. నదీ తీరాల్లో వరదకు కొట్టుకొచ్చిన ఒండ్రు మట్టిలో పొట్ల మొక్కలు ఏపుగా పెరుగుతాయి. ఫిబ్రవరి చివరి నుంచి జూలై చివరి వరకు పొట్లను పంటగా వేసుకుంటారు. పొట్ల పండు నుంచి సేకరించిన విత్తనాలను బాగా ఎండబెట్టి, పేడలో కలిపి పిడకలుగా కొట్టి నిల్వ ఉంచుతారు. సాధారణంగా పొట్ల విత్తనాలు ఏడు నుంచి పది రోజుల్లోపు మొలకెత్తితే, ఇలా పేడలో నిల్వ ఉంచిన విత్తనాలు మరికొంచెం త్వరగా, బాగా మొలకెత్తుతాయి. పొట్ల తోటలో తీగలకు పందిళ్ళు వేయడం తప్పనిసరి. ఒక పాదులో విత్తుకున్న మూడు లేక నాలుగు విత్తనాల నుండి మొలిచిన మొక్కల్లో బలహీనమైన వాటిని తొలగించి, బలమైన ఒక్క మొక్కనే ఉంచుకోవాలి. తోటలోని మొత్తం పిచ్చుక పొట్ల మొక్కల్లో కనీసం నాల్గవ వంతు మగ మొక్కలు ఉండేట్లు చూసుకోవాలి. అప్పుడే పరపరాగ సంపర్కం సక్రమంగా జరిగి అధిక దిగుబడి వస్తుంది. పొట్ల అతివేగంగా పెరిగే కారణంగా, కేవలం ఏడెనిమిది వారాల్లో లేత పొట్లకాయలు కోతకొస్తాయి. ఆరు వారాల పాటు దిగుబడి వస్తూనే ఉంటుంది. ప్రతి మొక్కకూ ఒక్కొక్కటీ సుమారు కేజీ బరువున్న కాయలు 50 వరకూ కాస్తాయి. విత్తుకున్న రకాన్ని బట్టి, బలాన్ని బట్టి ఐదు కేజీల బరువున్న కాయలు కాసే సందర్భాలూ ఉంటాయి. సాధారణ పరిస్థితుల్లో హెక్టారుకు వంద క్వింటాళ్ళ వరకూ దిగుబడి ఉంటుంది. వచ్చి రొట్ట, పేడ ఎరువూ వాడుకుంటే దిగుబడులు మరికొంత ఆశాజనకంగా ఉంటాయి. హెక్టారుకు 670 క్వింటాళ్ళ పొట్లకాయలు పండించిన ఆదర్శ రైతులూ ఉన్నారు.



ప్రయోజనాలు

పొట్లకాయ ముక్కలుగా కోసి ఉడికించి, ఆ ముక్కలతో చేసే వేపుడు, పాలుపోసి వండే కూర, పొట్లముక్కల్ని వేయించి చేసే రోటి పచ్చడి, పొట్లకాయ పులుసు, పొట్లకాయ ముక్కలు వేసిన సాంబారు- ఇవన్నీ మనం తరచూ తినేవే. పొట్ల ముక్కల్ని ఉడికించి కంది లేక పెసరపప్పుతో వేయించి చేసే పొడి కూర పంక్తి భోజనాల్లో ఓ స్పెషల్ ఐటెం. ఉల్లి, అల్లం ముక్కలు బాగా దట్టించి, కొత్తిమీర, నిమ్మరసం జోడించి చేసే పొట్లకాయ పెరుగు పచ్చడి (రైతా) కోసం ఉవ్విళ్ళూరనివారు అరుదనే చెప్పాలి. వర్షాకాలంలో వేడి వేడి పొట్లకాయ బజ్జీలు వండుకు తింటారు కొందరు. తేలిగ్గా జీర్ణమయ్యే కూరగాయ అయినందున జబ్బుపడి కోలుకుంటున్న వారు తినదగిన పథ్యపు కూరల్లో పొట్లదే అగ్రస్థానం. పొట్లకాయలో ఖనిజ లవణాలు, విటమిన్లు (సి మినహా) పుష్కలంగా ఉన్న కారణంగా అది ఆహారపరంగా విలువైనది. పొట్ల ఆకలిని పెంచుతుంది. అగ్నిమాంద్యాన్ని పోగొడుతుంది. పొట్ల వేళ్ళు, విత్తనాలు పొట్టలోని క్రిములను వెడలింపజేస్తాయి. నీళ్ళ విరేచనాలను అరికడతాయి. సవాయి రోగం (సిఫిలిస్) వంటి భయంకరమైన సుఖ వ్యాధులకు పొట్ల వేళ్ళు, విత్తనాలు దివ్యౌషధాలు. పొట్టలోని క్రిముల్ని నాశనం చేసేదిగానూ, విరేచనకారిగానూ, వాంతులు కలిగించేదిగానూ పొట్లకు ఫిలిప్పీన్స్‌లో మంచి గుర్తింపు ఉంది. టొమాటో పళ్ళలో విష పదార్థాలు ఉన్నాయని ఒకప్పుడు మూఢంగా నమ్మినట్లే, కొందరు పొట్ల, కోడిగుడ్డు కలిపి కూర వండుకుంటే అది విషపూరితం అవుతుందని, పొట్ల తింటే పుప్పొడి ఎలర్జీ వస్తుందనీ మూఢంగా నమ్ముతున్నారు. అయితే నేటివి రకూ ఈ నమ్మకాలు వేటికీ శాస్త్రీయపరమైన ఆధారాలు లేవు. పిచ్చుక పొట్లకు కూడా ఎన్నో వైద్యపరమైన ప్రయోజనాలున్నాయి. ముఖ్యంగా కాన్సర్ రోగులకు పిచ్చుక పొట్ల చాలా మంచిది.

ఇక చేదు పొట్ల (చేతి పొట్ల లేక అడవి పొట్ల) కూడా ఎన్నో వైద్యపరమైన ప్రయోజనాలున్న మొక్క. ఇది మలబార్ ప్రాంతంలో ఎక్కువగా కనిపిస్తుంది. దీని వేళ్ళు విరేచనకారిగా, ఆకుల పసరు వాంతిని కలిగించేదిగా, విత్తనాలు క్రిమిసంహారకాలుగా పేరొందాయి. బట్టతలకు చేదు పొట్ల ఆకుల రసం రాస్తే వెంట్రుకలు మొలుచుకొస్తాయని డా. కె.యం. నడ్కర్ణీ తన 'ఇండియన్ మెటీరియా మెడికా'లో పేర్కొన్నారు. చేదు పొట్ల జ్వర హారిణిగా కూడా ప్రసిద్ధి. చేదు పొట్ల ఆకులకు ధనియాలు చేర్చి కషాయం కాచి పుచ్చుకుంటే జ్వరాలు పోతాయి. అజీర్తి కారణంగా వచ్చే జ్వరాల నుంచి తక్షణం ఉపశమనం లభిస్తుంది.

ఇదండీ పొట్ల గాథ.

రచయిత సెల్ : 98491 31029

'చేదు' కథలు

తల్లావజ్జల పతంజలి శాస్త్రి 'నలుపెరుపు'లోని కథలు చదివితే మరో పతంజలి (కె.ఎన్.వై.) అన్న 'తేనె ఈ రానినవాడి గుండెలో ఉంది కాబట్టే ఇంత చేదు కథ పుట్టింది' వాక్యం అక్షర సత్యం అన్పించింది. చాలా కథలు చదువుతూ ఉంటే గుండె పిండేసినట్టు అయింది. ప్రపంచం ఇంత అమానవీయంగా ఉందన్న స్పృహ మరోసారి నిస్సత్తువకు గురిచేసింది. రచనల్లోని చేదు వెనక రచయితలోని తీపి కారణం అర్థమయింది.

సెజ్‌లు, అవి బతుకు లాగేస్తున్న తీరు, భక్తిని ఓ వ్యూహంలా వాడుకునే బలవంతుల చాతుర్యం; కాస్త భద్ర జీవితం గడుపుతున్నాం అనుకుంటున్న వాళ్ళు కూడా ప్రభుత్వ ప్రత్యక్ష, పరోక్ష దోపిడీకి గురయ్యే తీరూ; మారే అవసరాల రీత్యా మారే మానవ సంబంధాలు... అన్నీ ఆధునిక జీవితానికి చిత్రిక పట్టేవే! రాజకీయుల జీవితాల్లోని నీడల్నీ, సగటు జీవితాల్లోని రాజకీయ చేదుల్నీ అద్భుతంగా ఒడిసి పట్టుకోవడం ఈ కథల్లో ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. ప్రతి కథా చదివిస్తుంది.

'జై' అనే మొదటి కథ మాత్రం కొంచెం 'odd man out' లా అనిపించింది. అది లేకపోయినా ఈ సంకలనానికేమీ నష్టం ఉండేది కాదు.

ఆయన వర్ణనలు వర్ణనాతీతం. 'సముద్రంలో స్నానం చేసి వచ్చాడేమో పైన చంద్రుడు శుభ్రంగా మెరుస్తున్నాడు', 'మెరుపు లాంటి జలదరింపు అందరి వీపుల్లోంచి పాకి కళ్ళలోంచి వెళ్ళిపోయింది' లాంటి వాక్యాలు అద్భుతం అనిపిస్తాయి. కథల్లోని పాత్రల జీవితం మనస్సు చివుక్కు మనిపిస్తున్నా, కొండొకచో కంట నీరు తెప్పిస్తున్నా తమాయించుకుని ముందుకు సాగిపోయేలా చేస్తుంది ఆయన శైలి.

నలుపెరుపు, తల్లావజ్జల పతంజలి శాస్త్రి
పేజీలు : 98, వెల : రూ.100

'మన కాలం' నాయకుడు

'రాజనీతిజ్ఞత చాలా గొప్పది. రాజకీయం తుచ్ఛమైనది' అని చాలాసార్లు విని వున్నా, ఈ భావాన్ని పటాపంచలు చేసింది తల్లావజ్జల పతంజలి శాస్త్రి 'వీరనాయకుడు'. రాజకీయం ఎంత కత్తిమీద సామో, ఎన్ని భౌతిక సుఖ త్యాగాలు, వ్యక్తిగత భావజాల పరిత్యాగాలు అవసరమో వీరనాయకుడి పాత్రలో ద్యోతకమయింది. చాణక్యుడి రాజనీతి అడుగడుగునా కనిపిస్తుంది వీరనాయకుడి రూపంలో. కార్యసాధకుడు లోకరీతిలోని ఖ్యాతికి లొంగిపోకుండా, 'మంచితనానికి' బానిస అవకుండా, అంతిమ లక్ష్యం (అది ఎలాంటిదైనా) కోసం కృతనిశ్చయంతో ముందుకు సాగడం నేను జర్మనీకి చెందిన Herr Schindler (షిండ్లర్స్ లిస్ట్ కథానాయకుడు)లో చూశాను. హిట్లర్ మృత్యుపాశం నుంచి ఎంతో మంది యూదులను రక్షించిన షిండ్లర్ సామాన్య, మధ్యతరగతి విలువలను పూచిక పుల్లలా చూశాడు. అనుకున్నది, నమ్మింది సాధించాడు. వీరనాయకుడి కార్యాలూ, కృత్యాలూ షిండ్లర్‌ను తలపించాయి అక్కడక్కడా.

సమకాలీన రాజకీయ నాయకులు సైతం ఎందరో కనిపించారు వీరనాయకుడిలో. ఎప్పుడో తొమ్మిదో తరగతిలో చదివిన నాన్ డిటైల్డ్ నవలలు గుర్తొచ్చాయి వీరనాయకుడు చదువుతూ ఉంటే. ఎందరో చరిత్రకారుల రచనలు పలకరించిపోయాయి. శాస్త్రిగారి అనితర సాధ్యమైన శైలి ఏకబిగిన చదివించింది. మచ్చుకి కొన్ని...

★ ''సంతృప్తి, నమ్మకం, విధేయత తెలివిగా ఇచ్చి పుచ్చుకోవడాల మీద ఆధారపడి ఉంటుందని నమ్ముతాడతను. అలాగే రాజ్యవ్యవస్థ కూడా అదే ఆధారంగా, యిరుసుగా నడుస్తుందని అతని నమ్మకం. కానీ వీరనాయకుడి నమ్మకాలు ఎప్పుడూ ఉద్రేకాల మీద ఆధారపడి ఉండవు.''

★ ''రాజనీతిలో అవకాశాల కోసం వేచి ఉండడం అమాయకత్వం. అవకాశాన్ని సృష్టించుకోవాలి.''

★ ''అతి ముఖ్యులైన రాజోద్యోగులు ఆయన ఆంతరంగికులు. గ్రామాలలో వారికి పంట భూములు ఏర్పడ్డాయి. భూమిలో పెనవేసుకుపోయే విశ్వాసం వీరనాయకుడికి తెలియనిది కాదు.''

★ ''అధికారానికి ఎరువు కండబలం కాదు, సంపద. బండికి ఇరుసు మాదిరి సంపద పనిచేస్తుంది. సంపద సృష్టించాలి ముందు.''

రాజకీయాలలో ఉన్నవారూ, రాజకీయాల్లోకి రావాలనుకుంటున్నవారూ, రాజకీయాలంటే విరక్తి చెందుతున్నవారూ– అందరూ చదివి తీరాల్సిన, లైబ్రరీలో ఉంచుకోవాల్సిన పుస్తకం ఇది. కృతజ్ఞతలు, అభినందనలు – శాస్త్రిగారికి!

వీరనాయకుడు, తల్లావజ్జల పతంజలి శాస్త్రి
పేజీలు : 85, వెల : రూ. 50

శ్రీశైలేరెడ్డి పంజగుల
ప్రతులకు : ప్రముఖ పుస్తక కేంద్రాలు

ఆలస్యమయినా అవసరమే

ఇది విలువైన చరిత్ర అని తెలిసి కూడా దాన్ని గ్రంథస్థం చేయడంలో మనం చూపే అలసత్వం చూస్తే ఒక్కొక్కసారి చాలా ఆశ్చర్యమేస్తుంది. తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న, సహకరించిన, అసువులు బాసిన గుంటూరు జిల్లా కామ్రేడ్ల గురించిన పుస్తకం 64 ఏళ్ళ తర్వాత మరో తెలంగాణ ఉద్యమం తీవ్రంగా నడుస్తున్న సమయానికి గాని బయటికి రాకపోవడం దురదృష్టకరం. అదెలాగున్నా చాలామంది సహకరిస్తేనే ఇప్పుడైనా ఈ సమాచారం పుస్తక రూపం ధరించిందనేది తెలుస్తోంది. 400 మందికి పైగా ఆనాటి కామ్రేడ్ల జీవిత విశేషాలను సేకరించడం ఎంతటి పని! వాళ్ళు చేసిన పని, ప్రాంతం, దాని ప్రభావం ఇవన్నీ తెలుసుకోవడం ఒక పెద్ద పరిశోధనే. వేరే ఎన్నో విశ్లేషణలకు, చరిత్ర రచనకు ఉపయోగపడే గొప్ప ముడిసరుకు ఇదంతా.

అమరవీరులు, ఉద్యమయోధులు, ఎర్రజెండా నీడలో అని మూడు భాగాలుగా విభజించారు ఈ పుస్తకాన్ని. మొదటి కోవలోకి వచ్చేవారి గురించి వేరే కమ్యూనిస్టు పుస్తకాలలో కూడా ఎంతో కొంత వచ్చాయి కాని మిగతా రెండు కోవల్లోకి వచ్చేవారి గురించి ఎక్కడా పెద్దగా వచ్చి ఉండే అవకాశం లేదు. వారి జీవితాలను, రాజకీయ సేవలను కూడా రికార్డు చేయాలన్నది మంచి ఆలోచన. 600 పేజీలకు పైగా ఉన్న ఈ పుస్తకానికి సంపాదకత్వం వహించడం నిజంగా పెద్ద బాధ్యత. సంపాదకులు ముగ్గురూ అభినందనీయులు.

గుంటూరు జిల్లా కమ్యూనిస్టు వీరులు,
సంపాదకులు : సి.హెచ్. హరిబాబు, ప్రొ. ఎం.వి.ఎస్. కోటేశ్వరరావు, బి. సుధాకిరణ్
పేజీలు : 642, వెల: రూ. 300, ప్రతులకు : ప్రజాశక్తి బుక్‌హౌస్

'పింగళి'పై అరుదైన అధ్యయనం

ఒకప్పుడు జంట కవిత్వం తెలుగు సాహిత్యంలో వినూత్న పోకడగా, ప్రయోగంగా ఉండేది. ఈ సాహితీ ప్రయోగానికి తిరుపతి వెంకట కవులు ఆద్యులు. ఆ తరువాత కొప్పరపు సోదరులు, రామకృష్ణ కవులు వంటివారు జంట కవులుగానే ప్రసిద్ధులు. ఇదే కోవలో పింగళి లక్ష్మీకాంతం, కాటూరి వేంకటేశ్వరరావులు కూడా సాహితీ ప్రపంచాన్ని ఏలినవారే. పింగళి, కాటూరి జంట కవులకు తిరుపతి వేంకట కవులు గురువులు. నిజానికి ఇందులో ప్రతి కవీ జంటగా ఎంత ప్రతిభావంతులో ఒంటరిగానూ అంతే ఉద్దండులు. 1894లో కృష్ణాజిల్లా ఆర్తమూరు గ్రామంలో పుట్టి పెరిగిన పింగళి 1972లో కన్నుమూశారు.

ప్రస్తుత గ్రంథ రచయిత పింగళి వేంకట కృష్ణారావు కొన్నేళ్ళ (1992) క్రితం ఇదే విధంగా కాటూరి వారి కావ్య సమాలోచనం కూడా చేశారు. ఈ జంట కవులతో అతి సన్నిహితంగా మెలగిన కృష్ణారావు పింగళి పుట్టు పూర్వోత్తరాల నుంచి ఆయన సాహితీ వ్యవసాయం వరకూ ప్రతి పరిణామాన్నీ ఇందులో కూలంకషంగా వివరించారు. లక్ష్మీకాంతం వ్యక్తిత్వానికి చక్కగా అద్దం పట్టిన గ్రంథం ఇది. లక్ష్మీకాంతం, కృష్ణారావులది ఒకే ఇంటి పేరయినప్పటికీ ఇద్దరికీ బంధుత్వమేమీ లేదు.

లక్ష్మీకాంతం ఆంధ్ర విశ్వవిద్యాలయంలో, తిరుపతి శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో కూడా ఆంధ్ర విభాగానికి అధిపతిగా పనిచేశారు. ఆయన ఆంధ్ర విశ్వవిద్యాలయంలో తెలుగు విభాగాధిపతిగా పనిచేస్తున్నప్పుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ వైస్ ఛాన్సలర్‌గా ఉన్నారు. ఆయన స్వయంగా వచ్చి లక్ష్మీకాంతంగారి క్లాసులో ఓ మూల కూర్చుని పాఠాలు వినేవారంటే, బోధనలో లక్ష్మీకాంతంగారి ప్రతిభ ఏ స్థాయిలో ఉండేదో అర్థం చేసుకోవచ్చు. వాస్తవానికి లక్ష్మీకాంతంగారి బోధన తీరు గురించి తెలుసుకునే రాధాకృష్ణన్ ఆయనను ఏరి కోరి పిలిపించుకున్నారు.

లక్ష్మీకాంతంగారు తెలుగు సాహిత్యంలో స్పృశించని ప్రయోగం లేదు. ఆ జంట కవులు కలిసి రాసినవి 'తొలకరి', 'సౌందరనందము.' మొదటిది ఖండ కావ్య సంపుటి కాగా రెండవది కావ్యం. ఈ రెండు గ్రంథాలు ఈ కవులకు బాగా పేరు తెచ్చిపెట్టాయి. పైగా ఇందులో సౌందరనందము ఆధునిక పంచ కావ్యాలలో ఒకటిగా స్థిరపడింది. ఈ గ్రంథాల రచనలో ఎవరి భాగం ఎంత అని చెప్పడం చాలా కష్టమైన విషయం. కృష్ణారావు తన కావ్య సమాలోచనములో కొంత తెలుసుకునే ప్రయత్నం చేశారు.

ఈ జంట కవులు కలిసి రాయడంతో పాటు విడివిడిగా రాసిన గ్రంథాలూ ఉన్నాయి. లక్ష్మీకాంతంగారి విశిష్ట కావ్యాలైన 'మధుర పండితరాజము', 'ఆత్మలహరి' గ్రంథాలను చదవని సాహితీవేత్త ఒకప్పుడు తెలుగు సాహిత్యంలో అరుదు. వాస్తవానికి కావ్య సమాలోచనం పింగళి రచించిన మధుర పండితరాజము అనే కావ్య రచనకు ఓ చక్కని సమీక్ష. సంస్కృత సాహిత్యంలో జగన్నాథ పండిత రాయలు ఓ గొప్ప అలంకారికుడు. ఆయన రాసిన 'గంగాలహరి' చక్కని స్తోత్ర కావ్యం. దానిని లక్ష్మీకాంతం మధుర పండితరాజములో అత్యద్భుతంగా తెలుగులోకి అనువదించారు.

పింగళి, కాటూరి జంట కవులు శతావధానం కూడా నిర్వహించేవారు. కృష్ణారావు ఈ అవధానాలలోని అముద్రిత పద్యాలను సేకరించి ఈ పుస్తకంలో పొందుపరిచారు. లక్ష్మీకాంతం తమ కావ్యాల కోసం ఎంత మథనం చేశారో, ఎన్ని కష్టనష్టాలను అనుభవించారో, ఎందుకు, ఏ సందర్భంలో ఈ కావ్యాల రచనకు నడుం బిగించారో కూడా ఆయన వివరాలు అందించారు. కృష్ణారావు ఈ గ్రంథ రచన చేయకపోతే లక్ష్మీకాంతం రాసిన అరుదైన పద్యాలు, విలువైన కవితలు అదృశ్యం అయిపోయి ఉండేవనిపిస్తుంది.

– జి. రాజశుక

పింగళి లక్ష్మీకాంతంగారి కావ్య సమాలోచనము
పింగళి వేంకట కృష్ణారావు
పేజీలు : 448, వెల : రూ. 120
ప్రతులకు : విశాలాంధ్ర బుక్ హౌస్

ఆయనే ఓ పుస్తకం

సర్దేశాయి తిరుమలరావు భారతి, ఆంధ్రపత్రికలకు రాసిన కొన్ని రచనలతో పాటు, ఆయన సాహిత్యం గురించి ఇతరులు రాసిన 14 వ్యాసాలు కూడా ఇందులో ఉన్నాయి. యానివర్సిటీలకు, అకాడమీలకు దూరంగా ఉంటూ నూటిగా, కటువుగా ఆయన చేసిన సాహిత్యవిమర్శ చాలా విలువైనదని, అలాగే ప్రచారం, గుర్తింపులకు దూరంగా ఉంటూ పుస్తకాధ్యయనానికే అంకిత మయ్యారని సర్దేశాయి గురించి వ్యాసకర్తలు రాసారు.

సర్దేశాయి తిరుమలరావు
సంపాదకులు: డా. నాగసూరి వేణుగోపాల్, కోడీహళ్లి మురళీమోహన్
వెల : రూ 150, పేజీలు : 264
ప్రతులకు: అన్ని పుస్తకాల షాపులు

స్వీకారం

సైన్సు డాట్ కామ్
రచన : సి.వి.సర్వేశ్వర శర్మ
పేజీలు : 142, వెల: రూ.120

మనం తెలుసుకుందాం!
రచన : భూపతి రామారావు
పేజీలు : 130, వెల: రూ.90

వ్యవసాయ సంక్షోభం
(పరిష్కార మార్గాలు)
సంచాలకులు : సి. నరసింహారావు
పేజీలు : 128, వెల: రూ.70

బోరుబావులకు రీచార్జ్
మూలం : ఎన్.జె. దేవరాజారెడ్డి
అనువాదం : రంగనాథ రామచంద్రరావు
పేజీలు : 72, వెల: రూ.45

ఏకలవ్య ప్రబంధం (పద్య కావ్యం)
రచన : డా. ఆమళ్ళదిన్నె వేంకటరమణప్రసాద్
పేజీలు : 128, వెల: రూ.40

అక్షర అభ్యాసం
రచన : పప్పు వేంకట రామచంద్రరావు
పేజీలు : 220, వెల: రూ. 125

ఆవహించిన అక్షరం
(నిఖిలేశ్వర్ వ్యాసాలు)
పేజీలు : 88, వెల: రూ.55

హెలెన్ కెల్లర (జీవితగాథ)
రచన : నన్నపనేని మంగాదేవి
పేజీలు : 38, వెల: రూ. 30
ప్రతులకు : విశాలాంధ్ర

ఆగ్రహ కవిత్వం

కులవివక్ష, తెలంగాణ.. తదితర అంశాలపై సుధాకర్ రాసిన ఆగ్రహ కవిత్వమిది. 'గుంపు' సాహితీ సంస్థ ప్రచురణ. తెలంగాణ తమది కావాలంటూ రాసిన కవితలో ''కబడ్దార్ నాయక నాట్యాచార్యులారా! నాలుగున్నకోట్ల ఊపిరి తెలంగాణ.. అంటరాని మనుషుల దేశం కావాలి''అంటాడు. ''వర్ధమాన మనువా! మోకాల్ల తడిబట్టా ఇగనైనా మేలుకో మానుకో మాయరాతలు'' అంటూ నకిలీగా మారిన సాహిత్యకారులను హెచ్చరిస్తాడు కవి. మరో ముఖ్యమైన కవిత 'బుడిగె జంగాల' మీద రాసిన కవిత.

ఉగ్గం , కొమ్ము సుధాకర్
వెల : 25 రూ, పేజీలు : 64
ప్రతులకు : అన్ని పుస్తకాల షాపులు

వెండితెర బంగారం - 18

ఒకనాటి కథానాయిక **విద్యావతి**, విశ్రాంతి తీసుకుంటూ విలాసంగా ఇంట్లో తీయించుకున్న ఫోటో ఇది. నేటి తమిళ నాడు ముఖ్యమంత్రి జయలలిత తల్లి సంధ్యకు సొంత అక్క ఈమె. సంధ్య కంటే ముందే సినిమాల్లో ప్రవేశించింది. దానికి ముందు ఎయిర్ హోస్టెస్‌గా పనిచేసేది. దక్షిణాదిలో కాంచన కంటే ముందే ఎయిర్ హోస్టెస్‌గా పనిచేసిన మొదటి సినీ తార ఈమె.

మొదట కన్నడ సినిమాల్లో నటించింది. ఆ తర్వాత మద్రాసు వచ్చి 'సమయ సంజీవి' అనే తమిళ చిత్రంలో హీరోయిన్‌గా నటించింది. ఈమె అసలు పేరు వింధ్య. చిత్తూరు నాగయ్య 'అవరిండియా' సంస్థ పేరిట 'నాయిల్లు' (1953) అనే ద్విభాషా చిత్రం నిర్మిస్తున్నప్పుడు ఈమె పేరును విద్యావతిగా మార్చి తెలుగురంగానికి పరిచయం చేశారు. విద్యావతికీ, భానుమతికీ మంచి స్నేహం. అందుచేత 'చండీరాణి'లో ఎస్వీ రంగారావు సరసన ఒక ప్రధాన భూమికలో అవకాశం కల్పించారు భానుమతి. ఆ తర్వాత 'ఆలీబాబా 40 దొంగలు' (1956)లో ఎం.జి.ఆర్. సోదరుడు ఎం.జి. చక్రపాణి సరసన సలీమా పాత్ర వేసింది. తెలుగులో 'బంగారుపాప', 'దాంపత్యం' తదితర చిత్రాల్లో మంచి పాత్రలు వేసి తెలుగువారికి గుర్తుండిపోయింది. సినిమా నటిగా పేరొచ్చిన తర్వాత వై.జి. పార్థసారథి (తమిళ హాస్యనటుడు, రజనీకాంత్ తోడల్లుడు వై.జి. మహేంద్రన్ తండ్రి) స్థాపించిన యు.ఏ.ఏ. డ్రామా కంపెనీలో సంధ్యతో కలసి అనేక నాటకాలు వేసింది. జయలలితను చిన్నప్పటి నుంచీ పెంచి, ఆమెను సినిమా నటిగా తీర్చిదిద్దడంలో విద్యావతిదే కీలక పాత్ర. కన్నడం, తెలుగు, తమిళం, ఇంగ్లీషు అనర్గళంగా మాట్లాడగలిగేది.

ఆ రోజుల్లో విద్యావతిని చాలా ధైర్యశాలి, ఆధునిక భావాలు కలిగిన యువతి అని చెప్పుకునేవారు. పురుషులకు ధీటుగా బహిరంగంగానే సిగరెట్లు కాల్చేది. సిగరెట్ కంపెనీలకు బ్రాండ్ అంబాసిడర్‌గా కూడా పనిచేసింది. టెన్నిసు క్రీడాకారుడు తిరువేంగడమ్‌తో సహజీవనం చేసింది విద్య. పిల్లలు లేరు. చివరి రోజుల్లో బెంగళూరులో స్థిరపడి అక్కడే తనువు చాలించింది.

నిర్వహణ : డా. కంపల్లె రవిచంద్రన్, 98487 20478

RA POWERGEN ENGINEERS PRIVATE LIMITED, Head Office & Regd. Office: BANGALORE. Mfg. Units: Channapatna (KA), Tiruchirapalli (TN)

FACTORY: R.A. POWERGEN ENGINEERS PVT. LTD, Survey No. 689, Sai Geetha Ashram Road, Devaryamjal Village, Shameerpet Mandal, Ranga Reddy District - 500 014.

Corp.Office: # 5-2-220m, 2nd Floor, Sri Padmavathi Towers, Distillery Road, Hyderbasthi, Ranigunz, Secunderabad - 500 003. Ph: 040 - 27542274 /1239.

HYDERABAD: Durga Prasad, AGM, Marketing-98486 15020, M.Ramesh Babu, Manager, Marketing - 98486 15026, KARIMNAGAR: Mr.Dharasingh - 98486 26400, NIZAMABAD: Mr. Sangramsingh -99486 13700, KHAMMAM: Mr.Ajay Kumar - 87908 87652, Mr.Lal Bahadur - 87908 87650, WARANGAL & NALGONDA: Mr.Durga Prasad - 98486 15020, MAHABOOBNAGAR: Mr.Ramesh Babu - 98486 15026, VIJAYAWADA: Mr.Ravi Chandran, AGM - 84980 96734, Mr.Srinivas, Branch Manager - 99486 13800, Mr.Avinash - 95538 33444, WEST GODAVARI: Mr.Chandra Shekar - 98486 18433, GUNTUR: Mr.Karunakar - 99487 00197, NELLORE: Mr.Vivek - 99487 88817, ONGOLE: Mr.Hussainaiah - 99124 16111, VIZAG: Mr.K.Ravichandran, AGM - 84980 96734, Mr.U.M.Rao, Br.Mgr - 98487 88814, KAKINADA: Mr.P.Sudeer Kumar - 96424 17787, Mr.Shravan Kumar - 98487 88815, SRIKAKULAM: Mr.Mallikarjun - 99486 71400, KURNOOL: Mr.K.Ravichandran, AGM - 84980 96734, M.V.Suresh, Br.Mgr - 99487 88815, KADAPA: Mr.Kiran Kumar - 99124 19111, TIRUPATHI: Mr.Nageshwar - 99124 18111, ANANTHAPUR: Mr.Prabhakar - 98486 02300, RAJAMUNDRY: Mr.Rajeev-9951169333. *Other State Branches: Hubli | M'lore | Pune | Kochi. Tamil Nadu: Chennai | Madurai | Coimbatore | Tirunelveli.*